నీవు బైబిలును అర్థము చేసికోగలవు!

# అంతా ఎలా ప్రారంభమైంది:

# *ఆదికాండము 1-11*


బాబ్ యుట్లే

వ్యాఖ్యాన ప్రొఫెసర్

(బైబిలు వ్యాఖ్యానము)


*అధ్యయన మార్గదర్శక వ్యాఖ్యాన సరళి*

*పాతనిబంధన, వా. 1ఎ*


బైబిల్ లెసన్స్, మార్షల్, టెక్సాస్

2011

# విషయసూచిక


ఈ వ్యాఖ్యానములో ఉపయోగించిన సాంకేతిక పదసాధనాల క్లుప్త వివరణ . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 5

వివరణను సంయోగపరచు హీబ్రూ మౌఖిక రూపాల క్లుప్త నిర్వచనాలు. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .7

ఈ వ్యాఖ్యానములో ఉపయోగించిన సాంకేతాక్షరాలు (అబ్రివేషన్స్) . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 13

రచయిత నుండి ఒక మాట: ఈ వ్యాఖ్యానము నీకు ఎలా సహాయపడగలదు? . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 15

బైబిలును చక్కగా చదవడానికి ఒక మార్గదర్శిని: సత్యాన్ని రూఢిచేసికొనుటకు ఒక సొంత పరిశోధన. . . . . . . . . . . . . . . .17

వ్యాఖ్యానము:

ఆదికాండము గ్రంథ అధ్యయనము మీద ప్రారంభ వ్యాఖ్యానాలు. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .26

ఆదికాండమునకు పరిచయము. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .28

ఆదికాండము 1:1-2:3. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 39

ఆదికాండము 2:4-25. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 72

ఆదికాండము 3:1-24. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 85

ఆదికాండము 4:1-26. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 107

ఆదికాండము 5. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .117

ఆదికాండము 6:1-22. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .123

ఆదికాండము 7. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .138

ఆదికాండము 8:1-22. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .144

ఆదికాండము 9:1-29. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .148

ఆదికాండము 10:1-32. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 161

ఆదికాండము 11:1-32. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 172

ఒక చరిత్రగా పాతనిబంధన. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 180

పాతనిబంధన యొక్క చారిత్రాత్మక వృత్తాంతాలు. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .183

సమకాలీన తూర్పుప్రాంత సంస్కృతులను పాతనిబంధన చరిత్ర రచనతో పోల్చుకొనుట. . . . . . . . . . . . . . . . . . . . . . . .187

పాతనిబంధన కాలక్రమరేఖ. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .188

అనుబంధము: సిద్ధాంతపరమైన వాఙ్మలము. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .190

# ప్రత్యేక అంశాల విషయసూచిక

భూమి వయస్సు మరియు నిర్మాణము, ఆదికాండము 1, పరిచయ వాఖ్యానము. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 44

దినము (యోమ్) ఆ.కా. 1:5. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .53

ప్రకృతి సిద్ధమైన ఆధారాలు, ఆ.కా. 1:24-2:3 సందర్భానుచిత అంత్ద్రుష్టి. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .60

ఆరాధన, ఆ.కా. 2:3. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .67

దైవానికి ఇవ్వబడిన పేర్లు, ఆ.కా. 2:4. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .74

పతనము మీద క్రొత్తనిబంధన సిద్ధాంతాభివృద్ధి, ఆదికాండము 3 పరిచయము. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .87

సర్పము, ఆ.కా. 3:1. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 89

దుష్టుని స్వకీయము. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 91

దేవుడు ఒక మానవునిగా వివరింపబడుట(మానవరూపారోపణ భాషాప్రయోగము) , ఆ.కా. 3:1. . . . . . . . . . . . . . . . . . . .94

దేవుడు ఎందకు ఆదాము హవ్వలకు జంతు చర్మాలతో బట్టలు తొడిగించాడు, ఆ.కా. 3:8. . . . . . . . . . . . . . . . . . . . . . . 101

(నిరంతరము) *ఓలమ్*, ఆ.కా. 3:22. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .102

కెరూబులు, ఆ.కా. 3:24. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 104

"తెలిసికొనుట" ఆ.కా. 4:1. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .109

ఆదికాండము "దేవుని కుమారులు" అధ్యాయములోని .వ6, ఆ.కా. 6:2. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 124

పొడవాటి/బలమైన యోధులు లేక ప్రజల సమూహాల కొరకు ఉపయోగించబడ్డ పదాలు, ఆ.కా. 6:4. . . . . . . . . . . . . . . 128

నీతి, ఆ.కా. 6:9. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .131

ఒడంబడిక, ఆ.కా. 6:18. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .136

ద్రాక్షారసము మరియు మద్యపానము, ఆ.కా. 9:21. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 153

జాత్యహంకారం, ఆ.కా. 9:25. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 156

# పాతనిబంధన వ్యాఖ్యాన ధారావాహిక
# “నీవూ బైబిలును అర్థము చేసికోగలవు” నందు ఉపయోగించిన
# సాంకేతిక ఆధారాల క్లుప్త వివరాలు

I. నైఘంటుక

పురాతన హీబ్రూకు సంబంధించి అనేక అద్భుతమైన నిఘంటువులు అందుబాటులో ఉన్నాయి.

ఎ. ఫ్రాన్సిస్ బ్రౌన్, ఎస్. ఆర్. డ్రైవెర్, చార్లెస్ ఎ. బ్రిగ్స్ వ్రాసిన *హీబ్రూ అండ్ ఇంగ్లీష్ లెగ్జికన్ ఆఫ్ ది ఓల్డ్ టెస్టమెంట్*. ఇది విల్హెమ్ జెసెనియస్ వ్రాసిన జర్మన్ నిఘంటువును ఆధారము చేసికొని ఉంది. **ఇది బిడిఆర్ అని పొడిఅక్షరాలతో తెలియపరచబడింది.**

బి. లడ్విoగ్ కొహ్లెర్ మరియు వాల్టర్ బాంగార్టర్ చే వ్రాయబడి, ఎమ్ ఇ జె రిచర్డసన్ చే తర్జుమా చేయబడిన *ది హీబ్రూ అండ్ అరామిక్ లెగ్జికన్ ఆఫ్ ది ఓల్డ్ టెస్టమెంట్.* **ఇది పొడిఅక్షరాలలో కెబి అని తెలియపరచబడింది.**

సి. ఎ న్యూ ఫైవ్ వాల్యూమ్ థియోలాజికల్ వోర్డ్ స్టడీ వారి హక్కు కలిగి, విలియమ్ ఎ. వాన్ జెమెరెన్ చే కూర్చుచేయబడిన *ది న్యూ ఇంటర్నేషనల్ డిక్షనరీ ఆఫ్ ఓల్డ్ టెస్టమెంట్ థియోలజీ అండ్ ఎక్జెసిస్.* **ఇది పొడి అక్షరాలలో ఎస్ ఐ డి ఏ టి టి ఇ గా తెలియజేయబడింది.**

ఎక్కడైతే నిఘంటువుల అర్థాలు తేడాగా ఉన్నాయో అక్కడ అనేక ఇంగ్లీషు తర్జుమాలను “పదానికి పదము” మరియు “డైనామిక్ ఈక్వలెంట్” లుగా చూపించాను (ఎన్ ఎ ఎస్ బి, ఎన్ కె జె వి, ఎన్ ఆర్ ఎస్ వి, టి ఇ వి, ఎన్ జె బి) (చూ. గోర్డన్ ఫీ మరియు డగ్లాస్ స్టువర్ట్, *హౌ టు రీడ్ ది బైబిల్ ఫర్ ఆల్ ఇట్స్ వోర్త్*, 28-44 పేజీలు).

II. వ్యాకరణయుక్తమైన

వ్యాకరణయుక్తమైన గుర్తింపు సహజముగా జాన్ జోసెఫెస్ ఓవెన్స్ యొక్క నాలుగు సంపుటలుగా ఉన్న *ఎనాలిటకల్ కీ టు ది ఓల్డ్ టెస్టమెంట్.* ఇది బెంజమెన్ డేవిడ్సన్ యొక్క *యనటిటికల్ హీబ్రూ అండ్ చల్డీ లెగ్జిగన్ ఆఫ్ ది ఓల్డ్ టెస్టమెంట్.*

“నీవూ బైబిలును అర్థము చేసికొన గలవు” అనే పా.ని. శీర్షికలలో ఉపయోగించబడిన వ్యాకరణ మరియు వాక్య ప్రక్రియలు ఆధారమైన మరొక గ్రంథము యునైటెడ్ బైబిల్ సొసైటీ వారి “ది హెల్ప్స్ ఫర్ ట్రాన్స్లేటర్స్ సిరీస్”. వారు దీనికి పెట్టిన పేరు “ఎ హాండ్ బుక్ ఆన్ _______________.”

III. మూలగ్రంథ సంబంధితము

హీబ్రూ పాఠ్యాంశ అక్షర అక్షర దైవావేశితానికి నేను కట్టుబడ్డాను (మాసోరెటిక్ హల్లులు, విశ్లేషణలను కాదు). అన్ని ఎత్తి వ్రాసిన, పురాతన పాఠ్యాలుగా ఉన్నందున ఇక్కడ కొన్ని సందేహాస్పద వాక్య భాగాలు ఉన్నాయి. సహజముగా దీనికి కారణము ఈ క్రింద ఇవ్వబడిన కారణాలు:

ఎ. హీపాక్స్ *లెగోమినాన్* (హీబ్రూ పా.ని. ఈ పదాలు ఒక్కసారి మాత్రమే ఉపయోగించబడ్డాయి)

బి. భాషీయపదాలు (అసలు అర్థాలు లేని పదాలు, వచనాలు)

సి. రూఢిలేని చరిత్రలు (మనకు సమాచారము లేని పురాతన ప్రపంచము)

డి. హీబ్రూల యొక్క పరిమిత ఉచ్చారణ యొక్క బహు సెమిటిక్ సెమాన్టిక్ పరిధి

ఇ. ఆ తరువాత వచ్చిన లేఖకుల ఎత్తివ్రాసిన పురాతన హీబ్రూ పాఠ్యభాగాలకు సంబంధించిన సమస్యలు

ఎఫ్. వారి కాలానికి పూర్తి మరియు అవగాహన కలిగించుటకు స్వేచ్ఛగా ఎత్తివ్రాయడానికి హీబ్రూలో లేఖకులకు శిక్షణ ఇవ్వబడింది (నిడోంటే 52-54 పేజీలు).

మెసొరెటిక్ మూలగ్రంధ పరంపరలకు బయట అనేక హీబ్రూ పదాలు మరియు వాక్యాలకు ఆధారాలు ఉన్నాయి.

1. సమరియ పెంటాటచ్
2. మృత సముద్రపు చుట్టలు
3. ఆ తరువాత దొరికిన కొన్ని నాణెములు, ఉత్తరాలు, ఓస్త్రాకా (వ్రాయడానికి ఉపయోగింపబడిన కాల్చని కుండ ముక్కలు), అయితే గ్రీకు క్రొ.ని. చేతివ్రాతలలో లాగా ఎక్కువ భాగము పా.ని. కుటుంబ చేతివ్రాతలు లేవు. మెసోరెటిక్ పాఠ్యము యొక్క పాఠ్యాంశ విశ్వసనీయత కొరకు బ్రూస్ కె. వాల్ట్కె వ్రాసిన "ది రెలియబిలిటి ఆఫ్ ది ఓల్డ్ టెస్టమెంట్ టెక్ట్" నిడోటె, వా. 1, 51-67 పేజీలు చూడుము.

జర్మన్ బైబిల్ సొసైటీ, 1997 నుండి ఉపయోగించబడ్డ హీబ్రూ పాఠ్యము *బిబ్లికా హెబ్రాకా స్టట్గర్టెన్షియా* , దీనికి లెనినగ్రాండ్ కోడెక్స్ (క్రీ.శ. 1009) ఆధారము. అప్పుడప్పుడు ఒకవేళ గ్రీకు గజిబిజీగా లేక తారుమారుగా ఉంటే పురాతన భాషాంతరాల (గ్రీకు సఫ్ట్యాజింట్, యరామిక్ టార్గమ్స్, సిరియాక్ పెషిట్టా, లాటిన్ వల్గేట్) సమాలోచింపతగినవి.

# వివరణను సంయోగము చేయు

# హీబ్రూ మౌఖిక రూపాల క్లుప్త నిర్వచనాలు

I. హీబ్రూ చారిత్రాత్మక అభివృద్ధి యొక్క క్లుప్తవివరణ

హీబ్రూ ఆసియా నైరుతి భాషలైన షెమిటిక్ (సిమిటిక్) లో ఒక భాగమై ఉంది. ఈ పేరు నోవహు కుమారుడు షేము ((చూ. ఆ.కా. 5:32; 6:10) నుండి వచ్చింది (ఆధునిక పండితుల విశ్లేషణ). ఆ.కా. 10:21-31లో షేము సంతానము ఒక అరాబ్బులు, హీబ్రీయులు, సిరియనులు, అరామియనులు, అష్షూరియనులు అని ఒక జాబితా ఇవ్వబడింది. నిజానికి కొన్ని సెమిటిక్ భాషలు హాము యొక్క సంతానములో కూడా, కనాను, ఫొయినీషియా, ఇతియోపియా లాగా ఉపయోగించబడ్డాయి (చూ. ఆ.కా. 10:6-14).

హీబ్రూ ఈ వాయువ్య సెమిటిక్ భాషలలో ఒక భాగము. ఆధునికి పండితులు ఈ పురాతన భాషల సమూహాలు బయలు వచ్చిన నమూనాలను కలిగి ఉన్నారు:

ఎ. అమోరియ (అకాడియన్ లో క్రీ.పూ. 18వ. శతాబ్దముపు *మారి* ఫలకల నుండి)

బి. కనానియ (యుగారిటిక్ లో క్రీ.పూ. 15వ. శతాబ్దపు *రాస్ షామ్రా ఫలకల* నుండి)

సి. కనానియ (కనానైట్ అకాడమీలో క్రీ.పూ. 14వ. శతాబ్దపు *అమర్న లెటర్స్* నుండి)

డి. ఫొయోనిషియ (హీబ్రూ ఫొయోనిషియ అక్షరాలను వాడుతుంది)

ఇ. మెయోబియ (మెషా శిలాఫలకము, క్రీ. పూ. 840)

ఎఫ్. అరామియ (ఆ.కా. 31:47 [రెండు పదాలు]; యిర్మీయా 10:11; దాని. 2:4బి-6; 7:28; ఎజ్రా 4:8-6; 7:12-26 లలో వాడబడిన పెర్షియ సామ్రాజ్య అధికారిక భాష మరియు పాలస్తీనాలో క్రీ.శ. మొదటి శతాబ్దములో యూదుల చేత వాడబడింది)

యెషయా 19:18లో హీబ్రూ భాష "కనానీయుల నాలుక" అని కూడా పిలువబడింది. దాదాపు క్రీ.పూ. 180లో "హీబ్రూ" జ్ఞానపరమైన (బెన్ సిరాచ్ యొక్క జ్ఞానము) ప్రస్తావనగా మొదటిలో పిలువబడింది (మరియు కొన్ని ఆదిమ స్థలాలలో కూడా, చూ. *యాంకర్ బైబిల్ డిక్షనరీ,* వా. 4, 205 సగము పేజీలు). ఇది మెయాబి మరియు యుగ్రారిట్ వాడుకలో ఉన్న భాషలకు చాలా దగ్గర సంబంధము కలిగి ఉంది. పురాతన హీబ్రూ బైబిలేతరర ప్రాంతాలలో ఉపయోగింపబడినట్లు కొన్ని ఉదాహరణలు:

1. గెజర్ క్యాలెండర్, క్రీ.పూ. 925 (ఒక స్కూలు పిల్లాడి వ్రాతలలో)
2. సిలోయము శిలాశాసనము, క్రీ.పూ. 705 (సొరంగ వ్రాతలు)
3. సమరియ ఓస్ట్రక, క్రీ.పూ. 770 (పగిలిన కుండపైన పన్ను లెక్కలు)
4. లాచిష్ ఉత్తరాలు, క్రీ.పూ. 587 (యుద్ధ సంభాషణలు)
5. మెక్కాబీను నాణెములు, ముద్రలు
6. కొన్ని మృతసముద్ర చుట్టల పాఠ్యములు
7. అనేక శిలాశాసనాలు (చూ. భాషలు [హీబ్రూ]," ఎబిడి 4:203 సగము)

ఇది, అన్నీ సెమిటిక్ భాషలలాగే, మూడు అచ్చులతో పొందింపబడింది (మూడు-అచ్చుల మూలకము). ఇది ఒక కఠినమైన భాష. ముందు, వెనుక లేక మధ్య చేరిక పదాలు వాక్య ప్రక్రియను నిర్వహిస్తుండగా, మూడు-మూల అచ్చులు పదము యొక్క ప్రధాన అర్థాన్ని ఇస్తుంది (హల్లులు తరువాత కలుపబడతాయి, చూ. స్యూ గ్రూమ్, *లింగ్విస్టిక్ అనలైసిస్ ఆఫ్ బిబ్లికల్ హీబ్రూ*, 46-49 పేజీలు).

హీబ్రూ పదజాలము గద్యభాగానికి మరియు పద్యభాగములకు మధ్య తేడాను తెలుపుతుంది. పద అర్థాలు జానపద శబ్దలక్షణాలకు జతచేయబడి ఉంటాయి (భాషా మూలాలు కావు). పదవిన్యాసాలు, శబ్దవిన్యాసాలు సర్వసాధారణము (*శ్లేషము*).

II. గుణాదుల దృష్టికోణము

ఎ. క్రియవాచకాలు

మామూలుగా ఒక పద నిర్మాణము క్రియ, సర్వనామము, కర్త (విశేషకములతో), కర్మ (విశేషకములతో) అనే వరుసలో ఉంటుంది. ప్రధాన తళవరసపేయని క్రియ క్వాల్, పెర్ఫెక్టు, మస్క్యులైన్, ఏకవచనము రూపకము. హీబ్రూ మరియు అరామియ పదకోశాలు పొందుపరచి ఉంటాయి. క్రియలు ఈ క్రింది వాటిని చూపుటకు విభక్తిలను కలిగి ఉంటాయి

1. సంఖ్య – ఏకవచనము, బహువచనము, రెండూ
2. లింగము – పుంలింగము మరియు స్త్రీ లింగము (నపుంసలింగము లేదు)
3. వృత్తులు – స్వార్ధకవృత్తి, ఆనంతర్యార్ధ క్రియాప్రవృత్తి, విధ్యార్ధకప్రయోగము (సాదృశ్యము ద్వారా ఆధునిక ప్రాశ్చాత్య భాషలు, వాస్తవికతకు క్రియా సంబంధము)
4. కాలము (దృష్టికోణము)

ఎ. పెర్ఫెక్టు, ప్రారంభము, కొనసాగింపు, ముగింపు అనే భావాలలో ఒక క్రియ యొక్క పూర్ణత్వమును తెలియునది. సహజముగా ఈ నిర్మాణము జరగిపోయిన ఒక పనిని చెప్పడానికి ఉపయోగింపబడుతుంది.

జె. వాష్ వాట్స్, *ఎ సర్వే ఆఫ్ సింటాక్స్ ఇన్ ది హీబ్రూ ఓల్డ్ టెస్టమెంట్* అనే పుస్తకములో ఇలా అన్నాడు

"ఒక పెర్ఫెక్టు ద్వారా ఒక సర్వాన్ని వివరించడము కూడా ఒక ఖచ్చితత్వముగా పరిగణించబడుతుంది. ఒక ఇంపెర్ఫెక్టు ఒక వీలును లేక ఆశను లేక ఒక ఎదురుచూపు స్థితిలను చిత్రీకరిస్తుంది కానీ, పెర్ఫెక్టు ఒక యధార్ధతను, ఒక నిజాన్ని, రూఢిని చూస్తుంది" (పే. 36)

ఎస్. ఆర్. డ్రైవర్, *ఎ ట్రీటైస్ ఆన్ ది యూజ్ ఆఫ్ ది టెన్సస్ ఇన్ హీబ్రూ*లో ఇలా వివరించాడు:

"పెర్ఫెక్టు భౌష్యత్తులో నెరవేర్చబడే క్రియలను తెలపడానికి నియమించబడింది, అయితే ఇది భౌష్యత్తు సరిచేయజాలని నిర్చయాలపైన ఆధారపడింది. అంటే ఇది వాస్తవానికి జరిగినట్లు మాట్లాడుతుంది: ఒక శాసనము, వాగ్ధానము లేక తీర్మానము, ప్రత్యేకించి ఒక దైవత్వముగా తరచూ పెర్ఫెక్టు కాలములో చెప్పబడుతుంది" (17పే. ఉదా. ప్రవచన పెర్ఫెక్టు).

రాబర్టు బి. చిషోన్మ్ జు. *ప్రమ్ ఎక్జేజిస్ టు ఎక్స్పోజిషన్* లో ఈ క్రియా రూపకాన్ని ఈ విధముగా నిర్వచించింది:

". . .బయటి పరిస్థితిని మొత్తముగా చూస్తుంది. ఒక కార్యమైనా లేక ఒక స్థితియైనా, ఒక వాస్తవముగా తెలుపుతుంది (ఒక వ్యక్తి లేక ఒక మనసుతోపాటు). ఒక కార్యముగా అయితే, వక్త లేక కథకుడు వాక్చాతుర్య కోణము నుండి పూర్తిగావింపబడిన క్రియవలె దృష్టించబడుతుంది (ఇది నిజమాగా పూర్తి అయిందా లేక యధార్ధమా అన్నది ముఖ్యము కాదు). పెర్ఫెక్టు ఒక గతము, వర్తమానము లేక భౌష్యత్తు క్రియ/స్థితిలకు సంబంధము కాగలదు. పైన చెప్పిన విధముగా, ఒకడు పెర్ఫెక్టును ఒక ఇంగ్లీషు లాగా కాల-ఆధారితాలను ప్రభావితము చేసే కాల పరిధి సందర్భాన్ని బట్టి నిర్ణయించబడుతుంది" (86 పే).

బి. ఇంపెర్ఫెక్టు, తరచూ గమ్యము వైపుగా కదలుతున్న కొనసాగే క్రియను గురించి తెలుపుతుంది (అసంపూర్ణ, పునరుక్త, కొనసాగే, లేక అనిశ్చిత). సహజముగా ఈ నిర్మాణము వర్తమాన మరియు భౌష్యత్తు క్రియలకు ఉపయోగపడుతుంది.

జె. వాష్ వాట్స్, *ఎ సర్వే ఆఫ్ సిన్టాక్స్ ఇన్ ది హీబ్రూ ఓల్డ్ టెస్టమెంట్* ఇలా చెప్పుతుంది

"ఇంపర్ఫెక్టులు అన్ని పూర్తికాని స్థితిని ప్రదర్శిస్తాయి. అవి పలుమార్లు వచ్చే వాటిని లేక పెంపొందుతున్న లేక అనిశ్చితమైనవిగా ఉంటాయి. ఇంకో విధముగా, పార్శికాభివృద్ధి, లేక పార్శికంగా నిశ్చితమైనవి. అన్ని విషయాలలో కూడా అవి ఒక విధముగా పార్శికాలే, అది., అసంపూర్ణము" (55 పే).

రాబర్టు బి. చిషోల్మ్ జు. *ప్రంమ్ ఎగ్జెజెసిస్ టు ఎక్సపోజిషన్,* ఇలా చెపుతుంది

"ఇది విధానాన్ని మరియు భావము రెంటిని కలిగి ఉంటుంది కనుక అసంపూర్ణ సారాంశ ఒక్క భావానికి కుదించడము కష్టము. కొన్నిసార్లు ఇంపెర్ఫెక్టు ఒక ఇండికేటివ్ భావముగా వాడబడి, ఒక విశేషము అవుతుంది. మరి కొన్నిసార్లు క్రియను మరింత విశేషముగా దృష్టించి, అనుమానిత, అనిశ్చిత, సంభావితాలు లాగా సాగుతుంది" (89 పే).

సి. గతములో జరిగిన క్రియకు ఈ క్రియ (ల)ను కలపడానికి వవ్ ను జతచేస్తుంది.

డి. ఇంపరేటివ్, ఇది వక్త ఇచ్ఛ మరియు శ్రోత యొక్క తగిన ప్రతిస్పందనను ఆధారము చేసికొని ఉంటుంది.

ఇ. పురాతన హీబ్రూలో కేవలము పెద్ద సందర్భము గ్రంథకర్త ఉద్దేశించిన కాల ధోరణిలను నిర్ణయించగలదు.

బి. ఏడు ప్రధాన విభక్తిని మార్చే నిర్మాణాలు మరియు వాటి ప్రాముఖ్య అర్థాలు. నిజానికి ఈ నిర్మాణాలు సందర్భములోని ఒకదానికతో మరొకటి సంయోగపరచుటకు పనిచేస్తాయి, ఇవి ఒంటరిగా ఉండవు.

1. *క్వాల్* (కాల్), అన్ని నిర్మాణాలలో కంటె అతి సహజము, ప్రధానము. సామాన్య పనిని లేక ఉన్న స్థితిని తెలుపుతుంది. ఇక్కడ కారణత్వము లేక నిర్దేశము భావింపబడదు.
2. *నిఫాల్*, చాలా సహజమైన రెండవ నిర్మాణము. ఇది సహజముగా సానుకూలము, అయితే ఈ నిర్మాణము కూడా ఒక అన్యోన్యక్రియ మరియు ప్రతినివర్తకముగా కూడా పని చేస్తుంది. దీనికి కూడా కారణత్వము లేక నిర్దేశము భావింపబడదు.
3. *పియల్*, ఈ నిర్మాణము ఒక పనిని ఒక స్థితికి తీసికొనిరావడాన్ని తెలియజేస్తుంది. *క్వాల్* యొక్క ప్రధాన అర్థము యొక్క మూలము ఒక ఉన్న స్థితి లోనికి అభివృద్ధి లేక పొడిగింపబడుతుంది.
4. *ప్యుయల్*, ఇది *పియెల్* కు సానుకుల ప్రతిరూపము. ఇది తరచూ అసమాపక క్రియ ద్వారా వ్యక్తము చేయబడుతుంది.
5. *హిత్పాయెల్*, ప్రతినివర్తక లేక విలోమరాశి వంశమూలము. ఇది *పియల్* వంశమూలానికి పునరుక్తి లేక అవధిక క్రియను తెలియజేస్తుంది. అరుదైన సానుకూల నిర్మాళణము *హోత్ పేయల్* గా పిలువబడింది.
6. *హిఫిల్*, కారణత్వము యొక్క సకర్మక నిర్మాణము *పియెల్* కు పరస్పర విరోధము. దీనికి అనుమతించే భావము కలదు, అయితే సహజముగా ఒక సంఘటనకు కారణాన్ని సూచిస్తుంది. ఒక జర్మన్ హీబ్రూ వ్యాకరణకర్త, ఎర్నస్ట్ జెమ్మి, *పెయెల్* ఏదైనా ఒకటి ఉన్న స్థితిలోనికి రాబోతున్నదానికి తెలుపగా, *హిఫిల్* ఇది ఎలా జరిగిందో తెలుపుతుంది.
7. *హోఫల్* , *హిఫిల్*కు పాసివ్ ప్రతిరూపము. ఈ చివరి రెండు వంశమూలాలు, ఏడు మూలాలలో తక్కువ వాడబడ్డాయి.

ఇక్కడ ఇవ్వబడిన సమాచారములోని ఎక్కువ భాగము బ్రూస్ కె. వాల్ట్కె మరియు ఎమ్. ఓ'కన్నోర్ వ్రాసిన *యన్ ఇంట్రొడక్షన్ టు బిబ్లికల్ హీబ్రూ సిన్టాక్స్* నుండి తీసికొనబడింది.

మంత్రాంగము మరియు కారకత్వ చార్టు. హీబ్రూ క్రియావచనాన్ని అర్థము చేసికొనుటకు ఒక మార్గము ప్రయోగ (వాయిస్) సంబంధ విధానముగా చూడడము. కొన్ని వంశమూలాలు తక్కిన వంశమూలాలతో విబేధించుకొంటాయి (అది., *క్వాల్ – నిఫాల్; ఫియెల్ – హిఫిల్*)

క్రింద ఇవ్వబడిన పట్టిక కారణత్వముగా క్రియాపదము యొక్క ప్రధాన నిర్వహణను దృష్టించుటకు ప్రయత్నించుచున్నది.

| **ప్రయోగము లేక కర్త** | **రెండవ కర్తృత్వము లేదు** | **ఒక సకర్మక రెండవ కర్తృత్వము** | **ఒక కర్మార్థక కర్తృత్వము** |
|---|---|---|---|
| సకర్మకము | *క్వాల్* | *హిఫిల్* | *ఫియెల్* |
| మధ్య కర్మార్థకము | *నిఫాల్* | *హోఫాల్* | *పుయల్* |
| ఆత్మనేపద క్రియ/ అన్యోన్యదర్శకము | *నిఫాల్* | *హిఫిల్* | *హిత్పాయెల్* |

ఈ పట్టిక క్రొత్త అకాడియన్ పరిశోధన వెలుగులో మౌలిక విధానను గురించిన అద్భుత తర్కణ నుండి తీసికొనబడింది (చూ. బ్రూస్ కె. వాల్ట్కె, ఎమ్. ఓ'కోనెర్, *యన్ ఇంట్రొడక్షన్ టు బిబ్లికల్ హీబ్రూ సిన్టాక్స్*, 354-359 పేజీలు)

ఆర్. హెచ్. కెనెట్, *ఎ షార్ట్ అకౌంట్ ఆఫ్ ది హీబ్రూ టెన్సస్*, అవసరమైన హెచ్చరికను ఇచ్చింది.

> "ఉపదేశించేటప్పుడు సహజముగా ఉండే విషయమేమిటంటే, హెబ్రీయులైనా వారి మనస్సులలో ఉంచడానికి ప్రయత్నించినా కూడా ఒక విద్యార్థి హీబ్రూ క్రియవాచకాల అర్థాలను పొందడానికి ఉన్న ప్రధాన సమస్య; ప్రతి హీబ్రూ కాలాలతో సమానమైన లాటిన్ లేక ఇంగ్లీషు నిర్మాణాలను ఇవ్వడానికి ప్రయత్నించి, ఆ నిర్దిష్టమైన కాలమానము సహజముగా తర్జుమా చేయబడుట. ఫలితముగా పాతనిబంధన భాషకు జీవము మరియు బలము నిచ్చే ఈ అర్థాల నీడలను పొందలేక పోవడము.
>
> హీబ్రూ క్రియలను మనము ఉపయోగించడము ఉన్న సమస్య వాటిని మనము చూసేవిధానము, అవి మన సొంత ఆలోచనలకు వేరుగా ఉండడము, హెబ్రీయులు ఒక పనిని లక్ష్యపెట్టుతుండగా; *కాలము* మన మొదటి ప్రాముఖ్యము, 'కాలమానము' వారికి రెండవ ప్రధాన్యత. కాబట్టి, ఒక విద్యార్థి హీబ్రూలోని తర్జుమా చేయబడిన ప్రతి లాటిన్ లేక ఇంగ్లీషు గట్టిగా పట్టుకొనకుండా, హెబ్రీయుల భావాలలో ఉన్నట్లు క్రియ యొక్క విధానాన్ని తీసికోవాలి.
>
> "కాలమానాలు" అనే పేరు హీబ్రూ క్రియాపదాలను తప్పుదారి పట్టిస్తున్నది. పేరుకు మాత్రమే ఉన్న హీబ్రూ 'కాలమానాలు' *కాలము* ను తెలియజేకుండా, కేవలము క్రియను మాత్రమే తెలియజేస్తున్నాయి. నామవాచకాలు మరియు క్రియావాక్యాలు, 'స్థితి' అనే పదాన్ని అన్వర్తించుకొనుటలో తలెత్తే గజిబిజీ కొరకు కాదు కానీ, 'కాలమానము' అని పిలవడము కంటే 'స్థితి' అని పిలవడము మెరుగుగా ఉంటుంది. హీబ్రూలో పూర్తిగా లేని కాలపరిమితి (కాలమానాన్ని) అన్వర్తించకుండా హీబ్రూ పదాన్ని ఇంగ్లీషులోనికి తర్జుమా చేయడము అస్సలు వీలుకాని పని. పురాతన హెబ్రీయులు పరిపూర్ణము వలె ఒక పర్ఫెక్టు, లేక పెంపొందించే రంగము వలె ఒక ఇంపెర్ఫెక్టులనే తప్ప గతము, వర్తమానము లేక భౌష్యత్తులో జరిగే ఒక క్రియను గురించి వారు పూర్తిగా మరిచిపోయారు. ఒకవేళ మనము ఒక హీబ్రూలోని పెర్ఫెక్టు, ప్లూపర్ఫెక్టు లేక భౌష్యత్తు కాలానికి సంబంధించిన కాలమానాలను ఇంగ్లీషులోనికి తర్జుమా చేయ ప్రయత్నిస్తే, హీబ్రూలోని అర్థాలు ఇంగ్లీషులోనికి రావు. హీబ్రూలోని పని యొక్క కాలాన్ని ఏ క్రియారూపకము చేతకానీ తెలియజేయలేము." (ముందమాట మరియు 1వ. పేజీ).

రెండవ మంచి హెచ్చరిక కొరకు స్యూ గ్రూమ్, *లింగ్విస్టిక్ అనలైసిస్ ఆఫ్ బిబ్లికల్ హీబ్రూ* మనకు ఇలా గుర్తుచేయగలదు,

> "ఆధునికి పండితుల యొక్క పురాతన మృత భాషల యొక్క సెమాటిక్ పరిధులు మరియు సంబంధించిన భావాలు కేవలము వారి సొంత అంత్రుష్టో, లేక వారి సొంత ప్రాంతీయ భాషో, లేక ఆ పరిధులు క్లాసికల్ హీబ్రూలో ఉండినవో తెలిసికోవడము వీలులేదు" (128 పే).

సి. ప్రాకారాలు (ఇవి కేవలము ఆధునికి ప్రాశ్చాత్య భాషలనుండి తీసికోబడిన సాదృశ్యాలు మాత్రమే)

1. ఇది జరిగింది, ఇది జరగుతూవుంది (ఇండికేటివ్), సహజముగా పరోక్షభూతకాలముగా లేక అసమాపక క్రియగా ఉపయోగింపబడుతుంది (అపమాపక క్రియలన్ని నిర్చయార్థకాలే).
2. ఇది జరగబోతుంది, జరగవచ్చు (సంభావనార్థకము)
    - ఎ. గుర్తించతగిన ఒక తధర్మక్రియగా వాడబడుతుంది
        - (1) ఉద్బోధకము (కలుపబడిన హెచ్), ఉత్తమపురుష అనద్యతన భూతకాల నిర్మాణము. ఇది సాధారణంగా ఒక కోరికను, ఒక అభ్యర్థతను లేక స్వ-ప్రోత్సాహమును తెలియజేస్తుంది (అది. శ్రోతచే ఆశింపబడిన చర్యలు)
        - (2) జస్సివ్ (అంతర్గత మార్పులు), ప్రధమపురుష అనద్యతన భూతకాలము (ఖండించు వాక్యాలలో ఇది మధ్యమపురుషముగా ఉండచ్చు), ఇది సహజముగా ఒక అభ్యర్థన, ఒక అనుమతి, ఒక హెచ్చరిక లేక సలహాను వ్యక్తపరుస్తుంది.
    - బి. *లు లేక లూల్* తో ఉపయోగించే పరోక్షభూతకాలము

కొయినే గ్రీకులో ఈ నిర్మాణాలు రెండవ తరగతి నిబద్ధ వాక్యాలకు సరిసమానము. ఒక అబద్ధ వాఖ్య (ప్రోటాసిస్) ఒక అబద్ధ ముగింపునిస్తుంది (అపోడొసిస్).

సి. ఒక పరోక్షభూతకాలము మరియు *లు* యొక్క వినియోగము

సందర్భము మరియు *లు,* అలాగే ఒక భౌష్యత్తు ధోరణి ఈ సంభావనార్ధక ఉపయోగాన్ని గుర్తిస్తుంది. జె. వాష్ వాట్స్ వ్రాసిన *ఎ సర్వే ఆఫ్ సిన్టాక్స్ ఇన్ ది హీబ్రూ ఓల్డ్ టెస్టమెంట్* నుండి కొన్ని ఉదాహరణలు: ఆ.కా. 13:16; ద్వితీ. 1:12; 2 రాజులు 13:8; కీర్త. 24:3; యెషయా 1:18 (చూ. 76-77 పేజీలు).

డి. *వౌవ్* – పరివర్తక/క్రమబద్ధక/సంబంధిత. ఈ హీబ్రూ ప్రత్యేకమైన వాక్యరచనాశైలి అనేక సంవత్సరాలు పెద్ద గజిబిజిని తెచ్చిపెట్టింది. ఇది తరచూ సాహిత్యము మీద ఆధారపడి విభిన్న రకాల విధానాలలో ఉపయోగింపబడింది. ఈ గజిబిజీకి కారణము ఆదిమ పండితులు ఐగుప్తీయులు, వారి సొంత స్థానిక భాషల వెలుగులో తర్జుమా చేయడానికి ప్రయత్నించడము. ఈ ఇబ్బందిని తెలియజేసినప్పుడు వారు హీబ్రూ ఒక "ఊహించబడ్డ" పురాతన, పురాణ భాష కావడమే అని ఆరోపించారు. ఐగుప్తు భాషలు కాలమానము (కాలము) ఆధారిత క్రియాపదాలు. ఆరోపించబడ్డ కొన్ని విభిన్న, వ్యాకరణలు వోవ్ అనే అక్షరముతో పరోక్షభూతకాలము లేక అపద్యతన క్రియ భాషామూలకాలకు కలపబడింది. చర్యను దృష్టించడానికి ఇది ఒక ప్రత్యమ్నాయము.

1. చారిత్రాత్మక వృత్తాంతాలలో క్రియావాచకాలు ఒక స్థిర విధాన పద్ధతితో ఒక గొలుసులో ఒకటిగా కలపబడ్డాయి.
2. ముందు పెట్టే *వోవ్* అక్షరము మునుపు ఉన్న క్రియావచనము(లు)తో ఒక ప్రత్యేక సంబంధాన్ని తెలుపుతుంది.
3. సందర్భము మొత్తము ఎప్పుడుగాని క్రియ గొలుసును అర్థము చేసికోవడానికి కీలకము. సెమిటిక్ క్రియవాచకాలు వేరు వేరుగా వివరించలేము.

జె. వాష్ వాట్స్, *ఎ సర్వే ఆఫ్ సిన్టాక్స్ ఇన్ ది హీబ్రూ ఓల్డ్ టెస్టమెంట్,* హీబ్రూ పరోక్ష భూతకాలము మరియు అపద్యతన పరోక్ష భూతకాలములకు ముందు *వోవ్* వాడకములో తేడాలను గమనించింది (52-53 పేజీలు). పర్ఫెక్టు యొక్క ప్రధాన భావము గతము కాగా, *వోవ్* జతచేయడాన్ని బట్టి భౌష్యత్తు కాలములోనికి వ్యవస్థీకరిస్తున్నది. ఇదే ఇంపెర్ఫెక్టు కూడా ఉంది. దీని ప్రధాన ఉద్దేశము వర్తమానము లేక భౌష్యత్తు కాలము కాగా, *వోవ్* చేర్చడాన్ని బట్టి దీనిని గతములోనికి తీసికెళ్ళుతున్నది. *వోవ్* యొక్క సంకలనము ఈ అసహజ కాల మార్పు యొక్క వివరణ కాలమానములో వచ్చే ప్రధాన మార్పు కాదు. పరోక్షభూతకాల *వోవ్* సంకలనము ప్రవచనాలకు బాగా పనిచేస్తుంది, అపద్యతన పరోక్షభూతకాల *వోవ్* వృత్తాంతాలకు బాగా పనిచేస్తుంది (54,68 పేజీలు).

వాట్స్ తన నిర్వచనాన్ని కొనసాగించాడు,

> "*వోవ్* సంయోగము మరియు *వోవ్* క్రమానుగతముల ఒక ప్రధాన తేడాగా క్రింద ఇవ్వబడిన వ్యాఖ్యానాలు ఇవ్వబడినది:
>
> 1. *వోవ్* సంయోగము ఎప్పుడూ ఒక సమాంతరమును తెలియజేయడానికి కనిపిస్తుంది
> 2. *వోవ్* సంయోగము ఎప్పుడూ ఒక వరసను తెలియజేయడానికి కనిపిస్తుంది. ఇక్కడ మాత్రమే క్రమానుగత అపద్యతన పరోక్షగతము వాడబడే *వోవ్* నిర్మాణము. దీనితో సంయోగము చేయబడిన అపద్యతన పరోక్షగతముల మధ్య కలపబడిన సంబంధము బహుశా ఐహిక క్రమము, తార్కిక పర్యవసానము, తార్కిక కారణము లేక తార్కిక వైరుధ్యము కావచ్చు. అన్నిటిలో కూడా ఒక క్రమము ఉంటుంది" (103 పే).

ఇ. భావరూపము (ఇన్ఫినేటివ్) – రెండు రకాల భావరూపాలు ఉన్నాయి

1. భావరూప సంపూర్ణతలు, "ఒక విషయముగా. . .నాటకీయ పరిణామము కొరకు బలముగా, స్వతంత్ర్యముగా, గట్టిగా తెలియజేసే భావాల కొరకు ఉపయోగించేది ఇది. దీనికి సహజముగా వ్రాయబడిన క్రియాపదము ఉండదు, 'టు బి" అనే క్రియ అర్థము చేసికొనవలసి ఉంటుంది, అయితే పదము నాటకీయముగా నిలచి ఉంటుంది" (జె. వాష్ వాట్స్, *ఎ సర్వే ఆఫ్ సిన్టాక్స్ ఇన్ ది హీబ్రూ ఓల్డ్ టెస్టమెంట్,*" 92 పే).

2. భావరూపక నిర్మాణము, ఇవి విభక్తిప్రత్యయములు, సంబంధార్థక సర్వనామములు, నిర్మాణ సంబంధాల ద్వారా వ్యాకరణపరంగా ఒక వాక్యానికి సంబంధించినవి" (91పే).

జె. వైన్ గ్రీన్, *ఎ ప్రాక్టికల్ గ్రామర్ ఫర్ క్లాసికల్ హీబ్రూ* నిర్మాణ స్థితిని వివరించింది:

"ఎప్పుడైతే రెండు (లేక ఎక్కువ) పదాలు ఒక మిశ్రమ భావాన్ని నిర్మించడానికి చాలా దగ్గరగా ఐక్యపరచబడుతాయో, అప్పుడు ఆధారిత పదము (లేక పదాలు) నిర్మాణాత్మక స్థితిలో ఉన్నది (ఉన్నాయి) అని చెప్పబడుతుంది" (44వ. పేజీ).

ఎఫ్. ప్రశ్నార్థకాలు

1. ఎప్పుడూ అవి వాక్యము మొదటిలో కనిపిస్తాయి.
2. ప్రశ్నార్థకాల ప్రాముఖ్యత
   - ఎ. హ –సమాధానాన్ని ఎదురుచూడదు
   - బి. *హాలో'* –గ్రంధకర్త ఒక "ఔను" అనే సమాధానాన్ని ఎదురుచూస్తాడు

వ్యతిరేకార్థాలు

1. అవి ఎప్పుడూ దేనినైతే వ్యతిరేకిస్తాయో వాటి ముందు కనిపిస్తాయి.
2. సర్వసాధారణముగా వచ్చే వ్యతిరేకార్థ పదము *లో'.*
3. *'ఆల్* అనే పదానికి ఒక అనిశ్చిత సహజార్థము ఉండి, ఉద్బోధక, జెస్సివ్ లతో ఉపయోగింపబడుతుంది.
4. *లెబిల్టీ,* అనే పదానికి అర్థము "దాని ప్రకారము. . .కాదు", ఇది భావరూపములతో కలిపి వాడబడుతుంది.
5. *'ఏన్* అనే పదము అసమాపక క్రియతో కలిపి వాడబడుతుంది.

జి. నిబద్ధత వాక్యాలు

1. నాలుగు రకాల నిబద్ధత వాక్యాలు ఉన్నాయి, కొయినే గ్రీకులో ఇవి ప్రధానముగా సమాంతరాలు.
   - ఎ. జరిగిపోయినట్లు ఏదైన జరుగుతుందనే ఊహ లేక ఆలోచన (గ్రీకులో మొదటి తరగతి)
   - బి. నెరవేరడానికి ఏది అసాధ్యమో దాని సత్యదూరము (రెండవ తరగతి)
   - సి. ఏదైతే సాధ్యమో లేక కనీసము వీలుందో అది (మూడవ తరగతి)
   - డి. ఏదైతే కొంత వీలుండి, నెరవేర్పుకు సందేహాస్పదమో అది (నాల్గవ తరగతి)
2. వ్యాకరణ చిహ్నాలు
   - ఎ. నిజమని ఊహించబడింది లేక యదార్థ స్థితి ఎప్పుడూ ఒక ఇండికేటివ్ పెర్ఫెక్టు లేక పార్టిసిపుల్ ఉపయోగించి, సహజముగా ఈ క్రింది వాటి ద్వారా ప్రొటాసిస్ పరిచయము చేయబడుతుంది
     - (1) *'ఇమ్*
     - (2) *కి* (లేక *'ఏషెర్*)
     - (3) *హిన్* లేక *హిన్నే హ*
   - బి. సత్యానికి విరుద్ధ స్థితి ఎప్పుడూ ఒక పెర్ఫెక్టు కోణ క్రియాపదము లేక ఒక పరిచయ పార్టిసిఫుల్ *లు* లేక *లెలే* పార్టిసిఫుల్ తో కలిసి ప్రయోగింపబడుతుంది
   - సి. వీలుకు అతి సమీపములో ఉండే స్థితి ఎప్పుడూ ఇంపెర్ఫెక్టు క్రియాపదము లేక ప్రొటొసిస్ లో పార్టిసిఫుల్, సహజముగా *'ఇమ్* లేక *కి* లు క పార్టిసిపుల్ పరిచయాలు కలగి ఉపయోగింపబడుతాయి
   - డి. వీలుకాని స్థితి ప్రొటాసిస్ లో ఇంపెర్ఫెక్టు సబ్జెంక్టివ్స్ గా ఉపయోగింపబడి, ఎప్పుడూ *'ఇమ్* ను ఒక పరిచయ పార్టిసిఫుల్ గా ఉపయోగిస్తుంది.

# ఈ వ్యాఖ్యానములో ఉపయోగించిన సాంకేతాక్షరాలు (అబ్రివేషన్స్)

| | |
|---|---|
| ఎబి | *యాంకర్ బైబిల్ కామెంటరీస్,* ఎడ్. విలియమ్ ఫోక్స్ వెల్ ఆల్బ్రైట్ అండ్ డేవిడ్ నోయల్ ఫ్రీడ్మెన్ |
| ఎబిడి | *యాంకర్ బైబిల్ డిక్షనరీ* (6 శీర్షికలు), ఎడ్, డేవిడ్ నోయల్ ఫ్రీడ్మెన్ |
| ఎ కె ఓ టి | *యనలిటకల్ కీ టు ది ఓల్డ్ టెస్టమెంట్,* జాన్ జోసెఫ్ ఓవెన్స్ |
| ఎ ఎన్ ఇ టి | *ఏన్షియంట్ నీయర్ ఈస్ట్రన్ టెక్ట్స్,* జేమ్స్ బి. ప్రిచర్డ్ |
| బి డి బి | *ఎ హీబ్రూ అండ్ ఇంగ్లీష్ లెక్జికన్ ఆఫ్ ది ఓల్డ్ టెస్టమెంట్,* ఎఫ్. బ్రౌన్, ఎస్. ఆర్. డ్రైవర్ అండ్ సి. ఎ. బ్రిగ్స్ |
| ఐ డి బి | ది ఇంటర్ప్రెటార్స్ డిక్షనరీ ఆఫ్ ది బైబిల్ (4 శీర్షికలు), ఎడ్. జార్జి ఎ. బట్రిక్ |
| ఐ ఎస్ బి ఇ | *ఇంటర్నె షనల్ స్టాండర్డ్ బైబిల్ ఎన్సైక్లోపీడియా* (5 శీర్షికలు), ఎడ్. జేమ్స్ ఒర్ |
| జెబి | జెరూషలేము బైబిల్ |
| జె పి ఎస్ ఓ ఎ | *ది హోలీ స్క్రిప్చర్స్ అకార్డింగ్ టు ది మెసోరెటిక్ టెక్ట్: ఎ న్యూ ట్రాన్స్లేషన్* (ది జూయిష్ పబ్లికేషన్ సొసైటీ ఆఫ్ అమెరియా |
| కెబి | *ది హీబ్రూ అండ్ యరామిక్ లెగ్జికన్ ఆఫ్ ది ఓల్డ్ టెస్టమెంట్,* లుడ్విగ్ కోహ్లెర్ అండ్ వాల్టర్ బాంగార్టెర్ |
| ఎల్ ఎ ఎమ్ | *ది హోలీ బైబిల్ ఫ్రమ్ ఏన్షియన్ట్ ఈస్ట్రన్ మాన్యుస్క్రిప్ట్స్* (ది పెషిట), జార్జి ఎమ్. లంసా |
| ఎల్ ఎక్స్ ఎక్స్ | సఫ్యూజింట్ (గ్రీక్-ఇంగ్లీష్), జోన్డర్వాన్, 1970 |
| ఎమ్ ఓ ఎఫ్ | *ఎ న్యూ ట్రాన్స్లేషన్ ఆఫ్ ది బైబిల్,* జేమ్స్ మోఫాట్ |
| ఎమ్ టి | మెసోరిటిక్ హీబ్రూ టెక్ట్స్ |
| ఎన్ ఎ బి | న్యూ అమెరికన్ బైబిల్ టెక్ట్స్ |
| ఎన్ ఎ ఎస్ బి | న్యూ అమెరికన్ స్టాండర్డ్ బైబిల్ |
| ఎన్ ఇ బి | న్యూ ఇంగ్లీష్ బైబిల్ |
| ఎన్ ఇ టి | ఎన్ ఇ టి బైబిల్: న్యూ ఇంగ్లీష్ ట్రాన్స్లేషన్, రెండవ బేటా ముద్రణ |
| ఎన్ ఆర్ ఎస్ వి | న్యూ రెవైజ్డ్ స్టాండర్డ్ బైబిల్ |

| | |
|---|---|
| ఎన్ ఐ డి ఓ టి టి ఇ | *న్యూ ఇంటర్నేషనల్ డిక్షనరీ ఆఫ్ ఓల్డ్ టెస్టమెంట్ థియాలజీ అండ్ ఎగ్జెసిస్* (5 శీర్షికలు), ఎడ్. విలియమ్ ఎ. వాన్ జెమెరన్ |
| ఎన్ ఐ వి | న్యూ ఇంటర్నేషనల్ వెర్షన్ |
| ఎన్ జె బి | న్యూ జెరూషలేమ్ బైబిల్ |
| ఓ టి పి జి | *ఓల్డ్ టెస్టమెంట్ పాసింగ్ గైడ్,* టాడ్ ఎస్. బీల్, విలియం ఎ. బాంక్స్ మరియు కొలిన్ స్మిత్ |
| ఆర్ ఇ బి | రివైజ్డ్ ఇంగ్లీష్ బైబిల్ |
| ఆర్ ఎస్ వి | రివైజ్డ్ స్టాండర్డ్ వెర్షన్ |
| ఎస్ ఇ పి టి | ది సఫ్ట్యూజింట్ (గ్రీక్-ఇంగ్లీష్), జోర్డెర్వాన్, 1970 |
| టి ఇ వి | టుడేస్ ఇంగ్లీష్ వెర్షన్, యునైటెడ్ బైబిల్ సొసైటీస్ వారి నుండి |
| వై ఎల్ టి | *యంగ్ లిటరెల్ ట్రాన్స్లేషన్ ఆఫ్ ది హోలీ బైబిల్,* రాబర్ట్ యంగ్ |
| జెడ్ పి బి ఇ | *జోర్డెర్వాన్ పిక్టోరియల్ బైబిల్ ఎన్సైక్లోపీడియా* (5 శీర్షికలు), ఎడ్. మెరిల్ సి. టెన్నే |

# రచయిత నుండి ఒక మాట: ఈ వ్యాఖ్యానము నీకు ఎలా సహాయపడగలదు?

పూర్వమందు ఎప్పుడో ఆత్మ పూర్ణుడై వ్రాసిన గ్రంధకర్తను సరిగా అర్థం చేసుకోవాలంటే బైబిల్ని వ్యాఖ్యానించే ప్రక్రియలో యుక్తసిద్ధమైన మరియు ఆధ్యాత్మికత అను పద్ధతులను అనుసరించవలసి ఉంటుంది. అప్పుడే దేవుని సందేశాని సరిగా అర్థం చేసుకొని ఈ రోజులకు తగ్గట్టుగా అన్వయించుకోగలం.

ఆధ్యాత్మిక విధానం ఎంతో కీలకం అయినప్పటికీ దీనిని సరిగా నిర్వచించడం చాల కష్టం. దేవునికి తన్నుతానుఅప్పగించుకోవడం మరియు ఒప్పుకోవడం అనే అంశాలు ఇందులో ఇమిడి ఉన్నాయి. ఇక్కడ తప్పనిసరిగా దేవుని (1) తెలుసుకోవాలి (2) పరిచర్య చేయాలనే (3) తపన ఉండాలి. ఈ కొనసాగింపులో ప్రార్ధన, ఒప్పుకోలు మరియు జీవన శైలిని మార్చుకోవాలనే తపన ఉండాలి. ఈ ప్రక్రియలో ఆత్మనడిపింపు ఎంతో ప్రధానమై ఉండగా యధార్ధమైన, దైవికమైన క్రైస్తవులు ఎందుకు బైబిల్ను వేరుగా అర్థం చేసికొంటున్నారనేది అంతుపట్టని రహస్యం.

వ్యాఖ్యానించడానికి యుక్తిసిద్ధమైన విధానం చాల సులభం. నిలకడ, విషయము పట్ల నిజాయితీగా ఉండి,మనం మన వ్యక్తిగత లేక మతపరమైన పక్షపాతం లేకుండా ఉండాలి. మన గత చరిత్రలను బట్టి మనమందరం కూడా నియంత్రించబడ్డాము. ఎవరుగాని తటస్థంగా లేక మధ్యస్తంగా వ్యాఖ్యానించ లేరు.ఇలా ఏకపక్షత లేకుండ ఉండాలంటే మూడుమూల వివిరణ సూత్రాలను ఈ విశ్లేషణ స్వాగతిస్తుంది.

**మొదటి మూల సూత్రం**

బైబిల్ లోని పుస్తకం ఏ ప్రత్యేక చారిత్మారక సందర్భంలో వ్రాయబడినదో గుర్తించడమే మొదటిమూల సూత్రం. తెలియచెప్పడానికి ఆది గ్రంథకర్తకు ప్రత్యేక ఉదేశ్యం ఒకటి ఉంటుంది. ప్రాచీన, ప్రధమ మరియు దైవావేశిత గ్రంధకర్త తెలియచేయలనుకొన్న అర్థం తప్ప మరొక అర్థం మనకు కలగకూడదు. తన భావమే గాని – మన సొంత చరిత్ర సంభంధమైన, ఆవేశపూరితమైన, సంస్కృతి పరమైన, వ్యక్తిగత లేక మత పరమైన భావమై ఉండకూడదు – ఇదే కీలకం. వ్యాఖ్యానంతో పాట, దానిని జీవితానికి వర్తింప చేసికోవడం అనేది అంతర్భాగమై ఉండాలి. అయితే దీనిని ముందుతనకు అన్వర్తించుకొని ఆ తరువాత వ్యాఖ్యానించడమే సరియైన పని. బైబిల్ మూల వాక్యానికి ఒకే ఒక అర్థం ఉంటుందని నొక్కి చెప్పబడింది.

ఆది గ్రంధకర్త ఆత్మ నడిపింపుతో ఆ రోజులలో ఏమి తెలియ చెప్పదలంచుకోన్నాడో అదే అసలు ఉద్దేశ్యం. ఈ ఒకే ఉద్దేశ్యాన్ని విభిన్న సంస్కృతులకు, సందర్భాలకు తగినట్లు అన్వర్తించుకొనే అవకాశం ఉంది. అయితే ఈ అన్వర్తన అసలు గ్రంథకర్తయొక్క ఉద్దేశ్యంతో ఆనుసంధానమై ఉండాలి. ఈ కారణంతోనే బైబిల్ లోని ప్రతి పుస్తకానికి ముందు పరిచయ మాటలతో ఈ విశ్లేషణ అభ్యాస శిక్షణ రూపించ **బడినది.**

**రెండవ మూల సూత్రం**

సాహిత్యానికి సంభందించిన వాటిని గుర్తించడం రెండవ మూల సూత్రం. బైబిల్ లోని ప్రతి పుస్తకం ఐక్య పరచి యున్నఒక సాధకము. ఒక సత్యాని తీసుకొని మరొక సత్యాని విడిచిపెట్టే అధికారం వ్యాఖ్యాతలకు లేదు. అందుచేత ఒక్కొక్క సాహిత్యాన్ని విడమర్చి చెప్పేముందు మొత్తం బైబిల్ పుస్తకం యొక్క పూర్తి ఉద్దేశాన్ని మనం అవగాహన చేసుకోవాలి. విడి భాగాలు - అధ్యాయాలు , పంక్తులు, లేక వాక్యాలు - మొత్తం అర్థాన్ని ఇవ్వలేవు. వ్యాఖ్యానం లో ఊహించిన మొత్తం విషయమే విడి భాగాలకు ప్రేరకం కావాలి. అందుచేతనే విద్యార్థి సులభముగా విశ్లేషించు కొనుటకు వీలుగా సాహిత్యం పద్దులు (పారాగ్రాఫ్) గా ఈ విశ్లేషన అబ్భ్యాస శిక్షణ గా రూపిందించ బడినది. పద్దులు, అలాగే అధ్యాయాల విభజనలు దైవావేశముచే చేయబడినవి కావు గాని మనకున్న ఆలోచన భాగాలకు అవి సహాయ పడగలవు.

వాక్యాలు, ఉప వాక్యాలు, అసంపూర్ణ వాక్యాలు లేక పదముల స్థాయిని బట్టి గాక – పద్దుల (పారాగ్రాఫ్ లన) స్థాయిని బట్టి మాత్రమే వ్యాఖ్యానించడం ఎంతో కీలకం. అప్పుడే బైబిల్ గ్రంధకర్తఉద్దేశించిన అర్థాన్ని చెప్పగలం. పేరాగ్రాఫ్ ఒక విషయాన్ని ఐక్య పరుచుటకు ఆధారం. దీనినే ఇతివృతం లేక స్థానిక వాక్యం అని అంటారు. పేరాగ్రాఫ్ లోని ప్రతి పధం, అనంపుర్ణ వాక్యం, ఉప వాక్యం మరియు వాక్యం ఏదోలా ఐక్య

సారాంశానికి సంబంధించి ఉంటుంది. అవి దీనిని మితం, విస్తరణ, వివరణ, మరియు/లేక ప్రశ్నిస్తాయి. యుక్తమైన వ్యాఖ్యానానికి నిజమైన కీలకం ఏమిటంటే పేరాగ్రాఫ్ పిమ్మట పేరాగ్రాఫ్ లలో గ్రంథకర్త ఆలోచనను ఎలా సాగించి బైబిల్ పుస్తకాన్ని వ్రాసాడో అలాగే మనం కూడా అనుసరించడం. అలా చేయడానికి వివిన్న ఆధునిక ఇంగ్లిష్ తర్జుమాలను విద్యార్థి పోల్చు కోవడానికి వీలుగా ఈ పఠణ వ్యాఖ్యానం రూపొందించబడింది. ఈ తర్జుమాలు విభిన్న తర్జుమా సిద్ధాంతాలను కలిగి ఉన్నాయి గనుక వీటిని ఎన్నుకోవడం జరిగింది.

1. ది యునైటెడ్ బైబిల్ సొసైటిస్ గ్రీక్ టెక్స్ట నాల్గవ సారి సవరించి వ్రాయబడినది (యు.బి.ఎస్4). ఈ పాఠం ఆధునిక మూల పాఠ పండితుల ద్వారా పేరాగ్రాఫ్ లు చేయబడింది.

2. ది న్యూ కింగ్ జేమ్స్ వర్షన్ (ఎన్.కె.జె.వి) తెక్తుస్ రేసెప్తుస్ అని పిలువబడే గ్రీక్ పారంపర్య చేతివ్రాత ఆధారంగా పదానికి పదం ఉన్నదున్నట్లు తర్జుమా చేయబడింది.

౩. ది న్యూ రివైజ్డ్ స్టాండర్డ్ వెర్షన్ (ఎన్ ఆర్ ఎస్ వి) సరిదిద్దిన పదానికి పదం తర్జుమ. ఇది రెండు ఆధునిక తర్జుమలకు మద్యస్థంగా ఉంటుంది. దీని పేరాగ్రాఫ్ విభజన కథావిషయాన్ని గుర్తించడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది.

4. ది టుడేస్ ఇంగ్లిష్ వెర్షన్ (టి ఇ వి) యునైటెడ్ బైబిల్ సొసైటీ వారిచే ముద్రింప బడిన చలన శీలతకు సరిసమానమైన తర్జుమ. ఇది బైబిల్ను ఎలా తర్జుమా చేసిందంటే ఒక ఆధునిక ఆంగ్ల భాష మాట్లాడే లేక చదివే వ్యక్తి గ్రీక్ అర్థాలను అవగాహన చేసికొ గలిగేటట్లు చేసింది. పలుమార్లు, ప్రత్యేకించి సువార్తలలో, ఇది విషయాన్ని బట్టి కాకుండా వక్తను బట్టి పేరాగ్రాఫ్ లను విభజించింది. ఎన్ ఐ వి కూడా ఇలాగే చేసింది. వ్యాఖ్యత ఉద్దేశ్యలకు ఇది ఉపయోగపడదు. గుర్తించవలసిన ఆసక్తికరమైన విషయం ఏమిటంటే యు బి ఎస్ మరియు టి ఇ వి రెండు కూడా ఒకే వాస్తువికత నుండి ముద్రింప బడినప్పటికి, వాటి పేరాగ్రాఫ్ ల విధానం వేరు.

5. ది జరుసలేము బైబిల్ (జె బి) ఫ్రెంచ్ కాతోలిక్ తర్జుమా ఆధారం చేసుకొని చేయబడిన చలనశీలతకు సరిసమానమైన తర్జుమా. యూరోపు దేశస్థుల కోణంలో పేరాగ్రాఫ్ లను సరి పోల్చుకోవడానికి ఇది చాల సహాయపడుతుంది.

6. 1995 లో ఆధునీకరించి ముద్రించిన న్యూ అమెరికన్ స్టాండర్డ్ బైబిల్ (ఎన్ ఏ ఎస్ బి), పదానికి పదం వివరణ పేరాగ్రాఫ్ లను అనుసరించింది.

**మూడవ మూల సూత్రం**

బైబిల్ పదాలను లేక వాక్యాలను ఆకళింప చేసికొని వీలైనంత విస్తృతంగా అర్థం చేసికోవడానికి విభిన్న బైబిల్ తర్జుమాలను చదవడమే మూడవమూల సూత్రం. చాలాసార్లు ఒకే గ్రీకు పదం లేక వాక్యం ఎన్నో రకాలుగా అర్థమవుతుంది. ఈ విభిన్న తర్జుమాలు గ్రీకు చేతివ్రాతలో ఉన్న తేడాలను గుర్తించి వివరించు కొనడానికి ఉపయోగ పడుతాయి. ఇవి మత సిద్ధాంతాలను ప్రభావితం చేయవుగాని, దైవావేశంతో ఆసలు గ్రంథకర్త వ్రాసిన అసలు పాఠము తిరిగి పొందడానికి సహాయ పడుతుంది.

ఒక విద్యార్థి యొక్క సొంత తర్జుమాను సరి చూసుకోవడానికి ఈ వ్యాఖ్యానము ప్రయత్నిస్తుంది. ఇది ఖచితత్వం కోసం కాదు గాని సమాచారానికి మరియు ఆలోచన రేకెతించడాని కోసం. చాలాసార్లు ఇతర తర్జుమాలు మనలను మరీ సంకుచితగా, పిడివాదులు గా మరియు మత వర్గీయులు కా కుండా ఉండటానికి సహాయపడుతుంది. ప్రాచీన పా ఠము ఎంత సందిగ్ధమైనదో గుర్తించడానికి తర్జుమా ధారుడు అనేక తర్జుమాలను పరిగణనలోకి తీసుకోవాలి. బైబిలే సత్య మార్గం అని చెప్పుకొనే క్రైస్తవుల మధ్యలో కొంచం కూడా అంగీకారం లేక పోవడం ఎంతో ఆశ్చర్యం కలిగిస్తుంది. చరితాత్మక నియంత్రుడ నైన నన్ను ఈ సూత్రాలు ఆ స్థితి నుండి బయట పెట్టి పూర్వ మూల అంశాల కొరకు పోరాడుటకు బలవంత పెట్టింది. మీకు కూడా ఇది ఒక అశీర్వాదంగా ఉండగలదని నా ఆశ.

బాబ్ యుట్లే
ఈస్ట్ టెక్సాస్ బాప్తిస్ట్ యునివర్సిటీ
జూన్ 27, 1996

# బైబిలును చక్కగా చదవడానికి ఒక మార్గదర్శిని:
# సత్యాన్ని నిర్ధారించుకొనుటకు ఒక సొంత పరిశోధన

మనం సత్యాని తెలిసికోగలమా? అది ఎక్కడ ఉంటుంది? తర్కానుసారముగా దీనిని మనం కనుగొనగలమా? దీనికి అంతిమ ప్రమాణం ఉందా? మన జీవితాలను, మన ప్రపంచాన్ని నడిపించగల సంపూర్ణతలు ఏవి? జీవితానికి అర్థం ఉందా? మనం ఎక్కడికి వెళ్ళుతున్నాము? ఈ ప్రశ్నలు – విచక్షణ గల ప్రజలను వేధించే ప్రశ్నలు – ఆదికాలం నుండి ఇవి మనుష్యుల మేధస్సును పట్టి పీడిస్తున్నాయి (ప్రసంగి 1:13-18; 3:9-11). నా జీవిత పరిపూర్ణ కేంద్రియత కొరకు నేను చేసిన నా సొంత పరిశోధన నాకు గుర్తుంది. నా యౌవ్వన వయస్సులోనే నేను క్రీస్తును అంగీకరించాను. తొలుత ఇందుకు కారణం మా కుటుంభం లోని ఇతరుల సాక్షాలు. అయితే నేను పెద్దవాణ్ణి అయ్యే కొద్ది నా గురించి, నా ప్రపంచాన్ని గురించి ప్రశ్నలూ నాతో పాటు పెద్ద వైనాయి. కేవలం సాంప్రదాయ మరియు మత సంబంధించిన నానుడు నేను చదివిన అనుభవాలకు లేక సంఘర్షణలకు అర్థాన్ని ఇవ్వలేక పోయాయి. అవి నా అస్పష్టత, పరిశోధన, ఆత్రుత కలిగిన రోజులు. నేను నివసించే కఠిన ప్రపంచం మృదువైన నాకు అనేక పర్యాయాలు నిరాశనే మిగిల్చింది.

చాలమంది ఈ ముగింపు ప్రశ్నలకు సమాధానాలు ఉన్నాయని చెప్పుకొన్నారు, గాని పరిశోధించినా మీదట నేను కనుగొన్నది ఏమిటంటే వీరి సమాధానాలన్నీ (1) సొంత వేదాంతాలు (2) పురాతన నమ్మకాలు (3)సొంత అనుభవాలు (4) మానసిక దృక్పధం లను ఆధారం చేసుకొన్నాయి. నాకు కొంత మేరకు పరిశీలన, కొంత ఋజువు, కొంత విచక్షణ లాంటి ఆధారాలు నా ప్రపంచ దృక్పధానికి, నా సంపూర్ణ కేంద్రియతకు, నా జీవన కారణానికి అవసరము.

ఇవన్ని నా బైబిల్ అధ్యయనంలో కనుగొన్నాను. తరువాత నా నమ్మకాన్ని దృడపరచుకోనేందుకు ఋజువుల కొరకు వెదకటం ప్రారంభించాను. అందులో భాగంగా నేను కనుగొన్నవి: (1) బైబిలు కున్న పురావస్తు శాస్త్రంచే నిర్ధారింపబడి నమ్మదగిన చరిత్ర (2) పాత నిబంధనలోని ప్రవచనాల ఖచ్చితత్వం, (3) పదహారు వందల సంవత్సరాల ఉత్పాదనఅయిన ఐక్యత గలిగిన బైబిల్ సందేశం , మరియు (4) జీవితాలు శాశ్వతంగా బైబిల్ తోఉన్న సం బంధాన్ని బట్టి మార్చబడ్డాయి అని ప్రజల ఇచ్చినసొంత సాక్షాలు. క్రైస్తవత్వం, విశ్వాసం మరియు నమ్మకాల ఐక్య పద్ధతి కలిగిఉంది, మానవ జీవితం లోని క్లిష్టమైన ప్రశ్నలతో వ్యవహరించగల సామర్థ్యం దీనిని ఉన్నది. ఇది నాకు విచక్షణ గల చట్రాన్ని మాత్రమేకాదు, బైబిల్ విశ్వాస్యతలో నాకు కలిగిన అనుభవ ఉద్రిక్త ఆనందాన్ని, నిలకడను కూడా ఇచ్చింది.

క్రీస్తును లేఖనాల ద్వార అర్ధ చేసుకొన్న ప్రకారం నా జీవితానికి పరిపూర్ణత దొరికిందనుకొన్నాను. ఇది ఒక ఉత్తేజక అనుభవము, వ్యాకులము నుండి విడుదల. అయినప్పటికి, ఈ గ్రంధానికి ఇన్ని విభిన్న అర్థాలున్నాయన్న వాదన, అదీమరెక్కువగా కొన్నిసార్లు ఒకే సంఘాల లోపల ఉందని తెలుసుకొన్న మొదట్లో నేనెంత విభ్రాంతికి, బాధకు గురైయ్యానో, నాకింకా గుర్తుంది.బైబిల్ యొక్క దైవావేశాన్నిధ్రుడపరుచుట మరియు నాణ్యపరుచుట అనేది కేవలం ప్రారంభమే గాని, ముగింపు కాదు. లేఖనం లోని కష్టమైన చాల భాగాలను చాలామంది తేడాగా మరియు వాదించునట్లు వ్యాఖ్యానించి, మాదే న్యాయమైనదని ఆరోపించుకోనుచుండగా వీటిని నేనుఎలా పరీక్షించాలి లేక త్రోసిపుచ్చాలి?

ఈ కార్య భారమే నా జీవిత గురిగా మరియు విశ్వాస యాత్రగా మారింది. క్రీస్తులో నాకున్న విశ్వాసం ఈ క్రింది వాటిని కలిగించాయని నాకు తెలుసు (1) ఇది నాకు గొప్ప సమాధానము మరియు సంతోషము కలిగించింది. నా సంస్కృతి తారతమ్యాల మధ్య సత్యాల కోసం నా మనస్సు ఆరాటం (నవీనత-తరువాత); (2) మత విభేధ వితండవాద పద్దతులు (మత ప్రపంచాలు); మరియు (3) మత శాఖల అహంకారము. పురాతన సాహిత్యాని వ్యాఖ్యానించ డానికి న్యాయమైన అందుబాటుకు నేను వెతుకుతున్నపుడు, నాలోనే చరితాత్మక, సంస్కృతి పరమైన, మతపరమైన మరియు అనుభవపరమైన పక్షపాతం ఉందని కనుగొని ఆశ్చర్యపడ్డాను.కేవలం నా సొంత కోణాలను

దృఢపరచుకొనుటకు అనేక సార్లు బైబిల్ చదివే వాడిని. నా సొంత అబద్రతలను మరియు అసమగ్రత పిడివాదంతో బలపరచుకోవడానికి ఇది ఉపయోగపడేది. ఇలా చేశానని గ్రహింపుకొచ్చినప్పుడు ఎంత బాధపడ్డానో!

నేను ఎప్పటికీ నా సంపూర్ణ లక్ష్యాన్ని నెరవేర్చకోలేకపోయినా, నన్ను పక్షిపాతిని చేసే విషయాలు ఎక్కడ ఉన్నాయో వాటిని కనుగొని గుర్తించిట వలన, బైబిల్ని చదువుటలో కొంత ప్రావిణ్య తను పొంద గలిగాను. నేను చెప్పలనుకోన్నవి చెప్పనీయకుండా నన్ను అడ్డుకోనేవేవో గుర్తించి నప్పుడు నాలోని పక్షపాత ధోరణిని తగ్గించుకోగాలిగాను. వాటినుండి విడుదల పొందలేదు గాని సొంత బలహీనతలను ఎదుర్కొన గలిగాను. చాలాసార్లు వ్యాఖ్యానకుడే మంచిగా బైబిల్ చదవడానికి అతి చెడ్డ విరోధి!

నేను బైబిలే చదివేటప్పుడు నాకున్నకొన్ని పుర్వోహాలు వ్రాస్తాను, వాటిని బట్టి నీవు, చదవరిగా నాతో పరిశీలించు కోవచ్చు:

## I. పుర్వోహాలు

(1) ఒక సత్య దేవుని స్వయంగాతన్నుతాను తెలియ జేసికొన్న ఒకేఒక దైవావేశ గ్రంధం బైబిల్ అని నా నమ్మకము. కాబట్టి ఒక ప్రత్యేక చారిత్మారక పరిస్థితిలో, ఒక మానవ రచియిత ద్వారా అసలు దైవ రచియిత (ఆత్మ)యొక్క ఉద్దేశ వెలుగులో ఇది వ్యాఖ్యానించ బడాలి.

(2) బైబిల్ ఒక సామాన్యమైన వ్యక్తిగా – ప్రజలందరి కొరకు వ్రాయబడినది నా నమ్మకం. ఒక చారిత్రాత్మక మరియు సాంస్కృతిక సందర్భంలో దేవుడు తనను తనే అనుగుణ్య పరచుకొని మనతో స్పష్టంగా మాట్లాడాడు. దేవుడు సత్యాని దాచుకోలేదు – మనకు విపులంగా అర్ధం కావాలని ఆశించాడు. కనుక తన రోజుల కాంతిలో తప్ప మన రోజులకు తగినట్టుగా దీనిని వ్యాఖ్యానించ కూడదు. బైబిల్ ను మొట్టమొదట వినిన లేక చదివిన వారికి కలగని అర్ధం మనకు కలగకూడదు. మామూలు మనుష్యులు మాట్లాడుకొనే ధోరణిలో మరియు అర్ధం చేసుకోనేటట్లు ఇది ఉండాలి.

(3) బైబిల్ అంతటిలో కూడా ఒకే సమాచారం మరియు ఒకే ఉద్దేశ్యం ఉందని నా నమ్మకం. ఇందులో కష్టమైన లేక ప్రతికూలమైన వాక్యాలున్నప్పటికి, దీనిని ఇదే విభేధించుకొనదు. కాబట్టే బైబిల్ కు మంచి వ్యాఖ్యత ఎవరంటే- బైబిలే.

(4) అసలు మరియు దైవావేశ గ్రంధకర్తఇచ్చ ప్రకారం బైబిల్ లోని అన్నివాక్యాలకు ఒకే ఒక అర్ధం ఉందని నా నమ్మకం. అసలు గ్రంథకర్త ఉద్దేశ్యం ఖచ్చితంగా ఏంటో మనకు ఎప్పటికి అర్ధం కానప్పటికీ, ఎన్నో సూచికలు మనలను ఈ దశలో నడిపిస్తాయి:

(ఎ) సందేశాన్ని వ్యక్తం చేయడానికి ఎన్నుకొన్న రకం (సాహిత్యానికి సంబంధించిన రకం)

(బి) లేఖనాలను సేకరించిన చారిత్రాత్మక విధానం లేక/మరియు ప్రత్యేక సందర్భం

(సి) పుస్తకం మొత్తం యొక్క సాహిత్య సందర్భంతో పాటు ఒకొక్క సాహిత్య భాగం

(డి) ప్రతి వాచిక భాగం మొత్తం సందేశంతో ఏకీభవించినట్లుగా మూలగ్రంద రూపకల్పన

(ఇ) సందేశాన్ని చెప్పడానికి ఉపయోగించిన ప్రత్యేక వ్యాకరణ ఆకృతి

(ఎఫ్) సందేశాన్ని తెలియపరుచుటకు ఉపయోగించిన పదజాలం

గ్రంధంలోని భాగాలను చదివేటప్పుడు పైన చదివిన రంగాలు మన లక్ష్యమై ఉండాలి. బైబిల్ ను బాగా చవడానికి నా విధానం వివరించడానికి మునుపు, విబిన్న వ్యాఖ్యానాలకు కారణమైన సరి కాని కొన్ని పద్ధతుల ఉపయోగాన్ని గురించి వర్ణిస్తాను. ఆ హేతుకలను కచ్చితంగా వదిలి వేయాలి:

## II. సరి కాని పద్దతులు

(1) బైబిల్ లోని సాహిత్య సందర్భానుచిత పుస్తకాలను పట్టించుకోకుండా, ప్రతి వాక్యాన్ని, అసంపూర్ణ వాక్యాలను, ఇంకాచెప్పాలంటే విడి విడి గా పదాలను సహితం గ్రంథకర్త తలంపులతో లేక విశాల ఉద్దేశ్యాలతో సంబంధం లేని వివరణలనుకూడా సత్యాలననే చెప్పడం. దీన్నే తరుచుగా "ప్రూఫ్-టెక్స్టింగ్" అని పిలుస్తారు.


(2) పుస్తకాల యొక్క చారిత్రాత్మక సందర్భాలను త్రోసిపుచ్చి, వాటికి బదులుగా ఏవైతే మూల గ్రంధానికి కొద్దో గొప్పో లేక అసలు బలపరచదో వాటిని పొందుపరచడం.

(3) పుస్తకాల యొక్క చారిత్రాత్మక సందర్భాలను త్రోసిపుచ్చి,ఏదో ఇది ఇప్పటి క్రైస్తవ వ్యక్తుల కోసం వ్రాయబడిన ఉదయపు వార్తాపత్రికలాగా చదవడం.


(4) పుస్తకాల యొక్క చారిత్రాత్మక సందర్భాలను దృష్టాంతముల ద్వార త్రోసిపుచ్చి, ఆది గ్రంధకర్త ఉదేశ్యం తోగాని, తొలుత వినినవారితో గాని అసలు సంభంధం లేని తత్వ/వేదాంత జ్ఞానం తో సందేశాన్ని ఇవ్వడం.

(5) ఒకని సొంత మత పద్ధతులను, చిన్న సిద్ధాంతాలను, సమకాలీన అంశాలు ఏవైతే అసలు గ్రంథకర్త ఉద్దేశ్యాలకు సంభందించ లేదో వాటిని ఉంచి, అసలు సందేశాన్ని త్రోసిపుచ్చి మార్చి వేయడం. తరచుగా ఈ విపరీతము ఎప్పుడు జరుగుతుందంటే ఉపన్యాసకుడు తొలుత బైబిల్ ని తనకు అనుకూలంగా మార్చి చదివినప్పుడు. దీనినే మామూలుగా "రీడర్ రెస్పాన్స్" ("గ్రంధం-నాకు -తోచినట్లు"వ్యాఖ్యానము) సూచిస్తారు.

అన్ని మానవ వ్రాతమూలక సమాచారాలలో కనీసం మూడు సంబంధించిన అంతర్భాగాలను కనుగొనవచ్చు:




గతంలో ఈ మూడింట్లో ఏదో ఒక అంశాన్ని పలు రకాల చదివే పద్ధాతుల కొరకు వాడేవారు . అయితే నిజంగా ధైవవేశామైన బైబిల్ ను నొక్కి పలకాలంటే , ఈ క్రింది సవరించిన రేఖాచిత్రం ఎక్కువ అనుగుణమైనది:




వాస్తవానికి వివరణ ప్రక్రియలో అంతర్భాగాలైన ఈ మూడింటిని పొందు పరచాలి. అయితే పరిశీలన చేసికోవడానికి మొదటి రెండు అంతర్భాగాల పైన నా వ్యాఖ్యానము కేంద్రీకరింప బడింది: మూల గ్రంధకర్త మరియు మూల వాక్యము. నాకు వచ్చిన నిందలకు నా ప్రతిస్పందన (1) మూలపాఠాన్ని దృష్టాంతముగా లేక ఆధ్యాత్మికంగా చేయడం మరియు (2) "రీడర్ రెస్పాన్స్ " వ్యాఖ్యానము (ఏమి నాకు అర్థమైనదో ). నిందలు ప్రతి రంగంలో వస్తాయి. మన మెప్పుడు మన హేతువులను, పక్షపాత ధోరణలను, సాంకేతిక పరిజ్ఞానాలను మరియు అన్వయాలను తనిఖి చేసుకొంటూ ఉండాలి. అయితే మన వ్యాఖ్యానాలకు కొలబద్దలు, హద్దులు, శూచకాలు లేనట్లయితే తనిఖి చేసుకోవడం

ఎలా? ఇక్కడే నేను వీలైన విలువైన వ్యాఖ్యన మివ్వడానికి గ్రంథకర్త యొక్క ఉద్దేశం మరియు మూల గ్రంథ విధానము నాకు శూచకాలను అందించాయి.

చదవడానికి తగని సాంకేతిక పరిజ్ఞానం విషయంలో, మంచిగా బైబిల్ చదవడానికి మరియు వ్యాఖ్యానించడానికి ఎన్నుకోవలసిన విధానాలు ఏవి? అవే స్థిరంగా కొనసాగడానికి మరియు పరిశిలించుకోవడానికి వీలవుతుంది.

## III. చక్కగా బైబిల్ చదవడానికి వీలైన అందుబాట్లు

ఈ సందర్భం లో ఒకే రకమైనవాటిని వ్యాఖ్యానించడానికి అవసరమయ్యే ప్రత్యేక మెళుకువలు గురించి నేను వివరించడం లేదు గాని అన్ని బైబిల్ వ్యాక్యాలకు ఉపయోగపడే ధృడమైన గూడార్ధం నిచ్చే సహజ సూత్రాలను చెపుతాను. ప్రత్యేక రకాల పుస్తకాలను అర్ధం చేసికోవడానికి చదవ వలసిన మంచి పుస్తకం ఏదంటే *హౌటు రీడ్ ద బైబిల్ ఫార్ ఆల్ ఇట్స్ వర్త్* రచయితలు: గోర్డాన్ ఫీ మరియు డగ్లాస్ స్టుర్ట్, ముద్రణ: జోన్దేర్వన్

తొలుత నా విధానం చదువరి పరిశుద్ధాత్మవలన వెలిగింపబడుట పైన కేంద్రికరించాను. అలా వెలిగింప బడుట నాలుగు వ్యక్తిగత పఠన వృత్తాల ద్వార జరుగుతుంది. ఇది ఆత్మను, గ్రంధ విషయాన్ని మరియు చదవరిని ప్రాధమికంగా ఉంచుతుందే గాని రెండవది గా కాదు. ఇది చదువరిని అనుచిత వ్యాఖ్యాతల ప్రేరణ నుండి కూడా రక్షిస్తుంది. నేనిలా చెప్పడం విన్నాను: "బైబిల్ వ్యాఖ్యానలకే పరిమితమైపోయింది"అని. ఇది వ్యాఖ్యానాలను తక్కువ చేయడం కాదు గాని ఉపయోగించడానికి సరియైనసందర్భం ఉండాలన్న విన్నపము.

గ్రంథ వాక్యాల ద్వారానే మన వ్యాఖ్యానాలను మనం బలపరచుకో గలగాలి. కనీస పరిశీలకు మూడు ప్రాంతాలు లభ్యము.

1. మాతృక గ్రంథకర్త యొక్క
    a. చారిత్రాత్మక పరిస్థితి
    b. సాహిత్య సందర్భం
2. మాతృక గ్రంథకర్త యొక్క ఎన్నిక లోని
    a. వ్యాకరణ నిర్మాణములు (వాక్య లక్షణం)
    b. సమకాలీన పద ప్రయోగం
    c. రచనకు సంబంధించిన రకం
3. సముచితము అంటే మన అర్ధం
    a. పొంతనగల సమమైన వాక్యాలు
    b. మత సిద్ధాంత సంభందాలు (వైవిధ్యాలు)

మన వ్యాఖ్యానాలకు తగిన కారణాలు మరియు తార్కాణాలు మనం అందించ గలిగి ఉండాలి. మనయొక్క విశ్వాసానికి మరియు చర్యలకు బైబిల్ ఒకటే మనమూలాధారం. విచారమేమిటంటే ఇది ఏమైతే బోధిస్తున్నదో లేక నొక్కిచె ప్పు తున్నదో దానిని తరచుగా క్రైస్తవులు అంగీకరించరు. ఇదిమొదట బైబిల్ కోసం ప్రేరేపిపబడడానికి చెప్పుకొనుట కు స్వఅపజయము, తరువాత ఇది ఏమైతే బోధిస్తుందో లేక ఏదైతే అవసరమై ఉందో దానిని విశ్వసులచేత అంగీకరించకుండ చేస్తుంది!

వ్యాఖ్యాన ప్రావీణ్యత కొరకు రూపించబడిన నాలుగు పఠనా వలయాలు:

### A. మొదటి పఠనా వలయం

1. పుస్తకాన్ని ఒక్కసారిగా చదివి పూర్తి చేయి. వీలైతే వేరొక తర్జుమా సిద్ధాంతం తో, మరో తర్జుమా లో ఇంకొకమారు చదువు.
    a. పదానికి పదం (ఎన్ కె జె వి , ఎన్ ఎ ఎస్ బి , ఎన్ ఆర్ ఎస్ వి)
    b. శక్తితో సరిసమానమైన (టి ఇ వి, జె వి)

c. భావానువాదం (లివింగ్ బైబిల్, యాంప్లిఫైడ్ బైబిల్)

2. మొత్తం పుస్తకం యొక్క మూల ఉద్ధేశ్యం కొరకు చూడండి. ఇతివృత్తం గుర్తించండి.

3. (వీలైతే) ఇతివృత్తాన్ని లేదా మూల ఉద్దేశ్యాన్ని సూచించే ఒక సాహిత్య భాగాన్ని, ఒక అధ్యాయాన్ని, ఒక పేరా గ్రాఫ్ ను లేక ఒక వాక్యాన్ని పేరుపరచండి.

4. ప్రధానమైన సాహిత్య రకాన్ని గుర్తించు

a. పాత నిబంధన గ్రంధం

(1) హీబ్రు వృతాంతం

(2) హీబ్రు కావ్యము (జ్ఞాన సాహిత్యము, కీర్తనలు)

(3) హీబ్రు ప్రవచనాలు (గద్యము, పద్యము)

(4) ధర్మశాస్త్రం

b. క్రొత్త నిభందన గ్రంధం

(1) వృత్తాంతాలు (సువార్తలు, అపోస్తుల కార్యాలు)

(2) ఉపమానాలు (సువార్తలు)

(3) ఉత్తరాలు/పత్రికలు

(4) పైన చెప్పబడిన వాటి సాహిత్యము

**B. రెండవ పఠన వలయం**

1. మళ్ళీ ఒకసారి మొత్తం పుస్తకాన్ని చదవండి, ప్రాముఖ్యమైన అంశాలు లేక సంగతుల కోసం వెతకండి.

2. ప్రధానమైన అంశాలను గుర్తించి, వాటి ముఖ్య విషయాలను సంగ్రహముగా వ్రాసుకోండి.

3. మీ ఉద్దేశ్యానికి సంబంధించిన వాఖ్యలను పరిశీలించి విశాల పరచుకోండి.

**C. మూడవ పఠన వలయం**

1. మళ్ళీ మొత్తం పుస్తకాన్ని చదవండి, వ్రాయబడిన బైబిల్ గ్రంధంలోంచే చారిత్రాత్మక పరిస్థితులను, ప్రత్యేక సందర్భాలను గుర్తించండి.

2. బైబిల్ గ్రంధంలో ప్రస్తావించిన చారిత్రాత్మక సమాచారాలను పట్టిక చేయండి.

a. గ్రంధ కర్త

b. తారీఖు

c. పొందినవారు

d. వ్రాయడానికి గల ముఖ్య కారణం

f. వ్రాసే ఉద్దేశ్యానికి సంబంధించిన సాంస్కృతిక కోణాలు

e. చారిత్రాత్మక ప్రజలు మరియు సంఘటనల అన్వయము

3. బైబిల్ గ్రంధంలో ఏ భాగానైతే వ్యాఖ్యానిస్తున్నావో దాని రూపురేఖను పేరాగ్రాఫ్ స్థాయిలో విస్తరించుకో. సాహిత్య భాగాన్ని ఎప్పుడూ గుర్తించి రూపించుకో. ఇది చాలా అధ్యాయాలు కావచ్చు లేక పేరాగ్రాఫ్ లు కావచ్చు. ఇది అసలు గ్రంథకర్త యొక్క తర్కాన్ని మరియు విషయము యొక్క నిర్మాణాన్ని అనుసరింప చేస్తుంది.

4. నీవు చదివే విధానాన్ని ఉపయోగించుకొని చారిత్రాత్మక పరిస్థితులను పరిశీలించుకో.

**D. నాల్గవ పఠన వలయం**

1. ప్రత్యేకమైన సాహిత్య భాగాన్ని విబిన్నమైన తర్జుమాలో మరొకసారి చదవండి

అ. పదానికి పదం (ఎన్ కె జె వి, ఎన్ ఎ యస్ బి, ఎన్ ర్ ఎస్ వి)

బ. శక్తితో సరిసమానమైన (టి ఇ వి, జె వి)

సి. భావానువాదం (లివింగ్ బైబిల్, యాంప్లిఫైడ్ బైబిల్)

2. సాహిత్యం లేక వ్యాకరణ నిర్మాణాల కొరకు చూడండి

అ. మళ్ళీ మళ్ళీ వచ్చిన వచనాలు, ఎపెసి1:6,12,13

బ. మళ్ళీ మళ్ళీ వచ్చిన వ్యాకరణ నిర్మాణాలు, రోమా 8:31

చ. విభేధించు కొనే అంశాలు

3. క్రింద ఉన్న అంశాలను గుర్తించండి

అ. ప్రాముఖ్యమైన షరతులు

బ. అసాదారణ షరతులు

చ. ముఖ్యమైన వ్యాకరణ నిర్మాణాలు

ద. విశేషించి కష్టమైన పదాలు, ఉప వాక్యాలు, మరియు వాక్యాలు

4. పొంతన ఉన్న సమాంతర విషయాలు

a. ఈ క్రిందవి ఉపయోగించి స్పష్టంగా బోధించగలిగిన విషయాలు

(1) "సిస్టమాటిక్ తియాలజి" పుస్తకాలు

(2) అన్వయించబడిన బైబిల్ లు

(3) పద పట్టిక

బ. నీవు వ్రాసిన దానిలో ప్రతికూలమైన జతలు ఉన్నాయేమో చూడు. చాలా బైబిల్ సత్యాలు తార్కిక పరమైన జతలుగా ఉంటాయి. బైబిల్ యొక్క బిగువును పూర్తిగా అర్థం చేసికొనక పోవడంవలననే మత శాఖలు ఏర్పడ్డాయి. మన వ్యాఖ్యానంలో శాస్త్ర సిద్ధమైన సమతౌల్యం ఉంచుటకు బైబిల్ మొత్తం దైవావేశం కనుక సందేశం యొక్క పూర్తి అర్థం కొరకు వెతకాలి.

చ.ఒకే పుస్తకం, ఒకే గ్రంథకర్త, ఒకే రకం లో ఉన్న సమంతరాల కొరకు చూడంది. బైబిల్ తనకుతానే మంచి వ్యాఖ్యత ఎందుకంటే దీనికి ఉన్నది ఒకే గ్రంథకర్త, ఒకే ఆత్మ.

5. చారిత్రాత్మక పరిస్థితులనుమరియు సందర్భాలను గమనించడానికి మీ అధ్యయన ఉపకరణాలను ఉపయోగించండి.

అ. అధ్యయన బైబిళ్ళు

బ.బైబిల్ యొక్క సర్వ విద్యాసంగ్రహమనే గ్రందాలు, చిన్ని పుస్తకాలు మరియు నిగ్గంటువులు.

చ. బైబిల్ ఉపోద్ఘతాలు

ద. బైబిల్ వ్యాఖ్యానములు (నీవు అధ్యయనం చేసే ఈ సమయంలో నీ వ్యక్తిగత అధ్యయనం సరిచేసికోనుతకు గతం మరియు వర్తమాన నమ్మిన సమాజాన్ని సమ్మతించు.

## IV బైబిల్ వ్యాఖ్యానాన్ని అన్వయించుకోవడం

ఈ సమయంలో అన్వయిపు వైపు తిరుగుదాం. ఇప్పటివరకు విషయాన్ని ఉన్నది ఉన్నట్లు ఎలా అర్థం చేసికోవాలో చూసాము. ఇప్పుడు దానిని మీ  జీవితానికి, సంస్కృతికి అన్వయించుకోవాలి. నేను బైబిల్ యొక్క ఆధిపత్యాన్ని ఇలా నిర్వచిస్తాను. "బైబిల్ అసలు గ్రంథకర్త ఆ రోజులలో ఏమి చెప్పాడో ఆ సత్యాన్ని  ఈ రోజులకు ఈ రోజులకు అన్వర్తిన్చుకోవడమే"

ఆసలు గ్రంథకర్త కాల మరియు తర్కం ప్రకారం ఏమి ఆశించాడో దాన్ని ముందు అనుసరించి తరువాత వ్యాఖ్యానించాలి. దాని కాలంలో బైబిల్ ఏమి చెప్పిందో తెలుసుకొనక పోతే దానిని మన రోజులకు అన్వర్తిన్చుకోనలేము. బైబిల్ వాక్యాలు అర్థం కాకపోతే ఎప్పటికి అర్థం కావు.

పెగాగ్రాఫ్ స్తాయిలో నీవు విశ్లేషించిన క్లుప్త అంశాలు (చదివే క్రమం #3).నీ నడిపింపు. దరఖాస్తు పేరాగ్రాఫ్ స్థాయిలో ఉండాలి గాని పదాల స్థాయిలో కాదు. సందర్భాలను పదాల అర్థం ఉంటుంది; అసంపూర్ణ వాక్యాలు సందర్భాని బట్టి అర్థం యిస్తాయి. సందర్భాన్ని బట్టి వాక్యాలు అర్థాన్నిస్తాయి. వాఖ్యాన ప్రక్రియలో సమకుడిన దైవావేశ వ్యక్తి ఎవరంటే ఒక్క అసలు గ్రంథకర్త మాత్రమే. పరిశుద్ధాత్మ వెలుగు నడిపిపును మనము కేవలం అనుసరించే వారు మాత్రమే. అయితే వెలిగింపు బడడమంటే దైవావేశం పొందాడమని కాదు. "ప్రభువు ఇలా చెప్పుతున్నాడు" అని చెప్పడానికి అసలు గ్రంథకర్తఉద్దేశానికి మనలని అప్పచేప్పుకోవాలి. ప్రాముఖ్యంగా మొత్తం రచన యొక్క సహజ ఉదేశానికి సంబంధించి దరఖాస్తు ఉందాలి. ప్రత్యేక సాహిత్య భాగం మరియు పేరాగ్రాఫ్ స్థాయి  ఆలోచన యొక్క అభివృద్ధి.

మన దైనందికవ్యాఖ్యానము వ్యవహారములు మన బైబిల్ కాకుండా,  బైబిల్ నే మాట్లాడనివ్వాలి. ఇలా చేయాలంటే మనం విషయం యొక్క సూత్రాల వైపునకు లాగ బడాలి.విషయము సిద్ధాంతాన్ని బలపరిచినప్పుడే దీనికి విలువ. దురదృష్ట వశాత్తు చాలాసార్లు మన సిద్దంతాలు కేవలం "మన" సిద్దాంతాలు- వాచకము యొక్క సిద్దంతాలు కావు.

బైబిల్ ని అన్వయిన్చుకోనేతప్పుడు గుర్తించుకోవలసిన ముఖ్యమైన విషయం ఏమిటంటే (ప్రవచనాలలో తప్ప) ఒక ప్రత్యేక బైబిల్ వాచకానికి ఒకే ఒక అర్థమే అర్థవంతమైనది.ఆ అర్థమే అసలు గ్రంథకర్త తన రోజులలో ఏ విపత్తు అవసరాన్ని ఉద్దేశించి వ్రాసాడో అ ఆశ. ఈ ఒక్క అర్థం నుంచే అవసరమైన అనేక అర్థాలు ఉత్పతి అవుతాయి. దరకాస్తు స్వీకరించిన వారి అవసరాలను ఆధారం చేసుకోవాలి కాని అసలు గ్రంథకర్త అర్థానికి సంబంధించి ఉండాలి.

## V. ఆధ్యాత్మిక వైపుగా వ్యాఖ్యానము

ఇప్పటివరకు నేను వ్యాఖ్యానము మరియు అనుకరణ లో ఇమిడి ఉండే తర్కం మరియు వాచక విధానాలను గురించి తర్కించాన. ఇప్పుడు ఆధ్యాత్మిక వైపుగా వ్యాఖ్యానము గురించి క్లుప్తంగా వివరిస్తాను.

A. ఆత్మ యొక్క సహయిత కొరకు ప్రార్థించండి (I కోరిం థి 1:26-2:16).
B. వ్యక్తిగత క్షమాపణ కొరకు మరియు తెలిసి చేసే పాపాల శుభ్రత కొరకు ప్రార్థించండి.
C. దేవుని గురించి మరింత ఎక్కువ తెలిసుకొనే ఆశ కలగాలని ప్రార్థించండి.
D. వెంటనే మీ సొంత జీవితానికి నూతన దృక్పధాన్ని సంతరించుకొంది.
E. వినయముతో మరియు నేర్చుకోవాలని ఉండండి.

తర్క విధానము మరియు పరిశుద్ధాత్మ యొక్క నడిపింపు విధానాల మధ్య సమతుల్యాన్ని ఉంచడం చాల కష్టం. ఈ క్రింద తెలుపబడిన కొన్ని చెప్పబడిన వాక్యాలు ఈ రెండింటిని  సమతుల్య పరచుటకు నాకు సహాయపడ్డాయి.

A. జేమ్స్ డబ్ల్యు.సైర్, స్క్రిప్చర్ ట్విస్టింగ్, పిపి.17-18 నుంచి

"దేవుని యొక్క ప్రజల మనసులు వెలిగింప బడుతాయి – ఒక్క ఆత్మ కార్యమే కాదు. బైబిల్ క్రైస్తవ్యం లో గురు తరగతులు గాని, వెలిగిమ్పబడడం గాని, మొత్తం వ్యాఖ్యానము కొంత మంది ద్వార రావడం గాని ఉండదు. కాబట్టి ఎవరికైనా పరిశుద్ధాత్మ వ్యాఖ్యానము చేయుటకు ప్రత్యేక జ్ఞానం, తెలివి మరియు ఆత్మ నడిపిపును ఇస్తే వారు దాన్ని అధికారంగా ఎంచకూడదు. ప్రత్యేక సామర్థ్యాలు ఉన్న కూడా వ్యాఖ్యానానికి బైబిల్ గ్రంథమే అధికారి. దానిద్వారా ఒకరు నేర్చుకోవాలి, తిర్మానించాలి మరియు ప్రతిపాదించాలి. మొత్తం మీద చెప్పాలంటే నేను బైబిల్ అంతటి మీద నాకు కలిగినది ఏమిటంటే ఇది మానవ జాతికి దేవుడు బయలు పరచిన సత్యం. అది మాట్లాడే విషయాలకి అదే చివరి అధికారి. ఇదేమి అర్థం కాని అధ్భుతం కాదు. ప్రతి సంస్కృతి లోని సామాన్య మానవునికి చాలినంతగా అర్ధమవుతుంది."

B. బెర్నార్డ్ రామ్ లో కనుగొన్న కిర్కేగార్డ్, ప్రొతెస్తంట్ బిబ్లికల్ ఇంటర్ప్రెటేషన్, పి.75:

కిర్కేగార్డ్ ప్రకారం నిజంగా బైబిల్ చదవాలంటే అందులోని వ్యాకరణం, చరిత్ర అర్ధం చేసికోవడం అవసరము. "బైబిల్ ను ఒక దేవుని పలుకుగా చదవాలంటే తన హృదయంలో, తన నోటితో, తన బ్రోటని ప్రేలి –పైన, ఆతృతతతో, దేవునితో మాట్లాడుతూ చదవాలి. బైబిల్ ను ఆలోచన లేకుండా లేక నిర్లక్ష్యంగా లేక పాట్య పుస్తకంలాగా, లేక సంప్రదాయంగా చదివితే దేవుని వాక్యాని చదివినట్లు కాదు. ఒకడు దీనిని ప్రేమ లేఖ చదివినట్లు చదివితే దేవుని వాక్యాన్ని చదివినట్లు."

C. హెచ్. హెచ్. రోలె ది రేలేవన్స్ ఆఫ్ ది బైబిల్, పి. 19 లో చెప్పినట్లు:

"కేవలం జ్ఞానంతో బైబిల్ ని అర్థం చేసికోన్నంత మాత్రాన అందులోని సంపతనంతా పొందినట్లు కాదు. అవి ఉపయోగపడవు అని కాదు గాని పూర్తి అర్థానికి అవి మాత్రమే సరిపోవు.ఆ ఆధ్యాత్మిక అవగాహనకు మేధస్సుకు మించి మరికొంత ఏదో అవసరమై ఉంది.ఆధ్యాత్మిక విషయాలను గ్రహించడానికి ఆధ్యాత్మికత అవసరమై ఉంది. బైబిల్ విద్యార్థులు ఆధ్యాత్మిక విషయాలను అంగీకరించే ప్రవర్తన కలిగిఉండాలి. అలాగే దేవుని తెలుసుకొనే ఆత్రుత కలిగి తననుతాను దేవునికి అప్ప చెప్పుకోవాలి. శాస్త్రీయమైన నేర్పుకు మించి అన్ని గ్రంథాలలోని గొప్ప సంపదనుసంక్రమించు కోవాలి."

VI. ఈ వ్యాఖ్యాన పద్ధతి

అధ్యయన వ్యాఖ్యాన శిక్షకుడు ఈ క్రింది విధానాలలో మీ తర్జుమా విధాలకు సహాయ పడుటకు వీలైన విధంగా రూపిందించ బడినది:

A. ప్రతి పుస్తకానికి ముందు పరిచయ పలుకులు క్లుప్తంగా ఇవ్వబద్దాయి. "చదివే ప్రక్రియ #3" చదివిన తరువాత ఈ సమాచారాన్ని పరిశీలించండి.

B. ప్రతి అధ్యాయం ప్రారంభంలో సందర్భ ప్రవీణతలు ఇవ్వబడ్డాయి. ఇది విద్యా విభాగాలు ఎలా నిర్మిమ్పబదినవో చూడడానికి మీకు సహాయం చేస్తాయి.

C. ప్రతి అధ్యాయం లేక విద్యా విభాగాల ప్రారంభంలో పెద్ద పేరాగ్రాఫ్ విభజనలు మరియు అనేకమైన అధునాతన తర్జుమాల నుండి వాటి వివరణ ఇవ్వబడింది:

1. ది యునైటెడ్ బైబిల్ సొసైటీ గ్రీక్ టెక్స్ట్, సవరించిన నాల్గవ ముద్రణ (యు బి ఎస్)
2. ది న్యూ అమెరికన్ స్టాండర్డ్ బైబిల్, 1995 అధునిక (ఎన్ ఎ ఎస్ బి)
3. ది న్యూ కింగ్ జేమ్స్ పెర్షన్ (ఎన్ కె జె వి)
4. ది న్యూ రివైస్డ్ స్టాండర్డ్ పెర్షన్ (ఎన్ ఆర్ ఎస్ వి)
5. టుడేస్ ఇంగ్లీష్ పెర్షన్ (టి ఇ వి)
6. ది జెరూసలెం బైబిల్ (జె బి)

పేరాగ్రాఫ్ విభజనలు దైవపేశంతో జరిగినవి కావు. అవి సందర్భాన్ని బట్టి నిర్ధారించబడినవి. విభిన్న తర్జుమా సిద్ధాంతాల నుండి అనేక అధునాతన తర్జుమాలను పోల్చి అసలు గ్రంథకర్త ఉద్దేశ్యాన్ని విశ్లేషించగలిగాము. ఒకొక్క పేరాగ్రాఫ్ ఒకొక్క పెద్ద సత్యాన్ని కలిగుంది.దీనిని "విషయ వాక్యము" లేక "మూల వాక్యము యొక్క కేంద్రము" అని పిలుస్తారు. ఈ సమాలోచనే సరైన చారిత్రాత్మక, వ్యాకరణ వ్యాఖ్యానానికి కీలకము. ఎవరైనవ్యాఖ్యానించిన,బోధించిన,ఉపన్యసించిన ఒక పేరాగ్రాఫ్ కంటే తక్కువ చేయకూడదు! ఇంకా గుర్తించుకోవలసిన విషయం ఏమిటంటే ఒక పేరాగ్రాఫ్ చుట్టూ ఉన్న పేరాగ్రాఫ్ లతో సంబధం కలిగి ఉంటుంది. అందుకనే మొత్తం పుస్తకం లోని పేరాగ్రాఫ్ స్థాయి రూపురేఖలు చాల ముఖ్యము.దైవాపేశ పరుడైన అసలు గ్రంథకర్త విషయము యొక్క న్యాయ పరంపరము ఏమైతే ఉందో దానిని మనం అనుసరించ వలసి ఉంది.

D. బాబ్ యొక్క వ్యాఖ్యాన నోట్స్ వాక్యం వెంబడి వాక్యాన్ని అనుసరిస్తాయి. ఇవి అసలు గ్రంథకర్త యొక్క ఉద్దేశ్యాలను అనుసరించుటకు మనలను బలవంతం చేస్తాయి. అనేక విషయాల నుండి సమాచారాన్ని ఈ నోట్స్ అందిస్తాయి:

1. సాహిత్య విషయాలు
2. చారిత్రాత్మక, సంస్కృతి దృక్పధాలు
3. వ్యాకరణ సమాచారము
4. పదముల ధ్యానము
5. సంభందించిన సమాంతర వాక్యాలు

E. కొన్ని ముఖ్య విశ్లేషణ సందర్భాలలో,అనేక ఆధునిక తర్జుమాల ద్వారా న్యూ అమెరికన్ స్టాండర్డ్ వెర్షన్ (ఆధునిక1995) ముద్రణ ఇవ్వబడినది:

1. ది న్యూ కింగ్ జేమ్స్ వెర్షన్ (ఎన్ కె జె వి), ఇవి "తెక్సుస్ రేసెప్తుస్" చేతివ్రాత విషయాలను అనుసరించింది.
2. ది న్యూ రివైస్డ్స్టాండర్డ్ వెర్షన్ (ఎన్ ఆర్ఎస్ వి), ఇది నేషనల్ కౌన్సిల్ అఫ్ చర్చెస్ వారి రేవైస్డ్ స్టాండర్డ్ వెర్షన్ నుంచి వాక్యానికి వాక్యం  పునర్విమర్శ
3. ది టుడేస్ ఇంగ్లీష్ వెర్షన్ (టి ఇ వి), ఇది అమెరికన్ బైబిల్ సొసైటి నుంచి క్రియాశీలక సరియైన  తర్జుమ.
4. ది జెరూసలెం బైబిల్ (జె బి), ఇది ఫ్రెంచ్ కాతోలిక్ డైనమిక్ సరియైన తర్జుమా ను ఆధారము చేసికొన్న ఇంగ్లీష్ తర్జుమ.

F. ఎవరైతే గ్రీక్ చదవలేరో, ఇంగ్లీష్ తర్జుమాలను పోల్చుకోవడం వలన సమస్యలను గుర్తించ దానికి సహాయ పడుతుంది.

1. చేతివ్రాత తేడాలు
2. పదాల అర్ధాలకు ప్రత్నా యమాలు
3. వ్యాకరణాల సమస్యలు మరియు కట్టడాలు
4. సంగ్దిగ్ధమైన విషయాలు

ఈ సమస్యలను ఇంగ్లీష్ తర్జుమాలు పరిష్కరించ నప్పటికీ, అవి మరింత లోతుగా చదవడానికి ఉంచబడ్డాయి.

G. ప్రతి అధ్యాయం ముగింపులో చర్చించడానికి తగిన ప్రశ్నలు ఇవ్వబడ్డాయి. ఇవి ఆ యా అధ్యాయంలో ఉన్న విషయాల ముఖ్య వ్యాఖ్యానాని ఎదుర్కొనడానికి ఇవ్వబడ్డాయి.

# ఆదికాండము 1-11 అధ్యయనము పైన ప్రారంభవ్యాఖ్యలు

ఎ. ఆధునిక ప్రాశ్చాత్య విజ్ఞానశాస్త్రము ఎలా సంబంధించి ఉంది?

1. పూర్తిగా విరుద్ధము
2. పూర్తిగా ఏకీభావము
3. ఒకేలా ఉన్న అంశాలు

సైన్స్ ఒక పరిశోధక పద్ధతి. ఒక ఘటనా ప్రపంచము అయితే క్రొత్త జ్ఞానము యొక్క వెలుగులో ఇది ఎప్పటికప్పుడు మారుతుంటుంది. దేవుడు ఒక సృష్టికర్తగా, దేవుడు ఒక రక్షకుడుగా ఒక్కటిగా కలిపి "రెండు గ్రంథాల" చేత పట్టబడింది, ప్రకృతి (ప్రకృతి బయలుపాటు, చూ. కీర్త. 19:1-6) లేఖనాలు (ప్రత్యేక బయలుపాటు, చూ, కీర్త. 19:7-11). దేవుడు రెంటిని రచించాడు! అవి ఒకదానినొకటి ప్రతిఘటించుకోవు!

బి. ఆదికాండము 1-11 ఆధునిక చరిత్రకు ఎలా సంబంధించి ఉంది?

1. తూర్పు మరియు ప్రాశ్చాత్య సాహిత్య రకాలు విభిన్నముగా ఉంటాయి. నిజము లేక అబద్ధము కాదు, మంచిది లేక చెడ్డది కాదు, విభిన్నము అంతే. ఆదికాండము 1-11 పూర్వ చరిత్ర. మతసిద్ధాంతపరంగా ఇది కీలకము, అయితే కొంత ముసుగువేయబడింది (క్లుప్త సాహిత్య విధానము). సాహిత్యపరమైన ముసుగు, చారిత్రికపరమైన ముసుగు, చారిత్రిక ముగుంపుకున్న ముసుగు వంటిది (ప్రకటన)
2. యూదాతత్వము వలె, క్రైస్తవత్వము చారిత్ర ఆధారిత మతము. దీని చారిత్రిక సంఘటనలను బట్టి ఇది నిలబడుతుంది లేక పడిపోతుంది. ఏది ఏమైనా, కొన్ని సంఘటనలు (అది., ఆదికాండము 1-11) మన వివేచనకు మించి ఉంటాయి, కాబట్టి అవి మానవ అవగాహన విధానాలలో చెప్పబడాలి (అది., వసతి). ఇది ఏ విధముచేతగాని దాని విశ్వాస్యతను వదులుకోదు, తన మతసిద్ధాంత ఉద్దేశాన్ని వక్కాణిస్తుంది. బైబిలు సృష్టిమీద గురు ఉంచాలనుకోవడము లేదు, పునఃసృష్టి మీద గురి ఉంచుతుంది (విమోచన).
3. ఆదికాండము ఒక "చారిత్రిక" సూచన చట్రములో ఉంచబడింది. 12వ. అధ్యాయము ప్రారంభము (అది., నూజి మరియు మారి పలకలు) నుండి మనము అనేక లౌకిక చరిత్రలతో కలుపుకొని సాధకము చేసికొనవచ్చు. ఏది ఏమైనా, 1-3 అధ్యాయాలు చారిత్రిక నిర్ధారణ మరియు సాహిత్య గుర్తింపుకు మించి ఉన్నాయి.

సి. ఆదికాండము 1-11 అధ్యాయాలు సాహిత్యానికి ఎలా సంబంధించి ఉన్నాయి?

1. మెసొపొటామియ ఆధారాలను బట్టి 1-2, 3, మరియు 6-9 లకు సమాంతరాలు ఉన్నాయి. తరచూ వాడిన భాషాప్రయోగము, వివరాలు, కథ సాగే ప్రక్రియ ఒకేలాగుంది. ఏది ఏమైనా, బైబిలు యొక్క ఏకదైవత్యము, మానవత్వ విలువలు ఒక్కటే.
2. బైబిలును ఒక సాహిత్యముగా సమీపించడానికి కనీసము రెండు ప్రమాదాలు ఉన్నాయి.
   ఎ. ఒక సాహిత్యముగా ఇది కవి కల్పితము (పురాణము), పూర్తిగా చారిత్రకు సంబంధించినది కాదు
   బి. ఒక సాహిత్యముటా ఇది ఉన్నది ఉన్నట్లు చెప్పబడేది, అలంకారికము కాదు, తూర్పు సాహిత్యము కాదు, నాటకీయము కాదు, లేనిది ఉన్నట్లు పెద్దది చేసి చెప్పేది కాదు.

   దేవుడు తనను తాను ఒక ప్రత్యేక కాలము, మానవ భాషకు అందే సాంప్రదాయానికి బయలుపరచుకొన్నాడు (అది., ఉపమానాలంకారాలు, సాదృశ్యాలు, వ్యతిరేకాలు). ఇది సత్యము, విశ్వసనీయము; అయితే సంపూర్ణమైనది కాదు.
3. సృష్టి ఒక సత్య అభివృద్ధి బయలుపాటు. ఆదికాండము 1-2 పునాదులు, అయితే కీర్తనలు, క్రొ.ని. కూడా సరిగా అవగామన చేసికొనడానికి ముఖ్యమైనవే. మూడింటిలో ప్రతిఒక ఆధారము సృష్టి యొక్క విధానము, ఉద్దేశాల మతసిద్ధాంత అవగాహనకు తోడు అవుతాయి.

డి. ఆదికాండము 1-11 అధ్యాయాలను మనము ఎలా వ్యాఖ్యానిస్తాము?

1. అంతా ఎలా ప్రారంభమైంది, అంతా ఎలా ముగించబడుతుంది అనే విషయములో స్పష్టత లేదు (ఆదికాండము 1-11 మరియు ప్రకటన, అది., మసక అద్దము నుండి చూసినట్లు).
2. దేవునికి స్వీకరించడానికి, బైబిలును అర్థము చేసికొనడానికి కావసినంత సత్యము మనకు ఉంది. అయితే, మనకు స్పష్టమైన, మాటకు మాట ఉండే పూర్తి వాస్తవాలు లేవు. వ్యాఖ్యానించబడ్డ సంఘటనలు, మతసిద్ధాంత పరమైన ఎన్నికలు మనము కలిగి ఉన్నాము.
3. ఆదికాండము 1-11 లను మనము ఈ క్రింది వాటి ద్వారా చూడాలి
   ఎ. సాహిత్య ప్రక్రియ
   బి. మతసిద్ధాంత అవధారణలు
   సి. చారిత్రిక సంఘటనలు
   డి. ఆధునిక ప్రాశ్చాత్య విజ్ఞానశాస్త్రాలు/సాంప్రదాయాలు/నిర్హేతుకాభిప్రాయాలు
4. పతనమైన మానవాళి అంతా నిలుచుకోవాలి (అది., దేవుని బయలుపాటు), దాని చేత తీర్పు చేయబడాలి. ఇది మన మన మానసిక సామర్ధ్యాలకు ఇది అందనిది, అయితే దానికి సరిగా స్పందించడానికి మన అవగాహనను పెంపొందించుకోవాలి. విశ్వాసులు దీనిని విభిన్నముగా విశ్లేషించారు (కొంతమంది తక్కువగా చేసి), అయితే ప్రతి ఒక్కరూ వారి వారికి ఇవ్వబడిన సత్యాన్నికి బాధ్యత వహించాలి. ఇది దేవుని బయలుపరుస్తుంది; ఇది మానవ తిరుగుబాటు స్వభావాన్ని తెలియజేస్తున్నది; ఇది దైవ విమోచనను బయలుపర్చుతుంది. ఈ సత్యాలు మన నిత్యత్వాలకు సంబంధించినవి, అంతేగాని ఎప్పుడు, ఎట్ల సృష్టి మరియు ఆదికాండము 1-11 అధ్యాయాలలోని సంఘటనలు చోటుచేసికొన్నాయి అని కాదు. ఈ సత్యాలు <u>ఎవరు</u> మరియు <u>ఎందుకు</u> అనే ప్రాముఖ్యమైన విషయాలను తెలియజేస్తాయి.

   మనందరి మీద దేవునికి కనికరము కలిగి ఉన్నాడు (మరియు ఆయన కనికరము ఉంది)!

# ఆదికాండమునకు పరిచయము

## I. గ్రంధము యొక్క పేరు

ఎ. హీబ్రూ భాషా గ్రంధములో (మానోరిటిక్ పాఠ్యము) ఈ పదము , *బెరెషిత్* "ఆది యందు" లేక "ప్రారంభములో" అనేది మొదటి పదము.

బి. గ్రీకు బైబిలులో (అది., సప్త్యూజింట్ తర్జుమా) ఇది *జెనెసిస్* అని ఉంది, అర్థము "ప్రారంభము" లేక "ఆది" అని. ఇది ఆ.కా. 2:4ఎ నుండి తీసికొనబడింది. ఇది బహుశా గ్రంధకర్త యొక్క "అవుట్ లైన్-వచనము" లేక బబులోను కునేఫార్మ్ గ్రంధకర్తలు చేసినట్లు విభిన్న మతసిద్ధాంత పరమైన వ్యక్తుల చరిత్రలను కలిపడానికి వాడిన ముద్ర (చివరి మాట) కావచ్చు. ఈ ప్రధాన అవుట్ లైన్ వచనము ఒక సారాంశముగా పనిచేస్తుంది గాని, ఒక పరిచయు పదముగా కాదు.

## II. దేవాంశమును పొందుట

ఎ. "తోరా" లేక "ఉపదేశాలు" లేక "ధర్మశాస్త్రము" అని పిలువబడే హీబ్రూ సిద్ధాంతములో ఇది మొదటి పుస్తకములోని మొదటి భాగము.

బి. సప్త్యూజింటులో ఈ భాగము పెంటాటెచ్ (అది., ఐదు చుట్టలు) అని పిలువబడింది.

సి. ఇది ఇంగ్లీషులో కొన్ని సార్లు "మోషే యొక్క ఐదు గ్రంధాలు" అని పిలువబడ్డాయి.

డి. ఆదికాండము-ద్వితాయోపదేశ కాండము, మోషే చేత తన జీవిత కాలములో ఆయనకు సృష్టి పట్లగల అక్కర యొక్క నిరంత వృత్తాంతము.

## III. జనరె – ఆదికాండము ప్రధానముగా ఒక మతసిద్ధాంత, చారిత్రిక వృత్తాంతము. అయితే ఇది ఇతర సాహిత్య రకాలను కూడా కలుపుకొంది:

ఎ. చారిత్రికపరమైన నాటకీయము – ఉదాహరణలు: 1:1-2:3

బి. పద్యభాగము – ఉదాహరణలు: 2:23; 4:2; 8:22

సి. ప్రవచనము – ఉదాహరణలు: 3:15; 49:1 సగం (పద్య సాహిత్యము కూడా)

## VI. కారకత్వము (గ్రంధకర్త)

ఎ. గ్రంధకర్త పేరును బైబిలు తనకు తానే చెప్పలేదు (చాలా పా.ని. పుస్తకాలలో వాటి గ్రంధకర్తలు చెప్పబడినట్లు). ఆదికాండములో ఎజ్రా, నెహెమ్యాలలో ఉన్నట్లు "నేను" భాగాలు, లేక అపోస్తులుల కార్యములలో ఉన్నట్లు "మేము" భాగాలు లేవు. నిస్సందేహముగా దీని గ్రంధకర్త దేవుడే!

బి. యూదా పరంపర సాంప్రదాయలు:

1. దీనిని మోషే వ్రాశాడు అని పురాతన యూదా గ్రంధకర్తలు అంటున్నారు:
    - ఎ. దాదాపు క్రీ.పూ. 185లో వ్రాయబడిన బెన్ సిరా యొక్క *ఎక్లెసియాస్టికస్*, 24:23
    - బి. ఒక తల్మాడు భాగముగా *బాబా బెత్రా* 14బి
    - సి. దాదాపు క్రీ. పూ. 20 నుండి క్రీ. శ. 42 వరకు జీవించిన ఒక యూదా పండితుడు, అలగ్జేండ్రియా యొక్క ఫిలో, ఐగుప్తు
    - డి. దాదాపు క్రీ. శ. 37-100లలో జీవించిన ఒక యూదా చారిత్రకారుడు, ఫ్లేవియస్ జోసెఫస్

2. ఇది మోషేకు కలిగిన బయలుపాటు

ఎ. ప్రజల కొరకు దీనిని వ్రాసానని మోషే చెప్పాడు:

(1) నిర్గమకాండము 17:14

(2) నిర్గమకాండము 24:4,7

(3) నిర్గమకాండము 34:27,28

(4) సంఖ్యాకాండము 33:2

(5) ద్వితీయోపదేశ కాండము 31:9,22,24-26

బి. దేవుడు మోషే ద్వారా ప్రజలతో మాట్లాడాడు అని చెప్పబడ్డాడు:

(1) ద్వితీయోపదేశ కాండము 5:4-5, 22

(2) ద్వితీయోపదేశ కాండము 6:1

(3) ద్వితీయోపదేశ కాండము 10:1

సి. తోరా యొక్క మాటలను ప్రజలతో మాట్లాడినట్లు మోషే చెప్పబడ్డాడు:

(1) ద్వితీయోపదేశ కాండము 1:1,3

(2) ద్వితీయోపదేశ కాండము 5:1

(3) ద్వితీయోపదేశ కాండము 27:1

(4) ద్వితీయోపదేశ కాండము 29:2

(5) ద్వితీయోపదేశ కాండము 31:1,30

(6) ద్వితీయోపదేశ కాండము 32:44

(7) ద్వితీయోపదేశ కాండము 33:1

3. పా.ని గ్రంధకర్తలు దీనిని మోషేకు అపాదించారు:

ఎ. యెహోషువా 8:31

బి. 2 రాజులు 14:6

సి. ఎజ్రా 6:18

డి. నెహెమ్యా 8:1; 13:1-2

ఇ. 2 దినవృత్తాంతములు 25:4; 34:12; 35:12

ఎఫ్. దానియేలు 9:11

జి. మలాకీ 4:4

సి. క్రైస్తవ పరంపర సాంప్రదాయాలు

1. యేసు తోరా లోని ఉదాహరణలను మోషేకు ఆరోపించాడు:

ఎ. మత్తయి 8:4; 19:8

బి. మార్కు 1:44; 7:10; 10:5; 12:26

సి. లూకా 5:14; 16:31; 20:37; 24:27,44

డి. యోహాను 5:46-47; 7:19,23

2. మిగిలిన క్రొ.ని. గ్రంధకర్తలు తోరో ఉదాహరణలను మోషేకు ఆరోపించారు:

ఎ. లూకా 2:22

బి. అ.కా. 3:22; 13:39; 15:1, 15:21; 26:22; 28:23

సి. రోమీయులకు 10:5, 19

డి. 1 కొరింథీయులకు 9:9

ఇ. 2 కొరింథీయులకు 3:15

ఎఫ్. హెబ్రీయులకు 10:28

జి. ప్రకటన 15:3

3. ఆది సంఘ ఫాదర్లు చాలా మంది మోషే గ్రంధకర్త్వాన్ని అంగీకరించారు. అయినా ఇరేనియస్, అలెగ్జాండ్రియా క్లెమెంట్, ఓరిజన్, టర్టూలియన్ లకు ప్రస్తుత ఆదికాండము యొక్క సూత్రబద్ధమైన నిర్మాణానికి సంబంధించి మోషే గ్రంధకర్త్వము పట్ల అనేక ప్రశ్నలు కలిగి ఉండారు (చూ. డి. 2. 5వ. పేజీ పైన).

డి. ఆధునిక పాండిత్యము

1. తోరాకు కొన్ని కూర్పుకు సంబంధించిన చేర్పులు ఉన్నాయ అనడము స్పష్టము (సమకాలపు పాఠకులు పురాతన పనిని మరింత అర్థముచేసికొనుటకు వీలుగా ఉండచ్చు, ఇది ఐగుప్తీయ లేఖకుల లక్షణము):

   ఎ. ఆదికాండము 12:6; 13:7; 14:14; 21:34; 32:32; 36:31; 47:11

   బి. నిర్గమకాండము 11:3; 16:36

   సి. సంఖ్యాకాండము 12:3; 13:22; 15:22-23; 21:14-15; 32:33 సగము

   డి. ద్వితీయోపదేశ కాండము 3:14; 34:6

   ఇ. పురాతన లేఖకులు ఉన్నతమైన శిక్షణ, విద్య కలిగా ఉండారు. వారి నైపుణ్యాలు దేశ దేశానికి విభిన్నముగా ఉంటాయి:

      (1) మెసోపొటామియలో అయితే వారు దేనిసైనా మార్చేటప్పుడు చాలా జాగ్రత్త వహించేవారు, ఖండితము కొరకు వారి పనిని పరిశీలించుకొనే వారు కూడా. ఇక్కడ ఒక సమరియా లేఖకుని పూట్ నోట్ ఇవ్వబడింది: "ప్రారంభము నుండి చివరి వరకు పని పూర్తి అయింది అంటే, అది ఎత్తి వ్రాసి ఉండాలి, సవరించబడి ఉండాలి, పోల్చబడి ఉండాలి, సంతకము తరువాత సంతకము చేయబడి ఉండాలి" దాదాపు క్రీ. పూ. 1400బి నుండి.

      (2) ఈజిప్టులో అయితే వారు పురాతన పాఠ్యాలను వారి సమకాల పాఠకులు కొరకు స్వేచ్ఛగా ఆధునీకరించేవారు. కుమ్రాన్ లేఖకులు (అది., మృత సముద్ర చుట్టలు) ఈ విధానాన్ని అనుసరించేవారు.

2. 19వ. శతాబ్ద పండితులు తోరా చాలా కాల నిడివిలో అనేక ఆధారాలతో ఏర్పడిన ఒక సమ్మేళనమైన దస్తావేజు (గ్రాఫ్-వెల్ హాసన్). ఈ సిద్ధాంతము ఈ క్రింది వాటిమీద ఆధారపడింది:

   ఎ. దేవునికున్న విభిన్న పేర్లు

   బి. పాఠ్యములో స్పష్టముగా కనిపించే ఒకదానితో ఒకటి విబేధించుకొనే అంశాలు

   సి. వృత్తాంతాల సాహిత్య నిర్మాణాలు

   డి. వృత్తాంతాల మతసిద్ధాంతాలు

3. ఊహించబడ్డ ఆధారాలు, తారీఖులు

   ఎ. జె ఆధారము (దక్షణ ఇశ్రాయేలీయుల ద్వారా యెహోవా అనే వాడకము) - క్రీ. పూ. 950.

   బి. ఇ ఆధారము (ఉత్తర ఇశ్రాయేలీయుల ద్వారా ఎలోహిమ్ అనే వాడకము) - క్రీ. పూ. 850.

   సి. జెఇ మిశ్రమము - క్రీ. పూ. 750.

   డి. డి ఆధారము ("ధర్మశాస్త్ర గ్రంధము", 2 రాజులు 22:8, దేవాలయాన్ని జోసయ తిరిగి ఆధునీకరించే కాలముతో కనుగొనబడింది. బహుశా ఇది ద్వితీయోపదేశ కాండము కావచ్చు. ఇది జోసయ కాలములో ఆయనను ప్రోత్సహించడినాని తెలియని గ్రంధకర్త ద్వారా వ్రాయబడింది) - క్రీ. పూ. 621.

ఇ. పి ఆధారము (తిరిగి వ్రాయబడిన పా.ని. యొక్క గురు సంబంధితాలు, ప్రత్యేకించి ఆచారాలు మరియు పద్ధతులు) – క్రీ. పూ. 400.

ఎఫ్. తోరాలో కూర్పుల చేర్పులు ఉన్నాయి అన్నది స్పష్టము. ఇవి ఏవేవి అని యూదులు ఉద్ఘాటిస్తున్నరంటే

(1) ప్రధాన యాజకుడు (లేక అతని మరొక కుటుంబము) దీనిని వ్రాసేటప్పుడు

(2) ప్రవక్త అయిన యిర్మీయా

(3) లేఖకుడైన ఎజ్రా - VI ఎస్డ్రాస్, ఆయన దీనిని దీనిని తిరిగి వ్రాయడానికి కారణము క్రీ. పూ. 586లో యెరూషలేము పడగొట్టినప్పుడు అసలు పత్రాలు పడైపోయాయని చెప్పాడు.

జి. ఏది ఏమైనా, జె. ఇ డి. పి. సిద్ధాంతము తోరా ఆధారాలకంటే ఇది ఆధునిక సాహిత్య సిద్ధాంతాలు, విభజనలు అని చెప్పుచున్నాడు (చూ. ఆర్. కె. హారిసన్, *ఇంట్రొడక్షన్ టు ది ఓల్డ్ టెస్టమెంట్,* 495-541 పేజీలు మరియు *టిన్డేల్స్ కామెంటరీస్,* "లెవేటికస్" 15-25 పేజీలు.

హెచ్. హీబ్రూ సాహిత్యము యొక్క లక్షణాలు

(1) ఆ.కా. 1 & 2 లాగా పరస్పరము విభేదించుకొనేవి, హీబ్రూలో సర్వసాధారణము. ఒక ప్రత్యేక వృత్తాంతములో అనుసరించబడి, సహజముగా ఒక సామాన్య వివరణ ఇవ్వబడుతుంది (అది., పది ఆజ్ఞలు మరియు పరిశుద్ధ కోడ్). ఇది బహుశా సత్యాలు చెప్పడానికి లేక మాటద్వారా జ్ఞాపకముంచుకొనడానికి ఒక విధానము కావచ్చు.

(2) దేవునికి ఇవ్వబడిన రెండు సహజ పేర్లు మతపరంగా చాలా ప్రాముఖ్యమైనవిని పురాతన రబ్బీలు చెప్పుతున్నారు:

(ఎ) యెహోవా – ఇశ్రాయేలీయులకు ఆయన ఒక రక్షకుడుగాను, విమోచకునిగాని సంబంధించి ఉండగా ఇది దైవానికి ఉన్న ఒడంబడిక పేరు (చూ. 19:7-14; 103).

(బి) ఎలోహిమ్ – భూమి మీద ప్రతి ప్రాణికి ఒక సృష్టికర్త, అనుగ్రహించువాడు, స్థిరపరచేవానిగా ఉన్న దైవము (చూ. కీర్త. 19:1-6; 104.

(డి) ఇతర పురాతన తూర్పు సమీప పాఠ్యాలు వారి ఉన్నత దేవుని వివరించడానకి అనే పేర్లను ఉపయోగించారు (చూ. గ్లీసన్ ఎల్. ఆర్చర్, *ఎన్సైక్లోపీడియా ఆఫ్ బైబిల్ డిఫికల్టీస్,* పే. 68).

(3) తూర్పు సమీప సాహిత్యాలలో ఐక్య సాహిత్య ప్రక్రియలలో విభిన్న శైలిలు, భాషాంతరాలు చేయబడడము చాలా సహజము (చూ. *ఇంట్రడక్షన్ టు ది ఓల్డ్ టెస్టమెంట్,* ఆర్. కె. హారిసన్, 522-526 పే.లు).

ఇ. ఆదికాండము వ్రాయడానికి కొనేఫార్మ్ దస్తావేజులు లేక మెసొపొటేమియ నోటి పరంపర సాంప్రదాయాల శైలులను (పాట్రియార్చల్)లను ఉపయోగించాడని పురాతన తూర్పు సమీప సాహిత్య ఆధారాలు ఉన్నాయి. ఇది దైవావేశాన్ని తక్కువ చేయడము కాదు కానీ, ఆదికాండము యొక్క సాహిత్య ప్రక్రియను వివరించడానకి చేసే ప్రయత్నము (చూ. పి. జె. వైజ్ మాన్ యొక్క న్యూ *డిస్కవరీస్ ఇన్ బాబిలోనియా యభౌట్ జనసిస్*). ఆ.కా. 37 ప్రారంభములో ఉన్న గుర్తింపగలిగిన ఐగుప్తీ శైలి, నిర్మాణము ప్రభావాలు మోషే సాహిత్య ఉత్పాదనలను గాని లేక ఇశ్రాయేలీయుల కాలములోని ఐగుప్తు మరియు మెసొపోటేమియా సాహిత్యాలను గాని ఉపయోగించాడని తెలియజేస్తున్నది. మోషే విద్య పూర్తిగా ఐగుప్తీలో కొనసాగింది! పెంటాటెయెచ్ సాహిత్య నిర్మణము ఎలా జరిగిందో చెప్పలేము. మోషే లేఖకులను మరియు/లేక వ్రాయబడిన మరియు చెప్పబడిన (పేట్రియార్చల్) పరంపరలను వాడుకొన్నా, ఆయనే పెంటాటెయెచ్ లోని ఎక్కువ భాగానికి ఆయనే సంగ్రకుడు, గ్రంధకర్త. ఆ తరువాత ఆయన రచనలను తరువాత వచ్చిన లేఖకుల చేత ఆధునీకరించబడ్డాయి. పా.ని.లోని ఈ మొదటి కొన్ని పుస్తకాల చారిత్రికత్వము మరియు విశ్వసనీయత ఆధునిక పురావాస్తుశాస్త్రజ్ఞుల చేత ఉదాహరించపడ్డాయి.

ఎఫ్. ఇక్కడ అకస్మాత్తుగా బయలుదేరిన ఒక సిద్ధాంతము సమూయేలు దర్శకత్వములో పెంటాటెయెచ్ లోని వివిధ భాగాలు ఒకే సమయములో లేఖకుల ద్వారా వ్రాయబడ్డాయి అని చెప్పుచున్నది (చూ. 1 సమూ. 10:25). ఈ సిద్ధాంతము మొదట ఇ రాబర్ట్ సన్ యొక్క *ది ఓల్డ్ టెస్టమెంట్ ప్రాబ్లమ్* లో చెప్పబడింది.

## V. కాలము

ఎ. ఆదికాండము జగత్తు సృష్టి నుండి అబ్రహాము యొక్క కుటుంబము వృత్తాంతాల వరకు వ్రాయబడింది. ఆ కాలముతోని లౌకిక సాహిత్యము నుండి అబ్రహాము జీవించిన కాలమును తెలిసికోవచ్చు. దాదాపు ఈ కాలము క్రీ.పూ. 2000, క్రీ.పూ. రెండవ రెండవ సహస్రాబ్దిలో ఉండచ్చు, దీనికి ఉన్న ఆధారాలు

1. కుటుంబానికి తండ్రి ఒక యాజకుని వలె వ్యవహరించడము (యాకోబు వలె)
2. పశువుల మందలు, గొర్రెల మందలను కాచుకొనే దేశదిమ్మరులుగా జీవితము సాగడము
3. ఈ కాలములోని సెమైటిక్ ప్రజలు (హీబ్రు అరబ్బీ మాట్లాడే వారు) ప్రవాసాలు వెళ్ళడము

బి. ఆదికాండము 1-11 అధ్యాయాల ఆది సంఘటనలు వాస్తవ చారిత్రిక సంఘటనలు (చారిత్రిక నాటకీయ ప్రక్కియ కావచ్చు) అయితే ప్రస్తుతము అభ్యమైయే జ్ఞానముతో దానిని వెలికి తీయలేము.

1. నేనైతే వ్యక్తిగతంగా ఈ భూమి యొక్క వయసు అనేక కోట్ల సంవత్సాలు ఉంటుందని అంగీకరించబడ్డాను (అది., 14.6 కోట్ల సంవత్సరాలు విశ్వానికి, 4.6 కోట్ల సంవత్సరాలు భూమికి ఉంటుంది, చూ. హగ్ రోస్ యొక్క *ది జెనెసస్ క్వచ్చన్స్* మరియు *క్రియేషన్ అండ్ టైమ్*).
2. అలాగే, నేను ఆ తరువాత జరిగిన ఆదాము హవ్వల ప్రత్యేక సృష్టిని కూడా నమ్ముచున్నాను. ఆదికాండము ఒక రకమైన "చారితాత్మక" చట్రములో ప్రదర్శింపబడిందని నమ్మతున్నాను అయితే ప్రారంభములో ఈ చారిత్రిక విధానము చాలా సామ్యముగా చేయబడింది (అది., ఆ.కా. 1-3). ఆదాము, హవ్వల పిల్లలు మెసొపొటేమియా నాగరికతను ప్రారంభించారు (అది., 4వ. అధ్యాయము). ఇదే చట్ర ప్రక్రియను కొనసాగించి ఉంటే ఆదాము ఆధునికుడిగా ఉండేవాడు (*హోమో సపియెన్*), మరింత ఆదిమ *హోమో ఎరెక్టస్* గా కాదు. ఇదే నిజమైతే అక్కడ ఆది కుటుంబాలలో పరిణామశీలక అభివృద్ధి ఉండేది (చూ కిడ్నేర్ యొక్క *టైన్డేల్ పా.ని. కామెంటరీస్*, "ఆదికాండము" మరియు ఫెజేల్ రానా మరియు హగ్ రోజ్ యొక్క *హు వాజ్ యేడమ్?*) అలాగే చాలా కాలము తరువాత దేవుని ద్వారా జరిగి ప్రత్యే సృష్టి. దీనితో నేను పూర్తి సంతృప్తితో లేను గాని, ఇప్పటికి నాకున్న బైబిలు మరియు విజ్ఞాన శాస్త్ర అవగాహనకు ఇదే సరైనది.

సి. ఆదికాండము చదివేటప్పుడు ఐగుప్తు నుండి దేవుని ప్రజలను బయటికి మోషేద్వారా నడింపింపబడిన సంఘటనలు (1) 1 రాజులు 6:1 ప్రకారము క్రీ. పూ. 1445 లోనైనా; లేక (2) ఆధునికి పురావస్తుశాఖ ఆధారాలను బట్టి క్రీ. పూ. 1290 లోనైనా జరిగిన సంఘటనలని గుర్తుంచుకోవాలి. కాబట్టి అవి తెలియని గ్రంధకర్త ఆధారితాలైన నోటి మాటల పరంపరలైనా, లేక ప్రత్యక్షముగా దేవుని బయలుపాటులైనా, మోషే నమోదుచేసిన "అంతా ఎలా ప్రారంభమైంది" అనే అంశము "ఎవరు" మరియు "ఎందుకు" అనే వాటి మీద తప్ప, "ఎలా" మరియు "ఎప్పుడు" అనే వాటిమీద గురి ఉంచలేదు!

డి. ఈ వ్యాఖ్యానము (ఆదికాండము 1-11) నిజానికి 2001లో వ్రాయబడింది. నేను ఆ.కా. 1 మరియు నా సొంత ఆధునికి ప్రాశ్చాత్య సంస్కృతుల సంబంధాలను బట్టి చాలా పోరాడాను. జాన్ హెచ్. వాల్టన్ చే వ్రాయబడిన *ది లాస్ట్ వోరల్డ్ ఆఫ్ జనసిస్ ఒన్,* ఐవిపి (2009) నెనెంతగా నా సొంత మనుగడ పరిస్థితులకు ప్రభావితుడై ఉండిపోయానో గ్రహించుటకు సహాయపడింది. సరైన హెర్మినాటిక్స్ (అధికార పత్రాల వివరణ గ్రంధము) అసలు గ్రంధకర్త యొక్క ఉద్దేశానుసారముగా ప్రారంభమైనదని నేను నమ్ముతాను అయితే నా హెర్మినాటిక్స్ సిద్ధాంతము నా అభ్యాసము కంటె మెరుగైనది నాకు స్పష్టముగా తెలుసు. వాల్టన్

వ్రాసిన ఈ పుస్తకము అసలు వ్యవహారాలకు సంబంధించి ఆదికాండము 1 ని విభిన్నముగా ఆలోచింపజేసింది కాని ఈ విశ్వములోని భౌతిక వస్తువులను గురించి కాదు. ఇది నిజంగా నా కళ్లు తెరిపించింది. ఈ కీలక పార్శ్యభాగాలైన విజ్ఞాన శాస్త్రము వర్సెస్ విశ్వాసము, పాత భూబి వర్సెస్ క్రొత్త భూమి, పరిణామము వర్సెస్ సృష్టి తర్కణ అంశాలను దాటి క్రొత్త విధానములో దృష్టించడానికి నన్ను సమ్మతింపజేసింది. ఈ పుస్తకాన్ని మీరు చదవాలని నేను గట్టిగా సూచిస్తున్నాను!

## VI. చారిత్రాత్మక పరిస్థితులను దృఢపరచుటకు ఉన్న ఆధారాలు

ఎ. బైబిలులోని ఇతర గ్రంధాలు

1. సృష్టి – కీర్తనలు 8; 19; 33; 50; 104 మరియు క్రొ.ని. (చూ. యోహాను 1:3; 1 కొరింథీ. 8:6; కొలస్సీ. 1:16; హెబ్రీ. 1:2)
2. అబ్రహాము యొక్క కాలము – యోబు

బి. పురావస్తుశాస్త్ర ఆధారాలు

1. దాదాపు క్రీ. పూ. 2500 కాలములో అక్కాడియనులో వ్రాయబడి ఉత్తర సిరియాలో ఉండిన ఎల్బా కునేయిఫార్మ్ పలకలు ఆదికాందము 1-11 సంస్కృతి పరిస్థితుల సాహిత్యానికి సరిపోయిన తొలి ఆధారాలు.
2. సృష్టి
   ఎ. సృష్టితో దగ్గరగా వ్యవహరించేది మెసొపొటేమియా వృత్తాంతము, *ఎనుమ ఎలీష్,* ఇది వ్రాయబడింది
      (1) ఎన్ ఐ వి స్టడీ బైబిలు, దాదాపు క్రీ. పూ. 1900-1700 లేక (2) జాన్ హెచ్. వాల్టన్ వ్రాసిన *ఏన్షియంట్ ఇశ్రాలైట్ లిటరేచర్ ఇన్ ఇట్స్ కల్చరల్* కాన్టెక్స్ట్, 21 పే. వ్రాయబడింది దాదాపు క్రీ. పూ. 1000. ఇది నినెవె లోని అషుర్ బనిపాల్ యొక్క లైబ్రరీలో, మిగిలిన ముద్రణలు మిగిలిన స్థలాలో దొరికాయి. ఇక్కడ అక్కాడియన్ లో మర్దూక్ చే సృష్టిని గురించి వివరించబడిన కునేయిఫార్మ్ పలకలు కూడా ఉన్నాయి.
         (1) దేవుళ్ళైన *అప్సు* (స్వచ్ఛమైన నీరు-పురుషుడు) మరియు తైయామాట్ (ఉప్పు నీరు – స్త్రీ) లకు నిబద్ధతలేని, అల్లరి పిల్లలు ఉండినారు. ఈ ఇద్దరు దేవుళ్ళు వారి పిల్ల దేవుళ్ళను శాంతింపజేయడానికి ప్రయత్నించారు.
         (2) *ఎయ* మరియు *దాంకిన* పిల్లలలో ఒకడైన *మార్దక్* (అకస్మాత్తుగా వచ్చిన బబులోని పట్టణ ప్రధాన దేవుడు), *టైయామాట్* ను ఒడించినాడు. ఆమె శరీరములో నుండి భూమిని ఆకాశాన్ని కలుగజేశాడు.
         (3) *ఎయ* మరొక ఓడిపోయిన దేవుడైన *కింగు* నుండి మానవాళిని కలుగజేశాడు. ఆయన *అప్సు* మరణము తరువాత టైయామాట్ కు మగ సహాయిగా ఉండినవాడు. మానవాళి *కింగు* యొక్క రక్తము నుండి వచ్చింది.
         (4) బబులోను వాసులు వారి దేవగణము నుండి *మర్దూక్* ను ప్రధాన దేవుణ్ణి చేశారు.
   బి. "సృష్టి ముద్ర" ఒక కునెయిఫార్మ్ పలక. ఇందులో దిగంబరులైన ఒక పురుషుడు, ఒక స్త్రీ, ఒక చెట్టు, ఆ చెట్టు నుండి ఒక సర్పము వచ్చి స్త్రీ మెడమీద ఉండి ఆమెతో మాట్లడుతున్నట్లు చిత్రింపబడి ఉంది.

      ఆల్ఫ్రెడ్ జె. హోర్త్, పురావస్తు శస్త్ర సంరక్షిక పండితుడు, వీటన్ కాలేజ్, ఈ ముద్ర ఇప్పుడు ఒక వ్యభిచార స్త్రీని సూచిస్తున్నది అని అన్నాడు. వ్యక్తులను బట్టి, కాలము గడిచే కొద్ది పురాతన చిత్రాలకు ఎలా వ్యాఖ్యానాలు మారిపోతుంటాయో తెలియజేయడానికి ఇది ఒక మంచి ఉదాహరణ. ఈ ప్రత్యేక ఆధారాన్ని మళ్ళీ పునరుద్ధింపవలసి ఉంది.
3. సృష్టి మరియు జలప్రళయము – ది *అత్రహాసిస్ ఎపిక్* ఇది తక్కువ దేవుళ్ళ వలన జరిగింది అని చెప్పుతున్నది. ఎందుకంటే వారికున్న పని వత్తిడి, ఈ దిగువస్థాయి దేవుళ్ళ పని చేయడానికి సృష్టింపబడిన ఏడు మానవ జంటలు (బంకమట్టి నుండి,

రక్తము నుండి, లాలాజలము నుండి) దీనికి కారణము అంటూది. మానవులు ఎందుకు నాశనము చేయబడ్డారు అంటే: (1) విస్తరించిన జనాభా (2) శబ్దము. మానవులు సంఖ్య తెగులు ద్వారా, రెండు కరవులు ద్వారా చివరికి ఒక వరద ద్వారా తగ్గంచాలని *ఎన్లిల్* చేయాలను కొన్నాడు. *అత్రాహిసిస్* పడవను నిర్మించి, అందులోనికి కాపాడుటకు జంతువులను ఎక్కించాడు. ఈ ప్రధాన సంఘటనలు ఇదే విధముగా ఆదికాండము 1-8లో కూడా నమోదుచేయబడ్డాయి. ఈ కునెయిఫార్మ్ తారీఖులు, క్రీ. పూ. 1900-1700లోని *ఇనుమ ఎలీష్* మరియు *గిల్గమేష్ ఎపిక్* లాంటి తారీఖులు కలిగి ఉన్నాయి. అన్నీ కూడా అక్కాడియన్ లోనే ఉన్నాయి.

4. నోవాహు వరదలు

   ఎ. *ఎరిదు జనసిస్* అని పిలువబడే నిప్పూర్ నుండి వచ్చిన, క్రీ.పూ. 1600 కాలపు ఒక సమ్మేరియన్ పలక *జియుసుద్ర* మరియు రాబోవు వరదలను గురించి చెప్పింది.

   (1) *ఎంక,* నీళ్ళ దేవుడు రాబోవు వరదలను గురించి *జియుసుద్ర* దేవుణ్ణి హెచ్చరించాడు.

   (2) *జియుసుద్ర,* ఒక రాజు-యాజకుడు, ఈ బయలు పాటును విశ్వసించి, ఒక పెద్ద చదరంగ ఓడను నిర్మించి, అందులో అన్ని రకాల విత్తనాలను భద్రపరిచాడు.

   (3) వరద ఏడు రోజుల పాటు ఉండినది

   (4) *జియుసుద్ర* ఓడలోని ఒక కిటికీ తెరచి ఆరిన నేల కనిపిస్తుందేమోనని తెలిసికొనుటకు అనేక పక్షులను బయటికి పంపాడు.

   (5) ఆయన ఓడను వదిలేసిన తరువాత ఒక ఎద్దును, ఒక గొర్రెను బలి ఇచ్చాడు.

   బి. నాలుగు సమేరియన్ పలకల మిళితమై ఉన్న బబులోను వరద వృత్తాంతము, *గిల్గామేష్ ఎపిక్* అసలు కాలము క్రీ. పూ. 2500-2400, వ్రాయబడిన మిశ్రమ అక్కాడియన కునేయిఫార్మ్ ఆ తరువాత వచ్చింది (క్రీ. పూ. 1900-1700 సిఎ.). ఇది వరదలో బ్రతికి బయటపడిన, *యొత్న పిష్తిమ్, యురక్* రాజైన *గిల్గమేష్* తో తాను ఎలా ఈ గొప్ప వరద నుండి తప్పించుకొని, నిత్యజీవము అనుగ్రహము పొందాడో తెలియజేశాడు.

   (1) నీళ్ళ దేవుడైన *ఏయ,* రోబోవు వరదలను గురించి *ఉత్నా పిష్తిమ్* ను గురించి హెచ్చరించి (బబులోను రూపమైన *జియోసుద్ర*) ఒక ఓడను నిర్మించుకోమని చెప్పాడు.

   (2) *ఉత్నా పిష్తిమ్* మరియు తన కుటుంబము, వారితో పాటు కొన్ని స్వస్థత మూలిక మొక్కలు వరదలలో నుండి బ్రతక కలిగాయి.

   (3) వరదలు ఏడు దినములు కొనసాగాయి.

   (4) ఓడ ఉత్తర పెర్షియాలోని, నిసిర్ పర్వతము మీద నిలిచింది.

   (5) ఇంకా ఆరిన నేల కనిపిస్తున్నదేమో అని తెలిసికొనడానికి ఆయన మూడు వేర్వేరు పక్షులను పంపాడు.

5. ఈ పురాతన వరదలను గురించి వివరించిన మెసొపొటేమియ సాహిత్యాలన్ని కూడా ఒకే ఆధారాలనుండి సమాచారాన్ని సేకరించాయి. పేర్లలో తరచూ తేడాలు ఉన్నాయి కానీ వృత్తాంతాలు అన్ని కూడా ఒకటే. దీనికి ఒక ఉదాహరణ *జివుసుద్రా, అట్రాహసిస్, ఉత్నా పిషితిమ్* ఈ పేర్లు అన్ని కూడా ఒకే రాజును సూచిస్తున్నాయి.

6. ఆదికాండము ఆది సంఘటనల చారిత్రిక సామాంతరాలు మానవాళి చెదిరిపోకముందు (ఆదకాండము 1-11) ఉన్న జ్ఞానము మరియు దేవునితో అనుభవనాన్ని గురించి వివరిస్తున్నాయి. నిజమైన చారిత్రిక ప్రధాన జ్ఞాపకాలు సహజముగా ప్రపంచమంతా సంభవించే మామూలు వరదల వృత్తాంతాలుగా విస్తరించబడి, పుక్కిటి పురాణాలైనాయి. ఇది సృష్టి (ఆ.కా. 1,2) వరదలు (ఆ.కా. 6-9) కు మాత్రమే కాక, మానవ మరియు దేవదూత గణాలకు (ఆదికాండము 6) కూడా చెప్పబడింది.

7. పేట్రియార్చిస్ దినము (మధ్య యుగము)

ఎ. మారి శిలాపలకలు – చట్ట పరమైన కునేయిఫర్మ్ (అమ్మోనీయుల సంస్కృతి), క్రీ. పూ. 1700 నుండి అక్కాయిలోని వ్యక్తిగత పాఠ్యము.

బి. నూజి శిలాఫలకలు – భద్రపరిచిన కొన్ని కుటుంబాల కునైఫార్మ్ (హోరిటె లేక హరియన్ సంస్కృతి) దాదాపు క్రీ. పూ. 1500-1300 అక్కాడియన్ లో వ్రాయబడింది. ఇది దాదాపు ఎస్ ఇ నెనివే నుండి 100 మైళ్ళ దూరములో ఉంది. హెచ్. వాల్టన్ వ్రాసిన *ఏన్షియన్ట్ ఇశ్రలైట్ లిటరేచర్ ఇన్ ఇట్స్ కల్చరల్ కాంటెక్టు*, 52-58 పేజీలు.

సి. అలాలాక్ పలకలు - క్రీ. పూ. దాదాపు 2000 నాటి పశ్చిమ సిరియా లోని కునైఫార్మ్ పాఠ్యాలు.

డి. ఆదికాండములో చెప్పబడిన కొన్ని దేవుళ్ళ పేర్లు మారి పలకలు: సెరగ్, ఇస్సాకు, యాకోబు, లెబనాను, యేసేపు లాంటివి స్థలాల పేర్లుగా ఉన్నాయి. అంటే ఇది బైబిలులోని పేర్లు ఈ స్థలాలకు సరిపోయాయి.

8. "హిత్తీయులతో పాటు పురాతన హీబ్రూ కూడా ఖచ్చితమైన, నిమగ్నత, బాధ్యత కలిగి తూర్పు సమీప చరిత్రను నమోదించే వారిగా పోల్చిచూసే చారిత్రిక శాస్త్ర అధ్యయనాలు తెలుపుతున్నాయి." ఆర్ కె హారిసన్, *బిబ్లికల్ క్రటిసిజమ్*, 5 పే.

9. బైబిలు చారిత్రాత్మకను నిర్మించడానికి పురావస్తు శాస్త్రము నిరూపింపబడిన మంచి సహాయము. అయినా కొంత జాగ్రత్త అవసరము. పురావస్తు శాస్త్రము పూర్తిగా నమ్మతగిని మార్గదర్శిని కాదు ఎందుకంటే

ఎ. ఆది పరిశోధనలలోని సరిపోనంత సాంకేతిక ప్రక్రియలు

బి. కనుగొనబడిన చిత్రాలుపైన విభిన్న, ఆంశాల వ్యాఖ్యానాలు

సి. పురాతన తూర్పు సమీపములోని క్రమాల సంఘటనలలో ఏకాభిప్రాయము లేకపోవడము (ఇది చెట్టు వలయము, కుండలనుండి అభివృద్ధి చెందినప్పటికి).

సి. హెచ్. వాల్టన్ యొక్క *ఏన్షియంట్ ఇశ్రాలైట్ లిటరేచర్ ఇన్ ఇట్స్ కల్చరల్ కాంటెక్ట్స్* (గ్రాండ్ రాపిడ్స్, ఎమ్ ఐ: జోండర్ వాన్, 1990) 23-24, 32-34 పేజీలు కనుగొనబడిన ఐగుప్తీయుల సృష్టికి సంబంధించిన వృత్తాంతాలు.

1. ఐగుప్తీయుల సాహిత్యములో సృష్టి ఒక నిర్మాణములేని, గజిబిజీగా ఉన్న, పూర్వోత్ప నీటినుండి ప్రారంభమైంది. నిరాకారమైన నీటి నుండి సృష్టి క్రమంగా నిర్మాణమైంది (కొండ).
2. మెంఫిస్ నుండి వచ్చిన ఐగుప్తీయుల సాహిత్యము ప్టా పలికిన మాటనుండి సృష్టింపబడింది.
3. ఐగుప్తులోని ప్రధాన పట్టణాలు ఒక్కొక్కటి వాటి వాటి దైవ నియమాలను బట్టి విభిన్న సంస్కృతులు కలిగి ఉండినాయి.

డి. జాన్ హెచ్. వాల్టన్ చే వ్రాయబడిన క్రొత్త పుస్తకము, *ది లాస్ట్ వోర్డ్ల్ ఆఫ్ జెనెసిస్ ఒన్*, ఐ వి పి, 2009, దైవము యొక్క ఎ ఎన్ ఇ నమ్మకాలకు మరియు విశ్వము మధ్య సంబంధాలను క్రొత్త వెలుగులో చూపింది. ఆయన ఎవరు ఎవరును కాపీ కొట్టారు అనేది కాదు, సహజ మరియు మానవాతీతానికి ఉన్న ఐక్యతను గురించిన పూర్తి ఎ ఎన్ ఇ యొక్క సామాన్య సంస్కృతుల అంగీకారము అని నొక్కి చెప్పాడు (నేనూ అంగీకరిస్తున్నాను). ప్రతి సంస్కృతి ఈ సహజ దృక్పధాన్ని పంచుకొన్నాయి. ఇశ్రాయేలీయులది ఒక ప్రత్యేక ఏకదేవత్వము అయినే సంస్కృ దృక్పధాలను పంచుకొంది.

## VII. సాహిత్య భాగాలు (పూర్వాపర సంబంధాలు)

ఎ. మోషే ఉపయోగించిన వచనము "జాతుల యొక్క" ఆధారముతో సంగ్రహము

1. పరలోకము మరియు భూమి యొక్క పుట్టుక, 1:1-2:3
2. మానవాళి పుట్టుక, 2:4-4; 26
3. ఆదాము వంశావళి, 5:1-6:8
4. నోవాహు వంశావళి, 6:9-9:17
5. నోవాహు కుమారుల యొక్క వంశావళి, 10:1-11:9
6. షేము వంశావళి, 11:10-26

7. తెరాహు యొక్క వంశావళి (అబ్రహాము), 11:27-25:11
8. ఇష్మాయేలు వంశావళి, 25:19-35:29
9. ఇస్సాకు వంశావళి, 25:19-35:29
10. ఏశావు వంశావళి, 36:1-8
11. ఏశావు కుమారుల వంశావళి, 36:9-43
12. యాకోబు వంశావళి, 37:1-50:26 (#1-11 లకు మెసొపొటేమియన్ సాహిత్య పూర్వపరము ఉంది అయితే #12 కు ఐగుప్తు సాహిత్య వాసన ఉంది.)

బి. సిద్ధాంతపరమైన సంగ్రహము

1. మానవాళి యొక్క మానవాళి కొరకు సృష్టి, 1-2
2. మానవాళి మరియు సృష్టి పతనమగుట, 3
3. పడిపోవుట వలన ఫలితాలు, 4-11
    ఎ. కయీను మరియు అతని కటుంబానికి సాతాను ప్రాబల్యత
    బి. సేతుకు తన కుటుంబానికి సాతాను ప్రాబల్యత
    సి. ప్రతి ఒక్కరికి సాతాను ప్రాబల్యము
    డి. గొప్ప వరద
    ఇ. ఇప్పటికి నోవాహు కుటుంబములో దుష్టుడు ఉండుట
    జి. దేవుని యొక్క వెడలిపాటు
4. మానవాళి అంతటికి ఒక్క వ్యక్తి (3:13), 12-50 (రోమా 5:12-21)
    ఎ. అబ్రహాము (12:1-3), 11:27-23:20
    బి. ఇస్సాకు, 24:1-26:35
    సి. యాకోబు, 27:1-36:4
        (1) యూదా (మెస్సయ వంశము)
        (2) యేసేపు (రెడింతల భూమి స్వాస్థ్యము), 37:1-50:26

## VIII. ప్రధాన సత్యాలు

ఎ. అంతా ఎలా ప్రారంభమైంది?

1. ఇది దేవునితో ప్రారంభమైంది (ఆదికాండము 1-2). బైబిలు యొక్క ప్రాపంచిక దృష్టి బహుదేవతారాధన కాదు, ఏకదేవతారాధన. ఇది సృష్టి "ఎలా" అన్నదాని మీద గురి ఉంచలేదు కాని "ఎవరు" అన్నదానిమీద గురి ఉంచింది. ఇది చిన్నదే, అయితే ప్రదర్శించిన విధానము చాలా శక్తిదాయకం. కొన్ని పదాలు, చర్యల విధానాలు, అంశాలు ఇతర మెసొపొటేమియ సాహిత్యాలలో కనిపించినప్పటికి బైబిలు యొక్క మత సిద్ధాంతము తన కాలములో పూర్తిగా ప్రత్యేకము.
2. దేవునికి సహవాసము కావాలి. మానవునితో దేవుడు సహవాసము చేయడానికి సృష్టి కేవలము వేదిక. ఇది ఒక "తాకిడి గ్రహము" (చూ. సి. ఎస్. లూయిస్).
3. ఆదికాండము 1,2-4 మరియు 11-12 అధ్యాయాలు లేకుండా మిగితా బైబిలును అర్థము చేసికోవడానికి అవకాశము లేదు.
4. మానవులు దేవుని చిత్తాన్ని అర్థము చేసికొన్నంత మేరకు వారు విశ్వాసము ద్వారా స్పందించవలసి ఉంది (ఆదికాండము 15:6 మరియు రోమా 4).

బి. ప్రపంచము ఎందుకింత చెడ్డగా, అన్యాయముగా ఉంది? ఇది “చాలా మంచిది” గా ఉండినది (1:31), అయితే ఆదాము, హవ్వ పాపము చేశారు (చూ. ఆ.కా. 3; రోమా 3:9-18,23; 5:17-21). వచ్చిన ఘోరమైన ఫలితాలు మనకు తెలిసినవే:

1. కయీను హేబేలును చంపాడు (4వ. అధ్యాయము)
2. లెమెకు యొక్క పగ (4:23-24)
3. చట్ట విరుద్ధమైన సమూహాలు (6:1-4)
4. మానవుని దుర్మార్గము (6:5,11-12; 8:21)
5. నోవాహు తాగుబోతు తనము (9)
6. బాబేలు గోపురము (11)
7. ఊరు లోని బహుదేవతారాధన (11)

సి. దేవుడు దీనిని ఎలా సరి చేయబోతున్నాడు?

1. మానవులందరి కొరకు మెస్సయ రాబోవుచున్నాడు (3:15)
2. అందరినీ పిలవడానికి దేవుడు ఒకని పిలుచును (ఆ.కా. 12:1-3 మరియు నిర్గ. 19:5-6, చూ. రోమా 5:12-21)
3. పడిపోయిన మానవులతో పని చేయడానికి దేవుడు ఇష్టపడ్డాడు (ఆదాము, హవ్వ, కయీను, నోవాహు, అబ్రహాము, యూదులు, అన్యులు) మరియు ఆయన తన కృపను అనుగ్రహించడాన్ని బట్టి దీనిని చేశాడు.
4. ఎ. వాగ్దానాలు
   బి. ఒడంబడికలు (నియమము లేని మరియు నియమమైన)
   సి. బలి అర్పణ
   డి. ఆరాధన

### చదివే చక్రం ఒకటి (పే. vi చూడుము)

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీ బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా బైబిలు మొత్తాన్ని చదవండి. పుస్తకము యొక్క మొత్తము ముఖ్య సారాంశాన్ని నీ సొంత పదాలతో చెప్పు.

1. మొత్తము పుస్తకము యొక్క సారాంశము

2. సాహిత్యము యొక్క రకము (జనరే)

### చదివే చక్రం రెండు (vi-vii పేజీలు చూడుము)

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీ బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

బైబిలు మొత్తాన్ని ఒక్కపట్టులో రెండవసారి చదువు. ప్రధాన అంశాలను సంగ్రహించి, ఒక్క వాక్యములో దానిని తెలియజేయి.

1. మొదటి సాహిత్య భాగము యొక్క అంశము
2. రెండవ సాహిత్య భాగము యొక్క అంశము
3. మూడవ సాహిత్య భాగము యొక్క అంశము
4. నాల్గవ సాహిత్య భాగము యొక్క అంశము
5. మొదలుగున్నవి.

# ఆదికాండము 1:1-2:3

## ఆధునికి తర్జుమాలలోని పేరాగ్రాఫ్ల విభజనలు

| ఎస్ ఎ ఎస్ బి | ఎస్ కె జె వి | ఎస్ ఆర్ ఎస్ వి | టి ఇ వి | ఎస్ జె బి |
|---|---|---|---|---|
| సృష్టి | సృష్టి యొక్క చరిత్ర | సృష్టి యొక్క కథ | సృష్టి యొక్క కథ | లోకము యొక్క సృష్టి |
| (1:1-2:3) | (1:1-2:7) | (1:1-2:4ఎ) | (1:1-2:4ఎ) | |
| 1:1-5 | 1:1-5 | 1:1-5 | 1:1-5 | 1:1-2 |
| 1:6-8 | 1:6-8 | 1:6-8 | 1:6-8 | 1:6-8 |
| 1:9-13 | 1:9-13 | 1:9-13 | 1:9-13 | 1:9-10 |
| | | | | 1:11-13 |
| 1:14-19 | 1:14-19 | 1:14-19 | 1:14-19 | 1:14-19 |
| 1:20-23 | 1:20-23 | 1:20-23 | 1:20-23 | 1:20-23 |
| 1:24-25 | 1:24-25 | 1:24-25 | 1:24-25 | 1:24-25 |
| 1:26-31 | 1:26-28 | 1:26-31 | 1:26-2:4ఎ | 1:26-27 |
| | (27) | | | 1:28-31 |
| పురుషుడు, స్త్రీ సృష్టి | 1:29-31 | | | |
| 2:1-3 | 2:1-3 | 2:1-3 | | 2:1-3 |
| | 2:4-7 | 2:4ఎ | | 2:4ఎ |

## చదివే చక్రం మూడు (vii పేజీ చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీ బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు. నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్

---

*దైవవేశాలు కానప్పటికి, అసలు గ్రంధకర్త యొక్క భావాన్ని అర్ధంచేసుకొని అనుసరించడానికి పేరాగ్రాఫ్లు కీలకము. అధునిక తర్జుమాలు అన్నీ పేరాగ్రాఫ్లుగా విభజించి సంక్షిప్తపరచ బడ్డాయి. ప్రతి పేరాగ్రాఫుకు ఒక కేంద్ర భావము, సత్యము, ఆలోచన ఉంటాయి. ప్రతి భాషాంతరము అంశాలను వాటి వాటి సొంత విధానాలలో సంపూటి కరించుకొన్నాయి. అంశాన్ని నీవు చదివేటప్పుడు, తర్జుమలాలలో ఏది నీ ఉద్దేశ అర్ధానికి సరిపోగలదో ప్రశ్నించుకో.

ప్రతి అధ్యాయములోని అంశాలను (పేరాగ్రాఫ్లు) గుర్తించడానికి మొదట బైబిలును తప్పనిసరిగా చదివాలి. తరువాత మన అవగాహనను ఇతర ఆధునిక తర్జుమాలతో పోల్చుకొని చూడాలి. ఎప్పుడైతే అసలు గ్రంథకర్త యొక్క తలంపును తన తార్కిక మరియు ప్రదర్శనను అనుసరించుట వలన అర్ధము చేసికొంటామో అప్పుడే బైబిల్ని మనము నిజంగా అర్ధము చేసికొన్నట్లు. అసలు గ్రంథకర్త ఒకడు మాత్రమే దైవావేశితుడైనాడు కనుక – మార్చడానికి గాని లేక సవరించడానికి గాని పాఠకులకు అధికారము లేదు. దైవావేశితాలైన సత్యాలను వారి అనుదిన జీవితాలకు ఆపాదించు కోవలసిన బాధ్యత బైబిలు పాఠకులకు ఉంది.

**సాంకేతిక పదాల, అబ్రివేషన్స్ (పొట్టి పదాలు) యొక్క వివరణలు అన్నీ అపెండిసెస్ ఒకటి, రెండు, మూడులలో ఇవ్వబడ్డాయి, గమనించండి.**

2. రెండవ పేరాగ్రాఫ్

3. మూడవ పేరాగ్రాఫ్

4. మొదలుగున్నవి.

## ప్రారంభ వ్యాఖ్యానాలు

ఎ. ఆదికాండము 1-11 చదవడము కష్టము ఎందుకంటే:

1. మనమందరము మన మన సొంత సంస్కృతులకు, మతశాఖల శిక్షణలకు ప్రభావితులై ఉన్నాము
2. "ప్రారంభాలను" చూసే దృక్పథాలను చూడడానికి ఈ రోజుల్లో మనము అనేక తెలిసి తెలియన భావములతో ప్రభావితులై ఉన్నాము.
   ఎ. ఆధునిక పురావస్తు శాస్త్రము (మెసొపొటేమియ సమాంతరాలు)
   బి. ఆధునిక విజ్ఞాన శాస్త్రము (ప్రస్తుత సిద్ధాంతాలు)
   సి. వ్యాఖ్యానము యొక్క చరిత్ర
      (1) యూదాతత్వము
      (2) ఆది సంఘము
3. బైబిలు యొక్క ఈ ప్రారంభ సాహిత్యము ఒక చరిత్ర వలె ఇవ్వబడింది, అయితే వ్యాఖ్యాతను అనేక విషయాలు అబ్బుర పరచాయి.
   ఎ. మెసొపొటేమియ సమాంతరాలు
   బి. తూర్పు సాహిత్య సాంకేతికత (సృష్టి యొక్క రెండు స్పష్టమైన వృత్తాంతాలు)
   సి. అసహజ సంఘటనలు
      (1) స్త్రీ ఒక "ప్రక్కటెముక" నుండి సృష్టించబడింది
      (2) మాట్లాడే ఒక పాము
      (3) ఒక ఓడ ఒక సంవత్సరము పాటు అన్ని జతల జంతువులతో ఉండుట
      (4) మానవుల, దైవదూతల మిశ్రమము
      (5) ప్రజలు అనే సంవత్సారాలు జీవించుట
   4. క్రైస్తవులు ఆ.కా. 1 మరియు 2, క్రొ.ని. క్రీస్తు వెలుగులో ఎలా తిరిగి వ్యాఖ్యానించబడిందో గుర్తించుకోవలసి ఉంటుంది. ఆయన సృష్టి కార్యములో కనిపించిన వాటికి గాని కనిపించని వాటికి గాని (చూ. కొలస్సీ. 1:16) తండ్రి రాయబారిగా ఉండినాడు (చూ.యోహాను 1:3,10; 1 కొరింథీ. 8:6; హెబ్రీ. 1:2). ఆ.కా. 1-3 లో యధార్థ్య విషయములో జాగ్రత్తగా ఉండవలసిన అవసరముందని ఈ క్రొత్త బయలుపాటు తెలుపుతున్నది. సృష్టించడములో త్రియేకత్వము పాత్ర వహించింది.
   1. ఆదికాండము 1:1 తండ్రి అయిన దేవుడు
   2. ఆదికాండము 1:2 ఆత్మ అయిన దేవుడు
   3. క్రొ.ని.లో పెంపొందే బయలుపాటుగా కుమారుడైన దేవుడు
      ఆదికాండము 1:26; 6:1,3; 9:6 లలో ఇది బహువచనములో వివరించబడింది.

బి. ఆదికాండము 1-11 ఒక విజ్ఞాన శాస్త్ర సాధన పత్రము కాదు, కాని ఒక విధముగా ఇది ప్రదర్శించిన విధానాన్ని బట్టి విజ్ఞాన శాస్త్రానికి సమానముగా ఉండినట్లుంటుంది (సృష్టి క్రమము, జీవశాస్త్ర స్థాయిలు). ఇది విజ్ఞాన శాస్త్రానికి విరుద్ధము కాదు కాని ఇది విజ్ఞాన శాస్త్రము కంటె మునుపటిది, ఇది సత్యాన్ని ప్రదర్శిస్తున్నది:

1. భూమి దృష్టికోణము నుండి (ఈ గ్రహము పైన ఒక మానవుని పరిశీలన)
2. ఇంద్రియశాస్త్ర దృష్టికోణము నుండి (అది., ఐదు జ్ఞానేంద్రియాలు; మానవున పరిశీలనకునికి కనిపించే విషయాలు) చాలా సంవత్సరాలు అనేక సంస్కృతులలో సత్యాన్ని బయలుపరచే విధముగా ఇది పనిచేసింది. ఇది ఒక ఆధునిక విజ్ఞాన శాస్త్ర సంస్కృతికి సత్యాన్ని ప్రదర్శిస్తుంది అయితే సంఘటనలకు ఇది ఒక నిర్దేశిత వివరణను ఇవ్వదు.

సి. ఇది ఆశ్చర్యకరంగా ఒక సంక్షిప్తము, అందముగా వివరింపబడి, కళాత్మకంగా నిర్మించబడింది

1. విషయాల విభజన
2. విషయాల పెంపుదల
3. నిరాకారము నుండి ఒక భౌతిక గ్రహము, జీవముతో కలయిక

డి. దీని అవగాహన కొరకు అవసరమైన కీలకాలు క్రింద కనుగొనగలము

1. దీని సాహిత్య ప్రక్రియ
2. దాని కాలానికి దీని సంబంధము (జాన్ హెచ్. వాల్టన్, *ది లాస్ట్ వోర్ల్డ ఆఫ్ జనసిస్ ఒన్*)
3. దీని నిర్మాణము
4. దీని ఏకదేవతారాధన
5. దీని సిద్ధాంత ఉద్దేశము

వ్యాఖ్యనము సమతౌల్యము కలిగి ఉండాలి

1. వచనాల భాష్యము
2, లేఖనాలన్నిటిని ఒక క్రమపద్ధతిలో అర్ధము చేసికొనుట
3. సాహిత్య ప్రక్రియ నిర్దిష్టత

ఇది భౌతిక విషయాల పుట్టుకను ("మరియు అది మంచిదిగా ఉండెను," చూ. 1:31) మరియు ఈ విషయాల నాశనమును (చూ. 3వ. అధ్యాయము) బయలుపరచుతుంది. చాలా విధాల చూస్తే, క్రీస్తు సంఘటన ఒక క్రొత్త సృష్టి, యేసు క్రొత్త ఆదాము (చూ. రోమా 5:12-21). క్రొత్త యుగము బహుశా తిరుగులేని ఏదేను తోట పునరుద్ధరణ, అందులో దేవునితో మరియు జంతువులతో సన్నిహిత సంబంధము (ఆ.కా. 1-2 ను ప్రకటన 21-22తో పోల్చిచూడండి).

ఇ. ఈ అధ్యాయము యొక్క గొప్ప సత్యము ఎలా లేక ఎప్పుడు అనేది కాదు, ఎవరు మరియు ఎందకు అనేదే!

ఎఫ్. ఆదికాండము సత్యమైన జ్ఞానాన్ని ప్రతిబింబించింది కానీ విస్తృత జ్ఞానాన్ని ఇవ్వలేదు. పురాతన అలోచనా సరళి (మెసొపొటేమియ)ని ఇచ్చింది, అయితే ఇది పడిపోని మతసిద్ధాంత సత్యము. ఇది దాని కాలానికి సంబంధించి ఉంది అయితే ఇది పూర్తిగా ప్రత్యేకమైంది. ఇది వివరించిచెప్పలేనట్లు చెప్పబడింది, అయినా ఇది సత్యాన్నే మాట్లాడింది. ప్రాముఖ్యముగా ఇది ప్రాపంచక దృష్టి (ఎవరు, ఎందుకు), ప్రాపంచిక చిత్రము కాదు (ఎలా, ఎప్పుడు).

జి. ఆదికాండము 1-3 లేకుండా బైబిలు అగోచరము. కథ ఎంత త్వరగా (1) పాపము నుండి విమోచనకు (2) మానవుని నుండి ఇశ్రాయేలుకు ఎలా కదిలిపోయిందో గమనించండి. సృష్టి ఒక పూర్ణమును రూపొందించింది అయితే విశ్వవ్యాప్త విమోచనకు

దేవుని ఇశ్రాయేలు ఎన్నిక యొక్క వృత్తాంతములో కొంత సాగుతుంది (చూ. ఆ.కా. 3:15; 12:3; 22:18; నిర్గ. 19:5-6 మరియు యోహాను 3:16; అ.కా. 3:25; గలతీ. 3:8; 1 తిమోతి 2:4; 2 పేతురు 3:9).

హెచ్. "దైవ ప్రేరణ మరియు బయలుపాటుల యొక్క ఉద్దేశము ఏమిటి" అనే దానికి నీవిచ్చే సమాధానము ఆదికాండము 1 ని నీవు చూసే దాన్ని ప్రభావితము చేస్తుంది. ఒకవేళ దీనిని నీవు సృష్టిని గురించిన సత్యానికి ఉద్దేశింపబడింది అని అనుకొంటే దీనిని ఒక విధంగా దృష్టిస్తున్నావు (అది., ప్రస్థాపక సత్యాలు). ఒకవేళ నీవు దీనిని దేవుని, మానవుని, పాపమును గురించిన సామాన్య సత్యాలను తెలియజేస్తున్నట్లు చూస్తే, ఇది మతసిద్ధాంతపరంగా చూస్తున్నావు (అది., రూపావళికి సంబంధించినది). ఒకవేళ దీనిని నీవు దేవునికి మరియు మానవునికి మధ్య ఒక సంబంధాన్ని నిర్మించే ప్రధాన ఉద్దేశముగా చూస్తే, ఇది మరొక విధానము కాగలదు (అది., అస్తిత్వప్రతిపాదకము).

ఐ. ఆదికాండములోని ఈ భాగము ఖచ్చితముగా మతపరమైనది. నిర్గమకాండములోని తెగులు ఐగుప్తులోని ప్రకృతి దేవుళ్ళ మీద యెహోవాకున్న అధికారాన్ని తెలియజేయగా, ఆదికాండము 1,2 మెసొపొటేమియా నక్షత్ర దేవుళ్ళ మీద యెహోవాకున్న అధికారాన్ని తెలియజేయుచున్నది. దేవుడు ప్రధానమైన అంశము. దేవుడు మాత్రమే దీనిని తన సొంత ఉద్దేశానికి చేశాడు.

జె. నా సొంత బుద్ధిహీనతను బట్టి నేను ఆశ్చర్యపడుచున్నాను! నా సొంత చారిత్రను బట్టి, సంస్కృతిని బట్టి, మత శాఖల నియంత్రతను బట్టి దిగులుపడుచున్నాను! మనము సేవించే దేవుడు ఎంత అద్భుతము! ఎంత అద్భుతమైన దేవుడు మనలను చేరికొన్నాడు (మన తిరుగుబాటు తత్వములో కూడా)! బైబిలు ప్రేమ మరియు అధికారము; కృప మరియు న్యాయములను సమతౌల్యము చేస్తుంది! మనము తెలిసికొనే కొద్దీ, మనకు తెలియనిది ఎంతో తెలుస్తుంది!

కె. ప్రధానమైన సమీకరణాల కొరకు సహాయపడే కొన్ని పుస్తకాలు:

1. ఆదికాండము 1-2 ఆధునికి విజ్ఞాన శాస్త్ర సరళిలో వ్యాఖ్యానించబడింది:
   ఎ. బెర్నార్డ రామ్ యొక్క *ది క్రిస్టియన్ వ్యూ ఆఫ్ సైన్స్ అండ్ స్క్రిప్చర్* (విజ్ఞాన శాస్త్ర పరమైన, మతసిద్ధాంతపరమైన మంచి)
   బి. హగ్ రోస్' *క్రియేషన్ అండ్ టైమ్ అండ్ ది జెనిసిస్ క్వచ్చన్* (విజ్ఞానశాస్త్ర పరంగా మంచిదే అయితే మతసిద్ధాంత పరంగా బలహీనమైంది)
   సి. హారి పియో మరియు జిమ్మి డేవిస్' సైన్స్ అండ్ ఫెయిత్: యాన్ ఎవాంజిలకల్ డైయోలాగ్ (మంచి సహాయకారి)
   డి. డేరెల్ ఆర్. ఫాక్, *కమింగ్ టు పీస్ విత్ సైన్స్: బ్రిడ్జింగ్ ది వోర్ల్డ్స్ బిట్వీన్ ఫెయిత్ అండ్ బయాలజీ* (ఆస్తిక పరిమాణ ఎవాంజిలకల్ ఉపగమనము)
   ఇ. ఫ్రాన్సిస్ ఎస్. కొలిన్స్, *ది లాంగ్వేంజ్ ఆఫ్ గాడ్*
   ఎఫ్. ఫేజల్ రానా మరియు హగ్ రోస్, *హూ వాస్ యాడమ్?*
2. ఆదికాండము 1-2 పురాతన తూర్పు సమీప సమాంతర సరళిలో వ్యాఖ్యానించబడింది
   ఎ. ఆర్. కె. హారిసన్స్ యొక్క *ఇంట్రడక్షన్ టు ది ఓల్డ్ టెస్టమెంట్* మరియు *ఓల్డ్ టెస్టమెంట్ టైమ్స్*
   బి. జాన్ హెచ్. వాల్టన్ యొక్క *ఏన్షియంట్ ఇజ్రాలైట్ లిటరేచర్ ఇన్ ఇట్స్ కల్చరల్ కాంటెక్ట్*
   సి. కె. ఎ. కిచ్చన్ యొక్క *ఏన్షియంట్ ఓరియంట్ అండ్ ఓల్డ్ టెస్టమెంట్*
   డి. ఎడ్విన్ ఎమ్. యమాచి యొక్క *ది స్టోన్స్ అండ్ ది స్క్రిప్చర్స్*
3. ఆదికాండము 1-2 లాసోర్, హబార్డ్ మరియు బుష్ యొక్క *ఓల్డ్ టెస్టమెంట్ సర్వే* సిద్ధాంతపర సరళిలో వ్యాఖ్యానించబడింది.

ఎ. సాహిత్య ఉపాయము కూడా పేర్లను పెట్టడములో ఉపయోగములో కనుగొనబడింది. ఒక వ్యక్తి యొక్క క్రియశీలత లేక పాత్రను బట్టి కూడా అనేక సందర్భాలలో పేర్లు జతచేయబడ్డాయి. ఆదాము అనగా "మానవజాతి", హవ్వ అనగా "(ఏ స్త్రీ అయితే) జీవము ఇస్తుందో అని. ఈ కథ యొక్క గ్రంధకర్త ప్రధాన పాత్రలకు పేర్లు పెట్టేటప్పుడు వాస్తవిక అంచనాలను కూడా ఉద్దేశించాడు! అలాగే కయీను అనగా (లోహాలపై) తప్పు చేవ్రాలను చేయువాడు"; హనోకు "సమర్పణ, అర్పణ" (4:17; 5:18) సంబంధించి ఉంది; యూబాలు కొమ్ము మరియు బూరతో (4:21); అలాగే కయీను *నాద్* గా శపిపించబడ్డాడు, ఒక 'దేశదిమ్మరి" గా వెళ్ళి నాద్ అనే ప్రదేశములో నివసించాడు, ఈ పేరు స్పష్టముగా దేశ దిమ్మరి ప్రదేశము అనే హీబ్రూ పదము యొక్క మూలము నుండి వచ్చింది! దీని బట్టి గ్రంధకర్త ఎవరైతే తన సాహిత్య ప్రక్రియను, యుక్తిని ఒక కళాకారుడిగా, ఒక కధలు చెప్పేవాడిగా ఇది తెలియజేస్తున్నది. ఒకడు సాహిత్య అర్థాల నియుక్తత నుండి తనకు ఏమి కావాలనుకొంటున్నాడో దానిని వేరుచేసే ప్రయత్నము చేయాలి" 72 పేజీ.

బి. ఆదికాండము 1-11 యొక్క మతసిద్ధాంత అతర్భావాలు.

"*ఆ.కా. 1-11 అంర్భావము.* సాహిత్య సాంకేతికత, రూపకము గుర్తించి, 1-11 అధ్యాయాల సాహిత్య పూర్వపరాన్ని గమనించినంత మాత్రాన వాస్తవానికి సవాలు విసిరినట్లు, "సంఘటనాత్మ" యొక్క వాస్తవాలను చిత్రించినట్లు కాదు. ఒకడు ఈ వృత్తాంతాలను ఒక పురాణముగా లెక్కించకూడదు; ఏది ఏమైనా, ఇది ఆధునిక విధాన ప్రత్యక్షసాక్షము యొక్క "చరిత్ర", విషయ పిర్యాదు కాదు. మారుగా సంఘటనలను గురించిన మతసిద్ధాంత సత్యాలను, విస్తృత సాంకేతిక చిత్రణలో, సాహిత్య ప్రక్కియ చిత్రీకరణలో తెలియజేయబడింది. అంటే ఆ.కా. 1-11 చారిత్రిక అబద్ధాలను తెలియజేస్తున్నది అని కాదు. ఈ ముగింపు కేవలము ఒకవేళ ఇది అంశాల వివరణను కలిగి ఉండడానికి ఉద్దేశించినప్పుడే. ఇది వరకే దీనికి ఈ ఉద్దేశము లేదని స్పష్టమైన ఆధారాలతో చూశాము. మరోవైపు ఈ అధ్యాయాలలో సత్యాలు చెప్పబడిన విధానాలు చూస్తే, విషయైక ఆధారాలలో తప్పుజరగలేదు. వారు మౌలిక సత్యాలను చెప్పారు: సమస్తము దేవుని చేత సృష్టించబడింది; మొదటి పురుషుని, స్త్రీని సృష్టించడములో ప్రత్యేక దైవత్వము ప్రమేయము కలుగజేసికొంది; మానవ జాతి ఐక్యత; సృష్టించబడిన ప్రపంచములో మానవాళితో కలిపి, మొదట్లో మంచితనము; మొదటి జంట అవిధేయత వలన ప్రవేశించిన పాపము; పడిపోయిన తరువాత దుర్మార్గము, పాపము ప్రబలుట. ఈ సత్యాలన్ని వాస్తవాలు, వాటి ఖచ్చితత్వము సత్యాల వాస్తవికతను తెలియజేస్తున్నాయి. మరో విధంగా చెప్పాలంటే, బైబిలు గ్రంధకర్త ఆది సంఘటనలను ప్రత్యేకించి చెప్పడానికి కాల నియంత్రణ, మానవ నియంత్రణలు, అనుభవ ఆధారిత చారిత్రిక సంబంధాలు లేని సాహిత్య సంస్కృతిని ఉపయోగించాడు, కాబట్టి చిహ్నాల ద్వారా మాత్రమే వివరింపబడగలిగింది. ఇదే సమస్య అంత్యకాలములో కూడా తలెత్తుతుంది: బైబిలు గ్రంధకర్త అక్కడ ఉంటాడు, ప్రకటన గ్రంధములో గోప్యమైన ఊహలును తనదిగా తీసికొని, చివరి గ్రంధము యొక్క కళా సాహిత్యాన్ని సంకీర్ణము చేసికొంటాడు" 74 పేజీ.

సి. ఆ.కా. 1-10లో ఒకే భాష మాట్లాడింది నిజమైతే (చూ. సామ్యూల్ నోవా క్రామర్, *ది బాబెల్ ఆఫ్ టంగ్స్: ఎ సుమేరియన్ వెర్షన్,* "జర్నల్ ఆఫ్ ది అమేరికన్ ఓరియంటల్ సొసైటీ, 88:108-11), ఇది హీబ్రూ కాదని స్పష్టముగా చెప్పి ఉండవలసింది. కాబట్టి ఉపయోగించినవి మోషే కాలములోని హీబ్రూ పదక్రీడలు లేక పేట్రియార్చల్ నోటి పరంపర సాంప్రదాయాలు. ఇది ఆ.కా. 1-11 లోని సాహిత్య స్వభావాన్ని నిర్ధారిస్తుంది.

4. నా వ్యక్తిగత అభిప్రాయాన్ని చెప్పాలనుకొంటున్నాను. ఎవరైతే బైబిలును ప్రేమించి, ప్రశంసిస్తారో వారిని నేను ప్రేమించి, ప్రశంసిస్తాను. దీని సందేశాలను ఉన్న ఒక్కదేవుని దగ్గరనుండి వచ్చిన దైవావేశిత, అధికారిక సందేశాలుగా స్వీకరించిన ప్రజలకు నేను ఎంతో కృతజ్ఞత కలిగి ఉంటాను. లేఖనాలను చదివే మనమందరము మన హృదయాలతో దేవుని ఆరాధించి, మహిమపరిచడానికి ఉపక్రమిస్తాము (చూ. మత్తయి 22:37). వాస్తవానికి ఒక వ్యక్తిగత విశ్వాసిగా మనము

బైబిలును విభిన్నముగా చేరువకావడానికి మన అపనమ్మకము లేక తిరుగుబాటు కారణము కాదు కానీ, నిజాయితీ కలిగిన ఆరాధన, దేవుని సత్యాన్ని మన జీవితాలలోనికి ఇమిడింప చేసుకోవాలనే ప్రయత్నమే. దాని కొరకు ఆదికాండము 1-11ను నేను అధ్యయనము చేసికొనే కొద్దీ, ప్రకటన గ్రంథమును మరింత ఎక్కువ సత్యముగా నేను సాహిత్యపరంగానే, ఉన్నది ఉన్నట్లు కాకుండా స్వీకరింపగలుగుతున్నాను. బైబిలును వ్యాఖ్యానించడానికి నా కీలకము పాఠ్యము పట్ల నా వ్యక్తిగత తాత్వక లేక గుఢార్థజాలకము యొక్క అన్వయింపులు కాదు కానీ, దైవావేశిత అసలు గ్రంథకర్త యొక్క ఉద్దేశాన్ని పూర్తిగా దానికి అదే వివరించేటట్లు చేయాలన్నదే. తనంతన తాను సాంకేతిక, ఉపమానాలంకార స్వభావ కిటుకులను ఇస్తున్న ఒక సాహిత్య భాగాన్ని తీసికొని ఇది మాటకు మాటగా ఉండాలను కొంటే, దైవిక సందేశానికి నేను నా పక్షపాతాన్ని బలవంతముగా రుద్దుచున్నాను. "ఇది అంతా ఎలా ప్రారంభమైంది" మరియు "ఇది అంతా ఎలా ముగించబడుతుంది" అనే మతసిద్ధాంత అవగాహనకు సాహిత్య ప్రక్రియ (సాహిత్య రకము) ఒక కీలకము. నిజానికి ఇది ఒక పురాతన తూర్పు గ్రంథము అయినప్పటికి, అది ఏ కారణము చేతనైనా, మామూలుగా వ్యక్తిగత గుణాల రకాలు గాని లేక వృత్తిని బట్టిగాని, బైబిలును ఆధునికముగా, మాటకు మాటగా, ప్రాశ్చాత్య వర్గాలుగా నిజాయితీగా, సమర్పణతో వ్యాఖ్యానించిన వారిని నేనెంతో అభినందిస్తున్నాను. నేను దీనినంతా ఎవరైతే ఆదికాండము 1-11 లను పూర్వోహాలతో సమీపించారో, వారికి నేను వ్యక్తిగతముగా తెలియజేయలేక పోయినా, వారిని బట్టి దేవునికి కృతజ్ఞతలు తెలియజేయుచున్నాను. ఎందుకంటే వారెంతో సహాయపడుతారు, వారిలాంటి వ్యక్తిత్వము ఉన్న వారిని ప్రోత్సహించి, సహాయపడతారని నాకు తెలుసు. ప్రేమ, నమ్మిక దృష్టితో బైబిలు గ్రంథాన్ని వారి జీవితాలకు అన్వయింపచేస్తారు! ఏది ఏమైనా, ఆదికాండము 1-11 లేక ప్రకటన గ్రంథాలను మాటకు మాటగా తీసికోవాలంటే, అది *క్రియేషన్ రీసర్చ్ సొసైటీ* (అది., యువభూమి) లేక హగ్ రాస్ యొక్క *రీజన్స్ టు బిలీవ్* (పాత భూమి) నేను సమ్మతించను. నాకైతే బైబిలులోని ఈ భాగాలు సృష్టి యొక్క "ఎవరు" మరియు "ఎందుకు" అనే వాటిని వక్కాణించింది కాని, "ఎలా" మరియు "ఎప్పుడు" అనే వాటిని కాదు. ఆధునిక విజ్ఞానశాస్త్రము సృష్టియొక్క భౌతిక విషయాలను నిజాయితీగా అధ్యయనము చేయడాన్ని నేను అంగీకరిస్తాను. నేను "ప్రకృతివాదము" (అది., జీవులంతా ఒక సహజ ధోరణిలో తనంతట తానే అభివృద్ధి చెందింది) ను వ్యతిరేకిస్తాను, అయితే మన ప్రపంచము, విశ్వము యొక్క ప్రక్రియను నేను ఒక విలువైనదిగా, ప్రదర్శనాత్మకమైనదిగా చూస్తున్నాను. దేవుడు ప్రక్రియను నడిపించి, ఉపయోగించుకొన్నాడు. అయితే ప్రకృతి ప్రక్రియ భిన్నత్వాన్ని, సంక్లిష్టతలను ప్రస్తుతము మరియు గతములో వివరించలేదు. ప్రస్తుత వాస్తవాన్ని నిజంగా అర్థము చేసికొనుటకు నాకు ఆధునిక విజ్ఞానశాస్త్ర సిద్ధాంతాత్మక నమూనా మరియు ఆదికాండము 1-11 మతసిద్ధాంత నమూనాల నాకు అవసరము. మిగిత బైబిలును అర్థము చేసికొనడానికి ఆదికాండము 1-11 ఒక మతసిద్ధాంత అవసరత ఉంది అయితే ఇది ఒక పురాతన, సాహిత్య, సంక్షిప్త, తూర్పు ప్రాంత ప్రతిపాదన, ఒక మాటకు మాటగా, ఆధునిక, ప్రాశ్చాత్య ప్రతిపాదన కాదు.

బైబిలులోని కొంత భాగము ఖచ్చితముగా చారిత్రిక వృత్తాంతము. లేఖనాలను మాటకు మాటగా వ్యాఖ్యానించే భాగాలు కూడా ఉన్నాయి: అబ్రహాము పిలుపు ఉండనది, నిర్గమము, కన్యకు జననము, కల్వరి, పునరుత్థానము; రాబోవు రెండవ రాకడ, నిత్యరాజ్యము కూడా ఉన్నాయి. ప్రశ్న సాహిత్య ప్రక్రియను గురించే కాని, వాస్తవానికి, కారకత్వ ఉద్దేశమును గురించి కాదు, వ్యాఖ్యానములో వ్యక్తిగత ప్రాధాన్యతలు కావు. మనుష్యులందరూ అబద్ధకులు కాని – దేవుడు సత్యవంతుడు (చూ. రోమా. 3:4)!!!

**ప్రత్యేక అంశము: భూమి వయస్సు మరియు నిర్మాణము**

I. దీని అధ్యయనము ఒక పక్షపాత ధోరణికి గురి అవుతుంది ఎందుకంటే ఈ అంశాన్ని గురించి మనము తాత్వికంగా ఆలోచించేటప్పుడు

మన ఊహలు మనలను నియంత్రిస్తాయి.  సృష్టిశాస్త్రజ్ఞులు, భూగర్భశాస్త్రజ్ఞులు, దానికి సంబంధించిన విజ్ఞానశాస్త్రాలు – మతసిద్ధాంతాల అవగాహన మరియు వ్యాఖ్యానాలతో పోల్చి వివరించే విభిన్న అభిప్రాయాల పరిణామాలుగా మన ఊహలు ఉంటాయి.

II. విజ్ఞానశాస్త్రానికి స్పష్టముగా ఉన్న ఊహలు ఇవి:

ఎ. ఈ కాలములో నమోదు చేసే, కొలిచే మార్పుల స్థాయిలు (అది., భౌతిక, రసాయినిక, జీవశాస్త్ర) గతములో కూడా స్థిరముగా ఉండినది (అది., ఏకరూపవాదము, "వర్తమానము గతానికి కీలకమై ఉంది").

బి. వికరణమితి కాలనియమము (ఖచ్చితమైన కాలనియమము), భూమిని మరియు నక్షత్రమండల సంఘటనల కాలాన్ని నియమించడానికి ఇది కాలక్రమానుసార కీలకము, ఇది అనేక ఊహల ద్వారా సంగ్దితలో పడవేయుచున్నది:

1. రాళ్ళ అసలు మిశ్రమాలు (అది., తల్లి మరియు పిల్ల మూలకాల అస్థిర పరమాణువు మూలకాలు)
2. ఈ మూలకాల ఖచ్చితమైన సగ జీవితము
3. తల్లి మరియు పిల్ల నమూనాలలో ఉష్ణోగ్రతలు కూడా ప్రభావితము చేస్తాయి (అది., తయారయ్యే కాలములో మరియు/లేక అగ్నిపర్వత శిలాద్రవ గదులలో)
4. సృష్టి యొక్క రేడియోధార్మక మూలకాల అసలు ఆధారము, కాలము తెలియదు.  ప్రస్తుత సిద్ధాంతాలు రెండవ, మూడవ తరాల నక్షత్రాల మరియు తాపక్రేంద్రీయ ప్రతిస్పందన మరియు నవ్యోజలతారలు ద్వారా విస్తరణ చెప్పబడ్డాయి.

సి. లుప్తజంతు శాస్త్రమును ప్రభావితము చేసే ఆరు ఊహాజనిక భూగర్భశాస్త్ర సిద్ధాంతాలు (సంబంధిత కాలనియమాలు అని పిలువబడే):

1. అధిస్థాపన ధర్మము – మట్టి రాళ్ళలో చెదరని వరుసక్రమాలు, తేత వాటిపైన చాపరాళ్ళు, ముదురు వాటి క్రింద కట్టురాళ్ళు ఉన్నాయి.
2. మొదటి నీటియుపరితలముతో సమత్వ సిద్ధాంతము – ప్రాధమిక రాళ్ళ పొరలు సమతల మైదాన సమీపాలలో ఉన్నవి
3. అడ్డకోత సంబంధిత సూత్రాలు – రాళ్ళు కోసినప్పుడు లేక భ్రంశము చెందినప్పుడు, భ్రంశము కంటె పాతగా ఉన్నాయి
4. అంతర్గహణ సూత్రము -  రాళ్ళ సమూహాలు ఒకదానికి మరొకటి దగ్గరగా, క్రింది రాయి ముక్కలు పైన భాగము యొక్క పొరలలో పొదిగి ఉండి, #1 ఊహాభావాన్ని నిర్ధారించుచున్నది.
5. పరస్పర సంబంధ సూత్రము – రాళ్ళు ఒకే విధముగా కూర్చబడి ఉన్నాయి అయితే దీనికి వివిధ ప్రాంతాల రాళ్ళను కూర్చాలి, ఇది చేయకపోతే అప్పుడు అదే రకమైన శిలాజము ఒకే కాలాన్ని చూపించడానికి ఉపయోగించాలి.
6. శిలాజల పారంపర్య సూత్రము – రాళ్ళ అంగనిర్మాణాలు ఒకదానికి మరొకటి ఖచ్చితమైన, నిర్ధారణీయ క్రమములో ఉండుట:
   ఎ. విస్తరించిన శిలాజాలు
   బి. స్వల్పకాల భూగర్భ సమయానికి పరిమితమై ఉండుట

III. శాస్త్రజ్ఞులు ఇచ్చిన కొన్ని విశ్లేషణలు

ఎ. చాలామంది శాస్త్రజ్ఞులు నిజమైన విజ్ఞానశాస్త్రము ఒక పరిశోధన పద్ధతి అని భావించారు.  ఇది తెలిసిన అన్ని వాస్తవాలను మరియు వ్యతిరిక్తాలన్నిటిని పరిశీలక సూత్రముగా సంఘిటము చేయడము.  కొన్నివాటి స్వభావాలను బట్టి పరిశీలించబడవు.

బి. ఈ రంగములో శాస్త్రజ్ఞులు ఇచ్చిన కొన్నిశాస్త్రీయ ఊహాభావాలు

1. "సిద్ధాంతాన్ని (అది., ఏకరూపవాదము) మాటకు మాటగా తీసికొనకూడదు.  గతములోని భూశాస్త్రపరమైన కొనసాగింపు ఈ కాలములో కూడా కొనసాగుతున్నదని, దానికి ఒకే సంబంధిత ప్రాముఖ్యము, అదే స్థాయిలో నిర్వహింపబడుతున్నదని చెప్పలేము" (*ఎర్త సైన్స్*, 6వ. ముద్రణ. 276 పే).

2. “వికరణమితి యొక్క ఖచ్చితమైన కాలము కేవలము అది మూసివేయబడి రూపొందేటప్పుటి ఖనిజాలు నిలువలను బట్టి మాత్రమే పొందగలము; అంటే తల్లి లేక పిల్ల సంస్థానీకాలు కలపబడి లేక తీసివేయిబడి ఉంటే తప్ప ఖచ్చితమైన కాలాన్ని కనుగొనుటకు వీలుకాదు” (*ఎర్త సైన్స్*, 6వ. ముద్రణ. 276 పే).

3. “ఈ ఏకాకృతి యొక్క ప్రకృతి గురించి మన ఊహాభావాలు, ఇది ఒక సిద్ధాంతమే కాని, తాత్వికముగా ఋజువు చేయబడ్డ నియమము కాదని ఒత్తిచెప్పడానికి మనము వేగిరిపడాలి”. (డాట్ మరియు బేట్టన్, *ఎవల్యూషన్ ఆఫ్ ది ఎర్త్,* 4వ. ముద్రణ, 44.పే).

4. “రేడియోధార్మిక క్షీణ స్థాయిలను శిధిల స్థిరరాశి చిత్రిస్తుంది, ఇది ఏకాకృత ఆధారాలు మరియు ఖచ్చితముగా తెలయబడిన వాటి ధార్మిక ఏకాకృ కాలాలు మధ్య సంబంధాలను నిర్వహిస్తాయి. పర్యవసానముగా, $^{40}$ఎఆర్/$^{39}$ఎఆర్ సంకేతిక ప్రక్రియ లాంటి కొన్ని సరియైన కాలనియమ పద్ధతుల ఖచ్చితత్వము బహుశా పరిమాణ క్రమము లేక వాటి ఖచ్చితత్వము కంటె ఘోరము ( రెసే వ్రాసిన భూస్తకవయోధ్యయనం (భూమి యొక్క వయస్సు అధ్యయనము) అభివృద్ధి మరియు సవాళ్ళు”, లడ్విoగ్ మరియు కర్నర్ సైన్స్ *ప్రోగ్రెస్* (2000), 83 (1), 107).

5. “విజ్ఞానశాస్త్రములో శిక్షణ లేని వారు ఏ ధార్మిక కాల సిద్ధాంతమైనా కేవలము సగజీవితానికి దగ్గరగా ఉన్న సందేహాస్పద ధాతువుతో ఉన్న కాల నమూనాలను నమ్మడానికి మాత్రమే అని అర్థము చేసికోలేరు (హగ్ రోస్, *రీజన్స్ టు బిలీవ్* న్యూస్ లెటర్).

VI. ఊహాభావాలు శాస్త్రీయ సమాజమునకు మాత్రమే ప్రత్యేకము కాక, మతపరమైన సమాజములో కూడా ఉన్నాయనుట స్పష్టము

ఎ. మానవులు ఐక్యపరచు సూత్రము లేక వారి అనుభవ, ఉద్రేక నిలకడ అనుగ్రహ పరస్పరాలకు మాదిరిలకు లాగా బడ్డారు. విజ్ఞానశాస్త్రములో ఈ ఐక్య సిద్ధాంతము “పరిణామము”గా మారింది.

1. థియోడోసియస్ డోబజాన్సికీ, “చేన్జింగ్ మాన్.” సైన్స్, 155, 409-415, “పరిణామము అనేది నిర్జీవము నుండి జీవమును ఉత్పత్తిచేసే ఒక విధానము, ఇది జంతువులనుండి మానవులను తీసికొని వచ్చి, భౌష్యత్తులో ఇంకా గుర్తింపతగిన సంభవీయ విషయాలను చేస్తుంది.”

2. బ్రైన్ జె. ఆల్టర్స్ మరియు సాండ్రా ఎమ్. ఆల్టర్స్, *డిఫైనింగ్ ఎవాల్యూషన్*, పే. 104, “పరిణామము జీవశాస్త్రాలకంతటికి ఆధారిత అన్వయము. . .పరిణామము వివరణాత్మక సంగ్రహము, ఒక ఐక్య సిద్ధాంతము. రసాయినిక శాస్త్రమునుండి అణు సిద్ధాంతమును ఎలా వేరు చేయలేమో జీవశాస్త్ర అధ్యమునుండి దీనిని వేరుచేయలేము.”

బి. చాలామంది సాంప్రదాయక క్రైస్తవులకు ఐక్యసిద్ధాంతము (అది., వ్యాఖ్యానము) ఆదికాండము 1-3నకు మాటకు మాటగా తీసికొనే వ్యాఖ్యానముగా మారింది. ఇది నవీన భూమి కల్పనాకథకులకు (*క్రియేషన్ రీసర్చ్ సొసైటీ* భూమికి 10,000 సంవత్సరముల వయస్సు ఉంటుందని అంచానా వేస్తుంది) పాత భూమి కల్పనాకథకులు (*రీజన్స్ టు బిలీవ్* ఆధునిక భూశాస్త్ర కోణములో భూమికి 4.6 కోట్ల సంవత్సరములు)లకు ఇది సత్యము. ఒకని లేఖనాలు వ్యాఖ్యానము ప్రతి ఒక్కరూ చేసి, అంచనావేసే భూతద్ధముగా మారుతుంది. ఒకడు స్వాభావిక ఉహాభావాలను తప్పుపట్టలేడు, మానవులందరి జ్ఞానము ఒక స్థాయిలో పూర్వోహభావనే. ఏది ఏమైనా, వారి “సత్య” వ్యాఖ్యల యొక్క సక్రమ పరిణామము, ఒకని పూర్వభావిత్వము యొక్క పరిణామమునకు కీలకము.

సి. క్రైస్తవత్వ ప్రాధమికం “శాస్త్రీయత” తర్కణ ముసుగును వేసికొనే ప్రయత్నము చేస్తున్నది, అయితే దీని ప్రధాన అంశము గూఢార్థ పరిశోధనాపద్ధతి అయిఉంది. ఇది “ఆధునిక పరిణామ శాస్త్రము” పూర్వోహాలు కాదు అనికాని లేక దీని ముగింపులు కారణము

చేత కార్యమును ఊహించే ప్రాంపంచిక కోణమును సూచించుట లేదు. మనము రెండింటి విషయములో జాగ్రత్తగా, పరిశీలనాత్మకముగా ఉండాలి. రెండింటికి ఆధారాలు ఉన్నట్లు కనిపిస్తాయి. సహజముగా నేను ఏ దృష్టి ఉద్రేకపూరితమా లేక విద్యాదాయకమా ఉన్నానో? నాకు నేను తెలిసికోవాలి (అది., నాకు నేను తృప్తిపడే ఊహాభావము).

V. వ్యక్తిగత ముగింపు

ఎ. నేను ఒక వేదాంతిని, శాస్త్రజ్ఞుడను కాను కనుక, ఆధునిక విజ్ఞానశాస్త్ర ఏకరూపకుడ్ని కాను కనుక వీలైంతవరకు చదివి, జీర్ణికోవడము నాకు చాలా కీలకమైంది. వ్యక్తిగతంగే నేనైతే "పరిణామ సిద్ధాంతము"కు ఆందోళన పడను కానీ, "ప్రకృతివాదము" కొంత ఇబ్బందిగా ఉంటుంది. (కార్ల్ సాగన్ ఇచ్చిన ప్రసిద్ధిగాంచిన ఒక నిర్వచనము "మొత్తానికి ఏమై ఉండినదో, మొత్తానికి ఏమై ఉందో, మొత్తానికి ఏమై ఉండబోతుందో అది విశ్వము").

ఇది కొంత పక్షపాతము కలిగి ఉందని నేననుకొన్నాను అయితే నా ఐక్యపరచే సిద్ధాంతము లోకాతీతవాదం, ప్రత్యేక ప్రతిజీవసృష్టివాదం. అయినా పరిణామసిద్ధాంతాన్ని నేను తృణీకరించను, దానిచేత బయపెట్టపడను. నా ప్రధాన దృష్టికోణము ఏమిటంటే, ఒక ఉద్దేశము కొరకు ప్రారంభించి, నడిపించే ఒక వ్యక్తిగతమైన దేవుడు ఉన్నాడు! నావరకైతే, "నేర్పుగల రూపరచన" ఒక యోగ్యమైన సిద్ధాంతముగా మారింది (చూ. ఎమ్. జె. బెహె, *డార్విన్స్ బ్లాక్ బాక్స్* మరియు విలియమ్ ఎ. డెమ్సకి, ఎడ్. *మియర్ క్రియేషన్: సైన్స్, ఫెయిత్ అండ్ ఇంటెలిజెంట్ డిజైన్*). పరిణామము యొక్క "యాదృచ్ఛికము", పకృతివాదము యొక్క "కర్తృరహితము" నన్ను బాధ మరియు గజిబిజి చేసింది. ప్రక్రియ జీవనములో ఉన్న స్పష్టమైన భాగము. పరిణామము లేకుండా ఏదైతే సౌఖర్యముగా ఉంటుందో దానిని ఆలింగనము చేసికొనకుండా నేను జాగ్రత్తగా ఉండాలి. నా ప్రతిపాదనలను గుర్తించడానికి నేను ప్రయత్నించాను:

1. ఆదికాండము 1-3 (ఆ అంశానికి, ఎక్కువ ప్రకటన గ్రంధము) ఉన్నది ఉన్నట్లు తీసికోవాలని దాన్ని అసలు దైవావేశిత గ్రంధకర్త ఉద్దేశించలేదు. "ఇది అంతా ఎలా ప్రారంభమైంది" మరియు "ఇది అంతా ఎలా అంతమవుతుంది" అనేది సాహిత్యములో (మరియు పతనమైన మానవునికి) కప్పిపెట్టబడింది.
2. కొన్ని స్థాయిల వరకు పరిణామసిద్ధాంతము స్పష్టము ("సమాంతర పరిణామము," "సూక్ష్మ-పరిణామము," జాతుల వరకు పరిణామము), అయితే ఇదే ఒక్కటే ఈ గ్రహ ఉనికికి లేక విశ్వాభివృద్ధికి కారణము కాదు. ఇక్కడ అగోచరత్వము ఉంది! నేనైతే వ్యక్తిగతంగా బైబిలుతో నిశ్చంతగా ఉండగలను (అది., ప్రత్యేక బయలుపాటు), ఇది "ఎవరు", "ఎందుకు" అనే విషయాన్ని తెలియజేసింది, సిద్ధాంతాలు మరియు ఉదాహరణల ఆధారముగా ఆధునిక పరిశోధన నాకు "ఎట్లా", "ఎప్పుడు" అనే ప్రకృతి (అది. ప్రకృతి బయలుపాటు)ని గురించి తెలిపింది.
3. "ఆస్తికమత పరిణామసిద్ధాంతము"యొక్క ఎదురులేని వాస్తవము కూడా నా విశ్వాస ప్రతిపాదనను తీసివేయలేక పోయాయి. డారెల్ ఆర్. ఫాక్, *కమింగ్ టు పీస్ విత్ సైన్స్: బ్రిడ్జింగ్ ది వోర్ల్డ్స్ బిట్వీన్ ఫెయిత్ అండ్ బయోలజీ* మరియు ఫ్రాన్సిస్ ఎస్. కొలిన్స్, *ది లాంగ్వేజ్ ఆఫ్ గాడ్* చూడుము. (మీకున్నట్లే) నాకు విశ్వాస ప్రతిపాదనలు ఉన్నాయి! నా ప్రాపంచక దృష్టికోణము బైబిలు పరమైన క్రైస్తవత్వము. నా ప్రాపంచక చిత్రము అభివృద్ధి చెందుతున్న, మార్పు చెందుతున్న ఒక అవగాహన.

బి. ఈ క్రింద ఇవ్వబడినవి తప్ప, "యదార్ధ" భూమి కాలము నా సిద్ధాంత అంశము కాదు:

1. "బిగ్ బాంగ్" లాగా అనిపించే విశ్వ ప్రారంభానికి సార్వత్రిక యేర్పాటు యొక్క పదార్థము అని నొక్కచెప్పబడే అంశము

పరిణామాభివృద్ధికి (అది., ప్రకృతివాదము) హద్దులు లేని కాలము యొక్క వీలుకు పరిమితి చేస్తున్నట్లు కనిసిస్తున్నది.

2. శిలాజ నమోదాలలో ప్రారంభాలు, ముగింపులు ఒక "విరామచిహ్నాల సమతౌల్యము"ను తెలియజేస్తున్నది. ఇధి పరిణామాభివృద్ధి తుళ్లిపాటులో కలిగింది అని నొక్కిచెప్పడానికి అవకాశము ఇచ్చింది (బహుశా దేవుని నిర్విరామ సృష్టి కార్యము), అంతేకాని, కాలక్రమేణా కలిగిన మార్పు కాగల అవకాశము లేదు.
3. నేను బైబిలు, పురావస్తు శాస్త్రము, ఆధునిక విజ్ఞానశాస్త్రము అధ్యయనము చేసి మరెక్కువగా అర్థము చేసికొనే వరకు ఒక పాత భూమి మరియు ఈ మధ్యనే ప్రత్యేకముగా మానవాళి సృష్టి అనే పూర్వోహ నమూనాన్నే అంటిపెట్టుకోవాలనుకొని ఉంటిని. ఇవ్వబడిన ఈ క్రమము నా పక్షపాతవైఖిరిని తెలపుతున్నది (అయితే ఇది మనందరికి ఉంటుంది)!
4. విజ్ఞానశాస్త్రము నా విరోధి కాదు, అట్లని నా రక్షకుడు కూడా కాదు! అభివృద్ధిచెందుతున్న ఈ జ్ఞానయుగములో జీవించడము చాలా ఉత్తేజకము! ఒక వ్యాఖ్యాత్మక విశ్వాసిగా ఉండడము చాలా సంతృప్తికరము! విశ్వాసము మరియు కారణము యొక్క విలీనత, లేక విశ్వసనీయతతో బైబిలు మరియు విజ్ఞానశాస్త్రము ఒక అద్భుతమైన అవకాశము!

VI. భూమి యొక్క కాలమునకు సంబంధించిన ప్రస్తుత ఊహాగానాలు

ఎ. చంద్రని రాళ్ళు యొక్క వికరణమితి కాలనిర్ణయము మరియు ఉల్కాపాతాలు 4.6 బిలియను సంవత్సరాలుగా ఏకరీతిగా ఉన్నాయి. ఈ సౌరకుటుంబము యొక్క గ్రహాల మూలకాలే ఇవి కూడా కలిగి ఉన్నాయి కాబట్టి మన సూర్యుడు మరియు దానికి సంబంధించిన గ్రహాలు, తోకచుక్కలు, అవాంతరగ్రహాలు అన్నీకూడా ఈ కాలములోనే నిర్మింపబడ్డాయి. భూమి యొక్క అతి ప్రాచీన రాళ్ళ యొక్క వికరణమితి కాలము 3:8 బిలియన్ సంవత్సరాల వయస్సు కలిగినవిగా నిర్ణయింబడ్డాయి.

బి. మానవాతీత సృష్టి అయిన మానవ జంట (*హోమో సాపియన్స్*) యొక్క కాలము చెప్పడానికి చాలా కష్టమైన అంశము అయితే ఇది పదుల వేల కోణపంక్తులలో ఉంది, బహుశా 40,000. ఫాజిల్ రానా మరియు హగ్ రాస్, *హూ వాజ్ యాడమ్?* చూడుము. కాలము వరుసక్రమ కాలపరిధిలో సృష్టిచబడిన మనకు మాత్రమే ప్రాముఖ్యము. కాలగతులకు దేవుడు ప్రభావితుడు కాడు. తన స్వరూపమలో సృష్టించబడిన తన అత్యున్నత సృష్టితో దేవుడు ప్రత్యేకముగా సహవాసము చేయడానికి ఒక "స్థలాన్ని" కలిగి ఉండడానికి భూమి మరియు దాని పరిసరప్రభావాలను కాలక్రమేణ సృష్టించుకొన్నాడు. ఈ నమ్మకాలకు ఉన్న ఒకే ఒక ఆధారము దైవావేశితమైన బైబిలు. నేను దీనికి బద్ధుడై ఉండి, ఆధునిక విజ్ఞానశాస్త్రమును దేవుని సృజనాత్మక కార్యము యొక్క భౌతిక కోణాలను అర్థము చేసికొనుటకు స్వీకరిస్తాను!

## పదము మరియు వచనముల అధ్యయనము

### ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 1:1-5

**1ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను. 2భూమి నిరాకారముగాను శూన్యముగాను ఉండెను; చీకటి అగాధ జలము పైన కమ్మియుండెను; దేవుని ఆత్మ జలములపైన అల్లాడుచుండెను. 3దేవుడు వెలుగు కమ్మని పలుకగా వెలుగు కలిగెను. 4వెలుగు మంచిదైనట్టు దేవుడుచూచెను; దేవుడు వెలుగును చీకటిని వేరుపరచెను. 5దేవుడు వెలుగునకు పగలనియు, చీకటికి రాత్రి అనియు పేరు పెట్టెను. అస్తమయమును ఉదయమును కలుగగా ఒక దినమాయెను.**

**1:1 "ఆదియందు"** ఈ గ్రంధానికి హీబ్రూ పేరు *బెరేషిత్* (బిడిబి 912). *ఆదికాండము* అనే పేరు మనకు సఫ్ట్యాజింట్ తర్జుమా నుండి వచ్చింది. ఇది చరిత్రకు ప్రారంభము, దేవుని కార్యాలకు ప్రారంభము కాదు (చూ. మత్తయి 25:34; యోహాను 17:5,25; ఎఫెసీ. 1:4; తీతు 1:2; 2 తిమోతి 1:9; 1 పేతురు 1:19-20; ప్రకటన 13:8). ఇది "ప్రారంభ దారిలో" (*ఇంట్రొడక్షన్ టు ఓల్డ్ టెస్టమెంట్,* 542 పే. ఫూట్ నోట్ 3) అని తర్జుమా చేయబడి ఉండవలసి ఉందని ఆర్. కె. హారిసన్ అంటున్నాడు. జాన్ హెచ్. వాల్టన్, *ది లాస్ట్ వోరల్డ్ ఆఫ్ జనసిస్* ఇది సమయ కాలాన్ని పరిచయము చేస్తున్నది (45 పే.) అని అంటున్నది.

▣ **"దేవుడు"** పురాతన తూర్పు సమీప ప్రాంతాలలో ఈఐ (బిడిబి 42) సర్వసాధారణముగా దేవునికి *ఎలోహిమ్* (బిడిబి 43) అనే బహువచన రూపముతో ఉండిన పేరు ఉండేది. ఇశ్రాయేలీ దేవుని సూచించినప్పుడు క్రియాపదము సహజముగా (6 మినహాలు) ఏకవచనముగా ఉండేది. రబ్బీలు ఇది భూగోళములోని సమస్త ప్రాణుల సృష్టికర్త, అనుగ్రహించు, నిర్వహించు దేవునిగా తెలియజేయుచున్నది (చూ. కీర్త. 19:16; 104). 1వ. అధ్యాయములో ఈ పదము ఎన్నిసార్లు ఉపయోగించబడిందో గమనించండి.

ఈ వాక్యము ఒక స్వతంత్ర ఉపవాక్యమని నేను నమ్ముతున్నాను: ఐబిఎస్ ఎజ్రా ఇది 2వ. వచనాన్ని విశేషించిచెప్పుతున్న ఒక స్వతంత్ర ఉపవాక్యమని అంటుండగా, రాషి 2వ. వచనము ఒక వృత్తార్ధము (బ్రాకెట్లలో ఉండేది)గా ఉండి, 3వ. వచనాన్ని ఉద్ఘాటిస్తున్నది అని అంటున్నాడు. ఆధునిక ధర్మవ్యవస్థ వ్యాఖ్యాతలు 1వ. వచనము పూర్వ పతనమును (ఖాళీ సిద్ధాంతము) బలపరచే దృష్టితో చెప్పబడిన స్వతంత్ర ఉపపదము అని చెప్పుతున్నారు. దేవుని పుట్టుకకు (మూలము) సంబంధించిన వివరాలు ఇక్కడ లేకపోవడాన్ని గమనించండి (గ్రీకు విశ్వోద్భవశాస్త్రము). గ్రీకు ఆలోచన లాగానే, *ఎనుమ ఎలిష్,* (బబులోను సృష్టి వృత్తాంతము) ఆత్మ (మంచిది) దేహము (చెడ్డది) సహనిత్యమైనవి అని ఉంది. దేవుని పుట్టుకను గురించి బైబిలు బయలుపరచలేదు లేక వివరించలేదు. ఆయన నిత్యము ఉన్నాడు (చూ. కీర్త. 90:2). ఖచ్చితముగా ఇక్కడ మర్మము ఉంది. మానవాళి ఉన్నపళంగా దేవుని సంపూర్ణతను ఆపాదించుకొనలేదు!

ఉపవాక్యాల తర్కణలు సిద్ధాంతపరంగా చాలా ముఖ్యము. ది జూయిష్ పబ్లికేషన్ సొసైటీ ఆఫ్ అమెరికా ఆ.కా. 1:1, "దేవుడు భూమి ఆకాశాలను సృజించుటకు ప్రారంభించి నప్పుడు, భూమి నిరాకరంగాను, శూన్యముగాను ఉండెను. . ." అనే ఒక ఐహిక ఉపవాక్యమును ఇలా భాషాంతరము చేసింది. ఈ భాషాంతరము దేవుడు మరియు దేహము గ్రీకు విశ్వోద్భవశాస్త్రము వలె సహ నిత్యనివాసులు అనే ముగింపునిస్తున్నది (చూ. ఎన్సైక్లోపీడియా జెడైకా, వా. 5; పే. 1059 లోని "సృష్టి మరియు విశ్వోద్భవశాస్త్రము"). సృష్టి యొక్క సుమేరియా వృత్తాంతము, *ఎనుమా ఎలిష్,* "ప్రారంభించినప్పుడు. . . " అని ప్రారంభించింది. 2:4లో ఇవ్వబడిన ప్రత్యేక అంశము: దైవానికి ఇవ్వబడిన పేర్లు చూడుము.

▣ **"సృజించెను"** *బేరా* (చూ. 1:1,21,27; 2:3,4) దీని హీబ్రూ క్రియ (బిడిబి 135, కెబి 153, *క్వాల్*పెర్ఫెక్టు) ఇది ప్రత్యేకముగా దేవుని సృష్టి కార్యమునకు ఉపయోగించబడింది. ప్రధానంగా కత్తిరించి రూపమేర్పాటు చేయట అని దీని అర్థము. దేవుడు సమస్తాన్ని నిర్మించడానికి ఇష్టపడ్డాడు. నీరు సృష్టించబడిదవని ఎప్పడూ చెప్పకపోయినా (చూ. ఆ.కా. 1:2), కీర్తనలు 33:6,9; హెబ్రీ. 11:3, 2 పేతురు 3:5 శూన్యము (ఎక్స్ *నిహిలో*) నుండి దేవుడు సమస్తాన్ని తన మాటచేత (*ఫియాట్*) కలుగజేశాడని (విశ్వోద్భవశాస్త్రము) చెప్పుతున్నాయి. గ్రీకు (నోస్టిక్) మరియు మెసొపొటేమియ వేదాంతాలు "ఆత్మ" మరియు "దేహము" అనే నిత్య ద్వందాన్ని బలపరుస్తున్నాయి. *బేరా,* దేనిని సూచించినా, ఇది దేవుని కార్యాన్ని, ఉద్దేశాన్ని తీవ్రతరము చేస్తున్నది!

సృష్టికి ఒక ప్రారంభము ఉందని బైబిలు నొక్కిచెప్పుతున్నది. ఇరవై ఒకటవ శతాబ్ద విజ్ఞానశాస్త్రము దీనిని ఒక "పెద్ద పేలుడు" అని రూపొందిస్తున్నది. ప్రకృతివాదం హద్దులు లేని పూర్వకాల తిరోగమనాన్ని ఇప్పుడు నొక్కి చెప్పలేకపోతున్నది. ఏదిఏమైనా, ఆదికాండము 1 భూమి తన పని ప్రారంభ క్రియను సూచిస్తున్నది, భౌతిక ఐహ్యమునకు సంబంధించిన ప్రారంభమును గురించి కాదు (జాన్ హెచ్. వాల్టన్, *ది లాస్ట్ వోరల్డ్ ఆఫ్ జనసిస్ ఒన్*).

▣ **"ఆకాశములు"** "ఆకాశములు" (బిడిబి 1029) అనే పదము అనేక భావాలతో ఉపయోగించబడింది:

1. 8 మరియు 20 వ. వచనాలలో ఉన్నట్లు ఇది భూమి యొక్క వాతావరణాన్ని సూచిస్తున్నది;

2. ఇది పూర్తి విశ్వోద్భవాన్ని సూచిస్తుండవచ్చు (అది., భూమిమీద ఉన్న భౌతికమైనదంతా), లేక
3. బహుశా ఇది సృష్టిలోని దృశ్యమైన (భౌతికమైనవి), అదృశ్యమైన (దేవదూతలు, దేవుని సింహాసనమైన పరలోకము) వాటినన్నిటిని సూచిస్తుండవచ్చు.

ఒకవేళ మూడవ అంశము సత్యమైతే, అప్పుడు దానికి సమానము కొలస్సీ. 1:16. ఒకవేళ అది కాకపోతే, ఆదికాండము 1 కేవలము ఈ గ్రహాన్ని సృష్టించడము మీదనే గురి ఉంచింది. బైబిలు ఒక భూకేంద్రీయ దృష్టిని బలపరుస్తున్నది (అది., సృష్టి ఈ గ్రహము యొక్క ప్రేక్షకుడిగా దీనిని గమనిస్తున్నది). కొంతమంది ఆ.కా. 1 విశ్వము మొత్తము సృష్టిని సంబోధిస్తున్నది అని అంటున్నారు (అది., సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు, నక్షత్రమండలము), అయితే ఆ.కా. 2-4 ఈ గ్రహమును మరియు మానవ సృష్టిని మాత్రమే దృష్టించింది. ఇది ఖచ్చితముగా వీలవుతుంది ఎందుకంటే, 2-4 అధ్యాయాలు ఒక సాహిత్య భాగాన్ని రూపొందించాయి. రెండింటిలో కూడా (అది., ఆ.కా. 1 మరియు 2-4) సృష్టి ఒక భూకేంద్రీయము (అది., భూమి గురిగా కలిగిన).

▣ **"భూమి"** ఈ పదము (బిడిబి 75) ఒక ప్రత్యేకమైన స్థలాన్ని, దేశాన్ని లేక మొత్తము భూగోళాన్ని సూచించగలదు. ఆదికాండము 1 భూకేంద్రీయతను అంగీకరింపజేస్తున్నది (చూ. 15వ. వచనము). ఇది ఈ అధ్యాయము యొక్క మతసిద్ధాంత ఉద్దేశానికి సరిపోతుంది కాని విజ్ఞానశాస్త్రానికి కాదు. బైబిలు మతసిద్ధాంత ఉద్దేశాల వివరణా భాషలో వ్రాయబడిందని గుర్తుంచుకోండి. ఇది విజ్ఞానశాస్త్రానికి వ్యతిరేకి కాదు, ఇది విజ్ఞానశాస్త్రము కంటే ముందు ఉండినది.

**1:2 "భూమి. . . ఉండెను"** ఈ క్రియాపదము (బిడిబి 224, కెబి 243; క్వాల్ పెర్ఫెక్టు) చాలా కొన్ని సార్లు మాత్రమే "మారెను" అని భాషాంతరము చేయబడినది. వ్యాకరణపరంగా, సందర్భపరంగా "ఉండెను" అనేదే ఎన్నుకోతగినది. మీ పూర్వోహ సిద్ధాంతమైన రెండు పతనాలు (ఖాళీ సిద్ధాంతము) ఈ పాఠ్య వివరణను ప్రభావితము చేయనీయకండి (యుగపూర్వ వితరణ).

▣

| | |
|---|---|
| **ఎస్ ఎ ఎస్ బి** | **"నిరాకారము మరియు శూన్యము"** |
| **ఎస్ కె జె వి** | **"పద్ధతి లేకుండా, మరియు శూన్యము"** |
| **ఎస్ ఆర్ ఎస్ వి, ఎస్ జె బి** | **"ఒక నిరాకార శూన్యము"** |
| **టి ఇ వి** | **"నిరాకారము మరియు నిర్జనము"** |
| **ఆర్ ఇ బి** | **"విస్తారమైన నిరుపయోగము"** |
| **ఎస్ ఇ పి టి** | **"కనిపించనిది మరియు ఒట్టిది"** |
| **జె పి ఎస్ ఓ ఎ** | **"నిరాకరము మరియు శూన్యము"** |

ఈ రెండు పదాలు బిడిబి 1062, కెబి 1688-1690 మరియు బిడిబి 96, కెబి 111 లలో కనుగొనవచ్చును. ఇది కేవలము నీళ్ళను మాత్రమే సూచించుచున్నదా? భూమి నిరంతరము మారుతున్న (ఒక మూల ఖండము అనేక ఖండములుగా మారుట) ఒక నిర్మాణము (అది., గృహనిర్మాణ పలకలు) భూమి యొక్క వయస్సు మళ్ళీ తలెత్తే ప్రశ్న. ఈ పదాలు యిర్మియా 4:23లో కలసి కనిసిస్తాయి. అవి సమేరియా మరియు బబులోను యొక్క సృష్టి వృత్తాంతాలలో ఉపయోగించబడ్డాయి గాని ఒక పూరాణ భావాలతో ఉపయోగించబడ్డాయి. సృష్టి ఉన్న స్థితిని బట్టి చూస్తే, దేవుడు నివాసయోగ్యమైన భూమికి ఒక ప్రగతిశీలక విధానమును ఉపయోగించినట్లుంది (చూ. యెషయా 45:18). ఈ రెండు పదాలు ఐహికము ఎలా ప్రారంభమైంది అని కాక అభివృద్ధి చెందని కార్యశీలత లేని నిరాకార పద్ధతిని గురించి వివరిస్తున్నాయి (జాన్ హెచ్. వాల్టన్, *ది లాస్ట్ వరల్డ్ ఆఫ్ జనసిస్ ఒన్* 49 పే). మానవాళి ఉపయోగానికి అది సిద్ధంగా లేదు!

▣ **"చీకటి"** ఈ పదము (బిడిబి 365) చెడును గురించి వ్యక్తీకరించుట లేదు, ఉన్న అస్తవ్యస్తతను తెలుపుతున్నది. దేవుడు వెలుగుకు పేరు పెట్టినట్లు, 5వ. వచనములో చీకటికి పేరుపెట్టాడు. ఈ రెండు పదాలు బైబిలులో అనేక సార్లు ఆత్మస్థితులను తెలపడానికి ఉపయోగించినప్పటికి, ఇక్కడ ఇది ఉన్న భౌతిక స్థితిని తెలియజేస్తున్నది.

▣ **"అగాధము"** ఇది *టెహోమ్* (బిడిబి 1062#3, కెబి 1690-91) అనే హీబ్రూ పదము. సుమేరియ మరియు బబులోను సృష్టి పురాణాలలోని అస్తవ్యస్తత రాక్షసుడు మరియు దేవుళ్ళకు తల్లి అయిన అప్సు భార్యను వ్యక్తీకరించడానికి వాడిన పదము *టియామాట్* ఈ యూదా మూల పదమునుండి వచ్చినట్లుంది, అయితే ఇది వేరే పదము. ఆమె తననుండి వచ్చిన ఈ దిగువ దేవుళ్ళను చంపి పైకిరావాలని ప్రయత్నించింది. మర్దక్ ఆమెను చంపేశాడు. ఆమె శరీరము నుండి మర్దక్ భూమిని, ఆకాశాన్ని రూపొందించాడు అని బబులోను ఆదికాండము మైన ఎనుమ *ఎలిష్* లో వ్రాయబడి ఉంది. నీళ్ళు సృష్టికి ప్రారంభ మూలకము అని హెబ్రీయులు విశ్వసించేవారు (చూ. కీర్త. 24:1-2; 104:6; 2 పేతురు 3:5). సృష్టించబడింది అని ఇది ఎప్పుడూ ప్రస్తావించలేదు. ఏది ఏమైనా, సృష్టికి హీబ్రూలో వాడిన పదము పుంలింగములో ఉంది, స్త్రీలింగము కాదు, దీని శబ్దలక్షణము ప్రకారము ఇది టియామాట్ కు సంబంధించి లేదు.

పా.ని.లో నీటి అస్తవ్యస్తతను యెహోవాకు ప్రతిరూపము చేసే పాఠ్యభాగాలలో తేడాలు ఉన్నాయి (చూ. కీర్త. 74:13-14; 89:9-10; 104:6-7; యెషయా 51:9-10). అయినా ఇవి ఎప్పుడూ పద్యకావ్యము, సాదృశ్య అలంకార రూపకాలలో ఇవ్వబడ్డాయి. సృష్టికి నీళ్ళు ఒక కీలక అంశము (చూ. 1:2బి, 6-7).

▣

| | |
|---|---|
| **ఎన్ ఎ ఎస్ బి, ఎన్ కె జె వి,** | |
| **టి ఇ వి, ఎన్ ఐ వి** | **"దేవుని ఆత్మ"** |
| **ఎన్ ఆర్ ఎస్ వి, , జె పి ఎస్ ఒ ఎ** | **"దేవుని నుండి వచ్చిన వాయువు"** |
| **ఎన్ జె బి** | **"దైవ శ్వాస"** |
| **ఆర్ ఇ బి** | **"దేవుని ఆత్మ"** |
| **ఎన్ ఇ పి టి** | **"దేవుని ఊపిరి"** |

దీని హీబ్రూ పదము *రుయాచ్* (బిడిబి 924), గ్రీకు పదము *నెయుమా* (చూ. యోహాను 3:5,8) పదాలకు "ఆత్మ", "ఊపిరి" లేక "వాయువు" (చూ. యోహాను 3:5,8) అనే అర్థాలు కలవు. సృష్టిలో ఆత్మ తరచూ పాల్గొన్నది (చూ. ఆ.కా. 1:2; యోబు 26:13; కీర్త. 104:29-30; 147:14-18). పా.ని. దేవునికి మరియు ఆత్మకు మధ్య ఉన్న సంబంధాన్ని స్పష్టముగా నిర్వచించలేదు. యోబు 28:26-28; కీర్త. 104:24, సామె. 3:19; 8:22-23లో సమస్తాన్ని సృష్టించడానికి దేవుడు తన వివేకాన్ని (ఒక స్త్రీలింగ నామవాచకము) ఉపయోగించాడు. క్రొ.ని. యేసు సృష్టికార్యములో దేవునికి ప్రతినిధిగా ఉండినాడని తెలుపుతున్నది (చూ. యోహాను 1:1-3; 1 కొరింథీ. 8:6; కొలస్సీ. 1:15-17; హెబ్రీ. 1:2-3). సృష్టి కార్యములో లాగానే, విమోచన కార్యములో కూడా దైవత్వములోని ముగ్గురు వ్యక్తులు పాల్గొన్నారు. ఆదికాండము 1 మరే ఇతర రెండవ కారణమును చెప్పడము లేదు.

▣

| | |
|---|---|
| **ఎన్ ఎ ఎస్ బి, టి ఇ వి** | **"కదులుచున్నది"** |
| **ఎన్ కె జె వి, ఎన్ ఐ వి** | **"అల్లాడుచున్నది"** |
| **ఎన్ ఆర్ ఎస్ వి** | **"విసరుతూ ఉండినది"** |
| **ఎన్ జె బి** | **"విసరుతూ ఉంది"** |

ఈ పదము (బిడిబి 934, కెబి 1219, *పియల్ పార్టిసిపుల్*) "పొదుగుట" లేక "ఉపరిభ్రమణం" అనే సహజార్థాలు కలిగి ఉంది (చూ. జెబి). ఇది ఒక తల్లి పక్షి పదము (నిర్గ. 19:4; ద్వితీ. 32:11; యెషయా 31:5; 40:31; హోషియా 3:11:4). ఇది గుడ్డునుండి భూమి వచ్చిందని చెప్పే ఫొనేషియా సృష్టిశాస్త్రమునకు సంబంధించినది కాదు కానీ ఇది దేవుని యొక్క తల్లిదండ్రుల శ్రద్ధను చెప్పడానికి వాడిన ఒక స్త్రీలింగ సాదృశ్య సంబంధము, అలాగే ఇది ఈ తొలి స్థాయిలో తన సృష్టి యొక్క అభివృద్ధికి సంబంధించి ఉంది!

**1:3 "దేవుడు పలుకగా"** ఇది పలుకబడిన వాక్యమును ద్వారా సృష్టి కలిగిందనే మతసిద్ధాంత భావము, ఉపయోగించిన లాటిన్ పదము *ఫియాట్* (చూ. 9,14,20,24,29; కీర్త. 33:6; 148:5; 2 కొరింథీ. 4:6; హెబ్రీ. 11:3). ఇది తరచుగా దేవుని ఆజ్ఞ "శూన్యము నుండి పదార్థము ఉపయోగములోనికి వచ్చుట" వాడబడిన లాటిన్ వాక్యము *ఎక్స్ నిహిలో* (చూ. 2 మాక్. 7:28). ఏదిఏమైనా, ఆదికాండము 1 అసలు సృష్టిని గురించినది కాదు కానీ ఇది ఉన్నదానిని నిర్వహించడము సంబంధించినది (చూ. యోహాను హెచ్. వాల్టన్, *ది లాస్ట్ వోర్ల్డ్ ఆఫ్ జనసిస్ ఒన్*, 54సగం పేజీ).

ఈ పలుకబడిన వాక్య శక్తి ఈ క్రింది వాటిలో కూడా చూడగలము:

1. పేట్రియచల్ ఆశీర్వాదము
2. దేవుని సొంత పూర్తిచేయబడిన విమోచన వాక్యము, యెషయా 55:6-13; ప్రత్యేకించి 11 వ.
3. యోహాను 1:1లో యేసు ఒక వాక్యము వలె మరియు
4. యేసు తన నోటిలో రెండంచుల ఖడ్గముతో తిరిగిచ్చే లాగా (చూ. 2 థెస్స. 2:8; హెబ్రీ. 4:12; ప్రకటన 1:6; 2:12,16; 19:15,21). ఇది ఒక దేవుని చిత్తము అలోచన, వాక్యము ద్వారా సృష్టించే విధానానికి ఒక భాషీయము. దేవునికి ఏది అవసరమో, అది కలిగింది!

▣ **"కలుగును గాక"** ఇవి జెస్సివ్స్ (చూ. 3, 6 వచనాలు [రెండుసార్లు], 9 [అర్థములో రెండుసార్లు, పద రూపకములో కాదు], 11, 14, 20 [అర్థములొ రెండుసార్లు, పద నిర్మాణములో కాదు], 22, 24, 26 [అర్థములో పదనిర్మాణములో కాదు]).

**1:4 "వెలుగు మంచిదైనట్టు దేవుడుచూచెను"** (4,10,12,18,21,31 వచనాలు) సృష్టి మొత్తము మంచిగా ఉండెను (చూ. 1:31). చెడు దేవుని అసలు సృష్టిలో చెడు ఒక భాగముగా లేదు, అయితే ఇది మంచినుండి పైదొలగడము. ఇక్కడ "మంచి" బహుశా "తన ఉద్దేశానికి తగినట్టి" అనే అర్థము ఇవ్వచ్చు (చూ. యెషయా 41:7) లేక "వాస్తవముగా లోపము లేకుండా" (బిడిబి 373) అర్థము కావచ్చు.

▣ **"దేవుడు వేరుచేసెను"** ఈ క్రియ (బిడిబి 95, కెబి 110, *హిఫిల్ ఇంపెర్ఫెక్టు*) దేవుడు ఎలా ఈ సృష్టిని పెంపొందింప జేశాడు అని సూచిస్తున్నది. ఆయన విభాగించి (కెజెకె), క్రొత్త విషయాలను ప్రారంభించాడు (చూ. 4,6,7,14,18 వచనాలు).

▣ **"వెలుగు"** ఇప్పటికింకా అక్కడ సూర్యుడు లేడు గుర్తించుకోండి. కాల క్రమాలను గురించి పిడివాదులు కాకుండా జాగ్రత్తపడండి (అది., భూమి ఒక చుట్టు తిరగడానికి 24 గంటలు, ఇది భూమి యొక్క చరిత్ర అంతటిలో నిలకడగా లేదు).

వెలుగు (బిడిబి 21) జీవితానికి, పవిత్రతకు, సత్యానికి ఇవ్వబడిన బైబిలు పరమైన గుర్తు (చూ. యోబు 33:30; కీర్త. 56:13; 112:4; యెషయా 58:8,10; 59:9; 60:1-3; యోహాను 1:5-9; 2 కొరింథీ. 4:6). ప్రకటన 22:5లో సూర్యుడు లేకుండా కాంతి చెప్పబడింది. చీకటి కూడా సృష్టించబడి (చూ. యెషయా 45:7), దేవుని చేత పేరు పెట్టబడింది (చూ. 5వ. వచనము) అని గుర్తించుకోండి. ఇది ఆయన నియంత్రణను సూచిస్తున్నది (చూ. కీర్త. 74:16; 104:20-23; 139:12).

జాన్ హెచ్. వాల్టన్, *ది లాస్ట్ వోర్ల్డ్ ఆఫ్ జనసిస్ ఒన్* (55 సగం పే), 4 మరియు 5 వచనాలను ఆధారము చేసికొని, దీని అర్థము "ఒక కాంతి కాలము", సూర్యుని కాంతి కాదు అని అంటున్నది.

**1:5 "దేవుడు పిలిచాడు"** (8,10 వచనాలు) ఈ పేర్లు పెట్టడము దేవుని యాజమాన్యము, నియంత్రణను తెలియజేయుచున్నది.

▣ **"అస్తమయమును ఉదయమును కలుగగా ఒక దినమాయెను"** ఈ క్రమము వెలుగును సృష్టించక పూర్వమే చీకటి ఉండినట్లు ప్రతిబింబస్తున్నది. రబ్బీలు దీనిని సాయింతరముతో ప్రారంభమయ్యే ఒక సమయ కాలమానముగా విశ్లేషించుకొన్నారు. అక్కడ చీకటి, అటుపిమ్మట వెలుగు ఉండినది. యేసు కాలములో కూడా సాయింకాలములో సంధ్యవేళ ఒక క్రొత్త దినము ప్రారంభమయ్యేది.

▣ **"దినము"** హీబ్రూ పదము *యోన్* (బిడిబి 398) ఒక కాలమానానికి సూచనగా ఉంది (చూ. 2:4; 5:2; రూతు 1:1; కీర్త. 50:15; 90:4; విలా. 7:14; యెషయా 4:2; 11:2; జకర్యా 4:10), అయితే మామూలుగా ఇది 24 గంటల దినాన్ని సూచిస్తుంది (అది., నిర్గ. 20:9-10)

**ప్రత్యేక అంశము: దినము (*యోన్*)**

*యోన్* అర్థానికి సంబంధించిన సిద్ధాంతాలు డా. జాన్ హారీస్ (స్కూల్ ఆఫ్ క్రిస్టియన్ స్టడీస్ యొక్క డీను మరియు ఈస్ట్ టెక్సాస్ బాప్టిస్ట్ యూనివర్సిటీలో పా.న. యొక్క ప్రొఫెసర్) యొక్క పా.ని. సర్వేనోట్ బుక్ 1 నుండి తీసికొనబడి, అన్వయించుకొనబడినవి:

1. ఇరవై నాలుగు గంటలు ఉన్నది ఉన్నట్లు తీసికొనే సిద్ధాంతము
   ఇది ముక్కుసూటి ఉపగమనము (చూ. నిర్గ. 20:9-11). ఈ ఉపగమనములో రేకెత్తుతున్న ప్రశ్నలు:
   ఎ. సూర్యుడ్ని నాల్గవ రోజు సృష్టించినప్పుడు మొదటి రోజునే వెలుగు ఎలా కలిగింది?
   బి. జంతువులన్నిటికీ (ప్రాముఖ్యముగా ఇతర ప్రాంతాలలో నివసించే వాటికి) ఒక రోజు లోపే పేర్లు ఎలా పెట్టగలరు? (చూ. ఆ.కా. 2:19-20)?
2. దినము-వయస్సు సిద్ధాంతము
   ఈ సిద్ధాంతము విజ్ఞానశాస్త్రముతో (ప్రత్యేకించి భూగర్భశాస్త్రము) లేఖనాలను పొందుపరచుటకు ప్రయత్నిస్తుంది. ఈ సిద్ధాంతము "దినములు" నిడివిలో "భూగర్భశాస్త్ర కాలము"తో సమానము అని చెప్పుతున్నది. వాటి నిడివి సమానములు కావు, అవి విభిన్న భూపొరల భూగర్భశాస్త్ర ఏకరూపవాదములో వివరించబడ్డాయి. శాస్త్రజ్ఞులు ఆ.కా. 1 యొక్క సహజ అభివృద్ధితో సమ్మతించవలసి వచ్చింది: జీవము కనిపించక భూమి మరియు సముద్రము వేరుకాక మునుపు నీటి ఆవిరి, నీళ్ళ సమూహాలు ఉండటము. జంతువుల కంటె ముందు వృక్షాదులు ప్రాణము కలిగి ఉన్నాయి, మానవుడు కడపటి, బహు క్లిష్టమైన ప్రాణము ఇవ్వబడినట్లు చెప్పబడింది. ఈ ఉపకరణములో తలెత్తుతున్న ప్రశ్నలు:
   ఎ. సూర్యుడు లేకుండా చెట్లు "యుగాలు"గా ఎలా జీవించాయి?
   బి. "యుగాల" తరువాత క్రిమికీటకాదులు, పక్షులు సృజించబడినట్లైతే, వృక్ష సంపర్కము ఎలా జరిగింది?
3. దినము-యుగ ప్రత్యామ్నాయ సిద్ధాంతము
   నిజానికి దినాలకు ఇరవైనాలుగు గంటల కాలమానము ఉండేది, అయితే ప్రతిరోజూ సృష్టించబడిన వాటి అభవృద్ధిని బట్టి వాటి వయస్సులు వేరుచేయబడ్డాయి. ఈ సామీప్యమును బట్టి తలెత్తే ప్రశ్నలు.
   ఎ. దినము-వయస్సులో ఉన్న సమస్య లాగానే ఇక్కడ కూడా తలెత్తి ఉంది.
   బి. పాఠ్యభాగము "దినము"ను ఒక ఇరవైనాలుగు గంటలను సూచించడానికి ఉపయోగింపబడిందా లేక ఒక యుగాన్ని సూచించడానికి ఉపయోగపడిందా?
4. ప్రగతిశీలక సృష్టి-విపత్తు సిద్ధాంతము

ఈ సిద్ధాంతము క్రింది విధమును అనుసరిస్తుంది: ఆ.కా. 1:1 మరియు 1:2 ల మధ్య భూగర్భశాస్త్ర వయస్సు చోటు చేసికొన్న లెక్కించలేని కాలమానము ఉన్నది; ఈ కాలములో, పూర్వ-చారిత్రిక జీవులు శిలాజలములు సూచించినట్లు సృష్టించబడ్డాయి; దాదాపు 200,000 సంవత్సరాలకు పూర్వము, ఒక మానవాతీత విపత్తు సంభవించి, ఈ భూగోళము మీద ఉన్న జీవరాశినంతా నాశనము చేసింది, అనేక జంతుపక్షాదులు అంతరించిపోయాయి; ఆ తరువాత ఆదికాండము 1 దినాలు సంభవించాయి. ఈ దినాలు మామూలు సృష్టిని కాక పునసృష్టిని సూచిస్తున్నాయి.

5. ఏదేను-మాత్రమే సిద్ధాంతము

ఈ సృష్టి వృత్తాంతము కేవలము ఏదేను తోట సృష్టిని, దాని భౌతిక అంశాలను మాత్రమే సూచిస్తున్నది.

6. ఖాళీ సిద్ధాంతము

ఆదికాండము 1:1 ప్రకారము దేవుడు లోకాన్ని నిర్దోషముగా సృష్టించాడు. ఆ.కా. 1:2 ప్రకారము లూసీఫర్ (సాతాను) లోకానికి అజమాయిషీ ఇవ్వబడి, తిరుగుబాటు చేసింది. దేవుడు తరువాత లూసీఫర్ కు, లోకానికి తీర్పుతీర్చి పూర్తిగా నాశనము చేశాడు. కొన్ని కోట్ల సంవత్సారాలు లోకము ఒంటరిగా వదిలిపేయబడి, భూగోళ సంవత్సరాలు అలా గడిచిపోయాయి. ఆ.కా. 1:3-2:3 ప్రకారము, క్రీ.పూ. ముందు 4004లో రోజుకు ఇరవైనాలుగు గంటలు పునఃసృష్టి కావించబడింది. ఆదికాండము 5 మరియు 11 యొక్క వంశానుక్రమము మరియు మానవాళి సృష్టి సి.ఎ. 4004 బి. సి. ఎ.లో బిషప్ యుషర్ (క్రీ.శ. 1654) ఉపయోగించాడు. అయినా, వంశానుక్రమాలు పూర్తి క్రామానుసారమైన ప్రణాళికలను తెలియజేయవు.

7. పరిశుద్ధ వారపు సిద్ధాంతము

ఆదికాండము గ్రంథకర్త సృష్టిలో దేవుని యొక్క చర్యలకు సంబంధించిన దైవ సందేశాన్ని ఇవ్వడానికి దినము మరియు వారముల సాహిత్య ప్రక్రియ విధానాలను వాడాడు. ఈ నిర్మాణము దేవుని సృష్టి క్రియ యొక్క అందము మరియు సౌష్టవాన్ని ఉదహరిస్తున్నది.

8. విశ్వ దేవాలయ ప్రారంభము

ఇది జాన్ హెచ్. వాల్టన్, *ది లాస్ట్ వరల్డ ఆఫ్ జనసిస్ ఒన్ఉ,* ఐబిపి. 2009 యొక్క నవీన కోణము. ఇది ఆరు రోజులను ఒక "క్రియాశీలక ఉనికి" చూస్తున్నది తప్ప ఒక భౌతిక ఉనికి" గా చూడడం లేదు. అవి దేవుడు మానవుల కొరకు విశ్వాన్ని క్రమానుకరణ లేక పరిస్థిత మంచిదిగా వివరిస్తున్నది. ఇది మరొక పురాతన సృష్టిశాస్త్రము. ఉదాహరణకు మొదటి మూడు దినములు దేవుడు సిద్ధపరచిన "ఋతువులు (అది., కాలము)," "వాతావరణము (అది., పంటలకు)" మరియు ఆహారము. పలుమార్లు చెప్పబడిన "ఇది మంచిది" నిర్వాహకతను వ్యక్తీకరిస్తున్నది.

ఏడవ రోజు దేవుడు తన పూర్తి నిర్వహకత మరియు ఖాళీగా ఉన్న "సృష్టి దేవాలయము" ఒక తన సొంత హక్కుగా, అధికారిగా, దర్శకుడుగా ప్రవేశించినట్లు వివరిస్తున్నది. ఆదికాండము 1 భౌతిక సృష్టితో ఎలాంటి సంబంధము లేదు, అయితే ఇది దేవునికి మానవుని మధ్య సహవాసమును నిర్వహించుకొనుటకు స్థలాన్ని సిద్ధము చేసికొంది.

"దినములు" ఎ ఎన్ ఇ యొక్క సహజ అంగీకారము తెలియజేయడానికి ఒక సాహిత్య పరికరముగా మారింది:

1. "స్వభావసిద్ధత" మరియు "మానవాతీత" లకు వ్యత్యాసము లేదు
2. జీవితములో ప్రతిరంగములో దేవుని జోక్యము ఉంది. ఇశ్రాయేలీయుల ఏకైకత వారి సహజ కోణము నుండి రాలేదు, ఈ క్రింది వాటినుండి వచ్చింది

   ఎ. వారి ఏకదేవత్వము

   బి. సృష్టి దేవుళ్ళ కొరకు కాదు, మానవుల కొరకు

   సి. ఇశ్రాయేలీయుల వృత్తాంతాలలో దేవుళ్ళకు లేక దేవుళ్ళకు మరియు మానవులకు మధ్య ఘర్షణలు లేవు.

వారి సృష్టి ఎవరినుండో అరవు తీసికొనలేదు గాని, వారి సహజ ప్రాపంచిక-దృష్టి కోణాన్ని పంచుకొన్నారు.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 1:6-8**

**[6]మరియు దేవుడుజలముల మధ్య నొక విశాలము కలిగి ఆ జలములను ఈ జలములను వేరుపరచును గాకని పలికెను. [7]దేవుడు ఆ విశాలము చేసి విశాలము క్రింది జలములను విశాలము మీది జలములను వేరుపరపగా ఆ ప్రకారమాయెను. [8]దేవుడు ఆ విశాలమునకు ఆకాశమని పేరు పెట్టెను. అస్తమయమును ఉదయమును కలుగగా రెండవ దినమాయెను.**

1:6 ఈ వచనానికి రెండు క్వాల్ జెస్సివస్త ("గాక. . .) "కలిగి" అనే క్రియ నుండి (బిడిబి 224, కెబి 243). ఇదే నిర్మాణము 14 మరియు 22 వచనాలలో కూడా ఉంది.

▣

**ఎస్ ఎ ఎస్ బి, ఎస్ ఇ టి**

| | |
|---|---|
| **జె పి ఎస్ ఓ ఎ** | **"విశాలము"** |
| **ఎస్ కె జె వి** | **"ఖగోళము"** |
| **ఎస్ ఆర్ ఎస్ వి, టి ఇ వి** | **"కలశము"** |
| **ఎస్ జె బి** | **"పై కప్పు"** |

ఈ పదము (బిడిబి 956, కెబి 1290) యెషయా 42:5లో లాగా "కొట్టివేయడము" లేక "లాగివేయడము" అనే అర్థాన్ని ఇవ్వగలదు. ఇది భూమి ఉపరితల పైభాగాన్న (చూ. యెషయా 40:22) ఉన్న ఒక గాలి పైకప్పు లేక బోళించి ఉన్న గిన్నెను అలంకారయుక్తముగా వర్ణించిన భూమి యొక్క వాతావరణాన్ని (చూ. 1:22) సూచించుచున్నది.

▣ **"జలములు"** బైబిలేతర సృష్టి వృత్తాంతాలలో స్వచ్ఛమైన నీరు, ఉప్పు నీరు చాలా ముఖ్యమైన మూలకాలు అయితే బైబిలులో అవన్ని దేవుని ఆధీనములో ఉన్నాయి. ఆ.కా. 1లో ఉప్పు నీరుకు స్వచ్ఛమైన నీళ్లకు తేడా లేదు. భూమిమీద ఉన్న జలములను వేరుచేయగా వాతావరణములోని జలము ఏర్పడినది. ఆ.కా. 1 ని పరిశీలిస్తే, నివాసయోగ్యమైన భూమిని నిర్మించే ప్రక్రియలో దేవుడు అనేక విషయాలను వేరు చేశాడు (చీకటి నుండి వెలుగును, క్రింది జలముల నుండి పై జలములను, ఆరిన నేల నుండి క్రింది జలములను, చంద్రుని కాలము నుండి సూర్యుని కాలమును).

**1:7 "జలములను వేరుపరచగా"** జలముల అస్థవ్యస్థతను దేవుడు ఆధీనము చేసికొన్నాడు (బిడిబి 95, కెబి 110, హిఫిల్ పార్టిసిఫుల్). వాటి సరిహద్దులను ఆయన స్థిరపరచాడు (చూ. యోబు 38:8-11; కీర్త. 33:6-7; యెషయా 40:12).

▣ **"ఆ ప్రకారమాయెను"** దేవుడు ఏది చిత్తగిస్తే అది జరిగింది, జరుగుతుంది (చూ. 1:11,15,24,30)

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 1:9-13**

**[9]దేవుడుఆకాశము క్రిందనున్న జలము లొకచోటనే కూర్చబడి ఆరిన నేల కనబడును గాకని పలుకగా ఆ ప్రకారమాయెను. [10]దేవుడు ఆరిన నేలకు భూమి అని పేరు పెట్టెను, జలరాశికి ఆయన సముద్రములని పేరు పెట్టెను, అది మంచిదని దేవుడు చూచెను. [11]దేవుడుగడ్డిని విత్తనములిచ్చు చెట్లను భూమిమీద తమ తమ జాతి ప్రకారము తమలో విత్తనములుగల ఫలమిచ్చు ఫలవృక్షములను భూమి మొలిపించుగాకని పలుకగా ఆ ప్రకార మాయెను. [12]భూమి గడ్డిని తమ తమ జాతి ప్రకారము విత్తనములిచ్చు చెట్లను, తమ తమ జాతి ప్రకారము తమలో విత్తనములుగల ఫలవృక్షములను మొలిపింపగా అది మంచిదని దేవుడు చూచెను. [13]అస్తమయమును ఉదయమును**

**కలుగగా మూడవ దినమాయెను.**

**1:9-10** మొదటి రెండు క్రియలు (బిడిబి 876, కెబి 1082 మరియు బిడిబి 906, కెబి 1157) రెండూ కూడా జెసివ్స్ వలె ఉపయోగించబడిన *నిఫాల్* ఇంపరేటివ్స్. ఇది ఒక ఖండానికే సంబంధించినదా (అది., పేన్గాయియా)? భూమి నిరంతరము మార్పుచెందే ఒక నిర్మాణము (కప్పుఉండే పలకలు). భూమి వయస్సును గురించిన ప్రశ్న మళ్ళీ తలెత్తుతుంది. అలాగే దేవుడు ప్రకృతి సంఘటనను ఆధీనపరచుకొని ఉన్నాడు. ప్రకృతి దేవుళ్ళు లేరు!

**1:9 "ఆరిన నేల కనబడును గాక"** ఇది ఐగుప్తీయుల సృష్టిశాస్త్రము యొక్క ఆది పరిశుద్ధ పర్వతము వలె ఉన్నది. ఎ ఎన్ ఇ అంతా ఉన్న సహజ ప్రాపంచిక దృష్టి అయిన మానవులు మట్టి నుండి సృష్టించబడ్డారు అనడానికి ఇది ఒక ఉదాహరణ. మెసొపొటేమియ, ఐగుప్తు, ఇశ్రాయేలీయుల సృష్టి వృత్తాంతాలలో ఇది సర్వసాధారణము.

**1:11-12** మొక్కలన్నిటి జీవ పుట్టుకను గురించి సాంకేతికంగా వివరించడానికి ఇది ఉద్దేశించలేదు. ఇది మూడు రకాల మొక్కలను సూచిస్తున్నది: గడ్డి, విత్తనాలిచ్చు వృక్షాలు, ఫలాలనిచ్చు మొక్కలు. మొదటి రెంటిని జంతువులు తింటాయి, రెండవ, మూడవ వాటిని మానవులు తింటారు. దేవుడు భూమిని లేక వేదికను ఆయన సృష్టి అంతటిలో ఉన్నతమైన మానవాళితో సహవాసము చేయడానికి, స్థిరపరచడానికి వీలుగా అంచెల అంచెలుగా సిద్ధపరచాడు.

వృక్షజీవాభివృద్ధి క్రమాన్ని గురించిన అనేక ఆధునికి సిద్ధాంతాలు వచ్చాయి. ఈ క్రమాన్ని కొంతమంది శాస్త్రజ్ఞులు బలపరస్తున్నారు. అయితే విజ్ఞానశాస్త్ర సిద్ధాంతాలు తరచూ మారుతుంటాయి గనుక మనము జాగ్రత్తగా ఉండాలి. విజ్ఞానశాస్త్రము, పురాతనవస్తు శాస్త్రము ఒక భౌతిక పదార్థాన్ని దృఢపరుస్తుండడమును బట్టి క్రైస్తవులు బైబిలును నమ్మరు. క్రీస్తులో మనము కనుగొన్న సమాధానమును బట్టి, బైబిలే తనకు తానుగా తెలియజేసిన దైవావేశిత వాఖ్యలను బట్టి మనము దీనిని నమ్ముతాము.

**1:11 "భూమి మొలిపించుగాకని"** ఇది "మొలకెత్తు" అనే క్రియ యొక్క *హిఫెల్* జెసీవ్ (బిడిబి 205, కెబి 233).

▣ **"తమ తమ జాతి ప్రకారము తమలో విత్తనములుగల"** ఒక్క సారి సృష్టించబడిన మొక్కలు, జంతువులు, మానవులు వాటంతట వారే ప్రత్యుత్పత్తి చేసికొని, తమలో తాము పెంపొందే విధముగా సృష్టించబడ్డాయి. దేవుడు జీవాన్ని దత్తస్వీకారముగా సృష్టించాడు. ఈ స్థాయిలో విభిన్న దశల కాలములో పరిమాణము జరిగి ఉండచ్చు (సూక్ష్మ-పరిమాణము లేక సమాంతర-పరిమాణము).

అంతకంతకు అభివృద్ధి చెందుతున్న సృష్టి విధానము పట్ల సిద్ధాంతాల ధోరణులు పెరుగుతున్నాయి, దేవుడు బహుశఆ మానవాళిని (1) స్థాయిలలో లేక (2) బాగా అభివృద్ధి చెందిన తరువాత ఆదాము, హవ్వలను సృష్టించాడు అని ఇవి తెలుపుతున్నాయి (చూ. బెర్నార్డ్ రామ్ మరియు హగ్ రోస్ రచనలు).

దీనికి విరుద్ధముగా సంతాన సాఫల్యము యొక్క జంట దేవుళ్ళను ఆరాధించే పురాతన తూర్పు సమీప ప్రాంతము, జీవానికి ఆధారము దేవుడు, లైంగిక సంపర్కము కాదు అని తెలుపుతుంది. అనేక విధాలుగా ఈ సృష్టి వృత్తాంతము పురాతన తూర్పు సమీప ప్రాంత దేవుళ్ళను క్షీణింపచేస్తున్నది (జలము; వెలుగు/చీకటి; పరలోక గణాలు; ప్రకృతి యొక్క ఒత్తిడి; సంతాన సాఫల్య దేవుళ్లు), ఇది నిర్గమకాండములోని తెగులు ఐగుప్తు దేవుళ్ళను క్షీణింపజేసినట్లు ఉంది. ఏకైక ప్రారంభికుడు ఒకేఒక దేవుడు మాత్రమే!

## ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 1:14-19

[14]దేవుడుపగటిని రాత్రిని వేరుపరచునట్లు ఆకాశవిశాల మందు జ్యోతులు కలుగును గాకనియు, అవి సూచనలను కాలములను దిన సంవత్సరములను సూచించుటకై యుండు గాకనియు, [15]భూమిమీద వెలుగిచ్చుటకు అవి ఆకాశ విశాలమందు జ్యోతులై యుండు గాకనియు పలికెను; ఆ ప్రకారమాయెను. [16]దేవుడు ఆ రెండు గొప్ప జ్యోతులను, అనగా పగటిని ఏలుటకు పెద్ద జ్యోతిని రాత్రిని ఏలుటకు చిన్న జ్యోతిని నక్షత్రములను చేసెను. [17]భూమిమీద వెలు గిచ్చుటకును [18]పగటిని రాత్రిని ఏలుటకును వెలుగును చీక టిని వేరుపరచుటకును దేవుడు ఆకాశ విశాలమందు వాటి నుంచెను; అది మంచిదని దేవుడు చూచెను. [19]అస్తమయ మును ఉదయమును కలుగగా నాలుగవ దినమాయెను.

**1:14 "అవి సూచనలను కాలములను దిన సంవత్సరములను సూచించుటకై యుండు గాకనియు"** పరలోక జ్యోతులు విందు దినాలకు (చూ. 18:14; లేవీ. 23; ద్వితీ. 31:10), విశ్రాంతి తీసికొనుటకు, పనిచేయుటకు, ఆరాధించుటకు గుర్తులుగా ఉండేవి (చూ. కీర్త. 104:19-23). కాలెండరును విభజించడానికి, మానవులు వారి బాధ్యతలను (అది., భౌతిక మరియు ఆత్మయొక్క) నెరవేర్చడానికి సహాయముగా దినములోని కాలాన్ని చిన్న భాగాలుగా చేయడానికి సూర్యుడు సృష్టించబడ్డాడు.

**1:16 "రెండు గొప్ప జ్యోతులను. . . నక్షత్రములను చేసెను"** పరలోక పదార్థాలను దేవుడు కలుగజేశాడు (చూ. యెషయా 40:26). అవి ఆరాధించడానికి దేవతలు కావు (మెసొపొటేమియా నక్షత్ర ఆరాధన, చూ. ద్వితీ. 4:19; యెహెజ్కేలు 8:16), అవి భౌతిక సేవకులు (చూ. కీర్త. 19:1-6). ఇది ఒక మత సిద్ధాంత వ్యాఖ్య!

## ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 1:20-23

[20]దేవుడుజీవముకలిగి చలించువాటిని జలములు సమృ ద్ధిగా పుట్టించును గాకనియు, పక్షులు భూమిపైని ఆకాశ విశాలములో ఎగురును గాకనియు పలికెను. [21]దేవుడు జల ములలో వాటి వాటి జాతి ప్రకారము జలములు సమృద్ధిగా పుట్టించిన మహా మత్స్యములను, జీవముకలిగి చలించు వాటినన్నిటిని, దాని దాని జాతి ప్రకారము రెక్కలుగల ప్రతి పక్షిని సృజించెను. అది మంచిదని దేవుడు చూచెను. [22]దేవుడు మీరు ఫలించి అభివృద్ధిపొంది సముద్ర జలములలో నిండి యుండుడనియు, పక్షులు భూమిమీద విస్తరించును గాకనియు, వాటిని ఆశీర్వ దించెను. [23]అస్తమయమును ఉదయమును కలుగగా అయి దవ దినమాయెను.

**1:20-23** కేంబ్రియన్ కాలములో ఉన్నట్లుండి, లెక్కకు మించి వెన్నుముకలేని ప్రాణులు కనిపించాయి. క్రమంగా అవి పరిమాణము చెండిన దాఖలాలు లేవు.

"సమూహాలు" (బడిబి 1056, కెబి 1655) మరియు "ఎగిరే" (బిడిబి 733; కెబి 800) క్రియలు 20వ. వచనములో రెండు కూడా ఇంపెర్ఫెక్టుగా జుసివ్స్ గా ఉపయోగించబడ్డాయి.

**1:20 "జీవముకలిగి చలించువాటిని"** ఇదే పదము, నెఫేష్ (బిడిబి 659), మానవులకు (చూ. 2:7), జంతువులకు (చూ. 2:19; లేవీ. 11:46; 24:18) కూడా ఉపయోగించబడింది. ఈ భూగోళము మీద ఆధారపడి, సంబంధింపబడిన జీవన బలాన్ని ఇది తెలియజేయుచున్నది.

▣ **"పక్షులు"** మాటకు మాటగా చెప్పాలంటే ఇది "ఎగిరేవి" (బిడిబి 733) అని అర్థము ఎందుకంటే ద్వితీ. 14:19-20 లో ఇది కీటకాలను కూడా సూచిస్తున్నది.

**1:21 ''సృజించెను''** ఆ.కా. 1:1లో ఉన్నట్లు ఈ పదము *బేరా* (బిడిబి 135; కెబి 153; *క్వాల్ ఇంపెర్ఫెక్ట్*). ఇది దైవ సృష్టిని తెలయజేయుచున్నది. 1:24-25లో "మానవుడు మరియు జంతువులు" "చేయబడ్డాయి". అంటే ఇది ఇవి ముందు కలుగజేయబడి ఉన్న అంశాలలో నుండి (మట్టి) చేయబడ్డాయి. ఏదఏమైనా 1:27 (మూడు సార్లు)లో *బేరా* "మానవుని" కొరకు ఉపయోగించబడింది.

ఈ ప్రత్యేక పదము (1) 1:1లో విశ్వము (లేక భూమి); (2) 1:21లోని సముద్ర ప్రాణులు; (3) 1:27లో మానవాళి కొరకు ఉపయోగింపబడింది.

▣

**ఎస్ ఎ ఎస్ బి, ఎస్ ఆర్ ఎస్ వి,**

| | |
|---|---|
| **టి ఇ వి, ఎస్ జె బి** | **''మహా సముద్ర బల్లులు''** |
| **ఎస్ కె జె వి, ఎ జె వి,** | **''మహా సముద్ర జీవచరాలు''** |
| **ఎల్ ఎక్స్ ఎక్స్, కె జె వి** | **''మాహా తిమింగలాలు''** |
| **జెబి** | **''మాహా సముద్ర-సర్పాలు''** |

ఇది *లెవియాతాన్* ను సూచిస్తున్నట్లుంది (బిడిబి 1072, చూ. కీర్త. 104:26; 148:7; యోబు 41:1 సగం). కొన్నిసార్లు ఈ పదము ఇశ్రాయేలు శత్రువులకు సంబంధించి ఉంది: (1) ఐగుప్తు, యెషయా 51:9; యెహెజ్కేలు 29:3; 32:2 (కొన్నిసార్లు "రాహాబు" ను సూచిస్తున్నట్లుంది, చూ. కీర్త. 89:10; యెషయా 51:9) (2) బబులోను, యిర్మియా 51:34. తరచూ ఇది సృష్టిశాస్త్రము/ఆత్మసంబంధ శతృవులతో కలసి ఉపయోగించబడింది, యోబు 7:12; కీర్త. 74:13; యెషయా 27:1. కానానీయుల సృష్టి వృతాంతము దీనిని బాల్ తో దేవుని పోరాటముగా చేస్తున్నది, అయితే బైబిలులో ఇది ఏకైక సత్యదేవుని మంచి సృష్టిగా ఇవ్వబడింది.

▣ **''రెక్కలు కలిగిన ప్రతి పక్షి''** ఇందులో ఎగిరే ప్రతిది, పక్షులు, కీటకాలు ఇమిడి ఉన్నాయి (చూ. ద్వితీ. 14:19-20).

**1:22** ఈ భూగోళము తిరిగి ఉత్పత్తి జరిగే విధముగా నిర్మించబడింది, జంతువులు కూడా అంతే. ఇది జీవులతో నిండి ఉండాలని దేవుడు కోరుకొన్నాడు (*క్వాల్ ఇంపరేటివ్* వరసలు [ఒక జుసివే], చూ. 1:28; 9:1,7). ఇది బాబేలు గోపురపు (చూ. ఆ.కా. 10:11) తిరుగుబాటుకు సంబంధించన వాటిలో ఒకటి (అది., వేరుగా ఉండి భూగోళాన్ని నింపడానికి ఇష్టపడక పోవడము).

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

ఇది అధ్యయనము చేయుటకు ఒక మార్గదర్శిక వ్యాఖ్యానముμ అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతి ఒక్కరు మనము కలిగి ఉన్న కాంతిలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవుμ బైబిలుμ పరిశుద్ధాత్మ ప్రధానమైన వారు. నీవు దీనిని వాఖ్యానకర్త కొరకు వదులుకో కూడదు.

పుస్తక భాగములోని ముఖ్య సమస్యలను నీవు ఆలోచించడానికి వీలుగా ఈ చర్చించుకొనే ప్రశ్నలు ఇవ్వబడ్డాయి. ఇవి మెదడుకు మేతే తప్పμ ఇవే సరైనవని కాదు.

1. విజ్ఞానశాస్త్రము బైబిలుకు ఎలా సంబంధించి ఉంది?
2. సృష్టి ఎవరు, ఎందుకు అనేది ప్రధానమైన ప్రశ్నలు, ఎలా, ఎప్పుడు అనేవి కావు. ఒకవేళ ఇది వాస్తవమైతే, ఆదికాండము 1-2ను మనము ఎలా వ్యాఖ్యానించాలి?
3. భౌతిక ప్రపంచాన్ని దేవుడు ఎలా సృజించాడు? ఒకవేళ ఇది పద్యకావ్యము అయితే *ఫియాట్, ఎక్స్ నిహిలో*లను బలపరచగలమా?

4. ఆ.కా. 1లోని పెద్ద ఒత్తిడి ఏమిటి?
5. బైబిలు ఇతర సృష్టి వృత్తాంతాలను ఎలా ఇష్ట పడుతున్నది/ఇష్టపడుట లేదు?

## సహాయపడగల కొన్ని ఆధారాలు

ఎ. ఫిలిప్స్ జాన్సన్ యొక్క *అబ్జెక్షన్స్ సస్టైన్డ్*

బి. హగ్ రోస్ యొక్క *క్రియేషన్ అండ్ టైమ్*

సి. హగ్ రోస్ యొక్క *ది క్రియేటర్ అండ్ కాస్మోస్*

ఇ. హగ్ రాస్ యొక్క *ది జనసిస్ క్వచ్చన్*

ఎఫ్. బిర్నార్డ్ రామ్ యొక్క *ది క్రిస్టియన్ వ్యూ ఆఫ్ సైన్స్ అండ్ స్క్రిప్చర్*

జి. మెలకామ్ ఎ. జీవ్స్ *ది సైంటిఫిక్ ఎంట్రప్రైస్ అండ్ క్రిస్టియన్ ఫెయిత్*

హెచ్. డేరల్ ఆర్. ఫాక యొక్క *కంమింగ్ టు పీస్ విత్ సైయన్స్*

ఐ. ఫ్రాన్సిస్ ఎస్. కొలిన్స్ యొక్క *ది లాగ్వేంజ్ ఆఫ్ గాడ్*

జె. ఫేజల్ రానా మరియు హగ్ రాస్ *హూ వాజ్ యాడమ్?*

కె. జాన్ హెచ్. వాల్టన్ యొక్క *ది లాస్ట్ వోరల్డ్ ఆఫ్ జనసిస్ ఒన్*, ఐ వి పి (2009)

## ఆదికాండము 1:24-2:3 లోనికి సందర్భానుచిత అంతర్దృష్టి

### పరిచయము

ఎ. గత రెండు శతాబ్దములలో, పా.ని. పండితులు తరచుగా ఆదికాండము విభిన్న గ్రంధకర్తలచే, దేవునికి విభిన్న పేర్లను ఉపయోగించి రెండు సృష్టి వృత్తాంతాలను నొక్కిచెప్పారు. ఏదిఏమైనా:
   1. ఇది బహుశా ఒక ప్రత్యేక వృత్తాంతాన్ని అనుచరించే సాధారణ విషయానికి ఆనవాలుగా ఉన్న తూర్పు సాహిత్యము కావచ్చు
   2. ఆదికాండము 1:1-2:3 ఈ భూగోళము సృష్టి యొక్క నిక్షిప్త వృత్తాంము, ఆ.కా. 2:4-25 మొదటి జంట యొక్క సృష్టి కావచ్చు.
   3. దేవుని లక్షణాల విభిన్న కోణాలను ఇది ప్రతిబింబిస్తూ ఉండచ్చు (అది., రబ్బీయుల)
      ఎ. *ఎలోహీమ్* – సృష్టికర్త, జీవితానికంతా అనుగ్రహించువాడు, నిర్వాహకుడు
      బి. *యెహోవా* –రక్షకుడు, ఇశ్రాయేలీయుల విమోచకుడు, ఒడంబడిక దేవుడు

బి. శూన్యము నుండి దేవుడు సృజించిన దానికి పుటించుట ద్వారా సృజించిన దానికి మధ్య తేడా ఉండినట్లుంది. ఉదా. 21వ. వచనములో దేవుడు సృష్టించాడు, అయితే 20 వచననములో జలము ఉత్పత్తి చేసింది; 25 వచనములో దేవుడు చేశాడు అయితే 24 వచనములో భూమి ఉత్పత్తి చేసింది. అగస్టిన్ ఈ తేడాను, ఈ సృష్టియొక్క రెండు మూలసూత్రాలను: (1) దేహము మరియు ఆత్మలు (2) వాటి నిర్మాణము, వివిధీకరణ అని గుర్తించాడు.

సి. ఈ వాక్యభాగము మానవులు ఒక ఉన్నత స్థల జంతువులు వలె ఉన్నారని స్పష్టముగా బోధించుచున్నది: (1) రెండింటికి నెఫెష్, 1:24 మరియు 2:7; (2) రెండూ ఆరవ దినమున సృష్టించబడ్డాయి, 1:31; (3) రెండూ నేల నుండి సృష్టించబడ్డాయి, 2:19; (4) రెండూ ఆహారము కొరకు మొక్కలను తింటాయి, 1:29-30; (5) రెండూ ప్రత్యుత్పత్తి చేస్తాయి. అయినా మానవులు దేవుని లాంటి వారు కూడా: (1) ప్రత్యేక సృష్టి, 1:26; 2:7; (2) దేవుని స్వరూపములో, దేవుని లాగా చేయబడ్డారు, 1:26; (3) రాజ్యము కలిగి ఉన్నారు, 1:26,28.

డి. ఆదికాండము 1:26లోని "చేయుదుము. . ." (చూ. 1:26; 3:22; 11:7; యెషయా 6:8) అనే వాక్యము పెద్ద తర్కాణకు గురైంది. అనేక సిద్ధాంతాలు ఉద్భవించాయి:

1. మహత్యము యొక్క బహువచనము (కానీ బైబిలు నందు లేక రబ్బీయుల సాహిత్యములో ఆదిమ ఉదాహరణలు లేవు)
2. దేవుడు తనను గురించి మరియు పరలోక ప్రాంగణములోని దేవదూతలు, 1 రాజులు 22:19
3. దేవునిలోని బహువచనము వైపుగా ఉన్న విషయాలు, కాబట్టి త్రిత్వము యొక్క సూచన జాడలు, 3:22; 11:7; యెషయా 6:8; 61:14. గురించివలసిన విషయాలు ఏమిటంటే (ఎ) ఎలోహిమ్ బహువచనము (బి) కీర్త. 2:2; 110:1,4; జకర్యా 3:8-11 దైవ వ్యక్తులు ప్రస్తావించబడ్డారు.

ఇ. స్వరూపము మరియు పోలిక పదాల అర్థాలకు సంబంధించిన సిద్ధాంతాలు

1. ఇరానియస్ మరియు టర్టూలియన్:
   - ఎ. స్వరూపము – మానవాళి భౌతిక దృష్టి
   - బి. పోలిక – మానవాళి ఆత్మ దృష్టి
2. అలెగ్జాండ్రియా క్లెమెంట్, ఒరిజన్, అస్తానసియ్, హిల్లరీ, యాంబ్రోస్, అగస్టీన్, దమస్కస్ జాన్
   - ఎ. స్వరూపము – మానవుని భౌతికేతర లక్షణాలు
   - బి. పోలిక – మానవుల పరిశుద్ధత లేక నీతినియమాల అభివృద్ధి వైపుగా దృష్టి, ఒకవేళ అభివృద్ధి చెందకపోతే పతనము.
3. పాండిత్యవిద్యా సంబంధి (థామస్ అక్వినస్)
   - ఎ. స్వరూపము – మానవుని ఆలోచనా సామర్థ్యము, స్వేచ్ఛ (సహజసిద్ధంగా)
   - బి. పోలిక – మానవ పతనములో పోగొట్టుకొన్న సహజ నీతి మరియు అద్భుతమైన తలాంతులు.
4. సంస్కర్తలు
   - ఎ. ప్రాధమికంగా ఈ రెండు పదాల మధ్య తేడాలను త్రోసిపుచ్చారు (ఆ.కా. 5:1; 9:6).
   - బి. లూథర్ మరియు కాల్విన్, ఇద్దరూ వీటి తేడాలు వ్యక్తము చేశారు కానీ మొత్తానికి రెండింటి మధ్య ఒకే సత్యాన్ని తెలియజేశారు.
5. వారు మన (1) వ్యక్తిత్వము; (2) మనస్సాక్షి; (3) భాషా నైపుణ్యాలు; (4) ఇచ్ఛ; మరియులేక (5) నీతిన్యాయాలు.

**ప్రత్యేక అంశము: ప్రకృతి సిద్ధమైన ఆధారములు**

I. పరిచయము

ఎ. దేవునికి మానవులతో ఉన్న ప్రేమ వ్యవహారాలకు సృష్టి మొత్తము ఒక పూర్వావస్థ లేక వేదిక.

బి. పతనములో ఇది జోక్యము చేసికొంది (చూ. ఆ.కా. 3:17; 6:1సగం; రోమా 8:18-20). ఇది నిత్యవిమోచనలో పాలుపంచుకొంటుంది (చూ. యెషయా 11:6-9; రోమా 8:20-22; ప్రకటన 21-22).

సి. పాపి, పతనమైన మానవుడు స్వార్థపూరిత బహిష్కరణతో ప్రకృతి మానభంగము చేశాడు. ఎడ్వర్డ్ కార్పెంటర్ ద్వారా *ది కెనాన్ ఆఫ్ వెస్ట్మినిస్టర్* లో నుండి ఈ క్రింది భాగము ఇవ్వబడింది.

"... మానవుని నిర్విరామ దౌర్జన్యము, భౌగోళిక సంబంధములో, తన చుట్టూ ఉన్న విశ్వము నందు – దేవుని యొక్క

సృష్టి అయిన – తాను కాలుష్యము చేసిని గాలిలో ఒక దాడి; తాను మలినము చేసిన ప్రకృతిసిద్ధమైన జలమార్గాలు; తాను విషపూరితము చేసిన నేల; తాను నరిగి వేసిన అడవులు, హద్దుఅదుపు లేని ఈ నాశనము యొక్క దీర్ఘకాలిక ప్రభావాలు. ఈ దాడి ముక్కలు ముక్కలు మరియు అసమన్వితము. ప్రకృతిని సమతౌల్యపరచు కోవాలనే తపన లేకపోవడము, ఒక్కొక్క తరానికి మరోతరాన్ని గురించిన అక్కర మరింత తగ్గిపోవడము."

డి. మనము కేవలము మన భూగోళ వాతావణ కాలుష్యము మరియు దోపిడి ఫలితాలను మాత్రమే అనుభవించుటలేదు, మన ముందు సంతతి మరింత తీవ్రమైన, మళ్ళీ తిరిగి పొందలేని పరిస్థితులను ఎదుర్కొనవలసి ఉంది.

II. బైబిలు సంబంధిత విషయాలు

ఎ. పాత నిబంధన

1. ఆదికాండము 1-3
    - ఎ. మానవులతో దేవుడు సహవాసము చేయడానికి సృష్టి ఒక ప్రత్యేకమైన స్థలము (చూ. ఆ.కా. 1:1-25).
    - బి. సృష్టి మంచిగా ఉంది (చూ. ఆ.కా. 1:4,10,12,18,21,25), ఔను చాలా మంచిది (చూ. ఆ.కా. 1:31). ఇది దేవునికి సాక్షిగా ఉండడానికి ఉద్దేశింపబడింది (చూ. కీర్త. 19:1-16).
    - సి. మానవులు సృష్టకి తలమానికముగా ఉండడానికి ఉద్దేశింపబడ్డరు (చూ. ఆ.కా. 1:26-27).
    - డి. మానవులు తమ సంస్థానములను ఒక దేవుని పర్యవేక్షకులుగా నిర్వహించుకొనుటకు ఉద్దేశింపబడ్డారు (హీబ్రూ, "త్రొక్కుటకు" (చూ. ఆ.కా. 1:28-30; కీర్త. 8:3-8; హీబ్రూ 2:6-8). దేవుడు సృష్టికర్త/నిర్వాహకుడు/విమోచకుడు/సృష్టికి ప్రభువుగా ఉండిపోతాడు (చూ. నిర్త. 19:5; యోబు 37:41; కీర్త. 24:1-2; 95:3-5; 102:25; 115:15; 121:2; 124:8; 134:3; 146:6; యెషయా 37:16).
    - ఇ. ఆ.కా. 2:15లో మానవాళి సృష్టికి సంరక్షకులుగా ఉండినట్లు మనము చూడగలము, "దీనిని సాగుచేసి, కాపాడుడి" (చూ. లేవీ. 25:23; 1 దిన. 29:14).
2. దేవుడు సృష్టిని, ముఖ్యముగా జంతువులను ప్రేమించినాడు.
    - ఎ. జంతువులను శ్రద్ధగా చూసికొనుటకు మోషే ధర్మశాస్త్రము సూచించింది
    - బి. యెహోవా లెవియాతన్ తో ఆడుకొన్నాడు (చూ. కీర్త. 104:26)
    - సి. జంతువులను గురించి దేవుడు శ్రద్ధతీసికొన్నాడు (చే. యోనా 4:11)
3. ప్రకృతి కొంత మేరకు దేవుని మహిమపర్చుతున్నది.
    - ఎ. కీర్తనము 19:1-6
    - బి. కీర్తనలు 29:1-9
    - సి. యోబు 37-41
4. ఒడంబడికకు దేవుడు చూపించే తన ప్రేమ, నమ్మకానికి ప్రకృతి ఒక విధానము.
    - ఎ. ద్వితీ. 27-28; 1 రాజులు 17
    - బి. ప్రవక్తలందరి ద్వారా

బి. క్రొత్తనిబంధన

1. దేవుడు ఒక సృష్టికర్తగా కనిపిస్తాడు. అక్కడ ఒకే ఒక సృష్టికర్త, త్రియేక దేవుడు (ఎలోహిమ్, ఆ.కా. 1:1; ఆత్మ, ఆ.కా. 1:2, యేసు, క్రొ.ని.). అన్ని కూడా సృజించపడ్డాయి.
    - ఎ. అ.కా. 17:24
    - బి. హీబ్రూ 11:3

సి. ప్రకటన 4:11

2. సృష్టిలో యేసు దేవుని యొక్క ప్రతినిధి

ఎ. యోహాను 1:3,10

బి. 1 కొరింథీ. 8:6

సి. కొలస్సీ. 1:16

డి. హెబ్రీ. 1:2

3. యేసు తన ప్రసంగాలలో పరోక్షముగా సృష్టిపట్ల దేవునికున్న శ్రద్ధను గురించి మాట్లాడాడు

ఎ. మత్తయి 6:26,28-30, అడవి పుష్పములు, గాలిలోని పక్షులు

బి. మత్తయి 10:29, పిచ్చుకలు

4. సృష్టిలో మానవునికి ఉన్న జ్ఞానమునకు వారు బాధ్యత వహించాలని పౌలు నొక్కిచెప్పుతున్నాడు (అది., ప్రకృతి బయలుపాటు, చూ. రోమా 1:19-20; ప్రకటన 21-22).

III. ముగింపు

ఎ. ఈ ప్రకృతి క్రమానికి మనము బద్ధులము!

బి. మానవులకు మరేవో దేవుని బహుమానాలున్నట్లు, పాపియైన మానవుడు దేవుని బహుమానమైన ప్రకృతిని నిందించాడు.

సి. ఈ ప్రకృతి క్రమము ఐహికము. ఇది స్థిరముగా ఉండబోదు (2 పేతురు 3:7). దేవుని మన ప్రపంచాన్నిచారిత్రిక సంపర్కానికి కదిలించబోతున్నాడు. పాపము తన క్రియను ప్రారంభిస్తుంది, అయితే దేవుడు దాని హద్దులను నిర్ణయిస్తాడు. సృష్టి విమోచన పొందబోతుంది (చూ. రోమా 8:18-25).

## పదము మరియు వచనముల అధ్యయనము

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 18:1-4**

**24దేవుడు వాటి వాటి జాతి ప్రకారము జీవముగల వాటిని, అనగా వాటి వాటి జాతి ప్రకారము పశువులను పురుగులను అడవి జంతువులను భూమి పుట్టించుగాకని పలి కెను; ఆప్రకారమాయెను. 25దేవుడు ఆ యా జాతుల ప్రకారము అడవి జంతువులను, ఆ యా జాతుల ప్రకారము పశువులను, ఆ యా జాతుల ప్రకారము నేలను ప్రాకు ప్రతి పురుగును చేసెను. అదిమంచిదని దేవుడు చూచెను.**

**1:24 ''దేవుడు చెప్పెను,''** *ఎలోహిమ్* (బిడిబి 43) దేవుని కొరకు ఇవ్వబడిన పురాతన బహువచన పేరు, ఇది 1వ. అధ్యాయములోని పేరును అధికమిస్తున్నది. దీని శబ్దలక్షణము స్పష్టముగా లేదు. రబ్బీలు దీనిని ఇది దేవునిని ఒక సృష్టికర్త, భూగోళములోని ప్రాణులన్నిటికి అనుగ్రహించువానిగా, నిర్వహించువానిగా తెలియజేయుచున్నది చెప్పుచున్నారు. 1:26; 3:22; 11:7 మరియు ద్వితీ. 6:4-6 గొప్ప ఏకదేవత్వ (షేమ) ప్రార్థన కనిపించిన "ఒక" అనే బహువచనముతో దీనిని కలిపినప్పుడు ఈ బహువచనము మతసిద్ధాంతపరంగా ప్రాముఖ్యమై ఉంది. ఇశ్రాయేలీయుల దేవునికి ఉపయోగించిన క్రియాపదము ఎప్పుడుగాని ఏకవచనము. పా.ని.లోని *ఎలోహిమ్* (1) దేవదూతలు (చూ. కీర్త. 8:5); (2) మానవ న్యాయాధిపతులు (చూ. నిర్గ. 21:6; 22:8,9; కీర్త. 82:1); లేక (3) ఇతర దేవుళ్ళు (చూ. నిర్గ. 18:11; 20:3; 1 సమూ. 4:8). సూచిస్తున్నది. 2:4లోని ప్రత్యేక అంశము: దైవానికి ఇవ్వబడిన పేర్లు చూడుము.

▣ **''భూమి పుట్టించుగాకని పలి కెను''** ఇది (బిడిబి 422, కెబి 425) హిఫిల్ జుసివ్. ఆ.కా. 1 లో దేవుడు మాటచే శూన్యము నుండి సృష్టించిన దానికి, సృష్టించిన దానిలో నుండి తిరిగి ఉత్పత్తి (అది., సొంతముగా) అనే వాటికి తేడా ఉంది. 20 మరియు 21 వచనాలను 24 మరియు 25 వచనాలతో పోల్చిచూడండి.

▣ **''ఆ యా జాతుల ప్రకారము నేలను ప్రాకు ప్రతి పురుగును''** 24-25 వచనాలు పెద్ద మరియు చిన్న, పెంపుడు మరియు కౄర మృగాలను గురించి వివరిస్తున్నది. "ప్రాకు ప్రాణులు" (బిడిబి 659 మరియు 311) ఆ.కా. 2:7లో మానవుల కొరకు ఉపయోగించిన నెఫెష్ అనే పదాన్ని ఆధారము చేసికొని ఉంది. నెఫెష్ అనే పదములో మానవాళి యొక్క ఏకీకరణ కనబడలేదు కానీ, ఇది తరచూ గ్రీకులో "ఆత్మ"గా తర్జుమా చేయబడింది.

▣ **''ప్రాకు ప్రతి పురుగును''** మాటకు మాటగా చెప్పాలంటే ఇది "పాకుట" లేక "జారుట" (బిడిబి 943) అని సూచిస్తున్నది. 21వ. వచనములో ఉపయోగించిన "కదలాడు" అనే పదము లాంటిదే ఇది. ఈ పదము భూమి మీద కాళ్ళు లేని లేక కాళ్ళు ఉండీలేనట్లు కనిపించే ప్రతి జంతువును ఇది సూచిస్తున్నట్లుంది.

▣ **''ఆ ప్రకారమాయెను''** దేవుని ఆశలు నిజరూపము దాల్చాయి! 1:7లోని నోట్ చూడుము.

**1:25 ''అదిమంచిదని దేవుడు చూచెను''** దేవుని సృష్టి మంచిదిగా (బిడిబి 373) ఉండి, 1:31లో "చాలా మంచిది"గా ప్రకటించబడింది. అప్పగింపబడిన ఉద్దేశానికి ఇది సరిపోయినంతగా అనే అర్థానిచ్చే హీబ్రూ జాతీయ పదము ఇది. సిద్ధాంతపరంగా దేవుని ఆదిమ సృష్టిలో పాపము లేదు అని కూడా ఇది చెప్పుతున్నది. తిరుగుబాటు వలన పాపము వచ్చింది కాని, సృజించడము వలన రాలేదు.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 1:26-31**

**26దేవుడు మన స్వరూపమందు మన పోలికె చొప్పున నరులను చేయుదము; వారుసముద్రపు చేపలను ఆకాశ పక్షులను పశువులను సమస్త భూమిని భూమిమీద ప్రాకు ప్రతి జంతువును ఏలుదురుగాకనియు పలికెను. 27దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను; దేవుని స్వరూపమందు వాని సృజించెను; స్త్రీనిగాను పురు షునిగాను వారిని సృజించెను. 28దేవుడు వారిని ఆశీర్వ దించెను; ఎట్లనగామీరు ఫలించి అభివృద్ధిపొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోపరచుకొనుడి; సముద్రపు చేపలను ఆకాశ పక్షులను భూమిమీద ప్రాకు ప్రతి జీవిని ఏలుడని దేవుడు వారితో చెప్పెను. 29దేవుడు ఇదిగో భూమిమీదనున్న విత్తనములిచ్చు ప్రతి చెట్టును విత్తనములిచ్చు వృక్షఫలముగల ప్రతి వృక్ష మును మీ కిచ్చి యున్నాను; అవి మీ కాహారమగును. 30భూమిమీదనుండు జంతువులన్నిటికిని ఆకాశ పక్షులన్నిటికిని భూమిమీద ప్రాకు సమస్త జీవులకును పచ్చని చెట్లన్నియు ఆహారమగునని పలికెను. ఆ ప్రకారమాయెను. 31దేవుడు తాను చేసినది యావత్తును చూచినప్పుడు అది చాలమంచిదిగ నుండెను. అస్తమయమును ఉదయమును కలుగగా ఆరవ దినమాయెను.**

**1:26 ''చేయుదము''** ఇది (బిడిబి 793, కెబి 889) క్వాల్ ఇంపర్ఫెక్ట్ రూపకము, అయితే కొహర్టేటివ్ భావముతో వాడబడింది. బహువచనము "మనము" అనే పదమును బట్టి చాలా తర్కాణలు ఉన్నాయి. "అద్వితీయము యొక్క బహువచనము" అని ఫిలో మరియు ఎబెన్ ఎజ్రా అంటున్నారు, అయితే ఇలా గౌరవార్థముగా బహువచనము వాడే పద్ధతి యూదా సాహిత్య చరిత్రలో చాలా కాలము తరువాత వాడుకలోనికి వచ్చింది (ఎన్ ఇ టి బైబిలు, 5 పే.) ఇది క్రియాపదముతో వాడబడలేదు అని చెప్పుతున్నది); రాషీ ఇది పరలోక ప్రాంతాన్ని సూచిస్తున్నది అని అంటున్నాడు (చూ. 1 రాజులు 22:19-23; యోబు 1:6-12; 2:1-6; యెషయా 6:8). అయితే ఇది దైవదూతలకు సృష్టి కార్యక్రమములో భాగము లేక వారికి దైవత్వ పోలిక ఉన్నట్లు ఇది చెప్పడము లేదు. మరి కొంతమంది ఇది ప్రారంభములో త్రియేక దేవుని భావముతో వాడబడిన రూపకము అని అంటున్నారు.

ఆసక్తికరమైన వాస్తవమేమిటంటే, మెసొపొటేమియ సృష్టి వృత్తాంతాలలోని దేవుళ్ళు (వీరు సహజముగా పట్టణాలలతో కలపబడి ఉంటారు) ఎప్పుడూ ఒకరితో ఒకరు జగడమాడుతూ ఉండేవారు, అయితే ఇక్కడ ఏకదేవత్వ ఋజువు మాత్రమే కాక కొన్ని బహువచన వ్యక్తీకరణలలో కూడా ఏకత్వము ఉంది, చపలచిత్తమైన అసంతృప్తి కాదు.

▣ "నరుడు" ఇది "ఆదాము" (బిడిబి 9) అనే హీబ్రూ పదము. ఈ హీబ్రూ పదము *యడామ* (చూ. 9వ. వచనము) అనే పదము పైన విన్యాసము కలిగి ఉంది. ఈ పదము "ఎర్ర రంగు" ను కూడా తెలియజేయుచున్నది. పండితులు చాలామంది ఇది మానవుడు టైగ్రీస్/యూఫ్రాట్స్ నదీ లోయలోని ఎర్రమట్టి లేక ఎర్రబంకమట్టి నుండి నిర్మించబడ్డాడని విశ్వసిస్తున్నారు (చూ. 2:7). కేవలము ఆదికాండము ప్రారంభ పుస్తకాలలోనే హీబ్రూ పదము "ఆదాము" ఒక నామవాచకముగా ఉపయోగింపబడింది. సప్త్యూజింటు ఈ పదాన్ని భాషాంతరము చేయడానికి *యాన్థ్రోపోస్* అనే పదాన్ని ఉపయోగించింది. ఈ పదము పురుషుడు మరియు/లేక స్త్రీ లింగ భేద పదముగా ఉండినది (చూ. 5:2; 6:1,5-7; 9:56). పురుషునకు లేక భర్తకు సహజముగా వాడే హీబ్రూ పదము *ఐష్* (బిడిబి 35, చూ. 2:23 శబ్దలక్షణము తెలియదు), స్త్రీ లేక భార్యకు వాడే హీబ్రూ పదము *ఇషహ్* (బిడిబి 61).

దేవుడు ఆదాము హవ్వలను చాలా కాలము తరువాత (అది., ప్రగతీశీల సృష్టివాదము) "ఆధునిక" మానవులుగా (*హోమో సాపియన్స్*) చేసిన వీలుంది. అదే అయితే, వారికి సంబంధించిన మెసొపొటేమియ నాగరికత ప్రకారము వారి సంస్కృతి ప్రారంభానికి దగ్గరగా ఒక ప్రత్యేక సృష్టి జరిగి ఉండడాన్ని ఆశిస్తున్నది. ఇది కేవలము ఈ సమయములో ఒక ఊహ అని నేను నొక్కిచెప్పాలనుకొంటున్నాను. ఆధునికులకు పురాతన గతమును గురించి తెలియని చాలా ఉంది. సిద్ధాంతపరంగా మళ్ళీ ఇది "ఎవరు" మరియు "ఎందుకు" అనేదే తప్ప, "ఎందుకు" లేక "ఎప్పుడు" అనేది ప్రధానము కాదు!

▣ **"మన పోలికచొప్పున, మన స్వరూపములో"** 5:1,3; 9:6లో కూడా ఈ పదము "పోలిక" కనిపిస్తుంది. పా.ని. లో ఇది తరచూ విగ్రహాలను సూచించడానికి ఉపయోగించబడింది (కెబి 1028 II). దీని ప్రధాన శబ్దలక్షణము "ఒక ఖచ్చితమైన ఆకారములోనికి రావడానికి నరకడము". పోలిక (బిడిబి 853, కెబి 1028 #5) మరియు స్వరూపము (బిడిబి 198) అ సరైన అర్థమును గురించి వ్యాఖ్యాన చరిత్రలో చాలా తర్కాణలు ఉన్నాయి. దీనితో పోల్చతగిన గ్రీకు పదాలు క్రొ.ని. మానవుని గురించి చెప్పడానికి ఉపయోగించబడ్డాయి (చూ. 1 కొరింథీ. 11:7; కొలస్సీ. 3:10; ఎఫెసీ. 4:24; యాకోబు 3:9). నా ఉద్దేశములో, అవి ప్రతిపదార్థ వాక్యాలు, దేవునితో సంబంధింపచేయడానికి వీలగు ప్రత్యేక మానవ భాగము యొక్క వివరణ. యేసు యొక్క మానవావతారము ఆదాములో మానవునికి ఉండవలసిన మానవత్వ సామర్థ్యము, ఆతరువాత ఒక రోజు యేసు క్రీస్తు ద్వారా పొందవలసిన దానిని తెలియజేయుచున్నది. ఫాజేల్ రానా మరియు హగ్ రోజ్, 79 పే. *ఆదాము ఎవరు?* చూడుము.

▣ **"ఏలుదురుగాకనియు"** "అణగద్రొక్కుట" అని దీని మాటకు మాటగా చెప్పుకొనే అర్థము (ఒక జుసివ్ భావముతో ఉపయోగించబడిన బిడిబి 853; కెబి 1190, *క్వాల్ ఇంపర్ఫెక్టు*). మానవులకు ప్రకృతి మీద ఉన్న అధికారమును గురించి మాట్లాడే బలమైన పదము ఇది (చూ. కీర్త. 8:5-8). ఇదే భావము 28వ. వచనములో కూడా కనుగొనగలము. 26 మరియు 28 వచనములోని "పరిపాలన", 28వ. వచనములోని "లోపరచుకొను" అనే రెండు పదాలకు "పైన నడచుట" లేక "త్రొక్కుట" అనే అర్థాలనిచ్చే ఒకే లాంటి శబ్దలక్షణము ఉంది. ఈ క్రియాపదాలు కనిపించడానికి కొంత కఠినముగా ఉన్నా, అవి దేవుని పరిపాలన ఊహను ప్రతిబింబిస్తున్నది. వారు ఆయన ప్రతినిధులు, ఆయన స్వభావలక్షణాలతో పరిపాలించాలి/అధికారము కలిగి ఉండాలి. అధికారము ఒక సిద్ధాంతపరమైన అంశము కాదు, అయితే అది ఎలా అభ్యసించబడుతున్నది అనేది సిద్ధాంతము (తన కొరకు లేక ఇతరుల మంచి కొరకు)!

బహువచనాన్ని గమనించండి, పురుష స్త్రీ అన్యోన్య సంస్థానమును ఇది తెలియజేస్తున్నది (చూ. 5:2). అలాగే 28వ. యొక్క బహువచన ఇంపరేటివ్స్. 3వ. అధ్యాయములోని పతనము తరువాత మాత్రమే స్త్రీ లోబడుట ప్రారంభమైంది. అయితే ప్రశ్న ఏమిటంటే, "క్రీస్తులో క్రొత్త యుగము ప్రారంభమైన తరువాత ఈ లోబడుట నిలిచి ఉందా"?

**1:27 ''దేవుడు సృజించెను''** ఈ వచనములో *బేరా* (బిడిబి 127) అనే పదము మూడింతలగా ఉపయోగింపబడింది (రెండు *క్వాల్* పర్ఫెక్టులను అనుసరించే *క్వాల్* ఇంపర్ఫెక్టు). ఇది పురుషుడు మరియు స్త్రీగాను దేవుని యొక్క మానవ సృష్టి మీద విశేషించి చెప్పుటలోను, ఒక నిక్షిప్త వ్యాఖ్యగాను పనిచేస్తుంది. ఎన్ ఆర్ ఎస్ వి, ఎన్ జె బి అలాగే ఎన్ ఐ విలో ఫూట్ నోట్ లలో ఒక పద్యభాగములా ముద్రించబడింది.

▣ **''తన సొంత పోలికలో''** 26వ. వచనములో బహువచనముగా చెప్పబడిన పదము ఇక్కడ ఏకవచనముగా ఉపయోగించబడడము చాలా ఆశ్చర్యము కలిగిస్తున్నది. ఇది బహువచన మర్మాన్నిచుట్టుముట్టుకొన్నప్పటికి, దేవుని ఏకత్వాన్ని తెలుపుతున్నది. పురుషునిలోను, స్త్రీలోను దేవుని పోలిక (బిడిబి 853) సమానముగా ఉంది!

▣ **''స్త్రీనిగాను పురు షునిగాను వారిని సృజించెను''** ఈ భూగోళ అవసరాలు, వాతావరణాలకు సంబంధించి మన లింగభేదాలు ఉన్నాయి. వేర్వేరుగానే దేవుడు కొనసాగించాడు (1:4లోని నోట్ చూడుము). ఇక్కడ, 2:18 ఇంకా 5:2 లో ఉన్న పరస్పర అన్యోన్యతను గమనించండి. మనకున్న దైవపోలిక దేవునితో ఐక్య సంబంధానికి వీలుకలిగిస్తుంది.

**1:28 ''దేవుడు వారిని ఆశీర్వ దించెను; ఎట్లనగామీరు ఫలించి అభివృద్ధిపొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోపరచుకొనుడి''** ప్రత్యుత్పత్తి (చూ. ద్వితీ. 7:13) దేవుని ఆశీర్వాదము ఒక భాగము (బిడిబి 138, కెబి 159, *పియెల్* ఇంపెర్ఫెక్టు). ఈ ఆశీర్వాదము జంతువులు, మానవులు ఇద్దరిమీద ఉంది (చూ. 28; 9:1,7 వచనాలు). మెసొపొటేమియా సృష్టి వృత్తాంతాలలో అధిక జనాభా వలన కలిగిన శబ్దాలను బట్టి మానవాళిని దేవుడు నాశనము చేశాడని ఉంది. ఆదికాండము జనాభా పెరగాలి అని ఆశిస్తున్నది. మానవుల మొదటి తిరుగుబాటు (చూ. ఆ.కా. 10-11) వేర్వేరుగా వెళ్ళి భూమి అంతటిలో విస్తరించాడానికి మానవాళి నిరాకరించబడిన దానిని బట్టి జరగడము ఆశ్చర్యము కలిగిస్తున్నది.

▣ **''లోపరచుకొనుడి;. . . ఏలుడి''** హీబ్రూ పాఠ్యములో "ఫలించి అభివృద్ధి చెందుడి" అనేదానికి సమానమైన రెండు పదాలు ఇవ్వబడ్డాయి (మూడు *క్వాల్* ఇంపరేటివ్స్ వరుసలు). ఇది మానవుని లైంగిక సంబంధము మరియు దేవుని చిత్తము పట్ల మానవుని ఆధీనమును కలుగచేస్తున్నది.

హీబ్రూ పదాలు "లోపరచుకొను" (బిడిబి 461, కెబి 460) మరియు "పరిపాలించు" రెండింటికి వ్యతిరేక (అది., నిరంకుశ అధికారము) సహజార్ధము ఉన్నది. ఇది సామ్యమైన లేక కఠినమైనదిగా ఉందో లేదో ఈ ప్రత్యేక సందర్భము నిర్ణయిస్తుంది.

**1:29** వృక్ష రాజ్యము మూడు విబిన్న గుంపులుగా విభజింపబడ్డాయి. మొక్కలలోని క్రిరణజన్యసంయోగక్రియతో ఆహార పరంపర ప్రారంభమవుతుంది. భూమి పైన ఉన్న మొత్తము జంతువుల జీవనము అద్భుతముగా మొక్కల జీవనము మీద ఆధారపడి ఉంది. ఈ వచనములో, మానవులకు వారి ఆహారముగా విత్తనాలు, పండ్లు ఇవ్వబడుతున్నది (చూ. 2:16; 6:21), మూడువ గుంపు అయిన గడ్డి జంతువులకు ఆహారముగా ఇవ్వబడుతున్నది. నోవాహు వరదలు వరకు మానవులు మాంసాహారము తినడానికి అనుమతింపబడలేదు (చూ. ఆ.కా. 9:3). ఆ సంవత్సరము వ్యవసాయము చేయడానికి వీలు లేదు కనుక ఇలా జరిగిందనే వాస్తవము దీనికి జతచేయబడింది. ఆ.కా. 1 లో ఉన్న విశ్వజనీయమైన ఆహారనియమాలకు సిద్ధాంతపరంగా ఇది సరైనది కాదు.

ఈ వివరణ కేవలము ఏదేను వనమునకే పరిమితమయ్యే అవకాశము లేకపోలేదు. 500,000 సంవత్సరాలకు పూర్వము కాంబ్రియన్ పొరకు సంబంధించిన మరణము మరియు మాంసాహారము మొదటి శిలాజములోనికి తీసికెళ్ళింది, ఇక్కడ సంమృద్ధితో ప్రారంభించబడిని జీవితము రికార్డు శిలాజముచేయడినది.

**1:30 "ప్రతి వృక్షమును మీ కిచ్చి యున్నాను; అవి మీ కాహారమగును"** ప్రతి జీవనము కిరణజన్యసంయోగ క్రియ మీద ఆధారపడి ఉన్నదని ఈ వ్యాఖ్య తెలియజేయుచున్నది (అది., ఆహార పరంపరలు).

**1:31 "అది చాలమంచిదిగ నుండెను"** సృష్టికి ఇది అతిముఖ్యమైన ముగింపు ఎందుకంటే ఆది యోగవాద గ్రీకు దేహము చెడ్డదని, ఆత్మ మంచిదనే అభిప్రాయము కలిగి ఉండేది. ఈ గ్రీకు పద్ధతిలో (అలాగే కొన్ని మెసొపొటేమియ పాఠ్యాంశాలలో) దేహము, ఆత్మ రెండుకూడా సహనిత్యము. భూమి మీద ఉన్నప్పుడు సమస్యలతో ఇవి ఒకదానితో ఒకటి కలిసిపనిచేశాయి. అయితే హీబ్రూ వృత్తాంతము వేరుగా ఉంది. దేవుడు మాత్రమే నిత్యము, దేహము ఆయన ఉద్దేశము కొరకు సృజించబడింది. దేవుని ఆది సృష్టిలో చెడులేదు, కేవలము "స్వేచ్ఛ" మాత్రమే ఉండినది!

▣ **"అస్తమయమును ఉదయమును కలుగగా ఆరవ దినమాయెను"** మూడవ దినము లాగే ఆరవ దినములో కూడా రెండు సృష్టి క్రియలు జరిగాయి అని గుర్తించడము చాలా ముఖ్యము, కాబట్టి ఆరు దినాలలో ఎనిమిది సృష్టి క్రియలు జరిగాయి. రబ్బీలు "అస్తమయమును ఉదయమును" అనే ఆధారముతోనే కొత్త దినము సాయింతరముతో ప్రారంభిస్తారు.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 2:1-3**

**[1]ఆకాశమును భూమియు వాటిలోనున్న సమస్త సమూహమును సంపూర్తి చేయబడెను. [2]దేవుడు తాను చేసిన తనపని యేడవదినములోగా సంపూర్తిచేసి, తాను చేసిన తన పని యంతటినుండి యేడవ దినమున విశ్రమించెను. [3]కాబట్టి దేవుడు ఆ యేడవ దినమును ఆశీర్వదించి పరిశుద్ధపరచెను; ఏలయనగా దానిలో దేవుడు తాను చేసినట్టియు, సృజించి నట్టియు తన పని అంతటినుండి విశ్రమించెను.**

**2:1 "ఆకాశమును"** ఇక్కడ ఈ పదము (బిడిబి 1029) భూమి పైన ఉన్న వాతావరణమును సూచిస్తున్నది. కొన్ని సందర్భాలలో ఇది వాతావరణము దాటుకొని ఉన్న చుక్కల లోకాన్ని సూచిస్తున్నది.

▣ **"భూమియు వాటిలోనున్న సమస్త సమూహమును సంపూర్తి చేయబడెను"** దేవుని భౌతిక సృష్టి పరిపక్వతకు చేరుకొంది (బిడిబి 477, కెబి 476; *ప్యుయెల్* ఇంపెర్ఫెక్టు, 1 వ. మరియు *పెయెల్* ఇంపెర్ఫెక్టు, 2వ.). ఇప్పుడు ఇది మానవ నివాసానికి సిద్ధముగా ఉంది. సృష్టిలోని ప్రతి దశ వాని వాని నివాసానికి సరిచేయబడింది (అది., "అధిదేయులు" బిడిబి 838). ఇది ప్రత్యేకముగా దేవదూతలను సృజించడాన్ని సూచించడము లేదు (ఒకవేళ 1:1ని ఇందులో కలిపితే తప్ప). ఈ పాఠ్యము భౌతిక సృష్టితో వ్యవహరిస్తున్నది.

హీబ్రూ పదము "అధిదేయులు" కొన్ని సందర్భాలలో (1) మెసొపొటేమియా విగ్రహారాధన సంబంధించిన పరలోక వెలుగులకు (అది., సూర్యుడు, చంద్రుడు, తోకచుక్కలు, నక్షత్రమండలాలు, చూ. 4:19) లేక (2) యెహోవా యొక్క దూత సైన్యము (చూ. యెహోషువా 5:14) లను సూచిస్తున్నది, అయితే ఇక్కడ విభిన్న రకాల జీవన సృష్టిని ఇది సూచిస్తున్నది.

**2:2 "దేవుడు తాను చేసిన తనపని యేడవదినములోగా సంపూర్తిచేసి"** ఇది మానవ చేష్టలా ఉన్నప్పటికి, దేవుడు అలసిపోయాడని లేక తన సృష్టిక్రియ మరియు మానవాళి నుండి పూర్తిగా విశ్రమించాడని ఇది తెలుపుట లేదు. మానవాళికి అవసరమైన క్రమమైన విశ్రాంతి మరియు ఆరాధనలను ఇది స్థిరపరచడానికి చాలా ముఖ్యము.

▣ **"ఆయన విశ్రమించెను"** ఇది "సబ్బాతు" అనే హీబ్రూ మూలకము నుండి వచ్చింది (బిడిబి 991, కెబి 1407, క్వాల్ ఇంపెర్ఫెక్టు, చూ. నిర్గ. 20:11; 31:12-17). ఈ సబ్బాతుకు నిర్గ. 20:8-11లో ఇవ్వబడిన మత సిద్ధాంత కారణాలు కాక, ద్వితీయోపదేశకాండము 5:15 సామాజిక కారణాలు ఇచ్చింది.

హెబ్రీ. 3:7-4:11 మరియు దాని కీర్త. 95:7-11 వ్యాఖ్యానములో ఈ పదము ప్రత్యేకించి క్రొ.ని.లో వివిధ విధాలుగా ఉపయోగించబడింది. హెబ్రీయుల పత్రికలో ఈ పదము "విశ్రాంతి" వాగ్దానభూమిలోని సబ్బాతు విశ్రాంతిని, దేవునితో సహవాసము (పరలోకము) రెండింటికి అన్వర్తించి ఉన్నది. దేవుడు తన ప్రత్యేక సృష్టి అయిన మానవులకు ఒక ఉదాహరణ ఉంచినాడు. దేవునికి మరియు మానవునికి మధ్య ఉండే నిరంతర సహవాసాన్ని గురించి చెప్పబడలేదు, అయితే సందర్భానుచితముగా ఇది కేంద్రియము, సృష్టి యొక్క ఉద్దేశము!

▣ **"ఏడవ దినము"** 1-6 దినాలు సాయింతరముతో ప్రారంభమై ఉదయముతో ముగించాయి (చూ. 1:31), అయితే ఏడవ రోజు ఉదయము ఎక్కడా ప్రస్తావించబడలేదు. అందుచేతనే రబ్బీలు, ఇంకా క్రొ.ని. హీబ్రూ గ్రంధకర్తలు (3:7-4:11) దీనిని దేవుని యొక్క విశ్రాంతి ఇప్పటికి లభ్యమవుతున్నదని ముగింపుగా వాడుతున్నారు (చూ. కీర్త. 95:7-11).

**2:3 "కాబట్టి దేవుడు ఆ యేడవ దినమును ఆశీర్వదించి పరిశుద్ధపరచెను"** పరిశుద్ధపరచెను" అంటే "పరిశుద్ధముగా చేసెను" అని అర్థము (బిడిబి 872, కెబి 1073; *పియెల్* ఇంపెర్ఫెక్టు). దేనినైనా ప్రత్యేకించి దేవుని ఉపయోగ నిమిత్తము పేరుగా ఉంచుట అనే భావముతో ఇది ఉపయోగించబడింది. ప్రారంభములోనే దేవుడు తనకు మరియు మానవాళి సంభాషణ నిమిత్తము ఒక ప్రత్యేక, క్రమము తప్పిని ఒక దినమును స్థిరపరచాడు. అంటే దీని అర్థము ప్రతి దినము దేవునికి సంబంధించినది కాదు అని కాదు కానీ ఒక ప్రత్యేక అన్యోన్యతకు, ఆరాధనకు, స్తుతులకు, విశ్రాంతి వలన బలము పుంజుకొనుటకు అని దీని ఉద్దేశము.

ఏడు దినముల వారము యొక్క మూలము పురాతనము, మర్మముతో కప్పుకొని ఉంది. నెలలను ఒక చంద్రుని కదలికను బట్టి, సంవత్సరము ఋతువుల మార్పును బట్టి నిర్ధేశింపబడి ఉండగా, వారముకు ఆధారము మనకు తెలియదు. అయినా మనకు తెలిసిన ప్రతి సంస్కృతి దాని లిఖించే చరిత్ర ప్రారంభమయ్యే సమయానికి ఈ వారములను గురించి తెలియబడి ఉన్నాయి.

**ప్రత్యేక అంశము: ఆరాధన**

I. పరిచయము
  - ఎ. కొన్ని ముఖ్యమైన ప్రశ్నలు
    1. ఆరాధన అంటే ఏమిటి?
    2. ఇది ఎప్పుడు, ఎలా ప్రారంభమైంది?
    3. అందులోని భావము ఏమిటి?
    4. ఎవరు పాల్గొంటారు?
    5. ఇది ఎక్కడ, ఎప్పుడు జరగాలి?
  - బి. ఈ ప్రశ్నలు మన అధ్యయనం కొరకు నిర్మించబడ్డాయి. ఈ ప్రశ్నలకు నిశ్చితమైన సమాధాలు లేవని గుర్తించుకోండి. అయితే దానికి సంబంధించిన భావాలను తెలియజేసే లేఖనాలు, చారిత్రిక ఉన్నతి ఉన్నాయి.

II. ఆరాధన అంటే ఏమిటి?
  - ఎ. ఈ ఇంగ్లీషు పదము "వియోర్థ్ స్కైప్" అనే సెక్సోన్ పదము నుండి వచ్చింది. ఒకడు ఎవరికైతే ప్రశంశ, గౌరవము ఇవ్వ బద్ధుడో వాటికి వానికి ఇవ్వడము అని అర్థము.

బి. పా.ని. ప్రధాన పదాలు:

1. *'ఎబోదహ్',* గ్రీకు మూలపదము, అర్థము "సేవచేయుటకు" లేక "కష్టించుటకు" (బిడిబి 715). ఇది సహజముగా "దేవుని పరిచర్య" అని భాషాంతరము చేయబడింది.
2. *హిష్టాహవాహ్,* గ్రీకు మూలపదము, అర్థము "విధేయించుటకు" లేక "ఒకడు సాష్టాంగపడుటకు" (బిడిబి 1005, చూ. నిర్గ. 4:31).

సి. హీబ్రూ పదాలను అనుసరించిన క్రొ.ని. ప్రధాన పదాలు

1. *'అబోదహ్* కు అక్కడ *లెట్రియా* ఉంది, ఇది ఒక అద్దెకు తీసికొన్న కూలీ లేక బానిస యొక్క స్థితి.
2. *హిష్టహవాహ్* కు అక్కడ *ప్రొస్కునియో* ఉంది, అర్థము "ఒకడు సాష్టాంగపడటము", "ఆరాధించడము" లేక "పూజించడము".

డి. రెండు ప్రాంతాలలో ఆరాధన ప్రభావితము చేయడాన్ని గమనించండి.

1. గౌరవము కలిగిన మన ప్రవర్తన
2. మన జీవనశైలి యొక్క క్రియలు

ఇవి రెండు కలిసి కొనసాగాలి, లేక పోతే పెద్ద సమస్యలతో ఫలితాలు వస్తాయి (చూ. ద్వితీ. 11:13).

III. ఇది ఎప్పుడు, ఎట్ల ప్రారంభమైంది?

ఎ. ఆరాధన ఎక్కడ పుట్టిందో పా.ని ప్రత్యేకించి చెప్పలేదు, అయితే ఆదికాండములో చాలా దీనికి సంబంధించిన జాడలు ఉన్నాయి.

1. దేవుడు ఆ.కా. 2:1-3 లో నియమించిన సబ్బాతు, ఆ తరువాత ఇది వారములోని ప్రధాన ఆరాధన దినముగా మారింది. ఆ ఇది మానవుని విశ్రాంతి, ఆరాధనను ఈ వారపు సమయము విభాగము పట్ల దేవుడు తన క్రియల మరియు ప్రవర్తన ద్వారా ఆదికాండములో తెలిపాడు.
2. ఆ.కా. 3:21లో పడిపోయిన క్రొత్త వాతావరణమును భరించునట్లు పతనమైన జంటకు బట్టలు ఇవ్వడానికి దేవుడు జంతువులను చంపడము అనేది మానవ అవసరాలకు జంతువులను చంపడానికి ఒక వేదిక అయింది, అదే పోను పోను బలిఅర్పణ పద్ధతిగా అయింది.
3. ఆ.కా. 4:3లో కయీను, హేబేలు యొక్క అర్పణలు ఒక క్రమపద్ధతిగా ఎప్పుడూ జరిగాయి, ఒక్కసారి సంఘటన కాదు. ఇది ధాన్యముల అర్పణలను, జంతువుల బలిఅర్పణలను తక్కువ చేయడముకాదు, అయితే దేవుని పట్ల సరైన ప్రవర్తన కలిగి ఉండడానికి ఒక ఉజ్వల ఉదాహరణ. దేవుడు ఏదిఏమైనా తన అంగీకారాన్ని లేక తిరస్కారాన్ని తెలియజేస్తాడని ఇది చూపుతున్నది.
4. ఆ.కా. 4:25లో దైవిక మెస్సయ వంశము సేతుతో అభివృద్ధి చెందింది. ఇది 26వ. వచనములో కనిపించే ఆరాధన వాతావరణము దేవుని ఒడంబడిక పేరు అయిన యెహోవాను ప్రస్తావించింది (ఈ వాక్యభాగము నిర్గ. 6:3తో సమన్వయ పరచాలి)
5. ఆ.కా. 7:2లో పరిశుద్ధ మరియు అపరిశుద్ధ జంతువుల మధ్య తేడాలను గురించి నోవాహు చెప్పాడు. ఇది ఆ.కా. 8:20-21 లోని ఆయన బలిఅర్పణము కొరకు ఒక స్థితిని అమర్చింది. బలిఅర్పణలు ఆది కాలములోనే స్థాపితమైనట్లు దీని వలన తెలుస్తుంది.
6. ఆ.కా. 12:7,8; 13:18; 22:9లో కనిపిస్తున్నట్లు అబ్రహాము బలిఅర్పణలకు సుపరిచితుడే. దేవుని ప్రత్యక్షతకు, వాగ్ధానాలకు ఇది తన స్పందనను రూపొందిస్తున్నది. తన ఆచారాలనే సహజముగా తన వారసులు కూడా పాటించారు.
7. యోబు గ్రంథము ఒక పురాతన వాతావరణములో ఉంది (అది., క్రీ.పూ. 2000). యోబు 1:5లో కనిపిస్తున్నట్లు ఆయన బలియర్పణతో బాగా పరిచయము ఉన్న వాడు.

8. బలియర్పణలు మానవాళికి దేవుని పట్ల ఉన్న భయము మరియు దీనిని ఏ పద్ధతిలో తెలియజేయాలనే దేవుని బయలుపాటును బైబిలు అంశాలు స్పష్టముగా తెలియజేస్తున్నట్లున్నాయి.

ఎ. పది ఆజ్ఞలు మరియు పరిశుద్ధత గుర్తు

బి. ప్రత్యక్షగుడారపు ఆరాధన

IV. దీని అంశము ఏమిటి?

ఎ. బలిఅర్పణలో మానవుల వైఖిరి ఎలా ఉంది అనేది కీలకము (చూ. ఆ.కా. 4:3సగం). బయలుపరచబడిన బైబిలు విశ్వాసములో వ్యక్తిగత మూలకము ఎప్పుడుగాని ప్రధాన స్థంభము (చూ. ద్వితీ. 6:4-9; 11:13; 30:6; యిర్మియా 31:31-34; యెహెజ్కేలు 36:26-27; రోమా 2:28-29; గలతీ. 6:15).

బి. ఏది ఏమైనా, మానవ భక్తిగత ప్రవర్తన ఆదికాలములో ఒక ఆచారక్రమముగా పరిగణించబడింది.

1. శుద్ధీకరణ ఆచారము (పాపమునకు సంబంధించిన భావము)
2. పరిచర్య ఆచారము (విందులు, త్యాగాలు, బహుమానాలు, మొ.).
3. వ్యక్తిగత ఆరాధన ఆచారాలు (సామాజిక, వ్యక్తిగత ప్రార్ధనలు, స్తుతులు)

సి. మనము అంశము ఏమిటి అనే దానిని చూసినప్పుడు, బయలుపాటు యొక్క మూడు ఆధారాలను మనము గమనించాలి (చూ. యిర్మియా 18:18).

1. మోషే మరియు ఆరాధన (యాజకులు)
2. జ్ఞానసాహిత్యము యొక్క పండితులు
3. ప్రవక్తలు

మనము అర్థము చేసికొన్న ఆరాధనకు వీరందరూ కొంత జతచేస్తూ వచ్చారు. ప్రత ఒక్కరు ఆరాధన ముఖ్యవిషయాలు, అనుగుణ్యతల మీద గురి ఉంచారు.

1. నిర్మాణము (నిర్గమకాండము – సంఖ్యాకాండము)
2. జీవనశైలి (కీర్త. 40:1సగం; మీకా 6:6-8)
3. ప్రేరణ (1 సమూయేలు 15:22; యిర్మియా 7:22-26; హోషియా 6:6)

డి. యేసు పా.ని. ఆరాధన పద్ధతిని అనుసరించారు. ఆయన ఎప్పుడూ దీనిని హేళన చేయలేదు (చూ. మత్తయి 5:17సగం), అయితే నోటి పరంపరలను, అది మొదటి శతాబ్దములో పెంపొందింది కనుక దానిని త్రోసిపుచ్చాడు.

ఇ. ఆది సంఘము కొంతకాలము యూదాతత్వముతోకూడా కొనసాగింది (అది., రబ్బీలు పునరుద్ధరణ మరియు క్రీ.శ. 90లోని సంస్కరణల వరకు). మరియు ఆ తరువాత దాని సొంత ప్రత్యేకతను అభవృద్ధి చేసికొంది, అయితే ఇది సహజముగా సమాజమందిర విధానములో సాగింది. యేసు, తన జీవితము, తన ఉపదేశాలు, తన సిలువమరణము, తన పునరుత్థానము యొక్క కేంద్రీయత పా.ని. మత విధానములో చోటుచేసికొన్నాయి. ఉపదేశము, బాప్తిస్మము, ప్రభురాత్రిభోజనము ముఖ్య కార్యాలుగా మారాయి. సబ్బాతు స్థానములో ప్రభువు దినము వచ్చింది.

V. ఎవరు పాల్గొంటారు?

ఎ. పూర్వ తూర్పు సమీప ప్రాంతము యొక్క పేట్రియార్చల్ సంస్కృతి మానవుని జీవితములోని అన్ని రంగాలపై, మతముతో సహా తనకున్న ఆధిపత్యానికి తెరదించింది.

బి. యోబు కుటుంబానికి బలియర్పణలు మరియు మతపరమైన సలహాలకు పేట్రియార్చ్ ఒక యాజకునిగా వ్యవహరించింది (యోబు 1:5).

సి. ఇశ్రాయేలీయులకు సమాజములో, సామూహిక ఆరాధన వాతావరణములలో యాజకుడు మత బాధ్యతలను వహించగా, వ్యక్తిగత ఆరాధన స్థితులలో తండ్రి ఈ స్థానాన్ని నిలుపుకొన్నాడు. బబులోను బహిష్కరణతో (క్రీ.పూ. 586) శిక్షణ మరియు ఆరాధనలలో సమాజమందిరము, రబ్బీలు కేంద్ర స్థానాన్ని పెంపొందించుకొన్నారు. క్రీ. శ. 70 లో దేవాలయము పడగొట్టబడిన తరువాత పరిసయ్యులలోనుండి అభివృద్ధి చెందిన రబ్బీయుల యూదాతత్వ్వము అధికారము చెలాయించడము ప్రారంభించింది.

డి. సంఘ పరిస్థితులలో పేట్రియార్చల్ విధానము నెలకొల్పబడింది కానీ స్త్రీ యొక్క తలాంతులు, సమానత్వము అనేవాటితో కలిపి కొంత బలపరిచింది (చూ. 1 కొరింథీ. 11:5; గలతీ. 3:28; అ.కా. 21:9; రోమా 16:1; 2 తిమోతి 3:11). ఈ సమానత్వము ఆ.కా. 1:26-27; 2:18లలో చూడగలము. ఈ సమానత్వము ఆ.కా. 3వ. అధ్యాయములోని తిరుగుబాటు దారుడు నాశనము చేశాడు అయితే క్రీస్తు ద్వారా మళ్ళీ పునరుద్ధరించబడింది.

పిల్లలు ఎప్పుడూ వారి తల్లిదండ్రులు స్థిరపరచిన ఆరాధన వాతావరణాన్ని అనుసరిస్తారు, అయితే బైబిలు పెద్దలకు సంబంధించిన పుస్తకము.

VI. ఆరాధన ఎక్కడ, ఎప్పుడు చేయాలి?

ఎ. ఆదికాండములో మానవత్వము వారు దేవుని కలిసిన స్థలాలను తల్లక్రిందలు చేసింది. ఈ స్థలాలు అల్తారు (బలిపీఠము)లుగా మారాయి. యోర్దాను నది దాటిన తరువాత అనేక స్థలాలు అభివృద్ధి చెందాయి (గిల్గాలు, బేతేలు, షెకెము), అయితే యెరూషలేము మందసముతో సంబంధించిన దేవుని ప్రత్యేక నివాస స్థలముగా ఎన్నుకొనబడింది (చూ. ద్వితీయోపదేశకాండము).

బి. మానవులు దేవుని ఏర్పాట్లకు కృతజ్ఞతగా వ్యవసాయ కాలాలు నిర్ణయించబడ్డాయి. మిగిలిన ప్రత్యేక అనుభూతులు, క్షమాపణ లాంటివి ప్రత్యేక ఆరాధన దినాలుగా పెంపొందాయి (అది., లేవీ. 16, పాపపరిహార దినము). యూదాతత్వ్వము విందు దినాలుగా పెంపొందాయి – పస్కా, పెంతుకొస్తు, గుడారపండుగలు (చూ. లేవీ. 23). ఇది వ్యక్తులకు వ్యక్తిగతముగా ప్రత్యేక అవకాశాలుగా ఇవ్వబడ్డాయి (చూ. యెహెజ్కేలు 18).

సి. సమాజమందిరము యొక్క అభివృద్ధి సబ్బాతు ఆరాధన అంశానికి నిర్మాణాన్ని ఇచ్చింది. సంఘము దీనిని ప్రభువు దినముగా మార్చింది (వారములోని మొదటి దినము), అలాగే యేసు పునరుత్థానుడైన తరువాత ఆదివారపు సాయింకాలము కనిపించే విధానము కూడా స్పష్టమే.

డి. మొదటిలో సంఘము ప్రతిరోజు సమావేశమయ్యేది (అ.కా. 2:46), అయితే క్రమేపే ఇది వ్యక్తిగతముగా వారము మధ్యలో కలిసికోవడము, సమూహిక ఆరాధన ఆదివారాలలో కలిసికోవడముగా మారింది.

VII. ముగింపు

ఎ. దేవుని ఆరాధించుట అనేది మానవువు కనిపెట్టింది లేక ప్రారంభించింది కాదు. ఆరాధన కావలసిన అవసరము.

బి. దేవుడు ఏమై ఉన్నాడో, ఆయన మనకొరకు క్రీస్తులో చేసిన దానికి ప్రతిస్పంధన

సి. పూర్తి వ్యక్తి ఆరాధనలో పాల్గొంటాడు. ఇది రూపము మరియు ప్రవర్తన రెండూను. ఇది సార్వజనీనము మరియు వ్యక్తిగతము. ఇది ప్రణాళి మరియు తాత్కాలికము రెండూనూ.

డి. నిజమైన ఆరాధన ఒక వ్యక్తిగత సంబంధ పరిణామము.

ఇ. యోహాను 4:19-26 బహుశా ఆరాధనకు సహాయపడగల క్రొ.ని.లోని సిద్ధాంతపరమైన వాక్యభాగము.

▣ **"చేసినట్టి"** ఉన్నది ఉన్నట్లుగా చెప్పాలంటే దీని అర్థము "చేస్తూ ఉండడము". దేవుని సృష్టించే కార్యము కొనసాగుతున్నది (బిడిబి 793 I, కెబి 889, క్వాల్ ఇన్ఫెనేటివ్ కన్ట్రక్ట్). దేవుడు అభివృద్ధి చెండడానికి సేంద్రియ ప్రాణులను సృష్టించాడు. పలుమార్లు చెప్పిన "ఫలించి,

అభివృద్ధి చెంది భూమిని నింపుడి" అనే మాట దేవుని రూపరచనను, ప్రణాళికను ప్రతిబింబిస్తున్నది. దేవుడు వాటి వాటి రకాలను ఉత్పత్తిచేసికొనే వీలుగా ప్రాణులను (మానవాళితో కలిపి) సృష్టించాడు. ఈ క్రియే విభిన్న తేడాలకు కారణమైంది.

# ఆదికాండము 2:4-25

## ఆధునిక తర్జుమాలలోని పేరాగ్రాఫ్ల విభజనలు

| ఎస్ ఎ ఎస్ బి | ఎస్ కె జె వి | ఎస్ ఆర్ ఎస్ వి | టి ఇ వి | ఎస్ జె బి |
|---|---|---|---|---|
| పురుషుని, స్త్రీని సృజించుట | (1:1-2:7) | పురుషుని, స్త్రీని సృజించుట | ఏదేను వనము | పరదైసు, స్వచ్ఛను పరీక్షించుట |
| 2:4-9 | | 2:4బి-9 | 2:4బి-6 | 2:4బి-7 |
| | దేవుని తోటలో జీవితము | | 2:7 | |
| | 2:8-9 | | 2:8-9 | 2:8-9 |
| 2:10-14 | 2:10-14 | 2:10-14 | 2:10-14 | 2:10-14 |
| 2:15-17 | 2:15-17 | 2:15-17 | 2:15-17 | 2:15-17 |
| 2:18-25 | 2:18-25 | 2:18-25 | 2:18-20 | 2:18-23 |
| | | | 2:21-24 | (23) |
| (23) | (23) | (23) | (23) | 2:24 |
| | | | 2:25 | 2:25 |

## చదివే చక్రం మూడు ("ఎ గైడ్ టు గుడ్ బైబిల్ రీడింగ్" నుండి పి.వి. VI)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీ బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు. నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్

2. రెండవ పేరాగ్రాఫ్

3. మూడవ పేరాగ్రాఫ్

4. మొదలుగున్నవి.

## పూర్వరంగము

ఎ. నేను వ్యక్తిగతంగా జె (జెహోవా), ఇ (ఇలోహిమ్), డి (డియోటెర్నమీ), పి (ప్రీస్ట్) సిద్ధాంతాన్ని ఒక విమర్శకు ఆధారముగా ఉండడగాన్ని అంగీకరించను, ఇది పా.ని. లోని అనేక గ్రంధాలైన పెంటిటెచ్ (చూ. ఆదికాండము పరిచయము, ఆధునిక పాండిత్యము, డి.) నకు వివిధ గ్రంధకర్తలను బలపరుస్తున్నది. ఈ అంశము మీద మరికొంత సమాచారము కొరకు జోష్ మెక్ డొవెల్స్ యొక్క *మోర్ ఎవిడన్స్ దట్ డిమాండ్స్ ఎ వెర్డిక్ట్* లేక హెచ్. సి. లెపోల్డ్ యొక్క *ఎక్స్ ప్రెషన్ ఆఫ్ జనసిస్*, వా. 1. చదువుము.

బి. ఆదికాండము 2:4-25 వచనాలు ఆదికాండము 1:1-2:3 వచనాల ప్రత్యేక సిద్ధాంత విస్తరణలు. ఇది సహజముగా ఉండే హీబ్రూ సాహిత్య రచనాపద్ధతి. సిద్ధాంతపరంగా రెండవ అధ్యాయము మూడవ అధ్యాయానికి వేదిక సమకూర్చింది.

సి. దేవుని యొక్క ఉద్దేశముతో ఆదికాండము 1:31 మన ప్రపంచము యొక్క ప్రారంభమును తెలిపింది, "మంచితనము"; 2:1-3 వచనాలు 1వ. అధ్యాయముతో కలిసి వెళ్ళాలి ఎందుకంటే 1:1-2:3 ఒక సాహిత్య భాగముగా ఉంది.

డి. సిద్ధాంతపరంగా 2:4-5 అధ్యాయము 1 కంటే 3వ. అధ్యాయమునకు ఎక్కువ సంబంధించి ఉంది. ఇది భూగోళానికంతా నాశనము తెచ్చిన హవ్వ శోధన, పాపము కొరకు సాహిత్య స్థితిని సమకూర్చింది (చూ. రోమా 5:12-21; 8:18-23).

## పదము మరియు వచనముల అధ్యయనము

### ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 2:4-9

**4దేవుడైన యెహోవా భూమిని ఆకాశమును చేసిన దినమందు భూమ్యాకాశములు సృజించబడినప్పుడు వాటి వాటి ఉత్పత్తిక్రమము ఇదే. 5అదివరకు పొలమందలియే పొదయు భూమిమీద నుండలేదు. పొలమందలి యే చెట్టును మొలవలేదు; ఏలయనగా దేవుడైన యెహోవా భూమిమీద వాన కురిపించలేదు, నేలను సేద్యపరచుటక 6అయితే ఆవిరి భూమినుండి లేచి నేల అంత టిని తడిపెను. 7దేవుడైన యెహోవా నేలమంటితో నరుని నిర్మించి వాని నాసికా రంధ్రములలో జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను. 8దేవుడైన యెహోవా తూర్పున ఏదెనులో ఒక తోటవేసి తాను నిర్మించిన నరుని దానిలో ఉంచెను. 9మరియు దేవుడైన యెహోవా చూపు నకు రమ్యమైనదియు ఆహారమునకు మంచిదియునైన ప్రతి వృక్షమును, ఆ తోటమధ్యను జీవవృక్షమును, మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షమును నేలనుండి మొలిపించెను.**

**2:4 "ఉత్పత్తిక్రమము ఇదే"** మాటకు మాటగా దీని అర్ధము "ఇవి వంశాలు" (బిడిబి 41 ప్లస్ 410). ఈ వాక్యము ఆదికాండమును సాహిత్య విభాగాలుగా విభజించుటకు గ్రంధకర్త యొక్క విధానము (చూ. 5:1; 6:9; 10:1; 11:10,27; 25:12,19; 36:1,8; 37:2, అది., తన గ్రంధాన్ని సంగ్రహించుటకు ఇది గ్రంధకర్త యొక్క విధానము). కొంతమంది పండితులు దీనిని ఒక పరిచయ భాగము వలె చూడగా, మరికొందరు దీనిని ముగింపు భాగముగా చూశారు (అది., ఆర్ కె హారిసన్ మరియు పి. జె వైజ్ మాన్). రెండింటికి సంబంధించినట్లు ఇది ఉంది. 1:1-2:3 విశ్వము యొక్క సృష్టితో వ్యవహరించే వీలుంది, 2:4-15 మానవాళిని సృష్టించడముపై గురి ఉంచింది, ఇదే 3 మరియు 4 వ. అధ్యాయాలకు సందర్భానుసారముగా సంబంధించి ఉంది.

▣ **"దినము"** హీబ్రూ పదము *యోమ్* (బిడిబి 398) సహజముగా 24 గంటన కాల సమయాన్ని సూచిస్తుంది. అలాగే ఇది ఒక దీర్ఘకాల సమయము కొరకు కూడా అలంకారముగా ఉపయోగించబడింది (చూ. 2:4; 5:2; రూతు 1:1; యెషయా 2:11,12,17; 4:2; కీర్త. 90:4). బహుశా 4వ.వచనము ఎ ఒక ఉపభాగ శీర్షికగా, 4బి తర్కణ యొక్క ప్రారంభముగా ఉండే వీలుంది. 1:5లోని ప్రత్యేక అంశము చూడుము.

▣ **"ప్రభువైన దేవుడు"** ఇది దేవుని ఉన్న రెండు సహజ పేర్లు యెహోవా ఎలోహీమ్ ను కలిసి చెప్పుచున్నది. ఇవి రెండు కలిపి ఉపయోగించడము ఇదే మొదటి సారి. చాలామంది ఆధునికి పండితులు ఈ రెండు దైవ పేర్లను ఉపయోగించిన దాన్ని బట్టి ఆ.కా. 1 మరియు 2 అధ్యాయాలను ఇద్దరు వ్రాసారని ఊహించారు. అయితే రబ్బీలు అవి దైవ లక్షణాలు (1) ఎలోహీమ్ భూగోళములోని సమస్త జీవులకు ఒక సృష్టికర్త, అనుగ్రహించువాడు, స్థిరపరచువాడుగా (చూ. కీర్త. 19:1-6) (2) యెహోవా ఒక రక్షకుడు, విమోచకుడు, ఒడంబడికను చేసే దైవము (చూ. కీర్త. 19:7-14). ఇది సిద్ధాంతపరంగా నిత్యనివాసి, ఒకే ఒక సజీవుడైన దేవుడ్ని తెలుపుతున్నది. యూదులు ఆయన పేరును వృధాగా ఉపయోగిస్తున్నామేమో అని అయన పరిశుద్ధ పేరును పలకడానికి భయపడ్డారు. కాబట్టి వారు వాక్యభాగాన్ని గట్టిగా చదివేటప్పుడు ఈ పేరుకు బదులు ఏదోన్ అనే వాడడము ప్రారంభించారు (భర్త, యజమాని, సొంతదారుడు, ప్రభువు). అందుకనే ఇంగ్లీషులో యెహోవా పేరు ప్రభువు అని తర్జుమా చేయబడింది.

**ప్రత్యేక అంశము: దైవానికి ఇవ్వబడిన పేర్లు**

ఎ. *ఎల్* (బిడిబి 42, కెబి 48)

1. దైవానికి జాతీయ పురాతన పదము యొక్క అసలు అర్ధము ఏంటో తెలియదు. అయితే చాలా మంది పండితులు ఇది "స్థిరంగా ఉన్న" లేక అకాడియన్ "శక్తిమంతమైన" అనే అర్ధానిచ్చే అకాడియన్ మూలము నుండి వచ్చిందని నమ్ముతారు (చూ. ఆ.కా. 17:1; సంఖ్యా. 23:19; ద్వితీ. 7:21; కీర్త. 50:1).
2. కనానీయుల దేవతాగణములో ఉన్నత దేవుని పేరు *ఏల్* (రాస్ శమ్రా పాఠ్యాలు)
3. బైబిల్లో ఏల్ అనే పదం ఇతర పదాలతో కలిపబడలేదు. ఈ కలయికలు దేవుని లక్షణాలను చెప్పుటకు విధానాలుగా మారాయి.
   ఎ. *ఏల్-ఇలియాన్* (ఉన్నతమైన దేవుడు, బిడిబి 42& 751 II), ఆ.కా. 14:18-22; ద్వితీ. 32:8; యెషయా 14:14
   బి. *ఏల్-రాయ్* ("చూస్తున్న దేవుడు" లేక తన్నుతాను బయలుపరచుకొనే దేవుడు," బిడిబి 42 & 909), ఆ.కా. 16:13
   సి. *ఏల్-షడాయ్* ("సర్వశక్తిగల దేవుడు" లేక "సర్వకనికరముగల దేవుడు" లేక "పర్వతాల దేవుడు" బిడిబి 42 & 994), ఆ.కా. 17:1; 35:11; 43:14; 49:25; నిర్గ. 6:3
   డి. *ఏల్-ఓలమ్* (నిత్యుడైన దేవుడు, బిడిబి 42 &761), ఆ.కా. 21:33. ఈ పదము వేదాంత పరంగా దేవుడు దావీదుకు చేసిన వాగ్దానముతో జతచేయబడింది, II సమూ. 7:13,16
   ఇ. *ఏల్-బరీతు* (ఒడంబడిక దేవుడు," బిడిబి 42 & 136), న్యాయా. 9:46
4. *ఏల్* క్రింది వాటితో సమము చేయబడినది
   ఎ. కీర్త. 85:8; యెషయా 42:5 లోని యెహోవా
   బి. ఆ.కా. 46:3; యోబు 5:8,లోని *ఎలోహీమ్*, "నేను ఏల్, నీ తండ్రియైన *ఎలోహీమ్* ని"
   సి. ఆ.కా. 49:25 లోని *షడ్డాయి*
   డి. నిర్గ. 34:14; ద్వితీ. 4:24; 5:9; 6:15 లోని "అసూయ"
   ఇ. ద్వితీ. 4:31; నెహెమ్యా 9:31 లోని "కనికరము"
   ఎఫ్. ద్వితీ. 7:21; 10:17; నెహెమ్యా 1:5; 9:32; దానియేలు 9:4 లోని "భయంకరుడైన మహాదేవుడు"
   జి. I సమూ. 2:3 లోని "జ్ఞానము"
   హెచ్. II సమూ. 22:48 లోని "నాకు బలమైన కోట"
   ఐ. II సమూ. 22:48లోని "నా నిమిత్తము పగ తీర్చు దేవుడు"
   జె. యెషయా 5:16 లోని "పరిశుద్ధుడు"

కె. యెషయా 10:21 లోని "బలము"

ఎల్. యెషయా 12:2 లోని "నా రక్షణ"

ఎమ్. యిర్మీయా 32:18 లోని "గొప్ప మరియు అధిక బలము"

ఎన్. యిర్మీయా 51:56 లోని "ప్రతీకారము"

5. పైన చెప్పబడినవన్నీ పా.ని. పేర్ల కలయికలోని దేవుడు యెహోషువా 22:22లో కనుగొనగలము (*ఎల్, ఎలోహిమ్, యెహోవా* మళ్ళీ చెప్పబడిన)

బి. *ఎలియోన్* (బిడిబి 751, కెబి 832)

1. దీని మూలార్థము "గొప్ప," "ఘనమైన" లేక "ఎత్తబడిన" (చూ. ఆ.కా. 40:17; I రాజులు 9:8; II రాజులు 18:17; నెహెమ్యా 3:25; యిర్మీయా 20:2; 36:10; కీర్త. 18:13).

2. ఇది అనేక ఇతర దేవుళ్ళ పేర్లకు సమాంతరముగా వాడబడినది.

ఎ. *ఎలోహిమ్* – కీర్త. 47:1-2; 73:11; 107:11

బి. *యెహోవా* – ఆ.కా. 14:22; II సమూ. 22:14

సి. *ఎల్-షాద్దై* – కీర్త. 91:1,9

డి. *ఎల్* – సంఖ్యా. 24:16

ఇ. *ఎలాహ్* – తరచుగా దానియేలు 2-6 మరియు ఎజ్రా 4:7లో వాడబడినది, దానియేలు 3:26; 4:2; 5:18,21 లో *ఇలియర్* తో కలపబడినది (అరామియలో "ఉన్నత దేవుడు")

3. ఇశ్రాయేలీయులు కాని వారు తరుచుగా దీనిని వాడేవారు.

ఎ. మెల్కీసెదెకు, ఆ.కా. 14:18-22

బి. బాలాము, సంఖ్యా 24:16

సి. మోషే, ద్వితీ. 32:8లో దేశాలతో మాట్లాడుచుండిన

డి. క్రొ.ని.లోని లూకా సువార్త, అన్యుల కొరకు వ్రాయబడింది, గ్రీకుకు సమానమైన హుప్సిస్టోస్ ను వాడింది (చూ. 1:32,35,76; 6:35; 8:28; అ.కా. 7:48; 16:17)

సి. *ఎలోహిమ్* (బహువచనము), *ఎలోహ్* (ఏక వచనము), ప్రదమముగా పద్యాలలో వాడబడింది (బిడిబి 43, కెబి 52)

1. ఈ పదము పాత నిబంధన కాని గ్రంధాలలో కనుగొనగలము

2. ఈ పదము ఇశ్రాయేలీయుల దేవుడు లేక జాతుల యొక్క దేవుళ్ళు (చూ. నిర్గ. 3:6; 20:3). అబ్రహాము కుటుంబము అనేక దేవతలను కొలిచేవారు (చూ. యెహోషువా 24:2).

3. ఇది ఇశ్రాయేలీ న్యాయాధిపతులను కూడా సూచించగలదు (చూ. నిర్గ. 21:6; కీర్త. 82:6).

4. ద్వితీ. 32:8(ఎల్ ఎక్స్ ఎక్స్); కీర్త. 8:5; యోబు 1:6; 38:7లో ఉన్నట్లు *ఎలోహిమ్* అనే పదము వేరే ఆత్మ జీవులకు (దూతలు, దెయ్యాలు)కూడా ఉపయోగించారు.

5. బైబిలులో ఇది దైవానికి ఇవ్వబడిన మొదటి ప్రశస్తి/పేరు (ఆ.కా. 1:1). ఆ.కా. 2:4 వరకు ఇది ప్రత్యేకముగా వాడబడినది. అక్కడ ఇది యెహ్వేతో కలిపి వాడబడినది. ఇది ప్రాధమికంగా (మతపరంగా) దేవునిని ఒక సృష్టికర్తగా, నిర్వాహకునిగా, గ్రహము మీద ఉన్న అన్ని ప్రాణులకు అనుగ్రహించువానిగా సూచిస్తున్నది (చూ. కీర్త. 104).

ఇది *ఎల్* కు సమాంతర పదము (చూ. ద్వితీ. 32:15-19). కీర్తనలు 14లో ఉన్న యెహ్వేకు కూడా సమానము (*ఎలోహిమ్*, 1,2,5: యెహ్వే, 2,6 వచనాలు; *అదోన్* 4 వ. కూడా).

6. ఇది బహువచనముగా ఉంది ఇతర దేవతలకు వాడబడినప్పటికి, ఈ పదము ఇశ్రాయేలీ దేవునికి సంతరించబడింది, అయితే

సహజముగా ఇది ఏకవచన క్రియగా ఉంది ఏకదేవత్వానికి ఉపయోగానికి నిర్ధేశింపబడింది.

7. ఇశ్రాయేలీ ఏకదేవత్వ మామూలు పేరు బహువచనములో ఉండటము వింతగా ఉంది! మరీ ఖచ్చితమని చెప్పలేక పోయినా, ఇక్కడ కొన్ని సిద్ధాంతాలు ఇవ్వబడినవి:
   - ఎ. హీబ్రూలో విశేషించి చెప్పడానికి మామూలుగా ఎన్నో బహువచనాలున్నాయి. దీనికి స్పష్టమైన సంబంధము కలిగి ఉన్న హీబ్రూ వ్యాకరణ పదము "బహువచన న్యాయాధిపతి". ఇక్కడ విషయాన్ని హెచ్చించి చెప్పడానికి బహువచనము వాడబడింది.
   - బి. దేవుడు పరలోకములో ఎవరితో అయితే కలసి ఉంటాడో, ఎవరైతే ఆయనకు లోబడి ఉంటారో ఆ దూతగణాలకు కూడా సూచించగలదు (చూ. 1 రాజులు 22:19-23; యోబు 1:6; కీర్త. 82:1; 89:5,7).
   - సి. ఇది ఇంకా క్రొ.ని. బయలు పరచిన మూడు వ్యక్తులలోని ఒక దేవుడును కూడా ప్రతిబింబిస్తున్నది. ఆ.కా. 1:1లో దేవుడు సృష్టించాడు; ఆ.కా. 1:2 ఆత్మ అల్లాడుచుండినది, క్రొ.ని. నుండి యేసు దేవుడు, సృష్టి క్రియలో దేవుని ప్రతినిధి (చూ. యోహాను 1:3,10; రోమా 11:36; 1 కొరింథీ. 8:6; కొలస్సీ. 1:15; హీబ్రూ. 1:2, 2:10).

డి. యెహ్వా (బిడిబి 217, కెబి 394)

1. దేవుడిని ఒడంబడిక చేసే దైవత్వముగా ప్రతిబింబించే పేరు ఇది; దేవుడు ఒక రక్షకునిగా, విమోచకుడుగా! మానవులు ఒడంబడికలను పగులకొట్టుతారు, అయితే దేవుడు తన మాటకు, వాగ్ధానాలకు, ఒడంబడికలకు కట్టుబడి ఉంటాడు (చూ. కీర్తనలు 103).

   ఈ పేరు మొదట ఆ.కా. 2:4లో *ఎలోహీమ్* తో కలిపి ప్రస్తావించబడింది ఆదికాండము 1-2లో సృజించిన వాటికి సంబంధించి రెండు సంఘటనలు లేవు, అయితే రెండు ఉద్ఘాటనలు ఉన్నాయి: (1) దేవుడు ఈ విశ్వానికి సృష్టికర్తగా (భౌతికమైన) (2) మానవుని సృష్టికి దేవుడు ఒక ప్రతేక సృష్టికర్త. ఆదికాండము 2:4-3;24 మానవాళి ఔనత్య స్థానము, ఉద్దేశాన్ని ప్రత్యేకంగా బయలు పరచడానికి ప్రారంభించింది. అలాగే దానితో సంబంధించి ఉన్న పాపము సమస్య, తిరుగుబాటులను కూడా బయలుపరచింది.

2. ఆ.కా. 4:26లో "అప్పుడు యెహోవా నామమున ప్రార్ధన చేయుట ఆరంభమైనది" (యెహ్వా) అని ఉంది. ఏదిఎట్లైనా, నిర్గ. 6:3 తొలి ఒడంబడిక ప్రజలకు దేవుడు *ఎల్-షాడై* లాగ మాత్రమే తెలుసు. యెహ్వా అనే పేరు నిర్గ. 3:13-16, ప్రత్యేకించి 14వ. ఒక్క సారి మాత్రమే తెలియపరచబడింది. ఏదిఎట్లున్న, మోషే తరచూ తన రచనలలో పదాలను ప్రఖ్యాత భాషా చతురతలను బట్టి వివరించాడు కాని శబ్దలక్షణాలను బట్టి కాదు (చూ. ఆ.కా. 17:5; 27:36; 29:13-35). పేరు అర్ధాన్ని బట్టి అనేక సిద్ధాంతాలు వచ్చాయి (ఐడిబి, 2 వా. 409-11 పేజీలు నుండి తీసికొనబడినది).
   - ఎ. అరాబిక మూలములో, "మనఃపూర్వక ప్రేమ చూపడానికి"
   - బి. అరాబిక మూలములో "దెబ్బకొట్టడానికి" (యెహ్వా ఒక తుఫాను దేవుడు వలె)
   - సి. యుగార్టీ (కనానీయులు) మూలములో "మాట్లాడుటకు"
   - డి. ఒక ఫోనిషియన్ శిలాఫలకాలను అనుసరించి, ఒక కాజేటివ్ పార్టిసిపుల్ అర్ధము "ఎవరైతే స్థిరపరుచతాడో" లేక "ఎవరైతే నిర్మించుతాడో"
   - ఇ. హీబ్రూ క్వాల్ రూపకము నుండి "ఎవరైతే" లేక "ఎవరైతే ఉన్నాడో" (భౌష్యత్తు అర్ధములో "ఎవరైతే ఉండబోతాడో")
   - ఎఫ్. హీబ్రూ *హిఫ్ హిల్* రూపకములో "ఎవరైతే ఉన్న వాటికి కారణమైనాడో"
   - జి. హీబ్రూ మూలకములో "బ్రతకడానికి" (ఉదా: ఆ.కా. 3:21), అర్ధము "ఎప్పటికి నివసించే, నివసించే ఒకేఒకడు"
   - హెచ్. నిర్గ. 3:13-16 ఉన్న ఇంఫెర్ఫెక్టు రూపకము ఫెర్ఫెక్ట్ విధానములో వాడబడిన సందర్భములో, "నేనెవరిగా ఉండినానో, వానిలాగే కొనసాగుతాను" లేక "నాకు ఏమి ఉందో అలాగే ఎప్పటికి ఉండిపోతాను" (చూ. జె వాష్ వాట్స్, *ఎ సర్వే ఆఫ్*

*సిన్టాక్స్ ఇన్ ది ఓల్డ్ టెస్టమెంట్,* పే. 67). యెహోవ పూర్తి పేరు తరచూ సంక్షేపముగా లేక అసలు రూపకములో తెలియపరచబడింది.

(1) *యాహ్* (ఉదా. హల్లేలు-యాహ్, బిడిబ 219, చూ. నిర్గ. 15:2; 17:16; కీర్త. 89:8; 104:35)

(2) *యాహు* ("యాహ్" పేరులో చివర పలికేది ఉదా. యెషయా)

(3) *యో* ("జో" పేరులో మొదట పలికేది, ఉదా. యెహోషువా లేక యావేలు)

3. యూదాతత్వ చివరిరోజులలో ఈ ఒడంబడిక పేరు చాలా పరిశుద్ధముగా (టెట్రాగ్రమేషన్) మారింది. ఎంత పరిశుద్ధముగా మారిందంటే నిర్గ. 20:7; ద్వితీ. 5:11; 6:13 లో ఇవ్వబడిన ఆజ్ఞను మీరతామేమో అని యూదులు ఈ పేరును పలకడానికైనా భయపడేవారు. అందుకని ఈ హీబ్రూ పదాన్నికి ప్రత్యామ్నాయముగా "యజమాని", "మాస్టర్", "భర్త", "ప్రభువు" – *యడాన్* లేక *యడానీ* (నా ప్రభువా) అని మార్చుకొన్నారు. పా.ని. చదివేటప్పుడు వారి పాఠ్యభాగములో ఎప్పుడైనా యెహోవ పదము పలకవలసి వస్తే, దానికి బదులు "ప్రభువు" అని పలికేవారు. అందుకనే ఇంగ్లీషు తర్జుమాలలో యెహోవ పదాన్ని ప్రభువుగా తర్జుమా చేశారు.

4. *ఏల్* లాగా, ఒడంబడిక దేవుడైన యెహోవకు తరచూ మరికొన్న ప్రత్యేక లక్షణాలు జతచేయబడ్డాయి. ఎన్నో కలపబడి ఉన్నా, ఇక్కడ కొన్ని ఇవ్వబడ్డాయి.

ఎ. *యెహోవ – ఈరే* (యెహోవ అనుగ్రహిస్తాడు, బిడిబి 217 & 906), ఆ.కా. 22:14

బి. *యెహోవ – రఫేఖా* (యెహోవ నిన్ను స్వస్థపరచేవాడు, బిడిబి 217 & 950, క్వాల్ పార్టిసిపుల్), నిర్గ. 15:26

సి. *యెహోవ – నిసి* (యెహోవ నా ధ్వజము, బిడిబి 217 & 651), నిర్గ. 17:15

డి. *యెహోవ – మోఖదిష్కెమ్* (యెహోవ ఎవరైతే పాప విమోచకుడో, బిడిబి 217 & 872, *పియెల్ పార్టిసిపుల్),* నిర్గ. 31:13

ఇ. *యెహోవ – షాలోము* (యెహోవ సమాధానముగా ఉన్నాడు, బిడిబి 217 & 1022), న్యాయా. 6:24

ఎఫ్. *యెహోవ – సబ్బాయెత్* (యెహోవ అధిధి, బిడిబి 217 & 878), 1 సమూ. 1:3,11; 4:4; 15:2; తరచూ ప్రవక్తలలో

జి. *యెహోవ – రోల్* (యెహోవ నా కాపరి, బిడిబి 217 & 944, క్వాల్ పార్టిసిపుల్), కీర్త. 23:1

హెచ్. *యెహోవ – సిద్కేను* (యెహోవ మన నీతి, బిడిబి 217 & 841), యిర్మీయా 23:6

ఐ. *యెహోవ – షమ్మాయి* (యెహోవ అక్కడ ఉన్నాడు, బిడిబి 217 & 1027), యెహెజ్కేలు 48:35

▣ **"భూమి ఆకాశములు"** ఈ పదాల క్రమము 1వ. వచన క్రమానికి తల్లక్రిందులుగా ఉన్నాయి. ఇలా ఎందుకు ఉన్నామో మనకు తెలియదు.

**2:5 "పొలమందలియే పొదయు"** ఇది వ్యవసాయము, గృహోపకర మొక్కలను సూచించున్నది.

**2:6 "ఆవిరి"** ఇది (బిడిబి 15: కెబి 11) (1) వరద లేక (2) భూగర్భనీటి ప్రవాహాన్ని సూచించే అక్కాడియన్ పదము. ముంపు వలన ఏర్పడిన నీళ్ళు అనే అర్థానికి అవకాశము కలదు ("పైకి ఉబికే", బిడిబి 748, కెబి 828, క్వాల్ ఇంపెర్ఫెక్టు). దీని అరాబియ సమానార్థము పొగమంచు, "మంచు" అనే తర్జుమా పదానికి ఇది మూల పదము. మనము దీనిని దట్టమైన మంచు అని అంటాము.

ఇది మళ్ళీ ఏదేను తోటలోని పరిస్థితులను ప్రతిబింబిస్తున్నది. భూగోళశాస్త్రము ప్రత్యేక సృష్టి అయిన ఆదాము హవ్వలకంటె ముందు భూమి ఉపరితలము మీద ఉండినట్లు వారి పరిశోధన ఫలితాలనే నిర్ధారించుచున్నారు.

**2:7 "నిర్మించి"** దీనికి అసలు అర్థము "బంకమట్టిని మలచడము" (బిడిబి 427, కెబి 428, క్వాల్ ఇంపర్ఫెక్టు, చూ. యిర్మీయా 18:6). మానవాళికి సంబంధించునట్లుగా దేవుని సృష్టి కార్యమును గురించి వివరించడానికి వాడిన మూడవ పదము ఇది ("చేయుట", 1:26 (బిడిబి 793, కెబి 889); "సృష్టించెను" 1:27 (బిడిబి 135, కెబి 153) "నిర్మించి," 2:7). దేవుని సృష్టి కార్యములో యేసు దేవుని ప్రతినిధిగా ఉండినాడు అని క్రొ.ని. బయలుపరచుతున్నది (చూ. యోహాను 1:3; 1 కొరింథీ. 8:6; కొలసీ 1:16; హెబ్రూ. 1:2).

▣ "నేలమంటితో నరుని" నరుడు ఆదాము అనే హెబ్రూ పదము (బిడిబి 9). దీనికి (1) "ఎరుపు" అనే ద్వదార్థపదము (చూ. నిర్గ. 25:5; 28:17; సంఖ్యా 19:2; యెషయా 63:2; జకర్యా 1:8) లేక (2) "నేల" (*అదామ*, చూ. 6వ. వచనము), బహుశా ఇది "ఎర్రమట్టి"ని సూచించే అవకాశము ఉంది. ఇది మానవాళి యొక్క దీనత, అస్థిరతను ప్రతిబింబిస్తున్నది. మానవని యొక్క హెచ్చించిన స్థితికి (దేవుని పోలిక, స్వరూపము) మరియు దీన అస్థిర పరిస్థితుల మధ్య ఒత్తిడి నెలకొని ఉంది! 19వ. వచనములో జంతువులు కూడా ఇలాగే నిర్మించబడ్డాయి. మానవుని పుట్టుక మంటి నుండి వచ్చిందని కూడా ఇది సూచించే అవకాశము ఉంది (చూ. ఆ.కా. 3:19; కీర్త. 103; ప్రసంగి 12:7). ఇది మానవుడు మంటిపాత్రగా, దేవుడు కుమ్మరిగా తెలియజెప్పుతున్నది (చూ. యెషయా 29:16; 45:9; 64:8; యిర్మీయా 18:6; రోమా 9:20-23).

▣ "జీవవాయువును ఊదగా. . .జీవాత్మ" "ఊపిరి ఊదగా" అనే క్రియ (బిడిబి 655, కెబి 708) ఒక క్వాల్ ఇంపెర్ఫెక్టు. "ఊపిరి" అనే నామవాచకము (బిడిబి 675) మానవులను సృష్టించడములో దేవుడు ఒక ప్రత్యేక శ్రద్ధతీసికొన్నట్లు ఇది చూపుతున్నది. అయినా భూగోళము మీద జంతువుల లాగానే మానవులు కూడా భౌతిక క్రియలు కలిగి ఉన్నారు (అది., శ్వాసించడము, తినడము, బయలు వెళ్ళడము, సంతోనోత్పత్తి). మానవులు అద్వితీయంగా దేవునికి సంబంధింపగలరు, అయినా విచారకరముగా మనము ఈ గోళానికే పరిమితమై ఉన్నాము. మన స్వభావములో రెండు అంశాలు ఉంటాయి (ఆత్మ మరియు శరీరము).

▣ **"నరుడు జీవాత్మ ఆయెను"** మానవులు ఒక నెఫ్లెష్ అయ్యాడు (బిడిబి 659, కెబి 711-713) అలాగే పశువులు కూడా అయ్యాయి (చూ. 1:24; 2:19). మానవులకు ఉన్న అద్వితీయత దేవుడు స్వయంగా నిర్మింపబడడము, జీవాత్మను ఊదడము. మానవులకు ఆత్మ కలిగి లేదు, వారే ఆత్మలు. మనము శరీరము మరియు ఆత్మల ఐక్యము. ఒక్క మరణము మరియు పునరుత్థానముల మధ్య కాలములో తప్ప మనకు శారీరక వ్యక్తీకరణ ఉంటుంది (చూ. 1 థెస్స. 4:13-15).

ఆదాము ఒక ఆదిమ పురుషుడా లేక ఒక ఆధునిక పురుషుడా? ఇతర పురాతన జీవులతో మానవుడు ఎలా సంబంధించి ఉన్నాడు? రాతియుగ మానవులు 200,000 సంవత్సరాలకు పూర్వము కార్మెల్ పర్వత ప్రాంతములో పనిపించారు. ఆదాము ఎప్పుడు సృష్టించబడ్డాడు? ఆయన అభివృద్ధిలో చివరివాడా లేక ప్రత్యేక సృష్టిలో మొదటి వాడా?

**2:8 "తోట"** ఈ పదము (బిడిబి 171) ఒక ఆవృత పార్కు అనే భావముతో ఉపయోగించబడింది. సప్త్యూజింట్ దీనిని ఒక పర్షియా పదము "పారడైజ్" గా తర్జుమా చేసింది.

▣ **"ఏదేనులో"** హెబ్రూ భాషలో *ఏదేను* అనగా "ఆనందము" లేక "సంతోష భూమి" అని అర్థము (బిడిబి 727 III, కెబి 792 II). తోట "ఏదేను" అని పిలువబడలేదు, ఏదేనులో ఇది ఉంది, గమనించండి. ఇది ఒక భౌగోళిక ప్రాంతము, ఒక స్థలము పేరు అనేది స్పష్టము. సమేరియా పదానికి సంబంధించి ఇది "సారవంతమైన మైదానము" అర్థాన్ని కలిగి ఉంది. 8, 10-14 వచనాలలోని వివరణలు ఇది ఒక అనుకూలమైన ప్రదేశముగా ఉన్నట్లు విశదీకరిస్తుందికానీ, ఇది ఉండిన భౌగోళిక ప్రాంతము మనకు తెలియదు. చాలా మంది వ్యాఖ్యానకులు ఈ స్థలము (1) టిగ్రీస్ మరియు యూఫ్రటీస్ నదుల కలయికలో ఉండినది అని లేక (2) ఈ రెండు నదులు ప్రారంభ ప్రాంతములో ఉండినట్లు అభిప్రాయబడ్డారు.

ఏది ఏమైనా, ఈ నదుల పేర్లన్నీ ఆధునిక భూగోళ శాస్త్రముకు సరిపోలేదు. వరదల వలన ఈ భూమి ఎన్ని మార్పులకు గురైందో చెప్పడము కష్టము. మెసొపొటేమియా మరియు బైబిలు పరమైన వృత్తాంతాలు ఈ తోటను తార్కికంగా మెసొపొటేమియా ఉంచుతుంది అయితే ఇది కేవలము ఊహాకల్పనే. ఫేజల్ రానా మరియు హగ్ రాస్ యొక్క *ఆదాము ఎవరు?* పే. 46. చూడుము.

**2:9 "జీవవృక్షమును, మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షమును"** ఈ చివరి ప్రకరణము బహుశా ఒక కుండలీకరణము (చూ. ఎన్ ఇ టి బైబిలు, 7 పే). 3:3 ఒకే ఒక వృక్షము ఉన్నట్లుంది, అయితే 3:22 ప్రకారము రెండు వృక్షాలున్నట్లున్నాయి. పురాతన తూర్పు ప్రాంత సాహిత్యములో ఈ మంచి చెడ్డల జ్ఞానమిచ్చు వృక్షమునకు సరిసమానమైనది లేదు. ఈ వృక్షము ఒక మాయాజాలము కాదు, అయితే ఇది మానవులు వారి సృష్టికర్త నుండి సర్వస్వతంత్రులుగా లేక తనకు సమానమైన జ్ఞానాన్ని, వివేకాన్ని వాగ్ధానమిచ్చినట్లుగా లేక దేవునితో పోటీలాగా ప్రతిపాదన చేస్తున్నది. ఇది పాపము యొక్క మూలకము. ఇంకా ఇది ఆదాముపై హవ్వ పెత్తనము చెల్లించినట్లు కూడా ప్రతిపాదన చేస్తున్నది. ఇది సృష్టించబడిన పరస్పర అంగీకారన్ని రద్దుచేస్తున్నది.

**ఎన్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 2:10-14**

**[10]మరియు ఆ తోటను తడుపుటకు ఏదెనులోనుండి ఒక నది బయలు దేరి అక్కడనుండి చీలిపోయి నాలుగు శాఖలాయెను. [11]మొదటిదాని పేరు పీషోను; అది హవీలా దేశమంతటి చుట్టు పారుచున్నది; అక్కడ బంగారమున్నది. [12]ఆ దేశపు బంగారము శ్రేష్ఠమైనది; అక్కడ బోళమును గోమేధికము లును దొరుకును. [13]రెండవ నది పేరు గీహోను; అది కూషు దేశమంతటి చుట్టు పారుచున్నది. [14]మూడవ నది పేరు హిద్దెకెలు; అది అష్షూరు తూర్పు వైపున పారుచున్నది. నాలుగవ నది యూఫ్రటీసు.**

**2:10 "నదులు"** ఇవి "ఉపనదులు" (బిడిబి 625).

**2:11 "పీషోను"** నిజానికి ఇది ఒక "జలధార" (బిడిబి 810). ఇది ప్రాశ్చాత్య మెసొపొటేమియాలో "పిషాను" అని పిలువబడిన పురాతన జలమార్గము లేక కాలువను సూచించుచున్నది.

▣ **"చుట్టు పారుచున్నది"** నిజానికి దీని అర్థము "ద్వారా వీచడము" (బిడిబి 685, కెబి 738; క్వాల్ యాక్టివ్ పార్టిసిఫుల్).

▣ **"హవిలా"** నిజానికి దీని అర్థము "ఇసుక నేల" (బిడిబి 296). ఇది ఐగుప్తులో ఉండినది కాదు కానీ 10:7 వచనములోని కష్ కు జతచేచబడింది. ఈ పదము మళ్ళీ 10:29లో అరేబియా లోని ఇసుక నేల కొరకు ఉపయోగించబడింది.

**2:12 "గోమేధికము"** ఇది బహుశా ఒక వృక్షము యొక్క సుగంధ బంక కావచ్చు (బిడిబి 95). ఈ పదము మరియు తదుపరి వచ్చిన పదాలకు అర్థము తెలియదు. ఇది "ముత్యాలు"గా తర్జుమా చేసిఉండవలసింది అని కొందరు అభిప్రాయపడ్డారు (చూ. హెలన్ స్పర్రెల్ మరియు జేమ్సు మోఫట్ యొక్క తర్జుమా).

▣ **"బోళము"** వజ్రాలకు ఇవ్వబడిన పురాతన పేర్లన్నీ చాలా అస్పష్టము (బిడిబి 995). ఈ రాయి ప్రధాన యాజకుని వక్షస్త్రాణములోని పండ్రెడు రాళ్ళలో ఒకటి (చూ. నిర్గ. 28:9,20). ఏదోను వజ్రాలు యెహెజ్కేలు 28:13లో అలంకార ప్రాయముగా ఉపయోగించబడ్డాయి.

**2:13 ''గీహోను''** నిజానికి దీని అర్థము "నీటి బుడగ" (బిడిబి 161). ఇది ప్రాశ్చాత్య మెసొపొటేమియాలో "గహన" అని పిలువబడిన పురాతన జలమార్గము లేక కాలువను సూచించుచున్నది.

▣ **''కూషు''** పా.ని. లో ఈ పదము మూడు విధాలుగా ఉపయోగించబడింది: (1) ఇక్కడ మరియు 10:6 సగంలో టిగ్రీస్ లోయ తూర్పు ప్రాంతములోని కాసిటెస్ ను సూచించింది; (2) హబకక్కు 3:8; 2 దిన. 14:9సగం; 21:16 లో ఉత్తర అరేబియాను సూచించడానికి; (3) సహజముగా ఉత్తర ఆఫ్రికా లోని ఇతియోపియా లేక నబియాను సూచించడానికి ఉపయోగింపబడింది (బిడిబి 468).

**2:14 ''టిగ్రీస్''** నిజానికి ఇది "**హిద్దెకెలు'' (బిడిబి 293).**

▣

**ఎస్ ఎ ఎస్ బి, ఎస్ కె జె వి,**
**ఎస్ ఆర్ ఎస్ వి, టి ఇ వి ''అసీరియ''**
**ఎస్ జె బి ''అషూర్''**
**జె పి ఎస్ ఒ ఎ, ఎస్ ఐ వి ''అష్షూర్''**

ఈ పదము (బిడిబి 78) (1) ఒక ప్రజల గుంపు (ఉదా. సంఖ్యా. 24:22,24; హోషేయా 12:2; 14:4) లేక (2) ఒక భూప్రాంతము (చూ. ఆ.కా. 2:14; 10:11; హోషేయా 5:13; 7:11; 8:9; 9:3; 10:6) లను సూచించగలదు. ఈ సందర్భానికి #2 బాగా సరిపోతుంది.

▣ **''యూఫ్రటీసు''** నిజానికి దీని అర్థము "పెరెత్". ఇది తరచుగా "నది" అని పిలువబడింది (చూ. ఆ.కా. 15:18; 1 రాజులు 4:21,24).

## ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 2:15-17

**15మరియు దేవుడైన యెహోవా నరుని తీసికొని ఏదెను తోటను సేద్యపరచుటకును దాని కాచుటకును దానిలో ఉంచెను. 16మరియు దేవుడైన యెహోవా ఈ తోటలోనున్న ప్రతి వృక్ష ఫలములను నీవు నిరభ్యంతరముగా తినవచ్చును; 17అయితే మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలములను తినకూడదు; నీవు వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవని నరుని కాజ్ఞాపించెను.**

**2:15 ''సేద్యపరచుటకును దాని కాచుటకును''** పని చేయడము మానవులకు ఇవ్వబడిన భారము, ఇది వార పతనానికి ముందే ఇవ్వబడింది, పాపము చేయడాన్ని బట్టి వచ్చింది కాదు. "సేద్యము" అనే పదానికి "పరిచర్యచేయుట" అని అర్థము (బిడిబి 712, కెబి 773, క్వాల్ ఇన్ఫినేటివ్ కన్స్ట్రక్ట్), "కాచుకొనుట" అంటే "కాపాడుట" అని అర్థము (బిడిబి 1036, కెవి 1581, ఇంకొక క్వాల్ ఇన్ఫినేటివ్ కన్స్ట్రక్ట్). ఇది మానవ అధికారములోని బాధ్యత. మనము ఈ భూగోళము లోని సాధనాలకు కార్యనిర్వాహకులము, దోచుకొనేవారము కాము.

సమేరియ మరియు బబులోనియ ఇతిహాసాలలో ఎప్పుడూ మానవుడు దేవుళ్ళకు సేవచేయడానికి సృష్టింపబడ్డాడని ఉంది అయితే బైబిలులో ఆదాము హవ్వ దేవుని పోలికలో సృష్టింపబడి, సృష్టిపైన అధికారము ఇవ్వబడ్డారు. ఈ పని ఒక్కటి మాత్రమే వాళ్ళకు ఇవ్వబడింది, దీని వలన దేవుని అవసరాలు తీరేది ఏమి లేదు!

**2:16 ''ఈ తోటలోనున్న ప్రతి వృక్ష ఫలములను నీవు నిరభ్యంతరముగా తినవచ్చును'' ఒక** క్వాల్ ఇన్ఫినేటివ్ మూల వాక్యముతో కలిసిన క్వాల్ ఇన్ఫినేటివ్ ఆబ్జల్యూట్ కంబైన్డ్ ఇది (బిడిబి 37, కెబి 40), విశేషించి చెప్పడానికి ఉపయోగింపబడింది. దేవుని ఆజ్ఞ బరువైనది కాదు.

దేవుడు తన అత్యున్నత సృష్టి యొక్క నిజాయితిని, విధేయతను పరీక్షించాడు (చూ. ఆ.కా. 22:1; నిర్గ. 15:22-25; 16:4; 20:20; ద్వితీ. 8:2,16; 13:3; న్యాయా. 2:22; 2 దిన. 32:31).

**2:17 ''మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షము''** ఇది మాయాజాల వృక్షము కాదు. ఈ వృక్షఫలాలలో మానవ మెదడును ఉద్దీపనపరచే రహస్య భౌతిక ధాతువులు ఏమీ లేవు. ఇది విధేయతకు, నమ్మకానికి పెట్టిన పరీక్ష.

ఈ వృక్షమునకు బలాలు, బలహీనతలను అపాదించబడిన విషయము గమనించండి. మానవాళి ఈ భూగోళ భౌతిక ఆధారాలను నుండి ఏమి ఉత్పత్తి చేయగలడని నాకు ఆశ్చరము కలిగిస్తున్నది. మంచి లేక చెడు రెండింటి సామర్ధ్యాలతో సృష్టించబడిన అద్భుత సృష్టి మానవుడు. జ్ఞానము బాధ్యతను తీసికొస్తుంది.

▣ **''చెడు''** ఇది "పగులకొట్టడము" లేక "నాశనము" అర్ధాన్నిచ్చే *రా* అనే హీబ్రూ పదము (బిడిబి 948). ఇది క్రియను మరియు దాని ప్రతిఫలాన్ని కలుపుతున్నది (చూ. రాబర్టు బి. గిర్డిల్ స్టోన్ యొక్క *సినోనిమస్ ఆఫ్ ది ఓల్డ్ టెస్టమెంట్*, 80.పే.)

▣ **''దినము''** హవ్వ, ఆదాము వారు తినిన తరువాత కూడా జీవిస్తూనే ఉన్నారు, ఇక్కడ ఉపయోగించిన "దినము" కాలాన్ని సూచిస్తున్నది కాని, 24 గంటలను కాదు (బిడిబి 398).

▣

| | |
|---|---|
| **ఎస్ ఎ ఎస్ బి** | **''మీరు ఖచ్చితంగా చనిపోతారు''** |
| **ఎస్ కె జె వి** | **''మీరు ఖచ్చితంగా చనిపోయెదరు''** |
| **ఎస్ ఆర్ ఎస్ వి** | **''మీరు చనిపోతారు''** |
| **టి ఇ వి** | **''ఆరోజే మీరు చనిపోతారు''** |
| **ఎస్ జె బి** | **''మీరు మరణింప బద్ధులు''** |

ఇది ఒక ఇన్ఫినేట్ ఆబ్సల్యూట్ మరియు ఒక కాగ్నేట్ అక్యుసేటివ్, "చనిపోవడానికి చస్తూ" (బిడిబి 559, కెబి 562), ప్రాముఖ్యాన్ని చెప్పడానికి హీబ్రూ వ్యాకరణాత్మక విధానము. ఇది 16వ. వచనము లాంటిదే. ఈ పదనిర్మాణము అనే భాషాంతరాలకు వీలుకలిగిస్తుంది (చూ. *ట్వెంటి-సిక్స్ ట్రాన్స్లేషన్స్ ఆఫ్ ది ఓల్డ టెస్టమెంట్*). ఇక్కడ మరణము ఆత్మ మరణాన్ని సూచిస్తున్నది (చూ. ఎఫెసీ. 2:1), ఇది భౌతిక మరణానికి దారి తీస్తుంది (చూ. ఆది. 5). బైబిలులో మరణానాకి మూడు దశలు వివరించబడ్డాయి: (1) ఆత్మ సంబంధమైన మరణము (చూ. 2:17; 3:1-7; యెషయా 59:2; రోమా 5:12-21; 7:10-11; ఎఫెసీ. 2:1,5; కొలస్సీ. 2:13ఎ; యాకోబు 1:15); (2) భౌతిక మరణము (చూ. ఆ.కా. 5); (3) నిత్య మరణము, "రెండవ మరణము" అని పిలువబడింది (చూ. ప్రకటన 2:11; 20:6,14; 21:8). నిజానికి చెప్పాలంటే ఇక్కడ ఇది పై మూడింటిని సూచిస్తున్నది.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 2:18-25**

**18మరియు దేవుడైన యెహోవా నరుడు ఒంటరిగా నుండుట మంచిది కాదు; వానికి సాటియైన సహాయమును వానికొరకు చేయుదుననుకొనెను. 19దేవుడైన యెహోవా ప్రతి భూజంతువును ప్రతి ఆకాశపక్షిని నేలనుండి నిర్మించి, ఆదాము వాటికి ఏ పేరు పెట్టునో చూచుటకు అతని యొద్దకు వాటిని రప్పించెను. జీవముగల ప్రతిదానికి ఆదాము ఏ పేరు పెట్టెనో ఆ పేరు దానికి కలిగెను. 20అప్పుడు ఆదాము సమస్త పశువులకును ఆకాశ పక్షులకును సమస్త భూజంతువులకును పేరులు పెట్టెను. అయినను ఆదామునకు సాటియైన సహాయము అతనికి లేక పోయెను. 21అప్పుడు దేవుడైన యెహోవా ఆదామునకు గాఢనిద్ర కలుగజేసి అతడు నిద్రించినప్పుడు అతని ప్రక్క టముకలలో**

**ఒక దానిని తీసి ఆ చోటును మాంసముతో పూడ్చి వేసెను. [22]తరువాత దేవుడైన యెహోవా తాను ఆదాము నుండి తీసిన ప్రక్కటెముకను స్త్రీనిగా నిర్మించి ఆమెను ఆదాము నొద్దకు తీసికొనివచ్చెను. [23]అప్పుడు ఆదాము ఇట్లనెను నా యెముకలలో ఒక యెముక నా మాంసములో మాంసము ఇది నరునిలోనుండి తీయబడెను గనుక నారి అన బడును. [24]కాబట్టి పురుషుడు తన తండ్రిని తన తల్లిని విడిచి తన భార్యను హత్తుకొనును; వారు ఏక శరీరమైయుండురు. [25]అప్పుడు ఆదామును అతని భార్యయు వారిద్దరు దిగంబరులుగా నుండిరి; అయితే వారు సిగ్గు ఎరుగక యుండిరి.**

**2:18 ''నరుడు ఒంటరిగా నుండుట మంచిది కాదు''** ఈ పా.ని. ప్రారంభ అధ్యాయాలలో ఈ ఒక్క స్థలములో మాత్రమే "మందిచి కాదు" అని ఉపయోగింపబడింది. తనతో సహవాసము ఉండడానికి మించి ఇంకెవరో అవసరమున్నట్లు మనలను దేవుడు కలుగజేశాడు! పురుషుడు ఈ సృష్టిని పరిపాలించే పాత్రను ఒక స్త్రీ సహవాసము లేకుండా నెరవేర్చలేడు, అలాగే తనకిచ్చిన అభివృద్ధి చెంది భూమిని నింపుడు అనే ఆజ్ఞను కూడా నెరవేర్చలేడు.

▣

**ఎస్ ఎ ఎస్ బి** ''**వానికి సాటియైన సహాయమును**''

**ఎస్ ఎ జె బి** ''**తనకు సాటియైన సహాయికారి**''

**ఎస్ ఆర్ ఎస్ వి** ''**తనకు భాగస్వామిగా ఒక సహాయికారి**''

**టి ఇ వి** ''**తనకు సహాయము చేయడానికి ఒక సరియైన తోడు**''

**ఎస్ జె బి** ''**ఒక సహాయికారి**''

దీని అర్థము "ప్రశంసించినవాడు లేక పూర్తిచేసిన వాడు" (బిడిబి 740 I, కెబి 811 I). ఎన్ ఇ టి బైబిలులో "విడదీయలేని తోడు" అని ఉంది (8వ. పే). తరచుగా ఈ పదము దేవుని సహాయాన్ని గురించి తెలపడానికి ఉపయోగింపబడింది (చూ. నిర్గ. 18:4; ద్వితీ. 33:4, 7, 29; కీర్త. 33:20; 115:9-11; 121:2; 124:8; 146:5). 1:26-27లోని పురుషుడు, స్త్రీ మధ్య ఉన్న పరస్పర సహకారాన్ని గమనించండి, అలాగే 1:28 యొక్క ఫ్లూరల్ ఇంపరేటివ్స్ ను కూడా చూడండి. మానవాళి పడిపోయేంతవరకు విధేయత రాలేదు (చూ. 3:16). పురాతన తూర్పు సమీప సాహిత్యాలలో స్త్రీని సృష్టించిన ఈ ప్రత్యేక వృత్తాంతము ఒక ప్రత్యేకాన్ని సంతరించుకొంది.

*హార్డ్ సేయింగ్స్ ఆఫ్ ది బైబిలు* 92-94 పేజీలలో ఒక ఆసక్తికరమైన పద అధ్యయనము కనుగొనబడింది, ఇక్కడ వాల్టర్ కైసర్ "పురుషునికి సంబంధించిన ఒక శక్తి (బలము)" (లేక పురుషునితో సామానమైన) అని భాషాంతరాన్ని నొక్కిచెప్పాడు.

**2:19 ''దేవుడైన యెహోవా ప్రతి భూజంతువును ప్రతి ఆకాశపక్షిని నేలనుండి నిర్మించి''** కొంతమంది దీనిని దేవుడు ఆదామును సృష్టించిన తరువాత జంతువులను సృష్టించాడు అని చెప్పడానికి వాడుకొన్నారు, వారు దీనిని రెండవ సృష్టి వృత్తాంతము అని పిలిచారు (చూ. ఆ.కా. 2:4-25). క్రియావాచకము (బిడిబి 427, కెబి 428, క్వాల్ ఇంపెర్ఫెక్టు) "నిర్మించి ఉండెను" అని భాషాంతరము చేయవలసి ఉంది (చూ. ఎన్ ఐ వి). హీబ్రూ క్రియాపదాలు ఆయా సందర్భాలను బట్టి ఉంటాయి.

డా. రిచ్ జాన్సన్, ఈస్ట్ టెక్సాస్ బాప్టిస్ట్ యూనివర్సిటీ రిలీజియన్ ప్రొఫెసర్, ఈ వ్యాఖ్యానాన్ని కామెంట్ చేస్తూ ఇలా అన్నాడు:

"ఇంపెరఫెక్టు ఒక ఒవ్ ప్రవీణత యొక్క అర్థము సింపుల్ పాస్ట్ టెన్స్. ఒక వరుస సంఘటనలకు హీబ్రూ నిర్మాణ విధానము ఇది. ఈ రకమైన క్రియా సరళిలు సంఘటనలు అవి జరిగే క్రమాలను తెలుపుతాయి. నీవు ఇక్కడ వ్యాఖ్యాతల యొక్క పూర్వోహలు తర్జుమాలను ప్రభావితము చేస్తాయి అని సూచించావు. ఇక్కడ, ఎన్ ఐ వి తర్జుమాదారుల పూర్వోహలు ఈ వచనాన్ని, ఇంకా 2:8 వచనాన్ని కూడా తప్పు తర్జుమాచేయడానకి నడిపించింది. 'ఇప్పుడు ప్రభువైన దేవుడు తోటను నాటి ఉండెను. . . '. ఎన్ ఐ వి తర్జుమాదారులు ఈ అధ్యాయము ఒకటవ అధ్యాయముతో సరిపడి, ఆ పూర్వోహకు స్థానము కల్పించుటకు హీబ్రూ వృత్తాంతాలను చదివే సామాన్య నియమాలను

మితిమీరాయి. వారు ఈ పూర్వోహలను ఎక్కడి నుండి పొందారు అనేది అవసరమైన ప్రశ్న. ఈ క్రియాపదము కె జె వి, ఎ ఎస్ వి, ఇ ఆర్ వి, ఆర్ ఎస్ వి, ఎన్ ఆర్ ఎస్ వి, ఎన్ ఎ ఎస్ బి, ఇ ఎస్ వి, ఎన్ ఇ బి, ఆర్ ఇ బి, ఎన్ ఇ టి తర్జుమా, యంగ్స్ లిటరల్ తర్జుమా, ది జూయిష్ పబ్లికేషన్ సొసైటీ తర్జుమా, తనాక్, న్యూ అమెరికన్ బైబిల్, ది న్యూ జెరూసలేము బైబిళ్ళలో ఒక సింపుల్ పాస్ట్ గా తర్జుమా చేయబడింది. ఎన్ ఐ వి విభిన్నముగా ఉంది."

▣ **"వాటికి ఏ పేరు పెట్టి పిలుచునోనని చూచుటకు"** "పిలుచుట" అనే క్రియ (బిడిబి 894, కెబి 1128) 19 మరియు 20వచనాలలో మూడు సార్లు ప్రయోగింపబడింది. హెబ్రీయులకు పేర్లు చాలా ప్రాముఖ్యము. ఇది జంతువుల పైన మానవునికి ఉన్న అధికారము, ఆధిపత్యమును చూపుతున్నది.

ఇది (1) ప్రపంచమంతటిలో ఉన్న విభిన్న జంతువులను, (2) ఆదిలో ఉండిన జంతువుల రకాలను సూచిస్తున్నదా లేక (3) మెసొపొటేమియాలో ఉండిన జంతువులను సూచిస్తున్నదా?

**2:21** ఈ వచనము పురుషునికి, స్త్రీ అయిన ఆదాము హవ్వల మధ్య ఉన్న అద్వితీయ సంబంధాన్ని తిరిగి బలపరుస్తున్నది (చూ. 23 వచనము). ఇది సన్నిహిత్వాన్ని, సమీపాన్ని కొరకు వాడబడిన హీబ్రూ జాతియ పదము. "ప్రక్కటెముక" కొరకు హీబ్రూ పదము ఎక్కడో "ప్రక్కన" అని తర్జుమా చేయబడింది (బిడిబి 854, కెబి 1030 I).

సుమేరియ సృష్టి వృత్తాంతములో స్త్రీని సృష్టించడములో "ప్రక్కటెముక" భాగము కావడము కూడా చాలా ఆశ్చర్యము: *ఎంకి* నుండి *నిన్-టి* వచ్చింది (చూ. డి. జె. వైజ్ మాన్ యొక్క ఇల్లస్ట్రేషన్స్ ప్రమ్ *బిబ్లికల్ ఆర్కియాలజీ*). ఈ సందర్భములో ప్రక్కటెముకకు సుమేరియ వాడిన పదము (అది., టై) "బ్రతికించుటకు" అనే అర్థము కూడా కలదు. సమస్త మానవాళికి హవ్వ తల్లి (చూ. 3:20).

మోషే ఈ అధ్యాయాలను ఇది జరిగిన చాలా కాలనికి వ్రాస్తున్నాడని (సంకలనము లేక సంగ్రహణము) గుర్తించుకోండి. ఇవి హీబ్రూ పద చమత్కారాలు, అయితే ఇది వ్రాయబడింది హీబ్రూ భాషలో కాదు.

**2:22 "ఆమెను ఆదాము నొద్దకు తీసికొనివచ్చెను"** దేవుడు ఒక ఉన్నత పురుషుని వలె వ్యవహరించాడని రబ్బీలు అంటారు.

▣

| | |
|---|---|
| **ఎస్ ఎ ఎస్ బి, ఎస్ కె జె వి** | **"కలిసి ఉందురు"** |
| **ఎస్ ఆర్ ఎస్ బి** | **"హత్తుకొని ఉందురు"** |
| **టి ఇ వి** | **"ఒకటై ఉందురు"** |
| **ఎస్ జె బి** | **"అంటుకొని ఉందురు"** |
| **ఆర్ ఇ బి** | **"అంటుకొని"** |

ఇది విశ్వాసపాత్రతకు, అన్యోన్యతకు చెప్పబడిన ఒక హీబ్రూ జాతీయపదము (బిడిబి 179, కెబి 209, క్వాల్ పెర్ఫెక్టు, చూ. రూతు 1:14; మత్తయి 19:5-6; ఎఫెసీ. 5:31).

▣ **"ఒక్క శరీరము"** ఇది దంపతుల పరిపూర్ణ ఐక్యతను, సంబంధ ఆధిక్యతకు చూపుతున్నది. ఇక్కడ వాడిన ఏకవచన రూపము "ఒక్కటి", ఇద్దరి కలయికను గురించి మాట్లాడుచున్నది.

**2:25 "వారిద్దరు దిగంబరులుగా నుండిరి; అయితే వారు సిగ్గు ఎరుగక యుండిరి"** ఇది 3వ. అధ్యాయములో ఉండవలసింది. ఆదాము తనకుతాను, తన భాగస్వామి, తన దేవుని దగ్గర ఏమి దాచుకోవసిన అవసరము కలిగిఉండలేదు అనే భావాన్ని ఇది ఇస్తున్నది (బిడిబి

101, కెబి 161; *హిత్ పోలెల్* ఇంపెర్ఫెక్టు). కాబట్టి ఇది నిర్దోషత్వానికి వాడబడిన ఒక జాతీయపదము. త్వరలోనే విషయాలన్ని మారబోతున్నాయి!

పురుషుడు, స్త్రీ దిగంబరులుగా (బిడిబి 736, అడ్జక్టివ్) ఉన్నారంటే, ఇది ఒక ఆధీనములో ఉంచబడిన వాతావరణ భావాన్ని ఇస్తున్నది. ఏదేను వనము తనకు తానే భూగోళములో ఒక సురక్షిత, పురాతన, ప్రత్యేక, విభిన్న సృష్టిగా తెలియజెప్పుకొంటున్నది (అది., ప్రగతిశీలక సృష్టివాదము).

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

ఇది అధ్యయనము చేయుటకు ఒక మార్గదర్శిక వ్యాఖ్యానము ఁ అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతి ఒక్కరు మనము కలిగి ఉన్న కాంతిలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు ఁ బైబిలు ఁ పరిశుద్ధాత్మ ప్రధానమైన వారు. నీవు దీనిని వాఖ్యానకర్త కొరకు వదులుకో కూడదు.

పుస్తక భాగములోని ముఖ్య సమస్యలను నీవు ఆలోచించడానికి వీలుగా ఈ చర్చించుకొనే ప్రశ్నలు ఇవ్వబడ్డాయి. ఇవి మెదడుకు మేతే తప్పఁ ఇవే సరైనవని కాదు.

1. ఆదికాండము 1వ. అధ్యాయములో దేవుడు సృజించిన వాటికి, ఆయన సృజించినవి పునరుత్పత్తికి మధ్య తేడా ఉందా? ఉంటే, ఇది దేనిని సూచిస్తున్నది?
2. మానవుడు జంతువులా ఎలా ఉన్నాడు? మానవుడు దేవునిలా ఎలా ఉన్నాడు?
3. స్త్రీ దేవుని పోలికతో చేయబడిందా లేక కేవలము ఆదాము పోలికతో మాత్రమే చేయబడిందా?
4. సృష్టి క్రమాన్ని మానవుడు స్వాధీనపరచుకొని, పరిపాలించడము అంటే దేనిని తెలియజేస్తున్నది?
5. "ఫలించి, అభివృద్ధి చెందుడి" అనే వాక్యము జనాభా విస్తరణకు ఎలా సంబంధించి ఉంది?
6. మానవుడు శాఖాహారిగా ఉండాలనేది దేవుని చిత్తమా?
7. ఆదికాండము 2:2,3ను బట్టి మానవుడు ఆదివారానికి బదులు శనివారము ఆరాధించడము సరైనది కాదా?
8. 1 మరియు 2 వ. అధ్యాయాలు రెండు ఒక్కటే, అయినా విభిన్నమైనవి, ఎందుకు?
9. ఎందుకని ఆదాము పేరు ఇటు సర్వనామముగా, అలాగే ఒక వంశపు పేరుగా తర్జుమా చేయబడింది?
10. ఎందుచేత భౌగోళిక ఏదోను స్థలము అంత వివరాత్మకముగా పేర్కొనబడింది?
11. బైబిలు పరమైన మూడు విధానాల మరణాలను తెలుపుము?
12. ఒక లైంగిక ప్రాణులుగా మనకు 18వ. వచనము ఏమి తెలియజేయుచున్నది?
13. "సహాకురాలు" అనే పదము పరస్పర అంగీకారము అనే భావాన్ని ఇస్తున్నదా?

# ఆదికాండము 3:1-24

## ఆధునిక తర్జుమాలలోని పేరాగ్రాఫ్ల విభజనలు

| ఎస్ ఎ ఎస్ బి | ఎస్ కె జె వి | ఎస్ ఆర్ ఎస్ వి | టి ఇ వి | ఎస్ జె బి |
|---|---|---|---|---|
| మానవుడు పడిపోవుట | శోధన, మానవుని పతనము | శోధింపబడిన కథ | మానవుని అవిధేయత | పతనము |
| 3:1-7 | 3:1-8 | 3:1-7 | 3:1 | 3:1-7 |
| | | | 3:2-3 | |
| | | | 3:4-5 | |
| | | | 3:6-7 | |
| 3:8-19 | 3:9-19 | 3:8-19 | 3:8-9 | 3:8-13 |
| | | | 3:10 | |
| | | | 3:11 | |
| | | | 3:12 | |
| | | | 3:13ఎ | |
| | | | 3:13బి | |
| (14-16) | (14-16) | (14-16) | దేవుడు తీర్పును ప్రకటించుట | |
| (17బి-19) | (17బి-19) | (17బి-19) | 3:14-15 | 3:14-16 |
| | | | 3:16 | (14-16) |
| | | | 3:17-19 | |
| 3:20-21 | 3:20-24 | 3:20-21 | 3:20-21 | 3:17-19 |
| | | | | (17-19) |
| | | | | 3:20-24 |
| | | | ఆదాము హవ్వ తోటి నుండి | |
| | | | బయటకు పంపివేయబడుట | |
| 3:22-24 | | 3:22-24 | 3:22-24 | |

## చదివే చక్రం మూడు (vii పేజీ చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీ బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు. నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్

2. రెండవ పేరాగ్రాఫ్

3. మూడవ పేరాగ్రాఫ్

4. మొదలుగున్నవి.

## పరిచయము

ఎ. ఆదికాండము 3వ. అధ్యాయము చెడు యొక్క సమస్యను, మన లోకములోని శ్రమలను అర్థము చేసికొనడానికి కీలకమై ఉంది. రబ్బీలలో చాలా మంది చెడు, పాపము, మానవ తిరుగుబాటు వారి తర్కాణలలో ఈ పాఠ్యభాగాన్ని వాడుకొనక పోవడము చాలా ఆశ్చర్యముగా ఉంటుంది.

బి. ప్రేమకలిగిన, మనపట్ల శ్రద్ధకలిగి ఉన్న, మనకు అనుగ్రహిస్తున్న, సహవాసము చేస్తున్న దేవునితో కావాలనే తిరుగుబాటు చేసిన మానవుని యొక్క ప్రభావము కేవలము వారి మతపరమైన జీవితాన్నే కాక, వారి వ్యక్తిజీవితాలను, వారి కుటుంబ జీవితాన్ని, వారి ప్రపంచాన్ని ప్రభావితము చేసింది.

మానవులు స్వేచ్ఛను అనుభవించడానికి దేవుడు తనకు తానే చెలించిన మూల్యాన్ని గమనించండి. మానవ తిరుగుబాటు వలన దేవుని ఆనందము, సృష్టించడానికి/తో ఉన్న అసలు ఉద్దేశము తీవ్రముగా ప్రభావితమైంది (అయితే శాశ్వతముగా మాత్రము కాదు). మంచితనము, ప్రేమతో అనుగ్రహించే దేవుని ఊహించనప్పుడు, తిరుగుబాటు చేసిన మానవాళి (బహుశా దూతలు కూడా కావచ్చు) ని వారి తీవ్ర అగౌరవము మరియు స్వార్థపరత్వముతో చూస్తాము. దేవుని నిరంతర ప్రేమ, వాగ్దానము చేసిన రక్షణ (చూ. 3:15) లు కూడా వాటి కృపా లక్షణాలలో మరింత తీవ్రముగా మారాయి!

సి. మిగిలిన పూరాతన తూర్పు సమీప పాఠ్యాలతో ఈ అధ్యాయము పోలిక కలిగిన మూలాంశాలు ఉన్నప్పటికి, దీని ప్రతిపాదన ఏకదేవత్వము, ద్వైతవాతము కాదు.

## పాపము యొక్క పుట్టుక, ఉద్దేశము

ఎ. బైబిలుపరమైన అంశాలు

1. సాతానును సృజించడములోని ఉద్దేశము (1) దేవుని అంతరాత్మ గలిగిన ప్రాణులు ఉండాలనే ప్రతిపాదన. ఇది సర్వస్వతంత్రకు, తరువాత నేరారోపణకు దారి తీసింది, యోబు 1-2; జకర్యా 3; లేక (2) ఆదికాండము 3వ. అధ్యాయములో దేవుని సృష్టిలో ముందు దేవదూతల తిరుగుబాటు జరిగిందనే పూర్వోహ ఉంది లేక కనీసము దూతగళము ద్వారా మానవులకు దేవుని స్పష్టంగా దూషిస్తూ ఉంది.
2. శోధన ద్వారా మానవాళి ప్రభావితమైంది.
3. "చెడు" యొక్క పుట్టుక లేక ఉద్దేశాలను గురించి బైబిలు ప్రత్యేకించి తర్కించుటలేదు.

   ఎ. కొన్ని పూర్వ యూదా రచనలు పాపము 3వ. అధ్యాయములో ప్రారంభమైందిని నొక్కి చెప్పుతున్నాయి (సాతానులో, తరువాత మానవాళిలో)

   బి. మిగిలిన యూదా బైబిళ్ళ మధ్యకాల రచనలు పాపము ఆదికాండము 6వ. అధ్యాయములో ప్రారంభమైందని చెప్పుతున్నాయి ("దేవుని కుమారులలో")

   సి. యేసు కాలము తరువాత అబద్ధ బోధకులు గ్రీకు మనస్తత్వ యూదులతో కలిసి చెడు దేహములోనే ఇమిడిపోయిందని ఉద్ఘాటించారు (అది., గ్రీకు యోగవాద ఆలోచన, చూ. కొలస్సీ.; ఎఫెసీ.; 1 తిమోతి; 2 తిమోతి; తీతు)

4. దుష్టుడు ఒక ఉద్దేశము కలిగి ఉన్నాడు లేకపోతే వాడు ఉండి ఉండడు అని ఊహించబడింది. అయినా పా.ని. నుండి క్రొ.ని. వరకు దుష్టుడు, సాతాను యొక్క విజృంభణ స్పష్టముగా తెలుస్తున్నది (చూ. ఎ. బి. డేవిడ్ సన్ యొక్క ది *థియోలజీ ఆఫ్ ది ఓ. టి* 300-306 పేజీలు). పా.ని. లో సాతాను దేవుని విరోధి కాడు (ఈ అధ్యాయములో తప్ప), అయితే మానవులకు ఎప్పుడూ శత్రువుగానే ఉన్నాడు. రబ్బీలు మానవుల పట్ల దేవునికి ఉన్న ప్రేమ, మమకారము పట్ల దుష్టుడు అసూయపడింది అని అన్నారు.
5. ఆదాము పాపము సృష్టినంతా ప్రభావితము చేసింది (అది., ఇది హీబ్రూ సమూహిక భావము, చూ. ఆ.కా. 3:14-24; రోమా 5:12-21; 8:18-23).

బి. చారిత్రిక-మతసిద్ధాంతపరమైన అభివృద్ధి (ఎల్. బెర్కోఫ్ యొక్క *సింటమాటిక్ థియోలజీ* నుండి తీసికొనబడింది).

1. రబ్బీలు అసలు పాపాన్ని త్రోసిపుచ్చి, రెండు భావాలను ఎన్నిక చేసికొన్నారు (మంచి వర్సస్ చెడు). ఆదికాండము 3 ను పా.ని. సుదీర్ఘముగా తర్కించలేదు (రబ్బీలు కూడా తర్కించలేదు).
2. ఆదాము పాపాన్ని మరియు దాన్ని పర్యవసానాలను మొదట మొదటి సంఘ ఫాదర్ ఇరేనియస్ (క్రీ.శ. 130-202) తర్కించాడు. ఆదాము యొక్క పాపము ద్వారా మానవాళి పతనమైపోవడమనే ఈ దృక్పథము ప్రాశ్చాత్య సంఘాలలో తీవ్రప్రభావము చూసింది (అది., అగస్టీన్). దేహములోనే సమస్య ఉంది అని నిశ్చయించిన యోగవాదాన్ని ఎదురించడానికి ఇది ఉపయోగపడి ఉండొచ్చు.
3. ఓరిజన్ (క్రీ.శ. 182-251) మునుపు జీవించిన (ప్లాటోనిక్) మానవాళి స్వతహాగానే పాపము చేసింది అని నడిపించుకొన్నాడు.
4. మూడు, నాలుగవ శతాబ్దములోని గ్రీకు ఫాదర్లు (తూర్పు సంఘము) మన లోకములోని చెడు సమస్యకు ఆదాము యొక్క భాగాన్ని సులువుగా తీసికొన్నారు. ఇది దీనికి సంబంధమే లేదు అని చెప్పుతున్న పెలాజియానిజమ్ (ఒక ఇంగ్లీషు సన్యసి) రావడానికి కారణమైంది.
5. అగస్టీన్ తరువాత వచ్చిన లాటిన్ ఫాదర్లు (అది., ప్రాశ్చాత్య సంఘము), ఈ లోకములోని చెడు, పాపము, శ్రమలలో ఆదాము యొక్క పాత్రను స్థిరపరచారు.
6. ప్రొటెస్టంట్ సంస్కరణలో ప్రధాన సంస్కర్తలు అగస్తీనును అనుసరించగా, ఆర్మినస్ పిడివాద కాల్వినిజమ్ కు ఒక సగ-పెలేజిన్ ప్రతిచర్యను పెంపొందించాడు.
7. తాత్వికులు, మత పండితులు పాపము మీద అనేక సిద్ధాంతాలను ఉద్ఘాటించారు:
   ఎ. కేంటు – అతితెలివైన ఈ భూగోళములో కొన్న తెలియబడనవి, కొంత వివరించలేనది
   బి. లీబ్నిట్జ్ – స్వాధీన పరచుకోడానికి హద్దులున్న భౌతిక విశ్వవ్యవస్థ కారణాన
   సి. షెలీర్మార్చర్ – మానవుని ఉన్న తెలివైన స్వభావాన్ని బట్టి
   డి. రిట్చల్ – మానవ అవివేకాన్ని బట్టి
   ఇ. బెర్త్ – ముందుగా నిర్ణయించుట అనే మర్మములో ఐక్యము చేసికొన్నదాన్ని బట్టి
   ఎఫ్. వైట్ హెడ్ – ఈ ప్రాపంచిక పద్ధతిలో పాపము సంప్రాప్తము. ఇది దేవుని మరియు మానవుని అభివృద్ధిచేయడానికి పనిచేస్తుంది.
8. వ్యక్తిగత క్రియల ద్వారా, క్రీస్తు ద్వారా దేవుని ప్రేమించుటను బట్టి పాపము, చెడు నుండి విడుదల పొందుట పట్ల బైబిలు ప్రధాన పీడనము కలిగి ఉంది. పాపపు పుట్టుకను గురించి ఎక్కడా చెప్పబడలేదు.

**ప్రత్యేక అంశము: పతనము మీద క్రొత్త నిబంధన సిద్ధాంతాభివృద్ధి**

1. రోమా 5:12-21 లో పౌలు వివరముగా తర్కించినట్లు పతనము మానవులందరికి సంప్రాప్తమైంది.

రోమా 5:12-21 లో యేసును రెండవ ఆదాము వలె చెప్పడము జరిగింది (చూ. 1 కొరింథీ. 15:21-22, 45-49; ఫిలిప్పీ. 2:6-8). ఇది వ్యక్తిగత పాపము మరియు సామూహిక అపరాధభావాలు రెంటిని సిద్ధాంత అంశాలకు ప్రాధాన్యతను ఇస్తున్నది. ఆదాములో మానవ (మరియు సృష్టి యొక్క) పతనము అసమానమైనది, రబ్బీల తలంపుకు విభిన్నమైంది. ఎందుకంటే పౌలు సశరీరత కోణము రబ్బీల ఉపదేశాలకు దగ్గరగా ఉంది. ఇది పౌలు ప్రేరణ క్రింద ఉపయోగించిన సామర్థ్యాన్ని, లేక అనుబంధాన్ని, యెరూషలేములో గమలియేలు క్రింద ఆయన నేర్చుకొన్న సత్యాలు తెలియజేస్తున్నది (చూ. అ.కా. 22:3).

అగస్టస్ మరియు కాల్విన్ ఆదికాండము 3వ. అధ్యాయము నుండి ఆది పాప సిద్ధాంతమును అభివృద్ధి చేశారు. మానవులు పాపముతోనే పుట్టారని ఇది నొక్కచెప్పుతున్నది. దీనికి టెక్స్ ప్రూఫ్ గా కీర్త. 51:5; 58:3; యోబు 15:14; 25:4 వచనాలు తరచూ ప్రయోగిస్తుంటారు. దానికి ప్రత్యామ్నాయ మత సిద్ధాంత స్థాయి అయిన మానవులు వారు ఎన్నుకొన్న నీతి మరియు ఆత్మ సంబంధ ఎన్నికలకు మరియు గమ్యాలకు వారే బాధ్యులు అనే సిద్ధాంతము మొదట రబ్బీలు, ఆతరువాత పెలేజియస్, అరామియస్ సంఘాలు ద్వారా పెంపొందింది. ద్వితీ. 1:39; యెషయా 7:15; యోనా 4:11, యోహాను 9:41; 15:22,24; అ.కా. 17:30; రోమా 4:15 లలో వారి దృక్పధానికి సంబంధించిన ఆధారాలు ఉన్నాయి. పిల్లలకు నీతి ఊహ వచ్చేంత వయస్సు వరకు వారు నిరపరాధులే అన్నది ఈ సిద్ధాంత ప్రధానాంశము (రబ్బీల ప్రకారము మగపిల్లకు 13, ఆడపిల్లలకు 12 సంవత్సరముల వయస్సు).

ఇక్కడ స్వభావసిద్ధమైన దుష్టత్వము అలాగే నీతి న్యాయాల మధ్యస్థ బాధ్యతలు ఉన్నాయి. ఇక్కడ ఈ రెండు స్థితులు కూడా వాస్తవమై! దుష్టత్వము ఒక్కడే సమూహితము కాదు, దుష్టత్వాన్ని, పాపాన్ని ఒకనిలో పెంపొందించుకొనుట కూడా లెక్కించతగినదే (దేవునికి వేరుగా జీవితము). మానవులకు ఉన్న దుష్టత్వము సమస్య కాదు (చూ. ఆ.కా. 6:5,11-12,13; రోమా 3:9-18,23), <u>అయితే ఎప్పుడు</u> ఈ దుష్టత్వము సంక్రమించింది, పుట్టుకతోనా లేక తరువాత వచ్చిన జీవితములోనా?

2. "క్రొత్త ఆకాశము క్రొత్త భూమి" అనేది క్రొ.ని. అంత్యకాల సిద్ధాంతముగా మారింది.

"క్రొత్త ఆకాశము క్రొత్త భూమి". "క్రొత్త" *కైనోస్* అనే గ్రీకుపదము విశేష నాణ్యము, అంతేగాని కాలక్రమము కాదు (చూ. ప్రకటన 2:17; 3:12; 5:9; 14:3; 21:1,2,5). ఇది ఒక పా.ని. సిద్ధాంతము, ఒక పునర్నించబడ్డ భూమి (చూ. యెషయా 11:6-9; 654:17; 66:22; రోమా 8:18-25; 2 పేతురు 3:10,12). విశ్వాసులందరూ ఈ క్రొత్త దేవుని రాజ్యములో పౌరులే (చూ. ఫిలిప్పీ. 3:20; ఎఫెసీ. 2:19; హీబ్రూ. 12:23), ఈ క్రొత్త సృష్టిని పంచుకొన్నారు (చూ. 2 కొరింథీ. 5:17; గలతీ. 6:15; ఎఫెసీ. 4:24). దీనికి సమానమైన సిద్ధాంత భావము హెబ్రీ. 11:10,16; 12:22; 13:14 లోని "దేవుని పట్టణము మానవ చేతులతో నిర్మింపబడలేదు"

క్రొత్త సృష్టి ఒక ప్రారంభ సృష్టి వలె ఉండబోతుంది. పరలోకము ఒక పునర్నించబడ్డ ఏదేను తోటలా ఉంటుంది. దేవుడు, మానవులు, జంతువులు, ప్రకృతి సృష్టి మొత్తము మళ్ళీ సహవాసము కలిగి, ఆనందిస్తాయి! బైబిలు దేవుడు, మానవాళి, జంతువులు తోటలో పరిపూర్ణ సహవాసముతో ఉండినట్లు ప్రారంభమైంది (చూ. ఆ.కా. 1-2). బైబిలు తోట వాతావరణములో ఉన్న దేవుడు, మానవాళి (చూ, ప్రకటన 21-22), జంతువులు ప్రవచన భావాలతో ఉన్నట్లు (చూ. యెషయా 11:6-8; 65:25) ముగించబడింది. విశ్వాసులు పరలోకమునకు వెళ్ళరు; పరలోకము నుండి క్రొత్త యెరూషలేము క్రిందికి వస్తుంది (చూ. ప్రకటన 21:2) మళ్ళీ సృష్టించబడిన, పరిశుభ్రమైన భూమి వస్తుంది. దేవుడు మానవులు మళ్ళీ ఒకటౌతారు (చూ. ఆ.కా. 3:15, యెషయా 7:14; 8:8, 10; ప్రకటన 21:3).

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 3:1-7**

**1దేవుడైన యెహోవా చేసిన సమస్త భూజంతువులలో సర్పము యుక్తిగలదై యుండెను. అది ఆ స్త్రీతోఇది నిజమా? ఈ తోట చెట్లలో దేని**
**ఫలముల నైనను మీరు తినకూడదని దేవుడు చెప్పెనా? అని అడిగెను. 2అందుకు స్త్రీఈ తోట చెట్ల ఫలములను మేము తినవచ్చును;**
**3అయితే తోట మధ్యవున్న చెట్టు ఫలము లనుగూర్చి దేవుడుమీరు చావకుండునట్లు వాటిని తిన కూడదనియు, వాటిని ముట్టకూడదనియు**
**చెప్పెనని సర్పముతో అనెను. 4అందుకు సర్పముమీరు చావనే చావరు; 5ఏలయనగా మీరు వాటిని తిను దినమున మీ కన్నులు**
**తెరవబడుననియు, మీరు మంచి చెడ్డలను ఎరిగిన వారై దేవతలవలె ఉందురనియు దేవునికి తెలియునని స్త్రీతో చెప్పగా 6స్త్రీ ఆ వృక్షము**
**ఆహారమునకు మంచి దియు, కన్నులకు అందమైనదియు, వివేకమిచ్చు రమ్యమై నదియునై యుండుట చూచినప్పుడు ఆమె దాని ఫలము**
**లలో కొన్ని తీసికొని తిని తనతోపాటు తన భర్తకును ఇచ్చెను, అతడుకూడ తినెను; 7అప్పుడు వారిద్దరి కన్నులు తెరవబడెను; వారు తాము**
**దిగంబరులమని తెలిసికొని అంజూరపు ఆకులు కుట్టి తమకు కచ్చడములను చేసికొనిరి.**

**3:1 ''ఉండెను''** ఇది ఐహికము కాదు, అయితే సృష్టి రూపకములో ఒక క్రొత్త స్థితిని పరిచయము చేయడానికి ఇవ్వబడిన సాహిత్య తంతు. ఇది జరగక ముందు ఆదాము మరియు దేవుడు కలిసి ఉండిరో లేక ఆదాము, హవ్వ, దేవుడు కలిసి ఉండిరో మనకు తెలియదు.

▣ **''సర్పము''** క్రింద ఇవ్వబడిన ప్రత్యేక అంశము చూడుము. గిల్గమేష్ ఇతిహాసములో కూడా సర్పము శత్రువుగా ఉంది (చూ. 11:287-289) ఇక్కడ ఇది నిత్యజీవమిచ్చే వృక్షాన్ని దొంగిలిస్తుంది.

**ప్రత్యేక అంశము: సర్పము**

ఎ. "సర్పము" అనే పదము *నచాష్* (బిడిబి 638). దీనికి అనేక శబ్దలక్షణాలు ఉన్నాయి:
1. *కాల్ స్టెమ్* – "బుస్సుమనడానకి"
2. *పియెల్ స్టెమ్* – నోదెచెప్పునప్పుడు లేక భవిష్యత్తును చెప్పుటకు "గుసగులలాడుటకు"
3. 4:22 నుండి – "ప్రకాశించుటకు" బహుశా "ఇత్తడికి" సంబంధించే వీలుంది
4. అరాబిక్ మూలపదము నుండి – "ప్రాకుటకు"

బి. డెఫినెట్ ఆర్టికల్ ఉంది, ఇది ఒక ప్రత్యేక సర్పాన్ని లేక వ్యక్తిగతమును చూపుతున్నది

సి. సర్పము యొక్క కల్పనాకథకు ఈ క్రింద ఇవ్వబడినవి మద్ధతు ఇస్తున్నాయి
1. దేవుడు సృజించిన జంతుప్రపంచములో ఇది కూడా ఉంది
2. 3:14లోని దీని శిక్షను బట్టి ఇది ఒక అచ్చమైన జంతువు వలె ఉన్నది
3. ప్రత్యేకించి క్రొ.ని., 2 కొరింథీ. 11:3, 1 తిమోతి 2:13-14 లో ఇది జాడలా చెప్పబడింది.

డి. సర్పము ప్రత్యేకించి సాతానుతో పోల్చి ఈ క్రింది వాటిలో చెప్పబడింది:
నిబంధనల మధ్యకాలము వ్రాయబడిన గ్రంధము "జ్ఞానము" 2:23-24. "దేవుడు మానవుని నీతిమంతునిగా కలుగజేశాడు; . . . అయినప్పటికి, సాతాను శత్రుత్వాన్ని బట్టి లోకములోనికి మరణము వచ్చింది."
2. ఇరేనియస్ (దాదాపు క్రీ.శ. 130-202)
3. ప్రకటన 12:9; 20:2
4. పా.ని. ఆ తరువాత ఈ పోలిక లేదు, ఎందుకంటే ఆది. 3వ. అధ్యాయమును గురించి మరెక్కడా తర్కించబడలేదు. మరేతర

పా.ని. గ్రంధాలలో కూడా దీనికి ప్రస్తావించేలేదు లేక భాషాంతరము చేయబడలేదు కూడా.

ఇ. సాతాను ఎందుకని ప్రత్యేకించి ప్రస్తావించబడలేదు – ఈ పాఠ్యభాగములో మానవుని బాధ్యతను గురించి విశేషించి చెప్పడము జరిగింది, మానవాతీత శోధన పైన కాదు. రోమా 1-3లో మానవుని యొక్క పాపపు స్వభావమును గురించి, 4-8 లో దాని వలన వచ్చే పరిణామాలను గురించి చెప్పడము జరిగింది, సాతానును ఎక్కడా ప్రస్తావించలేదు.

▣ **"యుక్తిగలదై"** ఇక్కడ రెండు ద్వందర్థాల పదాలు ఉండే అవకాశముంది (ఈ పదము 2:25లోని "నగ్నము" అనే అర్థానికి దగ్గరగా ఉంది). ఈ పదము (1) "యుక్తి" లేక "తెలివి" (2) "హెచ్చరిక గల" అనే అర్థాలను ఇస్తున్నది (ఉదా. సామెతలు 1:4; 8:5, 12; 12:16,23; 13:16; 14:8,15,18;22:3; 27:12). ఇది సర్పానికి వాడిని వ్యతిరేకపదముగా కనిపించలేదు, కేవలము దాన్ని లక్షణాన్ని గుర్తించడమైంది (చూ. మత్తయి 10:16). అందుచేతనే కాబోలు సాతాను ఈ జంతువులోనికి (సర్పము) ఆవరించడానికి ఇష్టపడింది.

▣ **"సమస్త భూజంతువులలో"** సృజించబడిన అనేక జంతువులలో సర్పము కూడా ఒకదానివలె లెక్కించబడినట్లు కనిపిస్తున్నది.

▣ **"ప్రభువైన దేవుడు"** మొదటి పదము "ప్రభువు" హీబ్రూ క్రియాపదము "ఉన్నవాడు" నుండి తీసికొనబడి ఒడంబడిక దేవునికి ఇవ్వబడిన పేరు యెహోవా (చూ. నిర్గ. 3:14). రెండవ పదము "దేవుడు" *ఎలోహీమ్* అనే హీబ్రూ పదము, పురాతన తూర్పు ఇ ఐ లో సాధారణముగా దేవునికి వాడబడే బహువచనము ఇది. రబ్బీలు యెహోవా అనే పేరు ఒడంబడిక పరమైన కృపకు, *ఎలోహీమ్* అనే పేరు దేవుడు ఒక సృష్టికర్త అనే అర్థాలకు ఉద్దేశింపబడినవి అని అంటారు. 2:4లోని ప్రత్యేక అంశము: దైవానికి ఇవ్వబడిన పేర్లు చూడుము.

▣ **"అని అడిగెను"** ఈ మాట్లాడే సర్పాన్ని గురించి చాలా కథనాలు ఉన్నాయి (వ్యక్తిగత సర్వనామమును గమనించండి). ఇది స్నేహ సంబంధముగా ఉండినను, మానవ పతనానికి మునుపు మానవులకు జంతువులకు మధ్య ఉండిన సంబంధాన్ని గురించి మనకు తెలియదు. అయినా మట్లాడడము అనేది దేవుని పోలికలో భాగము, కాబట్టి జంతువులకు ఇది మామూలు కాదు. ఇదే సహవాసము అంత్యకాలములో మళ్ళీ పునరుద్ధరించబడుతుంది (చూ. యెషయా 11:6-11). సాతాను సర్పములో ఆవరించి ఉంది కనుక వినిపించింది సాతాను మాటలే కానీ, సర్పానివి కావని నేననుకొంటున్నాను. హవ్వను ఆశ్చర్యపరచలేక పోవడము సిద్ధాంతపరంగా ఎంత ఆశ్చర్యము!

▣ **"స్త్రీ"** సాతాను క్రియాపదములో బహువచనము ఉపయోగించినప్పటికి, హవ్వను సాతాను ఆదాము నుండి వేరుగా ఎందుకు పరిగణించింది అనే అంశము పైన వ్యాఖ్యాతలలో అనేక ఊహాగానాలు ఉన్నాయి. సంభాషణలో ఆదాము కూడా పాల్గొని ఉండచ్చు అని 3:6 వచనాలు తెలుపుతున్నాయి. ఆమె స్వగౌరవాన్ని ఆశిస్తున్నదిని అనడానికి ఇది ఒక గుర్తు అని కొంతమంది అంటున్నారు. మరికొంతమంది దేవుని ఆజ్ఞలను హవ్వ ప్రత్యక్ష్యముగా వినలేదు కాబట్టి ఆమె శోధింపబడింది అని అంటున్నారు (చూ. 2:16-17). ఇవన్నీ కూడా ఊహలే.

▣ **"దేవుడు చెప్పెనా"** సాతాను యెహోవా పేరును ఉపయోగించక పోవడానికి వానికి దేవుని కృప తెలియకపోవడమే కారణమని రబ్బీలు చెప్పుతున్నారు. అయినా, బైబిలులో సాతాను యొక్క వ్యక్తిత్వము ఒక తీవ్రమైన దుష్టత్వముగా పేర్కొనబడింది (చూ. ఎ. బి. డేవిడ్ సన్ యొక్క *ది థియోలజీ ఆఫ్ ది ఓల్డ్ టెస్టమెంట్* 300-306 పేజీలు).

**ప్రత్యేక అంశము: దుష్టుని స్వకీయము**

అనేక కారణాలను బట్టి ఇది చాలా కష్టమైన అంశము.

1. పా.ని. దేవునికి ఒక ప్రధాన శత్రువు ఉన్నట్లు చెప్పుటలేదు. అయితే మానవాళికి ఒక ప్రత్యమ్నాయముగా, మానవాళి అవినీతిని ఆరోపించు యెహోవా యొక్క సేవకునిగా చెప్పుచున్నది.
2. దేవుని వ్యక్తిగత ప్రధాన శత్రువు అనే ఆలోచన బైబిలు మధ్యకాలములో పర్షియా మత (*జోరోస్ట్రయనిజమ్*) ప్రభావముతో (నాన్-కెనోనికల్) ఉన్న సాహిత్యము వలన అభివృద్ధి చెందింది. ఇది తిరిగి రబ్బీ యూదాతత్వమును బహుగా ప్రభావితము చేసింది.
3. క్రొ.ని. ఆశ్చర్యకరముగా కఠినమైన అయితే ఎన్నిక చేసికొనిన భాగాల సూత్రాల నుండి అభివృద్ధి చెందింది.

ఎవడైనా బైబిలు పరమైన సూత్రాల దృక్పధములో దుష్టుని అధ్యయనము చేయ పూనుకొంటే (ప్రతి పుస్తకాన్ని లేక గ్రంధకర్తను లేక సాహిత్య రకాన్ని అధ్యయనము చేసి, వేరుగా సంగ్రహించి) దుష్టుని గురించి అనేక రకాల దృక్పధాలు బయలు పడతాయి.

ఒకవేళ ఎవడైనా బైబిలు పరము కాని సూత్రాల లేక బైబిలేతర ప్రాంపంచిక మతాలు లేక తూర్పు ప్రాంతాల మతాల ద్వారా దుష్టుని అధ్యయనము చేయ పూనుకొంటే పర్షియా ద్వైతవాదము, గ్రీకు-రోమా ఆత్మవాదాల ద్వారా క్రొ.ని. అభివృద్ధి ప్రభావితమైనట్లు కనిపిస్తుంది.

ఒకవేళ ఒకడు లేఖనాలు దైవిక అధికారాలు అని ముందుగా ఊహించి అధ్యయనము చేసినట్లైతే అప్పుడు క్రొ.ని. అభివృద్ధి క్రమంగా బయలుపరచబడినట్లు కనిపిస్తుంది. క్రైస్తవులు ఈ విషయములో మరింత స్పష్టత కొరకు యూదాతత్వ జనసామాన్య పాండిత్యము నుండి లేక ఇంగ్లీషు సాహిత్యము నుండి తమను తము కాపాడుకోవాలి (డాంటే, మిల్టన్). ఈ విషయ బయలుపాటులో ఖచ్చితంగా కొంత మర్మము, గజిబిజీ నెలకొని ఉంది. దేవుడు దుష్టుని గురించిన దాని పుట్టుక, ఉద్దేశ్యము లాంటి మరన్ని విషయాలను బయలుపరచకూడదని ఆశించాడు అయితే ఆయన దాన్ని అపజయాన్ని బయలుపరచాడు!

పా.ని.లో సాతాను (బిడిబి 966) లేక అపవాది అనే ఈ పదానికి సంబంధించి బహుశా మూడు వేర్వేరు సమూహాలున్నట్లు ఉంది.

1. మానవ అపవాదులు (1 సమూ. 29:4; 2 సమూ. 19:22; 1 రాజులు 11:14,23,25; కీర్త. 100:6)
2. దూతగణ అపవాదులు (సంఖ్యా. 22:22-23; జకర్యా 3:1)
3. దయ్యాల అపవాదులు (1 దిన. 21:1; 1 రాజులు 22:21; జకర్యా 13:2)

కేవలము నింబధనల మధ్యకాలములో మాత్రమే ఆ.కా. 3 అధ్యాయములో చెప్పబడిన సర్పము సాతానుతో గుర్తింపబడినది (చూ. జ్ఞాన గ్రంధము 2:23-24; 2 ఎనోక్ 31:3), అటుపిమ్మట మాత్రమే ఇది రబ్బీయులు దీనిని ఎన్నుకోవడము జరిగింది (చూ. *నోట్* 9బి మరియు స్వాన్హ, 29ఎ). ఆదికాండము 6వ. అధ్యాయములో ఉన్న "దేవుని కుమారులు" 1 ఎనోకు 54:6లో దూతలుగా మారారు. వారే రబ్బీయుల సిద్ధాంతాలలో దుష్టునికి మూలమైనారు. దీనిని నేను ప్రస్తావించడములో ఈ సిద్ధాంతాల యధార్ధతలను బలపరచుటకు కాదు కాని ఇది ఎలా క్రమేమీ అభవృద్ధి చెందినది తెలుపుటకు మాత్రమే. 2 కొరింథీ. 11:3; ప్రకటన 12:9 క్రొ.ని.నలో ఈ పా.ని. కార్యాలు దూతగణాలకు, దుష్టుని అవతారానికి సంతరించ బడ్డాయి (అది., సాతాను).

పా.ని.న నుండి అవతరించిన దుష్టుని మూలాన్ని నిర్ణయించము కష్టము లేక అసాధ్యము (నీవు ఎలా చూస్తున్నావనే దానిని బట్టి). ధీనికి ఉన్న ఒక కారణము ఇశ్రాయేలీయుల బలమైన ఏకేశ్వరవాదము (చూ. 1 రాజులు 22:20-22; ప్రసంగి 7:14; యెషయా 45:7; ఆమోసు 3:6). దీనికంతటికి కారణము యెహోవా యొక్క అద్వితీయత, సర్వోన్నతను ఆరోపించి, నిరూపించడానికే (చూ. యెషయా 43:11; 44:6,8,24; 45:5-6,14,18,21,22).

దీని విషయ సేకరణకు వీలగు ఆధారాలు ఏవంటే (1) యోబు 1-2, ఇక్కడ సాతాను ఒకానొక "దేవుని కుమారులు" (అది., దూతలు) లేక (2) యెషయా 14; యెహెజ్కేలు 28, ఇక్కడ సాతాను గర్వముతో ఉదాహరింపబడిన గర్వపు తూర్పు రాజుల (బబులోను, తిరియ) గురించి చెప్పబడినది (చూ. 1 తిమోతి 3:6). దీన్ని అందించడము గురించి నాకు వివిధ రకాల భావోపేశాలు ఉన్నాయి. యెహెజ్కేలు మంచి చెడుల జ్ఞానమిచ్చు చెట్టుకు దృష్టాంతముగా సాతాను వలె తైరు రాజును మాత్రమే కాక (చూ. యెహెజ్కేలు 28:12-16), ఐగుప్తు

రాజును కూడా ప్రయోగించాడు (యెహెజ్కేలు 31). ఎలాగైతేనేమి యెషయా 14, ప్రత్యేకించి 12-14 వచనాలు గర్వముతో తిరుగుబాటు చేసిన దూతలను వివరించినట్లు కనిపిస్తున్నది. ఒకవేళ దేవుడు సాతాను యొక్క స్వభావాన్ని, మూలాన్ని మనకు వివరించి చెప్పాలని అనుకొని ఉంటే ఇది మంచి అనుకూల స్థలము. దీని సక్రమమైన సిద్ధాంతాలను తీసికొనేటప్పుడు మనము గ్రంథకర్తలనుండి, పుస్తకాలనుండి సాహిత్యాలనుండి చిన్నిచిన్ని, గజిబిజి వ్యాఖ్యలను తీసికొనుటలో జాగ్రత్తపడాలి. ఈ ముక్కలన్నిటిని కూర్చి ఒక గొప్ప దైవిక చికాకును కలిగించకూడదు.

రబ్బీయూదాతత్వము పర్షయా దైత్వవాదము మరియు దెయ్యాల ఊహకల్పనలతో ఎక్కువుగా ప్రభావితము కావించబడినట్లు ఆల్ఫ్రెడ్ ఎడెర్ షేమ్ (*ద లైఫ్ అండ్ టైమ్స్ ఆఫ్ జీజస్ ది మెస్సయ*, వా.2, అపెండిసైసిస్ XIII [పిపి. 748-763] మరియు [పిపి. 770-776]) లో చెప్పాడు. ఈ విషయ సేకరణలో రబ్బీలు సరైన ఆధారము కాదు. యేసు సమాజమందిరపు బోధలలో విప్లవాత్మకంగా వైదొలిగాడు. మోషే సీనాయి పర్వతము యొక్క ధర్మశాస్త్రాన్ని ఇవ్వడములో వ్యతిరేకించిన లేక అనుమతించిన మధ్యత్వ విషయములో రబ్బీల ఆలోచన, మనుష్యులకు అలాగే యెహోవాకు ప్రధాన దూతల శత్రుత్వపు యొక్క అలోచనకు తెరతీసింది. పారసీకుల ద్వైతవాదానికి ఇద్దరు ఉన్నత దేవుళ్ళు ఉన్నారు, *అక్రిమాన్* మరియు *ఓర్మజా*, మంచి, చెడు. ఈ ద్వైతవాదము యూదాతత్వ పరిమితి ద్వైతవాదము యొక్క యెహోవా మరియు సాతానుగా అభివృద్ధి చెందింది.

క్రొ.ని.లో సాతాను ఎలా క్రమేమీ అభివృద్ధి చెందినది అనే క్రమీణ బయలుపాటు పాటు ఉంది కాని రబ్బీలు ఆరోపించినంత విస్తృతముగా లేదు. ఈ తేడా చూపడానికి "పరలోకములో యుద్ధము" ఒక మంచి ఉదాహరణ. సాతాను పడద్రోయబడడము న్యాయ సమ్మతమైన అవసరము, అయితే దానికి సంబంధించిన నిర్దిష్టతలు ఇవ్వబడలేదు. ఇవ్వబడినవి కూడా కాంఢాల సాహిత్యాలలో ముసుకు వేయబడ్డాయి (చూ. ప్రకటన 12:4,7,12-13). సాతాను ఓడింపబడి, భూమినుండి బహిష్కరింపబడినప్పటికి, ఇది ఇంకా యెహోవా సేవకునిగా పనిచేస్తున్నది (చూ. మత్తయి 4:1; లూకా 22:31-32; 1 కొరింథీ. 5:5; 1 తిమోతి 1:20).

ఈ విషయములో మన ఉత్సుకతకు కళ్ళెము పెట్టుకోవాలి. ఇది వ్యక్తిగత బలత్కార శోధన, దుష్టత్వము అయితే దేవుడు ఒక్కడు మాత్రమే, మానవాళి ఎప్పటికి ఆయన/ఆమె ఎన్నికలకు బాధ్యత వహించవలసి ఉంటుంది. రక్షణ మునుపు, తరువాత కూడా పోరాటము ఉంటుంది. విజయము త్రయేక దేవుని యందు, ద్వారా వచ్చి ఎప్పటికి నిలిచి ఉంటుంది. దుష్టుడు ఓడింపబడి ఉన్నాడు, వాడు తరిమివేయబడుతాడు!

▣ **''ఈ తోట చెట్లలో దేని ఫలముల నైనను మీరు తినకూడదని''** ఈ హీబ్రూ పదము చాలా ప్రత్యేకమైంది అయితే ఇది ఒక దృవీకరణకొరకు వాడబడిందే కానీ, ప్రశ్న కాదు. సర్పము స్త్రీతో సునాయాసముగా తోట మధ్యలోని చెట్టు యొక్క నిషేదముతో తన సంభాషణను ప్రారంభించింది.

**3:2** దేవుడు మిగిలిన చెట్ల ఫలాలన్ని ఆహారముగా ఇచ్చాడని హవ్వ చెప్పింది (చూ. 2:16). అయితే సర్పము దీనిని ప్రక్కకు నెట్టి మంచి చెడ్డల జ్ఞానమిచ్చు చెట్టు యొక్క నిషేధము పైన తన గురిని ఉంచింది.

**3:3 ''అయితే తోట మధ్యవున్న చెట్టు ఫలములను''** తోట మధ్యలో జీవ వృక్షము, మంచి చెడుల జ్ఞానమిచ్చు వృక్షము ఉండినట్లు ఆ.కా. 2:9 నుండి మనము తెలిసికొనగలము. సమయము వచ్చినప్పుడు దేవుడు ఈ రెండు చెట్ల ఫలాలను ఇచ్చేవాడు, అయే మానవుల అహంభావము వలన దేవుని ప్రణాళికలో నుండి బయటికి తీసివేయబడింది (ఫిలిప్పీ. 2:6-11లో యేసు స్పంధన ఎంత విభిన్నము). పురాతన తూర్పు సమీప సృష్టి వృత్తాంతాలలో వృక్షము సర్వసాధారణము, అయితే మంచి చెడుల జ్ఞానమిచ్చు వృక్షము బైబిలుకు మాత్రమే ప్రత్యేకము. పండును గురించి ఇంద్రజాలమేమీ లేదు. దేవుడు దీనిని వాడుకొన్న విధానమిది, పండు భౌతిర నాణ్యతను ఇది ఒక ప్రత్యేకతను సంతరించుకొనలేదు.

▣ **"లేకపోతే మీరు చనిపోవుదురు"** ఈ పదము (బిడిబి 559, కెబి 502) 3 మరియు 4వ. వచనాలలో మూడుసార్లు ఉపయోగించబడింది. ఇంకా ఏ జంతువు మరణించలేదు కనుక మరణమంటే హవ్వ ఏమి అర్థము చేసికొందో మనకు తెలియదు. ఏది ఏమైనా, ఇది ఎలాగోలాగ స్త్రీకి, పురుషునకు తెలయజేయబడింది. బైబిలుకు మూడు రకాల మరణాలు తెలుసు: (1) ఆ.కా. 3; యెషయా 59:2; రోమా 7:10-11; ఎఫెసీ. 2:1; యాకోబు 1:15 లో సంభవించిన ఆత్మసంబంధమైన మరణము; (2) ఆ.కా. లోని ఫలమైన భౌతిక మరణము (3) మానవుని తిరుగుబాటు మనస్సు, కఠిన హృదయాన్ని బట్టి నిత్య మరణము (చూ. ప్రకటన 2:11; 20:6,14; 21:8).

**3:4 "అందుకు సర్పము మీరు చావనే చావరు"** విశేషించి చెప్పడానికి వాడబడిన ఒకే మూలపదము బిడిబి 559, కెబి 562) నుండి వచ్చిన ఇన్ఫినేటివ్ ఆబ్సల్యూట్ మరియు ఒక క్వాల్ ఇంపెర్ఫెక్టు ఇది. ప్రధమంగా సాతాను దేవుని యదార్థత మీద దాడి చేసింది. ఇంకా 5వ. వచనములో మానవుల పట్ల దేవుని దయాళత్వము, మంచితనము పైన దాడి చేయబోతుంది. ఈ హీబ్రూ వాక్యము యొక్క రూపకము ఒక గట్టి తీవ్రత రూపకములో ఉంది. దేవుని వ్యాఖ్యను సాతాను త్రోసిపుచ్చింది.

**3:5 "ఏలయనగా మీరు వాటిని తిను దినమున మీ కన్నులు తెరవబడునని.. దేవునికి తెలియునని"** సాతాను మాటలలో కొద్ది సత్యము మాత్రమే ఉంది, అయితే ఈ సగ సత్యము చాలా అపాయకరమైనది (చూ. తీతు 1:15). "దినము" అనేది తర్జుమాదారుల సాహిత్య ఉపయోగము, అర్థము "ఎప్పుడైతే". నిజానికి దీని హీబ్రూ వచనము "అప్పుడు".

"తెరవబడిన" అనే పదము (బిడిబి 824, కెబి 959, *నిఫాల్ పెర్ఫెక్టు*, చూ. 7వ. వచనము) ఒక ప్రతినిధి, బహుశా వృక్షము లేక చెడు యొక్క బలమును తెలియజేస్తూ ఉండచ్చు.

▣ **"మీరు. . . దేవతలవలె ఉందురనియు"** దేవుని కొరకు వాడిన ఈ పదము *ఎలోహీమ్.* 2:4 లో ఇవ్వబడిన ప్రత్యేక అంశము చూడుము. ఈ సందర్భములో ఇది స్యయాన్న దేవునికే ఉపయోగించబడింది, చాలా మంది తర్జుమాదారులు ఇలాగే భాషాంతరము చేశారు. అయినా ఈ పదము దేవదూతల కొరకు కూడా ఉపయోగించబడింది (చూ. కీర్త. 8:5,6; 82:1,6 [హెబ్రీ. 2:7లో ఉదహరించబడింది]; 97:7); ఇది "జీవాత్మ" కూడా ఉపయోగింపబడగలదు (చూ. 1 సమూ. 28:13), ఇశ్రాయేలీ న్యాయాధిపతులకు కూడా ఉపయోగింపబడింది (చూ. నిర్గ. 21:6; 22:8-9). దేవునితో కూడా ఉండే, బహుశా పరలోక వాసులైన దేవదూతల వలె ఉంటారనే వాగ్ధానము కనుక ఇది ఎక్కువ తాత్వికముగా కనిపిస్తున్నది (చూ. 3:22). ఇప్పటికే తన సొంతమై ఉన్న వాటిని దేవుని దగ్గరనుండి లాక్కోవడమనేది వక్రోక్తిగా ఉంది. మానవత్వము దేవదూతల కంటె ఉన్నతమైన ఆత్మీయ స్థితి (చూ. హెబ్రీ. 1:14; 2:14-16; 1 కొరింథీ. 6:3).

**3:6 "స్త్రీ ఆ వృక్షము ఆహారమునకు మంచి దియు, కన్నులకు అందమైనదియు, వివేకమిచ్చు రమ్యమై నదియునై యుండుట చూచినప్పుడు"** అసలు పాప క్రియ యొక్క శోధనను మనము ఇక్కడ మూడు రెట్ల అభివృద్ధిగా చూడగలము. కళ్ళు, చెవులు ఆత్మ కిటకీలు, మనము వేటిని లోనికి పంపుతామో అవి హృదయములో ఒక దురదృష్టకరమైన కార్యము చేసేవరకు పెరిగిపోతాయి అని రబ్బీలు అంటారు.

▣ **"ఆమె దాని ఫలము లలో కొన్ని తీసికొని తిని తనతోపాటు తన భర్తకును ఇచ్చెను, అతడుకూడ తినెను"** ఈ వచనమును గురించి అనేక ఊహాకల్పనలు ఉన్నాయి. ఆదాము కూడా తిన్నాడు కాబట్టి తన భార్య నుండి ఆయనను వేరుగా చూడలేము అని రబ్బీలు అంటారు. ఇదే *పారడైస్ లాస్ట్* లో మిల్టన్ కూడా అన్నాడు. ఏదిఏమైనా, సర్పము హవ్వ పట్ల ప్రవర్తించనట్లే, హవ్వ తన భర్త పట్ల ప్రవర్తించింది, పైగా తినిన తరువాత ఆమె చనిపోలేదన్న ఆధార అనుభవముతో ప్రవర్తించింది. వాడు పండును బలవంతంగా తాకించి "చూడు, నువ్వు చావనే లేదు" అని ఈ తంతును హవ్వతో సర్పము ఉపయోగించింది. బహుశా ఆమె ఆదాముతో "చూడు, నేను చావనే లేదు" అని చెప్ప ఉండే అవకాశముంది.

**3:7 "వారు తాము దిగంబరులమని తెలిసికొని"** చాలా మంది విశ్లేషకులు దీనిని శోధన వలన లైంగిక స్వభావము కలిగిందని నొక్కిచెప్పుతున్నారు (చూ. 2 కొరింథీ. 11:3, "హవ్వను సర్పము చెరలోవేసికొని"). ఇంకా రబ్బీలు హవ్వను సర్పము లైంగికముగా శోధించినదని అంటారు, అయితే పార్యము పట్ల పక్షపాతాన్ని ఇది చూపుతుంది. వారి క్రొత్త జ్ఞానము ఆశీర్వాదకరము కాదు, ఇది భ్రష్టత్వానికి దారి తీసింది (చూ. తీతు 1:15).

▣ **"అంజూరపు ఆకులు కుట్టి తమకు కచ్చడములను చేసికొనిరి"** హవ్వ ఆపిల్ పండు తిన్నది అనే పరంపరల పైనము పూర్తిగా ఊహాజనితము. వారు కచ్చడములు చేసికొనిన అంజూరపు చెట్టు నుండే అంజూరపు పండ్లు తాన్నారని రబ్బీలు అంటున్నారు. "పండు" ఖర్జూరము కావచ్చు, లేక మరేతర రకమైన పండు కావచ్చు – మనకు ఏ మాత్రము తెలియదు. ఏ పండు అనేది సమస్య కాదు.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 3:8-13**

**8చల్లపూటను ఆదామును అతని భార్యయు తోటలో సంచ రించుచున్న దేవుడైన యెహోవా స్వరమును విని, దేవుడైన యెహోవా ఎదుటికి రాకుండ తోటచెట్ల మధ్యను దాగు కొనగా 9దేవుడైన యెహోవా ఆదామును పిలిచినీవు ఎక్కడ ఉన్నావనెను. 10అందు కతడునేను తోటలో నీ స్వరము వినినప్పుడు దిగంబరినిగా నుంటినిగనుక భయ పడి దాగుకొంటిననెను. 11అందుకాయననీవు దిగంబరివని నీకు తెలిపినవాడెవడు? నీవు తినకూడదని నేను నీ కాజ్ఞా పించిన వృక్షఫలములు తింటివా? అని అడిగెను. 12అందుకు ఆదామునాతో నుండుటకు నీవు నాకిచ్చిన ఈ స్త్రీయే ఆ వృక్షఫలములు కొన్ని నా కియ్యగా నేను తింటిననెను. 13అప్పుడు దేవుడైన యెహోవా స్త్రీతోనీవు చేసినది యేమిటని అడుగగా స్త్రీ సర్పము నన్ను మోసపుచ్చి నందున తింటిననెను.**

**3:8 "తోటలో సంచరించుచున్న దేవుడైన యెహోవా స్వరమును విని"** కింగ్ జేమ్స్ "ప్రభువైన దేవుని స్వరము వారు విని" అని ఉంది, అయితే హీబ్రూ పదము ఆయన నడచే శబ్దము విని అని హీబ్రూ పదము చెప్పుతున్నది (బిడిబి 229, కెబి 246, *హిత్ పేయల్* పార్టిసిఫుల్). దీని నిర్మాణము, సందర్భాన్ని బట్టి దేవుడు, ఆది దంపతులు క్రమంగా సహవాసము కొరకు కలిసికొనేవారని తెలుస్తున్నది. దేవుడు ఆత్మ సంబంధియై, శరీరము లేనివాడై ఉండగా, ఇది ఒక సగుణవాదిగా ఉంది. దేవుడు దంపతులతో సహవాసము చేయడానికి మానవుని రూపములో వచ్చేవాడనే మూలసూత్రాన్ని కొందరు తీసికొచ్చారు. ఇది ఒకవేళ వాస్తవము కావచ్చు, అయితే త్రియేక దేవుడు తన కుమారునిలో మాత్రమే సహజీవనములో భాగమై ఉండినాడు. కొంతమంది కుమారుడు సృష్టి క్రియలో ప్రాతినిధ్యము వహించాడు గనుక (చూ. యోహాను 1:3,10; 1 కొరింథీ. 8:6; కొలస్సీ. 1:16; హెబ్రీ. 1:2), తరచూ దేవుని భౌతిక ప్రత్యక్షలు ఉండచ్చు అని ఊహించారు (అది., ప్రభువు దూత, ఉదా. ఆ.కా. 16:7-13; 22:11-15; 31:11, 15; 48:15-16; నిర్గ. 3:2,4; 13:21; 14:19) ఇది బహుశా క్రీస్తు పూర్వ మానవావతారాన్ని సూచించవచ్చు.

**ప్రత్యేక అంశము: దేవుడు ఒక మానవునిగా వివరింపబడుట** (మానవరూపారోపణ భాషాప్రయోగము)

I. పా.ని.లో ఈ రకమైన భాషాప్రయోగము సర్వసాధారణము (కొన్ని ఉదాహరణలు)

  ఎ. శరీర అవయభాగాలు

    1. కళ్ళు – ఆ.కా. 1:4,31; 6:8; నిర్గ. 33:17; సంఖ్యా. 14:14; ద్వితీ. 11:12; జకర్యా 4:10
    2. హస్తములు – నిర్గ. 15:17; సంఖ్యా. 11:23; ద్వితీ. 2:15
    3. చేయి – నిర్గ. 6:6; 15:16; ద్వితీ. 4:34; 5:15; 26:8

4. చెవులు – సంఖ్యా. 11:18; 1 సమూ. 8:21; 2 రాజులు 19:16; కీర్త. 5:1; 10:17; 18:6
5. ముఖము – నిర్గ. 33:11; సంఖ్యా. 6:25; 12:8; ద్వితీ. 34:10
6. వ్రేలు – నిర్గ. 8:19; 31:18; ద్వితీ. 9:10; కీర్త. 8:3
7. స్వరము – ఆ.కా. 3:8,10; నిర్గ. 15:26; 19:19; ద్వితీ. 26:17; 27:10
8. పాదములు – నిర్గ. 24:10; యెహెజ్కేలు 43:7
9. మానవ రూపము – నిర్గ. 24:9-11; కీర్త. 47; యెషయా 6:1; యెహెజ్కేలు 1:26
10. ప్రభువు యొక్క దూత – ఆ.కా. 16:7-13; 22:11-15; 31:11,13; 48:15-16; నిర్గ. 3:4, 13-21; 14:19; న్యాయ. 2:1; 6:22-23; 13:22

బి. భౌతిక క్రియలు

1. సృష్టి క్రియావిధానము వలె మాట్లాడుట – ఆ.కి. 1:3,6,11,14,20,24,26
2. ఏదేనులో నడుచుట (అది.,శబ్దము) – ఆ.కా. 3:8; 18:33; లేవీ. 26:12; ద్వితీ. 23:14
3. నోవాహు ఓడ తలుపులు మూయుట – ఆ.కా. 7:16
4. బలియర్పణల వాసన చూచుట – ఆ.కా. 8:21; నిర్గ. 29:18,25; లేవీ. 26:31
5. క్రిందకి దిగుట – ఆ.కా. 11:5; 18:21; నిర్గ. 3:8; 19:11,18,20
6. మోషేను పాతిపెట్టుట – ద్వితీ. 34:6

సి. మానవ భావావేశాలు (కొన్ని ఉదాహరణలు)

1. వ్యాకులము/పశ్చాత్తాపము – ఆ.కా. 6:6,7; నిర్గ. 32:14; న్యాయ. 2:18; 1 సమూ. 15:29,35; ఆమోసు 7:3,6
2. కోపము – నిర్గ. 4:14; 15:7; సంఖ్యా. 11:10; 12:9; 22:22; 25:3,4; 32:10,13,14; ద్వితీ. 6:15; 7:4; 29:20
3. అసూయ – నిర్గ. 20:5; 34:14; ద్వితీ. 4:24; 5:9; 6:15; 32:16,21; యషయా 24:19
4. అసహ్యపడుట/ఇష్టపడకపోవుట – లేవీ. 20:23; 26:30; ద్వితీ. 32:19

డి. కుటుంబానికి సంబంధించిన పదాలు (కొన్ని ఉదాహరణలు)

1. తండ్రి
    - ఎ. ఇశ్రాయేలీయుల యొక్క – నిర్గ. 4:22; ద్వితీ. 14:1; యెషయా 1:2; 63:16; 64:8; యిర్మియా 31:9; హోషియా 11:1
    - బి. రాజుల యొక్క – 2 సమూ. 7:11-16; కీర్త. 2:7
    - సి. తండ్రిలా చర్యలు తీసికొనే అలంకార పదాలు – ద్వితీ. 1:31; 8:5; 32:6-14; కీర్త. 27:10; సామెతలు 3:12; యిర్మయా 3:4,22; 31:20; హోషియా 11:1-4; మలాకీ 3:17
2. తల్లిదండ్రి – హోషియా 11:1-4
3. తల్లి – యెషయా 49:15; 66:9-13 (పాలిచ్చు తల్లి వలె)
4. నమ్మకమైన యౌవన ప్రేమికుడు – హోషియా 1-3

II. ఈ విధమైన భాషాప్రయోగానికి గల కారణాలు

ఎ. మానవులకు తన్ను తెలియజేసికొనుట దేవునికి అవసరము. సర్వవ్యాప్తమైన దేవుడు ఒక పురుషుడు అనే ఈ భావము ఒక మానవరూపారోపణ ఎందుకంటే దేవుడు ఆత్మయై ఉన్నాడు!

బి. దేవుడు మానవ జీవితములోని లోతైన అర్థాలను తీసికొని, తనను తాను పతనమైన మానవాళికి బయలుపరచుకొనే నిమిత్తము ఉపయోగించుకొన్నాడు (తండ్రి, తల్లి, తల్లిదండ్రులు, ప్రేమికుడు).

సి. కొన్నిసార్లు అవసరమై ఉన్నను (అది., ఆ.కా. 3:8), ఏ రకమైన భౌతిక రూపాలకు దేవుడు బద్ధుడు కావాలని అనుకోలేదు (చూ.

నిర్గ. 20: ద్వితీ. 5).

డి. ఎదురులేని మానవరూపారోపణ యేసు యొక్క మానవావతారమే! దేవుడు భౌతిక, తాకడానికి వీలుగా మారాడు (చూ. 1 యోహాను 1:1-3). దేవుని సందేశము దేవుని వాక్యముగా మారింది (చూ. యోహాను 1:1-18).

▣ **"చల్లపూటను"** దీని హీబ్రూ పదము గాలికి సంబంధించినది గా ఉంది (బిడిబి 398). ఇది ఉదయము లేక సాయింత్రము వీచే చల్లటి గాలిని గురించి మాట్లాడుతున్నది.

▣ **"యెహోవా ఎదుటికి రాకుండ తోటచెట్ల మధ్యను దాగు కొనగా"** దీని క్రియాపదము (బిడిబి 285, కెబి 284) *హిత్ పియల్* ఇంపెర్ఫెక్టుగా ఉంది. పాపము యొక్క దుర్బలము అప్పుడే అనుభూతులలోను, భౌతికముగా గాను దేవునికి తన సృష్టికి మధ్య ఎడబాటును తీసికొనివచ్చింది (చూ. కీర్త. 139; ప్రకటన 6:16).

▣ **"ఎక్కడున్నారు?"** సమాచారము తెలిసికొనడానికి దేవుడు దీనిని అడగలేదు, వారు చేసిన పనిని వారు తెలిసికోవాలని ఆయన ఈ ప్రశ్న అడిగాడు (చూ. 11వ. వచనము). పా.ని. లో ఈ రకమైన అలంకారిక ప్రశ్నలు "ఓపెన్ థియిజమ్" (అది., క్లార్క్ పెన్నోక్, *ది మోస్ట్ మూవ్డ్ మూవర్*) అని పిలువబడే దేవుని స్వభావ లక్షణాలలో పెంపొందే విషయాన్ని నొక్కచెప్పడానికి ఉపయోగింపబడింది.

**3:10 "దిగంబరినిగా నుంటిని గనుక భయ పడి దాగుకొంటిననెను"** ఎంత విచారకరమైన విషయము! ఆదాము తనను ప్రేమించి, సృష్టించి, తనను తెలిసికోవాలని ఆశించిన దేవునికి భయపడ్డాడు. దుష్టత్వము యొక్క తీవ్రత మనము ఇక్క డ స్పష్టముగా చూడగలము. మానవుడు ఇప్పటికి దేవుని నుండి, తననుండి తాను, తన కుటుంబము నుండి, ప్రకృతి క్రమము నుండి తప్పించుకొంటూనే ఉన్నాడు. నగ్నముగా ఉండడము అనేది కేవలము తప్పించుకోవడానికే, నిజమైన సమస్య దేవుని చిత్తము పట్ల తెలిసీ ఎదురు తిరగడము.

**3:12 "అతను. . .అనెను"** ఆదాము హవ్వను, చివరికి దేవునిని నిందించుటకు ప్రయత్నించిన, ఆదాము బాధ్యత వహించుటను మనము ఇక్కడ చూడగలము. అనేక సాకుల మధ్యనైనా సరే, హవ్వను గాని లేక దేవుని గాని నిందించిన, మనిషి తన క్రియలకు తానే బాధ్యత వహించాలి. ఫ్లిప్ విల్సన్ యొక్క థెయోలజీ, "సాంప్రదాయ పరిస్థితుల నా చేత అలా చేపించాయి" లేక "వంశపారంపర్య పూర్వ పరిస్థితులు నన్ను అలా నడిపించాయి" మొ. సాకుల కంటే "సాతాను నన్ను అలా చేపించింది" అనేది పెద్ద సాకు కాదు.

**3:13 "సర్పము నన్ను మోసపుచ్చి నందున తింటిననెను"** హవ్వ తక్షణమే ఆదామును చూచి, ఆమెకూడా సాకుల చెప్పడానికి ప్రారంభించింది. "మోసపుచ్చడము" అనే మాటకు అర్థము "మరిచి పోయేటట్లు చేసింది" (బిడిబి 674; కెబి 728; *హిఫిల్* పెర్ఫెక్టు). ఇది బహుశా సర్పము యొక్క బుసకు ఒక వ్యంగార్థము కావచ్చు (అది., *హిస్సి 'యాని*). 2 కొరింథీ. 11:3 మరియు 1 తిమోతి 2:14లలో క్రొ.ని. హవ్వ యొక్క క్రియలను గురించి ప్రస్తావించింది.

## ఆదికాండము 3:14-24 వచనాలకు సందర్భానుచిత అంతర్దృష్టి

### పరిచయము

ఎ. 3:1-12 వచనాలలాగే ఈ వాక్యభాగము మన అవగాహనలోని పాపము. రోగము, బాధ, అన్యాయము, దుష్టత్వములో ఉన్న ప్రస్తుత ప్రపంచ పరిస్థితి కీలకము. దేవుడు ఇలాంటి లోకాన్ని ఆశించలేదు.

బి. ఈ వాక్యభాగము, ప్రత్యేకించి 15వ. వచనము, దేవుని విమోచన క్రియ ఐక్యము వలన మన ప్రపంచము ఎలా ఉండబోతున్నదో మనకు తెలియజేయడానికి ఇవ్వబడిన మొదటి పదము! పతనమైన, ఎదురుతిరిగిన మానవాళికి ఇది దేవుని విమోచనను గురించిన గొప్ప వాగ్దానము, ఇది "ఒక స్త్రీ" ద్వారా వస్తుంది.

సి. దేవుని యొక్క వ్యక్తి మరియు వాక్యమునకు విరోధము ఎదురుతిరిగినందుకు వచ్చే ప్రతిఫలము స్పష్టముగా వర్ణించబడింది! సాతాను ఒక అబద్ధకునిగా స్పష్టముగా కనిపిస్తుంది. ఆదాము, హవ్వల మరియు వారి సంతాన జీవితాలలో పాపము పూర్తిగా తన క్రియను కొనసాగించింది.

డి. 16వ. వచనములో పురుషునికి మరియు స్త్రీకి మధ్య సంబంధము స్పష్టముగా వివరించబడింది (చూ. 2 తిమోతి 2:9-15; ఎఫెసీ. 5:22; కొలస్సీ. 3:18; 1 పేతురు 3:1). మన ప్రపంచములోని ఒత్తిడి సంబంధాలు ఆది, కావాలనే చూపిన అవిధేయతకు వచ్చిన ప్రత్యక్ష ఫలితాలు. <u>ఒకవేళ</u> పా.ని.లో రోగోత్పత్తిశాస్త్రముంటే అది ఒక మంచి ఉదాహరణ అయి ఉండేది. ఏదివిమైనా వారు క్రీస్తులోని దేవుని కృప ద్వారా కూడా ప్రభావితులు కాగలరు (చూ. 1 కొరింథీ. 11:11; గలతీ. 3:28).

ఇ. రబ్బీలు ఆది పాపాన్ని త్రోసిపుచ్చి, రెండు "ఎట్జర్స్" (ఇచ్ఛలు) కు గణనీయమైన స్థానాన్ని ఇచ్చారు. ఏది ఏమైనా యోబు 14:4; 15:14; 25:4; కీర్త. 51:5 మరియు రోమా 5:12-21 క్రొ.ని. సాంప్రదాయ వాక్యభాగాలలో పా.ని. ప్రోద్బలము ఉండినట్లు కనిపిస్తున్నది.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 3:14-19**

**14అందుకు దేవుడైన యెహోవా సర్పముతో నీవు దీని చేసినందున పశువులన్నిటిలోను భూజంతువు లన్నిటిలోను నీవు శపించ బడినదానివై నీ కడుపుతో ప్రాకుచు నీవు బ్రదుకు దినములన్నియు మన్ను తిందువు. 15మరియు నీకును స్త్రీకిని నీ సంతాన మునకును ఆమె సంతానమునకును వైరము కలుగజేసెదను. అది నిన్ను తలమీద కొట్టును; నీవు దానిని మడిమె మీద కొట్టుదువని చెప్పెను. 16ఆయన స్త్రీతో నీ ప్రయాసమును నీ గర్భవేదనను నేను మిక్కిలి హెచ్చించెదను; వేదనతో పిల్లలను కందువు; నీ భర్తయెడల నీకు వాంఛ కలుగును; అతడు నిన్ను ఏలునని చెప్పెను. 17ఆయన ఆదాముతో నీవు నీ భార్యమాట విని తినవద్దని నేను నీ కాజ్ఞాపించిన వృక్షఫలములు తింటివి గనుక నీ నిమిత్తము నేల శపింపబడియున్నది; ప్రయాసముతోనే నీవు బ్రదుకు దినములన్నియు దాని పంట తిందువు; 18అది ముండ్ల తుప్పలను గచ్చపొదలను నీకు మొలిపించును; పొలములోని పంట తిందువు; 19నీవు నేలకు తిరిగి చేరువరకు నీ ముఖపు చెమట కార్చి ఆహారము తిందువు; ఏల యనగా నేలనుండి నీవు తీయబడితివి; నీవు మన్నే గనుక తిరిగి మన్నైపోదువని చెప్పెను.**

**3:14 "ప్రభువైన దేవుడు"** ఈ పదము దేవుని కొరకు ఇవ్వబడిన పా.ని.లోని యెహోవా మరియు ఎలోహిమ్ అనే రెండు ప్రధాన పదాల కలయిక. 2:4లోని నోట్ చూడుము.

▣ **"సర్పముతో చెప్పెను"** ఆదాము, హవ్వలతో ప్రశ్నలను అడిగినట్లు దేవుడు సర్పముతో అడగలేదు. ఒక దుష్టత్వానికి పరికరముగా గానే సాతాను తీర్పుతీర్చబడెను.

▣ **"పశువులన్నిటిలోను భూజంతువు లన్నిటిలోను నీవు శపించ బడినదానివై"** క్రియాపదము (బడిబి 76, కెబి 91) ఒక క్వాల్ పాసివ్ పార్టిసిపుల్. ఇప్పటికే అన్ని పశువులు (ఆవులు మాత్రమే కాదు, అన్ని భూజంతువులు కావచ్చు) శపింపబడి ఉన్నాయని కాదు. ఇక్కడ "కంటే" అంటే "పశువులులో నుండి" అని అర్థము. రబ్బీలు ఇది జంతువులు గర్భధారణ ఉన్న సమయానికి వర్సెస్ సర్పమును సూచిస్తున్నది అంటారు. ఈ కాలము ఏడు సంవత్సరాలు అని తల్మాడు చెప్పుతున్నది.

▣ **"నీ కడుపుతో ప్రాకుచు"** కడుపుతో ప్రాకే ఏ ప్రాణిసైనా హెబ్రీయులు అపవిత్రముగా భావిస్తారు (చూ. లేవీ. 11:42). రబ్బీలు ఇది ఎప్పటికీ ప్రాకేటట్లు దీని కాళ్ళను తీసేశాడు అని అంటారు, అయితే ఇది ఆ.కా. 9:13లో ఇంద్రధనుస్సు గుర్తు లాంటిదే, ఎప్పటికీ అలాగే ఉంటుంది, కానీ దేవుని ద్వారా ప్రత్యేక పద్ధతిలో వాడబడుటను బట్టి దీనికి అర్థము చేకూర్చబడింది.

▣ **"నీవు బ్రదుకు దినములన్నియు మన్ను తిందువు"** ఇది మోషే 65:25 వచనాన్ని సూచిస్తున్నది. వాస్తవానికి స్వయాన సర్పాన్నే దేవుడు శపించినట్లు అనిపిస్తున్నది. ఈ వచనము ఓటమి, అవమానాలను సూచించడానికి బైబిలులో ఉపయోగించిన ఉపమానాలంకారము కావచ్చు (చూ. కీర్త. 79:9; యెషయా 49:23; మలాకీ 7:17). ఇందులోని రెండు ఇంపర్ఫెక్టులు జుసివ్ భావముతో ఉపయోగించబడ్డాయి.

**3:15** "వైరము కలుగజేసెదను" వ్యక్తుల మధ్యలోని విరోధాన్ని (బిడిబి 33) చెప్పడానికి ఈ పదము వాడుతారు. ఇక్కడ సాతానును ఉద్దేశించి దేవుడు తన తీర్పును చెప్పనట్లుంది, సర్పాన్ని కాదు (చూ. ప్రకటన 12:9; 20:2). వెర్న ఎస్. పోలిత్రెస్ యొక్క "ది ప్రెజెన్స్ ఆఫ్ గాడ్ క్వాలిఫైయింగ్ అవర్ నోషన్స్ ఆఫ్ గ్రామాటికల్-హిస్టారికల్ ఇంటర్ప్రెటేషన్: జనసిస్ 3:15,జె ఇ టి ఎస్, వా. 50.1, 87-103 పేజీలు చూడుము).

▣ **"నీకును స్త్రీకిని నీ సంతాన మునకును ఆమె సంతానమునకును"** ఈ వచనాన్ని గురించి విశ్లేషకుల మధ్యలో అనేక వాదాలు ఉన్నాయి. శాస్త్రబద్ధమైన అంశాలలో ఇది సాతాను (చూ. మత్తయి 13:38; యోహాను 8:44) సంతానానికి (అది., "విత్తనము" బిడిబి 282) మెస్సయ సంతానానికి (చూ. ఇరేనియస్) అన్నట్లు ఉంది. అయితే ఆ తరువాత వచ్చిన వాక్యములో "అతని" మరియు "నీ" అనే ఏకవచనాలు ఉన్నాయి కనుక ఇది రాబోవు మెస్సయ యొక్క విమోచన క్రియలో దేవునికి, సాతానుకు మధ్యలో ఉండబోవు ఘర్షణను ఇది సూచిస్తున్నది (చూ. ఇరేనియస్). దీని శాఖోపశాఖలను ఆదాము హవ్వలు అర్థము చేసికొని ఉండరు అనేది స్పష్టము, అలాగే మోషే ద్వితీ. 18:18లో తన కంటె మించిన ప్రవక్త రాబోతున్నాడిని గ్రహించినా, ఈ విషయాన్ని అర్థము చేసికొని ఉండకపోవచ్చు. బహుశా ఇది కన్యక గర్భమునకు ఇది సూచన కావచ్చు అని నేను తలంచుచున్నాను, ఈ విషయము ఖచ్చితంగా దీనిని వ్రాసిన మానవ గ్రంధకర్తకు సహితము తెలియక పోవుచ్చు, అయితే దైవ గ్రంధకర్త (పరిశుద్ధాత్మ) కు తెలుసు. మానవ పతనము స్త్రీ యొక్క భావావేశాలను బట్టి జరిగినను, పరిశుద్ధాత్మ ద్వారా మెస్సయ అనే మానవాతీత అంశానికి ఒక స్త్రీ విధేయతను బట్టి విమోచన క్రియ జరిగింది (చూ. యెషయా 7:14; మత్తయి 1:18-25; లూకా 1:26-38, *ఎ గైడ్ టు బిబ్లికల్ ప్రాఫెసీ*, 78 మరియు 80 పేజీలు చూడుము). ప్రాచీన భాషాంతరములో "ఆయన" అనే పదము ఆ తరువాత వచ్చిన వచనములో "ఆమె"గా మారింది. ఇది పూర్తిగా సరైనది కాకపోయినా, ఇది పూర్తి ప్రాముఖ్యత మర్మమును తెలియజేస్తున్నట్లు ఉంది.

చారిత్రిక నెరవేర్పుగా యేసు కన్యకకు జన్మించేంతవరకు ఈ ప్రవచనము పూర్తిగా అవగాహనకు రాలేదు, ఇదే విశ్లేషణను గురించే ఆ.కా. 1 మరియు 2 వ. అధ్యాయాలలో చెప్పబడి ఉంది. విజ్ఞానశాస్త్రము యొక్క అధ్యయన కొనసాగింపు దేవుని యొక్క సృష్టి కార్యాల చిక్కు

మరియు అంతర్గత సంబంధాలను గురించి మన భూమి తెలియజేస్తుండగా, చరిత్ర బయలుపాలు యొక్క విశ్వాస్యతను ప్రకటించుచున్నది! ఇక్కడ వివాదము లేదు, కేవలము దేవుని కార్యాల పట్ల మానవుడు మరికొంత అవగాహనను పెంపొందించుకొనడమే!

▣

**ఎస్ ఎ ఎస్ బి** **"ఆయన నీ తల మీద చితుక బాదుతాడు"**

**ఎస్ కె జె వి** **"ఆయన నీ తలను చితుక కొట్టతాడు"**

**ఎస్ ఆర్ ఎస్ వి** **"ఆయన నీ తలను కొట్టుతాడు"**

**టి ఇ వి** **"ఆమె సంతానము నీ తలను నలుగగొట్టతారు"**

**ఎస్ జె బి** **"అది నీ తలను చితుక కొట్టుతుంది"**

"చితుకకొట్టడము" అనే పదము "నలుగగొట్టడము", "దంచడము", "కొట్టివేయడము", "పిండిచేయడము", లేక "కొట్టడము" అనే అర్థాలను కూడా ఇస్తున్నది (బిడిబి 1003, కెబి 1446, *క్వాల్* ఇంపెర్ఫెక్టు, రెండు పర్యాయాలు ఉపయోగించబడింది, చూ. యోబు 9:17). ఏకవచన వ్యక్తిగత సర్వనామమును గమనించుము (చూ. రోమా 16:20). పోరాటము తుదకు ప్రతి వ్యక్తికి వ్యక్తిగతము వరకు వస్తుంది.

▣

**ఎస్ ఎ ఎస్ బి** **"మరియు నీవు ఆయన మెడిమ మీద కాటు వేస్తావు"**

**ఎస్ ఎ జె వి** **"మరియు ఆయన మెడిమను నీవు కాటువేస్తావు"**

**ఎస్ ఆర్ ఎస్ వి** **"మరియు ఆయన మెడిమను నీవు కొట్టతావు"**

**టి ఇ వి** **"మరియు నీవు ఆమె సంతానము యొక్క మెడిమను కరుస్తావు"**

ఇదే క్రియ (బిడిబి 1003, కెబి 1446, *క్వాల్* ఇంపర్ఫెక్టు) ఇద్దరికి ఉపయోగించబడింది, అయితే ఈ వ్యవహారములో సాతాను అత్యంత నీచ స్థితిని పొందుతుంది. క్రొ.ని. దృక్పథ కోణము నుండి చూస్తే ఇది శిలువ మరణాన్ని సూచిస్తున్నట్లుంది.

**3:16 "స్త్రీతో చెప్పెను"** ఇక్కడ నాలుగు ప్రధాన అంశాలు ఉన్నట్లున్నాయి: (1) ప్రసవ సమయ నొప్పిని అధికము చేయడము (ఇదే క్రియ, బిడిబి 915, కెబి 176కు *హిఫిలీ* ఇన్ఫినిటివ్ మరియు ఒక *హిఫిల్* ఇంపర్ఫెక్ట్ ఉంది); (2) పెంచడానికి చాలా మంది పిల్లలు; (3) పిల్లలను పెంచడానికి వచ్చే సమస్యలు; (4) భర్త ఆధిపత్యము. హవ్వ తిరుగుబాటు వలన ఇవి ఎలా ఆమెకు సంబంధించాయో చూద్దాము: (1) ఆమె స్వేచ్ఛగా ఉండాలను కొంది, అయితే ఇప్పుడు ఆమె పూర్తిగా భర్త మీద ఆధారపడవలసి వచ్చింది (దేవుని మీద కాదు); (బి) నిషేదింపబడిన పండు నుండి ఆమె ఆనందాన్ని, ఆహ్లాదాన్ని పొందాలను కొంది, అయితే మామూలు జీవితములో కూడా బాధ పడావలసి వచ్చింది. పురుషుడు మరియు స్త్రీ మధ్య పతనమైన సంబంధాన్ని ఒక సిద్ధాంత చిహ్నముగా క్రొ.ని. అర్థము చేసికొంది (చూ. 1 తిమోతి 2:9-15). మనము ఎవరైతే క్రీస్తులో ఉన్నామో, 1 కొరింథీ. 11:11; గలతీ. 3:28, కొన్ని విధాల ఆదామోలో ఏమిగా ఉన్నామో, ఎఫెసీ. 5:22; కొలసీ. 3:18; 1 పేతురు 3:1 అనే వాటి మధ్య మనము సమన్వయించుకోవాలి.

ఈ విషయము మీద హీబ్రూ పాఠ్యములో కొంత గజిబిజీ నెలకొని ఉంది. ఇక్కడ భాషాంతరము చేయబడిన పదము నేరుగా "ప్రసవము". హీబ్రూ అక్షరాల ప్రకారము "పడుకొని వేచి ఉండు" అనే అర్థానిస్తున్నది, ఇది పిల్లలను సాతాను శోధించుటకు అని సూచిస్తున్నది (చూ. *హార్డ్ సేయింగ్స్ ఆఫ్ ది బైబిలు,* 90-99 పేజీలు).

▣ **"నీ భర్తయెడల నీకు వాంఛ కలుగును"** హీబ్రూ పదము ఇక్కడ "కోరిక" లేక "ఎదురుచూపు" (బిడిబి 1003, కెబి 1801) గా తర్జుమా చేయబడింది. వాల్టర్ కైసర్ "తిరుగుటకు", బహుశా "అధికారము చెలాయించుటకు" (చూ. ఆ.కా. 4:7) అనే అర్థాలను కూడా ఇవ్వగలదని

నొక్కి చెప్పుతున్నాడు. హవ్వ యెహోవా నుండి వైదొలిగింది. ఇప్పుడు తన ఎప్పుడూ పరిస్థితులను తన వైపుకు అనుకూలపరచుకొనే భర్త వైపుకు ఎల్లపుడూ తిరగుటే ఆమెకున్న శిక్ష. (చూ. *హార్డ్ సేయింగ్స్ ఆఫ్ ది బైబిల్,* ఐ వి పి 97-98 పేజీలు).

▣ **"అతడు నిన్ను ఏలునని చెప్పెను"** క్రియ (బిడిబి 605, కెబి 647) *క్వాల్* ఇంపర్ఫెక్టుగా ఉంది. పతనానికి ఇది ప్రతిఫలము, దేవుని సహాయమువలె కనిపిస్తున్నది, పురుషుల పాపపు స్వభావాన్ని ప్రాముఖ్యముగా పరిగణించినట్లుంది. అసూయ, మానభంగము, విడాకులు, దైవరహిత అధికారాలు మానవ లైగిక స్వభావాలుగా పేర్కొనబడినది! మనము మృగాల వంటి వారమైనాము. లైంగిక వాంఛలకు తోడు అహం అనే సమస్య తోడైంది!

**3:17 "నీవు నీ భార్యమాట విని"** ఆదాము దేవుని మాట విని ఉండవలసింది, అయితే ఆయన తన భార్య మాట విని దేవుడు ప్రత్యేకముగా ఇచ్చిన ఆజ్ఞను బద్ధలుకొట్టాడు (చూ. 2:15-17).

▣ **"నీ నిమిత్తము నేల శపింపబడియున్నది"** క్రియ (బిడిబి 76, కెబి 91, *క్వాల్* పాసివ్ పార్టిసిపుల్) అర్ధము దీవెనకు వ్యతిరేకమైనది. ఇక నుండి భూమి సంమృద్ధిగా, స్వేచ్ఛగా పండించదు. ఇప్పుడు ఉంటున్న నేల దేవుని అభీష్టానుసారమైంది కాదు!

"ఆదాము" (*ఏదమ్*, బిడిబా 9) మరియు "నేల" (*అడమహ*, బిడిబి 9) పదాలపై పదవిన్యాసము కలదు. రెండింటికి ఒకే మూలార్ధము. రోమా 8:18-23లో మానవ పతనము వలన ఏర్పడిన పరిణామాలను మనము చూడగలము.

ఇది ఇంకా ఏదేను వనమునకు బయట ఉన్న ప్రకృతిని కూడా ఇది సూచిస్తున్నదన్న ఒక వాదనకూడా ఉంది. వారి తిరుగుబాటు తరువాత ఆదాము, హవ్వ దేవుడు ప్రత్యేకించి ఇచ్చిన స్థలము నుండి ఒక వాస్తవిక వేటగాడు/కూర్చేవాని యొక్క భయంకరమైన ప్రపంచములోనికి పంపబడ్డాడు.

▣ **"ప్రయాసముతోనే నీవు బ్రదుకు దినములన్నియు దాని పంట తిందువు"** పతనము కాకమునుపు ఆదాము తోటను బద్రపరచే పని ఇవ్వబడ్డాడు (చూ. 2:15), ఇది తన స్వాధీనాధికారానికి గుర్తుగా ఉండినది, అయితే ఇప్పుడు ఈ కార్యభారము ఎప్పటికీ అంతము కాని అలసట, పునర్వృక్తత, తప్పనిసరై పోయింది (అది., "ప్రయాస" బిడిబి 781). మానవుడు ఎంత శ్రమించినా, నేల చాలా తక్కువ పంటనే పండిస్తుంది (చూ. 18వ. వచనము).

ఈ ప్రారంభ అధ్యాయాలలో "తిను" (బిడిబి 37, కెబి 46) ఎన్ని సార్లు ఉపయోగింపబడిందో గమనించండి (చూ. 2:16,17; 3:1,2,3,6,11,12,13,14,17 [రెండుసార్లు], 18,19,22)! ఇది విస్తారతకు, శాపానికి రెంటికి సంబంధించి ఉంది.

**3:19 "నీవు నేలకు తిరిగి చేరువరకు . . ఏల యనగా నేలనుండి నీవు తీయబడితివి"** ఇది ప్రత్యక్షముగా ఆదాము పతనము, ఆత్మ మరణము (3వ. అధ్యాయము) మరియు భౌతిక మరణాల (5వ. అధ్యాయము) మధ్య సంబంధము కలిగి ఉంది. దేవుడు నమ్మదగినవాడు. వారు మారణాన్ని దాన్ని శాఖలతో పాటు అనుభవించాలి, వారు అనుభవించారు!

▣ **"నీవు మన్నే"** (చూ. ఆ.కా. 2:7).

### పదము మరియు వచనాల అధ్యయనము

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 18:1-4**

**[20]ఆదాము తన భార్యకు హవ్వ అని పేరు పెట్టెను. ఏలయనగా ఆమె జీవముగల ప్రతివానికిని తల్లి. [21]దేవుడైన యెహోవా ఆదామునకును**

**అతని భార్యకును చర్మపు చొక్కాయిలను చేయించి వారికి తొడిగించెను.**

**3:20 ''ఆదాము తన భార్యకు హవ్వ అని పేరు పెట్టెను. ఏలయనగా ఆమె జీవముగల ప్రతివానికిని తల్లి''** తన భార్యకు పేరు పెట్టుట వలన భర్తకు భార్యపై ఉన్న అధికారానికి ఇది గుర్తుగా ఉంది. శబ్దలక్షణాన్ని బట్టి, "హవ్వ" (హవ్వా), "జీవించి ఉండుట" (హేయా) అనే రెండుపదాలు ఒకటిగానే ఉన్నాయి, బహుశా ఇది అందరికి తెలిసిన హీబ్రూ పద విన్యాసము కూడా కావచ్చు. ఆదాము, హవ్వ, కయూను-నోడ్ మీద ఉన్న ఈ పద విన్యాసాలు ఈ ఆది వృత్తాంతాలలోని సాహిత్య లక్షణాలను తెలుపుతున్నాయి. ఆమె "జీవితము" అనే అర్థాన్నిచ్చే "హవ్వ"గా ఉండి, జీవితానికి బదులు మారణాన్ని తెచ్చిపెట్టింది.

**3:21** మానవాళి కొరకు ఏదేను తోటలో బయట వాతావరణము మరియు/లేక ఇతర తీవ్ర మార్పులు చోటు చేసికొంటే తప్ప మానవులకు ఈ అసహజ దుస్తుల అవసరము ఉండదు.

మానవుల యొక్క అవసర నిమిత్తము దేవుడు నిర్మాణము చేసిన ఈ మొదటి మరణము, స్పష్టముగా దేవుని శ్రద్ధ, అనుగ్రహాలను, అలాగే తీర్పు, దాని పరిణామాల వాస్తవికతను తెలుపుతున్నాయి! (క్రింద ఇవ్వబడిన ప్రత్యేక అంశము చూడుము)

**ప్రత్యేక అంశము: దేవుడు ఎందుకు ఆదాము హవ్వలకు జంతు చర్మాలతో బట్టలు తొడిగించాడు**

ఎ. ఏదేనుకు బయట చాలా కఠోరముగా ఉన్న జీవితానికి తగినట్లు

బి. నగ్నముగా ఉన్నామనే వారి సిగ్గు భావాన్ని కప్పుకోవడానికి

సి. మానవ అవసరాలకు జంతువులను అధికారికంగా ఉపయోగించుకోవచ్చు అని చూపడానికి

డి. మానవుడు చేసికొన్న జాగ్రత్తకు దేవుడిచ్చిన జాగ్రత్తకు తేడా తెలియజేయడానికి

ఇ. వారికి రాబోయే సొంత మరణాన్ని గుర్తుచేయడానికి (చూ. ఆ.కా. 5)

ఎఫ్. ఒక నూతన వస్త్రముగా క్రీస్తు యొక్క నీతిని మనకు అనుగ్రహించబోయే సంఘటనకు ఒక సాదృశ్యముగా (చూ. రోమా. 13:14; గలతీ. 3:27; ఎఫెసీ. 4:24; కొలస్సీ. 3:8,10,12,14; యాకోబు 1:21; 1 పేతురు 2:1)

జి. పతనమైనప్పటికి, మానవాళి పట్ల దేవుని కున్న నిరంతర ప్రేమ, అనుగ్రాహాలను గురించి తెలపడానికి

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 3:22-24**

**[22]అప్పుడు దేవుడైన యెహోవాఇదిగో మంచి చెడ్డ లను ఎరుగునట్లు, ఆదాము మనలో ఒకనివంటివాడాయెను. కాబట్టి అతడు ఒక వేళ తన చెయ్యి చాచి జీవ వృక్షఫలమును కూడ తీసికొని తిని నిరంతరము జీవించునమోనని [23]దేవుడైన యెహోవా అతడు ఏ నేలనుండి తీయబడెనో దాని సేద్యపరచుటకు ఏదెను తోటలోనుండి అతని పంపివేసెను. [24]అప్పుడాయన ఆదామును వెళ్లగొట్టి ఏదెను తోటకు తూర్పుదిక్కున కెరూబులను, జీవవృక్షమునకు పోవు మార్గమును కాచుటకు ఇటు అటు తిరుగుచున్న ఖడ్గజ్వాలను నిలువబెట్టెను.**

**3:22 "ఆదాము మనలో ఒకనివంటివాడాయెను"** ఆదికాండము లోని ఈ బహువచనాన్ని బట్టి అనేక వివాదాలు ఉన్నాయి (చూ. 1:26; 3:22; 11:7). 22వ. వచనము ఏకవచనముతో ప్రారంభమై, బహువచనముగా మారింది. లేఖనాలను మనము విశ్లేషణాత్మక లేఖనాలుగా అంగీకరిస్తే, ఇది స్పష్టముగా త్రియేకదేవుని సూచిస్తున్నది, హీబ్రూ వ్యాకరణాత్మక నిర్మాణమైన గౌరవానికి వాడే బహువచనము కాదు. అయినా ఇది (1) దేవదూత గణాలు (చూ. 1 రాజులు 22:19), (2) కీర్త. 110:1,లోని ఇద్దరు దైవజనులు, లేక ఇంకా చెప్పాలంటే (3) ప్రభువు దూత అని పిలువబడే మానవావతారుడైన దైవము; అనేక ఉదాహరణలో ఒకటి, నిర్గ. 3:2,4లోని మండుతున్న పొదను చూడండి.

▣ **"జీవ వృక్షము"** ఇంతకు మును మనము గమనించినట్లు, పురాతన తూర్పు ప్రాంత సృష్టి వృత్తాంతాలలో జీవ వృక్షము సాధారణముగ ఉండేది. మానవులను ఇక్కడ నుండి తప్పించడానికి కారణము వీరిపట్ల దేవుళ్ళకున్న అసూయ కాదు, కానీ ఈ ప్రస్తుత పతనమైన స్థితిలో వీరు నిరంతరము బ్రతకడము వారికి శాపమవుతుంది.

▣ **"నిరంతరము జీవించడము"** క్రింద ఇవ్వబడిన ప్రత్యేక అంశాన్ని చూడండి.

**ప్రత్యేక అంశము: *'ఓలమ్* (నిరంతరము)**

*'ఓలమ్* అనే పదము చాలా సర్వసాధారణమైన (దాదాపు 400 సార్లుకు పైగా ఉపయోగించబడింది) పదము (బిడిబి 761, కెబి 798). చాలా సార్లు కాల కొలమానము అనే భావముతో, ప్రాముఖ్యము ఉపయోగించిన ప్రతిసారి ఇది సూచించే విషయముతో జతచేయబడి ప్రయోగింపబడింది.

ఎ. గతించిన కాలము (ఉదాహరణలు మాత్రమే)
1. "వృద్ధ నాయకులు," ఆ.కా. 6:4
2. "పర్వతాలు, కొండలు," ఆ.కా. 49:26
3. "గడిచిన తరాలు," ద్వితీ. 32:7
4. "పితరులు", యెహోషువా 24:2
5. "పాత రోజులు" యెషయా 51:9

బి. జీవితకాలము కొనసాగించుట కొరకు (ఉదాహరణలు మాత్రమే)
1. "నీయందు నిరంతరము విశ్వాసముంచుట" (అది., మోషే), నిర్గ. 19:9
2. "నిరంతరము బానిస", ద్వితీ. 15:17; 1 సమూ. 27:12
3. "నీ దినముల యందంతట", ద్వితీ. 23:6
4. సమూయేలు "నిరంతరము ఇక్కడే ఉండు", 1 సమూ. 1:22
5. రాజు "నిరంతరము జీవించును," 1 రాజులు 1:31; నెహెమ్యా 2:3; కీర్త. 21:4
6. "ప్రభువు నిత్యము దీవించును", కీర్త. 115:18; 145:1-2
7. "నిరంతరము పాడుచు", కీర్త. 89:1; 115:18; 145:1-2
8. "ఎప్పటికీ గర్భము" (అలంకారము), యిర్మయా 20:17
9. వీలైతే సామెతలు 10:25ను కూడా చెప్పచ్చు

సి. బ్రతుకును కొనసాగించడము (అయితే సహజమైన హద్దులతో)
1. మానవులు నిరంతరము జీవిస్తారు, ఆ.కా. 3:22
2. భూమి, కీర్త. 78:69; 104:5; 148:6; ప్రసంగి 1:4 (చూ. 2 పేతురు 3:10)

3. అహరోను యాజకత్వము, నిర్గ. 29:9; 40:15 (చూ. 1 సమూ. 2:30)

4. సబ్బాతు, నిర్గ. 31:16-17

5. విందు దినాలు, నిర్గ. 12:14,17,24; లేవీ. 16:29,31,24; 23:14,21,41

6. సున్నతి, ఆ.కా. 17:13 (చూ. రోమా 2:28-29)

7. వాగ్దాన భూమి, ఆ.కా. 13:15; 17:18; 48:4; నిర్గ. 32:13 (చూ. దేశ బహిష్కరణ)

8. నాశనము చేయబడ్డ పట్టణాలు, యెషయా 25:2; 32:14; 34:10)

డి. నియమబద్ధ ఒడంబడికలు

1. అబ్రహాము, ఆ.కా. 17:7,8,13,19

2. ఇశ్రాయేలు, ద్వితీ. 5:29; 12:28

3. దావీదు, 2 సమూ. 7:13,16,25,29; కీర్త. 2,4

4. ఇశ్రాయేలు, న్యాయ. 2:1 (చూ. గలతీ. 3)

ఇ. నియబద్ధము కాని ఒడంబడికలు

1. నోవాహు, ఆ.కా. 9:12,16

2. క్రొత్త ఒడంబడిక, యెషయా 55:3; యిర్మియా 32:40; 50:5 (అది., యిర్మియా 31:31-34; యెహెజ్కేలు 36:22-30)

ఎఫ్. స్వయాన దేవుడే

1. తన ఉనికి, ఆ.కా. 21:33; ద్వితీ. 32:40; కీర్త. 90:2; 93:2; యెషయా 40:28; దాని. 12:7

2. తన నామము, నిర్గ. 3:15; కీర్త. 135:13

3. తన పాలన, నిర్గ. 15:18; కీర్త. 45:6; 66:7; యిర్మియా 10:10; మీకా 4:7

4. తన వాక్యము, కీర్త. 119:89, 160; యెషయా 40:8; 59:21

5. తన కరుణకటాక్షాలు, కీర్త. 25:6; 89:2; 103:17; 118:1-4,29; యిర్మియా 33:1

జి. తన మెస్సయ

1. తన నామము, కీర్త. 72:17,19

2. నిరంతర దీవెన, కీర్త. 45:2,17; 89:52

3. పరిపాలన, కీర్త. 89:36,37; యెషయా 9:7

4. యాజకుడు, కీర్త. 110:4

5. పూర్వ ఉనికి, మలాకీ 5:2

హెచ్. క్రొత్త యుగ జీవితము

1. నిరంతర జీవితము, దాని. 12:2

2. నిరంతర తిరస్కారము, దాని. 12:2

3. ఇంక కన్నీరు ఉండదు, యెషయా 65:19 (ప్రకటన 21:4)

4. సూర్యుడు ఉండడు, యెషయా 60:19-20 (ప్రకటన 21:23)

ఎన్ ఐ వి లో ఈ హెబ్రూ పదాన్ని తర్జుమా చేయడానికి ఎన్ని పదారు ఉపయోగించారో గమనించండి

1. నిరంతరము

2 పాత, పాతవి

3. ఎప్పటికీ ఉండిపోయే

4. నిత్యము
5. నిలచి ఉండే
7. జీవితాంతము
8. ఎప్పటికీ
9. క్రమంగా
10. శాశ్వతము
11. ఎప్పటికైనా
12. పురాతన, పురాతన కాలము
13. ముగింపులేని
14. నిరంతరము
15. చాలా చివరకు
16. ఎక్కువ కాలము
17. ఎంతో కాలము మునుపు

**3:23 "ఏదెను తోటలోనుండి అతని పంపివేసెను"** వ్యతిరేకార్థమిస్తున్న ఈ క్రియా పదము (బిడిబి 1081, కెబి 1511, *పియెల్* ఇంపెర్ఫెక్టు) చాలా తీవ్రమైనది. ద్వితీ. 21:14లో ఇది విడాకులను, 1 రాజులు 9:7లో ఇశ్రాయేలీ జనము పైన తీర్పును ఇది సూచిస్తున్నది.

**3:24 "కెరూబులు"** ఇవి రెక్కలున్న దూత సంబంధిత ప్రాణులు (బిడిబి 5000), మానవుని తోటలోనికి రానీయకుండ కాపాడడానికి ఇవి ఉంచబడ్డాయి. ఇవి ఆ తరువాత ప్రత్యక్షపు గుడారము/దేవాలయ కార్వకలాపాలలో కనిపించాయి. వాస్తవానికి తోట కాపాడబడుతున్నదంటే, ఇది ఒక ప్రత్యేక స్థలము, ఒక ప్రత్యేకించబడిన వాతావరణగా ఉన్నట్లు తెలియజెప్పుతున్నది, అయితే ఇది ఇప్పుడు మానవుడు చేరుకోలేనంత దూరములో ఉంది. క్రింద ఇవ్వబడిన ప్రత్యేక అంశము చూడుము.

**ప్రత్యేక అంశము: కెరూబులు**

ఎ. ఉన్న అనేక రకాల దూతలలో ఇవి ఒకటి. ఈ ప్రత్యేకమైన రకము పరిశుద్ధ స్థలాలను కాపాడేవి (చూ. నిర్గ. 25:18-22; 1 రాజులు 8:6-7).

బి. దీని శబ్ధలక్షణాలు ఏవో మనకు అంతగా తెలియదు:

1. అకాడియ ప్రకారము ఇది దేవునికి మానవునికి మధ్య "మధ్యవర్తులు" లేక "అభ్యర్థకులు"
2. హీబ్రూలో ఇది "రథము" మరియు "దేవదూత" లకు సంబంధించిన పదవిన్యాసము కాగల అవకాశము ఉంది (చూ. యెహెజ్కేలు 1:10)
3. దీని అర్థము "ప్రకాశమానమైన ప్రత్యక్షత" అని కొందరంటున్నారు

సి. భౌతిక నిర్మాణము – దీనిని నిర్ధారించడము కష్టము ఎందుకంటే బైబిలు పరంగా విభిన్న వివరణలు, పురాతన తూర్పు సమీప సాహిత్యములో ఇవి జంతు-మానవ నిర్మాణాలు అని ఉంది. కొంతమంది వీరిని ఈ క్రింది వాటికి జతచేసి చూస్తారు:

1. మెసొపొటేమియా యొక్క రెక్కల గుర్రము
2. "గ్రిఫిన్స్" అని పిలువబడే ఐగుప్తు రెక్కలున్న గద్ద-సింహపు రూపము

3. తైరు రాజైన హిరాన్ సింహాసనము పైన ఉన్న రెక్కల ప్రాణులు

4. ఐగుప్తు స్త్రీ రూపమున్న సింహ రాక్షసి, సమరియా యందుకల ఏనుగు దంత ఆకారములోని ఆహాబు రాజు యొక్క అతఃపురము

డి. భౌతిక వివరణ

1. కెరూబు నిర్మాణము యెషయా 6లోని సెరాఫిమ్ లకు సంబంధించబడి ఉంది.

2. విభిన్న నిర్మాణాలకు ఉదాహరణలు

ఎ. ముఖాల సంఖ్య

(1) రెండు – యెహెజ్కేలు 41:18

(2) నాలుగు – యెహెజ్కేలు 1:6, 10; 10:14, 16,21,22

(3) ఒకటి – ప్రకటన 4:7

బి. రెక్కల సంఖ్య

(1) రెండు – 1 రాజులు 6:24

(2) నాలుగు – యెహెజ్కేలు 1:6,11; 2:23; 10:7,8-21

(3) ఆరు (యెషయా 2:2లోని సెరాపులు లాగా) – ప్రకటన 4:8

3. ఇతర లక్షణాలు

ఎ. మానవ చేతులు – యెహెజ్కేటు 1:8; 10:8,21

బి. కాళ్ళు

(1) మోకాలు లేకుండ చక్కగా – యెహెజ్కేలు 1:7

(2) దూడ పాదాలు – యెహెజ్కేలు 1:7

4. కెరూబులు ఎలా ఉంటాయో ఎవ్వరికి తెలియదు అని ఫ్లావియస్ జోసెఫస్ అంగీకరించాడు (చూ. *యాంటిక్విటీస్ ఆఫ్ ది జూస్,* VIII:3:3).

ఇ. బైబిలులో కనిపించిన వీటి స్థలాలు, ఉద్దేశాలు

1. జీవ వృక్షము యొక్క కాపలాదారుడు, ఆ.కా. 3:24 (యెహెజ్కేలు 28:14,16లో సాతానుకు సాదృశ్యముగా ఉపయోగించనట్లుంది.

2. ప్రత్యక్షపు గుడారము యొక్క కాపలాదారుడు

ఎ. మందసము మీద; నిర్గ. 25:18-20; సంఖ్యా 7:89; 1 సమూ. 4:4

బి. ముసుగు మరియు గోడ తెరలపైన వాటి చిత్రీకరణ; నిర్గ. 26:1,31; 36:8,35

3. సొలోమోను దేవాలయము యొక్క కాపలాదారుడు

ఎ. అతి పరిశుద్ధలు స్థలములో రెండు పెద్ద కెరూబులు చిత్రించబడి ఉన్నాయి; 1 రాజులు 6:23-28; 8:6-7; 2 దిన. 3:10-14; 5:7-9

బి. గర్భగుడి లోపలి గోడలమీద; 1 రాజులు 6:29,35; 2 దిన. 3:7

సి. అనేక తొట్టిలతో కలిసి ఉన్న ఫలకల పైన

4. యెహెజ్కేలు దేవాలయ కాపాలాదారుడు

ఎ. గోడలమీద, తలుపులు మీద చెక్కి ఉండడము; యెహెజ్కేలు 41:18-20, 25

5. దైవాన్ని ఒక స్థలము నుండి మరొక స్థలానిక తీసికవెళ్ళుటకు సంబంధించి

ఎ. బహుశా గాలికి ఒక సాదృశ్యముగా ఉండే వీలుంది; 2 సమూ. 22:11; కీర్త. 18:10; 104:3-4; యెషయా 19:1

బి. దేవుని సింహాసానికి కాపలాదారుడు; కీర్త. 80:1; 99:1; యెషయా 37:16

సి. మోసుకపోతగిన దేవుని రథ సింహాసానికి కాపలాదారుడు; యెహెజ్కేలు 1:4-28; 10:3-22; 1 దిన. 28:18

6. హేరోదు దేవాలయము

ఎ. గోడల మీద చిత్రించి ఉండటము (అది., కాపాలాదారుడు చూ. తల్మాడు "యోమ" 54ఎ)

7. బయలుపరచబడ్డ సింహాసన దృశ్యము (కాపలాదారుడు చూ. ప్రకటన 4-5)

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

ఇది అధ్యయనము చేయుటకు ఒక మార్గదర్శిక వ్యాఖ్యానముు అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతి ఒక్కరు మనము కలిగి ఉన్న కాంతిలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవుు బైబిలుు పరిశుద్ధాత్మ ప్రధానమైన వారు. నీవు దీనిని వాఖ్యానకర్త కొరకు వదులుకో కూడదు.

పుస్తక భాగములోని ముఖ్య సమస్యలను నీవు ఆలోచించడానికి వీలుగా ఈ చర్చించుకొనే ప్రశ్నలు ఇవ్వబడ్డాయి. ఇవి మెదడుకు మేతే తప్పు ఇవే సరైనవని కాదు.

1. ఇంతా ఒక అలంకారము, ఇతిహాసము, లేక చారిత్రిక-వృత్తాంతాలుగా ఉందా?
2. సర్పము యధాతధమా, ఇది మాట్లాడిందా?
3. సాతాను చేత సర్పము శక్తితో నింపబడి, దానిచేత ఆవరించబడింది; ఒకవేళ అయితే, ఎలా, ఎందుకు?
4. ఆదాము హవ్వలు ఏమి చేస్తారో దేవునికి ముందే తెలుసా? ఒకవేళ తెలిస్తే, దీనిని ఎందుకు జరిగించాడు?
5. సర్పము శోధన యొక్క పెంపుదల స్థాయిలు, దేవుని మీద వేసిన ప్రత్యేక ఆరోపణలను గురించి నీ సొంత వాక్యాలలో తెలుపుము.
6. ఒక ఆత్మ సంబంధిగా దేవునికి శరీరము ఎలా ఉంది?
7. 3వ. అధ్యాయము సాతాను ఈ మన ప్రపంచములో ఉంది అని వివరిస్తున్నదా, మానవ హృదయాలలో అపరాధభావలను ఉంచుతున్నదా? ఒకవేళ ఉంచితే, పా.ని. ఇది పూర్తిగా ఎందుకు వివరించబడలేదు?
8. దేవుని తరుపున మానవుని పరీక్షించాడానికి సర్పము దేవుని సేవకునిగా పరిచేసిందా, లేక ఇది ఇప్పటికే దేవుని మీద తిరుగబాటు చేసి ఉన్నదా (చూ. యోబు 1-2 మరియు జకర్యా 3)?
9. కేవలము సాతానుచే ఉపయోగించకోబడిన జంతువును దేవుడు ఎందుకు తీర్పు తీర్చాడు?
10. 15వ. వచనము కేవలము స్త్రీకి మరియు సర్పాలకు మధ్య ఉన్న భయభ్రాంతులు కలుగజేయడానికా లేక రాబోవు మెస్సయకు ఒక సూచనా?
11. మన ఆధునిక సమాజము పురుషునికి స్త్రీకి మధ్య సమానత్వాన్ని ఉద్ఘాటించుచుండగా, ఒక అంతర్జాతీయ సూత్రముగా 16 వ. వచనాన్ని ఎందు తృణీకరించింది. ఈ వచనము ఇప్పటికీ విలువైనదే, విలువైనది కాదు అని నీవు ఎందుకు విశ్వసిస్తున్నావు?
12. 20వ. వచనము ఆదాము భాగముగా పశ్చాత్తాపము మరియు విశ్వాసమా లేక ఆయన హవ్వ కలిసి వారంతట వారు చేసికోగలమన్న స్వయ ఉద్ఘాటనా?
13. 22 వ. వచనములో దేవుని కొరకు ఉపయోగించబడిన బహువచనాలను గురించి వివరించండి. ఇది త్రియేకత్వానికి ఒక సిద్ధాంత సూచనా లేక మరొకటా? ఎందుకు లేక ఎందుకు కాదు?

# ఆదికాండము 4:1-26

## ఆధునిక తర్జుమాలలోని పేరాగ్రాఫ్ల విభజనలు

| ఎస్ ఎ ఎస్ బి | ఎస్ కె జె వి | ఎస్ ఆర్ ఎస్ వి | టి ఇ వి | ఎస్ జె బి |
|---|---|---|---|---|
| కయీను, హేబేలు | కయీను హేబేలును హత్యచేయుట | కయీను, హేబేలు, సేతు | కయీను, హేబేలు | కయీను, హేబేలు |
| 4:1-8 | 4:1-8 | 4:1-7 | 4:1-7 | 4:1-8 |
| | | 4:8-16 | 4:8 | |
| 4:9-15 | 4:9-15 | | 4:9ఎ | 4:9-16 |
| | | | 4:9బి | |
| | | | 4:10-12 | |
| | | | 4:13-14 | |
| | కయీను కుటుంబము | | 4:15-16 | |
| 4:16 | 4:16-18 | | కయీను వంశము | |
| 4:17-22 | | 4:17-22 | 4:17-22 | 4:17-22 |
| | 4:19-24 | | | |
| 4:23-24 | | 4:23-24 | 4:23-24 | 4:23-24 |
| (23-24) | (23-24) | (23-24) | (23-24) | (23-24) |
| | ఒక క్రొత్త కుమారుడు | | సేతు, ఈనోషు | సేతు, అతని వంశము |
| 4:25-26 | 4:25-26 | 4:25-26 | 4:25-26 | 4:25-26 |

## చదివే చక్రం మూడు (vii పేజీ చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీ బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతిలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు. నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్

2. రెండవ పేరాగ్రాఫ్

3. మూడవ పేరాగ్రాఫ్

4. మొదలుగున్నవి.

## పరిచయము

ఎ. అనేక మంది విశ్లేషకులు 4:1-24 వచనాలు కయీను వంశము ద్వారా తిరుగుబాటు అభివృద్ధిని వివరిస్తుండగా, 4:25-5:32 వచనాలు సేతు వంశము ద్వారా దైవత్వ అభివృద్ధిని వివరిస్తున్నదని నొక్కచెప్పుతున్నారు. ఈ అధ్యాయాలు చూడడము మనకు ఎంతో సహాయపడినప్పటికి, 6:5-6, 11-12,13 వచనాలలో మనుష్యులందరి దుష్టత్వము పూర్తిగా పడిపోయినట్లు చూడగలము.

బి. 4వ. అధ్యాయము ప్రాశ్చాత్య వంశాల పూర్తి వివరణలు కాదని, అయితే ఇది కేవలము ప్రధాన విషయాలను తెలియజేసే తూర్పు ప్రాంత హెబ్రీ వంశానుక్రమాలని అనేక మంది తెలియజేస్తున్నారు. ఆదికాండము 4 తారీఖులను నీవు లెక్కించుతూ పోతే, అవి ఒక దానినొకటి దాటుకొంటూ, కేవలము 2,000 సంవత్సరాలను మాత్రమే లెక్కిస్తాయి. కాబట్టి, అవి ప్రాతినిధ్యము వహిస్తున్న నమూలాలు లేక సాంకేతిక సంఖ్యలు (మత్తయి, లూకాలలోని యేసుకు సంబంధించినట్లు) తప్ప, సంపూర్ణ వంశానుక్రమాలు కావు.

సి. 5వ. అధ్యాయము ఒక మరణ అధ్యాయముగా వివరించబడింది, అయే 21-24 వచనాలు ఈనోకు భాషాంతరములో మానవ విమోచనకు ఒక గొప్ప ఆశాకిరణాలుగా చెప్పబడ్డాయి. ఈ పదాలే ఎలీషా కోసము 2 రాజులు 2:3,5,9,10లో ఉపయోగించబడ్డాయి.

డి. ఆదికాండము 3:8-11:9 తరతరాలకు కొనసాగిన పాపము యొక్క తీవ్రమైన పరిణామాలను బయలుపరుస్తున్నాయి.

ఇ. సేతు వంశమును పత్రీకరణ చేసినంతగా కయీను వంశాన్ని పత్రీకరణ చేయలేదు (అది., తారీఖులు లేక కాలాలు ఇవ్వలేదు). కయీను వంశానుక్రమము పూర్తిగా వరదలలో మరణించారు. బహుశా ఆయన వివాహము చేసికొన్న వ్యక్తిని బట్టి ఇది జరిగి ఉండచ్చు. ద్విపాద, పెద్ద పుర్రెలు ఉన్నవన్ని దేవుని స్వరూపములో లేవు.

## పదము మరియు వచనాల అధ్యయనము

### ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 4:1-8

**1ఆదాము తన భార్యయైన హవ్వను కూడినప్పుడు ఆమె గర్భవతియై కయీనును కని యెహోవా దయవలన నేనొక మనుష్యుని
సంపాదించుకొన్నాననెను. 2తరువాత ఆమె అతని తమ్ముడగు హేబెలును కనెను. హేబెలు గొఱ్ఱల కాపరి; కయీను భూమిని
సేద్యపరచువాడు. 3కొంతకాలమైన తరువాత కయీను పొలముపంటలో కొంత యెహోవాకు అర్పణగా తెచ్చెను. 4హేబెలు కూడ తన మందలో
తొలుచూలున పుట్టిన వాటిలో క్రొవ్విన వాటిని కొన్ని తెచ్చెను. యెహోవా హేబెలును అతని యర్పణను లక్ష్య పెట్టెను; 5కయీనును అతని
యర్పణను ఆయన లక్ష్యపెట్టలేదు. కాబట్టి కయీనుకు మిక్కిలి కోపము వచ్చి అతడు తన ముఖము చిన్నబుచ్చుకొనగా 6యెహోవా
కయీనుతో నీకు కోపమేల? ముఖము చిన్నబుచ్చు కొని యున్నావేమి? 7నీవు సత్క్రియ చేసిన యెడల తలనెత్తుకొనవా? సత్క్రియ
చేయనియెడల వాకిట పాపము పొంచియుండును; నీ యెడల దానికి వాంఛ కలుగును నీవు దానిని ఏలుదువనెను. 8కయీను తన
తమ్ముడైన హేబెలుతో మాటలాడెను. వారు పొలములో ఉన్నప్పుడు కయీను తన తమ్ముడైన హేబెలు మీద పడి అతనిని చంపెను.**

**4:1 "ఆదాము తన భార్యయైన హవ్వను కూడినప్పుడు"** ఉన్నది ఉన్నట్లు చెప్పాలంటే, "హవ్వను ఆదాము ఎరిగెను". హీబ్రూ పదము "ఎరిగెను" అంటే, సన్నిహిత వ్యక్తిగత సంబంధము (బిడిబి 393, కెబి 390, క్వాల్ పెర్ఫెక్టు, చూ. యిర్మయా 1:5). హవ్వతో ఆదాము యొక్కఇదే మొదటి సంపర్క కలియికయో కాదో చెప్పబడలేదు. వారికి ఎంతమంది కలిగారో, ఎప్పుడు కలిగారో బైబిలు చెప్పలేదు. మనకు ముగ్గురి పేర్లు మాత్రమే తెలుసు. క్రొ.ని. పదాలు దేవుని "తెలిసికొనుట" ను విశ్లేషించుటకు ఇది చాలా ప్రాముఖ్యము, ఇది కేవలము వాస్తవిక విషయమే కాదు, విశేషించతగిన వ్యక్తిగత సంబంధమై ఉంది. ప్రధానముగా దేవునితో మానవుల ప్రతిస్పందన ఈ క్రింది వాటితో ముడిపడి ఉంటాయి (1) నమ్మతగిన సత్యాలు, (2) ఆహ్వానింపతగిన వ్యక్తి, (3) నివసించడానికి సరైన జీవితము! క్రింద ఇవ్వబడిన ప్రత్యేక అంశము చూడుము.

**ప్రత్యేక అంశము: తెలిసికొనుట (ముఖ్యముగా ద్వితీయోపదేశకాండమును ఉదాహరణగా తీసికొని)**

హీబ్రూ పదము "ఎరుగుట" (బిడిబి 393)కు క్వాల్ లో చాలా భావాలు ఉన్నాయి (అర్థసంబంధములో).

1. మంచి చెడులను అర్థము చేసికొనుటకు – ఆ.కా. 3:22; ద్వితీ. 1:39; యెషయా 7:14-15; యోనా 4:11
2. అర్థము చేసికొనుటను బట్టి ఎరుగుట – ద్వితీ. 9:2,3,6; 18:21
3. అనుభవాన్ని బట్టి తెలిసికొనుట – ద్వితీ. 3:19; 4:35; 8:2,3,5; 11:2; 20:20; 31:13; యెహోషువా 23:14
4. ఆమోదించుటకు – ద్వితీ. 4:39; 11:2; 29:16
5. వ్యక్తిగతముగా తెలిసికొనుటకు
   - ఎ. ఒక వ్యక్తి – ఆ.కా. 29:5; నిర్గ. 1:8; ద్వితీ. 22:2; 28:35,36; 33:9
   - బి. ఒక దేవుడు – ద్వితీ. 11:28; 13:2,6,13; 28:64; 29:26; 32:17
     యెహోవా – ద్వితీ. 4:35,39; 7:9; 29:6; యెషయా 1:3; 56:10-11
   - సి. లైంగికంగా – ఆ.కా. 4:1,17,25; 24:16; 38:26
6. నేర్చుకొన్న నైపుణ్యత లేక జ్ఞానము – యెషయా 29:11,12; ఆమోసు 5:16
7. తెలివిగా ఉండుట – ద్వితీ. 29:4; సామెతలు 1:2; 4:1; యెషయా 29:24
8. దేవుని జ్ఞానము
   - ఎ. మోషేకు – ద్వితీ. 34:10
   - బి. ఇశ్రాయేలుకు – ద్వితీ. 31:21,27,29

▣ **"కయీను"** కయీను అనే పేరు (క్వాయిన్, బిడిబి 884 III, కెబి 1097, మరియు బిడిబి 888-89) హీబ్రూ పదము "పొందెను" (క్వానిటీ) పైన ఒక శబ్ద విన్యాసమై ఉంది. యెహోవా సహాయాన్ని బట్టి కయీను ఒక ప్రత్యేక బహుమానము అని చెప్పబడినట్లుంది (3:15ను బట్టి ఒక నెరవేర్పుగా కూడా ఉండ అవకాశముంది).

▣ **"యెహోవా దయవలన నేనొక మనుష్యుని"** "మనుష్యుని" అనే తర్జుమా విశేషించి చెప్పడాన్ని సూచిస్తున్నది. కొంతమంది హవ్వకు ఇంతకు మునుపు కుమార్తెలు ఉన్నారని, ఇప్పుడు కుమారుడు కలిగాడని చెప్పుతున్నారు, అయితే ఇది కేవలము ఊహాకల్పనే. 1వ. వచనము యొక్క ముగింపు పదము "ప్రభువు సహాయము వలన" (బిడిబి 86) అనేది ఆ.కా. 3:15-16 ను బట్టి ఇది హవ్వ విశ్వాస వ్యాఖ్య. యెహోవా అని ప్రయోగింపబడడము ఇదే మొదటి సారి. ఆ తరువాత ఇది 4:26లో సేతు వంశస్థుల ఆరాధనలో కనిపిస్తుంది.

**4:2 ''తరువాత ఆమె అతని తమ్ముడగు హేబెలును కనెను''** ఈ వాక్యమును బట్టి 2వ. వచనములో "హవ్వను ఆదాము ఎరుగుట" అనే వాక్యము ఇక్కడ లేదు కనుక కయీను హేబేలు కవల పిల్లలై ఉంటారని రబ్బీలు అంటారు, అయితే ఇది ఇలా ఖచ్చితంగా జరిగి ఉండదు.

▣ **''హేబేలు''** ఈ హీబ్రూ పదానికి "ఊపిరి", "ఆవిరి", లేక "మిధ్య" (బిడిబి 211 II, చూ. ప్రసంగి 1:2). ఈ పేరుకు మూడు అంతర్భావాలు ఉండే అవకాశము ఉంది: (1) ఇది (ఎ) హవ్వ పతన స్థితిని బట్టి ఆమె నిరాశ లేక (బి) ఆయన ఆయుష్కాలము చాలా స్వల్పము అని ముందుగానే తెలుపుటకు ప్రతిబింబము కావచ్చు; (2) అకాడియన్ పదము "కుమారుడు" (*ఇబిల్*) కు ఒక సంబంధము కావచ్చు; (3) మరి కొంతమంది ఇది "బలహీనము" అనే పదానికి సంబంధించి ఉండచ్చు అని అంటున్నారు, ఎందుకంటే అనేక మంది పిల్లల విషయములో హవ్వకు ఉన్న శాపము విషయములో అసంతృప్తి (చూ. ఆ.కా. 3:16).

**4:3 ''కయీను పొలముపంటలో కొంత యెహోవాకు అర్పణగా తెచ్చెను''** ప్రభువుకు అర్పణ కయీను మొదట తీసికొని వచ్చాడు, గమనించండి (బిడిబి 97, కెబి 112; *హిఫిల్* ఇంపర్ఫెక్టు). స్వాస్థ్యముగా పంట, జంతు అర్పణకంటె తక్కువేమీ కాదు. ఏమి ఇచ్చాడనేది కాదు, ఇచ్చిన వాని విశ్వాసమేమిటి అనేది ప్రధానము. బహుశా వారు వారి అర్పణలను ఏదేను తోట ముఖద్వారము దగ్గరకు తీసికొని వచ్చి ఉండచ్చు.

**4:4 ''హేబెలు కూడ తన మందలో తొలుచూలున పుట్టిన వాటిలో క్రొవ్విన వాటిని కొన్ని తెచ్చెను''** "తొలిచూలు" అనేది కీలకమైనట్లుంది (బిడిబి 114). కయీను తన పంట పొలములోనుండి కొంత ధాన్యము తెచ్చినట్లుంది, అయితే హేబేలు తన మందలో నుండి ఉన్నతమైన దానిని తీసికొని వచ్చాడు, ఇది విశ్వాసము, గౌరవ ప్రవర్తనను తెలుపుతున్నది. ఈ ఆది వృత్తాంతాలను మరీ ఎక్కువ అధ్యయనము చేసే విషయములో మనము జాగ్రత్త వహించాలి.

▣

| | |
|---|---|
| **ఎస్ ఎ ఎస్ బి** | **''వారి ఫలవంతమైన భాగాలలో''** |
| **ఎస్ కె జె వి** | **''వారి ఫలవంతమైన''** |
| **ఎస్ ఆర్ ఎస్ వి** | **''వారి ఫలవంతమైన భాగాలలో''** |
| **టి ఇ వి** | **''అందులోని మంచి భాగాలను''** |
| **ఎస్ జె బి** | **''మరియు వారి ఫలవంతమైన వాటిలో కొంత''** |
| **ఎస్ ఇ పి టి** | **''వాటిలోని కొంత ఫలవంతమైన వాటిలో కూడా''** |
| **జె పి ఎస్ ఒ ఎ** | **''ఎన్నిక గల''** |
| **ఎస్ ఇ టి** | **''వాటిలోని ఫలవంతమైన వాటిలో''** |

ఇక్కడ మరియు తరువాత వచ్చిన యూదాతత్వములో, ప్రేగులు మరియు కొవ్వు దీనికి సంబంధించి, ఇవి అల్తారు మీద అర్పించేవారు: (1) అవి బావోద్వేగాలకు స్థావరముగా కనిపిస్తున్నాయి లేక (2) క్రొవ్వు సంపదకు, ఆరోగ్యానికి చిహ్నముగా ఉంది.

ఎస్ ఇ పి టి, జె పి ఎస్ ఒ ఎ, ఎన్ ఇ టి ప్రకారము ఈ వాక్యము బలిపీఠము మీద అర్పించే కొవ్వు పేగులకు సంబంధించనిది కాకుండా, మందలో అత్యున్నతమైనదిగా ఉంది. ఇదే ఈ సందర్భానికి సరైంది.

▣ **''యెహోవా హేబెలును అతని యర్పణను లక్ష్య పెట్టెను''** దీని యదార్ధమైన అర్ధము "చూపు ఉంచుట", ఒక సానుకూల గూడార్ధము (బిడిబి 1043, కెబి 1609, క్వాల్ ఇంపెర్ఫెక్టు, చూ. టి ఇ వి మరియు ఎస్ జె బి). ఎన్నో ఊహాగానాలు ఉన్నప్పటి, ఎలా అన్నది సరిగా

తెలియదు. దేవుడు ఒకని యెడలు సంతోషపడ్డాడు, మరొని యెడలన అసంతృప్తి పొందాడనేది తెలిసిన విషయమే. పురాతన మరియు ఆధునిక వ్యాఖ్యానకులు ఇద్దరు కూడా దేవుడు మొదట హేబేలును ఆ తరువాత ఆయన అర్పణలు అంగీకరించాడని గమనించారు. ఎప్పుడు గాని ఇదే సరైన క్రమము (చూ. హెబ్రీ. 11:4). కయీనుతో ఉన్న సమస్య అతని ప్రవర్తన. దేవుడు తన సారభౌమత్వాన్ని ప్రేమతో చిన్న వాని పైన చూపించాడు, పెద్దవాని పైన కాదు. ఆదికాండము అంతా ఇదే కనిపిస్తుంది.

**4:5 "కయీనుకు మిక్కిలి కోపము వచ్చి"** కయీను ఆవేశాన్ని వివరించడానికి ఇక్కడ చాలా తీవ్రమైన హీబ్రూ పదాలు ఉపయోగించబడ్డాయి (బిడిబి 354, కెబి 351, క్వాల్ ఇంపెర్ఫెక్టు మరయు విశేషణము "మిక్కిలి", బిడిబి 547). ఆయన దేవుని మీద కోపపడ్డాడు అయితే ఆ కోపము తన తమ్మునిమీద చూపించడాన్ని గమనించండి. ఆరాధన మధ్యలో ఉన్న కోప సందర్భము ఇది. బహుశా ఆయన కలవరపడడానికి కారణము ఆయన మొదట అర్పణను తీసికొని వచ్చాడు అని కావచ్చు, అయితే హేబేలు స్వీకరించబడ్డాడు, తన అర్పణ స్వీకరించబడలేదు.

▣ **"అతడు తన ముఖము చిన్న బుచ్చుకొనగా"** ఇక్కడ 5 మరియు 6వ. వచనాలలోని "పడిపోవుట" (బిడిబి 656, కెబి 709) మరియు 7వ. వచనములోని "నీవు ముఖమును ఎత్తుకొని ఉండవా" అనే వాటి మధ్య పద విన్యాసము ఉంది. "పైకెత్తుకొను" (బిడిబి 669, కెబి 724, క్వాల్ ఇన్ఫినేటివ్ కంస్ట్రక్టు, చూ. ఎన్ కె జె వి, ఎన్ ఆర్ ఎస్ వి, టి ఇ వి) అనే పదము "అంగీకరించబడుట" అనే అర్థాన్నిస్తున్నది.

**4:6 "నీకు కోపమేల"** ఇక్కడ మళ్ళీ దేవుడు అనేక ప్రశ్నలు వేస్తున్నాడు, సమాచారము సేకరించడానికి కాదు, ఆ వ్యక్తి తన సొంత భావోద్వేగాలను, ఉద్దేశాలను అర్థము చేసికొనడానికి (చూ. 9 మరియు 3:9,11,13 వచనాలు).

**4:7 "వాకిట పాపము పొంచియుండును"** ఈ వాక్యములో పాపము ఒక క్రూరమృగముగా, ఒకని ఆశలను నాశనము చేసేదాని వలె వ్యక్తీకరించబడింది (చూ. 1 పేతురు 5:8). దెయ్యాలకు ఉపయోగించే "పొంచి" అనే పదముతో అక్కాడియన్ తో సంబంధముండే అవకాశముంది (బిడిబి 918, కెబి 1191, క్వాల్ పార్టిసిపుల్). మన లోకములోని పాపము యొక్క నిజమైన స్వభావమును ఇది తెలియజేస్తున్నది.

▣ **"నీ యెడల దానికి వాంఛ కలుగును"** ఇదే "వాంఛ" (బిడిబి 1003, కెబి 1802) అనే పదము ఆ.కా. 3:16లో కూడా ఉపయోగించబడింది. సాతాను యొక్క ఉద్దేశము మనలను నాశనము చేయుటయే అని ఇది మనకు తెలియజేస్తున్నది (అది., నియంత్రించుటకు" "ఆధీనపరచుకొనుటకు").

▣ **"నీవు దానిని ఏలుదువనెను"** క్రియ (బిడిబి 605, కెబి 647) క్వాల్ ఇంపెర్ఫెక్టులో ఉంది. మనము దాని చేతిలో కీలుబొమ్మ కాదని, దేవుని సహాయముతో సాతానుని పారద్రోలి(చూ. ఎఫెసీ. 6:13; యాకోబు 4:7; 1 పేతురు 5:9), పశ్చాత్తాపము నొంది, తిరిగి స్థిరపడగల సామర్థ్యము మనకుందని ఇది తెలుపుతున్నది! కయీను ఆదాము చేసిన పాపమునకు కట్టబడలేదు (చూ. యెహెజ్కేలు 18:2-4). ఆదాము హవ్వల తిరుగుబాటు వలన మనము ప్రభావితులైనాము కానీ, మన సొంత ఎన్నికలకు మనమే బాధ్యులము.

**4:8 "కయీను తన తమ్ముడైన హేబెలుతో మాటలాడెను"** ఈ వచనాన్ని గురించి ఎన్నో వాదాలు ఉన్నాయి. కొంతమంది హేబేలుకు కయీను 6 మరియు 7 వచనాలలో దేవుడు తనతో చెప్పినవాటిని గురించి చెప్పాడని అంటారు. మరికొందరు, సమరియా పెంటటెచ్, సప్ట్యూజింట్, సిరియాక్, వల్గేట్, ఆర్ ఎస్ వి తర్జుమాలతో పాటు, ఆయనను చంపడానికి వీలుగా కయీను హేబేలును పొలములోనికి తీసికొని వెళ్ళాడు అని అంటారు (అది., పథకము ప్రకారము చేసిన హత్య).

▣ **''కయీను తన తమ్ముడైన హేబెలు మీద పడి''** 3వ. అధ్యాయము మానవాతీత శోధనను తెలుపుతున్నది; 4వ. అధ్యాయము మానవాళిలో అభివృద్ధి చెందిన ఆదాము పతన స్వభావాన్ని తెలుపుతుంది. ఇక్కడ అయితే శోధకుడు లేదు, ఆదాము హవ్వల నుండి సంక్రమించిన పూర్తిగా విస్తారిన పాప ఫలితము, ఇదే వారి సంతానానికంతా విస్తరించింది (చూ. రోమా 8:9-18,23; 1 యోహాను 3:12). క్రియాపదాలు "మీదపడి" (బిడిబి 877, కెబి 1086; క్వాల్ ఇంపెర్ఫెక్టు) మరియు "చంపెను" (బిడిబి 246, కెబి 255, క్వాల్ ఇంపెర్ఫెక్టు) క్రమంగా అభివృద్ధి చెందుతున్న హింసను తెలుపుతున్నది.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 4:9-15**

**[9]యెహోవానీ తమ్ముడైన హేబెలు ఎక్కడున్నాడని కయీను నడుగగా అతడునే నెరుగను; నా తమ్మునికి నేను కావలివాడనా అనెను. [10]అప్పుడాయననీవు చేసినపని యేమిటి? నీ తమ్ముని రక్తము యొక్క స్వరము నేలలోనుండి నాకు మొరపెట్టుచున్నది. [11]కావున నీ తమ్ముని రక్తమును నీ చేతిలోనుండి పుచ్చుకొనుటకు నోరు తెరచిన యీ నేలమీద ఉండకుండ, నీవు శపింప బడినవాడవు; [12]నీవు నేలను సేద్యపరుచునప్పుడు అది తన సారమును ఇక మీదట నీకియ్యదు; నీవు భూమిమీద దిగులు పడుచు దేశదిమ్మరివై యుందువనెను. [13]అందుకు కయీనునా దోషశిక్ష నేను భరింపలేనంత గొప్పది. [14]నేడు ఈ ప్రదేశమునుండి నన్ను వెళ్లగొట్టితివి; నీ సన్నిధికి రాకుండ వెలివేయబడి దిగులుపడుచు భూమిమీద దేశదిమ్మరినై యుందును. కావున నన్ను కనుగొనువాడెవడో వాడు నన్ను చంపునని యెహోవాతో అనెను. [15]అందుకు యెహోవా అతనితోకాబట్టి యెవడైనను కయీనును చంపినయెడల వానికి ప్రతిదండన యేడంతలు కలుగుననెను. మరియు ఎవడైనను కయీనును కనుగొని అతనిని చంపక యుండునట్లు యెహోవా అతనికి ఒక గురుతు వేసెను.**

**4:9 ''నా తమ్మునికి నేను కావలివాడనా''** కయీనుకున్న అతి పెద్ద సమస్య తన పశ్చాత్తాపము లేని హృదయము. "కావలి" అనే పదానికి అర్థము "కాపరి" (బిడిబి 1036, కెబి 1581, క్వాల్ యాక్టివ్ పార్టిసిపుల్). బహుశా ఇది హేబేలు వృత్తిమీద పదవిన్యాసము కాబోలు (చూ. 2వ. వచనము).

**4:10 ''నీ తమ్ముని రక్తము యొక్క స్వరము నేలలోనుండి నాకు మొరపెట్టుచున్నది''** ఈ వచనము అతి ప్రాముఖ్యమై ఉంది ("మొరపెట్టుట" బిడిబి 858, కెబి 1042, క్వాల్ యాక్టివ్ పార్టిసిపుల్). ప్రాణమునకు హేతువు రక్తము అని హెబ్రీయులు నమ్ముతారు (చూ. లేవీ. 17:11; ప్రకటన 6:9,10). హీబ్రూలో "రక్తము" అనే పదము బహువచనములో ఉంటుంది. బహువచనము హేబేలు మరియు ఆయన సంతానము యొక్క రక్తాలను సూచిస్తున్నదని రాషి అంటున్నాడు. ఈ బహువచనము దీని తీవ్రతను కూడా తెలియజేయుచున్నది.

**4:11 ''నీవు శపింప బడినవాడవు. . . నీవు నేలను''** మానవుని పైన ప్రత్యక్షముగా ఇవ్వబడిన మొదటి శాపము ఇది. ఆదాము విషయములో భూమి శపించబడింది. కయీను, ఒక వ్యవసాయదారుడిగా, ఇకమీదట తన వృత్తిని కొనసాగించలేక పోవడము గమనించతగింది. ఆయన దెయ్యాల నివాసమైన ఎడారి లోనికి వెళ్ళగొట్టబడి, వాటితో ఉండవలసి వచ్చింది. అక్కడ వ్యవసాయము చేయలేడు.

**4:12 ''అది తన సారమును ఇక మీదట నీకియ్యదు''** ఇది ఒక *హిఫిల్ జుసివ్* రూపకము (బిడిబి 414, కెబి 418). ఇందుచేతనే కయీను వంశము పల్లె జీవితాన్ని విడిచి పట్టణాల జీవితాలను అభివృద్ధి చేసికొంది అని కొంతమంది విశ్లేషకులు గట్టిగా చెప్పుతున్నారు (చూ. 16-24 వచనాలు).

▣ **"నీవు భూమిమీద దిగులు పడుచు దేశదిమ్మరివై యుందువనెను"** ఒకే రకముగా ఉన్న ఈ రెండు పదములు (బిడిబి 631, కెబి 681 మరియు బిడిబి 626, కెబి 678, చూ. 14వ. వచనము) కయీను దేశదిమ్మరి జీవితాన్ని వివరిస్తున్నది. నోదు దేశము మీద ఉన్న పదవిన్యాసాలు ఇవి (బిడిబి 627 II). ఈ ప్రారంభ అధ్యాయాలను సాహిత్యపరంగా రూపొందింపబడుతున్నట్లు ఈ పదవిన్యాసాలు తెలుపుతున్నాయి.

**4:13 "దోషశిక్ష నేను భరింపలేనంత గొప్పది"** కయీను ఆయన చేసిన పనిని బట్టి బాధపడడంలేదు, దాని వలన వచ్చిన పరిస్థితులను బట్టి విచారిస్తున్నాడు.

**4:14 "నేడు ఈ ప్రదేశమునుండి నన్ను వెళ్లగొట్టితివి"** ఈ వచనము కయీను యొక్క పాపమునకి ఒక వృత్తిపరమైన ఫలితము కాగా, తరువాత రాబోవు వచనము "నీ సన్నిధికి రాకుండ వెలివేయబడి" కయీను పాపమునకు ఆత్మ సంబంధమైన ఫలితము (చూ. 3:8).

▣ **"నన్ను కనుగొనువాడెవడో వాడు నన్ను చంపునని"** కయీను ఇపుడు తన సొంత ప్రాణ విషయమై కలవరపడుచున్నాడు. ఆయన జంతువులను గురించి భయపడుతున్నాడని రబ్బీలు అంటున్నారు. ఏదిఏమైనా, ఈ సందర్భాన్ని బట్టి హేబేలు కొరకు తన సొంత బంధువులు ఏవరైతే "గోయెల్స్" (రక్త పగతీర్చుకొనేవారు) వారు తనను చంపుతారని బయపడ్డాడు. ఆదాము, హవ్వలకు అనేక మంది పిల్లలున్నారని దీనిని బట్టి తెలుస్తుంది.

కిద్నెర్ యొక్క *ది టిండేల్ కామెంటరీ ఆన్ జనసిస్* మరియు *ది క్రిష్టియన్స్ వ్యూ ఆఫ్ సైన్స్ అండ్ స్క్రిప్చర్* లో బెర్నార్డ్ మానవశాస్త్ర తర్కణల ఆసక్తికరమైన విషయాలు ఉన్నాయి. ఈ వచనము అనేక ఇతర వివేకమున్న జీవరాశులను గురించి తెలుపుతున్నది. పురాతన తూర్పు సమీప ప్రాంతములతోని మానవులు మరియు వారి వృత్తి కాలాలు మీద మరింత వివరణల కొరకు కె. హారిసన్ యొక్క *ఇంట్రొడక్షన్ టు ది ఓల్డ్ టెస్టమెంట్*, 147-163 పేజీలు మరియు ఫెజెల్ రానా మరియు హగ్ రోజ్ లయొక్క *ఆదాము ఎవరు?* గ్రంధాలను చూడండి.

ఒకవేళ కయీను దేవుని ఆత్మలేని ఒక మావవేతర జీవిని వివాహమాడి ఉంటే, అప్పడు ఆ.కా. 6:1-4 దేవుని యొక్క ప్రత్యేక మానవ సృష్టితో రెండుకాళ్ళ జంతువుల కలయిక అయి ఉంటుంది, మానవులతో దేవదూతల కలయిక కాదు.

**4:15 "వానికి ప్రతిదండన యేడంతలు కలుగుననెను"** "ఏడంతలు" అనే పదము పూర్తి ప్రతిదండన అనే అర్థాన్ని ఇస్తున్నట్లుంది (బిడిబి 988). అయితే దేవుడు కయీనును పాపానికి ప్రచండమైన గుర్తుగా బ్రతికేందుకు అనుమతించాడు. దేవుడు ఆయన మీద ఏడు తరాల పగను లెమెకుతో సహా తీర్చుకొన్నాడని రబ్బీలు అంటారు. 23వ. వచనము లెమెకు, అతని కుమారుడు తుబల్-కయీను ప్రమాదవశాత్తు కయీనును చంపారని సూచిస్తున్నదని రబ్బీల ఇతిహాసము ఒకటి ఉంది.

▣ **"అతనికి ఒక గురుతు వేసెను"** బహుశా ఈ గుర్తు (బిడిబి 16, "ఒక మార్కు") (1) తీర్పు మధ్య దేవుని కృప లేక (2) కాలగతిలో దేవుని తీర్పు నిలుపుదల కావచ్చు. కయీను తల మధ్యలో ఒక జంతువు కొమ్ము ఉంచాడని రబ్బీలు అంటారు. అయితే ఆయన నుదుటన ఒక గుర్తు వేసి ఉండవచ్చు అనేది కొంత దగ్గరగా ఉంది (చూ. యెహెజ్కేలు 9:4,6).

**ఎన్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 4:16**

**16అప్పుడు కయీను యెహోవా సన్నిధిలోనుండి బయలుదేరివెళ్లి ఏదెనుకు తూర్పుదిక్కున నోదు దేశములో కాపురముండెను**

**4:16 ''కయీను యెహోవా సన్నిధిలోనుండి బయలుదేరివెళ్లి''** ఇది ఆత్మ సంబంధ ఫలితాన్ని ఉదహరించే భౌతిక ఫలితంగా ఉంది (బయటికి వెళ్ళుట" బిడిబి 422, కెబి 425, క్వాల్ ఇంపెర్ఫెక్టు). 16-24 వచనాలు బహిష్కరించబడిన మానవుడు దేవునికి వేరుగా ఒక ప్రపంచ నియమాన్ని ప్రారంభించుకొన్నాడన్న యధార్థాన్ని తెలుపుతున్నాయి. ఈ యెహోవా వ్యతిరేక ప్రపంచ నియమము దానియేలు దర్శనములోని రాజ్యాలలో చూడగలము. ప్రకటన గ్రంధములోని బబులోను గొప్ప రంకుతనానికి ఇది సూచనగా మారింది, యోహాను దీనిని "లోకము" అని పిలిచాడు.

▣ **"నోదు దేశము''** "నోదు" అనే హీబ్రూ పదము "సంచరించుట" లేక "సంచారకుల దేశము" అనే అర్థాలకు ఉపయోగిస్తారు (బిడిబి 627 II). ఇది కయీను పేరుకు పదవిన్యాసము అని తెలుస్తుంది. ఈ స్థలము ఎక్కడుందో మనకు తెలియదు అయితే ఇది ఆదాము హవ్వలు వెళ్ళిన ప్రదేశమునకు వేరుగా ఏదేను తూర్పు దిశలో ఉండినట్లు తెలుస్తున్నది.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 4:17-22**

**[17]కయీను తన భార్యను కూడినప్పుడు ఆమె గర్భవతియై హనోకును కనెను. అప్పుడతడు ఒక ఊరు కట్టించి ఆ ఊరికి తన కుమారుని పేరునుబట్టి హనోకను పేరు పెట్టెను. [18]హనోకుకు ఈరాదు పుట్టెను. ఈరాదు మహూయాయేలును కనెను. మహూయాయేలు మతూషా యేలును కనెను. మతూషాయేలు లెమెకును కనెను. [19]లెమెకు ఇద్దరు స్త్రీలను పెండ్లి చేసికొనెను; వారిలో ఒక దాని పేరు ఆదా రెండవదానిపేరు సిల్లా. [20]ఆదా యాబాలును కనెను. అతడు పశువులు గలవాడై గుడారములలో నివసించువారికి మూలపురుషుడు. [21]అతని సహోదరుని పేరు యూబాలు. ఇతడు సితారాను సానికను వాడుక చేయువారికందరికిని మూలపురుషుడు. [22]మరియు సిల్లా తూబల్కయీనును కనెను. అతడు పదునుగల రాగి పని ముట్లన్నిటిని ఇనుప పనిముట్లన్నిటిని చేయువాడు. తూబల్కయీను సహోదరి పేరు నయమా.**

**4:17 ''కయీను తన భార్యను కూడినప్పుడు''** ఆయన ఎవరిని వివాహమాడాడు? సాంప్రదాయ మేధావులు చాలా మంది ఆయన తన సహోదరిని వివాహమాడాడు అంటారు, అయితే ఇది బైబిలులో ఎక్కడా చెప్పబడలేదు. ఆదికాండము 5:4 మాత్రము ఆదాము హవ్వలకు మరికొంతమంది కుమారులు కుమార్తెలు కలిగారు అని చెప్పతున్నది. 4:14లో ఉన్న ప్రకారము ఏదేను బయట ఉండిన ప్రజలకు బయపడ్డాడు అనడము ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది (4:14లోని నోట్స్ చూడుము).

▣ **''ఆమె గర్భవతియై హనోకును కనెను''** ఈ పేర్ల శబ్దలక్షణాలన్ని చాలా సందేహాస్పదము. హనోకు అనే పేరుకు "ప్రారంభికుడు" లేక "మొదలుపెట్టువాడు" (బిడిబి 335) అని అర్థము.

▣ **''అప్పుడతడు ఒక ఊరు కట్టించి''** నీవు దేశసంచారి అన్న దేవుని ఆజ్ఞకు తిరస్కారముగా ఇది కనిపిస్తున్నది (చూ. 12,14 వచనాలు). కొంతమంది దీనిని కయీను ఎవరైనా తనను చంపుతారేమోనని భయపడ్డాడు; కాబట్టే తనను తన కుటుంబాన్ని కాపాడుకోవడానికి ఒక రక్షణ ఏర్పాటు చేసికొన్నాడు అని అంటారు. (బాబేలు గోపురము కట్టడానికి ఉండిన ఉద్దేశము లాగా).

**4:18 ''హనోకుకు ఈరాదు పుట్టెను''** దీని శబ్దలక్షణాన్ని బట్టి ఈ పదము (1) పట్టణము యొక్క ఆభరణము; (2) పట్టణవాసి; లేక (3) వేగము కలిగిన (బిడిబి 747) అనే అర్థాలను ఇవ్వగలదు.

▣ **''మహూయాయేలు''** శబ్దలక్షణాన్ని బట్టి ఈ పేరుకు (1) "దేవుడు జీవినదాత"; (2) "దేవుడు జీవనధార"; (3) దేవునిచే కొట్టబడిన", లేక (4) "దేవునిచే నిర్మించబడిన" (బిడిబి 562) అనే అర్థాలను ఇవ్వగలదు.

▣ **''మతూషా యేలు''** శబ్దలక్షణాలను బట్టి ఈ పదానికి (1) దేవుని వ్యక్తి"; (2) "బలమైన యువకుడు"; లేక (3) "రాజు" (బిడిబి 607) అనే అర్థాలను ఇవ్వగలదు.

**4:19 ''లెమెకు ఇద్దరు స్త్రీలను పెండ్లి చేసికొనెను''** బహుభార్యాతత్వము యొక్క మొదటి వృత్తాంతమిది, ఇది కయీను వంశముతో ప్రారంభమైంది. లెమెకు అనే పేరుకున్న అర్థానికి మూలము సరిగా తెలియదు (బిడిబి 541).

▣ **''ఆదా. . .సిల్లా''** ఈ రెండు స్త్రీల పేర్లు అందాకి ఇవ్వబడిన పదవిన్యాలు. ఒక భార్య పిల్లలను కనడానికి, మరొకతి లైంగిక ఆనందానికి ఇవ్వడానికి అని రబ్బీలు అంటారు. "ఆదా" అనే పేరుకు అర్థము "ఆభరణము" లేక "ఉదయము" (బిడిబి 725), "సిల్లా" అనే పేరుకు బహుశా "నీడ" లేక "కప్పు" లేక "టింగ్ టింగ్ అనే శబ్దము" లేక "సంగీతవాయిద్యము" (బిడిబి 853) కావచ్చు.

▣ **''యాబాలును ; అతడు పశువులు గలవాడై గుడారములలో నివసించువారికి మూలపురుషుడు''** ఈ పదానికి అర్థము బహుశా "సంచారకుడు" (బిడిబి 385 II) కావచ్చు, ఇది ఆయన తనకు తానుగా చేసికొన్న దేశదిమ్మరితనాన్ని సూచిస్తున్నది.

**4:21 ''యూబాలు. ఇతడు సితారాను సానికను వాడుక చేయువారికందరికిని మూలపురుషుడు''** ఆయన పేరుకు అర్థము "శబ్దము" అని కొందరంటారు. సంగీత ప్రావీణ్య తలాంతులకు ఇది ప్రారంభము. ఈ కొండ జాతి మనుష్యులు కేవలము తంతి వాయిద్యాలను మాత్రమే కాకుండా ఊదే వాయిద్యాలను కూడా తయారుచేశారు.

▣ **''నయమా''** ఈ పేరుకు అర్థము "ప్రశాంతము" లేక "సౌంధర్యము" (బిడిబి 653 I). ఈమె నోవాహును వివాహమాడింది అని రబ్బీలు అంటారు కానీ, ఇలా జరిగే అవకాశము లేదు.

### ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 4:23-24

**23లెమెకు తన భార్యలతో ఓ ఆదా ఓ సిల్లా, నా పలుకు వినుడి లెమెకు భార్యలారా, నా మాట ఆలకించుడి నన్ను గాయపరచినందుకై ఒక మనుష్యుని చంపితిని నన్ను దెబ్బ కొట్టినందుకై ఒక పడుచువాని చంపితిని 24ఏడంతలు ప్రతి దండన కయీను కోసము, వచ్చిన యెడల లెమెకు కోసము డెబ్బది యేడంతలు వచ్చుననెను.**

**4:23 ''లెమెకు తన భార్యలతో చెప్పెను''** ఇది బైబిలులో వ్రాయబడిన మొదటి పద్యభాగము (దాదాపు 40% పా.ని. పద్యరూపకము). ఇది వ్యాకరణపరంగా 22వ. వచనముతో సంబంధము కలిగి ఉంది. ఆయన కయీనును, తన కుమారుడుగు తూబల్కయీనును వేటాడే సమయములో ప్రమాదవశాత్తు చంపడము వలన తన ఇద్దరి భార్యలు ఆయనను విడిచిపెట్టారని రబ్బీయుల సంప్రదాయాలు చెప్పుతున్నాయి. ఇది చాలా విపరీతముగా ఉంది. లెమెకు తన పగను కర్కశముగా చేసి బడాయిగా చెప్పే స్థాయికి పాపము చేరుకొందని ఇది నొక్కిచెప్పుతున్నది. ఇంకా కొంతమంది తూబల్కయీను యొక్క మొదటి యుద్ధ ఆయుధాన్ని లయబద్ధ డంబాల కొరకు ఉంచుకొన్నాడని కొందరంటున్నారు. దీని సంభవ సమయాన్ని గురించి (గతము, భౌష్యత్తు) విశ్లేషకులలో విభిన్న వాదాలు ఉన్నాయి. చాలామంది జరగబోయేదానికి ఇది సూచన అని, మరికొంత జరిగిపోయిన దానికి ఇది సూచన అని భావిస్తున్నారు.

**4:24 ''డెబ్బది యేడంతలు''** ఇది లెమెకె యొక్క పగ యొక్క తీవ్రతను తెలపుతున్నది (చూ. 4:15). కొంతమంది విశ్లేషకులు దీనికి, యేసు 18:21,22లో చెప్పిన క్షమాపణ యొక్క భిన్నత్వాన్ని గమనిస్తున్నారు.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 4:25-26**

**[25]ఆదాము మరల తన భార్యను కూడినప్పుడు ఆమె కుమారుని కని కయీను చంపిన హేబెలునకు ప్రతిగా దేవుడు నాకు మరియొక సంతానమును నియమించెనను కొని అతనికి షేతు అను పేరు పెట్టెను. [26]మరియు షేతునకు కూడ కుమారుడు పుట్టెను; అతనికి ఎనోషను పేరు పెట్టెను. అప్పుడు యెహోవా నామమున ప్రార్థన చేయుట ఆరంభమైనది.**

**4:25-26** సందర్భపరంగా అయితే ఇది 5వ. అధ్యాయములో ఉండవలసింది. అధ్యాయాలు, వాక్యాలు పా.ని. హీబ్రూ లేక క్రొ.ని. గ్రీకు అసలు ప్రతులలో గాని లేవు.

**4:25** హీబ్రూ పదము "నియమించుట" (*షాట్*, బిడిబి 1011, కెబి 1483, క్వాల్ పర్ఫెక్టు) మరియు సేతు (*షేట్*, బిడిబి 1011 I) మధ్య ఇది మరొక పదవిన్యాసము. పేర్ల మీద ఈ సాహిత్య (శబ్దము) విన్యాసము ఆదికాండము 1-11, ఇది సాహిత్య లక్షణము అని తెలుపుతున్నది.

**4:26 ''అతనికి ఎనోషను పేరు పెట్టెను''** "మనిషి" (బిడిబి 60) అనే హీబ్రూ పదాలలో ఇది ఒకటి, ఆదాముకు పర్యాయపదము (చూ. యోబు 25:6; కీర్త. 8:4; 96:3; 144:3; యెషయా 51:12; 56:2).

▣ **''అప్పుడు యెహోవా నామమున ప్రార్థన చేయుట ఆరంభమైనది''** యెహోవా అనే దైవిక ఒడంబడిక పేరును ఉపయోగించుటను బట్టి క్రమంగా బాహాట ఆరాధనను ఇది సూచిస్తున్నట్లుంది (2:4లోని ప్రత్యేక అంశమును చూడుము). చాలా మంది ఈ వాక్యానికి మరియు నిర్గ. 6:3 మధ్యనున్న వైరుధ్యమును చూశారు. బహుశా మోషే కాలము వరకు మనుష్యులు యెహోవా పేరు యొక్క ప్రాముఖ్యతను తెలిసికోకుండానే దీనిని ఉపయోగించి ఉండచ్చు. ఇది మెస్సయ వంశానుక్రమము యొక్క ప్రారంభము (లూకా 3:38).

# ఆదికాండము 5

## ఆధునిక తర్జుమాలలోని పేరాగ్రాఫ్ల విభజనలు

| ఎస్ ఎ ఎస్ బి | ఎస్ కె జె వి | ఎస్ ఆర్ ఎస్ వి | టి ఇ వి | ఎస్ జె బి |
|---|---|---|---|---|
| ఆదాము వంశావళి | ఆదాము కుటుంబము | ఆదాము నుండి నోవాహు వంశావళి | ఆదాము వంశావళి | వరదకు మునుపటి పూర్వీకులు |
| 5:1-2 | 5:1-5 | 5:1-2 | 5:1-5 | 5:1-2 |
| 5:3-5 | | 5:3-5 | | 5:3-5 |
| 5:6:8 | 5:6:8 | 5:6:8 | 5:6:8 | 5:6:8 |
| 5:9-11 | 5:9-11 | 5:9-11 | 5:9-11 | 5:9-11 |
| 5:12-14 | 5:12-14 | 5:12-14 | 5:12-14 | 5:12-14 |
| 5:15-17 | 5:15-17 | 5:15-17 | 5:15-17 | 5:15-17 |
| 5:18-20 | 5:18-20 | 5:18-20 | 5:18-20 | 5:18-20 |
| 5:21-24 | 5:21-24 | 5:21-24 | 5:21-24 | 5:21-24 |
| 5:25-27 | 5:25-27 | 5:25-27 | 5:25-27 | 5:25-27 |
| 5:28-31 | 5:28-31 | 5:28-31 | 5:28-31 | 5:28-31 |
| 5:32 | 5:32 | 5:32 | 5:32 | 5:32 |

## చదివే చక్రం మూడు (vii పేజీ చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీ బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు. నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్

2. రెండవ పేరాగ్రాఫ్

3. మూడవ పేరాగ్రాఫ్

4. మొదలుగున్నవి.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 5:1-2**

**[1]ఆదాము వంశావళి గ్రంథము ఇదే. దేవుడు ఆదామును సృజించిన దినమున దేవుని పోలికెగా అతని చేసెను; [2]మగవానిగాను ఆడుదానిగాను వారిని సృజించి వారు సృజించబడిన దినమున వారిని ఆశీర్వదించి వారికి నరులని పేరు పెట్టెను.**

**5:1 "వంశావళి"** ఈ పదము (బిడిబి 410) ఆదికాండములో పది సార్లు ఉపయోగింపబడింది (చూ. 2:4; 5:1; 6:9; 10:1? 11:10,27; 25:12,19; 36:1; 37:2). ఇది ఒక వ్రాయబడిన దస్తావేజును సూచిస్తున్నది (బహుశా బంకమట్టి పలకలు లేక చర్మపు చుట్టలు). పురాతన మెసొపొటేమియ శరాకార పలకలలో ఒక పదము లేక వాక్యము సాహిత్య మొత్తాన్ని తెలియజేయడానికి అనేక బంకమట్టి పలకలతో సంబంధించి వాడబడేవి (అది., ముద్ర [కోలోఫోన్]). మోషే (1) నోటి పరంపరలను, (2) పూర్వికుల వ్రాత ఆధారాలను, అలాగే (3) పెంటటెచ్ వ్రాయడానికి ఇవ్వబడిన ప్రత్యక్ష బయలుపాటు లను ఉపయోగించుకొని ఉండచ్చు.

ఈ పదము ఆదికాండములో పలుమార్లు ఉపయోగించబడింది. ఇది ఎప్పుడు ఒక సందర్భాన్ని ముగింస్తుంది. సాహిత్య ముగింపుకు ఒక గుర్తుగా ఇది పనిచేస్తుంది.

▣ **"దేవుడు ఆదామును సృజించిన దినమున"** ఇది మరొక ప్రత్యేక శరాకార పలక యొక్క ప్రారంభముగా ఉంది ఎందుకంటే ఇది ఆదికాండము 1-2లను సంగ్రహిస్తున్నది.

**5:2 "వారికి నరులని పేరు పెట్టెను"** 3వ. వచనములో ప్రత్యేకముగా ఉపయోగించినట్లు, ఇది ఆదాము జాతికి ఉపయోగింపబడడము గమనించండి. 1:26-27లో వలె, ఈ సాదారణమును ఉపయోగించుట ఒక సమానత్వమును చెప్పినట్లుంది.

▣ **"దినమున"** ఇది "దినము" అని ఉపయోగించడము, ఇరువది నాలుగు గంటల సమయమును కాదు, ఒక యుగము లేక ఒక కాలసమయము. ఇదే ఉపయోగము ఆ.కా. 2:4; కీర్త. 90:4లలో కూడా చూడగలము. 1:5లోని ప్రత్యేక అంశమును చూడుము.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 5:3-5**

**[3]ఆదాము నూట ముప్పది యేండ్లు బ్రదికి తన పోలికెగా తన స్వరూపమున కుమారుని కని అతనికి షేతు అను పేరు పెట్టెను. [4]షేతును కనిన తరువాత ఆదాము బ్రదికిన దినములు ఎనిమిదివందల ఏండ్లు; అతడు కుమారులను కుమార్తెలను కనెను. [5]ఆదాము బ్రదికిన దిన ములన్నియు తొమ్మిదివందల ముప్పది యేండ్లు; అప్పుడతడు మృతిబొందెను.**

**5:3 "ఆదాము. . .తన పోలికెగా తన స్వరూపమున కుమారుని కని"** ఈ వాక్యానికి వీలగు రెండు విశ్లేషణలు ఉన్నాయి; (1) మిగతా జంతువుల లాగే, ఆదాము కూడా తనలాంటి సంతానాన్ని కన్నాడు (చూ. 1:11) లేక (2) పతనమైన తరువాత కూడా ఇంకా దేవుని స్వరూపము (చూ. 1:26-27) మానవులలో ఉన్నట్లు ఇది తెలియజేస్తున్నది.

**5:5 "ఆదాము బ్రదికిన దిన ములన్నియు తొమ్మిదివందల ముప్పది యేండ్లు"** వరదలకు మునుపు, ఆ తరువాత వెంటనే మానుష్యుల ఆయుష్షుకు సంబంధించి అనేక తర్కాలు కలవు (అది.,జలప్రళయమునకు పూర్వ కాలము). కొంతమంది (1) ఉపమానాలంకార పదము; (2) వారు లిఖించిన సంవత్సరాలు పేరు; (3) ఇప్పుడు వ్యాపించినంతగా పాపము ఆ దినాలలో చోటుచేసికొనలేదు; లేక (4) సమారియనుల పట్టికలో ఉన్న పదిమంది పురాతన రాజులలాగా, పూర్వపు నాయకుల గౌరవార్థము పెద్ద సంఖ్యలను వాడేవారు అని నొక్కి

చెప్పుతున్నారు. ఆ పట్టికలో బైబిలులోని చాలా వంశావళులు ఉన్నట్లు, ప్రళయమునకు ముందు, ఆ తరువాత రాజులు చాలా కాలము నివసించారు.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 5:6-8**

**[6]షేతు నూట అయిదేండ్లు బ్రదికి ఎనోషును కనెను. [7]ఎనోషును కనిన తరువాత షేతు ఎనిమిదివందల ఏడేండ్లు బ్రదికి కుమారులను కుమార్తెలను కనెను. [8]షేతు బ్రదికిన దిన ములన్నియు తొమ్మిదివందల పండ్రెండేండ్లు; అప్పుడతడు మృతిబొందెను.**

ఇది మునుపటి 4:26 వచనాలను సూచిస్తున్నది.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 5:19-11**

**[9]ఎనోషు తొంబది సంవత్సరములు బ్రదికి, కేయినానును కనెను. [10]కేయినానును కనిన తరువాత ఎనోషు ఎనిమిది వందల పదునైదేండ్లు బ్రదికి కుమారులను కుమార్తెలను కనెను. [11]ఎనోషు దినములన్నియు తొమ్మిదివందల అయి దేండ్లు; అప్పుడతడు మృతిబొందెను.**

**5:10 ''కేయినాను''** దీని అర్థాలు: (1) "అనుభవించువాడు"; (2) "పిల్లవాడు"; (3) "సృష్టించబడినది"; (4) "యౌవనస్తుడు"; లేక (5) "ఈటెకాడు" (బిడిబి 884) కాగల అవకాశముంది. ఇన్ని అర్థాలుండడము వలన ఏది దీని అర్థమో సరిగా మనకు తెలియదు.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 5:12-14**

**[12]కేయినాను డెబ్బది యేండ్లు బ్రదికి మహలలేలును కనెను. [13]మహలలేలును కనిన తరువాత కేయినాను ఎనిమిది వందల నలువది యేండ్లు బ్రదికి కుమారులను కుమార్తెలను కనెను. [14]కేయినాను దినములన్నియు తొమ్మిదివందల పది యేండ్లు; అప్పుడతడు మృతిబొందెను.**

ఇవన్ని ఒక విధముగా, ఒకే స్థాయిలో ఉన్న వ్యాఖ్యలు అని మనకు తెలుస్తున్నది.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 5:15-17**

**[15]మహలలేలు అరువది యైదేండ్లు బ్రదికి యెరెదును కనెను. [16]యెరెదును కనినతరువాత మహలలేలు ఎనిమిది వందల ముప్పదియేండ్లు బ్రదికి కుమారులను కుమార్తెలను కనెను. [17]మహలలేలు దినములన్నియు ఎనిమిదివందల తొంబదియైదేండ్లు; అప్పుడతడు మృతిబొందెను.**

**5:15 ''మహలలేలు''** దీని అర్థము "దేవుని స్తుతించుట" (బిడిబి 239).

▣ **''యెరెదు''** దీని అర్థము "తరము" (బిడిబి 434).

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 5:18-20**

**[18]యెరెదు నూట అరువది రెండేండ్లు బ్రదికి హనోకును కనెను. [19]హనోకును కనిన తరువాత యెరెదు ఎనిమిది వందలయేండ్లు బ్రదికి కుమారులను కుమార్తెలను కనెను. [20]యెరెదు దినములన్నియు తొమ్మిదివందల అరువదిరెండేండ్లు; అప్పుడతడు మృతిబొందెను.**

**5:18 "హనోకు"** ఇది (1) "ప్రారంభకుడు"; (2) "సమర్పణ"; లేక (3) "ప్రోత్సాహకుడు" (బిడిబి 335) అనే అర్థాలను ఇవ్వగలదు. కయీను వంశావళి (4వ. అధ్యాయము) మరియు సేతు వంశము (అది. 5వ. అధ్యాయము) ఉన్న పేర్లకు పోలికలను 4:17బిలో ఇవ్వబడిన నోట్ ను చూడుము.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 5:21-24**

**[21]హనోకు అరువది యైదేండ్లు బ్రదికి మెతూషెలను కనెను. [22]హనోకు మెతూషెలను కనిన తరువాత మూడు వందలయేండ్లు దేవునితో నడుచుచు కుమారులను కుమార్తె లను కనెను. [23]హనోకు దినములన్నియు మూడువందల అరువదియైదేండ్లు. [24]హనోకు దేవునితో నడిచిన తరువాత దేవుడతని తీసికొనిపోయెను గనుక అతడు లేకపోయెను.**

**5:21 "మెతూషెల"** దీని భావము (1) "ఈటె మనిషి" లేక (2) "ఆయుధాల మనిషి" (బిడిబి 607 )అని కాని కావచ్చు. బైబిలులోని ఏ ఇతర వ్యక్తుల కంటే ఈయన ఎక్కువ కాలము బ్రతికినట్లు ఉంది అయితే ఈ వాస్తవానికి కారణము లేక విశేషణ గాని చెప్పబడలేదు. రబ్బీలు మెతూషెల చనిపోయిన రోజున జలప్రళయము వచ్చిందని చెపుతారు.

**5:22 "హనోకు. . . దేవునితో నడుచుచు"** ఈ హీబ్రూ పదము (బిడిబి 229, కెబి 246) *హిత్ పాయెలు* అనే మూలపదము నుండి వచ్చింది, "నివాసించుట" అనే అంత సన్నిహిత సహవాసము కలిగి ఉండడాన్ని తెలియజేస్తున్నది. ఈ హీబ్రూ పేర్లన్నిటికి ఖచ్చితమైన అర్థాలు మనము చెప్పలేము (బిడిబి 335). హెబ్రీ. 11:5 హనోకు యొక్క విశ్వాస నడకను గురించి వివరించింది. ఈ పదము ఉపయోగించబడిన మరొక వ్యక్తి 6:9లో నోవాహు.

**5:24 "దేవుడతని తీసికొనిపోయెను గనుక"** ఇదే పదాలు (బిడిబి 542, కెబి 534, క్వాల్ పర్ఫెక్టు) 2 రాజులు 2:3,9,10లో ఎలీషాకు ఉపయోగింపబడ్డాయి. ఇది భౌతిక మరణము పొందకుండా దేవుని ప్రత్యక్షతలోనికి మారడాన్ని సూచిస్తున్నది. దేవునితో హనోకు సంబంధము ఒక వ్యక్తిగత సన్నిహిత సహవాసంగా మారింది. "మరియు ఆయన మరణించెను" అనే వాక్యముతో అధ్యాయ సంపూర్ణత ఒక నిరీక్షణకు ఒక సరసమైన ఉదాహరణగా ఉంది. ఇది (1) ఆయన యందు నమ్మకముంచి వారందరి పట్ల (2) దేవుని ప్రేమ నిరీక్షణ అయి ఉంది.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 5:25-27**

**[25]మెతూషెల నూట ఎనుబదియేడేండ్లు బ్రదికి లెమెకును కనెను. [26]మెతూషెల లెమెకును కనిన తరువాత ఏడు వందల ఎనుబది రెండేండ్లు బ్రదికి కుమారులను కుమార్తెలను కనెను. [27]మెతూషెల దినములన్నియు తొమ్మిదివందల అరువది తొమ్మిదియేండ్లు; అప్పుడతడు మృతిబొందెను.**

**5:26 ''లెమెకు''** ఈ పేరుకు బహుశా (1) "బలమైన" (2) "యౌవ్వన"; (3) "సాయుధకుడు"; లేక (4) "విజేత" (బిడిబి 541) భావాలు ఉండచ్చు. కెబి అరాబియ మూల పదము "చాలా శక్తివంతమైన వాడు" అనే ప్రస్తావిస్తున్నది. ఈ పేను కయీను వంశావళిలో కూడా కనిపిస్తుంది (చూ. 4:18 సగము). ఇది (1) ఈ పేరు సర్వసాధారణము లేక (2) ఈ రెండు వంశాలకు కొంత సంబంధము ఉండవచ్చు అని తెలియజేస్తున్నది.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 5:28-31**

**[28]లెమెకు నూట ఎనుబది రెండేండ్లు బ్రదికి ఒక కుమా రుని కని [29]భూమిని యెహోవా శపించినందువలన కలిగిన మన చేతుల కష్టము విషయములోను మన పని విషయము లోను ఇతడు మనకు నెమ్మది కలుగజేయుననుకొని అతనికి నోవహు అని పేరు పెట్టెను. [30]లెమెకు నోవహును కనిన తరువాత ఏనూట తొంబదియైదేండ్లు బ్రదికి కుమారులను కుమార్తెలను కనెను. [31]లెమెకు దినములన్నియు ఏడువందల డెబ్బది యేడేండ్లు; అప్పుడతడు మృతిబొందెను.**

**5:8** ఈ ఇద్దరి లెమెకులకు ఎంత తేడా ఉంది. ఒక హింసాత్మక పగ గర్విష్టి (కయీను వంశావళి); మరొకరు దేవుని కృపకొరకు నిరీక్షించే వాడు (సేతు వంశావళి)!

**5:29 ''నోవాహు. . .నెమ్మది''** ఇది వేదాంతపరంగా కాక, శబ్ధపరమైన "నెమ్మది" అనే పదాన్ని పట్టి ప్రాముఖ్యతను సంతరించుకొంది (బిడిబి 629). ఆ.కా. 3:17లో చోటుచేసికొన్న శాపము నోవాహు ద్వారా విముక్తి అవుతుందనే లెమెకు విశ్వాసాన్ని ఇది వ్యక్తపరుస్తున్నది. ఇది లెమెకు యొక్క విశ్వాసపరమైన వ్యాఖ్య.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 5:32**

**[32]నోవహు ఐదువందల యేండ్లు గలవాడై షేమును హామును యాపెతును కనెను.**

**5:32 ''షేము''** ఈ పదము బహుశా "ఖ్యాతి" లేక "పేరు" అనే భావాలను ఇవ్వచ్చు (బిడిబి 1028).

▣ **''హాము''** ఈ పదము బహాశా "వేడిగా ఉండడము" లేక "చీకటిగా ఉండడము" అనే భావాలను కలిగి ఉండచ్చు (బిడిబి 325).

▣ **''యాపెతు''** ఈ పదము బహుశా "అందము" లేక "వ్యాప్తి" అనే భావాలను కలిగి ఉండచ్చు (బిడిబి 834).

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

ఇది అధ్యయనము చేయుటకు ఒక మార్గదర్శిక వ్యాఖ్యానముృ అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతి ఒక్కరు మనము కలిగి ఉన్న కాంతిలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవుృ బైబిలుృ పరిశుద్ధాత్మ ప్రధానమైన వారు. నీవు దీనిని వాఖ్యానకర్త కొరకు వదులుకో కూడదు.

పుస్తక భాగములోని ముఖ్య సమస్యలను నీవు ఆలోచించడానికి వీలుగా ఈ చర్చించుకొనే ప్రశ్నలు ఇవ్వబడ్డాయి. ఇవి మెదడుకు మేతే తప్పృ ఇవే సరైనవని కాదు.

1. ఆదికాండము 4 మరియు 5 అధ్యాయాల మధ్యనున్న మతసిద్ధాంతపరమైన సంబంధము ఏమిటి?
2. కయీను వంశావళి అభివృద్ధి చెంది, ఆ తరువాత పూర్తిగా లేఖనాలలో వదిలిపెట్టబడడానికి కారణమేమిటి?
3. కయీను వంశావళిలో మరియు సేతు వంశావళిలో ఉన్న పేర్లు ఎందుకు ఒకేలాగ ఉన్నాయి?
4. హనోకుకు ఏమి జరిగింది?

# ఆదికాండము 6:1-22

## ఆధునిక తర్జుమాలలోని పేరాగ్రాఫ్ల విభజనలు

| ఎస్ ఎ ఎస్ బి | ఎస్ కె జె వి | ఎస్ ఆర్ ఎస్ వి | టి ఇ వి | ఎస్ జె బి |
|---|---|---|---|---|
| మానవుల అవినీతి | మనిషి దుర్మార్గత, తీర్పు | నెఫీలు జన్మము | మానవ దుర్మార్గత | దేవుని కుమారులు, స్త్రీలు |
| 6:1-4 | 6:1-4 | 6:1-4 | 6:1-4 | 6:1-4 |
| | | గొప్ప జలప్రళయము | | మానవ అవినీతి |
| | | (6:5-8:22) | | |
| 6:5-8 | 6:5-8 | 6:5-8 | 6:5-8 | 6:5-8 |
| | నోవాహు దేవుని ఆనందపరుచుట | | నోవాహు | |
| 6:9-10 | 6:9-10 | 6:9-10 | 6:9-12 | 6:9ఎ |
| | | | | 6:9బి-12 |
| 6:11-12 | 6:11-13 | 6:11-22 | | జలప్రళయానికి సిద్ధపాటు |
| | | | | (6:13-7:16) |
| 6:13-22 | ఓడను సిద్ధపరచుకొనుట | | 6:13-22 | 6:13-16 |
| | 6:14-21 | | | |
| | | | | 6:17-22 |
| | 6:22 | | | |

## చదివే చక్రం మూడు (vii పేజీ చూడుము)

*పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీ బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు. నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్

2. రెండవ పేరాగ్రాఫ్

3. మూడవ పేరాగ్రాఫ్

4. మొదలుగున్నవి.

**పదము మరియు వచనాల అధ్యయనము**

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 6:1-4**

**[1]నరులు భూమిమీద విస్తరింప నారంభించిన తరువాత కుమార్తెలు వారికి పుట్టినప్పుడు [2]దేవుని కుమారులు నరుల కుమార్తెలు చక్కనివారని చూచి వారందరిలో తమకు మనస్సువచ్చిన స్త్రీలను వివాహము చేసికొనిరి. [3]అప్పుడు యెహోవా నా ఆత్మ నరులతో ఎల్లప్పుడును వాదించదు; వారు తమ అక్రమ విషయములో నరమాత్రులై యున్నారు; అయినను వారి దినములు నూట ఇరువది యేండ్లగుననెను. [4]ఆ దినములలో నెఫీలులను వారు భూమి మీదనుండిరి; తరువాతను ఉండిరి. దేవుని కుమారులు నరుల కుమార్తెలతో పోయినప్పుడు వారికి పిల్లలను కనిరి. పూర్వ కాలమందు పేరు పొందిన శూరులు వీరే.**

**6:1 ''నరులు''** ఇది ఒక జాతి పద వాడుక (చూ. 5:2). ఇది 2వ. వచనములో జాతి భావముతో ఉపయోగించబడి ఉండినట్లైతే, ఆ తరువాత దూతల సిద్ధాంతాము బలపరచబడి ఉండే అవకాశము ఉన్నది.

▣ **''కుమార్తెలు వారికి పుట్టినప్పుడు''** వీరు మొదటి సారిగా జన్మించిన కుమార్తెలుగా (చూ. 5:4) ఇది తెలియజేయుట లేదు అయితే ఇది మానవజాతి విస్తారతను చెప్పడానికి ఇది ఒక సాధారణ మాటగా ఇది ఉపయోగించబడింది (బిడిబి 408, కెబి 411, క్వాల్ పాసివ్ పెర్ఫెక్టు).

**6:2 ''దేవుని కుమారులు''** క్రింద ఇవ్వబడిన ప్రత్యేక అంశము చూడుము.

**ప్రత్యేక అంశము: ఆదికాండము 6వ. అధ్యాయములోని ''దేవుని కుమారులు''**

ఎ. "దేవుని కుమారులు" అని గుర్తింపు పైన అనేక వివాదాలు ఉన్నాయి. అక్కడ మూడు ప్రధాన వ్యాఖ్యానాలు ఉన్నాయి
1. ఈ వచనము సేతు వంశావళిని సూచిస్తున్నది (చూ. ఆది 5; 4:14లోని నోట్ చూడుము)
2. ఈ వచనము ఒక దేవదూతల గణ సమూహాన్ని సూచిస్తున్నది
3. ఈ వచనము రాజులను లేక నిరంకుశులను లేక కయీను వంశావళిని సూచిస్తున్నది (చూ. ఆ.కా. 4)

బి. సేతు వంశావళిని ఇది సూచిస్తున్నదనుటకు ఆధారాలు
1. వెనువెంటనే వచ్చిన ఆ.కా. 4 మరియు 5 అధ్యాయాల సాహిత్య సందర్భాలు కయీను తిరుగుబాటు వంశావళి, ఎన్నుకోబడిన సేతు వంశావళిల అభివృద్ధిని తెలుపుతున్నాయి. కాబట్టి సందర్భాన్ని బట్టి ఈ వచనము సేతు దైవ వంశావళికి ఆధారముగా ఉంది.
2. రబ్బీలు వారి వారి అవగాహన మేరకు దీనిని విభజించుకొన్నారు. కొంతమంది ఇది సేతును (అయితే ఎక్కువగా దూతలను) సూచిస్తుందని నొక్కిచెప్పుచున్నారు.
3. "దేవుని కుమారులు" అనే బహువచనము ఎక్కువగా దేవదూతలకు ఉపయోగింపబడినప్పటికి, అరుదుగా మానవులను కూడా సూచిస్తున్నది.
   - ఎ. ద్వితీ. 14:1 – "మీ దేవుడైన యెహోవా కుమారులు"
   - బి. ద్వితీ. 32:5 – "తన కుమారులు"
   - సి. నిర్గ. 21:6, 22:8-9 (బహుశా లేవీయుల న్యాయాధిపతి కావచ్చు, చూ. కీర్త. 82:1)
   - డి. కీర్తనలు 73:15 – "నీ కుమారులు"
   - ఇ. హోషియా 1:10 – "సజీవుడైన దేవుని కుమారులు"

సి. దేవదూతలను ఇది సూచిస్తున్నదనుటకు ఆధారాలు

1. ఈ వాక్యభాగాన్ని ఇలాగే అనేక సాధారణ పరంపరలు అర్థము చేసికొని ఉన్నాయి. ఆదికాండములోని ఎక్కువ సందర్భాలు ఈ దృక్పధాన్ని బలపరుస్తుండగా, మరొక ఉదాహరణ మానవాతీత దుష్టుడు మానవుని పట్ల దేవుని చిత్తమును అడ్డగింపును బలపరుస్తున్నది (అసూయను బట్టి అని రబ్బీలు అంటున్నారు)
2. బహువచనము ("దేవుని కుమారులు") పా.ని.లో విస్తారంగా దేవదూతల కొరకు ఉపయోగింపబడింది
   - ఏ. యోబు 1:6
   - బి. యోబు 2:1
   - సి. యోబు 38:7
   - డి. కీర్తనలు 29:1
   - ఇ. కీర్తనలు 89:6,7
3. నిబంధన మధ్యకాల గ్రంధము I ఈనోకు (చూ. I ఈనోకు 6:1-8:4; 12:4-6; 19:1-3; 21:1-10), క్రొ.ని. కాలములో విశ్వాసులలో ప్రసిద్ధిగాంచిన జుబిలీస్ (చూ. యోబు 5:1), దానితో పాటు మృతసముద్ర చుట్టలు *ఆదికాండము అపోక్రిఫోన్* అన్నియు ఈ దూతలును తిరుగుబాటు దూతలుగా విశ్లేషించాయి.
4. వెనువెంటనే వచ్చిన 6వ అధ్యాయము సృష్టికి మారుగా మిశ్రమ క్రమములో వచ్చిన "శౌర్యులైన ఈ నరులు పూర్వ కీర్తినీయులైన నరులు" అని తెలుపుతున్నది.
5. "దేవుని కుమారులు" అను సప్ట్యాజింట్ "దేవుని దూతలు"గా భాషాంతరము చేసింది.
6. I ఈనోకు యెహోవా సృష్టిని, ఆయన ప్రణాళికల పట్ల ప్రతికూలమైన దేవదూతల/మానవ మిశ్రమాలను నాశనము చేయుటకు నోవాహు జలప్రళయము వచ్చిందని కూడా నొక్కిచెప్పుతున్నది (చూ. I ఈనోకు 7:1సగం; 15:1సగం; 86:1సగం)
7. యుగారిటక్ సాహిత్యములో "దేవుని కుమారులు" దేవగణము యొక్క సభ్యులుగా సూచిస్తున్నది (అది., తక్కువ ఆత్మ సంబంధులు)

డి. కయీను వంశావళిలోని రాజులను, నిరంకుశులను ఈ వచనము సూచిస్తున్నదని చెప్పుటకు ఆధారాలు

1. ఈ దృక్పధాన్ని అనేక పురాతన తర్జుమాలు బలపరస్తున్నాయి
   - ఏ. తర్గమ్ యొక్క ఆంకిలోస్ (క్రీ. శ. రెండవ శతాబ్ధము) "దేవుని కుమారులు" అనే పదాన్ని "అభిజాతి కుమారులు" గా తర్జుమా చేసింది.
   - బి. పా.ని. గ్రీకు తర్జుమా అయిన సిమాచస్ (క్రీ.శ. రెండవ శతాబ్ధము) "దేవుని కుమారులు" అనే పదాన్ని "రాజుల కుమారులు"గా తర్జుమా చేసింది.
   - సి. "ఎలోహిమ్" అనే పదము ఇశ్రాయేలీయుల నాయకులకు ఉపయోగించబడింది (చూ. నిర్గ. 21:6; 22:8; కీర్త. 82:1,6), ఎన్ ఐ వి మరియు ఎన్ ఇ టి బైబిళ్ళ నోట్)
   - డి. ఆ.కా. 6:4లో *నిఫిలిమ్, గిబోరిమ్* కు జతకలపబడింది, *గిబ్బోరిమ్* "శౌర్యవంతుడు; బలశాలి; సంపద లేక అధికారము అనే అర్థాన్నిచ్చే *గిబ్బోరు* నుండి వచ్చింది.
   - ఇ. ఈ వ్యాఖ్యానము మరియు దీని ఆధారము హార్డ్ సేయింగ్స్ అఫ్ ది బైబిల్ 106-108 పేజీల నుండి తీసికొనబడింది.

ఇ. రెండు ఉపయోగాలను సూచిస్తున్నది అని చెప్పడానికి ఉన్న ఆధారాలు

1. సేతు వంశస్థులను ఇది సూచిస్తున్నది
   - ఏ. అలెగ్జాండ్రియా యొక్క సిరిల్
   - బి. థియోడొరేట్
   - ఇ. అగస్టిన్
   - ఇ. కాల్విన్
   - ఎఫ్. కైల్
   - జి. గ్లీసన్ ఆర్చర్

డి. జరోమ్ హెచ్. వాట్స్

2. ఈ వచనము దేవదూతలను సూచిస్తున్నది

| | | |
|---|---|---|
| ఎ. సెప్ట్యూజింట్ గ్రంధకర్తలు | ఇ. టర్ట్యూలియన్ | ఐ. అల్ఫ్రాడ్ |
| బి. ఫిలో | ఎఫ్. ఒరిజన్ | జె. వెస్టర్ మాన్ |
| సి. జోసెఫస్ (*యాంటిక్విటీస్* 1:3:1) | జి. లూథర్ | కె. వెన్హామ్ |
| డి. జస్టిన్ మార్టిర్ | హెచ్. ఎవాల్డ్ | ఎల్. ఎన్ ఇ టి బైబిల్ |
| ఎమ్. ఇరేనియస్ | ఓ. డెలిట్జసెక్ | |
| ఎన్. అలెగ్జాండ్రియా క్లెమెంట్ | పి. హెన్గస్టెన్ బెర్గ్ | |

ఎఫ్. ఆ.కా. 6:4లోని "నెఫిలిన్" ఆ.కా. 6:1-2లోని "దేవుని కుమారులు" మరియు "మానవ కుమార్తెలు"కు ఎలా సంబంధించి ఉంది? క్రింద ఇవ్వబడిని సిద్ధాంతాలను గమనించండి:

1. దేవదూతలకు మరియు మానవులకు కలయికకు వచ్చిన రాక్షస ఫలితాలు (చూ. సంఖ్యా. 13:33).
2. అవి ఒకదాని కొకటి అసలు సంబంధించి లేవు. అవి ఆ.కా. 6:1-2 లో కేవలము ఆ సంఘటనలు జరిగేటప్పుడు ఆ తరువాత భూమి మీద ఉండిన ప్రాణులుగా ప్రస్తావించబడ్డాయి అంతే.
3. ఆర్. కె. హారిసన్ తన *ఇంట్రడక్షన్ టు ది ఓల్డ్ టెస్టమెంట్*, 557 పేజీలో ఈ క్రింది ఆసక్తికరమైన గూఢమైన ఉదాహరణ ఇచ్చాడు, "ఈ వాక్యభాగములో ఉన్న మానవజాతికి మరియు ఆదాముకు పూర్వమున్న జీవులకు ఉన్న సంబంధాల విలువలేని మానవశాస్త్ర కోణాలు పూర్తిగా తప్పిపోవుటకు మరియు వాటిని ఎవరైతే వాటిని అన్వేషించుటకు సంసిద్ధులైన పండితులను అనుకూలపరుస్తున్నది."

   దీని ప్రకారము ఆయన ఈ రెండు సమూహాలను వేర్వేరు మానవజాతులుగా ప్రదర్శిస్తున్నాడని నాకు అనిపిస్తున్నది. ఇది ఆ తరువాత చోటుచేసికొన్న ఆదాము హవ్వల ప్రత్యేక సృష్టిని అలాగే *హోమో ఎరెక్టస్* పరిణామ అభివృద్ధి తెలుపుతున్నది.

జి. ఈ వివాదాస్పదమైన వాక్యభాగాము పట్ల నా అవగాహనను తెలియపరుచుట మంచిదని నాకు అనిపిస్తున్నది. మొదట, ఆదికాండములో దీనికి సంబంధించిన భాగము చాలా క్లుప్తముగాను, గజిబిజిగాను ఉన్నదని మనము గుర్తించుకోవాలి. మోషె యొక్క తొలి శ్రోతలకు మరికొంత చారిత్రాత్మక అవగాహన ఉండినది లేక మోషేకే పూర్తిగా అర్థముకాని పేట్రియార్చల్ కాలమునుండి వచ్చిన నోటి లేక వ్రాయబడిన పరంపరలను ఆయన ఉపయోగించాడు. మామూలుగా మనము ఏదైతే వాక్యము స్పష్టముగా చెప్పలేదో వాటిపట్ల మనకు ఆసక్తి ఎక్కువగా ఉంటుంది. దీని నుండి లేక ఇలాంటి బైబిలు పరమైన ముక్కల నుండి విస్తృతమైన సిద్ధాంతాలను నిర్మించాలనుకోవడము ఎంతో దురదృష్టకరము. ఒకవేళ ఇది మనకు నిజంగా అవసరమనుకొంటే దేవుడు దీనిని వివరంగా, పూర్తిగా వివరించేవాడు. నేనైతే వ్యక్తిగతంగా వీరు దేవదూతలు, మానవుల అని నమ్ముతున్నాను, ఎందుకంటే:

1. పా.ని. లో విస్తృతముగా కాకపోయినా, అనుగుణ్యముగా "దేవుని కుమారులు" అని దేవదూతల కొరకు ఈ పదము ఉపయోగింపబడడము
2. "దేవుని కుమారులు" అనే పదాన్ని "దేవుని యొక్క దూతలు" అని సెప్ట్యూజింట్ (అలెగ్జాండ్రియన్) తర్జుమా చేసింది (క్రీ.పూ. మొదటి చివరిభాగ శతాబ్దము)
3. ఇది ప్రత్యేకించి దేవదూతలనే సూచిస్తున్నదని స్యూడెపిగ్రాఫికల్ అపొకలిప్టిక్ గ్రంథమైన I ఈనోకు (బహుశా దాదాపు క్రీ.పూ. 200లలో వ్రాయబడి ఉండచ్చు) సూచించింది (చూ. 6-7 అధ్యాయాలు)
4. 2 పేతురు 2 మరియు యూదాలోని దేవదూతలు ఎవరైతే పాపము చేశారో వారు వారి స్వస్థాన్ని పోగొట్టుకొన్నారు అనే సిద్ధాంత పరమైన సంబంధము

ఇది కొంత మత్తయి 22:30కు విభిన్నముగా ఉంది అనేది నాకు తెలుసు, అయితే ఈ చెప్పబడిన దూతలు పరలోకములో గాని లేక భూమి మీదగాని ప్రత్యేక చెరశాలలో బంధించబడి ఉన్నారు (*టార్టారస్*).

5. ఆదికాండము 1-11లో ఉన్న అనేక వృత్తాంతాలే ఇతర సంస్కృతులలో (ఇలాంటి సృష్టించబడిన వృత్తాంతాలు, ఇలాంటి జలప్రళయాలు, ఇలాంటి దేవదూతలు మానవ స్త్రీలను తీసికొని వెళ్ళడము లాంటి) కనిపించడానికి కారణము మానవులందరూ ఒక్కటిగా కలిసి ఉండడము, ఈ కాలములోనే యెహోవాను గురించి కొంత తెలిసి ఉండడము, అయితే బాబేలు గోపురము చెదరగొట్టబడిన వృత్తాంతము తరువాత ఈ జ్ఞానము చెడగొట్టబడి, బహుదేవతారాధన నమూనాలోకి మారింది.

దీనికి మంచి ఉదాహరణ గ్రీకు ఇతిహాసాలు. ఇక్కడ టైటాన్స్ అని పిలువబడే సగము మానవులు/సగము మానవాతీత రాక్షసులు టార్టారస్ నందు బంధింపబడి ఉన్నారు. వారి స్వస్థలాన్ని తిరిగి పొందకుండా ఉండడానికి దేవదూతలు ఈ స్థలములో బంధింపబడి ఉన్నారు అని చెప్పడానికి బైబిలులో ఒక్కక సారి మాత్రమే ఈ పేరు ఉపయోగింపబడింది. రబ్బీల మత సిద్ధాంతాలలో ఈ హేడ్స్ రెండుగా ఒకటి నీతిమంతులకు (పరదైసు) మరొకటి దుష్టులకు (*టార్టారస్*) విభజింపబడిన భాగాలుగా చెప్పబడింది.

▣ **"నరుల కుమార్తెలు చక్కనివారని"** "చక్కనివారు" అనే పదమునకు సేరు అర్థము "మంచి" లేక "న్యాయమైన" అని (బిడిబి 373). 1వ. అధ్యాయములో ఉన్న ప్రధాన సిద్ధాంతపరమైన అంశము ఇది (ప్రత్యేకించి 1:31). దేవుడు ఏదైతే మంచిగా చూసింది, ఇప్పుడు చెడుగా చూస్తున్నాడు (చూ. 5-6 వచనాలు).

▣ **"వారందరిలో తమకు మనస్సువచ్చిన స్త్రీలను వివాహము చేసికొనిరి"** మొదటి పదము వివాహము వారు దేవదూతలు అనే పదానికి వ్యతిరేకముగా ఉన్నట్లు తెలుపుతున్నది (బిడిబి 542, కెబి 534, క్వాల్ ఇంపెర్ఫెక్టు). రెండవ పదము వారు తీసికెళ్లింది వారికి నచ్చిన వివాహితులను మరియు/లేక అవివాహిత స్త్రీలు అని తెలుపుతున్నది (బిడిబి 103, 119, క్వాల్ పెర్ఫెక్టు). ఇది (1) దేవదూతలు లేక (2) కయీను వంశములోని బహుదేవతారాధన చేసే బలమైన నాయకులను (టైరన్ట్స్) ఇది సూచిస్తున్నది.

**6:3 "యెహోవా నా ఆత్మ నరులతో ఎల్లప్పుడును వాదించదు"** "వాదన" అనే పదము "ఉండుట" గా భాషాంతరము చేయబడగలదు (బిడిబి 192, కెబి 220, క్వాల్ ఇంపెర్ఫెక్టు, చూ. ఎన్ ఆర్ ఎస్ వి "నివసించు"). ఇది (1) దేవుని సముఖము (అది., ఓడ నిర్మాణము పూర్తి అయ్యే వరకు ఆయన జలప్రళయాన్ని వాయిదా వేశాడు చూ. 1 పేతురు 3:20) గా కానీ లేక (2) మానవుల జీవన ఆయుష్షు తగ్గించబడింది అనే దానిని సూచించవచ్చు.

6:3 వచనాలు 6:1-2 మరియు 6:4కు ఎలా సంబంధించబడ్డాయి? ఈ సందర్భము ద్వారా అసలు గ్రంథకర్త యొక్క ఉద్దేశాన్ని గ్రహించడము చాలా కష్టము. ఒకవేళ మానవులు దేవదూతలతో కలిసి ఉన్నప్పటికి, వారు మరణిస్తారు. హవ్వ "చూచి" తీసికొన్నట్లు ఇప్పుడు "దేవుని కుమారులు" "చూచి" తీసికొన్నారు అనేది అదే రకమైన తిరుగుబాటును తెలియజేస్తున్నది (అది., నిత్యజీవితాన్న లేక స్వతంత్ర్యాన్ని పొందాలనే తపన కొరకు).

▣ **"వారు. . .నరమాత్రులై యున్నారు"** ఈ వాక్య భాగాములో చెప్పబడిన ఇతర ప్రజలు మరణమున్న నరులకు విభన్నముగా దూతలై ఉన్నారనే విశ్లేషణకు బలమునిస్తున్నట్లు అనిపిస్తున్నది. టుడేస్ ఇంగ్లీషు వెర్షన్ "వారు మర్త్యులు" అని తర్జుమాచేసింది.

▣ "అయినను వారి దినములు నూట ఇరువది యేండ్లగుననెను" ఇది ఒక కృపాకాలాన్ని తెలుపుతున్నట్లుంది (చూ. 2 పేతురు 2:5) ఈ మధ్య సంవత్సరాలలో నోవాహు వారికి ఉపదేశించాడని నొక్కి చెప్పుతున్నది, కాబట్టి జలప్రళయము వచ్చేవరకు ఉన్న కాలాన్ని సూచిస్తున్నది. ఇంకా ఇది జలప్రళయము తరువాత మానవ ఆయుష్షును తగ్గించడాన్ని ఇది చూపుతున్నది.

**6:4 "నెఫీలు"** ఇది "పతనమైన వారిని" (ఇది *నెఫాల్* అనే హీబ్రూ పదము నుండి వచ్చింది, బిడిబి 658, కెబి 709) గురించి తెలుపుతున్నది. వారు రాక్షసుల పోలిక కలిగి ఉండినట్లు నాకు అనిపిస్తున్నది (చూ. సంఖ్యా. 13:33; ఇంకా ద్వితీ. 2:10-11; 9:2; మరియు సప్త్యూజింట్, వల్గేట్ మరియు పెషిట్ట తర్జుమాలు). అయినా, మార్టిన్ లూథర్ మరియు హెచ్. సి. లెపోల్డ్ లాంటి విశ్లేషకులు ఈ పదము "ప్రజాపీడకులు" అని తర్జుమా చేయవలసి ఉండాలి అని నొక్కిచెప్పుతున్నారు. ఈ ప్రజాపీడకలు కయీను వంశావళిలో పెద్ద అంతఃపురాలు కలిగి అధికారముతో ఉన్న రాజులను తెలుపుతున్నది.

జె. వాష్ వాట్స్ తన *ఓల్డ్ టెస్టమెంట్ టీచింగ్*, 28:30 పేజీలలో "నెఫీలు నోవాహును, అతని కుటుంబాన్ని సూచిస్తున్నది, ఎందుకంటే వారు కయీను వంశావళి మరియు సేతు వంశావళి వివాహాల కలయిక తరువాత తమను తాము వేరుచేసికొన్నారు. ఈ సందర్భములో నెఫీలు "ఒక్క సత్య దేవుని" కుమారులుగా బాషాంతరము చేయబడ్డారు (చూ. "దేవుడు" 5:22,24; 6:9). క్రింద ఇవ్వబడిన ప్రత్యేక అంశము చూడుము.

**ప్రత్యేక అంశము: పొడవాటి/బలమైన యోధులు లేక ప్రజల సమూహాల కొరకు ఉపయోగించబడ్డ పదాలు**

ఈ పొడవాటి/పెద్ద/బలవంతులైన ప్రజలు అనేక పేర్లతో పిలువబడ్డారు:

1. *నెఫీలు* (బిడిబి 658) – ఆ.కా. 6:4; సంఖ్యా. 13:33
2. *రెఫాయీయులు* (బిడిబి 952 గాని లేక బిడిబి 952II కాని) – ఆ.కా. 14:5; ద్వితీ. 2:11,20; 3:11,13; యెహోషువా 12:4; 13:12; 2 సమూ. 21:16,18,20,22; 1 దిన. 20:4,6,8.
3. *జంజుమ్మీయులు* (బిడిబి 273), *జూజీయులు* (బిడిబి 265 – ఆ.కా. 14:5; ద్వితీ. 2:20
4. *ఏమీయులు* (బిడిబి 34) – ఆ.కా. 14:5; ద్వితీ. 2:10-11
5. *అనాకు వంశము* (అనాకు కుమారులు, బిడిబి 778 I) – సంఖ్యా 13:33; ద్వితీ. 1:28; 2:10-11,21; 9:2; యెహోషువా 11:21-22; 14:12,15

▣ "ఆ దినములలో. . .భూమి మీదనుండిరి" ఎవరైతే దేవదూతలు మానవ స్త్రీలతో కలిసి సహజీవనము చేస్తున్నారని నమ్ముతారో వారు 4వ. వచన సగభాగాన్ని ఒక ప్రూఫ్ టెక్ట్ గా చూపి. వారి సంబంధాలను బట్టి రాక్షసులు వచ్చారు అంటారు. అయితే ఆ దినాలలో అప్పటికే భూమి మీద రాక్షసులు ఉండినారు అని నమ్మేవారు 4వ. వచనము మొదటి భాగాన్ని ఉపయోగిస్తారు.

నిబంధన మధ్య కాలములో వ్రాయబడిన ఈనోకు I ఈ రాక్షసులు దేవదూతలు మరియు మానవుల ఐక్యత వలన కలిగారు, ఈ విధముగా సృష్టి క్రమము తప్పి కలిసిపోవడము వలననే దేవుడు జలప్రళయాన్ని రప్పించాడు అని నొక్కిచెప్పుతారు. ఈనోకు I, ఈ రాక్షసులు ఏవరైతే వారి భౌతిక శరీరాలను జలప్రళయములో పోగొట్టుకొన్నారో వారు వారికున్న స్వార్థముతో దెయ్యాలుగా మారి మానవ శరీరాలలోనికి వెళ్ళుచున్నారని గట్టిగా నొక్కిచెప్పుతున్నది.

▣

| | |
|---|---|
| **ఎస్ ఎ ఎస్ బి, ఎస్ కె జె వి** | **"శక్తిమంతులు"** |
| **ఎస్ ఆర్ ఎస్ వి, ఎస్ జె బి** | **"నాయకులు"** |
| **టి ఇ వి** | **"గొప్ప నాయకులు"** |

ఇది *గిబ్బర్* అనే హీబ్రూ పదము, అంటే ఒక ప్రత్యేకమైన అధికారమివ్వబడిన వ్యక్తి, జంతువు, లేక వస్తువు. ఇది (1) ఆ.కా. 10:8-9లో నిమ్రోదు; (2) కీర్త. 52:1లో శూరులు; యెహెజ్కేలు 32:27; (3) కీర్త. 103:20లో దేవదూతలని ఉపయోగించబడింది. (అలాగే 8:11 కృతజ్ఞతా కీర్తనలో, 20:34 మృతసముద్ర చుట్టలలో కూడా).

▣

**"ఎస్ ఎ ఎస్ బి, ఎస్ కె జె వి**

| | |
|---|---|
| **ఎస్ జె బి, ఎస్ ఐ వి** | **"పేరుప్రఖ్యాతలు గలవారు"** |
| **ఎస్ ఆర్ ఎస్ వి** | **"ప్రసిద్ధిచెందిన యోధులు"** |
| **టి ఇ వి** | **"పేరున్న వ్యక్తులు"** |

మొదట ఉండేది అనేక ఆధునిక ఇంగ్లీషు బైబిలులలో అలాగే సప్త్యూజింట్ లో కనిపిస్తుంది. ఏదిఏమైనా, నిజానికి చెప్పాలంటే దీని అర్థము "పేరున్న వ్యక్తులు" (బిడిబి 1027). దీని వలన మూడు సిద్ధాంతాలు వచ్చాయి:

(1) ఇది యెహోవాను ఆరాధించే సేతు దైవ వంశావళిని సూచిస్తున్నది (అది., దేవుని పేరు, చూ. జె. వాష్ వాట్స్)

(2) దేవదూతలు మరియు మానవుల వలన వచ్చిన నెఫీలును ఇది సూచిస్తున్నది (అది., రాక్షసులు చూ. టి ఇ వి)

(3) కయీను వంశములోని దైవభీతిలేని రాజులను ఇది సూచిస్తున్నది, వారు ప్రజాపీడకులు (చూ. ఎస్ ఆర్ ఎస్ వి); వారు అనేక మంది స్త్రీలను తీసికొని పెళ్ళి వివాహమాడారు (అది., రాచరిక బహుభార్యాతత్వము చూ. ఎస్ జె బి)

ఇది చాలా క్లుప్తమైన గజబిజీ పేరాగ్రాఫు. దేవుని తీవ్రమైన తీర్పుకు గురికావడానికి కొనసాగే ఏర్పాట్ల చేసికొంటున్న సృష్టియొక్క అవనీతిని గురించి ముఖ్యముగా ఇది తెలియజేస్తున్నది. అయినా, అవినీతి నోవాహు మరియు ఆయన కుటుంబములో కూడా కొనసాగింది.

## ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 6:5-8

**5నరుల చెడు తనము భూమిమీద గొప్పదనియు, వారి హృదయము యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డదనియు యెహోవా చూచి 6తాను భూమిమీద నరులను చేసినందుకు యెహోవా సంతాపము నొంది తన హృద యములో నొచ్చుకొనెను. 7అప్పుడు యెహోవా నేను సృజించిన నరులును నరులతోకూడ జంతువులును పురుగులును ఆకాశ పక్ష్యాదులును భూమిమీద నుండకుండ తుడిచివేయుదును; ఏలయనగా నేను వారిని సృష్టించినందుకు సంతాపము నొందియున్నాననెను. 8అయితే నోవహు యెహోవా దృష్టియందు కృప పొందినవాడాయెను.**

**6:5 " నరుల చెడ్డతనము యెహోవా చూచి"** మానవ హృదయాలలో చెడుతనము అభివృద్ధి చెందుతున్నట్లు ఈ వాక్యభాగము తెలియజేయుచున్నది (బిడిబి 906, కెబి 1157, *క్వాల్* ఇంపెర్ఫెక్టు, చూ. ఆ.కా. 6:11-12,13బి; 8:21; కీర్త. 14:3; 51:5), ఆ.కా. 1:31లో దేవుడు సృష్టిని మంచిగా సృష్టించెను అనే దానికి ఇది పూర్తి విరుద్ధము.

▣ **"వారి హృదయము యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డదనియు"** ఆదాము, హవ్వల పతనము నుండి వచ్చిన ఫలితము విశ్వజనీనమైంది. ఒక ఎనిమిది మంది తప్ప మిగిలిన ప్రజలందరూ చెడువలన అంతులేని తాకిడికి గురి అయ్యారు. రేయింబగలు వారు చెడును గురించి ఆలోచించడములోనే బ్రతికారు!

"చెడు ఉద్దేశము" యొక్క భావము (వైఎస్ ఆర్, బిడిబి 428) రబ్బీలకు మానవ నీతి స్వభావ అవగాహనగా మారింది. మానవులు ఆ రెండింటిలో (మంచి లేక చెడు) ఏదో ఒకటి అనుసరిస్తారని భావించారు. "ప్రతివాని హృదయములో నల్ల లేక తెల్ల కుక్క ఉంది, దేనిని నీవు పోషిస్తావో అది పెద్దదవుతుంది" అనే ప్రసిద్ధి చెందిన సామెత (భావానువాదం) మానవుని గురించి వివరిస్తున్నది. 4:7 వచనాలు మానవుని

గురించిన ఈ దృక్పథాన్ని బలపరుస్తున్నది. యూదా మతసిద్ధాంత పండితులు లోకములోని చెడుకు ఆ.కా. 3ను విశేషించకుండా, ఆ.కా. 6ను విశేషించి చెప్పుతున్నారు. పిల్లలు పుట్టుకతోనే చెడ్డవారు కారు ఎందుకంటే జ్ఞానమును బట్టి నీతిన్యాయాల బాధ్యతలు పెంపొందుతాయి (*బార్ మిట్జువా, బాట్ మిట్జువా*). చెడు ఎన్నికలను కలిగి ఉంటుంది!

**6:6 ''యెహోవా సంతాపము నొంది తన హృదయములో నొచ్చుకొనెను''** ఇది సగుణవాది వచనము. మొదటి వచనము "ప్రభువు ఒక నిట్టూర్పును వదిలాడు" (బిడిబి 636, కెబి 688, *నిఫాల్* ఇంపెర్ఫెక్టు) అని తర్జుమా చేయబడింది. రెండవది "ప్రభువు తన మనసులో విలపించాడు" (బిడిబి 780, కెబి 864, *హిత్ పాయిల్* ఇంపెర్ఫెక్టు) అని తర్జుమాచేయబడింది. ఇవన్ని హీబ్రూలో తీవ్రమైన వచనాలు (చూ. 34:7; 45:5; 1 సామె. 2:33; 20:34; 2 సమూ. 19:2; కీర్త. 78:40; యెషయా 54:6). బైబిలులో దేవుడు తరచూ విచారము లేక పశ్చాత్తాపము పొందినట్లు మాట్లాడుతున్నది (చూ. ఆ.కా. 6:6-7; నిర్గ. 32:14; 1 సమూ. 15:11; 2 సమూ. 24:16; యిర్మీయా 18:7,8; 26:13,19; యోనా 3:10). అయితే మరికొన్ని వాక్యభాగాలు దేవుడు ఎప్పుడూ పశ్చాత్తాపపడడు లేక తన మనస్సును మార్చుకోడు అని నొక్కి చెప్పుతున్నాయి (చూ. సంఖ్యా. 23:19; 1 సమూ. 15:29; యిర్మీయా 4:28; కీర్త. 132:11). ఎప్పుడుగాని దేవుడిని, ఆయన భావోద్వేగాలను మానవ మాటలతో చెప్పితే, ఇలాంటి తారుమార్లు వస్తాయి. దేవుడు చంచల బుద్ధికలవాడు కాడు. మానవుల కొరకు తన కున్న విమోచన ఉద్దేశానికి స్థిరముగా ఉంటాడు, నిరంతరము సహిస్తాడు, అయితే ఆయా పరిస్థితులలో పాపమును గురించి పశ్చాత్తాప పడే స్పందనలను బట్టి దేవుని కార్యాలు తరచూ నిర్ణయింపబడుతాయి (చూ. కీర్త. 106:45; యోనా).

సిద్ధాంతపరంగా చూస్తే మారేవాడు దేవుడు, మానవుడు కాదు. పాపులైన మానవులతో పనిచేయడానికి దేవుడు ఎన్నుకొన్నాడు. తన గురి ఒకటే – తన స్వభావాన్ని ప్రతిబింబించే నీతిమంతులైన ప్రజలు. ఇది కేవలము ఒక క్రొత్త హృదయము, ఒక క్రొత్త ఒడంబడిక ద్వారా మాత్రమే పూర్తి అవుతుంది (చూ. యిర్మయా 31:31-34; యెహెజ్కేలు 36:26-38). తీర్పు కంటే దేవుడు కృపను ఎన్నుకొంటాడు!

**6:7 ''నేను సృజించిన నరులును. . .తుడిచివేతును''** "తుడిచివేయడము" అంటే "కడిగివేయడము" (బిడిబి 562, కెబి 567, క్వాల్ ఇంపెర్ఫెక్టు, అది., జలప్రళయము). మానవుని పాపమును బట్టి జంతువుల అనుభవించవలసి వచ్చింది (చూ. రోమా 8:19-22). చేపలు ఈ తీర్పులో చేర్చబడలేదు. మెసెపొటోమియా వృత్తాంతాలలో లాగా ఈ తీర్పు చపలచిత్తము మీద జరిపిన కార్యము కాదు, మానవ అవినీతి దుష్టత్వమును ఆధారము చేసికొని జరిగిన చర్య. ఈ దుష్టత్వము నోవాహు కుటుంబములో కూడా ఉండిపోయింది (చూ. 8:21-22), అయితే క్రీస్తు వచ్చు వరకు కొనసాగుతున్న మానవ చెడును కప్పడానికి దేవుడు తన కృపను ఎన్నుకొన్నాడు (చూ. గలతీ. 3).

**6:8 ''యెహోవా దృష్టియందు''** దేవుని వివరించి చెప్పడానికి సగుణవాది వచనాన్ని వాడకానికి ఇది మరొక ఉదాహరణ. ఆయనకు కళ్ళు లేవు, ఆయన ఆత్మ. దేవుని యొక్క సర్వజ్ఞానమునకు ఇది ఒక అలంకారముగా వాడబడింది (అది., సర్వజ్ఞత).

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 6:9-10**

**[9]నోవహు వంశావళి యిదే. నోవహు నీతిపరుడును తన తరములో నిందారహితుడునై యుండెను. నోవహు దేవునితో కూడ నడచినవాడు. [10]షేము, హాము, యాపెతను ముగ్గురు కుమారులను నోవహు కనెను.**

**6:9 ''నోవహు నీతిపరుడును తన తరములో నిందారహితుడునై యుండెను''** ఈ రెండు వివరణాత్మక పదాలు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకొన్నాయి. మొదటిది దేవుని చిత్తాన్ని గురించి నోవాహు తన అవగాహనను నిర్ధారించుకొన్నట్లు ఇది తెలయజేస్తున్నది. రెండవది (బిడిబి 1070) దేవుని పట్ల ఆయనకు పూర్ణ హృదయము కలవాడు అని తెలియజేస్తున్నది (ఉదా. 17:1; కీర్త. 18:23). రెండవ

పదము ఆ తరువాత నిందారహితమైన బలిఅర్పణలకు ఉపయోగించబడింది.  9:21 చూపుతున్నట్లు, ఈ రెండు పదాలు నోవహు యొక్క పాపరాహిత్యాన్ని తెలియపరుచుట లేదు.

**ప్రత్యేక అంశము: నీతి**

"నీతి" అనేది ఒక బైబిలు విద్యార్థి వ్యక్తిగతంగా విపులముగా తప్పనిసరిగా అధ్యయనము చేయవలసిన కీలక అంశము.

పా.ని.లో దేవుని లక్షణము "న్యాయము" లేక "నీతి" వలె వివరించబడింది (బిడిబి 841).  మెసొపొటేమియన్ అనే పదము ఒక నీటి రెల్లు (వెదురు) అనే పదము నుండి వచ్చింది.  గోడలు, ప్రహరీగోడలు నిటారుగా ఉన్నాయో లేవో కనుగొనడానికి కట్టడలలో దీనిని ఉపయోగించే వారు.  దేవుడు దీనిని తన సొంత లక్షణాన్ని తెలియజేయడానికి దృష్టాంతముగా ఎన్నుకొన్నాడు.  ప్రతిదాన్ని అంచనా వేయడానికి ఆయన ఒక కొలమానము (స్కేలు).  ఈ అంశము దేవుని నీతిని, అలాగే తీర్పరిగా ఆయనకున్న హక్కును దృవీకరిస్తున్నది.

మానవుడు దేవుని స్వరూపములో సృష్టించబడ్డాడు (చూ. గలతీ. 1:26-27; 5:1,3; 9:6).  దేవునితో సహవాసము కలిగి ఉండడానికి మానవుడు సృష్టించబడ్డాడు.  దేవుని, మానవుని పరస్పర స్పందనలకు సృష్టి మొత్తము ఒక వేదిక.  తన సృష్టిలో ఉన్నతమై ఉన్న మానవాళి తనను ఎరగాలని, ప్రేమించాలని, సేవించాలని, తనలాగా ఉండాలని దేవుడు ఆశిస్తున్నాడు! మానవాళి విశ్వాస్యత పరీక్షింపబడింది, ఆది దంపతులు ఇందులో ఓడిపోయారు.  ఇది దేవునికి మానవునికి మద్య ఉన్న సంబంధాలను పాడుచేసింది (చూ. ఆదికాండము 3: రోమా. 5:12-21).

సంబంధాలను మళ్ళీ సరిచేసి, పునరుద్ధరిస్తానని దేవుడు వాగ్ధనము చేశాడు (చూ. ఆ.కా. 3:15).  దీనిని ఆయన తన సొంత చిత్తము ద్వారా, తన సొంత కుమారుని ద్వారా చేశాడు.  ఏర్పడిన కన్నమును మానవాళి పూడ్చలేక పోయింది (చూ. రోమా. 1:18-3:20).

పడిపోయిన తరువాత, దేవుడు పునరుద్ధరణ వైపుగా వేసిన మొదటి అడుగు ఒడంబడిక విధానము.  ఇది దేవుని ఆహ్వానము, మానవాళి పశ్చాత్తాపము, విశ్వాస్యత, విధేయతతో కూడిన స్పందనల పైన ఇది ఆధారపడింది.  పడిపోయిన కారణాన మానవులకు సరియైన చర్య తీసికొనే సామర్థ్యము లేకపోయింది (చూ. రోమా. 3:21-31; గలతీ. 3).  దేవుడే, తనంతట తాను ఒక అడుగు ముందుకు వేసి విఫలమైన ఒడంబడికను మళ్ళీ కట్టుకోవసి వచ్చింది. ఆయన దీనిని ఈ క్రింది విధంగా నిర్వహించాడు.

1. క్రీస్తు పని ద్వారా మానవాళి నీతిని ప్రకటించడము (అంటే., న్యాయ సంబంధమైన నీతి).
2. క్రీస్తు పని ద్వారా మానవాళి నీతిని ఉచితముగా ఇవ్వడము (అంటే., ఆరోపించిన నీతి).
3. నీతిని కలుగజేయు అంతర్వర్తి అయిన ఆత్మను మానవాళిలోనికి సమకూర్చడము (అంటే., క్రీస్తు సారూప్యము, దేవుని సారూప్యతలోనికి మార్చబడుట).

అయినప్పటికి, దేవునికి ఒడంబడిక కలిగిన స్పందన అవసరము.  దేవుని ఆజ్ఞలు (ఉచితముగా ఇచ్చు), సమకూర్పులు, అయితే మానవులు తప్పనిసరిగా ప్రతిస్పందించి, ఈ క్రింది వాటిలో స్పందిస్తూనే ఉండాలి

1. పశ్చాత్తాపము
2. విశ్వాసము
3. విధేయించిన జీవిత శైలి
4. పట్టుదలతో కొనసాగించుట

కాబట్టి నీతి ఒక ఒడంబడిక, దేవునికి తన ఉన్నత సృష్టికి మద్య ఇచ్చిపుచ్చుకొనే ఒక చర్య.  దేవుని లక్షణాల ఆధారముగా, క్రీస్తు కార్యాన్నిబట్టి, ఆత్మ అనుకూలతను బట్టి ప్రతి వ్యక్తి, వ్యక్తిగతముగా నిరంతరము తగిన విధముగా ప్రతిస్పందించాలి.  ఈ భావాన్ని "విశ్వాసము ద్వారా ప్రాయశ్చిత్తము" అని పిలుస్తారు.  ఇదే భావము సువార్తలలో కూడా ఉంది కాని ఈ షరతులతో చెప్పబడలేదు. ప్రాధమికముగా ఇది పౌలు ద్వారా నిర్వచింపబడింది.  ఆయన దీనిని గ్రీకు షరతులు కలిగిన ఈ "నీతి" ని దాదాపు 100 సార్లు వివిధ రూపాలలో వాడాడు.

ఒక శిక్షణ పొందిన రబ్బీగా పౌలు *డకోయెసునే* పదాన్ని హీబ్రూ విధానములో వాడాడు. ఈ పదము సప్త్యూజింట్ లో ఎస్ డి క్యూ గా వాడబడింది కాని గ్రీకు సాహిత్యము నుండి కాదు. గ్రీకు వ్రాతలలోని ఈ పదము దైవత్వానికి, సమాజానికి ఎవరైతే ఉన్నారో వారికి సంబంధించినట్లు ఉంది. హీబ్రూ పరముగా ఇది ఎప్పుడూ ఒడంబడిక ఆకృతిగా ఉంది. యెహోవా నీతిన్యాయాలు కలిగిన దేవుడు. తన ప్రజలు కూడా తన లక్షణాలలో ప్రతిబింబించాలని ఆయన ఆశిస్తున్నాడు. విమోచింపబడ్డ మానవాళి క్రొత్త సృష్టిగా మారారు. ఈ క్రొత్తదనము దైవిక క్రొత్త జీవిన శైలిగా ఫలితానిస్తుంది (రోమన్ కాథలిక్ వారు పాప పరిహారము మీద గురి ఉంచారు). ఇశ్రాయేలు మతరాజ్య వ్యవస్థ కనుక అక్కడ లౌకికమునకు (సామాజిక నమూనా) పవిత్రతకు (దేవుని చిత్తము) మధ్య స్పష్టమైన చిత్రణ లేదు. ఈ వ్యత్యాసము "న్యాయము" (సమాజానికి సంబంధించి ఉన్నట్లు) "నీతి" (మతానికి సంబంధించి ఉన్నట్లు) లాగా ఇంగ్లీషులోనికి గ్రీకు హీబ్రూ పదాలు తర్జుమా చేసినప్పుడు తెలియజేయబడింది.

పడిపోయిన మానవాళి మళ్ళీ దేవునితో సంబంధము పునర్నించుకోవడమే యేసు సువార్త (సువార్తలు). ఇది తండ్రి ప్రేమ, కరుణ, కృప; కుమారుని జీవితము, మరణము, పునరత్థానము; సువార్త వైపుకు వశపరచుకొని, లాగుకొనుట ద్వారా పరిపూర్ణ మవుతుంది. పాప పరిహారము దేవుని ఉచిత కార్యము కాని ఇది తప్పనిసరిగా దైవత్వములో జారీ చేయబడాలి (అగస్టస్ యొక్క సిద్ధాంతము సువార్త యొక్క స్వేచ్ఛ అయిన సంస్కర్త ఉద్ఘటన మీద రోమన్ కాథాలిక్ ఉద్ఘాటన అయిన ప్రేమ, విశ్వాస్యతను బట్టి మారిన జీవితాలను ప్రతిబింబించింది). సంస్కర్తలకు "దేవుని నీతి" అనే పదము ఒక ఆబ్జక్టివ్ జనటివ్ (అంటే., పాపి యైన మానవాళిని దేవునికి అంగీకారము యోగ్యముగా చేసే క్రియలు [సిద్ధాంత పాపపరిహారము], అయితే కాథలిక్స్ వారికి ఇది సబ్జక్టివ్ జనటివ్, ఇది దేవుని లాగా మారడానికి ఒక విధానము [అభివృద్ధి చెందే అనుభవ పాపపరిహారము]. నిజానికి ఇవి రెండూ యధార్థమే!!)

నా అభిప్రాయము ప్రకారము ఆదికాండము 4 – ప్రకటన 20 వరకు ఏదేను వనములో దేవునితో చెడిపోయిన సంబంధాలను తిరిగి నిర్మించుకొన్న వృత్తాంతమే. బైబిలు దేవుని మానవుని భూసంబంధ పరిస్థితితో (చూ. ఆదికాండము 1-2) ప్రారంభమై, అదే పరిస్థితితో అంతమవుతుంది (చూ. ప్రకటన 21-22). దేవుని సారూప్యము, ఉద్దేశ్యము తిరిగి నిర్మింపబడుతాయి!

పైన ఇవ్వబడిన తర్కానను దస్తావేజు చేయడానికి క్రింద ఎంపిక చేసి ఇవ్వబడిన క్రొ.ని. వాక్య భాగాలు గ్రీకు పదాల సమూహాలను ఉదహరిస్తున్నాయి.

1. దేవుడు నీతిమంతుడు (తరచుగా దేవుడు న్యాయవంతుడుగా సంబంధించబడింది)
   - ఎ. రోమా 3:26
   - బి. 2 థెస్సలోనీయులకు 1:5-6
   - సి. 2 తిమోతి 4:8
   - డి. ప్రకటన 16:5
2. యేసు నీతిమంతుడు
   - ఎ. అ.కా. 3:14; 7:52; 22:14 (మెస్సయ యొక్క పేరు)
   - బి. మత్తయి 27:19
   - సి. 1 యోహాను 2:1,29; 3:7
3. సృజించడానికి దేవుని చిత్తము నీతి
   - ఎ. లేవీయులకు 19:2
   - బి. మత్తయి 5:48 (చూ. 5:17-20)
4. నీతిని సమకూర్చి అందించడమే దేవుని ఉద్దేశ్యము
   - ఎ. రోమీయులకు 3:21-31
   - బి. రోమీయులకు 4

సి. రోమీయులకు 5:6-11

డి. గలతీయులకు 3:6-14

ఇ. దేవుని చేత ఇవ్వబడినది

1) రోమీయులకు 3:24; 6:23

2) 1 కొరింథీయులకు 1:30

3) ఎఫెసీయులకు 2:8-9

ఎఫ్. విశ్వాసము ద్వారా అందినది

1) రోమీయులకు 1:17; 3:22,26; 4:3,5,13; 9:30; 10:4,6,10

2) 2 కొరింథీయులకు 5:21

జి. కుమారుని క్రియల ద్వారా

1) రోమీయులకు 5:21

2) 2 కొరింథీయులకు 5:21

3) ఫిలిప్పీయులకు 2:6-11

5. తనను అనుసరించే వారు నీతిగా ఉండాలనేది దేవుని చిత్తము

ఎ. మత్తయి 5:3-48; 7:24-27

బి. రోమీయులకు 2:13; 5:1-5; 6:1-23

సి. 1 తిమోతి 6:11

డి. 2 తిమోతి 2:22; 3:16

ఇ. 1 యోహాను 3:7

ఎఫ్. 1 పేతురు 2:24

6. దేవుడు నీతి ద్వారా లోకానికి తీర్పునిస్తాడు

ఎ. అపోస్తులుల కార్యాలు 17:31

బి. 2 తిమోతి 4:8

నీతి దేవుని లక్షణము, క్రీస్తు ద్వారా పాపులైన మానవాళికి ఉచితముగా ఇవ్వబడింది. ఇది

1. దేవుని యొక్క ఒక నిర్ణయము
2. దేవుని యొక్క బహుమానము
3. క్రీస్తు యొక్క ఒక క్రియ

అయితే ఇది నీతిగా మారి బలంగా, స్థిరంగా పట్టుదలతో కొనసాగించే విధానము కూడా ఉంది. ఇది ఒకరోజుకు రెండవ రాకడ దగ్గర పూర్తి అవుతుంది. రక్షణ వద్ద దేవునితో సంబంధము పునర్నిర్మాణ మవుతుంది అయితే జీవితమంగా ఇది అభివృద్ధి చెంది మరణములో లేక *పెరౌసియా* ముఖాముఖిగా సంధించుకొంటాము!

ఈ తర్కణకు ముగించడానికి ఇక్కడ ఒక మంచి ఉదహరణ ఇవ్వబడింది. ఇది డిక్షనరీ ఆఫ్ పాల్ అండ్ హిస్ లెటర్స్ ఫ్రంమ్ ఐ వి పి నుండి తీసికొనబడింది.

"నీతియైన దేవుని సంబంధ కోణములొ కాల్విన్, లూథర్ కంటే ఎక్కువగా ఉద్ఘాటించాడు. లూథర్ యొక్క దృక్పదములో దేవుని నీతిలో దోషము లేదని చెప్పే భావము కనిపిస్తున్నది. కాల్విన్ సంభాషణ యొక్క అద్భుత లక్షణము లేక దేవుని నీతిని తెలియచెప్పడమనే విషయాన్ని నొక్కిచెప్పాడు.

నా మట్టుకైతే దేవునితో విశ్వాసికున్న సంబంధాలకు మూడు దశలున్నాయి.

1. సువార్త ఒక వ్యక్తి (తూర్పు సంఘము మరియు కాల్విన్ ఉద్ఘాటన)
2. సువార్త సత్యము (అగస్టిన్ మరియు లూథర్)
3. సువార్త ఒక మారిన జీవితము (కాథిలిక్ ఉద్ఘాటన)

అవన్ని సత్యాలే, ఒక ఆరోగ్యమైన, దారుఢ్యమైన, బైబిలు క్రైస్తవత్వానికి తప్పనిసరిగా ఒక్కటిగా కలిసి ఉండాలి. వీటిలో ఏవైనా మరీ ఎక్కువైనా లేక మరీ తగ్గించబడినా సమస్యలు వస్తాయి.

యేసును మనము ఆహ్వానించాలి!

సువార్తను మనము విశ్వసించాలి!

క్రీస్తు సారూప్యమును మనము గట్టిగా వెంబడించాలి!

▣ **"నోవాహు దేవునితో కూడా నడిచినవాడు"** ఇది (బిడిబి 229, కెబి 246, *హిత్ పాయెల్* పెర్ఫెక్టు) 5:21-24లో హనోకు కొరకు వాడబడిన వచనము లాంటిదే.

## ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 6:11-12

**[11]భూలోకము దేవుని సన్నిధిని చెడిపోయియుండెను; భూలోకము బలాత్కారముతో నిండియుండెను. [12]దేవుడు భూలోకమును చూచినప్పుడు అది చెడిపోయి యుండెను; భూమిమీద సమస్త శరీరులు తమ మార్గమును చెరిపివేసుకొని యుండిరి.**

**6:11-12** మానవాళి మరియు జంతువులు భూమిని నింపాలి అని దేవుని చిత్తమై ఉండగా, పాపము భూమిని నింపింది (బిడిబి 569, కెబి 583, *నిఫాల్* ఇంపెర్ఫెక్టు), భూమి హింసతో దుష్టత్వముతో నిండుకొంది (చూ. 13వచనము; కీర్త. 14:1-3; రోమా 3:10-18). ఆ.కా. 1:31లోని "చాలామంచిదిగా" ఇక లేదు. దేవుడు ఉంచాలని ఆశించిన లోకము ఇది కాదు!

## ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 6:13-22

**[13]దేవుడు నోవహుతోసమస్త శరీరుల మూలముగా భూమి బలాత్కారముతో నిండియున్నది గనుక నా సన్నిధిని వారి అంతము వచ్చియున్నది; ఇదిగో వారిని భూమితోకూడ నాశనము చేయుదును. [14]చితిసారకపు మ్రానుతో నీకొరకు ఓడను చేసికొనుము. అరలు పెట్టి ఆ ఓడను చేసి లోపటను వెలుపటను దానికి కీలు పూయ వలెను. [15]నీవు దాని చేయవలసిన విధమిది; ఆ ఓడ మూడువందల మూరల పొడుగును ఏబది మూరల వెడల్పును ముప్పది మూరల యెత్తును గలదై యుండ వలెను. [16]ఆ ఓడకు కిటికీ చేసి పైనుండి మూరెడు క్రిందికి దాని ముగించవలెను; ఓడ తలుపు దాని ప్రక్కను ఉంచవలెను; క్రింది అంతస్థు రెండవ అంతస్థు మూడవ అంతస్థు గలదిగా దాని చేయవలెను. [17]ఇదిగో నేనే జీవ వాయువుగల సమస్త శరీరులను ఆకాశము క్రింద నుండ కుండ నాశము చేయుటకు భూమిమీదికి జలప్రవాహము రప్పించుచున్నాను. లోకమందున్న సమస్తమును చని పోవును; [18]అయితే నీతో నా నిబంధన స్థిరపరచుదును; నీవును నీతోకూడ నీ కుమారులును నీ భార్యయు నీ కోడండ్రును ఆ ఓడలో ప్రవేశింపవలెను. [19]మరియు నీతోకూడ వాటిని బ్రదికించి యుంచుకొనుటకు సమస్త జీవులలో, అనగా సమస్త శరీరులయొక్క ప్రతి జాతిలో నివి రెండేసి చొప్పున నీవు ఓడలోనికి తేవలెను; వాటిలో మగదియు ఆడుదియు నుండవలెను. [20]నీవు వాటిని బ్రది కించి యుంచుకొనుటకై వాటి వాటి జాతుల ప్రకారము పక్షులలోను, వాటి వాటి జాతుల ప్రకారము జంతువుల లోను, వాటి వాటి జాతుల ప్రకారము నేలను ప్రాకు వాటన్నిటిలోను, ప్రతి జాతిలో రెండేసి చొప్పున నీ యొద్దకు అవి వచ్చును.**

**[21]మరియు తినుటకు నానావిధములైన ఆహారపదార్థములను కూర్చుకొని నీదగ్గర ఉంచు కొనుము; అవి నీకును వాటికిని ఆహారమగునని చెప్పెను. [22]నోవహు అట్లు చేసెను; దేవుడు అతని కాజ్ఞాపించిన ప్రకారము యావత్తు చేసెను.**

**6:14 "నీకొరకు ఓడను చేసికొనుము"** క్రియ (బిడిబి 793 I, కెబి 889) ఒక క్వాల్ ఇంపరేటివ్ గా ఉంది. ఈ "ఓడ" అనే పదము "భోషాణము" లేక "పెట్టె" (బిడిబి 1061) అనే ఐగుప్తీయుల పదము నుండి వచ్చింది. ఈ పదము కేవలము మరొక్క సారి వాడబడినది మోషేను ఉంచిన బుట్ట అనే సందర్భము నందు (చూ. నిర్గ. 2:3,4).

▣ **"చితిసారకపు మ్రానుతో"** ఈ పదము యొక్క శబ్దలక్షణము గురించి మనకు సరిగా తెలియదు (బిడిబి 781 మరియు 172). దీని మీద ఉన్న అనేక విభిన్న విశ్లేషణలు: (1) "చదరపు కొయ్య" అని సప్త్యూజింట్; (2) "మెత్తని కొయ్య" అని వల్గేట్; (3) అనేకమంది వ్యాఖ్యానకులు ఒక తమాలు వృక్షము లాగా ఉన్న ఒక రకమైన చెట్టును సూచిస్తున్నదని విశ్వసిస్తున్నారు (ఎన్ ఆర్ ఎస్ వి, ఆర్ ఇ బి) ఎందుకంటే పురాతన తూర్పుప్రాంతాలలో చాలా ఓడలు ఈ చెక్కతోనే తయారుచేయబడి, సర్జరసముతో పూత వేయబడేవి.

▣ **"అరలు పెట్టి ఆ ఓడను చేసి"** ఇది ఓడలో జంతువులను విభాగాలుగా ఉంచడానికి, అలాగే ఓడ నిర్మాణానికి సపోర్టుగా సహాయపడడానికి చెప్పబడిందని మనకు తెలుసు (దానితో పాటు మూడు అంచెలు)

**6:15 "మూరలు"** బైబిలులో రెండు రకాల మూరలు (బిడిబి 52) ఉన్నాయి. సాధారణ మూర ఒక సామాన్య మనిషి మధ్యవ్రేలు నుండి మోచేతివరకు ఉన్న కొలత, సహజముగా ఇది 18 ఇంచెలు ఉంటుంది (చూ. ద్వితీ. 3:11; 2 దిన. 2:3). ఇక్కడ మరొక పొడవాటి మూర (రాచరిక మూర) ఉంది, ఇది కట్టడాలకు ఉపయోగిస్తారు (చూ. సొలొమోను దేవాలయము), ఇది ఐగుప్తు, పాలస్తీన మరియు కొన్నిసార్లు బబులోను లోను తరచుగా వాడబడుతుంది. ఇది 21 ఇంచలు పొడవు (చూ. యెహెజ్కేలు 40:5; 43:13). ఓడ యొక్క భౌతిక పరిమాణము బహుశా 450 అడుగులకు 45 అడుగులు. ఇది దాదాపు క్వీన్ ఎలిజబెత్ II ఓడ పరిమాణములో సగము. ఇది చదరంగముగా ఊహించబడినప్పటికి, అలల తాకిడిని తట్టుకోవడానికి ప్రక్కల ఏటవాలుగా ఉండి ఉండచ్చు.

పూర్వికలు కొలతలు వేయడానికి మానవ శరీరాన్ని ఉపయోగించుకొనేవారు. పురాతన తూర్పు సమీప ప్రాంతము వారు వీటిని ఉపయోగించేవారు:

1. చేతులను చాచినప్పుడు వాటిమధ్య ఉన్న దూరము
2. మోచేయి నుండి మధ్య వ్రేలు వరకు (మూర)
3. వెడల్పుగా చాచిన అరచేయి బొటనవ్రేలు నుండి చిటికిన వ్రేలు వరకు (జాన)
4. ముడిచిన నాలుగు వేళ్ళ మధ్యనున్న స్థలము (బెత్తెడు)

మూర (బిడిబి 52, కెబి 61) అనేది పూర్తి ప్రమాణీకరణముగా ఉండేది కాదు, అయితే అక్కడ రెండు ప్రధాన పొడవులు ఉండేవి.

ఎ. సాధారణ మనిషి యొక్క మోచేతి నుండి మధ్య వ్రేలు వరకు (దాదాపు 18 ఇంచెలు, చూ. ద్వితీ. 3:11)

బి. రాచరిక మూర కొంత పొడవు వుండేది (దాదాపు 21 ఇంచెలు, చూ. 2 దిన. 3:3; యెహెజ్కేలు 40:5; 43:13)

**6:16 "ఆ ఓడకు కిటికీ చేసి"** కిటికీ కొరకు 8:6లో ఉపయోగించిన పదము ఇక్కడ ఉపయోగించలేదు. చాలా మంది ఇది ఓడ కప్పు క్రింద వెలుగుకు, గాలికి ఇవ్వబడిన కిటికీలను ఇది సూచిస్తున్నదని భావిస్తారు.

**6:17 "జలప్రవాహము"** ఈ పదము (బిడిబి 550) అసీరియా పదము "నాశనము చేయుటకు" తో కొంత సంబంధము కలిగి ఉందని భావన ఉంది.

నోవాహు కాలములో వచ్చిన జలప్రవాహము ప్రపంచవ్యాప్తముగా వచ్చిందా లేక కేవలము పురాతన తూర్పు సమీప ప్రాంతములోనా? "భూమి" (*ఎరేస్*) అనే పదము తరచూ ఒక ప్రాంతీయ భావమైన "నేల" గా తర్జుమా చేయబడింది (చూ. ఆ.కా. 41:57). 10-11 అధ్యాయాల బాబేలు గోపురము అనుభవము తెలిపినట్లు ఒకవేళ ఇంకా మానవులు భూమి మీద అన్ని భాగాలకు విస్తరించనట్లైతే, ప్రాంతీయ జలప్రవాహము సరియైనదే. దీనిమీద తార్కిక ఆధారాలున్న మంచి పుస్తకము నేను చదివింది బెర్నార్డ రామ్ యొక్క *ది క్రిస్టియన్ వ్యూ ఆఫ్ సైన్స్ అండ్ స్క్రిప్చర్.*

▣ "**జీవ వాయువు**" ఇది హీబ్రూ పదమైన *ర్యుచ్.* ఇది గాలి, జీవము, ఊపిరి లేక ఆత్మలకు ఉపయోగపడగలదు. మానవులకు మరియు జంతువులకు రెంటికి నెఫెస్ ఉంటుందని చెప్పబడింది అయితే మానవులు మాత్రమే దేవుని పోలికలో చేయబడ్డారు (చూ. 1:26-27) వారే "ప్రత్యేక" సృష్టి (చూ. 2:7). ఈ సందర్భాన్ని బట్టి ఊపిరి ఉన్నదంతా – మరణిస్తుంది (చూ. 7:22, జంతువులు మరియు మానవులు)!

**6:18**

**ఎస్ ఎ ఎస్ బి, ఎస్ కె జె వి,**

| | |
|---|---|
| **ఎస్ ఆర్ ఎస్ వి** | **"నేను స్థిరపరచుదును"** |
| **టి ఇ వి** | **"నేను చేయుదును"** |
| **ఎస్ ఇ టి** | **"నేను రూఢిచేయుదును"** |

క్రియ (బిడిబి 877, కెబి 1086, *హిఫిల్* పెర్ఫెక్టు) యొక్క ప్రధాన అర్థము "లేచుట" లేక "నిలబడుట". *హిఫిల్* కాండము "స్థిరపరచుటకు" లేక "ఖాయపరచుటకు" ఉపయోగిస్తారు (చూ. 6:18; 9:9,11,17; 17:7,19,21; నిర్గ. 6:4; యెహెజ్కేలు 16:62).

ఇది ఏ వాగ్దానాన్ని/నిబంధనను సూచిస్తున్నదో తెలియదు. బహుశా ఇది 9:9, 11,17ను ఉదహరిస్తుండవచ్చు. ప్రధానమైన దేమిటంటే, పతనమైన, తిరుగబడే మానవాళితో దేవుడే స్వయాన్న తన వాగ్దానాలను స్థిరపరచి, కొనసాగిస్తాడు. వారి దుష్టత్వము మధ్యన కూడా దేవుని విమోచన ప్రణాళికలు సహవాసము కొరకు నిబద్ధమై ఉంటాయి!

▣ "**నీతో నా నిబంధన**" *బెరిత్* (బిడిబి 136) అనే ఈ పదము ఉపయోగించడము ఇదే మొదటిసారి. ఇది ఆ.కా. 9:8-17లో వివరించబడి, విపులీకరించబడింది. పా.ని. మరియు క్రొ.ని. లోని దేవుడు మానవుని మధ్య సంబంధాన్నికి ఇది ఒక కేంద్రియ కారణభూతమును నిర్మించుచున్నది. ఇక్కడ పరస్పర బాధ్యతలు, నియమాలు, వాగ్దానాలు ఇరు వైపుల ఉన్నాయి. ఇది దేవుని భాగమైన నియంత్రణలేని ఒడంబడిక, ప్రతి తరములోని మానవునికి ఉన్న నియంత్రణ ఉన్న ప్రతిస్పందనలకు మధ్య ఉన్న ఉద్రిక్తతలకు మనకు ఒక అవగాహన కల్పిస్తున్నది. క్రింద ఇవ్వబడిన ప్రత్యేక అంశము చూడుము.

### ప్రత్యేక అంశము: ఒడంబడిక

ఒడంబడిక అనే ఈ పా.ని. పదమైన *బెరిత్* ను నిర్వచించడము అంత సులభమేమి కాదు. హీబ్రూలో దీనికి సరిపోయిన పదము లేదు. శబ్దానికి సంబంధించిన నిర్వచనానికి చేసిన ప్రయత్నాలన్ని సరిగా లేవని నిరూపించబడ్డాయి. ఏది ఏమైనా దీనికున్న కీలకమైన స్థానాన్ని బట్టి పండితులు దీని ప్రయోజనాత్మక అర్థాన్ని నిర్ణయించుటకు పరిశోధించవలసి వచ్చింది.

తన మానవ సృష్టితో ఉన్న ఒకే ఒక సత్య దేవుని యొక్క వ్యవహారానికి సాధనముగా ఈ ఒడంబడిక ఉంది. ఒడంబడిక, సంధి, లేక అంగీకారము యొక్క సంకల్పము బైబిలు ఆవిష్కరణను అర్థము చేసికొనడానికి ఎంతో కీలకము. ఒడంబడిక సంకల్పములో దేవుని సౌరభౌమత్వము మరియు మానవ స్వేచ్ఛా ఇష్టాల మధ్య ఉన్న ఉద్రిక్తను స్పష్టముగా చూడవచ్చు. కొన్ని ఒడంబడికలు మాత్రము ప్రత్యేకించి దేవుని లక్షణాలను, కార్యాలను అధారము చేసికొని ఉన్నాయి.

1. సృష్టి (చూ. ఆదికాండము 1-2)

2. అబ్రహాము పిలుపు (చూ. ఆదికాండము 12)

3. అబ్రహాముతో నిబంధన (చూ. ఆదికాండము 15)

4. నోవాహు పరి రక్షణ మరియు వాగ్దానము (చూ. ఆదికాండము 6-9)

ఏది ఎట్లున్నా, ప్రతి స్పందనను అడగడమే ఒడంబడిక యొక్క సహజలక్షణము.

1. విశ్వాసముచే ఏదేను వన మధ్యలో ఉన్న పండు తినకుండా ఆదాము దేవునికి విధేయించాలి

2. విశ్వాసము చేత అబ్రహాము కుటుంబాన్ని విడిచి, దేవుని అనుసరించి, రాబోవు తరాలమీద నమ్మిక ఉంచాలి

3. విశ్వాసము చేత నోవాహు నీళ్ళులేని చోట బ్రహ్మాండమైన నౌక నిర్మించి జంతువులనన్నింటిని సమీకరించాలి

4. విశ్వాసము చేత మోషె ఇశ్రాయేలీయులనందరిని ఐగుప్తు నుండి సీనాయి పర్వతానికి తీసుకొచ్చి ఆశీర్వాదాలు మరియు శాపాలతో కూడిన సాంఘిక, మత ప్రత్యక మార్గదర్శకాలను తీసికోవాలి (చూ. ద్వితీయోపదేశకాండము 27-28)

ఇదే ఉద్రిక్తత మానవాళితో దేవునికున్న సంబంధాల విషయమై "క్రొత్త ఒడంబడిక"ను సంబోధించులో చోటు చేసికొంది. యెహెజ్కేలు 36:27-37 తో యెహెజ్కేలు 18ను పోల్చిచూచినప్పుడు ఈ ఉద్రిక్తత స్పష్టముగా కనిపిస్తుంది (యెహోవా యొక్క వ్యాజ్యము). ఒడంబడిక దేవుని కృపాకార్యము మీద ఆధారపడినదా లేక మానవ పరిపాలిత ప్రతిస్పందన పైన ఆధారపడినదా? క్రొత్త పాత నిబంధనలలో ఉన్న దహించే సమస్య ఇది. రెండింటి గురి ఒకటే: (1) ఆదికాండము 3లో పతనమైన దేవుని సహవాసాన్ని పునరుద్ధరణ (2) దేవుని లక్షణాలను కలిగి ఉన్న నీతి మంతులైన ప్రజలను నిర్మించడము.

అంగీకారము అనే మానవ క్రియను సాధనముగా చేసి యిర్మయా 31:31-31లో ఉన్న క్రొత్త ఒడంబడికర ఈ ఉద్రిక్తతను తీసేసింది. బాహ్య ధర్మశాస్త్రానికి బదులు ఆంతర్య ఆశ దేవుని ధర్మశాస్త్రముగా మారింది. దైవిక, నీతిమంతులైన ప్రజలయొక్క గురి ఎప్పటిలాగే ఉంది కాని పద్ధతి మారింది. పతనమైన మానవాళి దేవుని స్వరూపాన్ని ప్రతిబింబించుటకు వారంతట వారు సరిపోరని నిరూపింపబడింది. సమస్య దేవుని ఒడంబడిక కాదు కాని మానవుని పాప స్వభావము, బలహీనత (చూ. రోమా 7; గలతీ. 3).

పా.నిలోని నిబద్ధత మరియు నిబద్ధత లేని ఒడంబడికల మధ్య ఉన్న ఉద్రిక్తతలు క్రొ.ని.లోనూ అలాగే ఉన్నాయి. యేసు క్రీస్తు పూర్తిగావించిన పనిని బట్టి రక్షణ పూర్తిగా ఉచితము అయితే మానవునికి పశ్చాత్తాపము, విశ్వాసము అవసరమై ఉన్నాయి (ప్రధమంగానూ, కొనసాగింపులోనూ). ఇది రెండు విధాలైన తప్పని సరైన పరిశుద్ధతను మరియు ఆమోదాన్నిసూచించే వ్యాఖ్యలు గాను చట్టబద్ధమైన ప్రకటన మరియు క్రీస్తు సారూప్యములోనికి పిలుపుగాను ఉంది! విశ్వాసులు వారి సొంత పనులను <u>ద్వారా</u> రక్షింపబడరు, అయితే విధేయించడమును <u>బట్టి</u> రక్షంపబడుదురు (ఎఫెసీ. 2:8-10). <u>దైవిక</u> జీవితము రక్షింపబడినందులకు <u>ఋజువు,</u> రక్షణకు <u>సాధనము</u> కాదు. ఏది ఎట్లున్నా, నిత్యజీవితానికి గమనింపదగ్గ లక్షణాలు ఉంటాయి! హీబ్రూలో ఈ ఉద్రిక్తతను స్పష్టముగా చూడవచ్చు.

▣ **"నీవును నీతోకూడ నీ కుమారులును నీ భార్యయు నీ కోడండ్రును ఆ ఓడలో ప్రవేశింపవలెను"** నోవాహు యొక్క నిందారాహిత్యము అతని కుటుంబానికి కూడా విస్తరించబడింది (చూ. 1 కొరింథీ. 7:14).

**6:19 "నీతోకూడ. . .తేవలెను"** ఇది నోవహు దగ్గరకు వచ్చిన జంతువులను (ప్రాంతీయ లేక ప్రపంచవ్యాప్తమైనవో తెలియదు) తెలుపుతున్నది, అయితే నోవహు వాటిని ఓడలో కుదిర్చాడు. బహుశా ఆయన ఈ పని చివరి వారములో ప్రారంభించి ఉండచ్చు. జంతువులో ఒడలో ఎలా కలిసి ఉండినవో, ఎలా తిన్నాయో అన్నది ఒక మర్మము, అయితే ప్రకృతి పరంగానో లేక మానవాతీత పరంగానో ఇది జరిగి ఉంటుంది, జరిగి ఉండదని కొట్టి పారవేయలేము.

**6:21** ఓడలో నోవహు మరియు జంతువులన్నిటికి ఆహారము ఉండినది (బిడిబి 542, కెబి 534, క్వాల్ ఇంపరేటివ్). కానీ, వివరాలు నమోదు చేయబడలేదు. వృత్తాంతము కేవలము సమాచారము కంటే ఎక్కువగా సిద్ధాంతపరమై ఉంది.

**6:22 "నోవహు చేసెను"** ప్రధానమైన అంశమేమిటంటే, నోవహు దేవునికి విధేయించాడు (చూ. 7:5,9,16), ఇది సరైన స్పందన, కానీ ఆదాము, హవ్వ, మిగిలిన మానవులెవ్వరూ విధేయించలేదు (ఉదా. 6:5,11-12,13).

# ఆదికాండము 7

## ఆధునిక తర్జుమాలలోని పేరాగ్రాఫ్ల విభజనలు

| ఎస్ ఎ ఎస్ బి | ఎస్ కె జె వి | ఎస్ ఆర్ ఎస్ వి | టి ఇ వి | ఎస్ జె బి |
|---|---|---|---|---|
| జలప్రవాహము | గొప్ప జలప్రవాహము | గొప్ప జలప్రవాహము (6:5-8:22) | జలప్రవాహము | జలప్రవాహమునకు సిద్ధబాటు (6:13-7:16) |
| 7:1-5 | 7:1-12 | 7:1-5 | 7:1-5 | 7:1-5 |
| 7:6-12 | | 7:6-10 | 7:6-10 | 7:6 |
| | | | | 7:7-10 |
| | | 7:11-16 | 7:11-16 | 7:11-12 |
| 7:13-16 | 7:13-16 | | | 7:13-16ఎ |
| | | | | 7:16బి |
| | | | | జలప్రవాహము |
| 7:17-24 | 7:17-24 | 7:17-24 | 7:17-24 | 7:17-24 |

## చదివే చక్రం మూడు (vii పేజీలు చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీ బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు. నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్

2. రెండవ పేరాగ్రాఫ్

3. మూడవ పేరాగ్రాఫ్

4. మొదలుగున్నవి.

**పదము మరియు వచనాల అధ్యయనము**

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 7:1-5**

**1యెహోవా ఈ తరమువారిలో నీవే నా యెదుట నీతిమంతుడవై యుండుట చూచితిని గనుక నీవును నీ యింటి వారును ఓడలో ప్రవేశించుడి. 2పవిత్ర జంతువులలో ప్రతి జాతి పోతులు ఏడును పెంటులు ఏడును, పవిత్రములు కాని జంతువులలో ప్రతి జాతి పోతును పెంటియు రెండును 3ఆకాశ పక్షులలో ప్రతి జాతి మగవి యేడును ఆడువి యేడును, నీవు భూమి అంతటిమీద సంతతిని జీవముతో కాపాడునట్లు నీయొద్ద ఉంచుకొనుము; 4ఎందుకనగా ఇంకను ఏడు దినములకు నేను నలుబది పగళ్లును నలుబది రాత్రులును భూమిమీద వర్షము కురిపించి, నేను చేసిన సమస్త జీవరాసులను భూమిమీద ఉండకుండ తుడిచివేయుదునని నోవహుతో చెప్పెను. 5తనకు యెహోవా ఆజ్ఞాపించిన ప్రకారము నోవహు యావత్తు చేసెను.**

**7:1 ''ప్రభువు నోవహుతో చెప్పెను''** ఇది యెహోవా దేవునికి ఒడంబడిక పేరు, అయితే 16వ. వచనములో ఆయన ఎలోహిమ్ అని పిలువబడ్డాడు. దేవుని ఇవ్వబడిన ఈ పదాలు రబ్బీల అవగాహనలో రక్షకుడు (యెహోవా), సృష్టికర్త (ఎలోహిమ్) అని సూచిస్తున్నాయి, పెంటాటెచ్ లో ఉపయోగించిన వాటికి ఇవి సరిపోతాయి. 2:4లో ఇవ్వబడిన ప్రత్యేక అంశము: దైవానికివ్వబడిన పేర్లు చూడుము.

▣ **''ఓడలో ప్రవేశించుడి''** ఈ క్రియ (బిడిబి 92, కెబి 112) ఒక క్వాల్ ఇంపరెటివ్ గా ఉంది.

▣ **''ఈ తరమువారిలో నీవే నా యెదుట నీతిమంతుడవై యుండుట చూచితిని గనుక''** యోబు కొరకు వాడబడిన "నిందారహితుడు" (చూ. 6:9) అనే అర్థము తోనే ఇక్కడ "నీతిమంతుడు" అనే పదము వాడబడింది. ఇది పాపము లేదు అని తెలియజేయడము లేదు కానీ వారి అవగాహన మేరకు వారు నిర్ధారించుకొని, ప్రదర్శించారు లేక దేవునికి సంబంధించి సాంప్రదాయ పరంగా తెలియజేయబడింది. నోవహు యొక్క నీతి తన కుటుంబానికి కూడా ఆపాదించబడుట గమనించండి. ఇది బైబిలుపరమైన వాస్తవము. అంటే ఒకడు మరొకని యోగ్యతను పట్టి దేవునితో ఉండగల హక్కు ఉందని దీని అర్థము కాదు, కానీ ఆధ్యాత్మిక ఆశీర్వాదము దేవుని ఎరిగిన వారి నుండి వారితో కలిసి ఉన్న వారికి, వారితో సన్నిహితముగా పాల్గొనేవారికికూడా ప్రవహిస్తుంది అని దీని అర్థము (ద్వితీ. 5:9-10 తో 1 కొరింథీ. 7:14ను పోల్చిచూడండి).

**7:2 ''పవిత్ర జంతువులలో ప్రతి జాతి పోతులు ఏడును పెంటులు ఏడును''** ఈ సందర్భములో పవిత్ర మరియు అపవిత్రతకు మధ్యనున్న తేడాను చూడండి, ఎందుకంటే మోషేకు మునుపు ఉండిన బలిఅర్పణ ఏర్పాటు (చూ. లేవీ. 1-7). పవిత్ర జంతువు యొక్క ప్రధాన్యత లేక ఉద్దేశమును గురించి ఏమియు చెప్పలేదు. మోషే ఆ తరువాత లేవీకాండములో ఆహార నియమాలు మరియు బలిఅర్పణ పద్ధతులలో (చూ. 11వ. అధ్యాయము) ఈ తేడాలను పెంపొందించాడని మనకు తెలుసు. ఈ ఏడు జతలను గురించి అనేక తర్కణలు ఉన్నాయి (చూ. ఎన్ ఆర్ ఎస్ వి, ఎన్ జె బి, జె పి ఎస్ ఒ ఎ). అంటే ఏడు జంతువులా లేక ఏడు జతల జంతువులా?

**7:4 ''ఇంకను ఏడు దినములకు, నేను భూమి మీదకు వర్షము పంపింతును''** ఇది ఈ మధ్యనే మరణించిన మెతూషెలకు సంతాపము తెలిపే కాలము అని రాషి అంటున్నాడు. మెతూషెల మరణించేవరకు దేవుడు జలప్రవాహము రప్పించలేదని రబ్బీల విశ్వాసము.

ఏడు దినములు చాలా పురాతన కాలము నుండి ఉంది, అయితే దీని పుట్టక ఎక్కడ అనేది తెలియబడలేదు. నెలలు, సంవత్సరాలు చంద్రుడు, కాలాల మార్పులను బట్టి నిర్ణయానికి వచ్చాయి కానీ వారము అలా రాలేదు. అ.కా. 1వ. అధ్యాయము విశ్వాసులకు ఒక పద్ధతిని సమకూర్చింది.

▣ **''నలుబది పగళ్లును నలుబది రాత్రులును''** బైబిలులో తరచూ "నలుబది" అనే పదము ఉపయోగించబడింది (కాన్కోర్డన్స్ చూడుము). కొన్ని సార్లు ఇది ఉన్నది ఉన్నట్లు తీసికొనబడింది, మరి కొన్నిసార్లు ఇది కేవలము నిర్ణయించలేని ఎక్కువ కాలానికి ఉపయోగించబడింది

(చాంద్రమానపు కాలమైన ఇరవై ఎనిమిదన్నర దినాల కాలము, అయితే ఋతువులు మారే కాలానికన్న కొంత తక్కువ). అనేక మెసొపొటేమియ వృత్తాంతాలలో జలప్రవాహ కాలము ఏడు దినములుగా నిర్ణయించబడింది.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 7:6-12**

**[6]ఆ జలప్రవాహము భూమిమీదికి వచ్చినప్పుడు నోవహు ఆరువందల యేండ్లవాడు. [7]అప్పుడు నోవహును అతనితోకూడ అతని కుమారులును అతని భార్యయు అతని కోడండ్రును ఆ ప్రవాహజలములను తప్పించుకొనుటకై ఆ ఓడలో ప్రవేశించిరి. [8]దేవుడు నోవహు నకు ఆజ్ఞాపించిన ప్రకారము పవిత్ర జంతువులలోను అపవిత్ర జంతువులలోను, పక్షులలోను నేలను ప్రాకు వాటన్నిటిలోను, [9]మగది ఆడుది జతజతలుగా ఓడలోనున్న నోవహు నొద్దకు చేరెను. [10]ఏడు దినములైన తరువాత ఆ ప్రవాహజలములు భూమిమీదికి వచ్చెను. [11]నోవహు వయసుయొక్క ఆరువందల సంవత్సరము రెండవ నెల పదియేడవ దినమున మహాగాధజలముల ఊటలన్నియు ఆ దినమందే విడబడెను, ఆకాశపు తూములు విప్పబడెను. [12]నలుబది పగళ్లును నలుబది రాత్రులును ప్రచండ వర్షము భూమిమీద కురిసెను.**

**7:11 "మహాగాధజలముల ఊటలన్నియు ఆ దినమందే విడబడెను, ఆకాశపు తూములు విప్పబడెను"** ఈ వాక్యములో 11వ. వచనము యొక్క తారీఖు కాలము చాలా విశేషముగా ఉంది (ఇది చారిత్రిక వృత్తాంతాన్ని తెలియపరుస్తున్నది) అలాగే భూమి మీద జరగిన ఘోరమైన భౌతిక విపత్తును ఈ క్రియ వాక్యాలు తెలియపరుస్తున్నాయి (రెండు *నిఫాల్* పెర్ఫెక్ట్స్, బిడిబి 131, కెబి 149 మరియు బిడిబి 834, కెబి 986). హీబ్రూ పాఠ్యభాగము 18 మరియు 19 వచనాలలో ఈ నాశనము యొక్క పరిమాణమును కూడా చూడగలము. భూమి యొక్క అనేక భౌగోళిక స్వరూపాలు ప్రత్యేక తూర్పు సమీపాలలో మార్పు చెందాయి. ఇక్కడ నీళ్ళు రెండు చోట్లనుండి వచ్చాయి: (1) లోతులో ఉన్న నీటి ఊటలు (2) ఆకాల జలప్రవాహ తూములు (అది., కిటికీలు, చూ. కీర్త. 78:23 సగం; మలాకీ 3:10). ఆ.కా. 1వ. అధ్యాయములో దేవడు చేసిన దానికి ఇది వ్యతిరేకమై ఉంది. నీటి అస్తవ్యస్తత మళ్ళీ నెలకొంది.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 7:13-16**

**[13]ఆ దినమందే నోవహును నోవహు కుమారులగు షేమును హామును యాపెతును నోవహు భార్యయు వారితోకూడ అతని ముగ్గురు కోడండ్రును ఆ ఓడలో ప్రవేశించిరి. [14]వీరే కాదు; ఆ యా జాతుల ప్రకారము ప్రతి మృగమును, ఆ యా జాతుల ప్రకారము ప్రతి పశువును, ఆ యా జాతుల ప్రకారము నేలమీద ప్రాకు ప్రతి పురుగును, ఆ యా జాతుల ప్రకారము ప్రతి పక్షియు, నానావిధములైన రెక్కలుగల ప్రతి పిట్టయు ప్రవేశించెను. [15]జీవాత్మగల సమస్త శరీరులలో రెండేసి రెండేసి ఓడలోనున్న నోవహు నొద్ద ప్రవేశించెను. [16]ప్రవేశించినవన్నియు దేవుడు అతని కాజ్ఞాపించిన ప్రకారము సమస్త శరీరులలో మగదియు ఆడుదియు ప్రవేశించెను; అప్పుడు యెహోవా ఓడలో అతని మూసివేసెను.**

**7:14** ఆ.కా. 1వ. అధ్యాయములో ప్రస్తావించబడిన పశు పక్షాదులన్ని, ఒక సముద్రప్రాణులు తప్ప, అన్ని రాకాలు ఇందులో ఇమిడి ఉన్నాయి.

**7:16 "అప్పుడు యెహోవా ఓడలో అతని మూసివేసెను"** యెహోవా (అది., ఒడంబడిక, రక్షక దైవము) స్వయాన తలుపులు మూశాడు. దుష్టులను ఓడ ఎక్కనీయకుండా ఆయన ఇలా చేశాడు అని రబ్బీలు అంటారు. వారింకా ఏమి చెప్తారంటే, దేవుడు దుష్టులను దూరముగా ఉంచడానికి ఓడ చుట్టూ సింహాలను, ఎలుగుబంట్లను ఉంచాడు అంటారు. నన్నడిగితే, మెస్సయ వంశము కొనసాగడానికి ఓడ అనేది మానవుల పట్ల యెహోవా యొక్క కృప అంటాను, ఈ కృప తీర్పు మధ్యలోనైనా తుదకు విమోచనను అనుగ్రహిస్తుంది (చూ. ఆ.కా. 3:15).

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 7:17-24**

**17ఆ జలప్రవాహము నలుబది దినములు భూమిమీద నుండగా, జలములు విస్తరించి ఓడను తేలచేసినందున అది భూమిమీదనుండి పైకి**
**లేచెను. 18జలములు భూమిమీద ప్రచండముగా ప్రబలి మిక్కిలి విస్తరించినప్పుడు ఓడ నీళ్లమీద నడిచెను. 19ఆ ప్రచండ జలములు**
**భూమిమీద అత్యధికముగా ప్రబలినందున ఆకాశమంతటి క్రిందనున్న గొప్ప పర్వతములన్నియు మునిగిపోయెను. 20పదిహేను మూరల**
**యెత్తున నీళ్లు ప్రచండముగా ప్రబలెను గనుక పర్వతములును మునిగి పోయెను. 21అప్పుడు పక్షులేమి పశువులేమి మృగములేమి**
**భూమిమీద ప్రాకు పురుగులేమి భూమిమీద సంచరించు సమస్త శరీరులేమి సమస్త నరులేమి చచ్చిపోయిరి. 22పొడి నేలమీదనున్న**
**వాటన్నిటిలోను నాసికారంధ్రములలో జీవాత్మ సంబంధమైన ఊపిరిగలవన్నియు చని పోయెను. 23నరులతో కూడ పశువులును**
**పురుగులును ఆకాశపక్షులును నేలమీదనున్న జీవరాసులన్నియు తుడిచివేయబడెను. అవి భూమిమీద నుండకుండ తుడిచివేయబడెను.**
**నోవహును అతనితో కూడ ఆ ఓడలో నున్నవియు మాత్రము మిగిలియుండెను. 24నూట ఏబది దినముల వరకు నీళ్లు భూమిమీద**
**ప్రచండముగా ప్రబలెను.**

**7:19** దీనికి వాడబడిన భాషను బట్టి ఖచ్చితంగా ఇది ప్రపంచవ్యాప్త జలప్రవాహము (చూ. 8:21; 2 పేతురు 3:6). ఇది నిజమేనా? "భూమి" (*ఎరేస్*, బిడిబి 75) "నేల" (చూ. 41:57) అనే అర్థానివ్వగలదు. ఇది బహుశా లూకా 2:1 మరియు కొలస్సీ. 1:23 వచనాల లాగా ఒక జాతీయ పదము కావచ్చు (చూ. *హార్డ్ సేయింగ్స్ ఆఫ్ ది బైబిల్*, ఐ వి పి 112-114 పేజీలు). జలప్రవాహము యొక్క సిద్ధాంతము ప్రకారము దీని విస్తారణ ఏమంత ముఖ్యమైంది కాదు. మెసపొటొమియాలోనైనా జలప్రవాహ శిధిలాలు ప్రపంచ మొత్తముగా చూస్తే తక్కువ స్థిరముగా ఉన్నాయి. మెసపొటేమియాలో ఉన్న రెండు పెద్ద నదుల కలయిక కారణాన్న జలప్రవాహాలు సర్వసాధారణము. మరికొంత మంచి వివరణ కొరకు బెర్నార్డ్ రామ్ వ్రాసిన *ది క్రిస్టియన్స్ వ్యూ ఆఫ్ సైన్స్ అండ్ స్క్రిప్చర్* చూడుము.

**7:22 "జీవరాసులన్నియు"** (1:30లోని నోట్ చూడుము). జలచరాలు విడిచిపెట్టబడినాయి.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

ఇది అధ్యయనము చేయుటకు ఒక మార్గదర్శిక వ్యాఖ్యానము అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతి ఒక్కరు మనము కలిగి ఉన్న కాంతిలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు బైబిలు పరిశుద్ధాత్మ ప్రధానమైన వారు. నీవు దీనిని వాఖ్యానకర్త కొరకు వదులుకో కూడదు.

పుస్తక భాగములోని ముఖ్య సమస్యలను నీవు ఆలోచించడానికి వీలుగా ఈ చర్చించుకొనే ప్రశ్నలు ఇవ్వబడ్డాయి. ఇవి మెదడుకు మేతే తప్ప ఇవే సరైనవని కాదు.

1. "దేవుని కుమారులు" పట్ల నీ అభిప్రాయమేమిటి, ఎందుకు?
2. మానవ స్త్రీలను దేవదూతలు ఎందుకు తీసికొని వెళ్ళాలని ఎందుకు కోరుకొన్నాయి అని నీవు అనుకొంటున్నావు?
3. నెఫీలు ఎవరు?
4. దేవుడు ఎలా పశ్చాత్తాపపడ గలడు?
5. దేవునితో నడుచుట అనగా నేమి?
6. భూజంతవులతో చేపలు ఎందుకు తీర్పు తీర్చబడలేదు?
7. నోవహు యొక్క అమరికలో పవిత్రము మరియు అపవిత్రము అంటే ఏమిటి?

8. జలప్రవాహము ఒక ప్రాంతీయమా లేక అంతర్జాతీయమా? ఎందుకు?

# ఆదికాండము 8:1-22

## ఆధునిక తర్జుమాలలోని పేరాగ్రాఫ్ల విభజనలు

| ఎస్ ఎ ఎస్ బి | ఎస్ కె జె వి | ఎస్ ఆర్ ఎస్ వి | టి ఇ వి | ఎస్ జె బి |
|---|---|---|---|---|
| జలప్రవాహము తగ్గుముఖం | నోవహు విడుదల | గొప్ప జలప్రవాహము (6:5-8:22) | జలప్రవాహ ముగింపు | జలప్రవాహము తగ్గుముఖం |
| 8:1-5 | 8:1-5 | 8:1-5 | 8:1-5 | 8:1-5 |
| 8:6-12 | 8:6-12 | 8:6-12 | 8:6-12 | 8:6-12 |
| 8:13-19 | 8:13-14 | 8:13-19 | 8:13-14 | 8:13 |
| | | | | 8:14 |
| | | | | వారు ఓడనుండి దిగుట |
| | 8:15-19 | | 8:15-19 | 8:15-19 |
| | సృష్టితో దేవుని ఒడంబడిక (8:20-9:17) | | నోవహు బలియర్పించుట | |
| 8:20-22 | 8:20-22 | 8:20-22 | 8:20-22 | 8:20-22 |
| (22) | (22) | (22) | (22) | (22) |

## చదివే చక్రం మూడు (vii పేజీ చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీ బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు. నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్

2. రెండవ పేరాగ్రాఫ్

3. మూడవ పేరాగ్రాఫ్

4. మొదలుగున్నవి.

**సందర్భానుచిత అంతర్దృష్టి**

ఎ. నీళ్ళ అస్తవస్తత స్థితి ఏర్పడడములో ఆ.కా. 1 మరియు ఆ.కా. 7 మధ్య స్పష్టమైన పోలికలు ఉన్నాయి.

బి. దేవుడు జీవన స్థితిని పునర్మించుటలో ఆ.కా. 1 మరియు ఆ.కా. 8 మధ్య స్పష్టమైన పోలికలు ఉన్నాయి

1. 8:1 వచనాలతో 1:2 వచనాలను పోల్చిచూడండి
2. 8:2 వచనాలతో 1:6-7 వచనాలను పోల్చిచూడండి
3. 8:18 వచనాలతో 1:22,24 వచనాలను పోల్చిచూడండి
4. 9:1-2 వచనాలతో 1:28 వచనాలను పోల్చిచూడండి

సి. ఆదికాండము 7:11-24 వచనాలు 8:1-19లో తల్లక్రిందులైన్నాయి. ఇది ఖచ్చింతంగా సాహిత్య నిర్మాణము.

## పదము మరియు వచనాల అధ్యయనము

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 8:1-5**

**1దేవుడు నోవహును అతనితోకూడ ఓడలోనున్న సమస్త జంతువులను సమస్త పశువులను జ్ఞాపకము చేసికొనెను. దేవుడు భూమిమీద వాయువు విసరునట్లు చేయుటవలన నీళ్లు తగ్గిపోయెను. 2అగాధ జలముల ఊటలును ఆకాశపు తూములును మూయబడెను; ఆకాశమునుండి కురియుచున్న ప్రచండ వర్షము నిలిచి పోయెను. 3అప్పుడు నీళ్లు భూమిమీదనుండి క్రమ క్రమ ముగా తీసి పోవుచుండెను; నూట ఏబది దినము లైనతరు వాత నీళ్లు తగ్గిపోగా 4ఏడవ నెల పదియేడవ దినమున ఓడ అరారాతు కొండలమీద నిలిచెను. 5నీళ్లు పదియవ నెలవరకు క్రమముగా తగ్గుచువచ్చెను. పదియవ నెల మొదటి దినమున కొండల శిఖరములు కనబడెను.**

**8:1 "దేవుడు"** ఇది ఎలోహీమ్ అనే పదము. ఆ.కా. 1:1లోని నోట్స్ లేక 2:4లోని ప్రత్యేక అంశము చూడండి.

▣ **"జ్ఞాపకము చేసికొనెను"** ఈ పదము (బిడిబి 269, కెబి 269, క్వాల్ పెర్ఫెక్టు) ఒకని యెడల దేవుడు తీసికొనే సరైన, వ్యక్తిగత చర్య అనే భావముతో ఉపయోగించబడింది (చూ. 8:1; 9:15; 16;19:29; 30:22). ఆయన ఏమై ఉన్నాడో అన్న దానిని బట్టి సారభౌముడైన ఒడంబడిక దేవుడు మళ్ళీ క్రియ ప్రారంభించపోతున్నాడు. నోవహు క్రొత్త మానవాళికి ఒక ఆధారము కాబోతున్నాడు.

▣ **"నోవహు"** ఈ పేరు (బిడిబి 629)కు అర్థము "విశ్రాంతి" కావచ్చు, ఇది ఒక శబ్దాన్ని ఆధారము చేసికొని ఉన్న ఒక ప్రాముఖ్య శబ్దలక్షణము, శబ్దశాస్త్రము కాదు.

▣ **"దేవుడు వాయువు విసరునట్లు చేయుట"** క్రియ (బిడిబి 716, కెబి 778) ఒక హిఫాల్ ఇంపెర్ఫెక్టుగా ఉన్నది. నిర్గమకాండములో చేసినట్లు (చూ. నిర్గ. 14:21) దేవుడు ప్రవాహక నీళ్ళు ఆరిపోవడానికి ఒక ప్రకృతిసిద్ధమైన విసురును ఉపయోగించాడు.

అలాగే దేవుని క్రియలు 1వ. అధ్యాయము వలె 8-9 అధ్యాయాలలో కూడా ఉన్నట్లు చూడగలము. మానవాళికి ఇది క్రొత్త ప్రారంభము. అదే అయితే, ఇక్కడ చెప్పబడిన గాలి, 1:2లో ఉన్న "దేవుని ఆత్మ నీళ్ళపై అల్లాడుచుండెను" అనే వచనానికి సమాంతరము.

▣ **"తగ్గిపోయెను"** ఇదే పదము (బిడిబి 1013, కెబి 1491, క్వాల్ ఇంపెర్ఫెక్టు) ఎస్తేరు 2:1లో రాజు యొక్క కోపాన్ని తెలపడానికి ఉపయోగింపబడింది.

**8:4 "అరారాతు కొండలు"** ఇది మూడు విధాలుగా వివరించబడింది: (1) టర్కీ/రష్యా సరిహద్దుల మీద ఉన్న ఒక పర్వతము; (2) మెసొపొటేమియాకు దగ్గరలోని వాన్ సరస్సుకు పశ్చిమాన ఉన్న ఒక పర్వతము (3) ఈ పదమే స్వయాన ఇది పర్వతశ్రేణి అని తెలుపుతున్నది (అసీరియా *ఉరారతు*, బిడిబి 76), ప్రత్యేకించి ఒక పర్వత శిఖారాన్ని కాదు (పర్వతాలు అనే బహువచనము ప్రయోగాన్ని గమనించండి).

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 8:6-12**

**6నలుబది దినములైన తరువాత నోవహు తాను చేసిన ఓడ కిటికీ తీసి 7ఒక కాకిని వెలుపలికి పోవిడిచెను. అది బయటికి వెళ్లి భూమిమీదనుండి నీళ్లు ఇంకిపోవువరకు ఇటు అటు తిరుగుచుండెను. 8మరియు నీళ్లు నేలమీదనుండి తగ్గినవో లేదో చూచుటకు అతడు తన యొద్దనుండి నల్లపావుర మొకటి వెలుపలికి పోవిడిచెను. 9నీళ్లు భూమి అంతటి మీద నున్నందున తన అరకాలు నిలుపుటకు దానికి స్థలము దొరకలేదు గనుక ఓడలోనున్న అతనియొద్దకు తిరిగి వచ్చెను. అప్పుడతడు చెయ్యి చాపి దాని పట్టుకొని ఓడలోనికి తీసికొనెను. 10అతడు మరి యేడుదినములు తాళి మరల ఆ నల్ల పావురమును ఓడలోనుండి వెలుపలికి విడిచెను. 11సాయంకాలమున అది అతనియొద్దకు వచ్చి నప్పుడు త్రుంచబడిన ఓలీవచెట్టు ఆకు దాని నోటనుండెను గనుక నీళ్లు భూమిమీదనుండి తగ్గిపోయెనని నోవహునకు తెలిసెను. 12అతడింక మరి యేడు దినములు తాళి ఆ పావురమును వెలుపలికి విడిచెను. ఆ తరువాత అది అతని యొద్దకు తిరిగి రాలేదు.**

▣ **"నలుబది రోజులు"** సహజముగా ఈ పదానికి అర్థము "ఒక పొడవైన, నిర్ణయించలేని సమయము". ఈ సందర్భాన్ని బట్టి తారీఖులు చాలా ఖచ్చితముగా చెప్పబడ్డాయి కనుక, ఇది సరిగా నలుబది దినములే.

▣ **"కిటికీ"** ఇది 6:16లోని అస్పష్టమైన పదాలకు (నిజానికి దీని అర్థము "కప్పు", బిడిబి 844 I) ఇది చాలా విభిన్న పదము (బిడిబి 319). ఈ కిటికీ పరిమాణము, ఉండిన స్థలము తెలియదు కానీ బహుశా కప్పులోనే ఉండచ్చు.

**8:6-12** ఈ పక్షులను ఒక దృష్టాంతముగా చెప్పకుండా జాగ్రత్త పడండి! మెసొపొటేమియా సాహిత్యములో కూడా ఇలాంటిదే ఉంది (అది., గిల్గమేష్ ఇతిహాసము 11:145-55), చూడపోతే ఇది ప్రత్యేకించి దీనికి సరిపోతున్నది. బైబిలు (అది., 1-11) మరియు మెసొపొటేమియ సాహిత్యానికి మధ్య సంబంధము ఉంది.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 8:13-19**

**13మరియు ఆరువందల ఒకటవ సంవత్సరము మొదటినెల తొలిదినమున నీళ్లు భూమిమీదనుండి యింకిపోయెను. నోవహు ఓడ కప్పు తీసి చూచినప్పుడు నేల ఆరియుండెను. 14రెండవ నెల యిరువది యేడవ దినమున భూమియెండి యుండెను. 15అప్పుడు దేవుడు 16నీవును నీతోకూడ నీ భార్యయు నీ కుమారులును నీ కోడండ్రును ఓడలోనుండి బయటికి రండి. 17పక్షులు పశువులు భూమిమీద ప్రాకు ప్రతి జాతి పురుగులు మొదలైన సమస్తశరీరులలో నీతోకూడ నున్న ప్రతిజంతువును వెంటబెట్టుకొని వెలుపలికి రావలెను. అవి భూమిమీద బహుగా విస్తరించి భూమిమీద ఫలించి అభివృద్ధి పొందవలెనని నోవహుతో చెప్పెను. 18కాబట్టి నోవహును అతనితో కూడ అతని కుమారులును అతని భార్యయు అతని కోడండ్రును బయటికి వచ్చిరి. 19ప్రతి జంతువును ప్రాకు ప్రతి పురుగును ప్రతి పిట్టయు భూమిమీద సంచరించునవన్నియు వాటి వాటి జాతుల చొప్పున ఆ ఓడలోనుండి బయటికి వచ్చెను.**

**8:13 "నోవహు ఓడ కప్పు తీసి"** కప్పులో (బిడిబి 492) కొంత భాగాన్ని ఆయన తీసినట్లు ఇది తెలియజేస్తున్నది. ఆ తరువాత ఇదే పదము ప్రత్యక్ష గుడారమును కప్పడానికి జంతు చర్మము తీయడానికి ఈ పదము ఉపయోగించబడినప్పటికి, ఆ అర్థాన్ని ఇక్కడ తీసికొనలేము.

**8:15 "నోవహుతో దేవుడు మాట్లాడెను"** ఈ సందర్భము అంతా నోవహు యొక్క ఓర్పు మరియు విధేయతలను బయలుపరచుచున్నది. దేవుని ఆజ్ఞలు 7:1-5 వచనాలకు సమాంతరముగా ఉన్నాయి.

**8:16 "బయటికి రండి"** 16-17 వచనాలలోని అనేక ఆజ్ఞలలో ఇది మొదటిది.

1. "బయటికి వెళ్ళు" *క్వాల్* ఇంపరేటివ్ (బిడిబి 422, కెబి 425),16వ. వచనము
2. "బయటికి తీసికొని వెళ్ళు" *హిఫిల్* ఇంపరేటివ్ (బిడిబి 422, కెబి 425), 17వ. వచనము
3. "విస్తారముగా పుట్టించు," *క్వాల్* పెర్ఫెక్టు ఒక ఇంపరేటివ్ భావముతో వాడబడింది (బిడిబి 1056, కెబి 1655), 17వ. వచనము
4. "ఫలించు" *క్వాల్* పెర్ఫెక్టు ఒక ఇంపరేటివ్ భావముతో వాడబడింది (చూ. 9:1,7 బిడిబి 826, కెబి 953), 17వ. వచనము
5. "విస్తరించు", *క్వాల్* పెర్ఫెక్టు ఒక ఇంపరేటివ్ భావముతో వాడబడింది (చూ. 9:1,7 బిడిబి 915, కెబి 1176, 17వ. వచనము

ఈ ఆదేశాలు 1:22,24 వచనాలలో ఉన్న లాంటివే. ఒక విధముగా దేవుడు మళ్ళీ ప్రారంభిస్తున్నాడు. ఓడలో ఉన్నవాటిని తప్ప భూమి మీద ఉన్న సమస్త ప్రాణులను నీళ్ళ అస్తవ్యస్తత నాశనము చేసింది. దేవుని ఆది ఉద్దేశము కొనసాగుతున్నది (చూ. 6:18).

**8:17** ఈ దేవుని ఆదేశాలు (9:1లోనివి కూడా) ఆ.కా. 1:22,24లో ఉన్న లాంటివే. ఈ అధ్యాయ ప్రారంభములో ఇవ్వబడిన సందర్భానుచిత అంతర్దృష్టి చూడుము.

### ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 8:20-22

**[20]అప్పుడు నోవహు యెహోవాకు బలిపీఠము కట్టి, పవిత్ర పశువు లన్నిటిలోను పవిత్ర పక్షులన్నిటిలోను కొన్ని తీసికొని ఆ పీఠముమీద దహనబలి అర్పించెను. [21]అప్పుడు యెహోవా ఇంపయిన సువాసన నాఘ్రాణించి ఇక మీదట నరులనుబట్టి భూమిని మరల శపించను. ఎందు కనగా నరుల హృదయాలోచన వారి బాల్యమునుండి చెడ్డది. నేనిప్పుడు చేసిన [22]భూమి నిలిచియున్నంతవరకు వెదకాలమును కోతకాలమును శీతోష్ణములును వేసవి శీత కాలములును రాత్రింబగళ్లును ఉండక మానవని తన హృదయములో అనుకొనెను.**

**8:20 "నోవహు యెహోవాకు బలిపీఠము కట్టి"** యెహోవాను ఆరాధించుట, స్తుతులు అర్పించుట ఆయన చేసిన మొదటి కార్యము. బలిఅర్పణ పురాతన వ్యవస్థ (చూ. 4:3; 12:7,8; 13:18; 22:19). గిల్గమేష్ ఇతిహాసములో జలప్రవాహము తరువాత గిల్గమేయుల మొదటి కార్యము కూడా ఇదే (చూ. 11:156-158).

▣ **"పవిత్ర పశువు లన్నిటిలోను"** పవిత్రము, అపవిత్రము అని దేనిని బట్టి తీసికొనబడిందే తెలియదు (చూ. 7:2), కానీ ఇది బలి అర్పణ దృష్టికోణముతో తీసికొనబడి ఉంటుంది కానీ, ఆహార మార్గదర్శకాలను బట్టి కాదు (చూ. లేవీ. 11; ద్వితీ. 14).

**8:21 "యెహోవా ఇంపయిన సువాసన నాఘ్రాణించి"** బైబిలులో ఈ పదము దేవుడు బలిఅర్పణను అంగీకరించాడనే భావముతో ఉపయోగించబడింది (ప్రత్యేకింది లేవీ. మరియు సంఖ్యా.). గిల్గమేష్ ఇతిహాసములో ఉన్నట్లు మాంసము దేవునికి ఇష్టమైన ఆహారము అని

తెలియజేయుట లేదు (చూ. 11:159-161). , పొరుగు జాతులు అనుకొంటున్నట్లు, బలిఅర్పణ పద్ధతి దేవతలకు ఆహారము అనే భావముతో బైబిలు ఎప్పుడూ చూడదు.

▣ **"ఇక మీదట నరులనుబట్టి భూమిని మరల శపించను. . .నేను మళ్ళీ జీవించి ఉన్న ప్రాణులను నాశనము చేయను"** ఒకే విధముగా నున్న ఈ రెండు వ్యాఖ్యలు దేవుని హృదయములో తన సృష్టి పట్ల ఆయనకున్న ప్రేమ (చూ. యెషయా 54:9) మరియు ఆయన తీర్పులకు మధ్య తన ఘర్షణను తెలియజేస్తున్నది. మానవజాతి చెడ్డది, కలుషితమై ఉంది అయితే కాలము వచ్చినప్పుడు మనతో పనిచేసి, చివరి దినాలలో దానిని సరిచేయాలని దేవుడు సంకల్పము కలిగి ఉన్నాడు. ఈ తీర్పులో పాపియైన మానవుని యెడల దేవుని ధోరణి మారింది. మానవులు ఇంకా చెడ్డవారే. మెస్సయ యొక్క నిబంధనను ప్రజలు పాటించలేక పోతే దేవుడు మళ్ళీ తన వైఖరిని మార్చుకొంటాడు. దేవుడు క్రొత్త నిబంధనను స్థాపించబోతున్నాడు (చూ. యిర్మీయా 31:31-34 మరియు యెహెజ్కేలు 36:27-38). మెస్సయ కార్యనిర్వహణ, బలియాగ మరణము ద్వారా మానవులు దేవునితో సఖ్యపరచబడుతారు.

దేవుడు మరొక జలప్రవాహమును రప్పించుననే దేవుని వాగ్దానము ఎంతో ఖచ్చితమైనదైన, 2 పేతురు 3:10 ఆయన భూమిని అగ్నితో ప్రక్షాళనము చేస్తాడు అని నొక్కిచెప్పుతున్నది. పాపియైన మానవునితో దేవుడు పనిచేస్తాడు, అయితే తన గురి నీతిన్యాయాలు (చూ. లేవీ. 19:2; మత్తయి 5:48).

▣ **"నరుల హృదయాలోచన వారి బాల్యమునుండి చెడ్డది"** జలప్రవాహానికి ముందు పాపము చాలా స్పష్టముగా ఉండినది (చూ. 6:5,11,12,13), అది నోవహు తన కుటుంబము స్పష్టముగా చూపించబోతున్నట్లు పతనమైన మానవులలో ఇప్పటికి ఉంది!

**8:22** సృష్టిలోని ఈ నిలకడ ఆధునికి ప్రాశ్చాత్య విజ్ఞానశాస్త్రము యొక్క ప్రధాన్యతను పెంచింది. దేవుడు ఏకరూపవాదాన్ని నిర్మించాడు (అది., సృష్టియొక్క క్రమమైన, ఐక్యత కలిగి ఉన్న కార్యాలు). అయినా, వాక్యములోని "భూమి ఉన్నంతవరకు" అనే భాగాన్ని గమనించండి. ఇంగ్లీషు తర్జుమాలలో 22 వచనము ఒక పద్యకావ్యము వలె ముద్రించారు.

# ఆదికాండము 9:1-29

## ఆధునిక తర్జుమాలలోని పేరాగ్రాఫ్ల విభజనలు

| ఎస్ ఎ ఎస్ బి | ఎస్ కె జె వి | ఎస్ ఆర్ ఎస్ వి | టి ఇ వి | ఎస్ జె బి |
|---|---|---|---|---|
| ఇంద్రధనుస్సు ఒప్పందము | సృష్టితో దేవుని ఒడంబడిక (8:20-9:17) | నోవహుతో దేవుని ఒడంబడిక | నోవహుతో దేవుని ఒడంబడిక | క్రొత్త ప్రపంచ క్రమము |
| 9:1-7 | 9:1-7 | 9:1-7 | 9:1-6 | 9:1-7 |
| (6-7) | (6-7) | (6) | 9:7 | (6) |
| 9:8-17 | 9:8-17 | 9:8-17 | 9:8-17 | 9:8-11 |
| | | | | 6:12-16 |
| | | | | 9:17 |
| | నోవహు అతని కుమారులు | కనాను మీద నోవహు శాపము | నోవాహు, అతని కుమారులు | నోవహు, అతని కుమారులు |
| 9:18-19 | 9:18-19 | 9:18-19 | 9:18-19 | 9:18-19 |
| 9:20-27 | 9:20-23 | 9:20-27 | 9:20-27 | 9:20-27 |
| (25-27) | 9:24-27 | (25-27) | (25-27) | (25-27) |
| | (25-27) | | | |
| 9:28-29 | 9:28-29 | 9:28-29 | 9:28-29 | 9:28-29 |

## చదివే చక్రం మూడు (vii పేజీ చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీ బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు. నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చు చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్

2. రెండవ పేరాగ్రాఫ్

3. మూడవ పేరాగ్రాఫ్

4. మొదలుగున్నవి.

## పదము మరియు వచనాల అధ్యయనము

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 9:1-7**

**[1]మరియు దేవుడు నోవహును అతని కుమారులను ఆశీర్వదించి మీరు ఫలించి అభివృద్ధి పొంది భూమిని నింపుడి. [2]మీ భయమును మీ బెదురును అడవి జంతువు లన్నిటికిని ఆకాశపక్షులన్నిటికిని నేలమీద ప్రాకు ప్రతి పురుగుకును సముద్రపు చేపలన్నిటికిని కలుగును; అవి మీ చేతి కప్పగింపబడి యున్నవి. [3]ప్రాణముగల సమస్త చరములు మీకు ఆహారమగును; పచ్చని కూర మొక్కల నిచ్చినట్లు వాటిని మీకిచ్చియున్నాను. [4]అయినను మాంసమును దాని రక్తముతో మీరు తినకూడదు; రక్తమే దాని ప్రాణము. [5]మరియు మీకు ప్రాణమైన మీ రక్తమును గూర్చి విచారణ చేయుదును; దాని గూర్చి ప్రతిజంతువును నరులను విచారణ చేయుదును; ప్రతి నరుని ప్రాణమును గూర్చి వాని సహోదరుని విచారణ చేయుదును. [6]నరుని రక్తమును చిందించు వాని రక్తము నరుని వలననే చిందింప బడును; ఏలయనగా దేవుడు తన స్వరూపమందు నరుని చేసెను. [7]మీరు ఫలించి అభివృద్ధి నొందుడి; మీరు భూమిమీద సమృద్ధిగా సంతానము కని విస్తరించుడని వారితో చెప్పెను.**

**9:1 ''మీరు ఫలించి అభివృద్ధి పొంది భూమిని నింపుడి''** మూడు క్వాల్ ఇంపరేటివ్స్ గమనించండి: "ఫలించి" (బిడిబి 826, కెబి 963), "అభివృద్ధి చెంది" (బిడిబి 915, కెబి 1176), "భూమిని నింపుడి" (బిడిబి 569, కెబి 583). మానవజాతికి ఇది రెండో ప్రారంభము (చూ. 1:28), అయితే ఇవ్వబడిన ఆదేశములోని మార్పును గమనించండి, "స్వాధీనము చేసికొని, ఏలుడి" అనేది ఇక్కడ లేదు.

**9:2 ''[2]మీ భయమును మీ బెదురును''** జంతువులతో మానవులకు ఒక కొత్త సంబంధము ప్రారంభమైంది, ఏదేను తోటలో మరియు మరణానంతరము (యెషయా 11) ఉన్నట్లు వాటిటో ఉండినట్లు శాంతి, స్నేహము ఇప్పుడు లేదు. ఇప్పుడు భయము (బిడిబి 432) మరియు "బెదురు" (బిడిబి 369). సెప్ట్యూజింట్ నందు "పశువులు" కూడా ఇందులో కలపబడ్డాయి అయితే సాదు జంతువులు ఇందులో ప్రభావితము కాలేదు.

**9:3 ''ప్రాణముగల సమస్త చరములు మీకు ఆహారమగును''** మానవులు ఆదిమంగా శాఖాహారులు (కనీసము ఏదేను తోటలోనైనా) అయితే పతనమైనప్పటి నుండి, పంటలు సరిగా పండని ఈ కొంతకాలము మాంసము లభ్యమై ఉండినది. వినియోగించే పరంగా పవిత్ర, అపవిత్ర జంతువులు అనేది లేకపోవడాన్ని గమనించండి (లేవీ. 11కు చాలా విభిన్నమై ఉంది), అయితే బలియర్పణకు తేడా ఉంది (చూ. 7:2సగం).

**9:4 ''అయినను మాంసమును దాని రక్తముతో మీరు తినకూడదు''** బలియర్పణ ప్రక్రియకు ఇది సిద్ధాంత ఆధారము (చూ. లేవీ. 17:10-16; ద్వితీ. 12:16,23; అ.కా. 15:29), క్రీస్తు మరణానికి చిహ్నము. పాపానికి ఒక జీవితము ఖరీదు. దేవుని కృపను బట్టి ఒక జంతు ప్రాణము ప్రత్యామ్నాయమైంది.

**9:5-6 ''నరుని రక్తమును చిందించు వాని రక్తము నరుని వలననే చిందింప బడును''** "కంటికి కన్ను" అనే తీర్పుకు సంబంధించిన మొదటి వ్యాఖ్య ఇది. ప్రధాన శిక్షను విధించుటకు దేవుడు నియమించిన ప్రభుత్వానికి ఉన్న హక్కును ఇది తెలుపుతున్నది. పా.ని.లో ఇది "గో'యెల్" (కిన్స్ మాన్ విమోచకుడు) ద్వారా పూర్తిచేయబడింది. దగ్గరగా ఉన్న వాక్య సూచనలకు అ.కా. 25:11 మరియు రోమా 13:4 చూడుము.

5వ. వచనము గద్యభాగము వలె వ్రాయబడగా, 6వ. వచనము పద్యభాగము వలె సమాన వరుసలలో వ్రాయబడింది

రక్తము (డామ్) మరియు మానవుడు (యాడమ్) మధ్య శబ్దలక్షణము గల ఒక హీబ్రూ పద విన్యాసము ఉన్న అవకాశము కూడా ఉంది. అసిరియా మనిషి (*అదాము*), సంరక్షణ (*అడ్మాన్*) అనే పదానికి సంబంధము కలిగి ఉంది. కాబట్టి అక్కడ రక్తము-ఆరాధన-మానవులకు మధ్య సంబంధము ఉండచ్చు (చూ. రాబర్ట్ బి. గిర్డలెస్టోన్, *సినోనిమస్ ఆఫ్ ది ఓల్డ్ టెస్టమెంట్,* 45 పే).

▣ **"ఏలయనగా దేవుడు తన స్వరూపమందు నరుని చేసెను"** ఇది మానవుని యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తున్నది (చూ. 1:26,27; 5:1,3). ఎంత అద్భుతమైన ప్రాధాన్యత, బాధ్యత.

**9:7 "భూమిమీద సమృద్ధిగా సంతానము కని విస్తరించుడని"** ఇది 1:22, 24, 28వచనాలతో సమానముగా ఉంది. 8-9 అధ్యాయాలు ఆదికాండము 1వ. అధ్యాయములోని దేవుని చిత్తము, కార్యాలు పునఃప్రారంభించినట్లు నిర్మించబడ్డాయి. ఈ వచనాలకు నాలుగు క్వాల్ ఇంపరేటివ్స్ ఉండగా, 1వ. వచనానికి మూడు ఉన్నాయి. నరహత్య సందర్భకారణాన (5-6వచనాలు) ఎవరైతే పిల్లలను వద్దనుకొంటున్నారో వారు ఈ ఆజ్ఞను అతిక్రమించారు అని రబ్బీలు అంటారు.

## ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 9:8-17

**[8]మరియు దేవుడు నోవహు అతని కుమారులతో [9]ఇదిగో నేను మీతోను మీ తదనంతరము మీ సంతానముతోను మీతోకూడనున్న ప్రతి జీవితోను, [10]పక్షులేమి పశువులేమి మీతోకూడ సమస్తమైన భూజంతువులేమి ఓడలోనుండి బయటికి వచ్చిన సమస్త భూజంతువులతోను నా నిబంధన స్థిరపరచుచున్నాను. [11]నేను మీతో నా నిబంధన స్థిరపరచుదును; సమస్త శరీరులు ప్రవాహ జలములవలన ఇకను లయపరచబడరు; భూమిని నాశనము చేయుటకు ఇకను జలప్రవాహము కలుగదని పలికెను. [12]మరియు దేవుడు నాకును మీకును మీతోకూడనున్న సమస్త జీవరాసులకును మధ్య నేను తరతరములకు ఏర్పరచుచున్న నిబంధనకు గురుతు ఇదే. [13]మేఘములో నా ధనుస్సును ఉంచితిని; అది నాకును భూమికిని మధ్య నిబంధనకు గురుతుగా నుండును. [14]భూమి పైకి నేను మేఘమును రప్పించునప్పుడు ఆ ధనుస్సు మేఘములో కనబడును. [15]అప్పుడు నాకును మీకును సమస్త జీవరాసులకును మధ్యనున్న నా నిబంధనను జ్ఞాపకము చేసికొందును గనుక సమస్త శరీరులను నాశనము చేయుటకు ఆలాగు ప్రవాహముగా నీళ్లు రావు [16]ఆ ధనుస్సు మేఘములో నుండును. నేను దాని చూచి దేవునికిని భూమిమీదనున్న సమస్త శరీరులలో ప్రాణముగల ప్రతి దానికిని మధ్యనున్న నిత్య నిబంధనను జ్ఞాపకము చేసికొందుననెను. [17]మరియు దేవుడు నాకును భూమిమీదనున్న సమస్తశరీరులకును మధ్య నేను స్థిరపరచిన నిబంధనకు గురుతు ఇదే అని నోవహుతో చెప్పెను.**

**9:9 "నా నిబంధన స్థిరపరచుచున్నాను"** ఈ ఒప్పందమునకు ఏలాంటి షరతులు లేవు, పూర్తిగా దేవుని యొక్క కృప (చూ. 9,11,12,17). ఇతర నిబంధనలలో ఆదామిక్ మరియు అరామిక్ నిబంధననలో సహా షరతులు ఉన్నాయి. 6:8లోని ప్రత్యేక అంశము: నిబంధన చూడుము.

**9:12 "సమస్త జీవరాసులకును మధ్య నేను తరతరములకు"** "సమస్త" (*ఓలమ్*), 16వ. వచనములో లాగా "నిత్యము" అని అర్థము. 3:22లోని ప్రత్యేక అంశము చూడుము. రాషి కూడా "తరములు" అనేది హీబ్రూ పాఠ్యభాగములో తప్పుగా చెప్పబడిండి అని అంటాడు. ఈ ఒడంబడిక తప్పుడు విశ్వాసమున్న తరాలకు మాత్రమే అని అర్థమిస్తున్నట్లు వ్యాఖ్యానించాడు.

**9:13** "ధనుస్సు. . .ఒక గుర్తు" ఇంద్రధనుస్సు మొదటిసారిగా ఇక్కడ కనిపించు ఉండొచ్చు. ప్రారంభములో నీరు వర్షము నుండి కాక వేరొక విధముగా వచ్చి ఉండచ్చని (అది., నేలనుండి ఊటలు) ఆదికాండము 2:5-6 సూచిస్తున్నది. దేవుడు పెట్టిన ధనుస్సు ఒక ఆయుధమైన

ధనుస్సు అయి ఉండే అవకాశముంది (అది., తీర్పులో మానవులను నాశనము చేయను). పురాతన కాలములో బాణము పైకెత్తి పట్టుకొంటే అది సమాధానానికి చిహ్నము. ఒక సాధారణ భౌతిక ప్రదర్శనకు దేవుడు ఒక క్రొత్త అర్థాన్ని కూడా ఇచ్చి ఉండే అవకాశము ఉంది.

**9:15 ''జ్ఞాపకము చేసికొందుననెను''** దేవునికి మానవుని మధ్య ధనుస్సు ఒక గుర్తుగా ఉంచబడింది. దేవుడు మరచిపోకుండా ఉంచబడిన ఒక భౌతిక పద్దు వాస్తవిక చిహ్నము ఇది ("జీవ గ్రంథము" మరియు "కార్య గ్రంథము" లాంటిదే).

▣ **''సమస్త శరీరులు ప్రవాహ జలములవలన ఇకను లయపరచబడరు''** ఇక వరదలు రానేరావని దీని అర్థము కాదు, కాని ఏ అంతర్జాతీయ జలప్రవాహాలు మానవులను మరియు జంతువుల మొత్తాన్ని నాశనము చేయదు అని అర్థము.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 9:18-19**

**[18]ఓడలోనుండి వచ్చిన నోవహు కుమారులు షేము హాము యాపెతనువారు; హాము కనానుకు తండ్రి. [19]ఈ ముగ్గురు నోవహు కుమారులు; వీరి సంతానము భూమియందంతట వ్యాపించెను.**

**9:18 ''షేము''** ఈ పేరు యొక్క శబ్దలక్షణము బహుశా "ప్రసిద్ధికెక్కిన" లేక "పేరు" (బిడిబి 1028 II అని ఉండచ్చు.

▣ **''హాము''** ఈ పేరు "వేడి" (కెబి 325II) అనే అర్థానివ్వగలదు. ఇది పూర్వమున ఐగుప్తుకు ఉండిన పేరు (అది., "వేడి నేలలు")ను కూడా ప్రతిబింబించే అవకాశము కూడా కలదు.

▣ **''యాపెతు''** "వ్యాపింపజేయువాడు" లేక "పెద్దదైన" (బిడిబి 834, 22వ. వచనములోని హీబ్రూ పదవిన్యాసము చూడుము) అనే శబ్దలక్షణము ఈ పేరుకు ఉండగలదు.

▣ **''కనాను''** ఆయన (బిడిబి 488) ప్రస్తావించబడుటకు రెండు కారణాలు ఉండచ్చు: (1) నోవహు త్రాగుడు, కనాను శపింపబడుటకు లేక (2) ఆ తరువాత కాలములో కనానీయులు ఇశ్రాయేలీయులకు అతి పెద్ద సమస్యగా మారడము (అది., మోషే కాలములో).

**9:19** ఇది మళ్ళీ మళ్ళీ చెప్పబడే దేవుని చిత్తము (అది., భూమిని నింపుట). బాబేలు గోపురము దీనికి ప్రత్యక్ష వక్రత అయింది.

ఆధునిక మిటోకోండ్రియల్ డిఎన్ ఎ అధ్యయనము ఆది మానవులు ఉత్తర ఆఫ్రికా నుండి వచ్చారు అని ముగింపునిస్తుండగా, ఆధునికి స్థూలసూక్ష్మశాస్త్రము మానవుల భాషలన్ని ఉత్తర భారతదేశము నుండి వచ్చాయి అని చెప్పుట ఆశ్చర్యము కలిగిస్తున్నది. బైబిలు వృత్తాంతానికి భౌగోళికంగా ఇది ఎంత దగ్గర సంబంధము కలిగి ఉందో గమనించండి.

చూడడానికి మానవ విభిన్న జాతులు ప్రత్యక్షముగా ఈ ముగ్గురు సహోదరుల నుండి వచ్చినట్లున్నాయి. ఆధునికి డి ఎన్ ఎ పరిశోధన మానవులు జాతుల వంశాలన్ని ఒకటే అని తెలుపుతున్నది!

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 9:20-27**

**[20]నోవహు వ్యవసాయము చేయనారంభించి, ద్రాక్షతోట వేసెను. [21]పిమ్మట ద్రాక్షారసము త్రాగి మత్తుడై తన గుడారములో వస్త్రహీనుడుగా నుండెను. [22]అప్పుడు కనానుకు తండ్రియైన హాము తన తండ్రి వస్త్రహీనుడై యుండుట చూచి బయటనున్న తన యిద్దరు సహోదరులకు ఆ**

**సంగతి తెలిపెను. [23]అప్పుడు షేమును యాపెతును వస్త్రమొకటి తీసికొని తమ యిద్దరి భుజములమీద వేసికొని వెనుకకు నడిచి వెళ్లి తమ తండ్రి దిసమొలను కప్పిరి; వారి ముఖములు వెనుకతట్టు ఉండుట వలన తన తండ్రి దిసమొలను చూడలేదు. [24]అప్పుడు నోవహు మత్తునుండి మేలుకొని తన చిన్న కుమారుడు చేసినదానిని తెలిసికొని [25]కనాను శపింపబడినవాడై తన సహోదరులకు దాసాను దాసుడగును అనెను. [26]మరియు అతడు షేము దేవుడైన యెహోవా స్తుతింపబడునుగాక కనాను అతనికి దాసుడగును. [27]దేవుడు యాపెతును విశాలపరచును అతడు షేము గుడారములలో నివసించును అతనికి కనాను దాసుడగును అనెను.**

**9:20 ''నోవహు వ్యవసాయము చేయనారంభించి''** ఎన్ ఎ ఎస్ బి మరియు ఆర్ ఎస్ వి తర్జుమాలు హీబ్రూ పదాలను ఉపయోగించినట్లనిపిస్తున్నది; నోవహు మొదటి వ్యవసాయికుడు కాదు – కయీను (4:2) లేక లెమెకు (5:29) విషయమేమిటి? ఎన్ ఆర్ ఎస్ వి లో "నోవహు, ఒక నేల మనిషి" అని ఉంది.

**9:21 ''త్రాగి మత్తుడై''** త్రాగుడు (బిడిబి 1016 I, కెబి 1500) లేఖనాలలో పలుమార్లు దూషించబడింది (చూ. సామెతలు 23:29-35). ద్రాక్షరసము సమస్య కాదు, అయితే మానవులు దీనిని దుర్వినియోగపరస్తున్నారు (చూ. ద్వితీ. 14:26; కీర్త. 104:15; సామెతలు 31:6-7).

**ప్రత్యేక అంశము: ద్రాక్షారసము మరియు మద్యపానము**

I. బైబిలు పదాలు
   ఎ. పాతనిబంధన
      1. *యాయిన్* – ఇది "ద్రాక్షరసము"నకు వాడబడిన సహజపదము, 141 సార్లు (బిడిబి 406) ఉపయోగించబడింది. దీని శబ్దలక్షణము తెలియదు ఎందుకంటే ఇది హీబ్రూ పదము కాదు. ఇది ఎప్పుడూ పులియబెట్టిన
      2. పండ్ల రసము, మామూలుగా ద్రాక్షపండ్ల రసమై ఉండేది. దీనికి సంబంధించిన ఇలాటి వాక్యాలు ఆ.కా. 9:21; నిర్గ. 29:40; సంఖ్యా. 15:5,10లలో ఉన్నాయి.
      3. *తిరోష్* – ఇది "క్రొత్త ద్రాక్షారసము" (బిడిబి 440). తూర్పు సమీపాలలో వాతావరణ పరిస్థితులను బట్టి, రసము తీసిన 6 గంటల వ్యవధిలోనే పులవడము ప్రారంభమవుతుంది. ఈ పదము పులియబట్టే ప్రక్రియలోని ద్రాక్షారసాన్ని ఈ పదము సూచిస్తున్నది. ఇలాంటి మరికొన్న వాక్యభాగాల కొరక ద్వితీ. 12:17; 18:4; యెషయా 62:8-9; హోషియా 4:11 చూడండి.
      4. *యాసిస్* – యావేలు 1:5 మరియు యెషయా 49:26 ఇది స్పష్టముగా మధ్యము (బిడిబి 779)ను సూచిస్తున్నాయి.
      5. *సెకర్* – ఇది "గాఢ మద్యపానీయము" (బిడిబి 1016, చూ. యెషయా 5:1). మరింత మత్తుగా ఉండడానికి ఇందులో మరొకటి ఏదో కలుపుతారు. ఈ మూలపదాన్నే హీబ్రూలో "త్రాగుడు" లేక "త్రాగుబోతుతనము" నకు కూడా ఉపయోగిస్తారు.
   బి. క్రొత్తనిబంధన
      1. *ఓయినోస్* – ఇది గ్రీకు పదము *యాయిన్* కు సమానము (చూ. సామెతలు 20:1; 31:6; యెషయా 28:7)
      2. *నియోస్ ఓయినోస్* (క్రొత్త ద్రాక్షారసము) – ఇది గ్రీకు పదము *టిరోష్* కు సమానము (చూ. మార్కు 2:22).
      3. *గ్లియుకోస్ వినోస్* (తియ్యటి ద్రాక్షరసము) – పులియుటకు ప్రారంభించిన మొదటి స్థాయిలోని ద్రాక్షరసము (చూ. అ.కా. 2:13).

II. పులియుట
   ఎ. పులియుడము చాలా త్వరగా ప్రారంభమవుతుంది, మామూలుగా మొదటి దినమే (రసమ తీసిన 6 గంటలకు).
   బి. పైన కొంత నురుగు ఏర్పడగానే, యూదా పరంపరలు 10వ వంతు ద్రాక్షారసము అయిందంటారు (*మా అసిరోత్* 1:7).
   సి. ఒక వారములోనే పులిసే తొలి దశ పూర్తవుతుంది.

డి. రెండవ దశకు దాదాపు 40రోజులు పడుతుంది. ఈ స్థాయిలో ఇది పాత ద్రాక్షారసముగా పరిగణింపబడి, బలిపీఠము నుండి ఇవ్వవచ్చు (*ఎదుయోత్* 6:1).

ఇ. ద్రాక్షారసము దాన్ని "మడ్డి" (పాత మడ్డి) లోనే అలాగే ఉంచితే అది మంచి ద్రాక్షారసముగా పరిగణిస్తారు. అయితే తాగే ముందు ద్రాక్షారసాన్ని బాగా వడగట్టాలి.

ఎఫ్. ద్రాక్షారసాన్ని నిలువ వుంచుటకు మూడు సంవత్సరాలు చాలా ఎక్కువ కాలము. దానిని "పాత ద్రాక్షారసము" అంటారు. నిజానికి ఒక సంవత్సరము నిలువ ఉంచితేనే మంచి ద్రాక్షారసముగా పరిగణింపబడుతుంది.

జి. గడిచిన వంద సంవత్సరాలలోనే, శుభ్రపరచే పద్ధతులు, రసాయినక చేర్పుల వలన ఈ పులియబట్టే విధానాన్ని పొడిగించే వీలుకలిగింది.

III. బైబిలు పరమైన ఉపయోగము

1. పాతనిబంధన
   1. ద్రాక్షరసము దేవుని బహుమానము (చూ. ఆ.కా. 27:28; కీర్త. 104:14-15; ప్రసంగి 9:7; హోషియా 2:8-9; యావేలు 2:19,24; ఆమోసు 9:13; జకర్యా 10:7).
   2. బలియర్పణలో ద్రాక్షరసము ఒక భాగము (చూ. నిర్గ. 29:40; లేవీ. 23:13; సంఖ్యా. 15:7,10; 28:14; న్యాయ. 9:13).
   3. ఇశ్రాయేలీయుల విందు భోజనాలలో ద్రాక్షరసము ఉపయోగింపబడింది (చూ. ద్వితీ. 14:26).
   4. ఔషదాలలో ద్రాక్షరసము ఉపయోగింపబడింది (చూ. 2 సమూ. 16:2; సామె. 31:6-7).
   5. ద్రాక్షరసము ఒక నిజమైన సమస్య కాగలదు (నోవహు: ఆ.కా. 9:21; లోతు: ఆ.కా. 19:33,35; సమ్సోను: న్యాయ. 16:19; నాబాలు: 1 సమూ. 25:36; ఉరియా: 2 సమూ. 11:13; అమ్నోను: 2 సమూ. 13:28; ఎలాహ్: 1 రాజులు 20:12; పరిపాలకులు: ఆమోసు 6:6; స్త్రీలు: ఆమోసు 4).
   6. ద్రాక్షరసము పెక్కిరింతల పాలుచేయును (చూ. సామెతలు 20:1; 23:20-21;29-35; 31:4-5; యెషయా 5:11,22; 19:14; 28:7-8; హోసియా 4:11).
   7. క్రొన్ని జాతి సమూహాలలో ద్రాక్షరసము నిషేధించబడింది (కార్వనిర్వహణలలో ఉన్న యాజకులు, లేవీ. 10:9;యెహెజ్కేలు 44:21;

      నాజీరులు, సంఖ్యా. 6; పాలకులు, సామె. 31:4-5; యెషయా 56:11-12; హోషియా 7:5).
   8. అంత్యకాలపు రోజులలో ద్రాక్షరసము వినియోగింపబడుతుంది (చూ. ఆమోసు 9:13; యావేలు 3:18; జకర్యా 9:17).

బి. బైబిళ్ళ మద్యకాలము
   1. మోతాదులో తీసికొన్న ద్రాక్షారసము చాలా మంచిది (ప్రసంగి 31:27-30)?
   2. "అన్ని ఔషదాలకన్నా ద్రాక్షరసము అత్యున్నతమైంది, ఎక్కడైరతే ద్రాక్షరసము ఉండదో అక్కడ ఔషదాలు వాడక తప్పదు" (బిబి 58బి) అని రబ్బీలు అంటారు.
   3. ద్రాక్షరసము నీళ్ళతో కలుపుకొంటే హానికరము కాదు, రుచికరము, ఒకని ఆనందాన్ని హెచ్చించుతుంది (2 మాక్. 15:39).

సి. క్రొత్తనిబంధన
   1. యేసు నీళ్ళను ద్రాక్షారసముగా మార్చాడు (చూ. యోహాను 2:1-11).
   2. యేసు ద్రాక్షరసమును ఉపయోగించాడు (చూ. మత్తయి 11:16, 18-19; లూకా 7:33-34; 22:17సగం)
   3. పెంతుకొస్తు దినమున పేతురు "క్రొత్త ద్రాక్షారసము" త్రాగాడని ఆరోపించబడ్డాడు (చూ. అ.కా. 2:13).
   4. ద్రాక్షరసము ఒక ఔషదముగా ఉపయోగించబడింది (చూ. మార్కు 15:23; లూకా 10:34; 1 తిమోతి 5:23)
   5. నాయకులు దర్వినియోగము చేయువారుగా ఉండకూడదు. అంటే దీని అర్థము పూర్తిగా దీనిని దూరము ఉండమని కాదు

(చూ. 1 తిమోతి 3:3,8; తీతు 1:7; 2:3; 1 పేతురు 4:3).

6. ద్రాక్షరసము అంత్యకాలపు పరిస్థితులలో వాడబడింది (చూ. మత్తయి 22:1సగం; ప్రకటన 19:9).
7. త్రాగుబోతుతనము నిందించబడ్డి (చూ. మత్తయి 24:49; లూకా 11:45; 21:34; 1 కొరింథీ. 5:11-13; 6:10; గలతీ. 5:21; 1 పేతురు 4:3; రోమా 13:1-14)

IV. మతసిద్ధాంతపరమైన అంత్దృష్టి

ఎ. వివేచనకు సంబంధించిన ఒత్తిడి

1. ద్రాక్షరసము దేవుని బహుమానము
2. త్రాగుబోతుతనము అతి పెద్ద సమస్య
3. క్రీస్తు మన మాదిరి (చూ. మత్తయి 15:1-20; మార్కు 7:1-23; రోమా 14: 1 కొరింథీ. 8:7-13).

బి. దేవుడేర్పరచిన హద్దులను దాటి వెళ్ళే స్వభావము

1. మంచి వాటికన్నిటికి దేవుడే ఆధారము.
2. దవుడేర్పరచిన హద్దులను మీరడము వలన మానవుడు దూషణకు గురి అవుతాడు.

సి. నింద మనలో ఉంది, వస్తువులలో కాదు. భౌతిక సృష్టిలో ఏ మాత్రము చెడు లేదు (చూ. రోమా 14:14; 20).

**9:22 "తన తండ్రి వస్త్రహీనుడై యుండుట చూచి బయటనున్న తన యిద్దరు సహోదరులకు ఆ సంగతి తెలిపెను"** హాము చేసిన పాపము ఏమిటంటే (1) తండ్రి పట్ల పూజ్యనీయము లేకపోవుట లేక (2) ఒక రకమైన లైంగిక క్రియ (చూ. లేవీ. 18:6,7). బట్టలు లేకుండా ఉండే విషయములో హెబ్రీయులు బహు జాగ్రత్తగా ఉంటారు.

ఒక మతసిద్ధాంతపరమైన కోణములో చూస్తే, ఇది పతనము మరింత అద్వాన స్థితికి పడిపోతూ ఉండడాన్ని ఇది తెలియజేస్తూ ఉంది. నోవహు త్రాగాడు! హాము తన తండ్రి నగ్న శరారాన్ని, మూఢత్వాన్ని కావాలనే ఆనందించాడు! ఈ అమర్యాద, లైంగిక దూషణ కనాను వంశములో స్పష్టముగా వ్యక్తపరచబడింది! హామును కాకుండా, కనాను నిందించిన నోవహు స్వభావలక్షణాలు కూడా వ్యక్తపరచబడ్డాయి.

చివరిమాటగా, ఈ శీర్షికకు బైబిలు పరముగా నల్లజాతిని తక్కువచేసే దానితో ఎలాంటి, ఏమాత్రము సంబంధము లేదు. ఆఫ్రికా వాసులు ఖచ్చితంగా హాము నుండి వచ్చారు అయితే కనానీయులు నల్లవారు కారు (అది., ఐగుప్తులోని గోడమీద గీసిన బొమ్మలు)!

▣ **"నోవహు. . . తెలిసికొని"** బహుశా ఆయన అడిగాడు కనుక తెలిసికొని ఉండచ్చు, అయితే షేము, యాపేతు తన దినమొలను మీద కప్పనప్పుడు తెలిసికొని ఉండచ్చు.

▣ **"చిన్నకుమారుడు"** నోవహు కుమారుల జాబితాలో హాము ఎప్పుడూ రెండవ వానిగా పేర్కొన్నాడు. హీబ్రూ పదము ఒక సూపర్లేటివ్ "అందరికంటే చిన్నవాడు" లేక కంపేరిటివ్ "ఒకనికంటె చిన్నవాడు" అనే అర్థాన్ని ఇవ్వచ్చు.

**9:25 "అనెను"** ఆ.కా. 1 లోని పలకబడిన వాక్యమునకు హీబ్రూ భావములో ఉన్న బలమును, అలాగే ఆ.కా. 49లోని తల్లిదండ్రుల దీవెనల యొక్క ప్రాముఖ్యతను గుర్తించుకోండి.

▣ **"కనాను శపింపబడినవాడై"** ఈ క్రియాపదము (బిడిబి 76, కెబి 91) ఒక క్వాల్ పాసివ్ పార్టిసిపుల్ గా ఉంది. కనాను మొదట నోవహు దిసమొలను చూచి, తన తండ్రికి, హాముకు చెప్ప ఉండచ్చు అని, అయితే నోవహు ఈ తేటతెల్లమైన అమర్యాదను చిన్నకుమారుడు హాములో చూచి ఉండచ్చు లేక కనాను, చిన్న కుమారుని హాము వంశముగా సూచించి ఉండవచ్చు!

ఆ తరువాత ఇశ్రాయేలీ చరిత్రలో కనానీయులు దుష్ట వ్యభిచారిక ప్రజలుగా చెప్పబడి, పూర్తిగా నాశనము కావలసి ఉండినది. వారి ప్రదేశాలలోనే ఇప్పటికి రాక్షసులు నివసిస్తున్నారు. లేవీకాండములో వారి సంతాము కొరకు చేసే పూజలు నిషేదించబడ్డాయి.

**ప్రత్యేక అంశము: జాత్యహంకారం**

I. పరిచయము

ఎ. తన సమాజములో పతనమైన మానవుని ద్వారా చేసే ఒక అంతర్జాతీయ వ్యక్తీకరణ ఇది. ఇది మానవుని అహంకారము, ఇది తనంతట తానే ఇతరులను వెనుక పడేస్తుంది. జాత్యహంకారము ఎటుచూసిన ఒక ఆధునిక విపరీతము, అయితే జాతీయత్వము (లేక జాతివాదము) ఎక్కువుగా ఒక పురాతన వ్యక్తీకరణ.

బి. జాతీయత్వము బాబేలుతో ప్రారంభమైంది (ఆ.కా. 11) మరియు ఆదిమంగా నోవహు కుమారులకు సంబంధింపచేయబడింది, అక్కడ నుండే ఈ ఊహించబడే జాతులు వృద్ధచెందాయి (ఆ.కా. 10). ఏదిఏమైనా, మానవులంతా ఒక ఆధారమునుండే వచ్చారని వాక్యము స్పష్టముగా తెలియజేస్తున్నది (చూ. ఆ.కా. 1-3; అ.కా. 17:24-26).

సి. ఉన్న అనేక దురాభిమానాలలో జాత్యహంకారము కేవలము ఒకటి మాత్రమే. మరికొంతమంది (1) విద్యాఅహంభావులు; (2) సాంఘిక అర్థిక అరాచకులు; (3) స్వనీతిగల మత పక్షపాతులు; (4) రాజకీయ పిడివాద అనుబద్ధకలు.

II. బైబిలుపరమైన అంశాలు

ఎ. పాతనిబంధన

1. ఆ.కా. 1:27 – మానవులు, పురుషులు స్త్రీలు, దేవుని స్వరూపములో చేయబడ్డారు, దాని ద్వారా అందరూ ఐక్యపరచబడ్డారు. ఇది వ్యక్తిగత విలువ మరియు గౌరవాలను కూడా తెలుపుతుంది (చూ. యోహాను 3:16).
2. ఆ.కా. 1:11-25 – ". . .వాటి వాటి జాతిప్రకారము" . . . అనేది పదిసార్లు నమోదుచేయబడింది. ఇది జాతుల విభజనను బలపరుస్తున్నది. అయితే సందర్భాలను బట్టి చూస్తే ఇది జంతువులను, మొక్కలను సూచిస్తున్నది తప్ప మానవజాతిని కాదు.
3. ఆ.కా. 9:18-27 – ఇది జాతి ఆధిక్యతను బలపరచుటకు ఉపయోగించబడింది. దేవుడు కనానును శపించలేదు, గుర్తుంచుకోండి. తన తాత అయిన నోవహు తనను మత్తునుండి లేపిన తరువాత ఆయనను శపించాడు. ఈ ఒట్టును/శాపమును దేవుడు నిర్ధారించినట్లు బైబిలులో చెప్పబడలేదు. ఒకవేళ దేవుడు నిర్ధారించినా, ఇది నల్లజాతి వారికి అన్వర్తింపదు. పాలస్తీనాను వ్యర్థము చేసిన వారికి కనాను పితామహుడు, ఐగుప్తు చిత్రాలు వారిని నల్లజాతీయులుగా చూపలేదు.
4. యెహోషువా 9:23 – ఒక జాతి మరొక జాతికి సేవ చేస్తుందని నిరూపించుటకు ఇది ఉపయోగించబడింది. అయినా ఈ సందర్భాన్ని బట్టి చూస్తే, గిబియోనీయులు కూడా యూదుల జాతి నుండి వచ్చిన వారే.
5. ఎజ్రా 9-10 మరియు నెహమ్యా 13 – ఇవి తరచూ జాతిపరమైన భావాలతో ఉపయేగింపబడ్డాయి, అయితే సందర్భాన్ని బట్టి చూస్తే, వివాహాలు ఖండించబడింది జాతుల కారణమును బట్టికాదు (వారందరూ ఒకే జాతియైన నోవహు కుమారుడు నుండి వచ్చారు, ఆదికాండము 10), కానీ మత కారణాలను బట్టి.

బి. క్రొత్తనిబంధన

1. సువార్తలు

ఎ. యేసు అనేక సంఘటనలలో యూదులకు మరియు సమరియులకు మధ్య విద్వేషాలను గురించి చెప్పాడు, ఇవి జాత్యహంకారము సరైనది కాదని తెలియజేశాయి.

(1) మంచి సమరయుడు ఉపమానము (లూకా 10:25-37)

(2) బావి దగ్గర స్త్రీ (యోహాను 4)

(3) కృతజ్ఞత కలిగిన కుష్ఠురోగి (లూకా 17:7-19)

బి. సువార్త మానవులందరి కొరకు ఇవ్వబడింది

(1) యోహాను 3:16

(2) లూకా 24:46-47

(3) హెబ్రీయులకు 2:9

(4) ప్రకటన 14:6

సి. మానవులందరూ దేవుని రాజ్యములో కలుపుకొనబడ్డారు

(1) లూకా 13:29

(2) ప్రకటన 5

2. అపోస్తులుల కార్యములు

ఎ. అ.కా. 10వ. అధ్యాయము దేవుని సార్వత్రిక ప్రేమకు, సార్వత్రిక సువార్త సందేశానికి సరైన వాక్యభాగము.

బి. అ.కా. 11వ. అధ్యాయములో పేతురు తన క్రియలను బట్టి విమర్శించబడ్డాడు, ఈ సమస్య అ.కా. 15లో యెరూషలేము పెద్దల మహాసభలో పరిష్కరింపబడింది. మొదటి శతాబ్ధ యూదులకు మరియు అన్యులకు మధ్య ఉద్రిక్తత చాలా తీవ్రరూపం దాల్చింది.

3. పౌలు

ఎ. క్రీస్తులో అడ్డంకులు లేవు

(1) గలతీ. 3:26-28

(2) ఎఫెసీ. 2:11-22

(3) కొలస్సీ. 3:11

బి. దేవుడు వ్యక్తుల పక్షపాతి కాడు

(1) రోమా 2:11

(2) ఎఫెసీ. 6:9

4. పేతురు మరియు యాకోబు

ఎ. దేవుడు వ్యక్తుల పక్షపాతి కాదు, 1 పేతురు 1:17

బి. దేవుడు పక్షపాతి కాడు కనుక, తనకంటూ ప్రజలు ఉండరు, యాకోబు 2:1

5. యోహాను

విశ్వాసులకు ఇవ్వబడిన బాధ్యతకు సంబంధించిన బలమైన మాటలు 1 యోహాను 4:20లో కనుగొనగలము

III. ముగింపు

ఎ. జాత్యహంకారం, లేక దానికి సంబంధించిన, ఎలాంటి విద్వేషమైనా, దేవుని పిల్లలకు తగదు.

ఇక్కడ 1964, న్యూ మెక్సకోలో జరిగిన క్రిష్టియన్ లైఫ్ కమిషన్ గ్లోరియంటా ఫోరమ్ లో మాట్లాడిన, హెన్లీ బర్నెట్ వ్యాఖ్యలు ఇవ్వబడ్డాయి.

"జాత్యహంకారం ధర్మవిరోధము ఎందుకంటే ఇది బైబిలుకు, క్రైస్తవత్వానికి విరోధమైంది, అవిజ్ఞానమని చెప్పనవసరము లేదు."

బి. ఈ సమస్యను బట్టి క్రైస్తవులు వారి క్రీస్తులాంటి ప్రేమను, క్షమాపణను, పతనమైన లోకానికి అవగాహనను ప్రదర్శించే అవకాశము ఇవ్వబడింది. ఈ విషయములో క్రైస్తవ నిరాకరణ, అపరిపక్వతను తెలియజేయడమే కాకుండా, విశ్వాసుల విశ్వాసము, భరోసా,

అభివృద్ధిలకు సాతాను ప్రతిబంధకము వేస్తాడు. అంతేకాక ఇది పతనమైన మానవులు క్రీస్తు లోనికి రావడానికి అడ్డగోడగా పనిచేస్తుంది.

సి. నేనేమి చేయగలను? (ఈ భాగము క్రిస్టియన్ లైఫ్ కమిషన్ కరపత్రము “రేస్ రిలేషన్షిప్” నుండి తీసికొనబడింది.

“వ్యక్తిగత స్థాయిలో:

★ జాతికి సంబంధించిన సమస్యలను పరిష్కరించుటలో నీ వ్యక్తిగత బాధ్యతను అంగీకరించు

★ ప్రార్థన, బైబిలు అధ్యయము, ఇతర జాతులతో సహవాసము ద్వారా, నీ జీతితములో ఉన్న జాత్యహంకారాన్ని తరిమివేయడానికి గట్టిగా పోరాడు.

★ జాతిని గురించి నీకున్న నిశ్చయాలను వెల్లడిపరచు, ముఖ్యముగా సవాళ్లులేక జాతి విద్వేషాలతో రెచ్చగొట్టబడుతున్న వారికి తెలియజేయి.

కుటుంబ స్థాయిలో

★ ఇతర జాతుల పట్ల ఒక కుటుంబము పెంపోందించుకోవలసిన ప్రవర్తన ధోరణి ఆవశ్యకత ఎంత ముఖ్యమో గుర్తించండి.

★ పిల్లలు, తల్లిదండ్రులు ఇంటికి బయట వింటున్న జాతి సమస్యలను గురించి మాట్లాడుకొని, వాటి పట్ల క్రైస్తవ ప్రవర్తనను అభివృద్ధిచేసికొనుటకు మార్గాలు అన్వేషించండి.

★ ఇతర జాతి ప్రజలకు సంబంధించి తల్లిదండ్రులు క్రైస్తవత్వానికి ఒక మాదిరిని ఉంచడములో జాగ్రత్తపడుడి.

★ జాతుల పరంగా కుటుంబ స్నేహభావాలను నిర్మించుకోవడానికి ఉన్న అవకాశాల కొరకు వెతకండి.

మీ సంఘాలలలో

★ జాతులకు సంబంధించిన సత్యాలను బోధించుట. ఉపదేశించుట ద్వారా, సంఘము సమాజమంతటికి ఒక ఉదాహరణగా ఉండడానికి ప్రేరేపింపబడాలి.

★ సంఘముల ద్వారా జరిగే ఆరాధన, సహవాసము, సేవ అందరికీ అందుబాటులో, ఒకవేళ వీలైతే జాతి వివక్షతలు లేకుండా ఆదిమ సంఘాలు ఎలా నిర్వహించబడ్డాయో (ఎఫసీ. 2:11-22; గలతీ. 3:26-29), అలా ఉంచడానికి నిశ్చయత కలిగి ఉండండి.

అనుదిన జీవితములో

★ ప్రాపంచిక నిర్వహణలో జాతి వివక్షతలన్నిటి నుండి బయటపడడానికి సహాయము చేయండి

★ అన్ని రకాల సామాజిక సంస్థలలలో సమాన హక్కులను, అవకాశాలను సంరక్షించే వైపుగా పనిచేయండి, మనము దాడిచేయాల్సింది జాతి సమస్యల మీద, ప్రజల మీద కాదు, గుర్తించుకోండి. అవగాహనను పెంపొందిచడమే మన గురి కాని, ఘర్షణను సృష్టించము కాదు.

★ ఒక వేళ మంచిదనిపిస్తే, జనసాధారణకు అవగాహన కల్పించడానికి ఒక ప్రత్యేక పౌరుల కమిటీలను నిర్వహించి, వారి ద్వారా సమాజములో సత్సంబంధాలకు తెరతీయండి.

★ జాతిన్యాయాలను పరిరక్షించడానికి ప్రత్నించే శాసనాలను, శాసన సభ్యులను బలపరచి, రాజకీయలభ్యతకు వివాదాలను సృష్టించే వారిని వ్యతిరేకించడండి.

చట్టాలను నిర్వర్తించే అధికారును, జాతి వివక్షతలు లేని చట్టాలను తీసికొని రావడానికి ప్రోత్సహించండి.

★ హింసను వదలుకోండి, చట్టాలను గౌరవించండి, వివక్షతలను రేకెత్తించే వారి చేతులలో చట్టాలు ఒక పరికరాలుగా ఉండకుండా ఉండడానికి ఒక క్రైస్తవ పౌరుడుగా వీలైన ప్రతిదానిని చేయండి.

★ ప్రతి మానవ సంబంధాలలో క్రీస్తు ఆత్మను, మనస్సును ఉదహరించండి

▣ **"దాసాను దాసుడగును"** ఇది హీబ్రూలో "అతి తక్కువ సేవకుని" గురించి తెలిపే తమబర్ధకస్థితి వాక్యము (సూపర్లేటివ్ డిగ్రీ). ఇది పాలస్తీనాను యెహోషువా జయించినప్పుడు నెరవేరింది!

**9:26-27** ఈ రెండు వాక్యాలలోని "అగును గాక" అనే పదాలు జస్సివేస్ గా ఉన్నాయి, ఇది మూడు ఖచ్చిత నిర్మాణాలు, ఒక సందర్భానుచితముగా ఉన్నాయి.

**9:26 "ప్రభువు"** షేము ఒక మెస్సయ వంశావళిగా గుర్తించడానికి (చూ. లూకా 3:36). "యెహోవా" అనే పేరు ప్రత్యేకముగా నిబంధన పేరుగా (2:4లోని నోట్ చూడుము) ఉంది.

▣ **"షేము దేవుడైన"** షేముకు అర్థము "పేరు", బహుశా ఇది దేవుని ప్రత్యేక పేరు, యెహోవాకు ఒక పదవిన్యాసముగా కూడా ఉండచ్చు (బిడిబి 1028 II). షేము వంశము మెస్సయ యొక్క వంశ క్రమము. ఇది 11:4 వచనానికి వ్యతిరేకముగా ఉంది!

**9:27 "అతడు షేము గుడారములలో నివసించును"** కొంతమంది దీనిని (1) రోమీయుల లేక ఐగుప్తు సంస్కృతుల ప్రాభల్యము వలె ఒక రాజకీయ భావముతో లేక (2) అబ్రహాము ఒడంబడికలో ఒక భాగముగా ఉన్న యూదులకు ఉన్న ఆశీర్వాదములతో పాటు అన్యులను కూడా కలుపుకొనే ఒక ఆత్మీయ భావముతో (చూ. 12:3; ఎఫెసీ. 2:11-3:13) దీనిని ఎంచుతున్నారు.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 9:28-29**

**28ఆ జలప్రవాహము గతించిన తరువాత నోవహు మూడువందల ఏబది యేండ్లు బ్రదికెను. 29నోవహు బ్రదికిన దినములన్నియు తొమ్మిదివందల ఏబది యేండ్లు; అప్పు డతడు మృతిబొందెను.**

**9:29** మరణము ఇప్పటికి ఏలుబడిలో ఉంది (చూ. 5వ. అధ్యాయము)!

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

ఇది అధ్యయనము చేయుటకు ఒక మార్గదర్శిక వ్యాఖ్యానముư అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతి ఒక్కరు మనము కలిగి ఉన్న కాంతిలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవుư బైబిలుư పరిశుద్ధాత్మ ప్రధానమైన వారు. నీవు దీనిని వాఖ్యానకర్త కొరకు వదులుకో కూడదు.

పుస్తక భాగములోని ముఖ్య సమస్యలను నీవు ఆలోచించడానికి వీలుగా ఈ చర్చించుకొనే ప్రశ్నలు ఇవ్వబడ్డాయి. ఇవి మెదడుకు మేతే తప్పư ఇవే సరైనవని కాదు.

1. నోవహుతో దేవుని నిబంధనను ఎలా ప్రభావితము చేసింది?
2. మరణదండన ఒక బైబిలు భావమా (చూ. 6వ. వచనము)?
3. నోవహు నల్లజాతీయులను శపించాడా?

4. 27వ. వచనము దేనిని సూచిస్తున్నది?

# ఆదికాండము 10:1-32

## ఆధునిక తర్జుమాలలోని పేరాగ్రాఫ్ల విభజనలు

| ఎస్ ఎ ఎస్ బి | ఎస్ కె జె వి | ఎస్ ఆర్ ఎస్ వి | టి ఇ వి | ఎస్ జె బి |
|---|---|---|---|---|
| నోవహు వంశస్థులు | నోవహు నుండి వచ్చిన జాతులు | జాతుల జాబితా | నోవహు కుమారుల వంశస్థులు | భూమి మీద జనాభా నిండడము |
| 10:1 | 10:1 | 10:1 | 10:1 | 10:1 |
| 10:2-5 | 10:2-5 | 10:2-5 | 10:2-5 | 10:2-5ఎ |
| | | | | 10:5బి |
| 10:6-14 | 10:6-14 | 10:6-14 | 10:6-12 | 10:6-7 |
| | | | | 10:8-12 |
| | | | 10:13-14 | 10:13-14 |
| 10:15-20 | 10:15-20 | 10:15-20 | 10:15-20 | 10:15-19 |
| | | | | 10:20 |
| 10:21-31 | 10:21-31 | 10:21-31 | 10:21-31 | 10:21 |
| | | | | 10:22-23 |
| | | | | 10:24-30 |
| | | | | 10:31 |
| 10:32 | 10:32 | 10:32 | 10:32 | 10:32 |

### చదివే చక్రం మూడు (vii పేజీ చూడుము)

*పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీ బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు. నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చి చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్

2. రెండవ పేరాగ్రాఫ్

3. మూడవ పేరాగ్రాఫ్

4. మొదలుగున్నవి.

**పరిచయము**

ఎ. 10వ. అధ్యాయము యొక్క వివరణాత్మక లక్షణము యొక్క మతసిద్ధాంతపరమైన ఉద్దేశము ఏమిటి?

1. దేవుడు అన్ని జాతుల విషయములో అక్కరకలిగి ఉన్నాడని ఇది తెలుపుతున్నది. 11వ. అధ్యాయములో వంశానుక్రమాలు లేవు. 10వ. అధ్యాయము కేవలము తీర్పుమాత్రమే కాదు (చూ. 11:1-9) కానీ ఇది 1:28 మరియు 9:1,7ల నెరవేర్పు కూడా (అది., ఫలించి, భూమిని నింపుడి).
2. ఈ జాతులు తరచూ దేవుని తీర్పుకు గురి అయ్యే ప్రవక్తల (చూ. యెషయా 7:23; యిర్మియా 46-51; యెహెజ్కేలు 27-30; 38-39) గుంపులను సూచించింది.
3. ఇది అబ్రహాము పిలుపుకు మరియు ఆయన సంతతి లోకమంతటిని యెహోవా సన్నిధినికి తీసికొని రావడానికి ఒక యాజక రాజ్యమునకు రంగము సిద్ధము చేసింది (చూ. 12:3; నిర్గ. 19:5-6).
4. మెస్సయా వంశము యొక్క గురి వైపుకు సాగుతున్న ఆదికాండము యొక్క పద్ధతిని ఇది అనుసరిస్తున్నది (చూ. 9:26).
5. ఇక్కడ బహుశా దాదాపు 70 గుంపులు ప్రస్తావించబడ్డాయి. ప్రపంచములో 70 భాషలు, బహుశా ద్వితీ. 32:5ను బట్టి కావచ్చు, ఉండినవి రబ్బీలు చెప్పుతున్నారు. చాలామంది దీనికి సువార్తలలోని విశ్వవ్యాప్త సువార్త సేవ యొక్క ఒత్తిడిని నొక్కిచెప్పడానికి లూకా 10:1ను జతచేయుచున్నారు.

బి. ఆధునిక మానవ శాస్త్ర పరిశోధనతో ఇది ఎందుకు, ఎట్ల విభేదించుచున్నది?

1. ఆధునిక పరిశోధన భాషాపరమైన పద్ధతులను ఆధారము చేసికొనగా బైబిలు వృత్తాంతాలు భౌగోళిక అంశాలపైన కేంద్రీకరించింది. ఈ భౌగోళిక సమాచారము (1) కాలము మరియు (2) వలస మరియు యుద్ధాలను (చూ. యెహెజ్కేలు 16:3; హోషియా 12:7) బట్టి ప్రజల కదలికల ద్వారా ప్రభావితము చేయబడింది.
2. ఈ వృత్తాంతము యొక్క మతసిద్ధాంతపరమైన లక్షణాన్ని ఖచ్చితంగా పరిగణలోనికి తీసికోవాలి
   ఎ. ఎన్నుకోబడిన ప్రాంతము
   బి. మానవుల ఐక్యత (ఆదాము మరియు నోవహు)
   సి. ఇశ్రాయేలీయుల కలయికతో సుదూరముగా ఆ జాతులు తక్కువగా వ్యవహరించబడ్డాయి (లేక పూర్తిగా వ్యవహరించలేదు)
3. ఈ అధ్యాయము అనేక బహువచన పేర్లను కలిగి ఉంది. ఇది తరచూ ఒక పితరుడు ఒక గుంపు కొరకు నిలిచి ఉండినాడని ఇతి తెలియజేస్తున్నది. తరచూ గుంపులు ఒకటి కంటె ఎక్కువ భౌగోళిక ప్రాంతాలను స్వాధీనము చేసికొని ఉండినాయి.
4. ఇది ఒక ప్రాశ్చాత్య, వివరణాత్మక, విజ్ఞానశాస్త్ర వృత్తాంతము కాదు. ఇలాంటి రకమైన జాబితాలు చేయడానికి ఇది తొలి ప్రయత్నము అనే విషయాన్ని మనము తరచూ మరచిపోతుంటాము. దీని ఖచ్చితత్వము లేఖనాలకు మన పూర్వోహక సమర్పణ రూఢిచేస్తుంది. ఏదిఏమైనా, ఇది అన్ని రంగాలను మనకు విస్తృతంగా తెలియజేయడానికి లేక మన ప్రాశ్చాత్య మనస్తత్వాన్ని రూఢిచేయడానికి ఉద్దేశింపబడలేదు. ఆ రోజులకు ఇది అద్భుతరీతిలో ఖచ్చితమై ఉండినది!
5. ఈ జాబితా, తోరా అంతటా ఉన్నట్లు, లేఖకుల పునర్విమర్శ, ఆధునీకరించుటకు గురి అయ్యాయి. ఈ జాబితాలో ఇవ్వబడిన అనేక పేర్లు (అది., సమారీయులు, మాదయిలు, పిలిష్తీయులు. స్కైదీయులు) మిగిలిన పురాతన సమీప తూర్పు సాహిత్యాలలో క్రీ.పూ. 1500-1000 వరకు కనుగొనబడలేదు.
6. ఆసియా, పొలినేషియా (కాబట్టి అమెరికాలు) ప్రజలు అలాగే ఆఫ్రికాలోని అనేక మంది ప్రజలు ఇందులో చెప్పబడలేదు కాబట్టి, బహుశా ఇది ఈ రోజులలో గమనించతగిన వైవిధ్యమున్న జాతుల భాగాలు ఇందులో కలపబడిన అవకాశము ఉంది. ఇదే నిజమైతే, నోవహు యొక్క ముగ్గురు పిల్లల నుండి జాతులు వచ్చాయనడము అతిశయోక్తి అవుతుంది.

   ఆ.కా. 1 మరియు 2వ. అధ్యాయాలలో స్పష్టముగా ఉద్ఘాటించిన మూల దంపతుల నుండి వచ్చిన మానవులందరూ ఒకటే(డి ఎన్ ఎ అధ్యయనాలు నిర్ధారించిన) అనే దానిని తక్కువజేసి చెప్పడము దీని ఉద్దేశము కాదు,

సి. దీని నిర్మాణము

1. యాపేతు, 2-5 వచనాలు, స్పెయిన్ నుండి కాస్పియన్ సముద్రము వరకు ఉండిన ఉత్తర మెసొపొటేమియాను ఆక్రమించాడు.
2. హాము, 6-20; ఆఫ్రికా నుండి భారతదేశము వరకు ఉండిన దక్షిణ మెసొపొటేమియా ప్రాంతాన్ని ఆక్రమించాడు.
3. షేము, 21 సగం వచనాలు, మధ్యధరా సముద్రము నుండి భారతదేశము వరకు ఉండిన యూదా వృత్తులతో వ్యవహరించబడింది.

### పదము మరియు వచనాల అధ్యయనము

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 10:1**

**[1]ఇది నోవహు కుమారుడగు షేము హాము యాపెతను వారి వంశావళి. జలప్రళయము తరువాత వారికి కుమారులు పుట్టిరి.**

**10:1 "ఇది . . . వంశావళి"** ఈ వచనము 10 మరియు 11 అధ్యాయాలలో (10:1; 11:10,27) కు సంబంధించి మూడుసార్లు తిరిగి తిరిగి చెప్పబడింది. బహుశా ఇది గ్రంథాన్ని సంక్షేపముగా వర్ణించి చెప్పడానికి లేక బబులోను బంకమట్టి శిలాఫలకాలు ఒకటిగా ఉంచి శరాకారలిపిని చివరిముద్రగా గుర్తించడానికి గ్రంధకర్త యొక్క విధానమై ఉండచ్చు.

▣ **"షేము, హాము, యాపేతు"** చెప్పబడిన ఈ పేర్ల క్రమము వారి వయస్సును బట్టి చెప్పలేదు కానీ మెస్సయ వంశ క్రమము మొదట, మిగిలి రెండు తరువాత వచ్చేటట్లు, ఒక మతసిద్ధాంతపరమైన క్రమములో చెప్పబడ్డాయి.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 10:2-5**

**[2]యాపెతు కుమారులు గోమెరు మాగోగు మాదయి యావాను తుబాలు మెషెకు తీరసు అనువారు. [3]గోమెరు కుమారులు అష్కనజు రీఫతు తోగర్మా అనువారు. [4]యావాను కుమారులు ఏలీషా తర్షీషు కిత్తీము దాదోనీము అనువారు. [5]వీరినుండి సముద్ర తీరమందుండిన జనములు వ్యాపించెను. వారివారి జాతుల ప్రకారము, వారివారి భాషలప్రకారము, వారివారి వంశముల ప్రకారము, ఆ యా దేశములలో వారు వేరైపోయిరి.**

**10:2 "గోమెరు"** ఇది బహుశా 11:13-19 అధ్యాయములో ప్రస్తావించబడిన హోమెరు యొక్క *ఇలియాద్* సంబంధించిన సిమెరియనులను సూచిస్తున్నట్లు అనిపిస్తున్నది. వారు ఉత్తర చిన్న ఆసియాను ఆక్రమించుకొన్నారు. బహుశా వారు ఉత్తరము నుండి వచ్చి ఐగుప్తీ కొండజాతి గుంపులుగా ఉండవచ్చు. ఇదే ఉత్తర జర్మనీలో "సింబి" అని, వేల్స్ లో "సింరి" అని వారికొరకు పిలువబడేలాంటి పదము కాగల అవకాశముంది.

▣ **"మాగోగు"** దీనికి యెహెజ్కేలు 38-39 మరియు అంత్యకాల సంఘటనలతో ఉన్న సంబంధమును బట్టి ఈ పేరును గురించి అనేక తర్కణలు ఉన్నాయి. ఏదిఏమైనా, మాగోగు (బిడిబి 156), 2వ. వచనములో ప్రస్తావించబడిన **తుబాలు, మెషెకులతో**పాటు చిన్న ఆసియా మరియు నల్లసముద్ర తీరప్రాంతములతో కలపబడిన కొండజాతుల వారు అని చెప్పబడింది. వారు ఉత్తరము నుండి వలస వచ్చి, ఆధునిక రష్యాలోని కొండజాతి గుంపులుగా మారి ఉండే అవకాశము కూడా ఉంది. అయితే పురాతన కాలములో వారు వాగ్దానభూమికి సమీపములో ఉండినారు. చాలా మంది మాగోగు నల్ల సముద్ర ఆగ్నేయ దిశగా ఉన్న స్కితీయులతో కలపబడ్డారు. ఈ సమాచారము జోసెఫెస్ దగ్గర నుండి వచ్చింది.

▣ "**మాదయి**" చాలామంది వీరు దక్షిణ మరియు నైరుతి దిశలో నివసించే మాదీయులు (బిడిబి 552)ను సూచిస్తున్నారని నొక్కిచెప్పుతున్నారు. క్రొత్త బబులోను సామ్రాజ్యాన్ని (నెబుకద్నెజరు) పడగొట్టడానికి పెర్షియాతో ఇశ్రాయేలీయుల కలపబడడానికి వీరు కీలక పాత్ర వహించారు.

▣ "**యావాను**" ఇది (బిడిబి 402) యోనియన్ (దక్షిణ) గ్రీకులు (చూ. దానియేలు 8:21; 10:20; 11:2) సూచిస్తున్నది. ఈ గుంపు సంస్కృతములో "యవన" అని; పాత పర్షియాలో "యూనా" అని, రొసటాస్టోన్ మీద "యౌనాన్" అని చెప్పబడింది. ఆ తరువాత వీరు గ్రీసు రాజ్యముగా మాత్రమే కాక, ఏజియన్ ప్రాంతములోని సముద్ర ప్రజలలోని (అది., ఫోనేషీయులు మరియు పిలిష్తీయులు) ఒక భాగముగా ఉండే అవకాశము ఉంది.

▣ "**తుబాలు**" అనేక మంది దీనిని (బిడిబి 1063) చిన్న ఆసియ మధ్యలోని తిబీదియనులను సూచిస్తున్నదని చెప్పుతున్నారు. తుబాలు మరియు మెషెకు ఇద్దరూ కూడా యెహెజ్కేలు 38:39లో చిన్న ఆసియా నివసిస్తున్నట్లు కనిపిస్తున్నది.

▣ "**మెషెకు**" చాలామంది వీరిని నల్ల సముద్రమునకు దక్షిణ మరియు నైరుతి దిశలో నివసిస్తున్న కొండజాతివారు (బిడిబి 604) వలె చెప్పుతున్నారు (చూ. యెహెజ్కేలు 27:13; 32:26; 38:2; 39:1). ఈ సమాచారము హేరోదొతస్ నుండి ఇవ్వబడింది.

▣ "**తీరసు**" ఈ తెగకు (బిడిబి 1066) అనేక వీలుకాగల ఆనవాలు ఉన్నాయి. ఇలా చెప్పడము వ్యాఖ్యాతలకు సర్వసాధారణము. వీటిలోని అనేక పేర్లు, ప్రాంతాలు తెలియబడలేదు. ఉన్న అవకాశాలు వీరు బహుశా (1) ఈట్రుస్కాన్లు; (2) పెలాస్జియన్లు; (3) జోసెఫస్ చెప్పుతున్నట్లు త్రాషియన్లు; లేక (4) రాషి చెప్పుతున్నట్లు పెర్షియా కాగలరు.

**10:3** "**అష్కనజు**" ఈ పేరును (బిడిబి 79) ఆ తరువాత వచ్చిన ఐరోపా యూదులు (అది., జర్మనీ) స్వీకృతంచేసికొన్నారు. ఇవి ప్రస్తుతమున్న సిద్ధాంతాలు: (1) జర్మనీలో ఉన్న స్కితీయులు; (2) యురామియా సరస్సుకు దగ్గరగా ఉన్న ప్రజలు; లేక (3) చిన్న ఆసియాలో ఉన్న బితీనియా కొండజాతి తెగ.

▣ "**రీఫతు**" వీరు రేబాసు నదికి దగ్గరగా లేక బోస్ఫోరస్ దగ్గర ఉన్న కొండజాతి తెగగా ఆరోపించబడిన కొండజాతి (బిడిబి 937)

▣ "**తోగర్మా**" వీరు (బిడిబి 1062) (1) చిన్న ఆసియలోని కపదోషియా ప్రాంతములోని ఒక కొండజాతి తెగ; (2) పురాతన పట్టణమైన కార్చెమిష్ సమీప ప్రాంతము; లేక (3) పెర్గియలోని ఒక కొండజాతి తెగ. ఈ మూడు తెగలు కూడా ఆధునిక టర్కీలో ఉండగల వీలుంది.

**10:4** "**ఏలీషా**" చాలామంది వీరు (బిడిబి 47) కుప్ర యొక్క స్థానిక ప్రజలను సూచిస్తున్నది చెప్పుచున్నారు. వారు యెహెజ్కేలు 27:7 లో ప్రస్తావించబడ్డారు.

▣ "**తర్షీషు**" ఆల్బ్రైట్ దీనిని సర్దీనియ ప్రాంతముగా సూచించినా, ఆధునిక పరిశోధకులు చాలామంది దీనిని దక్షిణ స్పెయిన్ (అది., టార్టెసోస్) గా గుర్తించారు. వీరు 2 దిన. 9:21; కీర్త. 48:7; 72:10; యోనా 1:3; 4:2లలో ప్రస్తావించబడ్డారు.

▣ "**కిత్తీము**" చాలామందికి ఉన్న ఒక్క భావాన్ని బట్టి ఇది సిప్రెస్ (బిడిబి 1076 II) తూర్పు కోస్తాలో స్థిరపడిన వారిని సూచిస్తున్నది.

▣ **"దాదోనీము"** చాలా మంది హీబ్రూ అక్షరాలు, డి () మరియు ఆర్ () ఒకలాగే ఉండడాన్ని బట్టి తారుమారు అయి వీరు రోదె దీవిలో స్థిరపడిన ఆదిమవాసులను సూచిస్తున్నదని (చూ. ఎన్ ఐ వి తర్జుమా) పొరబడ్డారు అంటారు. అయినా కొంతమంది వీరిని ఉత్తర గ్రీసు అని మరికొందరు వీరిని దక్షణ ఇటలీ అని అంటున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే వీరెవరో మనకు తెలియదు (బిడిబి 187).

**10:5 "సముద్ర తీరమందుండిన జనములు"** సుదూర వాసులను సూచించడానికి సాదృశ్యముగా ఈ పదము ప్రయోగింపబడుతుంది కానీ ఇక్కడ ఇది యాపేతు పిల్లలు వలస వెళ్ళిన మద్యధరా మరియు నల్ల సముద్రలాల కోస్తాప్రాంతాలలో స్థిరపడిన వారిని సూచిస్తున్నట్లు కనిపిస్తున్నది.

▣ **"వారివారి జాతుల ప్రకారము, వారివారి భాషలప్రకారము, వారివారి వంశముల ప్రకారము, ఆ యా దేశములలో వారు"** ఇది ఈ అధ్యాయము విభజింపబడిన నాలుగు రకాల విభజన: (1) భౌగోళికంగా; (2) భాషాపరంగా; (3) వంశాల పరంగా (4) రాజకీయంగా.

### ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 10:6-14

**6హాము కుమారులు కూషు మిస్రాయిము పూతు కనాను అనువారు. 7కూషు కుమారులు సెబా హవీలా సబ్తా రాయమా సబ్తకా అనువారు. రాయమా కుమారులు షేబ దదాను అనువారు. 8కూషు నిమ్రోదును కనెను. అతడు భూమిమీద పరాక్రమశాలియై యుండుటకు ఆరంభించెను. 9అతడు యెహోవాయెదుట పరాక్రమముగల వేటగాడు. కాబట్టియెహోవా యెదుట పరాక్రమముగల వేటగాడైన నిమ్రోదువలె అను లోకోక్తికలదు. 10షీనారు దేశములోని బాబెలు ఎరెకు అక్కదు కల్నే అను పట్టణములు అతని రాజ్యమునకు మొదలు. 11ఆ దేశములోనుండి అష్షూరుకు బయలుదేరి వెళ్లి నీనెవెను రహోబోతీరును కాలహును 12నీనెవెకును కాలహుకును మధ్యనున్న రెసెనును కట్టించెను; ఇదే ఆ మహా పట్ట ణము. 13మిస్రాయిము లూదీయులను అనామీయులను లెహాబీయులను నప్తుహీయులను 14పత్రుసీయులను కస్లూహీయులను కఫ్తోరీయులను కనెను. ఫిలిష్తీయులు కస్లూ హీయులలోనుండి వచ్చిన వారు.**

**10:6 "కూషు మిస్రాయిము పూతు కనాను"** ఈ హాము కుమారులు ఇంకా క్రింది వచనాలలో వివరించబడ్డారు: 7:12 వచనాలలో కూషు (బిడిబి 468); 13-14 వచనాలలో మిస్రాయిము (బిడిబి 595); 15-19 వచనాలలో కనాను (బిడిబి 488). పూతు (బిడిబి 806)ను గురించి వివరించకపోయిన, ఇది తూర్పు ఆఫ్రికా (సొమాలియా), దక్షణ అరేబియా, లిబియాను గాని లేక సిరేనును గాని సూచిస్తున్నట్లు అనిసిస్తున్నది. ఇన్ని ప్రాంతాలను సూచించడాన్నిబట్టి వీరి ప్రాంతము మనకు సరిగా తెలియుటలేదు.

**10:7 "సెబా"** మనకు ఇప్పుడు ఇవ్వబడిన సమాచారమును బట్టి ఇది నైలు పైభాగ ప్రాంతముగా ఉంది (బిడిబి 685). యెషయా 43:3లో ఇది ప్రస్తావించబడింది.

▣ **"హవీలా"** ఇది చెప్పాలంటే ఒక "ఇసుకప్రాంతము" (బిడిబి 296), బహుశా ఐగుప్తులో ఎక్కడో ఉండచ్చు.

▣ **"సబ్తా"** ఇది (బిడిబి 688) తూర్పు ఆఫ్రికాలోని ఆధునిక ఇతియోపియా ప్రాంతము గానీ లేక అరేబియాలోని ఒక పట్టణము కాని కాగల అవకాశముంది.

▣ **"రాయమా"** వీరు అరేబియా నైరుతి యొక్క సబటీన్స్ కావచ్చు (బిడిబి 947).

▣ **"సబ్తకా"** ఇది కూడా ఇతియోపియా (బిడిబి 688)ని సూచిస్తున్నది.

▣ **"సెబా"** ఇది (బిడిబి 985) ఆగ్నేయ అరేబియాలోని ప్రఖ్యాతి ప్రాంతమైన షేబా క్వీన్ అయి ఉండచ్చు (చూ. 1 రాజులు 10:1-10; యోబు 1:15; 6:19; కీర్త. 72:10,15; యెషయా 60:6; యిర్మీయా 6:20).

▣ **"దదాను"** ఇది అరేబియా (బిడిబి 186) ప్రాంతములో ఎక్కడో ఉన్నట్లు ఉంది. కూషు కుమారులు తూర్పు ఆఫ్రికా మరియు ఆరేబియన్ ద్వీపకల్పములో స్థిరపడినట్లు స్పష్టముగా తెలుస్తున్నది. యెషయా 21:13; యిర్మయా 25:23; 49:8; యెహెజ్కేలు 25:13; 27:20 లలో వీరు ప్రస్తావించబడ్డారు.

**10:8 "నిమ్రోదు తండ్రి"** నిమ్రోదు ప్రత్యేకించి చెప్పబడడానికి ఆయన ఒక మొదటి నాగరికత స్థాపకుడు కావడము. హాము సంతానము బబులో వ్యాపించిందని అర్థము కావచ్చు. ఆయన కాసీటస్ యొక్క పేరులాగ భాష ఉండుటను బట్టి కూషు కుమారులతో ఆయన జతచేయబడ్డాడు. కూషు నుండి రెండు తెగలు వచ్చాయి, ఒకటి 7వ. వచనములోని ఎర్రసముద్రము యొక్క తూర్పు ప్రాంతము, మరియు ఇది 8వ. వచనము ఎర్ర సముద్రము యొక్క పశ్చిమ భాగము.

▣ **"నిమ్రోదు"** రాషి మరియు లియోపోల్డ్ ప్రకారము ఈ పదానికి అర్థము "విద్రోహము". దీనిని మనసులో ఉంచుకొని రాబోవు రెండు ప్రధాన వచనాలు "శక్తివంతుడు" మరియు "శక్తివంతమైన వేటగాడు" అనే పదాలు "క్రూరుడు" లేక "విజేత" లేక "మానవహంతకుడు" అని వ్యతిరేకార్థాలతో భాషాంతరము చేయబడింది. అయినా ఇది దీని సహజార్థమేమో కాదో మనకు సరిగా తెలియదు అయితే ఈ సందర్భానికి ఇది సరిపోతున్నది. ఈ వ్యక్తి మెసొపొటేమియాలోని కొన్ని ముఖ్యనగరాలను నిర్మించబోతున్నాడు, అలాగే మొదటి ప్రాపంచిక బలాన్ని కూడా ప్రారంభించబోతున్నట్లు ఉంది. చాలా మంది ఇది తుకిలి-నినుత్రా I ను సూచిస్తున్నదని చెప్పుతున్నారు, అసిరియా, బబులోనును ఆధీనపరచుకొనిన క్రీ.పూ. పదమూడవ శతాబ్దము వరకు ఆయన నివసించలేదు. ఆయన నీనస్ అని పిలువబడ్డాడు, కానీ నిమ్రోదుకు సరిపోవడానికి ఆయన జీవించిన కాలము చాలా ఆలస్యము. మిగిలిన కొంతమంది ఇది అక్కాద్ పట్టణాన్ని పరిపాలించిన సర్గాన్ I ను సూచిస్తున్నది వక్కాణించుచున్నారు.

**10:9 "యెహోవాయెదుట పరాక్రమముగల వేటగాడు"** కొంతమంది దేవుడు తన హోదాను తగ్గించుకొని ఒక వేటగానిని గమనించాడు అని అంటారు, అయితే ఈ వచనము ఒక మొదటి విజేతను, మానవ ప్రపంచ విధానాలను (చూ. మీకా 5:6) అభివృద్ధి చేసిన ఒకనిని సూచిస్తున్నట్లుగా చూస్తే, అప్పుడు మాత్రమే దేవుడు అతనిని ఎందుకు గుర్తించాడో అర్థమవుతుంది.

**10:10 "బాబెలు"** ఈ పదానికి (*బాబ్-ఇలీ*) అర్థము "దేవుళ్ళకు ప్రవేశద్వారము" అని బబులోనువారు చెప్పుతున్నారు. కానీ, ఆదికాండము 11లో యూదులు దీని (*బాబిల్*) అర్థాన్ని "ఆయన కలవరపడ్డాడు" (బిడిబి 93) వలె చెప్పుతారు.

▣ ఈ వచనములోని ప్రధాన పట్టణాలు అన్ని ఇప్పుడు లేక ఒకప్పుడు షినార్ లో ప్రధాన పట్టణాలుగా ఉండినవి.

▣ **"కల్నే"** కొంతమంది ఇది (బిడిబి 484) నిప్పూర్ నగరాన్ని సూచిస్తున్నదని అంటారు, అయితే మరికొంతమంది దీని అర్థాన్ని "అందరూ" అని వేరొక విధంగా చెప్పుతున్నారు.

▣ **"షీనారు దేశము"** ఇది భాషాపరంగా చూస్తే "సెమేరు" అనే "సుమేరియా" (బిడిబి 1042)లకు సంబంధించినట్లుంది. ఇది మెసొపొటేమియాలోని పశ్చిమ ప్రాంతాన్ని సూచిస్తున్నది.

**10:11 "అష్షూరుకు బయలుదేరి వెళ్లి"** కొంతమంది ఈ సందర్భానికి (చూ. మీకా 5:6) సరిపోవునట్లు ఇది నిమ్రోదును సూచిస్తున్నది అని అంటారు. అయితే మరికొందరు, సెప్ట్యూజింట్, వల్గేట్, సిరియాక్, మార్టిన్ లూథర్, జాన్ కాల్విన్ లతో కలిపి ఇది అష్షూరును సూచిస్తున్నది అని అంటున్నారు.

▣ **"నీనెవె"** ఇది (బిడిబి 644) అష్షూరియ సామ్రాజ్యములో టైగ్రీస్ నది ఒడ్డున ఉన్న ప్రధాన పట్టణము ఇది (చూ. 2 రాజులు 19:36; యెషయా 37:37; యోనా 1:2; 3:2-7; 4:11; నెహెమ్యా 1:1; 2:8; 3:7; జఫన్యా 2:13).

▣ **"రహోబోతీరు"** దీని అసలు అర్థము "వెడల్పు వీధి నగరము" లేక "నగరములోని వెడల్పు స్థలాలు", బహుశా నీనెవె (బిడిబి 944 II) పట్టణ వివరణ కావచ్చు.

▣ **"కాలహు"** ఇది ప్రధాన అష్షూరియ పట్టణము (బిడిబి 480 II). దీని ఆధునిక పేరు నిమ్రుద్, స్పష్టముగా ఇది నిమ్రోదు పేరుతో సంబంధము కలిగి ఉంది.

**10:13 "మిస్రాయిము"** చాలా మంది ఇది ఐగుప్తు పైన మరియు క్రింది భాగాలను (బిడిబి 595) సూచిస్తున్నదని అంటారు.

▣ **"లూదీయు"** ఇది చిన్న ఆసియాలోని లూదియులను సూచించవచ్చు (బిడిబి 530).

▣ **"అనామీయు"** వీరు బహుశా ఐగుప్తు పశ్చిమ భాగాన్ని ఆక్రమించుకొన్న ఆదిమవాసుల కావచ్చు (బిడిబి 777).

▣ **"లెహాబీయులు"** వీరు బహుశా ఉత్తర పశ్చిమ కోస్తాలోని ఎడారి జాతులను సూచించవచ్చు (బిడిబి 529).

▣ **"నప్తుహీయులు"** వీరు బహుశా మెంఫిస్ పట్టణ సమీపములోని అరణ్యజాతిని సూచించవచ్చు (బిడిబి 661). 13వ. వచనములో ప్రస్తావించబడిన వారందరూ బహుశా ఐగుప్తు, దాన్ని పరిసర ప్రాంతములో ఉన్న వారికి సంబంధించి ఉండచ్చు.

▣ **"పత్రుసీయులు"** దీని అర్థము పశ్చిమదేశము, బహుశా ఐగుప్పు పైభాగాన్ని సూచిస్తుండవచ్చు (బిడిబి 837).

▣ **"కస్లూహీయులు (వీరి నుండి ఫిలిష్తీయులు వచ్చారు)"** దీని పైన ఎక్కువ తర్కణ ఏర్పడింది ఎందుకంటే ఆమోసు 9:7లో ఇది క్రేతు నుండి వచ్చిన ఫిలిష్తీయులను తెలియజేసింది. ఇది భౌగోళింగా సూచించిన ప్రాంతాలలో ఇది ఒకటిగా చెప్పచ్చు. నిర్విరామంగా సాగే ఏజియన్ సముద్రప్రాంత ప్రజల ఆక్రమణలు, వలసలు మధ్యధరా ప్రపంచము యొక్క కోస్తాప్రాంతాలను ఎక్కువగా ప్రభావితము చేశాయి, ఇందులో ఐగుప్తు, పాలస్తీనాలు కూడా కలిసి ఉన్నాయి. కస్లుహీయులు కొరకు బిడిబి 493 చూడుము.

▣ **"కఫ్తోరీయులు"** ఇది బహుశా కాఫ్టోర్ అని పిలువబడే క్రేతు దీవిలో నివసించే వారిని సూచించవచ్చు (బిడిబి 499).

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 10:15-20**

**[15]కనాను తన ప్రథమ కుమారుడగు సీదోనును హేతును యెబూసీయులను అమోరీయులను గిర్గాషీయులను [16]హివ్వీయులను అర్కీయులను సినీయులను [17]అర్వాదీయు లను సెమారీయులను హమాతీయులను కనెను. [18]తరువాత కనానీయుల వంశములు వ్యాపించెను. [19]కనానీయుల సరిహద్దు సీదోనునుండి గెరారుకు వెళ్లు మార్గములో గాజా వరకును, సొదొమ గొమొఱ్ఱా అద్మా సెబోయిము లకు వెళ్లు మార్గములో లాషావరకును ఉన్నది. [20]వీరు తమతమ వంశముల ప్రకారము తమతమ భాషల ప్రకారము తమతమ దేశములనుబట్టియు జాతులను బట్టియు హాము కుమారులు.**

**10:15 "సీదోను"** ఇది ప్రముఖ ఫోనేషియా నౌకాశ్రయము, దీని ముఖ్యపట్టణము ఉత్తర పాలస్తీన (బిడిబి 850).

▣ **"హేతు"** ఇది (బిడిబి 366) ఒక సెమిటిక్ పేరు కానట్లు కనిపిస్తున్నది. బహుశా ఇది హిత్తీయుల ప్రారంభము కావచ్చు. బైబిలులో వారు రెండు ప్రాంతాలలో ఉండినారు: (1) హెబ్రోను పట్టణ చుట్టుప్రక్కల (2) మధ్య టర్కీలోని ఉత్తర పాలస్తీన. ఈ పూర్తి ప్రాంతాన్ని వారు క్రీ.పూ. 1800-1200లో ఆధీనము చేసికొన్నారు. ఈ గిరిజన వాసులు హివితీయులు అని కూడా పిలువబడ్డారు, ఇది హేతుకు సంబంధించినట్లుంది.

**10:16 "యెబూసీయులు"** వీరు షలేము లేక జెబస్ పట్టణాలను, ఆ తరువాత యెరూషలేమును ఆక్రమించుకొనిన వారు (బిడిబి 101).

▣ **"అమోరీయులు"** అమోరియ అనే ఈ పదము (బిడిబి 57) కనానీయ అనే పదము లాగా ఒక సమూహిక పదము (చూ. ఆ.కా. 15:16). కనానీయులుకు అర్థమున్నట్లు "క్రింది నివాసి లాగా దీనికి "పై నివాసి" (దీని అసలు అర్థము "సింధూర దేశము) అనే సహజార్థము ఉన్నదని మనము అనుకొంటాము (దీని అసలు అర్థము "ప్రాశ్చాత్యుడు"). బైబిలులో కనానును ఆక్రమించిన వారి జాబితా అనేక చోట్ల ఇవ్వబడింది: (1) ఆ.కా. 13:7, 34:30; న్యాయ. 1:4,5 లలో రెండు జాతుల గుంపుల ద్వారా (2) ద్వితీ. 7:1; యెహోషువా 3:10; 24:11లలో ఏడు దేశాల ద్వారా; (3) ఆ.కా. 15:19-20లో పది దేశాల ద్వారా; (4) పెంటాటచ్ ఎక్కువ సార్లు ఉపయోగింపబడినట్లు ఆరవ దేశము హోదాలో సహజముగా వాడబడినది.

▣ **"గిర్గాషీయులు"** ఇది కనాను జాతుల వివిధ జాబితాలలో తరచుగా చెప్పబడిన కనానీయుల జాతి (బిడిబి 173, చూ. ఆ.కా. 10:16; 15:21; ద్వితీ. 7:11; యెహోషువా 3:10; 24:11; నోవహు 9:8; 1 దిన. 1:14), అయితే వారి ప్రాంతము ఎక్కడా గుర్తించబడలేదు.

**10:17 "హివ్వీయులు"** వీరు మధ్య పాలస్తీనాను (బిడిబి 295) ఆక్రమించుకొనిన జాతి లాగా అనిపిస్తున్నారు. కొంతమంది వీరు హారీయులు అని అంటున్నారు. పాలస్తీనాలోని ఈ జాతి విభాగాలకు సంఖ్యాకాండము 13:29 ఒక మంచి భౌగోళిక సంక్షిప్తము.

▣ **"అర్కీయులు"** వీరు కోస్తా పట్టణము మరియు ఉత్తర సీదోను దీవిలోని నివాసులుగా ఉన్నారు (బిడిబి 792).

▣ **"సినీయులు"** వీరు ఆర్కే పట్టణానికి సమీపములో ఉన్న నివాసులుగా కనిపిస్తున్నారు (బిడిబి 696).

**10:18 "అర్వాదీయులు"** వీరు ఉత్తర పాలస్తీనా కోస్తా ఆవల నివాసమున్న వారిని సూచిస్తున్నది (బిడిబి 71). ముందుగా చెప్పబడిన రెండు జాతుల వలె వీరు ఉత్తర ట్రిపోలిస్లో వాసులు.

▣ **"సెమారీయులు"** వీరు కనాను సంతానము. ఇలాంటి పేరు కలిగిన పట్టణము అమర్నా శిలాఫలకాలపైన ప్రస్తావించబడింది. ఇంకా ఇది ఫోనిషియా సరిహద్దులలో ఉండిన టిగ్లాగ్ ఫిలేసర్ I (క్రీ.పూ. 1116-1078)ద్వారా కూడా ప్రస్తావించబడింది (ఎబి, వా.6, పే. 1074).

▣ **"హమాతీయులు"** వీరు ఓరంటస్ నది ఒడ్డున ఉన్న పట్టణములోని నివాసులుగా సూచింపబడుచున్నారు (బిడిబి 333).

**10:19 "సొదొమ గొమొఱ్ఱా అద్మా సెబోయిము"** ఇవి మైదాన ప్రాంతాలలోని పట్టణాలు, దేవుడు వీటిని ఆ తరువాత కాలములో నాశనము చేశాడు. అవి మృతసముద్రము యొక్క దక్షణ ప్రాంత చివరిలో ఉండేవి.

▣ **"లాషా"** ఇది మృతసముద్రానికి తూర్పున ఉండేది అని జరోము అంటున్నాడు (బిడిబి 546).

**10:20** 5వ. వచనములో లాగా ఇవి విభజనల సంక్షిప్తము.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 10:21-31**

**[21]మరియు ఏబెరుయొక్క కుమారులందరికి పితరుడును, పెద్దవాడయిన యాపెతు సహోదరుడునగు షేముకు కూడ సంతానము పుట్టెను. [22]షేము కుమారులు ఏలాము అష్షూరు అర్పక్షదు లూదు అరామను వారు. [23]అరాము కుమారులు ఊజుహూలు గెతెరు మాషనువారు. [24]అర్పక్షదు షేలహును కనెను. షేలహు ఏబెరును కనెను. [25]ఏబెరుకు ఇద్దరు కుమారులు పుట్టిరి. వారిలో ఒకనిపేరు పెలెగు, ఏలయనగా అతని దినములలో భూమి దేశములుగా విభాగింపబడెను. అతని సహోదరుని పేరు యొక్తాను. [26]యొక్తాను అల్మోదాదును షెలపును హసర్మావెతును యెరహును [27]హదోరమును ఊజాలును దిక్లాను [28]ఓబాలును అబీమాయెలును షేబను [29]ఓఫీరును హవీలాను యోబాబును కనెను. వీరందరు యొక్తాను కుమారులు. [30]మేషానుండి సపారాకు వెళ్లు మార్గములోని తూర్పు కొండలు వారి నివాసస్థలము. [31]వీరు తమతమ వంశముల ప్రకారము తమతమ భాషలప్రకారము తమతమ దేశ ములనుబట్టియు తమతమ జాతులనుబట్టియు షేము కుమారులు.**

**10:21 "షేము"** ఇది "పేరు" అనే అర్థానిచ్చే హీబ్రూ పదము (బిడిబి 1028 II). ఆయన ఇక్కడ మరియు 11:10-26లో ప్రస్తావించబడడాన్ని బట్టి ఆయన ప్రాముఖ్యత కనిపిస్తుంది. 10-11 వచనాలలోని తిరుగుబాటు ప్రజలు వారికి "పేరు" తెచ్చుకొవాలని ఆశపడ్డారు. ఆయన పేరు 4:26తో సంబంధము కలిగి ఉంది (అది., యెహోవా పేరు మహిమపరచబడాలి). ఆయన ఆశీర్వదించబడడానికి ఎన్నుకోబడిన సంతానానికి ప్రతినిధి (చూ. 12:2).

▣ **"ఏబెరు"** ఈ పేరు యొక్క శబ్ధలక్షణము "హీబ్రూ" (బిడిబి 720 II) అనే పదానికి సమానముగా ఉంది. ఇది కేవలము యూదులను మాత్రమే కాకుండా విస్తృత సమూహాలను సూచిస్తున్నది. ఏబేరు మరియు ఐగుప్తులోఅనేక పత్రాలలోస్థూణిక(ల)లో కనుగొనబడిన "హాబిర్వ్" (చూ. 14:13) అని పిలువబడిన పదానికి సంబంధముందని అనేక ఊహాగానాలు ఉన్నాయి. ఏబేరు అనే పేరుకు వీలుకాగలిగిన శబ్ధలక్షణము "దాని ద్వారా వెళ్ళిపోవడము", ఇది దేశసంచారకుల సమూహాలను తెలుపుతున్నట్లుంది.

▣ **"పెద్దవాడయిన యాపెతు సహోదరుడుగు"** రాషి ఎవరు పెద్ద సహోదరుడు అని తెలపడానికి హీబ్రూ కొంత గజిబిజీగా ఉందని అంటున్నాడు.

**10:22 "ఏలాము"** టిగ్రీస్ నదికి తూర్పున ఉన్న ప్రధాన రాజ్యము ఇది. దీని ముఖ్యపట్టణము సుషాను (సుసా). ఇది బహుశా ఈ అధ్యాయములో ప్రస్తావించిన తూర్పు గుంపులు కావచ్చు (బిడిబి 743).

▣ **"అష్షూరు"** ఇది (బిడిబి 78) (1) ఒక వ్యక్తిని; (2) ఒక పట్టణాన్ని; లేక (3) ఒక దేశాన్ని (అష్షూరు) సూచింపగలదు.

▣ **"అర్పక్షదు"** ఇది (బిడిబి 75) నీనెవె ఉత్తర జాతిసమూహము కావచ్చు (అష్షూరుకు మరొక ముఖ్యపట్టణము). దీనిని ఎన్ ఐ వి ఆర్ఫాక్షాద్ గా తర్జుమా చేసింది.

▣ **"లూదు"** ఇది బహుశా చిన్న ఆసియాలోని లూదియ దేశాన్ని సూచించవచ్చు (బిడిబి 530). వారు నీనెవె, యూదుల పట్టణము నుండి వచ్చాము అని వారు ఆరోపించుకొంటున్నారు అని హెరోదితస్ అంటున్నాడు.

▣ **"అరాము"** వీరు ఆధునిక సిరియా ప్రాంతాన్ని సూచిస్తున్నారు (బిడిబి 74).

**10:25 "పెలెగు"** ఇది అబ్రహాము రాబోవు ప్రత్యేక వంశావళి, 11:18-27లో వంశావళి మొత్తము పూర్తిగా వివరించబడింది. దీని అర్థము బహుశా "విభజింపబడిన" కావచ్చు (బిడిబి 811 II).

▣ **"ఏలననగా అతని దినములలో భూమి దేశములుగా విభాగింపబడెను"** "వ్యవసాయ పాయలు" అనే అసలు అర్థము కలిగిన హీబ్రూ పదము ఇది, దక్షణ మెసొపొటేమియాకు సరిపోతుంది, అయితే అందరికీ తెలిసిన శబ్దలక్షణము "విభాగాలు" (బిడిబి 811; కెబి 928, *నిపాల్* పర్ఫెక్టు). పెలెగు మరియు విభాగానికి (*నిప్లేగ*) మధ్య ఒక పదవిన్యాసము ఉంది. ఇది బహుశా 11వ. అధ్యాయములో ప్రస్తావించబడిన భాషలు విభాగించుటను సూచించవచ్చు. కాబట్టి, 11వ. అధ్యాయముతో పోల్చిచూస్తే, 10వ. అధ్యాయములోని విడిభాగాలు ఒక వంశాలు క్రమములో లేవు.

**10:26-29** ఇది ఒక అరబ్బీయ జాతుల చిత్రీకరణ.

**10:28-29 "షేబ. . . హవీలా"** ఇది 22వ.వచనములోని అష్షూరుతో పాటు, హమితె మరియు సమితే జాబితాలో కలపబడినట్లుంది. ఇలా జరగడానికి కారణము బహుశా (1) భౌగోళిక వలస; (2) యుద్ధములో గెలుపు; లేక (3) వివాహము వలన రెండు కుటుంబాల కలయిక. ఈ జాబితా ఏ విధముగాను స్పష్టముగ లేదు.

**ఎన్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 10:32**

**32వారివారి జనములలో వారివారి సంతతుల ప్రకారము, నోవహు కుమారుల వంశములు ఇవే. జలప్రవాహము గతించిన తరువాత వీరిలోనుండి జనములు భూమిమీద వ్యాపించెను.**

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

ఇది అధ్యయనము చేయుటకు ఒక మార్గదర్శిక వ్యాఖ్యానము అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతి ఒక్కరు మనము కలిగి ఉన్న కాంతిలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు బైబిలు పరిశుద్ధాత్మ ప్రధానమైన వారు. నీవు దీనిని వాఖ్యానకర్త కొరకు వదులుకో కూడదు.

పుస్తక భాగములోని ముఖ్య సమస్యలను నీవు ఆలోచించడానికి వీలుగా ఈ చర్చించుకొనే ప్రశ్నలు ఇవ్వబడ్డాయి. ఇవి మెదడుకు మేతే తప్పú ఇవే సరైనవని కాదు.

1. ఆదికాండము 10వ. అధ్యాయము యొక్క ఉద్దేశము ఏమిటి?
2. నిమ్రోను ప్రత్యేకముగా చెప్పబడడానికి కారణము ఏమిటి?
3. ఈ దేశాల జాబితాలో ఇశ్రాయేలీయులు, మోయాబులు, ఏదోములు ఎందుకు చేర్చబడలేదు?

# ఆదికాండము 11:1-32

## ఆధునిక తర్జుమాలలోని పేరాగ్రాఫ్ల విభజనలు

| ఎస్ ఎ ఎస్ బి | ఎస్ కె జె వి | ఎస్ ఆర్ ఎస్ వి | టి ఇ వి | ఎస్ జె బి |
|---|---|---|---|---|
| సార్వత్రిక భాష, బాబెలు, తారుమారు | బాబెలు గోపురము | బాబెలు గోపురము | బాబెలు గోపురము | బాబెలు గోపురము |
| 11:1-9 | 11:1-9 | 11:1-9 | 11:1-9 | 11:1-4 |
| | | | | 11:5-9 |
| షేము సంతానము | షేము సంతానము | అబ్రహాము వంశాలు | షేము వంశావళి | జలప్రళయము తరువాత పితరులు |
| 11:10-11 | 11:10-11 | 11:10-11 | 11:10-11 | 11:10ఎ |
| | | | | 11:10బి-11 |
| 11:12-13 | 11:12-13 | 11:12-13 | 11:12-13 | 11:12-13 |
| 11:14-15 | 11:14-15 | 11:14-15 | 11:14-15 | 11:14-15 |
| 11:16-17 | 11:16-17 | 11:16-17 | 11:16-17 | 11:16-17 |
| 11:18-19 | 11:18-19 | 11:18-19 | 11:18-19 | 11:18-19 |
| 11:20-21 | 11:20-21 | 11:20-21 | 11:20-21 | 11:20-21 |
| 11:22-23 | 11:22-23 | 11:22-23 | 11:22-23 | 11:22-23 |
| 11:24-25 | 11:24-25 | 11:24-25 | 11:24-25 | 11:24-25 |
| 11:26 | 11:26 | 11:26 | 11:26 | 11:26 |
| | తెరహు వంశావళి | | తెరహు వంశావళి | తెరహు వంశావళి |
| | 11:27-30 | 11:27-30 | 11:27-30 | 11:27ఎ |
| 11:27-30 | | | | 11:27బి-30 |
| 11:31-32 | 11:31-32 | 11:31-32 | 11:31-32 | 11:31 |
| | | | | 11:32 |

## చదివే చక్రం మూడు (vii పేజీ చూడుము)

### *పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించుట*

ఇది ఒక మార్గదర్శిక అధ్యయన వ్యాఖ్యానము, అంటే నీ బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతిఒక్కరు మనకు ఇవ్వబడిన కాంతలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ప్రధానులు. విశ్లేషకుని కొరకు దీనిని నీవు త్యాగము చేయకూడదు.

ఒక్కసారిగా అధ్యాయాన్ని పూర్తిగా చదువు. అంశాలను గుర్తించు. నీ అంశము యొక్క భాగాలను ఐదు అధునిక తర్జుమాలతో పోల్చి చూడు. *పేరాగ్రాఫ్లు దైవావేశితాలు కావు. అయితే అసలు గ్రంథకర్త యొక్క భావాన్ని అనుసరించడానికి ఇవి ఎంతో కీలకము. ఇవే వ్యాఖ్యానానికి ప్రాణము. ప్రతి పేరాగ్రాఫుకు కేవలము ఒకే ఒక ప్రధానాంశము ఉంటుంది.

1. మొదటి పేరాగ్రాఫ్

2. రెండవ పేరాగ్రాఫ్

3. మూడవ పేరాగ్రాఫ్

4. మొదలుగున్నవి.

## సందర్భానుచిత అంతర్దృష్టి

ఎ. 10-11 అధ్యాయాలలో కాలక్రమాలు తారుమారుగా ఉన్నాయి

బి. ప్రజలను చెదరగొట్టుటకు భాషల తారుమారు ఒక తీర్పు కార్యముగా అనిపించినా, ఒక్క ప్రాపంచ ప్రభుత్వ దిశగా వెళ్ళుతున్న రాజకీయాలకు ఇది అడ్డుగోడ వేసి, ఈ స్థాయివరకు తీసికొనిరాగలిగిన జాతీయాభవృద్ధి అని గుర్తించుకోండి. కాబట్టి ఇంకోవిధంగా ఇది దేవుని మరొక ఆశీర్వాదము.

క్రైస్తవులకైతే, సిద్ధాంతపరంగా పెంతుకోస్తు, బాబెలు గోపురానికి పూర్తి వ్యతిరేకము!

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 11:1-9**

**[1]భూమియందంతట ఒక్క భాషయు ఒక్క పలుకును ఉండెను. [2]వారు తూర్పున ప్రయాణమై పోవుచుండగా షీనారు దేశమందొక
మైదానము వారికి కనబడెను. అక్కడ వారు నివసించి [3]మనము ఇటికలు చేసి బాగుగా కాల్చుదము రండని ఒకనితో ఒకడు
మాటలాడుకొనిరి. రాళ్లకు ప్రతిగా ఇటికలును, అడుసునకు ప్రతిగా మట్టికీలును వారికుండెను. [4]మరియు వారుమనము భూమియందంతట
చెదిరిపోకుండ ఒక పట్టణమును ఆకాశమునంటు శిఖరము గల ఒక గోపురమును కట్టుకొని, పేరు సంపాదించుకొందము రండని
మాటలాడుకొనగా [5]యెహోవా నరుల కుమారులు కట్టిన పట్టణమును గోపురమును చూడ దిగి వచ్చెను. [6]అప్పుడు యెహోవా ఇదిగో జనము
ఒక్కటే; వారికందరికి భాష ఒక్కటే; వారు ఈ పని ఆరంభించి యున్నారు. ఇకమీదట వారు చేయ దలచు ఏపని యైనను చేయకుండ వారికి
ఆటంకమేమియు నుండదు [7]గనుక మనము దిగిపోయి వారిలో ఒకని మాట ఒకనికి తెలియకుండ అక్కడ వారి భాషను తారుమారు
చేయుదము రండని అనుకొనెను. [8]ఆలాగు యెహోవా అక్కడ నుండి భూమియందంతట వారిని చెదరగొట్టెను గనుక వారు ఆ పట్టణమును
కట్టుట మానిరి. [9]దానికి బాబెలు అను పేరు పెట్టిరి; ఎందు కనగా అక్కడ యెహోవా భూజనులందరి భాషను తారుమారుచేసెను. అక్కడ నుండి
యెహోవా భూమియందంతట వారిని చెదరగొట్టెను.**

**11:1 "భూమియందంతట ఒక్క భాషయు ఒక్క పలుకును ఉండెను"** 10 వ. అధ్యాయములోచెప్పబడిన చెదరగొట్టుట అనే అంశాన్ని గురించి 11వ. అధ్యాయము వివరిస్తున్నది అనుట స్పష్టమే.

ఏదోను నుండి వస్తున్నట్లు కనిపిస్తున్న ఈ ఒక్క భాష హీబ్రూ కాదు. ఆధునికులకు తెలియబడిన పురాతన లిఖిత భాష శరాకారము కలిగిన సమేరియుల భాష, క్రీ.పూ. 3,000 కాలమునాటిది (ఎబిడి, వా. 1, పే. 1213), క్రీ. పూ. 10,000-8,000 మధ్యకాలము నాటి సంస్కృతి.

**11:2 "వారు తూర్పున ప్రయాణమై పోవుచుండగా"** దీనిని బట్టి వారు ఓడ ఉండిన అరారాతు పర్వత ప్రాంతాల నుండి కదిలివెళ్ళినట్లు కనిపిస్తున్నది. "ప్రయాణము"నకు అసలు అర్థము "జండా పీకు" (బిడిబి 652, కెబి 704), క్వాల్ ఇన్సెనేటివ్ నిర్మాణము). మెసొపొటేమియా అరారాతు పర్వతాలకు ఆగ్నేయ దిక్కుగా ఉంది (ఆధునిక టర్కీ నుండి ఇరాన్ వరకు ఉంది).

▣ **''షీనారు దేశమందొక మైదానము''** ఇది మెసొపొటేమియా దిగువ భాగము లేక బబులోనును సూచిస్తున్నది, ఇది చల్దీయ అని కూడా పిలువబడింది (బిడిబి 11042).

**11:3** ఈ వచనానికి ఒక *క్వాల్* ఇంపరేటివ్ మరియు రెండు కొహరేటివ్ నిర్మాణాలకు సంబంధించి ఉంది. ఇధి మెసొపొటేమియాకు నిర్మాణ సాంకేతికాలు చారిత్రికపరంగా ఖచ్చితము అని వివరిస్తున్నాయి. కింగ్ జేమ్స్ లో "బంకమన్ను" అని ఉంది, కానీ ఇధి ఈ ప్రాంతములో ఉన్న మండగల నల్లటి, బంక పదార్థాన్ని సూచిస్తున్నట్లు కనిపిస్తున్నది. మనము దీనిని తారు, డాంబరు లేక కీలు అని పిలుస్తాము (బిడిబి 330, చూ. 6:14).

**11:4** ఈ వచనాలనికి ఒక *క్వాల్* ఇంపరేటివ్ మరియు కొహరేటివ్స్ వలె వాడబడిన రెండు సంబంధిత ఇంపర్ఫెక్ట్స్ ఉన్నాయి. ఈ వృత్తాంతములో నాలుగు మూలకాలు ఇమిడి ఉన్నట్లు అనిపిస్తున్నది: (1) ఒక పట్టణము, ఒక గోపురము నిర్మాణము; (2) వీటి పరిమాణము ఆ దినాలలోని ఇతర నిర్మాణాలకు పోటిగా ఉండచ్చు; (3) వారు పేరు సంపాదించుకోవాలని కోరుకొన్నారు; (4) ఇతర ప్రాంతాలకు వారు చెదిరిపోవాలనుకో లేదు (అది., భూమి అందంతటా). దీని సరైన సహజార్థము తెలియబడలేదు. చాలా మంది ఇది బబులోను జిగరేట్లకు సంబంధించినదని అంటారు, అయితే దీని హీబ్రూ పదము *మిగ్దాల్,* "కోటకంచె గోపురము" (బిడిబి 153, చూ. న్యాయా. 8:9-17). ఇది దేవునికి వేరుగా ఆయనను భంగపరచుటకు మానవులు తమంతటతాము చేసికొన్న సొంత ప్రయత్నమనేది స్పష్టము. ఫీలో ఇంకా చేపేదేమిటంటే, వారు విడిపోకుండునట్లు ప్రతి ఇటుక మీద వారి పేర్లను వ్రాసుకొన్నారు. దేవునికి వేరుగా ఏర్పాటుచేసి, నిర్వహించిన ఈ సంఘటన మానవ అహంకారానికి మొదటి ఉదాహరణ (చూ. దానియేలు మరియు ప్రకటన 18 మరియు 19).

▣ **''ఆకాశమునంటు శిఖరము గల ఒక గోపురమును కట్టుకొని''** మెసొపొటేమియా ప్రజలు నక్షత్రమండలాన్ని పూజించేవారు (అది.,ఆకాశ జ్యోతులు దేవుళ్ళు). ఈ గోపురాల ఎత్తైన స్థలాలు రాత్రులలో ఆకాశాన్ని చూడడానికి ఉద్దేశింపబడ్డాయి. ఆ స్థలాలను దేవుళ్ళను పూజంచి, వారిని కలిసేందుకు ఉంచుకొన్నారు.

**11:5** ఇది మానవత్వారోపణగా ఉంది (చూ. 18:21; నిర్గ. 3:8).

**11:7 ''మనము దిగిపోయి''** ఈ వచనము కూడా ఒక *క్వాల్* ఇంపరేటివ్ కలిగి, రెండు కొహరేటివ్స్ సంబంధాలు కలిగిఉంది. 1:26; 3:22 లాగానే ఇది ఒక బహువచన నిర్మాణము. ఈ వాక్యభాగము ఇంగ్లీషులో ఒక మానవత్వారోపణ వలె కనిపించినా, దేవుని వైపునుండి ఇది ఒక బలహీనత వలె కాకుండా, పాపియైన మానవుడు తన సొంత పతన విధానాలలోనే వారి జీవితాలను కొనసాగించకుండా ఆపడానికి ఇది ఒక కృపకు సంబంధించిన దేవుని కార్యము (చూ. రోమా 1-3).

దైవసంబంధమైన "మనము వెళ్ళి" అనేది మానవ తిరుగుబాటైన "మనము వెళ్ళి" అనే పదానికి వ్యతిరేకము (చూ. 3,4,7 వచనాలు).

**11:9 ''బాబెలు''** మెసొపొటేమియాలో సుమేరియన్ సంస్కృతి నుండి పురావస్తుశాస్త్రము బయటపెట్టిన సాహిత్య పత్రాలు ఈ కాలములో ప్రజలందరూ ఒకే భాషను మాట్లాడేవారు అనే విషయము ఆశ్చర్యము కలుగజేస్తున్నది (అది., సామ్యూల్ నోవహు క్రామర్ తన వ్యాసభాగమైన "ది బాబెల్ ఆఫ్ టంగ్స్: ఎ సుమేరియన్ వెర్షన్" *జర్నల్ ఆఫ్ ది అమేరికన్ ఓరియంటల్ సొసైటీ,* 88:108-111) అందరికీ తెలిసిన దీని సహజార్థము "తారుమారు" (అది, *బాలాల్,* బిడిబి 93), దేవుడు చేసిన వారి ఒక్క భాష తారుమారును ఇది తెలుపుతుంది. బాబెలు అంటే అసలు అర్థము "దేవుని సంహద్వారము" (అకాడియన్ *బాబ్-ఇలాని*), జిగరాట్స్లోని కొన్ని పేర్లలాగే ఇది ఉంది. అవి చాలా పద్ద కట్టడాలుగా ఉండి, వాటిపైన నక్షత్రాలను పూజించడానికి దేవాలయాలు ఉండేవి. బబులోను పతనమైన లోకము యొక్క శక్తి, నిమ్రోదు, ఆ తరువాత నెబద్కనేజరు, చివరికి ప్రకటన గ్రంథములో సముద్ర మృగాలుకు ఒక గుర్తుగా మారింది.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 11:10-11**

**[10]షేము వంశావళి ఇది. షేము నూరేండ్లుగలవాడై జలప్రవాహము గతించిన రెండేండ్లకు అర్పక్షదును కనెను. [11]షేము అర్పక్షదును కనినతరువాత ఐదువందలయేండ్లు బ్రదికి కుమారులను కుమార్తెలను కనెను.**

ఆ.కా. 5:3-32 మరియు 10:21-31 నుండి సేతు నుండి షేము సంతానము మెస్సయ వంశావళి కొనసాగింది. ఈ సంతాన క్రమమే 11:10-25 లోని తెరహు/అబ్రహాములోనికి వెళ్ళుతుంది (చూ. లూకా 3:23-38).

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 11:12-13**

**[12]అర్పక్షదు ముప్పది యైదేండ్లు బ్రదికి షేలహును కనెను. [13]అర్పక్షదు షేలహును కనినతరువాత నాలుగు వందలమూడేండ్లు బ్రదికి కుమారులను కుమార్తెలను కనెను.**

13వ. వచనములో మాసోరిటిక్ పాఠ్యములో *కెయినాన్* తీసివేయబడి ఉంది అయితే లూకా 3:36లో సప్త్యూజింట్ ఆయనను కలుపుకొని ఉంది.

▣ **"షేలహు"** బిడిబి 1019 II చూడుము.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 11:14-15**

**[14]షేలహు ముప్పది యేండ్లు బ్రదికి ఏబెరును కనెను. [15]షేలహు ఏబెరును కనినతరువాత నాలుగు వందల మూడేండ్లు బ్రదికి కుమారులను కుమార్తెలను కనెను.**

▣ **"ఏబెరు"** బిడిబి 720 చూడుము.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 11:16-17**

**[16]ఏబెరు ముప్పది నాలుగేండ్లు బ్రదికి పెలెగును కనెను. [17]ఏబెరు పెలెగును కనినతరువాత నాలుగువందల ముప్పది యేండ్లు బ్రదికి కుమారులను కుమార్తెలను కనెను.**

▣ **"పెలెగు"** బిడిబి 811 II చూడుము.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 11:18-19**

[18]పెలెగు ముప్పది యేండ్లు బ్రదికి రయూను కనెను. [19]పెలెగు రయూను కనినతరువాత రెండువందల తొమ్మిది యేండ్లు బ్రదికి కుమారులను కుమార్తెలను కనెను.

▣ "రయూ" బిడిబి 946 చూడుము.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 11:20-21**

[20]రయూ ముప్పది రెండేండ్లు బ్రదికి సెరూగును కనెను. [21]రయూ సెరూగును కనినతరువాత రెండు వందల ఏడేండ్లు బ్రదికి కుమారులను కుమార్తెలను కనెను.

▣ "సెరూగు" బిడిబి 974 చూడుము.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 11:22-23**

[22]సెరూగు ముప్పది యేండ్లు బ్రదికి నాహోరును కనెను. [23]సెరూగు నాహోరును కనినతరువాత రెండువందల యేండ్లు బ్రదికి కుమారులను కుమార్తెలను కనెను.

▣ "నాహోరు" బిడిబి 637 చూడుము.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

ఇది అధ్యయనము చేయుటకు ఒక మార్గదర్శిక వ్యాఖ్యానముϥ అంటే నీవు చేసే బైబిలు వ్యాఖ్యానానికి నీవే బాధ్యుడవు. మనలో ప్రతి ఒక్కరు మనము కలిగి ఉన్న కాంతిలోనే నడవాలి. వ్యాఖ్యానములో నీవుϥ బైబిలుϥ పరిశుద్ధాత్మ ప్రధానమైన వారు. నీవు దీనిని వాఖ్యానకర్త కొరకు వదులుకో కూడదు.

పుస్తక భాగములోని ముఖ్య సమస్యలను నీవు ఆలోచించడానికి వీలుగా ఈ చర్చించుకొనే ప్రశ్నలు ఇవ్వబడ్డాయి. ఇవి మెదడుకు మేతే తప్పϥ ఇవే సరైనవని కాదు.

1. బాబెలు గోపురము ఏమై ఉండినది?
2. ఆ.కా. 11లో దేవునికి విరోధముగా మానవుడు ఏమిచేయాలని ప్రయత్నించాడు?

## ఆదికాండము 11:24-13:18 వచనాలకు పరిచయము

ఎ. ఆదికాండము యొక్క ఈ భాగము అబ్రహాము ద్వారా మెస్సయ వంశావళి క్రమాన్ని పూర్తిగా వివరిస్తుంది.

బి. ఆదికాండములో లోని యాభై అధ్యాయాలు దేవుని యొక్క నిబంధన ప్రజలతో ఉన్న విమోచనను గురించి ఆసక్తి కలిగి ఉన్నాయి, సృష్టిని గురించి కాదు. ఒకనిని పిలిచింది ఆ ఒక్కడు అందరిని పిలవడానికి అనేదాని మీద గ్రంథము కేంద్రీకరింపబడింది.

సి. అబ్రాము తన విశ్వాసముతో పాటు తన బలహీనతలును గురించి కూడా తెలుపబడ్డాడు. ఎన్నిక మరియు కనికరము కలిగిన దేవుడు తన సొంత విమోచన ఉద్దేశము కొరకు ఆయనను బయటికి పిలుచుకొన్నాడు.

డి. దేవుడు అబ్రహామును ఎన్నుకొన్నది అబ్రహాము లోకాన్ని ఎన్నుకోవడానికి (చూ. 12:3సి; నిర్గ. 19:4-6; 2 పేతురు 2:5,9; ప్రకటన 1:6). దేవుని స్వరూపములో సృష్టించబడిన ప్రజలందరూ విమోచించబడాలని దేవుడు కోరుకొన్నాడు (చూ. ఆ.కా. 3:15; యెహెజ్కేలు 18:23,32; 1 తిమోతి 2:4; 2 పేతురు 3:9).

ఇ. తల్మాడు పిలవడానికి ప్రత్యేకించి ఏడు ఆశీర్వాదాలు ఉన్నాయని తెలుపుతున్నది:
1. గొప్ప జనానికి అబ్రాము పితరుడుగా ఉండడానికి
2. తన జీవితకాలములో ఆయన దీవింపబడుటకు
3. ఆయన పేరు ప్రసిద్ధిపొందుటకు
4. ఆయన ఇతరులకు ఆశీర్వాదకరంగా ఉండుటకు
5. ఆయనను ఎవరైతే గౌరవిస్తారో వాళ్ళు దీవింపబడడానికి
6. ఎవరైతే ఆయనను తృణీకరిస్తారో వారు శపింపబడడానికి
7. ఆయన ప్రభావితము విశ్వజనీనముగా ఉండడానికి

## పదము మరియు వచనాల అధ్యయనము

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 11:24-25**

**24నాహోరు ఇరువది తొమ్మిది యేండ్లు బ్రదికి తెరహును కనెను. 25నాహోరు తెరహును కనినతరు వాత నూటపందొమ్మిది యేండ్లు బ్రదికి కుమారులను కుమార్తెలను కనెను.**

**11:24 "తెరహు"** "తెరహు" అనే పదానికి బహుశా "ఆగి ఉండడము" "ఆలస్యము చేయడము" లేయ "వలసవెళ్ళడము" (బిడిబి 1076) కావచ్చు. యెహోషువా 24:2 నుండి మనము ఆయన, ఆయన కుటుంబము బహుదేవాతారాధకులుగా ఉండడము తెలిసిందే. ఆయన కుటుంబ పేర్లను బట్టి ప్రధానముగా వారు చందమామ దేవత జిన్ ను పూజించినట్లు తెలియజేస్తుంది. ఈమె ఊరు, తేమా, హారానులలో పూజింపబడేది. అయితే ఆ.కా. 31:53ను బట్టి ఆయనకు యెహోవా తెలిసి ఉండినట్లు తెలుస్తుంది.

**ఎస్ ఎ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 11:26**

26తెరహు డెబ్బది యేండ్లు బ్రదికి అబ్రామును నాహోరును హారానును కనెను.

**11:26** "అబ్రామును నాహోరును హారానును" ఈ క్రమము బహుశా ప్రాముఖ్యతను బట్టేగాని, వయస్సును బట్టి ఇవ్వబడలేదు. అబ్రాము అనే పేరుకు (1) "హెచ్చింపబడిన తండ్రి"; (2) "తండ్రిని హెచ్చించిన వాడు"; లేక (3) "హెచ్చింపబడిన వాడు నా తండ్రి" (బిడిబి 4) అనే

అర్థాలు కలవు. నాహోరు అనే పేరుకు "రోజు" లేక ఒక అష్షూరు స్థలము పేరు (బిడిబి 637) అని అర్థము, అయితే హారాను అనే పేరుకు అర్థము "పర్వతారోహణుడు" (బిడిబి 248).

**ఎస్ ఏ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 11:27-30**

**27తెరహు వంశావళి ఇది; తెరహు అబ్రామును నాహోరును హారానును కనెను. హారాను లోతును కనెను. 28హారాను తాను పుట్టిన దేశమందలి కల్దీయుల ఊరను పట్టణ ములో తన తండ్రియైన తెరహు కంటె ముందుగా మృతి బొందెను. 29అబ్రామును నాహోరును వివాహము చేసి కొనిరి. అబ్రాము భార్య పేరు శారయి; నాహోరు భార్య పేరు మిల్కా, ఆమె మిల్కాకును ఇస్కాకును తండ్రియైన హారాను కుమార్తె. 30శారయి గొడ్రాలై యుండెను. ఆమెకు సంతానములేదు.**

**11:27 "లోతు"** బిడిబి 532 II చూడుము.

**11:28 "హారాను. . . తన తండ్రియైన తెరహు కంటె ముందుగా మృతి బొందెను"** హారాను తన తండ్రికంటె ముందే మరణించెను అనేది ఒక హీబ్రూ జాతీయపదము.

▣ **"కల్దీయుల ఊరను పట్టణములో"** కల్దీయులు సంస్కృతి (అది., సమేరియన్ సంస్కృతి బలాన్ని బట్టి కట్టబడింది) అబ్రాము కాలము తరువాత అభవృద్ధిచెంది, వర్ధిల్లింది (బిడిబి 505).

**11:29 "శారయి"** బిడిబి 979 చూడుము.

▣ **"మిల్కాకు"** బిడిబి 574

▣ **"ఇస్కాకు"** ఈ వ్యక్తిని, అతని ఉనికిని ఇక్కడ ప్రస్తావించడానికి కారణము తెలియదు. ఇది శారయికి సంబంధించినది, అయితే వారికి వేరొక తండ్రి ఉండినాడు అని రబ్బీలు (ఇంకా జోసెఫస్, జెరోమ్, అగస్టస్ లు కూడా) అంటారు.

**11:30 "శారయి గొడ్రాలై యుండెను"** శారయి, రాహేలు, రెబెకాల సంతానసాఫల్య అసమర్థతలు (బిడిబి 785), మానవ చరిత్ర, వంశాలను ఆధీనములో ఉంచుకొనుటకు మరియు తన శక్తిని ప్రదర్శించుకొనుటకు దేవుడు ఉపయోగించిన పద్ధతులలో ఒకటి. మెస్సయ వంశానుక్రమానికి మానవ లైంగిక సంతానము కీలకమైన అంశము కాదు.

ఇశ్రాయేలీల యొక్క చరిత్రకు కూడా ఇదే సిద్ధాంత శైలి ఉంది, మెస్సయ వంశానుక్రమములో మొదటి సంతానము అనేది ముఖ్యము కాదు అనే వాస్తవము కూడా కనిసిస్తుంది. కుటుంబ వర్గానికి మొదటి సంతానము పెద్దగా ఉండడము సాంప్రదాయము, అయితే ఇది యోహోవా ప్రజలలో ఉండదు. అది దేవుని ఎన్నికకు వదిలివేయబడింది!

**ఎస్ ఏ ఎస్ బి (సవరించబడిన) వాక్యము: 11:31-32**

**31తెరహు తన కుమారుడగు అబ్రామును, తన కుమారుని కుమారుడు, అనగా హారాను కుమారుడగు లోతును, తన కుమారుడగు అబ్రాము భార్యయయిన శారయి అను తన కోడలిని తీసికొని కనానుకు వెళ్ళుటకు కల్దీయుల ఊరను పట్టణములో నుండి వారితోకూడ బయలుదేరి హారాను మట్టుకు వచ్చి అక్కడ నివసించిరి. 32తెరహు బ్రదికిన దినములు రెండువందల యైదేండ్లు. తెరహు హారానులో మృతి బొందెను.**

**11:31 "వెళ్ళుటకు"**కుటుంబాన్ని తెరహు తీసికొని వెళ్ళాలా లేక అబ్రహామా అనే విషయములో అక్కడ తర్కణ జరిగింది. దేవుని యొక్క అసలు పిలుపు తెరహు కాగా, ఆయన తిరిగి విగ్రహారాధకుడుగా మారాడు అనే కొన్ని ప్రతివాదనలు ఉన్నాయి. నాకైతే ఈ వ్యాక్యభాగమంతా అబ్రహాము మీదే గురి ఉంచింది, తెరహు మీద కాదు. ఆయన చక్కగా వెళ్ళి, అగమ్యగోచరంగా మాట్లాడే ఒక క్రొత్త దేవుని అనుసరించుటకు నిర్ణయించుకొన్నాడు.

**11:32 "తెరహు బ్రదికిన దినములు రెండువందల యైదేండ్లు"** 11:26లో ఉన్న వయస్సును 12:4లో ఉన్న దానితో కలిపితే 145 సంవత్సరములు అవుతుంది, దీనిని 205లో నుండి తీసివేస్తే, అబ్రహాము హారానును విడిచిన తరువాత తెరహు 60 సంవత్సరములు బ్రతికాడని తెలుస్తుంది. అయితే అ.కా. 7:4 లో స్తెపెను ప్రసంగములో చెప్పిన దానికి భిన్నముగా ఉంది. స్తెఫెను ప్రసంగించిన చారిత్రిక వృత్తాంతాలు చాలా విధాల మన ఆధునిక పా.ని. చరిత్ర అవగాహనకు భిన్నమై ఉంది. బహుశా ఆయన ఆ తరువాత వచ్చిన రబ్బీల విశ్లేషణలను అనుసరించి ఉండచ్చు. కొంతమంది పండితులు అబ్రహాము జాబితాలు మొదట చెప్పబడినప్పటికి, ఆ తరువాత చాలా కాలానికి జన్మించాడు కనుక, స్తెఫెను వృత్తాంతము సరైనదే అని అంటున్నారు. సమారిటన్ పెంటాటచ్ లో "144" అని ఇక్కడ ఉండడము ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.

## ఒక చరిత్రగా పాతనిబంధన

క్రైస్తవత్వము మరియు యూదాతత్వము చారిత్రాత్మక నమ్మకాలు. వారి నమ్మకాలు చారిత్రాత్మక సంఘటనలను (వారి విశ్లేషణలతో కలిపి) ఆధారము చేసికొని ఉన్నాయి. అయితే "చరిత్ర" లేక "చారిత్రాత్మక అధ్యయనము" అంటే ఏమిటో నిర్వచించడానికి ప్రయత్నించడములో సమస్య వస్తుంది. ఆధునిక మతసిద్ధాంత విశ్లేషణలో ఉండే ప్రధాన సమస్య ఏమిటంటే, జరిగిపోయిన పురాతన తూర్పు సమీప బైబిలుపరమైన సాహిత్యము దిశగా ఆధునిక సాహిత్యము లేక చారిత్రాత్మక ఊహాగానాలను కేంద్రీకరించడమే. ఐహిక మరియు సాంస్కృతిక తేడాలను సరిగా మతించకపోవడము మాత్రమే కాదు, సాహిత్య తేడాలు కూడా ఉన్నాయి. ఆధునిక ప్రాశ్చాత్య ప్రజలుగా మనము పురాతన తూర్పు ప్రాంత రచనల పారిభాషలను, రకాలను ఉన్నది ఉన్నట్లుగా అర్థము చేసికొనలేము కాబట్టి, వాటిని మనము ప్రాశ్చాత్య సాహిత్య కోణ వెలుగులో వ్యాఖ్యానిస్తాము.

పందొమ్మిదవ శతాబ్ద బైబిల అధ్యయన సమీకరణలు పాత నిబంధన గ్రంధాలను ఒక చారిత్రాత్మక, ఐక్యపరచిన పత్రాలుగా కుదించి, హీనపరచాయి. ఈ చారిత్రాత్మక సంశయవాదము పాతనిబంధన యొక్క భాష్యాత్మకాలను మరియు చారిత్రాత్మక పరిశోధనలను ప్రభావితము చేశాయి. ప్రస్తుత "ధర్మశాస్త్ర భాష్యాత్మకాలు" (బ్రెవార్డ్ చిల్డ్స్) ప్రస్తుతమున్న పాతనిబంధన వాక్యభాగాల నిర్మాణముపై దృష్టించుటకు సహాయపడింది. ఇది, నా ఉద్దేశ ప్రకారము, పందొమ్మిదవ శతాబ్ద జర్మన్ చేసిన ప్రధాన విమర్శ యొక్క అగాధానికి ఆనకట్ట వేయడానికి ఒక సహాయముగా ఉంది. మనకు ఇవ్వబడిన దైవావేశితము ఆరోపించబడిన ధర్మశాస్త్రయుక్తమైన వాక్యభాగాలతో తెలియబడని చారిత్రాత్మక పద్ధతి క్రమములలోనే మనము వ్యవహరించాలి.

అనేక మంది పండితులు పాతనిబంధన యొక్క ఊహింపబడిన చరిత్రాత్మకతలలోనికి తిరుగుముఖం పట్టారు. ఇలా చెప్పడము ఆతరువాత యూదా లేఖకులు చేసిన కూర్పు, ఆధునీకరణను కాదని చెప్పడము కాదు, అయితే ఇది ఒక ప్రమాణిక చరిత్ర మరియు సత్య సంఘటనల పత్రీకరణగా పాతనిబంధన యొక్క ప్రాముఖ్య మలుపు (వారి సిద్ధాంత విశ్లేషణలతో పాటు).

ఆర్. కె. హారిసన్ యొక్క *ది ఎక్స్పోజిటర్స్ బైబిల్ కామెంటరీ,* వా. 1, "హిస్టారికల్ అండ్ లిటరరీ క్రిటిసిజమ్ ఆఫ్ ది ఓల్డ్ టెస్టమెంట్" లోని ఒక వ్యాసములోని వ్యాఖ్య మనకు సహాయపడగలదు.

> "హిత్తీయులతో పాటు, తూర్పు ప్రాంత చరిత్రను ఉన్నది ఉన్నట్లు, ఉద్దేశానుపరంగా, బాధ్యతాయుతంగా చేయడానికి పురాతన హెబ్రీయులు మంచి నమోదకులు అని కంపేరిటివ్ హిస్టోగ్రాఫిక్ అధ్యయనాలు తెలియజేశాయి. ఆదికాండము మరియు ద్వితీయోపదేశకాండము లాంటి ఫార్మ్-క్రిటికల్ అధ్యయన గ్రంధాలు - మారి, నూజు, బోగాస్కీలతో సహా ఒక రకమైన శిలాఫలకాల ఆధారితాలలో ఉన్న ధర్మశాస్త్రిత మూలకాలలో కొంతమంది తూర్పుప్రాంత సంస్కృతులకు సంబంధించిన సాహిత్యేతర ప్రతిమలు ఉన్నాయి. దానిని బట్టి, స్వాభావికంగా చారిత్ర రచనా తాత్పర్యముగా ఉన్న ఆ ఆది హీబ్రూ సాంప్రదాయాలను ఒక క్రొత్త నమ్మకము, గౌరవాలతో దృష్టించగలము" (232 పే).

ప్రత్యేకించి నేను ఆర్. కె. హారిసన్ రచనలను అభినందిస్తాను ఎందుకంటే, ఆయన పాతనిబంధనను సమకాలీన వృత్తాంతాలు, సంస్కృతి, సాహిత్యాల రకాల వెలుగుల ప్రాధాన్యతలతో వ్యాఖ్యానించాడు.

ఆదిమ యూదాతత్వ సాహిత్యాల, ఖళాకండాలపై (ఆదికాండము – ద్వితీయోపదేశ కాండము మరియు యెహోషువా) నేను ఇచ్చిన తరగతులలో, వీటితో ఇతర పురాతన తూర్పు సమీప సాహిత్యాలతో విశ్వసనీయమైన సంబంధాలను నిర్మించాడని ప్రయత్నించాను.

ఎ. పురాతన తూర్పుప్రాంత సాహిత్యాలకు సమానమైన ఆదికాండ సాహిత్యాలు

1. అకాడియన్ లో వ్రాయబడిన, ఆదికాండము 1-11 యొక్క తెలియబడిన ఆది సాహిత్యముతో సమానమైన సాంస్కృతిక నిర్మాణము క్రీ.పూ. 2500 లోని ఉత్తర సిరియా నుండి దొరికిన ఎబ్లా శరాకారలిపి శిలాఫలకాలగా ఉన్నది.
2. సృష్టి

ఎ. క్రీ.పూ. 1900-1700 నినెవే లోని అష్షుర్బానిపాల్ లైబ్రరీలో మరియు ఇతర స్థలాలలో దొరికిన *ఎనుమా ఎలీష్,* సృష్టి వ్యవహారిక వృత్తాంతానికి సంబంధించి మెసొపొటేమియా వృత్తాంతాలతో దగ్గర సంబంధము కలిగి ఉంది. అకాడియన్ లో వ్రాయబడి, మర్దుక్ చే చెప్పబడిన సృష్టి వివరణలో ఏడు శరాకారలిపి శిలాఫలకాలు ఉన్నాయి.

1) దేవుళ్ళైన *అప్సు* (స్వచ్ఛమైన నీరు – పురుషుడు) మరియు *టియామాట్* (ఉప్పు నీరు – స్త్రీ)లకు మొండి, అల్లరి పిల్లలు ఉండినారు. ఈ ఇద్దరు దేవుళ్ళు చిన్న దేవుళ్ళను అదుపులో ఉంచడానికి ప్రయత్నించేవారు.

2) ఈ దేవుళ్ళ పిల్లలలో ఒకడైన *మార్దక్ టియామాట్* ను ఒడించుటకు సహాయపడి, ఆమె శరీరము నుండి భూమిని నిర్మించాడు.

3) *మర్దక్* ఓడిపోయిన మరొక రాజైన *కింగు* నుండి మానవాళిని నిర్మించాడు. ఈ రాజు *అప్సు* మరణించిన తరువాత *టియామాట్* యొక్క పురుష సహవాసిగా ఉండినాడు. *కింగు*స రక్తము నుండి మానవాళి వచ్చింది.

4) బబులోను వాసుల దేవగణానికి *మర్దక్* ముఖ్యుడుగా చేయబడ్డాడు.

బి. "ఒక నగ్న పురుషుడు మరియు స్త్రీ ఒక పండ్లు కాసిన చెట్టు ప్రక్కన నిలుచొని, ఒక సర్పము దాని కాండమునకు చుట్టుకొని, దాని తల స్త్రీ భుజము మీద తనతో మాట్లాడినట్లు ఉండే ఒక శరాకారలిపి ఉన్న శిలాఫలకము మీద "సృష్టి ముద్ర" ఉంది.

3. సృష్టి మరియు జలప్రళయము – *ది అత్రహోసిస్ ఎపిక్* ఇది తక్కువ దేవుళ్ళ వలన జరిగింది అని చెప్పుతున్నది. ఎందుకంటే వారికున్న పని వత్తిడి, ఈ దిగువస్థాయి దేవుళ్ళ పని చేయడానికి సృష్టింపబడిన ఏడు మానవ జంటలు (బంకమట్టి నుండి, రక్తము నుండి, లాలాజలము నుండి) దీనికి కారణము అంటూది. మానవులు ఎందుకు నాశనము చేయబడ్డారు అంటే: (1) విస్తరించిన జనాభా (2) శబ్ధము, మానవులు సంఖ్య తెగులు ద్వారా, రెండు కరవులు ద్వారా చివరికి ఒక వరద ద్వారా తగ్గించాలని *ఎన్లిల్* చేయాలను కొన్నాడు. *అత్రాహిసిస్* పడవను నిర్మించి, అందులోనికి కాపాడుటకు జంతువులను ఎక్కించాడు. ఈ ప్రధాన సంఘటనలు ఇదే విధముగా ఆదికాండము 1-8లో కూడా నమోదుచేయబడ్డాయి. ఈ కునెయిఫార్మ్ తారీఖులు, క్రీ. పూ. 1900-1700లోని *ఇనుమ ఎలీష్* మరియు *గిల్గమేష్ ఎపిక్* లాంటి తారీఖులు కలిగి ఉన్నాయి. అన్నీ కూడా అక్కాడియన్ లోనే ఉన్నాయి.

4. నోవాహు వరదలు

ఎ. *ఎరిదు జనసిస్* అని పిలువబడే నిప్పూర్ నుండి వచ్చిన, క్రీ.పూ. 1600 కాలపు ఒక సమ్మేరియన్ పలక *జియుసుద్ర* మరియు రాబోవు వరదలను గురించి చెప్పింది.

(1) *ఎంక,* నీళ్ళ దేవుడు రాబోవు వరదలను గురించి *జియుసుద్ర* దేవుణ్ణి హెచ్చరించాడు.

(2) *జియుసుద్ర,* ఒక రాజు-యాజకుడు, ఈ బయలు పాటును విశ్వసించి, ఒక పెద్ద చదరంగ ఓడను నిర్మించి, అందులో అన్ని రకాల విత్తనాలను భద్రపరిచాడు.

(3) వరద ఏడు రోజుల పాటు ఉండినది

(4) *జియుసుద్ర* ఓడలోని ఒక కిటికీ తెరచి ఆరిన నేల కనిపిస్తుందేమోనని తెలిసికొనుటకు అనేక పక్షులను బయటికి పంపాడు.

(5) ఆయన ఓడను వదిలేసిన తరువాత ఒక ఎద్దును, ఒక గొర్రెను బలి ఇచ్చాడు.

బి. నాలుగు సమేరియన్ పలకల మిళితమై ఉన్న బబులోను వరద వృత్తాంతము, *గిల్గామేష్ ఎపిక్* అసలు కాలము క్రీ. పూ. 2500-2400, వ్రాయబడిన మిశ్రమ అక్కాడియన కునేయిఫార్మ్ ఆ తరువాత వచ్చింది (క్రీ. పూ. 1900-1700) ఇది వరదలో బ్రతికి బయటపడిన, *యొత్న పిష్టిమ్, యురక్* రాజైన *గిల్గమేష్* తో తాను ఎలా ఈ గొప్ప వరద నుండి తప్పించుకొని, నిత్యజీవము అనుగ్రహము పొందాడో తెలియజేశాడు.

1) నీళ్ళ దేవుడైన *ఏయ*, రోబోవు వరదలను గురించి *ఉత్నా పిష్టిమ్* ను గురించి హెచ్చరించి (బబులోను రూపమైన *జియోసుద్ర*) ఒక ఓడను నిర్మించుకోమని చెప్పాడు.

2) *ఉత్నా పిష్టిమ్* మరియు తన కుటుంబము, వారితో పాటు కొన్ని స్వస్థత మూలిక మొక్కలు వరదలలో నుండి బ్రతక కలిగాయి.

3) వరదలు ఏడు దినములు కొనసాగాయి.

4) ఓడ ఉత్తర పెర్షియాలోని, నిసిర్ పర్వతము మీద నిలిచింది.

5) ఇంకా ఆరిన నేల కనిపిస్తున్నదేమో అని తెలిసికొనడానికి ఆయన మూడు వేర్వేరు పక్షులను పంపాడు.

5. ఈ పురాతన వరదలను గురించి వివరించిన మెసొపొటేమియ సాహిత్యాలన్ని కూడా ఒకే ఆధారాలనుండి సమాచారాన్ని సేకరించాయి. పేర్లలో తరచూ తేడాలు ఉన్నాయి కానీ వృత్తాంతాలు అన్ని కూడా ఒకటే. దీనికి ఒక ఉదాహరణ *జివుసుద్రా, అట్రాహసిస్, ఉత్నా పిషితిమ్* ఈ పేర్లు అన్ని కూడా ఒకే రాజును సూచిస్తున్నాయి.

6. ఆదికాండము ఆది సంఘటనల చారిత్రిక సామాంతరాలు మానవాళి చెదిరిపోకముందు (ఆదకాండము 1-11) ఉన్న జ్ఞానము మరియు దేవునితో అనుభవనాన్ని గురించి వివరిస్తున్నాయి. నిజమైన చారిత్రిక ప్రధాన జ్ఞాపకాలు సహజముగా ప్రపంచమంతా సంభవించే మామూలు వరదల వృత్తాంతాలుగా విస్తరించబడి, పుక్కిటి పురాణాలైనాయి. ఇది సృష్టి (ఆ.కా. 1,2) వరదలు (ఆ.కా. 6-9) కు మాత్రమే కాక, మానవ మరియు దేవదూత గణాలకు (ఆదికాండము 6) కూడా చెప్పబడింది.

7. పేట్రియార్చిస్ దినము (మధ్య యుగము)

   ఎ. మారి శిలాపలకలు – చట్ట పరమైన కునేయిఫర్మ్ (అమ్మోనీయుల సంస్కృతి), క్రీ. పూ. 1700 నుండి అక్కాయిలోని వ్యక్తిగత పాఠ్యము.

   బి. నూజి శిలాఫలకలు – భద్రపరిచిన కొన్ని కుటుంబాల కునైఫార్మ్ (హోరిటె లేక హరియన్ సంస్కృతి) దాదాపు క్రీ. పూ. 1500-1300 అక్యాడియన్ లో వ్రాయబడింది. ఇది దాదాపు ఎస్ ఇ నెనివే నుండి 100 మైళ్ళ దూరములో ఉంది. హెచ్. వాల్టన్ వ్రాసిన *ఏన్షియన్ట్ ఇశ్రలైట్ లిటరేచర్ ఇన్ ఇట్స్ కల్చరల్ కాంటెక్టు*, 52-58 పేజీలు.

   సి. అలాలాక్ పలకలు - క్రీ. పూ. దాదాపు 2000 నాటి పశ్చిమ సిరియా లోని కునైఫార్మ్ పాఠ్యాలు.

   డి. ఆదికాండములో చెప్పబడిన కొన్ని దేవుళ్ళ పేర్లు మారి పలకలు: సెరగ్, ఇస్సాకు, యాకోబు, లెబనాను, యేసేపు లాంటివి స్థలాల పేర్లుగా ఉన్నాయి. అంటే ఇది బైబిలులోని పేర్లు ఈ స్థలాలకు సరిపోయాయి.

8. "హిత్తీయులతో పాటు పురాతన హీబ్రూ కూడా ఖచ్చితమైన, నిమగ్నత, బాధ్యత కలిగి తూర్పు సమీప చరిత్రను నమోదించే వారిగా పోల్చిచూసే చారిత్రిక శాస్త్ర అధ్యయనాలు తెలుపుతున్నాయి." ఆర్ కె హారిసన్, *బిబ్లికల్ క్రటిసిజమ్*, 5 పే.

9. బైబిలు చారిత్రాత్మకను నిర్మించడానికి పురావస్తు శాస్త్రము నిరూపింపబడిన మంచి సహాయము. అయినా కొంత జాగ్రత్త అవసరము. పురావస్తు శాస్త్రము పూర్తిగా నమ్మతగిని మార్గదర్శిని కాదు ఎందుకంటే

   ఎ. ఆది పరిశోధనలలోని సరిపోనంత సాంకేతిక ప్రక్రియలు

   బి. కనుగొనబడిన చిత్రాలుపైన విభిన్న, అంశాల వ్యాఖ్యానాలు

   సి. పురాతన తూర్పు సమీపములోని క్రమాల సంఘటనలలో ఏకాభిప్రాయము లేకపోవడము (ఇది చెట్టు వలయము, కుండలనుండి అభవృద్ధి చెందినప్పటికి).

బి. హెచ్. వాల్టన్ యొక్క *ఏన్షియంట్ ఇశ్రాలైట్ లిటరేచర్ ఇన్ ఇట్స్ కల్చరల్ కాంటెక్స్* (గ్రాండ్ రాపిడ్స్, ఎమ్ ఐ: జోండర్ వాన్, 1990) 23-24, 32-34 పేజీలు కనుగొనబడిన ఐగుప్తీయుల సృష్టికి సంబంధించిన వృత్తాంతాలు.

1. ఐగుప్తీయుల సాహిత్యములో సృష్టి ఒక నిర్మాణములేని, గజిబిజీగా ఉన్న, పూర్వోత్ప నీటినుండి ప్రారంభమైంది. నిరాకారమైన నీటి నుండి సృష్టి క్రమంగా నిర్మాణమైంది (కొండ).

2. మెంఫిస్ నుండి వచ్చిన ఐగుప్తీయుల సాహిత్యము ప్టా పలికిన మాటనుండి సృష్టింపబడింది.

ఐగుప్తులోని ప్రధాన పట్టణాలు ఒక్కొక్కటి వాటి వాటి దైవ నియమాలను బట్టి విభిన్న సంస్కృతులు కలిగి ఉండినాయి.

సి. యెహోషువా సాహిత్యాలు పురాతన తూర్పు సమీప సాహిత్యాలకు సమానముగా ఉన్నాయి.

1. కనాను పట్టణ గొప్ప గోడలన్నీ పడగొట్టబడి, తరువాత దాదాపు క్రీ.పూ. 1250తో తిరిగి త్వరతగతిని పునర్నించబడ్డాయి అని పురావస్తుశాస్త్రము తెలుపుతున్నది.

ఎ. హాజూరు

బి. లాచిష్

సి. బేతేలు

డి. దెబిరు (ముందు ఇది కెరియోతు సెఫెరుగా పిలువబడింది, 15:15)

పురావస్తుశాస్త్రము యెరికో పడగొట్టబడిన వృత్తాంతమును గురించి నిర్ధారించలేదు, అలాగని తృణీకరించనూ లేదు (చూ. యెహోషువా 6). ఎందుకంటే ఆ స్థలము చెప్పలేనంత శిధిలావస్థలో ఉంది:

ఎ. వాతావరణము/స్థలము

బి. ఆ తరువాత పాత సామగ్రిని ఉపయోగించి ఆ స్థలాలలో మళ్ళీ కట్టడము

సి. పొరల యొక్క కాలాలలో అస్పష్టత

ఏబెలు పర్వతము మీద కనుగొనబడిన బలిపీఠమునకు యెహోషువా 8:30-31 (ద్వితీయోపదేశకాండము 27:2-9) తో సంబంధము ఉన్నట్లు పురావస్తుశాస్త్రముచే కనుగొనబడినది. ఇది మిష్నాలో (తల్మాడు) ఉన్న వివరణతో దగ్గర పోలికలు కలిగి ఉంది.

2. యుగారిట్ లో కనుగొనబడిన రాస్ శామ్రా పాఠ్యాలు క్రీ.పూ. 1400లలో ఉండిన కనానీయులు జీవితము, మతము క్రింది విధముగా ఉండినట్లు చెప్పుతున్నాయి

ఎ. బహుదేవత ప్రకృతి ఆరాధన (సంతాన సాఫల్య పూజ)

బి. ఏల్ ఒక ముఖ్య దేవతగా ఉండినది

సి. "జీవ వృక్షము"నకు గుర్తుగా ఉండిన మలచిన స్థంభము లేక జీవన వృక్షము ఆరాధించబడిన ఏలు యొక్క సహవాసకుడు ఎషేరా (ఆతరువాత ఆమె బాల్ తో సహజీవనము చేసింది).

డి. వారి కుమారుడు తుఫాను దేవుడైన బాల్ (హెదాద్)

ఇ. బాల్ కనానీయుల దేవగళములో "ప్రధాన దేవుడు"గా మారాడు. అనత్ ఆయన సహవాసిగా ఉండినది

ఎఫ్. ఆచారకర్మలు ఐగుప్తు యొక్క ఐసస్, ఒరిసిస్ లకు సమానముగా ఉండినవి

జి. బాల్ పూజలు స్థానికి "ఉన్నత స్థలాలు"లలో లేక రాతి పలకల మీద జరపబడేవి (ఆచారిక వ్యభిచారము)

హెచ్. బాల్ ఒక పైకెత్తబడిన రాతి స్థంభము ద్వారా గుర్తింపబడేవాడు (లింగమునకు సంబంధించి)

3. పురాతన పట్టణాలకు ఇవ్వబడిన ఖచ్చితమైన పేర్ల జాబితాలు సమకాలిక గ్రంధకర్తలకు సరిపోయాయి గాని ఆ తరువాత వచ్చిన సంపాదకడు(లు)కు యుక్తము కాలేదు.

ఎ. యెరూషలేము జబెస్ గా పిలువబడింది, 15:8; 18:16,28 (జబుదీయులు ఇంకా యెరూషలేములో భాగమై ఉన్నట్లు 15:28 తెలియజేస్తున్నది)

బి. హెబ్రోను కదొర్లాయోమెరుగా పిలువబడింది, 14:15; 15:13,54; 20:7; 21:11

సి. కదొర్లా జీరిమ్ బాలాగా పిలువబడింది, 15:9,10

డి. సీదోను తైరుగా కాకుండా, ఫొనేషియాలోని ప్రధాన పట్టణముగా సూచింపబడింది, 11:8; 13:6; 19:28, ఆ తరువాత ఇది ఒక ప్రధాన పట్టణముగా మారింది.

## పాతనిబంధన చారిత్రిక వృత్తాంతాలు

I. ప్రారంభ వ్యాఖ్యలు

ఎ. పాత నిబంధన మరియు ఇతర వరుస సంఘటనల విధానాల మధ్య సంబంధాలు

1. మిగతా పురాతన తూర్పు ప్రాంతసమీపములోని సాహిత్యము పురాణాలు

ఎ. బహుదేవాతారాధకులు (సహజముగా ప్రకృతి శక్తులను ప్రతిబింబించే మానవ దేవుళ్ళు, అయితే మానవ సహజ ఘర్షణలను ఉపయోగించుకొన్న వివిధగాధల మూలాంశాలు)

బి. ప్రకృతి చక్రాలను ఆధారము చేసికొన్నవి (దేవుళ్ళు చనిపోవుడము, పుట్టడము)

1. గ్రీకు-రోమా చారిత్రిక సంఘటనలను నమోదు చేయడాని కంటె వినోదము, ప్రోత్సాహము కొరకు ఉద్దేశించాయి (హోమెరు చాలా విధాలుగా మెసెపోటామియ వివిధ గాధల మూలాంశాలను ప్రతిబింబించింది.)

బి. రకాలు, నిర్వచనాలలోని తేడాలను బహుశా ఉపయోగించిన జర్మనీ పదాలను బట్టి తెలుస్తుంది

1. "హిస్తోరీ," చరిత్రలోని సంఘటలన నమోదు (ఉన్న సత్యాలు)
2. "గస్చిచెటె", సంఘటనల విశ్లేషణములు వాటి ప్రాముఖ్యతలను మానవాళికి చూపుటగ
3. "హైల్సగేస్చిచెటె" ప్రత్యేకించి దేవుని విమోచన ప్రణాళిక మరియు చారిత్రిక విధానములో వాటి కార్యాలను సూచించుట

సి. పా.ని. మరియు క్రొ.ని. వృత్తాంతాలు "గస్చిచెటె", అవి హైల్సగేస్చిచెటె లను అర్థము చేసికొనుటకు నడిపిస్తాయి, అవి ఎన్నుకోబడిన మత సిద్ధాంత నోటి మాటల చారిత్రిక సంఘటనలు

1. ఎన్నుకోబడిన సంఘటనలు మాత్రమే
2. సిద్ధాంతాల ప్రాముఖ్యత కంటె వరుసక్రమాలకు ప్రాముఖ్యత లేదు
3. సత్యాన్ని బయలుపరచడానికి సంఘటనలు తీసికోబడ్డాయి

డి. పా.ని.లో వృత్తాంతాలు చాలా సహజము. 40% పా.ని. వృత్తాంతాలతో ఉందని అంచనా. కాబట్టి, దేవుని సందేశాన్ని, లక్షణాలను పతనమైన మానవాళికి ఇవ్వడానికి ఆత్మకు సాహిత్యము ఉపయోగకరము. అయితే, ఇవి ఇవ్వబడ్డాయి కాని, ప్రతిపాదనలు లాగా కాకుండా (క్రొ.ని.లోని పత్రికలు లాగా), సూచినలు, సంగ్రహాలు, లేక ఎన్నుకొనబడిన సంభాషణలగా ఇవ్వబడ్డాయి. ఇవి ఎందుకు సమోదుచేయబడ్డాయో ఒకడు తనను తాను ఎప్పటికీ ప్రశ్నించుకోవాలి. దేనిని ఇది చెప్పాలని ప్రయత్నిస్తున్నది? దీని సిద్ధాంతాల ఉద్దేశము ఏమిటి?

ఇలా వ్రాయడము చరిత్రను తక్కువ చేసి మాట్లాడము కానేకాదు. అయితే ఈ చరిత్ర బయలుపాటుకు ఒక సేవకుడు, మార్గము.

II. బైబిలు వృత్తాంతాలు

ఎ. తన లోకములో దేవుడు చురుకుగా పనిచేస్తున్నాడు. దేవుని బయలుపరచడానికి దైవావేశిత బైబిలు గ్రంధకర్తలు కొన్న సంఘటనలు ఎన్నుకొన్నారు. పా.ని.లో దేవుడు ప్రాముఖ్యమైన పాత్రధారి.

బి. ప్రతి వృత్తాంతము అనేక విధాలుగా పనిచేస్తుంది

1. దేవుడు ఎవరు, ఆయన తన ప్రపంచములో ఏమి చేస్తున్నాడు
2. వ్యక్తులు, జాతులతో దేవుని వ్యవహారాన్నిబట్టి మానవాళి బయలుపరచబడ్డారు
3. ఒడంబడిక నిర్వహణను యెహోషువా మిలటరీ విజయముతో కలిసి ఉండడాన్ని ప్రత్యేక ఉదాహరణగా గమనించండి (చూ. 1:7-8; 8:30-35)

సి. ఒక మతసిద్ధాంత సత్యాన్ని తెలపడానికి తరచూ వృత్తాంతాలు ఒకటిగా చేయబడి ఒక పెద్ద సాహిత్యభాగాముగా ఉంటుంది.

III. పా.ని. వృత్తాంతాలను విశ్లేషించడానికి సూత్రాలు

ఎ. పా.ని. వృత్తాంతాలను గురించి నేను చూసిన మంచి తర్కణ డగ్లాస్ స్టువర్ట్ యొక్క *హౌ టు రీడ్ ది బైబిల్ ఫర్ ఆల్ ఇట్స్ వోర్త్,* 83-84 పేజీలు లలో ఉంది.

1. పా.ని. వృత్తాంతము సహజముగా లేఖనాన్ని ప్రత్యక్ష్యముగా ఉపదేశించదు
2. ఒక పా.ని. వృత్తాంతము సహజముగా లేఖనాన్ని లేక లేఖనాల ప్రతిపాదనను ఎక్కడో ఒక దగ్గర ఉపదేశిస్తుంది.
3. ఏమి జరిగిందో వృత్తాంతాలు నమోదుచేస్తాయి – అంతేగాని ప్రతిసారి ఏమి జరిగి ఉండాలో లేక ఏమి జరిగి ఉంటే మంచిదో చెప్పదు.
4. వృత్తాంతాలలో ప్రజలు ఏమి చేశారో అన్నది మనకు మంచి ఉదాహరణగా ఉండాలని ఏమీ లేదు. చాలా సార్లు ఇది దీనికి విరోధము.
5. పా.ని. వృత్తాంతాలలోని పాత్రలు లక్షణాలు ఎక్కువగా మంచికి దూరముగా ఉంటాయి, వాటి కార్యాలుకూడా అలాగే ఉంటాయి.
6. ప్రతి వృత్తాంత ముగింపు తరువాత జరిగింది మంచిదా లేక చెడ్డదా అని చెప్పబడదు. లేఖనాలలో దేవుడు ప్రత్యక్షముగా గానో, లేక తరగతులుగానో మనకు ఉపదేశించిన దాన్ని ప్రకారము మనము తీర్మానించుకోవాలి.
7, వృత్తాంతాలన్ని ప్రత్యేకించబడినవి, అసంపూర్ణమైనవి. ప్రతిసారి అవసరమైన వివరాలు ఇవ్వబడలేదు (చూ. యోహాను 21: 25). వృత్తాంతాలలో మనకేది ముఖ్యమైనదని దైవావేశిత గ్రంధకర్త భావించాడో వాటిని వ్రాసాడు.
8. మన సందేహాలన్ని నివృత్తి చేయడానికి వృత్తాంతాలు వ్రాయబడలేదు. వాటికి ప్రత్యేకమైన, అవసరమైన ఉద్దేశాలు కలిగి, కొన్ని అంశాలతో వ్యవహరించి, మిగిలిన అంశాలను ఎక్కడో మరోచోట, మరో విధముగా వ్యవహరిస్తుంది.
9. వృత్తాంతాలు వివరణాత్మకంగా బోధించవచ్చు (దేనినైనా స్పష్టముగా చెప్పడము) లేక గర్భితముగా (చెప్పకనే ఒక దానిని సూచించడము).
10. చివరగా తెలిసిందేమిటంటే, బైబిలులోని వృత్తాంతాలన్నిటికి దేవుడే నాయకుడు.

బి. వృత్తాంతాలపైన మరొక అసక్తికరమైన తర్కణ వాల్తేరు కెయిసర్ వ్రాసిన *టువోర్డ్స్ ఎక్జిగెటికల్ థియోలజీ.*

> "లేఖనాలలోని వృత్తాంత అంశాల ప్రత్యేకత ఏమిటంటే, గ్రంధకర్త సహజముగా తన ప్రధాన సందేశ వృత్తాంతములో తాను చెప్పాలను కొన్న దానికి తగినట్లుగా పదాలు, ప్రజల పనులను తీసికొంటాడు. కాబట్టి, ప్రత్యక్ష వ్యాఖ్యానాల ద్వారా మనలను సంబోధించకుండా, కనుగొనబడిన లేఖనాలలోని భాగాల ఉపదేశాలు లాంటవి, కొంత పూర్వరంగాలనును ఉపయోగించి, అవసరమైన వ్యాఖ్యానాలను అంచావేసి పొందుపరుస్తాడు. కాబట్టి, సందర్భాన్ని మొత్తము పరిశీలించి, అంచనావేసి, అందులోని ప్రత్యేక సంఘటనలను పొందిపరిచిన క్రమాన్ని గుర్తించాలి. ఈ జత ఆధారాల ఇప్పటి అర్థము ఉపన్యాసాలు, వ్యక్తులు లేక ఉపఖ్యానాల బురద నుండి ఉపఖ్యానము *ఏర్పాటుచేయడము* వివరాలను *ఎన్ను కోవడము.* దానికంటే మించి, ఈ ప్రజలకు, సంఘటనలకు దేవుని ప్రతిస్పందన, ఈ వ్యక్తి లేక ప్రజల గుంపు ఆ ప్రత్యేక సంఘటన ముగింపులో ఎలా స్పందించారని గ్రంధకర్త చెప్పాడో దాన్ని బట్టి నిర్ణయించబడుతుంది. అంటే ఒక వేళ అతను వృత్తాంతాన్ని ఆటంకపరచకుండా ఏదైతే జరుగుతుందో (ఈ విషయముతో దేవుని యొక్క) అదే జరుగుతుంది" (205 పే).

సి. వృత్తాంతాలలో సాహిత్యమొత్తముటో కనుగొనబడుతుంది, వివరాలలో కాదు. ప్రూఫ్ టక్స్టింగ్ లేక మీ జీవితాలలో జరిగిన ఒక సంఘటన లాగా పా.ని.ఉపయోగించుకొనడములో జాగ్రత్త పడండి.

IV. వ్యాఖ్యానములో రెండు స్థాయిలు

ఎ. అబ్రహాము సంతానానికి యెహోవా విమోచన, బయల్పాటు కార్యాలు

బి. ప్రతి విశ్వాసి జీవితములో యోహోవా చిత్తము (ప్రతి యుగములో)

సి. మొదటి గురి "దేవుని ఎరుగుట (రక్షణ); రెండవది ఆయనకు పరిచర్య చేయుట (క్రైస్తవ విశ్వాస జీవితము, చూ. రోమా. 15:4; 1 కొరింథీ. 10:6,11).

## సమకాలీన తూర్పుప్రాంత సంస్కృతులను పాతనిబంధన చరిత్ర రచనతో పోల్చుకొనుట

### మెసొపొటేమియా ఆధారాలు

1. అనేక పురాతన సాహిత్యాల లాగే, సహజముగా కర్త రాజు లేక మరొక జాతి నాయకుడుగా ఉన్నాడు.
2. ప్రచారము చేసికొనే ఉద్దేశముతో సంఘటనలు తరచూ అలంకారాలుగా వర్ణింబడ్డాయి.
3. సహజంగా ఏదిగాని వ్యతిరేక భావముతో నమోదుచేయబడలేదు.
4. ప్రస్తుత సంస్థల స్థాయిలను లేక రాబోయే క్రొత్త పరిపాలనా విధానాలను బలపరచే ఉద్దేశము
5. చారిత్రిక వైపల్యాలు ఇమిడి ఉన్నాయి
   - ఎ. సాదృశ్యాలు గొప్ప విజయాలను ఆరోపించుకొన్నాయి
   - బి. ప్రధమంగా ఉన్న నిర్వాహకాలు ఇప్పటి కార్యసిద్ధిగా ప్రదర్శించుకొన్నాయి
   - సి. కేవలము సరియైన నిర్వహణలను మాత్రమే నమోదుచేయడము
6. సాహిత్యాలు కేవలము ప్రచారముపరంగా మాత్రమే కాకుండా నీతిబోధకాలుగా పనిచేయశాయి

### ఐగుప్తీయుల ఆధారాలు

1. కాల ప్రభావముతో మార్పు చెందని స్థిర జీవిత దృక్పధాన్ని వారు బలపరచారు.
2. సాహిత్యములో ఎక్కువ భాగము రాజు మరియు అతని కుటుంబము మీద కేంద్రీకరించబడింది.
3. మెసొపొటేమియా సాహిత్యము లాగానే, ఇది చాలా ప్రచారయుక్తము.
   - ఎ. వ్యతికేక ధోరణులు లేవు
   - బి. అలంకారిక ధోరణులు

### రబ్బీపరమైన ఆధారాలు (ఆ తరువాత)

1. ఒక విశ్లేషకుని నమ్మకము నుండి పార్యాంశానికి మార్చబడి, గ్రంధకర్త ఉద్దేశముకాకుండా, వాక్యభాము యొక్క చారిత్రిక పరిధిలోకి వెళ్ళే, మిద్రాష్ చేత వాక్యానికి పొంతనగా చేయాలనే ప్రయత్నము.
   - ఎ. *హాలాఖ,* జీవిత సత్యాలతో లేక నిబంధనలతో వ్యవహరిస్తుంది
   - బి. *హగ్గాడ,* జీవితానికి అన్వర్తనము, ప్రోత్సాహకముతో వ్యవహరిస్తుంది
2. పెషర్ – మృతసముద్ర చుట్టలలో ఆ తరువాత అభివృద్ధిచెందినట్లు కనిపించింది. అవి జాతి వర్గీకరణ చిహ్నాలుగా ప్రస్తుత పరిస్థితులలో గత ప్రవచన సంఘటనలు ఎలా నెరవేరాయి అనే కోణములో చూడడానికి ఉపయోగపడ్డాయి. ప్రస్తుత పరిస్థితి ప్రవచింపబడిన అంత్యకాలము (రోబోవు క్రొత్త యుగము).

పాత నిబంధన లేఖనాలకు, పురాతన తూర్పు ప్రాంతాల మరియు ఆ తరువాత వచ్చిన యూదా సాహిత్య ప్రక్రియలకు వేరుగా విభిన్నముగా ఉన్నాయనేది స్పష్టము. అనేక విధాలుగా పాతనిబంధన సాహిత్యము, తరుచుగా సమకాల సాహిత్యాల వలె ఉన్నప్పటికి, ఇది ప్రత్యేకము. ముఖ్యముగా చారిత్రాత్మక వర్ణన విషయము నందు. హిత్తీయుల సాహిత్యము హీబ్రూ చరిత్ర రచనకు చాలా దగ్గరగా ఉంది.


ఆధునికి, ప్రాశ్చాత్య చరిత్ర రచనకు పురాతన చరిత్ర రచన ఎంత తేడాగా ఉందో గుర్తించాలి. ఆధునికి చరిత్ర రచన ఉద్దేశపూర్వకంగా (ప్రచారము కొరకు కాకుండా), "నిజానికి ఏమి జరిగింది" అనే క్రమపద్ధతులను పొందుపరచి, వ్రాయడానికి పూనుకొన్నాయి! ఇది "కారణము వలన ప్రతిఫలము" అనే దిశగా నమోదుచేశాయి. వివరణాత్మకంగా ఇది చిత్రీకరింపబడింది!

తూర్ప సమీప ప్రాంత చరిత్రలు, ఆధునికి చరిత్రల లాగా లేనంత మాత్రాన, అవి తప్పు, తక్కువ, లేక నమ్మశక్యము కానివని కాదు. ప్రశ్చాత్య ఆధునిక గ్రంధకర్తలు వారి పక్షపాత వైఖిరి (పూర్వోహాలు)ని బట్టి ప్రతిబింబించబడ్డారు. బైబిలు చరిత్ర తన కున్న స్వభామును బట్టే ప్రత్యేకమైంది (దైవాపేశితము). సిద్ధాంత ఉద్దేశాల కొరకు దేవాపేశితము కాబడిన గ్రంధకర్త కోణములోనే బైబిలు చరిత్ర చూడాలనే భావము ఉంది, అయినా ఇది అమూల్యమైన చారిత్రిక వృత్తాంతము.

ఇతరులతో నా విశ్వాసాన్ని సమర్థించుకోవడానికి, ఈ పాతనిబంధన చరిత్ర రచన నాకెంతో ప్రధానమైంది.  ఒక బైబిలు ఒక చారిత్రిక రచన అని ప్రదర్శింపబడితే, అప్పుడే అవిశ్వాసులకు దీని విశ్వాస్యతను గట్టిగా ఆరోపించి చెప్పడానికి వీలవుతుంది.  నా విశ్వాసము పురావస్తువశాస్త్ర  చారిత్రిక నిర్థారణలు, మానవశాస్త్రాలను ఆధారము చేసికొని లేదు అయితే ఇది బైబిలు సందేశాన్ని పరిచయము చేయడానికి, ఇవి లేకపోతే ఇదిలేదు అనే హోదాను ఇవ్వడానికి సహాయపడుతుంది.

క్లుప్తముగా, దైవావేశపరిధిలో చరిత్ర క్రియాశీలత కాలేదు, అపరాధక్షమాపణ, సువార్త పరిచర్య పరిధిలో ఇది కార్య నిర్వాహణ అయింది.

# పాతనిబంధన కాలక్రమరేఖ



# సిద్ధాంతపరమైన వాఙ్మూలము

నేను విశ్వాసము లేక మతమునకు సంబంధించి చెప్పిన మాటలను గురించి ప్రత్యేకించి పట్టించుకోను. బైబిలునే దృఢపరచుకోవడానికి నేను ఇష్టపడుతాను. విశ్వాసము యొక్క వాఙ్మూలము వలన, ఎవరైతే నన్ను ఎరుగరో వారు నా సిద్ధాంత దృష్టిని అంచనా వేయడానికి ఒక మార్గమవవుతుంది. ఎన్నో మతపరమైన తప్పులు, మోసాలు ఉన్న ఈ మన రోజులలో, క్రింద సంక్షిప్తమైన నా దైవిక జ్ఞాన శాస్త్రాన్ని ఇచ్చాను.

1. బైబిలు, పాత క్రొత్త నిబంధనలు రెండూ కూడా, దైవావేశితాలు, భ్రమ కాని, ప్రామాణికమైన దేవుని నిత్య వాక్యము. ఇది అమానుషమైన నాయకత్వము క్రింద మనుష్యుల ద్వారా నమోదు చేయబడిన దేవుని స్వ-బయలుపాటు. దేవుని స్పష్టమైన సత్యాన్ని, ఆయన ఉద్దేశాలను గురించి మనకున్న ఒకే ఒక ఆధారము ఇది. విశ్వాసానికి, తన సంఘ అనుభవాలకు కూడా ఆధారము ఇది ఒక్కటే.

2. ఒకే ఒక నిత్యుడు, సృష్టికర్త, విమోచకుడైన దేవుడు ఉన్నాడు. ఆయనే దృశ్యమైన వాటికి కాని, అదృశ్యమైన వాటికి కాని సృష్టికర్త. ఆయన యదార్థవంతుడు, న్యాయవంతుడు అయినప్పటికి ఆయన తనను తాను ప్రేమ, శ్రద్ధలు కలిగిన వానికిగా బయులుపరచుకొన్నాడు. మూడు విభిన్న వ్యక్తులుగా తనను తాను బయలుపరచుకొన్నాడు: తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్ముడు: నిజానికి వీరు వ్వేర్వేరు అయినప్పటికి, భావము ఒక్కటే.

3. దేవుడు తన ప్రపంచాన్ని క్రియాశీలంగా నిర్వహిస్తున్నాడు. ఆయన తన సృష్టి కొరకు మార్చబడని నిత్యత్వ మరియు మానవ స్వేచ్ఛ కేంద్రీయమైన వ్యక్తిగత ప్రణాళికలను కలిగి ఉన్నాడు. ఏదైనా దేవుని యొక్క తెలివి, అనుమతి లేకుండా జరగదు, అయినా ఆయన దైవదూతల, మానవుల వ్యక్తిగత ఎన్నికలను అంగీకరిస్తున్నాడు. యేసు తండ్రి యొక్క ఎన్నిక మనిషి, ఆయనలో అందరూ సంభావనీయముగా ఎన్నుకొబడుతారు. సంఘటనలను గురించిన దేవుని భవిష్యద్జానము మానవులను ముందే వ్రాసిన లేఖనములను బట్టి నిర్ణయింపబడరు. మనమందరమూ మన ఆలోచనలకు, కార్యాలకు బాధ్యత వహించాలి.

4. మానవాళి దేవుని స్వరూపములో, పాపరహితముగా సృష్టింపబడినప్పటికి, దేవుని మీద తిరుగబడటానికి ఇష్టపడ్డారు. మానవాతీత ఏజెంటు ద్వారా శోధింపబడినప్పటికి, ఆదాము, హవ్వ వారి ఇచ్చపూర్వక స్వార్థపరత్వానికి బాధ్యత వహించవలసి వచ్చింది. వారు చేసిన తిరుగబాటు, మానవులకు, సృష్టికి ప్రభావితమైంది. ఆదాములో మన సహవాస పరిస్థితి, మన వ్యక్తిగత స్వసంకల్ప తిరుగుబాటు, రెంటిని బట్టి దేవుని యొక్క కనికరము, కృప మనకందరికి అవసరమై ఉంది.

5. పతనమైన మానవాళికి దేవుడు క్షమాపణ, పునరుద్ధరణ అనే విధానాలను అనుగ్రహించాడు. యేసు క్రీస్తు, దేవుని ఏకైక కుమారుడు, మానవుడైనాడు, పాపము లేని జీవితము జీవించాడు, ఆయన ప్రత్యమ్నాయ మరణము ద్వారా, మానవాళి పాపాలకు

ప్రాయశ్చిత్తము చెల్లించాడు.  పునరుద్ధరణకు, దేవునితో సహవాసానికి ఆయన ఒక్కడే మార్గము.  ఆయన పూర్తిగావించిన పనిలో విశ్వాసము కలిగి ఉండటము తప్ప వేరొక రక్షణ విధానము లేదు.

6. మనలో ప్రతిఒక్కరు యేసులో దేవుడనుగ్రహించిన క్షమాపణ, పునరుద్ధారణలను అందుకోవాలి.  యేసు ద్వారా దేవుడిచ్చిన వాగ్ధానాలను ఇచ్ఛపూర్వకంగా నమ్మడము, మనఃపూర్తిగా తెలిసిన పాపాలనుండి తిరగడము అనే విధానముల వలన వీటిని మనము పూర్తిగావించగలము.

7. క్రీస్తులో మనకున్న నమ్మకము, పాపము నుండి పశ్చాత్తాపముల ఆధారముగా మనమందరము పూర్తిగా క్షమించబడి, పునరుద్ధరించబడుతాము.  అయినా, మారుతున్న, మారిన జీవితాలలో ఈ క్రొత్త సంబంధ ఋజువులు కనిపిస్తాయి.  మానవాళి పట్ల దేవునికి ఉన్న గురి ఒకనాటికి పరలోకము కాదు కాని ఇప్పటికి క్రీస్తు సారూప్యము.  ఎవరైతే విమోచించబడ్డారో, అప్పుడప్పుడు పాపము చేసినప్పటికి, వారి జీవితమంతా విశ్వాసము, పశ్చాత్తాపములో కొనసాగాలి.

8. పరిశుద్ధాత్మ "మరొక యేసు."  తప్పిపోయిన వారిని క్రీస్తులోనికి నడిపించుటకు, రక్షింపబడిన వారిని క్రీస్తు సారూప్యతలోనికి పెంపొందించడానికి ఆయన ప్రత్యక్ష్యమయ్యాడు.  రక్షణలో ఆత్మ బహుమానాలు ఇవ్వబడుతాయి.  వారు తన శరీరములో విభాగింపబడిన యేసు యొక్క జీవము మరియు పరిచర్య,  సంఘము.  బహుమానాలు ప్రాముఖ్యముగా యేసు యొక్క ప్రవర్తనలు, ప్రోత్సాహకాలు.  ఇవి ఆత్మ యొక్క ఫలాల ద్వారా ప్రోత్సహింపబడవలసి ఉంది.  బైబిలు కాలములో ఆయన పని చేసినట్లే, ఈ రోజుల్లో మన జీవితాలలో కూడా పరిశుద్ధాత్మ పనిచేస్తున్నాడు.

9. పునరుత్థానుడైన యేసు క్రీస్తును, తండ్రి అన్నిటి మీద న్యాయాధిపతిగా చేశాడు.  మానవాళి కంతటికి తీర్పు తీర్చడానికి ఆయన తిరిగి భూమి మీదకి వస్తాడు.  ఆయన తిరిగి వచ్చినప్పడు ఎవరైతే యేసును నమ్మి ఉంటారో, ఎవరిపేర్లైతే గొర్రెపిల్ల యొక్క గ్రంధములో వ్రాయబడి ఉంటాయో వారు నిత్య మహిమాన్విత శరీరాలను పొందుతారు.  వారు ఆయనతో నిత్యము ఉంటారు.  అయినా, ఎవరైతే దేవుని యొక్క సత్యానికి స్పంధించకుండా త్రోసిపుచ్చి ఉంటారో వారు త్రియేక దేవుని సహవాస సంతోషాల నుండి నిత్యము వేరుపరచబడుతారు.  దెయ్యము, దాని దూతలతో పాటు వారును నాశనము చేయబడుతారు.

మొత్తము లేక పరిపూర్ణము ఇదే ఖచ్చితము అని కాదు కాని ఇది నా హృదయములోని మత సిద్ధాంత వాసనను మీకు ఇస్తుందని నా నిరీక్షణ.  నాకు ఈ వాఙ్మలము నచ్చింది:

"అవసరతలో – ఐక్యత,  పరిచర్యలో – స్వాతంత్ర్యము,  అన్నిటిలో – ప్రేమ"